సంపుటము–XX
సమావేశము–XI - 14వ శాసన సభ
నంబరు. 3

వెల : రూ. 22–00
07 మార్చి, 2018
బుధవారం (మూడవ రోజు)
(శక సంవత్సరము–1939
ఫాల్గుణ – 20.)

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం. 9.00లకు)	....	01–01
2.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	01–68
3.	సంతాప తీర్మానాలు	....	68–70
4.	సభా సమక్షంలో ఉంచిన పత్రములు	....	70–70
5.	శూన్య గంట (జీరో అవర్)	....	70–77
6.	గవర్నరుగారి ప్రసంగంపైన ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగింపు	....	78–110
7.	గవర్నరుగారి ప్రసంగంపై గౌరవ ముఖ్యమంత్రిగారి సమాధానం	....	110–171
8.	గవర్నరుగారి ప్రసంగంపైన ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభ ఆమోదం	....	171–172
9.	సభ వాయిదా (సాయంత్రం గం. 5.05 ని.లకు)	....	172–172

J.No. 155/18

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	:	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇంచార్జ్)	:	శ్రీ ఎం. విజయరాజు
ఉప కార్యదర్శులు	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

– – –

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

బుధవారం 07వ తేది, మార్చి 2018

*** * ***

(సభ ఉ.9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: Now, Question Hour. Question No.3653, Minister for Finance.

రాష్ట్రంలో జన్మభూమి కార్యక్రమం

ప్రశ్న నెం.3653 (17)

సర్వశ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి,
చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,
పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి,
మేకపాటి గౌతమ్ రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2014 నుండి 2017 వరకు జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజల నుండి అందిన దరఖాస్తులు ఎన్ని అందుకు సంబంధించి శాఖ వారీ వివరాలు ఏమిటి ;

ఆ) అట్టి దరఖాస్తులలో పరిష్కరించిన, సరిదిద్దిన సమస్యలు/అభ్యర్థనల సంఖ్య ఎంత మరియు అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి ;

ఇ) 2018 సంవత్సరంలో జన్మభూమి కార్యక్రమాలల్లో ప్రజల నుండి అందిన దరఖాస్తుల సంఖ్య ఎంత ; అందుకు సంబంధించి శాఖ వారీ వివరాలు ఏమిటి?

ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు) ః

అ) 4 దఫాల జన్మభూమి అంటే 2014 నుండి 2017 వరకు అందిన దరఖాస్తుల సంఖ్య 46,73,250.

ప్రధాన శాఖలకు సంబంధించి అందిన దరఖాస్తులు క్రింది విధంగా ఉన్నాయి.

గృహనిర్మాణ శాఖ	ః	15,31,062
పౌరసరఫరాల శాఖ	ః	13,61,601
రెవెన్యూ శాఖ	ః	9,22,243
గ్రామీణాభివృద్ధి శాఖ	ః	7,22,014

ఇతరములు	:	1,36,330

ఆ) 4 దఫాల జన్మభూమి కార్యక్రమాలల్లో పరిష్కరించిన/సరిదిద్దిన/తనిఖీ చేసిన మొత్తం సభ్యులు/ అభ్యర్ధనల సంఖ్య 46,72,998.

శాఖ వారీగా వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

గృహనిర్మాణ శాఖ	:	15,31,059
పౌరసరఫరాల శాఖ	:	13,61,593
రెవెన్యూ శాఖ	:	9,22,235
గ్రామీణాభివృద్ధి శాఖ	:	7,21,912
ఇతరములు	:	1,36,199

ఇ) 5వ దఫా జన్మభూమి కార్యక్రమం అంటే 2018 సంవత్సరంలో అందిన మొత్తం దరఖాస్తుల సంఖ్య 12,36,163.

ప్రధాన శాఖలకు అందిన దరఖాస్తులు క్రింది విధంగా ఉన్నాయి.

గృహనిర్మాణ శాఖ	:	3,55,535
పౌరసరఫరాల శాఖ	:	2,76,832
రెవెన్యూ శాఖ	:	2,43,037
గ్రామీణాభివృద్ధి శాఖ	:	2,07,576
ఎం.ఎ. & యు.డి.	:	1,58,000
ఇతరములు	:	53,122

మొత్తం 5 జన్మభూమి కార్యక్రమాలకు కలిపి 59,09,158 దరఖాస్తులు వచ్చాయి.

మిస్టర్ స్పీకర్: జన్మభూమి కార్యక్రమానికి సంబంధించిన ప్రశ్నను ముందుగా తీసుకోవడం జరిగింది. ఎవరైనా సప్లిమెంటరీస్ అడగదలచుకుంటే అడగండి.

శ్రీమతి బి.యామినీ బాల (శింగనమల): ధన్యవాదాలు అధ్యక్ష. "**జన్మభూమి–మాఊరు**" కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాల్లో అటు ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధులతో జన్మభూమి కార్యక్రమం చేపట్టినప్పుడు మంచి స్పందన రావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధి

సంక్షేమం దిశగా గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న మంచి కార్యక్రమాలన్నీ కూడా సామాన్యుడికి, బడుగు, బలహీన వర్గాల వారికి అందుతున్నాయన్న సత్యం మనకు తెలియచేయడం జరిగింది. ముఖ్యంగా మా సింగనమల నియోజక వర్గంలోని దళితవాడల్లో డ్రైనేజీ సిస్టమ్ అనేది చాలా తక్కువగా ఉన్నందు వలన ఇంకా కొన్ని గ్రామాల్లో అభివృద్ధికి దూరంగా ఉన్న మాట వాస్తవం. ఈ అంశాలన్నీ మేము రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేయడం జరిగింది. సబ్‌ప్లానులో ఇచ్చిన నిధులన్నింటితో గ్రామీణ ప్రాంతాల్లో, దళితవాడల్లో ఎలక్ట్రిసిటీ, తాగునీరు, రోడ్లు, ఎక్కువగా కమ్యూనిటీ హాల్స్ అడగటం జరుగుతున్నది. దయచేసి కమ్యూనిటీ హాల్స్‌కి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే దళిత వాడల్లో, బి.సి.కాలనీల్లో కమ్యూనిటీ హాల్స్ కట్టుకోవడానికి ప్రాధాన్యత ఉంటుందనే ప్రజాభిప్రాయాన్ని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, ఏవైతే జన్మభూమి కార్యక్రమాల్లో రిప్రజెంటేషన్స్ వచ్చాయో, అదే విధంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో కూడా చాలా వచ్చాయి. అవన్నీ ప్రభుత్వంలో వెరిఫికేషన్ చాలా వరకు పూర్తి చేశాం. వెరిఫికేషన్ అయిన తరువాత ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్‌గా విడదీయడం జరుగుతోంది. నాన్ ఫైనాన్షియల్ అయితే వంద శాతం అడ్రస్ చేయడం జరిగింది. రిజాల్వ్ చేయడం కూడా జరిగింది. ఫైనాన్షియల్‌కు సంబంధించిన కేసుల్లో వివిధ స్థాయిల్లో పరిశీలన చేయవలసిన అవసరముంది కాబట్టి అవన్నీ పరిశీలిస్తున్నాం. జిల్లా స్థాయిలో ఏమి మంజూరు చేయాలి, రాష్ట్ర స్థాయిలో ఏమి మంజూరు చేయాలి, ఏవి కేబినెట్‌లో పెట్టాలనేది పరిశీలిస్తున్నాం. ప్రజలకు సంబంధించిన గ్రీవెన్సెస్ అన్నీ రిజాల్వ్ చేయడానికి రాబోయే బడ్జెట్ ఉపయోగపడుతుంది.

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు(విజయవాడ సెంట్రల్) : ధన్యవాదాలు అధ్యక్ష. జన్మభూమి మాఊరు కార్యక్రమం ద్వారా గతంలో జరిగిన నాలుగు విడతల జన్మభూముల్లో బ్రహ్మాండమైన ప్రజాస్పందన వచ్చింది. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో టెక్నాలజీని ఉపయోగించి ఎప్పటికప్పుడు వచ్చిన గ్రీవెన్సెస్, అప్లికేషన్స్.... రేషన్ కార్డులు గానీ, పింఛన్లు గానీ, పట్టాలు, ఇళ్లకు సంబంధించిన వివరాలన్నీ ఆన్‌లైన్ చేయడం వలన ప్రభుత్వంలో 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో చాలా సమస్యలు తగ్గిపోయాయి. అధ్యక్షా, ఒక విషయం గుర్తు చేస్తున్నాను. గతంలో రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం గానీ, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వం ఉన్నప్పుడు అప్పుడు మేము ప్రతిపక్షంలో ఉన్నాం. ఆరోజు జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జన్మభూమి కార్యక్రమం ముగిసాక, ఆ అప్లికేషన్లను అధికారులు అక్కడే వదిలేసి వెళ్లేవాళ్లు. ఆ అప్లికేషన్స్ అక్కడే చెత్తకుప్పలో దొరికేవి. అంటే ఏ మాత్రం జవాబుదారీతనం లేని పరిస్థితి నుంచి చంద్రబాబు గారి అధ్యక్షతన ఉన్న ఈ ప్రభుత్వంలో జవాబుదారీతనం వచ్చింది. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేసి 1, 2, 3, 4 విడతల జన్మభూమి కార్యక్రమాల్లో

ప్రతీ సమస్యకు పరిష్కారం తీసుకు రావడం వలన మంచి జరిగింది. కానీ గౌరవ మంత్రివర్యులకు నాన్‌ఫైనాన్షియల్ ఇష్యూస్ కొన్ని ఉన్నాయని తెలియచేస్తున్నాను. జన్మభూమి కార్యక్రమానికి వెళ్లినప్పుడు ప్రాక్టికల్‌గా చాలా గ్రీవెన్సెస్ మా దృష్టికి వచ్చాయి. ప్రభుత్వం ఇచ్చిన 388 జి.ఒ.లో వంద గజాల వరకు పట్టాలు ఉచితంగా ప్రభుత్వ స్థలాల్లో ఇవ్వమని చెప్పడం జరిగింది. దానిమీద రెవెన్యూ డిపార్ట్‌మెంటుకి కార్పోరేషన్లతో సమన్వయ లోపం వలన.... ముఖ్యమంత్రి గారు పేదవాళ్లకు పట్టాలివ్వాలని 388 జి.ఒ.ను ఏ ఉద్దేశంతో ఇచ్చారో అది అమలు కావడం లేదు. దయచేసి గౌరవ మంత్రి గారు ఆ విషయాన్ని నోట్ చేసుకోవాలని కోరుతున్నాను. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన ఇళ్లు, తరువాత వచ్చిన ప్రభుత్వాలు కాస్తో, కూస్తో ఇచ్చిన ఇళ్లు ఆ ఇళ్ల పేర్లు మారిపోయాయి. ఇళ్ల రెగ్యులరైజేషన్ కొరకు అర్జీలు పెట్టుకుంటున్నారు. ఈ రెండు అంశాలు ఫైనాన్షియల్ ఇన్వాల్వ్‌మెంటు లేనివి. రేషన్ కార్డులలో పేర్లు మార్చమని ప్రజలు కోరుతున్నారు. చాలామందికి పేర్లు తప్పు పడ్డాయి. ఒక కుటుంబంలో ఒక పేరుంటే, ఫొటోలు మరొకరివి వస్తున్నాయి. వాటిని మార్చమని మీసేవ ద్వారా ఆన్‌లైనులో అప్లై చేసుకోవడం జరిగింది. జన్మభూమి కార్యక్రమంలో పెద్ద పెద్ద ఇష్యూస్ పరిష్కరించాం. మొన్న కూడా 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో 5 లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేశారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఇవ్వబోతున్నారు. అందుకు చాలా సంతోషం. సమస్య పరిష్కారం అయింది. కరెంటు బిల్లులు, ఇంటి పన్నుల బిల్లుల సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లాం. అది క్లియర్ చేస్తామన్నారు. దానిని క్లియర్ చేసి ఏప్రిల్ నుంచి కొత్త పింఛన్లు మంజూరు చేస్తే 50 లక్షల పింఛన్లు ఈ రాష్ట్రంలో ఇవ్వడం జరుగుతుంది. రేషన్ కార్డులలో ఉన్న చిన్న చిన్న ఇష్యూస్ ఉదాహరణకు ఫొటోల్లో తప్పుపడటం గానీ, ఫ్యామిలీ మెంబర్స్ విడిపోవడం గానీ, పెళ్లైన వాళ్లు వేరే కుటుంబం పెట్టుకున్నప్పుడు వారు అర్జీలు పెట్టుకున్న సందర్భంలో తక్షణమే ప్రభుత్వం పరిష్కరిస్తే పేదవాళ్లకు చాలా మేలు జరుగుతుంది. తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరేదేమంటే రేషన్ కార్డు సమస్యలు, పట్టాల రెగ్యులరైజేషన్, గతంలో ఇచ్చిన ఇళ్లకు సంబంధించి పేర్లు మార్చడం వంటి వాటికి సంబంధించిన 388 జి.ఓ. మీద వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చి, జన్మభూమిలో వచ్చిన ప్రతీ అప్లికేషన్స్‌లో ఉన్న చిన్న చిన్న సమస్యలను క్లియర్ చేయమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

9.10 am

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి (అనంతపూర్ అర్బన్): అధ్యక్షా, జన్మభూమి కార్యక్రమం అనేది ముఖ్యమంత్రి గారి మదిలో మెదిలిన ఒక ఆలోచనా విధానం. సమాజంలో ఉన్న చాలా మంది వ్యక్తులు, నేను కార్పోరేటర్ కాదు, ఎమ్మెల్యే కాదు, ఎంపీ కాదు, మంత్రి కాదు, సమాజానికి నేనేమైనా పని చేయాలి అనే ఆలోచనతో ఉన్న వాళ్లు, వ్యాపారస్తులు గానీ, విద్యావేత్తలు గానీ, పారిశ్రామికవేత్తలు గానీ, అందరూ కూడా నేను పుట్టిన ఊరికి ఏమైనా చేయాలనే ఆలోచన కలిగినప్పుడు, చేయడానికి ఒక మార్గమేదైనా

ఉందా అని అన్వేషించే వ్యక్తులకు, సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులకు, సమాజ స్పృహ కలిగిన వ్యక్తులకు, ఇదొక మంచి ప్రక్రియగా జన్మభూమి కార్యక్రమం ఉపయోగపడుతుంది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమాన్ని ఎప్పుడైతే ప్రారంభించారో, సమాజంలో అందరినీ కూడా, నా ఊరు నా గ్రామం నా పట్టణం బాగుండాలనే ఆలోచనా విధానాన్ని వాళ్ల మదిలో మెదిలే అవకాశం కూడా ఈ కార్యక్రమం ద్వారా వచ్చింది. అందులో భాగంగా ప్రభుత్వానికి నేను ఒక సలహా ఇవ్వాలనుకుంటున్నాను. అనంతపురానికి మీరు (గౌరవ సభాపతి) కూడా వచ్చి ఒక మ్యూజియాన్ని ప్రారంభించారు. చాలా మంది సమాజంలో ఈ జన్మభూమి కార్యక్రమంలో భాగంగా వేల రూపాయలను, లక్షల రూపాయలను డొనేట్ చేస్తున్నారు. మా అనంతపురంలో ఒక మహిళ ఒక ప్రభుత్వ ఆసుపత్రికి ఇరవై లక్షల రూపాయలను డొనేట్ చేసింది. అదే విధంగా మ్యూజియానికి కోటి రూపాయల వరకు ముగ్గురు నలుగురు డొనేట్ చేశారు. వాళ్లను ఆరోజు మీ చేతుల మీదుగా సన్మానించడం కూడా జరిగింది. అంటే ప్రభుత్వం పరంగా మనం వాళ్లను ప్రోత్సహించి వాళ్లకు ఒక సర్టిఫికెట్‌ని ఇచ్చి, లేదా ఈ ప్రభుత్వం మనల్ని గుర్తిస్తుందంటే, ప్రభుత్వ నిధులు కాకుండా ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని మరింతగా చేయడానికి దోహదపడుతుంది. దీని మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అలాంటి కార్యక్రమాలు జరిగేవి. రాష్ట్రం విడిపోయిన తర్వాత దీని పైన ఎందుకో ప్రభుత్వ పరంగా తగినంత శ్రద్ధను చూపలేదనే నా భావన. అదేవిధంగా అనంతపురం జిల్లా కరువు జిల్లా అనావృష్టి జిల్లా పెన్షన్స్ కూడా కొంత రావాలని అనేక విజ్ఞాపన పత్రాలు వచ్చాయి. దాని మీద కూడా దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయడానికి మంత్రిగారు సహకరించాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఇది జన్మభూమికి సంబంధించి ప్రశ్న. సరే దీంట్లో దాదాపు 59 లక్షల పై చిలుకు అర్జీలు వచ్చాయి. ఫైనాన్షియల్ కమిట్‌మెంట్స్, నాన్-ఫైనాన్షియల్ కమిట్‌మెంట్స్ ఉన్నవిగా అన్ని దరఖాస్తులను పరిశీలిస్తున్నాము. అందుచేత గౌరవ సభ్యులు చెప్పినవన్నీ పరిధిలోకి తీసుకోవడం జరిగింది. ఇవన్నీ దాంట్లో వచ్చి ఉంటాయి. ఒకవేళ్ల దీంట్లో రాకపోతే మళ్లీ ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో వచ్చి ఉంటాయి. ఏదేమైనప్పటికీ కూడా గవర్నమెంటు యొక్క ఆలోచన ఏమంటే, వాళ్ల ఇంటికి వెళ్లి వాళ్ల సమస్యలు ఏమిటో తెలుసుకొని, ఆ సమస్యలను పరిష్కరించాలనేది ప్రభుత్వం యొక్క ఆలోచన. కాబట్టి ఏ సమస్య అయినప్పటికీ వాటిని వెంటనే

పరిష్కరిస్తాము. ఫైనాన్షియల్ మేటర్స్ ఉన్నవి మాత్రం కొంత ఎస్టిమేట్స్ చేయాలి కాబట్టి కొంత ఆలస్యమవుతుంది. గౌరవ సభ్యులు చెప్పినవన్నీ కూడా అడ్రస్ చేస్తాము.

రెండోది వచ్చేటప్పటికీ, రెగ్యులజేషన్ ఆఫ్ హౌస్ సైట్స్ అనేది ఒక ఇష్యూ చెప్పారు. దాని పైన ఆల్‌రెడీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. రాష్ట్రంలో దాదాపు 24 లక్షలు ఉంటాయని అంచనా వేస్తున్నాము. అవన్నీ కూడా రెగ్యులరైజ్ చేయాలి. ఎందుకంటే ఆ సైట్స్‌లో పేదవాళ్లు ఎవరైతే నివసిస్తున్నారో 100 గజాల లోపు ఏవైతే సైట్స్ ఉన్నాయో, అవన్నీ రెగ్యులరైజ్ చేయాలనేది ఇన్–ప్రిన్సిపుల్ క్యాబినెట్ ఆల్‌రెడీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి తగిన సూచనలు, జీఓలను కూడా కొంత వరకు ఇచ్చాము. దాంట్లో భాగంగానే గాజువాకలో ఆల్‌రెడీ 30 వేల పట్టాల వరకు ఇవ్వడం జరిగింది. అదే విధంగా విజయవాడలో కూడా కొంత వరకు ఫైనలైజ్ చేయడం జరిగింది. అలాగే ప్రతి సిటీలో, టౌన్స్‌లో ఎక్కడ ఉన్నప్పటికీ కూడా ఆ 24 లక్షల్లో ఉన్న స్థలాలన్నింటినీ రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ఎవరైతే పేదవాళ్లు ఉన్నారో 100 గజాల లోపు అయితే ఉచితంగా రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం ఆల్‌రెడీ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి)ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలోని ఈ రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రారంభించింది. ఇది చాలా మంచి కార్యక్రమం. ప్రజలు ఆఫీసులకు రాకుండా అధికారులే గ్రామాలకు వెళ్లి, ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు ఒకచోట కూర్చొని, ఆ గ్రామానికి కావాల్సిన కనీస మౌలిక సదుపాయాలేమిటి, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి మాట్లాడి, ఒక నిర్ణయం తీసుకోవడమనేది ఒక మంచి సాంప్రదాయం. కాబట్టి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. దాంట్లో భాగంగానే గౌరవ మంత్రి గారి దృష్టికి ఒక అంశాన్ని తీసుకొస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒకటే ఆలోచన చేసింది. ఇది పేదల ప్రభుత్వం. ఈ రాష్ట్రంలో ఉండే పేదలందరూ కడుపు నిండా అన్నం తినాలి కంటినిండా నిద్రపోవాలి. వారికి ఆహార భద్రతను కల్పించాలనే ఒక మంచి ఆలోచనతో, కోటి 42 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులను ఇవ్వడం జరిగింది. ఈ నాలుగో విడత జన్మభూమి కార్యక్రమం సందర్భంగా కూడా దాదాపు నాకు తెలిసి అయిదు లక్షల నుంచి ఆరు లక్షల వరకు రేషన్ కార్డులు ఇవ్వకుండా మిగిలి పోయాయి. ఇవి ఎప్పటి లోగా ఇస్తారో మంత్రిగారు సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను. రెండోది, పేదల్లో మరీముఖ్యంగా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు అసైన్డ్ భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు, ఈ మూడు సంవత్సరాల కాలంలో అసైన్డ్ భూములకు పట్టాలను ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించలేదు. దేనికైతే ఎలిజిబిలిటీ ఉందో, వేటికైతే అర్హత ఉందో,

ఎవరైతే న్యాయంగా నిజమైన లబ్ధిదారులు ఉన్నారో, వారికి అసైన్డ్ భూములకు పట్టాలను ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టాలి. ఎందుకంటే దరఖాస్తులు చాలా వచ్చాయి. దాని మీద ఒక విధానపరమైన నిర్ణయాన్ని తీసుకుంటారని నమ్ముతున్నాను. దానికి కూడా గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

అన్నింటికంటే మరొక ముఖ్యమైన అంశమేమంటే, ఎక్కడికి వెళ్లినా ఎక్కువగా వచ్చే దరఖాస్తులు ఏమంటే స్మశానానికి స్థలం ఇవ్వండి అని. తమరికి తెలుసు, తమరు స్మశానాల విషయంలో నర్సరావుపేట ప్రాంతంలో అద్భుతంగా నిర్మించారు. స్మశాన వాటికలు కావాలని చాలాచోట్ల దరఖాస్తులు వస్తున్నాయి. అదే విధంగా కమ్యూనిటీ హాల్స్ కావాలని కూడా దరఖాస్తులు వస్తున్నాయి. ఈ అర్జీలకు ఈ బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యతను ఇచ్చి, ఎందుకంటే ఆర్థికశాఖా మంత్రిగారు బడ్జెట్‌ని ప్రవేశ పెట్టబోతున్నారు కాబట్టి జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులకు ఏమైనా బడ్జెట్‌ని కేటాయిస్తారా? చివరిగా, ఇప్పటికీ కూడా ఎలక్ట్రికల్ పోల్స్ చాలా ఇళ్ల మీద, గడ్డి వాముల మీద ఉండి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పోల్స్ క్రింద ఉంటున్నాయి. షిఫ్టింగ్ ఆఫ్ ట్రాన్స్‌ఫార్మర్స్ అండ్ పోల్స్ మీద ఏదైనా చర్య తీసుకునే అవకాశం ఉందా? ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి? వాటి మీద ఏ విధంగా చర్యలు తీసుకుంటారో తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గద్దె రామ్మోహన్‌రావు (విజయవాడ తూర్పు): అధ్యక్షా, రేషన్ కార్డుల విషయంలో గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల సందర్భంలో కోరిన వాళ్లందరికీ ఇవ్వడం జరుగుతోంది. కానీ రేషన్ కార్డ్ ప్రింటింగ్ విషయంలో చాలా తప్పులొచ్చాయి. నాకు తెలిసి నా అవగాహన ప్రకారం, నూటికి డెబ్బై శాతం పైగా కార్డు మీద నలుగురు ఫోటోలు ఉంటే రెండు పేర్లు ఒక్క పేరు రావడం, దానిని సరి చేసుకోవడానికి వీళ్లు మీ సేవా సెంటర్ల చుట్టూ తిరిగి విసిగి వేసారిపోవడం, ప్రతి సంవత్సరం కూడా అదేవిధంగా జరుగుతోంది. దానిని ప్రభుత్వమే బాధ్యతగా తీసుకొని తప్పులు దొర్లిన రేషన్ కార్డులను కరెక్ట్ చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటే బాగుంటుందని తెలియజేస్తూ, మంత్రి గారు దాని మీద సమాధానం చెప్పాలి.

అదే విధంగా పింఛన్ విషయంలో.. ఉదాహరణకు ఇద్దరు అన్నదమ్ములు ఉన్నారు. తమ్ముడు ప్రభుత్వ ఉద్యోగిగా రిటైర్ అయి పది సంవత్సరాలు అయ్యింది. అన్నగా ఉన్న వ్యక్తి పేదవాడు అతని వయస్సు రేషన్ కార్డులో 55 లేక 56 సంవత్సరాలుగా నమోదయ్యింది. దాని వల్ల అతనికి పింఛన్

పొందడానికి అర్హత రావడం లేదు. నాలుగు ఫొటోలు ఉంటే రెండు పేర్లు వచ్చినట్లు, ఆ రేషన్ కార్డులో అతని వయస్సు తప్పుగా ప్రింట్ కావడం వలన అర్హుడైన ఆ వృద్ధుడికి పింఛన్ రావడం లేదు. ఆ విధంగా చాలా మంది పండు ముసలివాళ్లు ఉన్నారు. మనం చూడటానికి దయనీయమైన పరిస్థితిలో అనేక మంది ఉన్నారు. రేషన్ కార్డులో వారి వయస్సు చూస్తే 54 లేక 55 సంవత్సరాలుగా నమోదై ఉంటుంది. దానికి కూడా ఏదైనా స్కీములాగా ఒక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, అవకాశం ఉంటే మెడికల్ సర్టిఫికెట్‌తో వాళ్ల వయస్సును సరిచేసే విధంగా చూడాల్సిందిగా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి) : ఇది మహిళలకు సంబంధించిన అంశం అధ్యక్ష. భర్త వదిలేసి దాదాపు ఇరవై, ఇరవై అయిదు సంవత్సరాలు దాటిపోయింది. భర్త ఉన్నాడో లేడో కూడా తెలియదు. వాళ్లు డెత్ సర్టిఫికెట్‌ని పొందాలంటే సాధ్యపడటం లేదు. దానిని ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లినప్పుడు దాని మీద ఒక రూల్‌ని ఫ్రేమ్ చేసి చేద్దామని చెప్పారు. దానికి మార్గం ఇంత వరకు చెప్పలేదు.

రెండోది రెవెన్యూ యాస్పెక్ట్‌లో బీ-ఫామ్స్‌ని ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం ఇచ్చారు. దాని మీద ఇళ్లు కట్టుకొని చక్కగా జీవిస్తున్నారు. వాళ్లు ఏదైనా లోన్ కొరకు ఏదైనా బ్యాంకు దగ్గరకు వెళితే బ్యాంకులు యాక్సెప్ట్ చేయడం లేదు. రిజక్ట్ చేస్తున్నారు. బీ-ఫామ్స్ ఉన్నాయి కాబట్టి మీకు పట్టాలేదు కాబట్టి దీని మీద ఎలాంటి లోను ఇవ్వడానికి వేల్లేదని అంటున్నారు. కానీ వాళ్లు అన్ని రకాలుగా అర్హతను పొంది 30 సంవత్సరాల నుండి దాని మీద ఏ అప్పు లేకుండా ఒకవేళ ప్రభుత్వం అప్పు ఇస్తే కూడా ప్రభుత్వం యొక్క అప్పును తీర్చేసి క్లియర్‌గా ఉన్న వాళ్లు, వాళ్లు ఏదైనా లోన్‌కి అప్లై చేసుకోవాలంటే వాళ్లకు టైటిల్ లేకపోవడం వలన ఇబ్బంది అవుతుంది. ప్రభుత్వం దీని మీద ప్రత్యేకంగా ఆలోచన చేయడం భావ్యంగా ఉంటుందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా గ్రామాల్లో కూడా ఇరిగేషన్ పోరంబోకు ఉంటుంది. ట్యాంక్ పోరంబోకు ఉంటుంది. గతంలో ఈ ట్యాంక్ పోరంబోకుగా ఆన్ పేపర్ రికార్డ్ అయి ఉన్నాయి. కానీ యాక్చువల్‌గా గ్రౌండ్ రియాల్టీస్‌ని చూసుకున్నట్లయితే అక్కడ ట్యాంక్ పోరంబోకు లేదు, ఇరిగేషన్ పోరంపోకు లేదు, అసలు మొత్తం డ్రైనేజీ ఇంకొకవైపు డైవర్ట్ అయిపోయింది. అక్కడ గ్రౌండ్ రియాల్టీస్‌ని చూసుకుంటే అక్కడ అటువంటి పరిస్థితులు ఏమి లేవు.

9.20 AM

Only paper మీద ఉంది. పేపర్ మీద ఉంది కాబట్టి సుప్రీమ్ కోర్టు ఆదేశాల ప్రకారంగా ఈ యొక్క ట్యాంక్ పోరంబోకులు గానీ, ఇరిగేషన్ పోరంబోకులు గానీ, ఇరిగేషన్ డ్రైనేజి పోరంబోకులను గానీ ముట్టుకోవడానికి వీలులేదు అని చెప్పి, దాన్ని మేం ముట్టుకోమని చెప్పి, simple reasoning చెప్పడం జరుగుతోంది. పోనీ అక్కడ నివాసం ఉండటం లేదంటే కూడా అక్కడ గత 50, 60 ఏళ్ల నుంచి నివాసం ఉంటున్న జనజీవనం ఉంటోంది. దాని మీద కూడా ఇంతవరకు క్లారిటీ లేదు. ఎందుకంటే unsolved గా ఉంటున్నాయి. ఎప్పుడు వచ్చినా కూడా ఈ 10% మనకు కనబడుతున్నారు. మిగతా 90% జన్మభూమి ప్రొగ్రామ్ ద్వారా బ్రహ్మాండంగా సాల్వ్ చేశాం. ఈ unsolved గా కొన్ని కొన్ని restrictions ఉండటం వల్ల, వాటిని అడ్డం పెట్టుకుని లేదా కోర్టు ఆర్డర్స్ ఉన్నాయని చెప్పి వాటిని అడ్డం పెట్టుకుని వీటికి ఒక దారి చూపించాల్సిన అవసరముందని చెప్పి మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: చిరంజీవులు గారూ...........

శ్రీ బొబ్బిలి చిరంజీవులు (పార్వతీపురం): ధన్యవాదాలు అధ్యక్షా, ప్రత్యేకంగా ఈ జన్మభూమి కార్యక్రమం అనేది గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క మానస పుత్రిక అని చెప్పవచ్చు. ప్రత్యేకంగా ఈ జన్మభూమి కార్యక్రమానికి కూడా ఒక చట్టబద్ధతను జి.వో. 135 ద్వారా కల్పించినటువంటి మన గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇందాక మన పెద్దలు, సోదరులు శ్రీ ఉమా మహేశ్వరరావు గారు చెప్పినట్టుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి రచ్చబండ కార్యక్రమంలో ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చినటువంటి అర్జీలన్ని కూడా బుట్టదాఖలు చేసినటువంటి పరిస్థితుల్లో జన్మభూమి ద్వారా ప్రజలు తమ ఊహకు వచ్చినటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో జన్మభూమి కార్యక్రమం మళ్లీ ఎప్పుడు వస్తుందా అని అడిగి మరీ దరఖాస్తులు, అర్జీలను పెట్టుకునేటటువంటి పరిస్థితుల్లో ఏదైతే ప్రభుత్వం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం 1 నుండి 2018, జనవరి 11 వ తారీఖు వరకు జరిగిన జన్మభూమి కార్యక్రమం వరకు ప్రజల నుంచి వచ్చిన ప్రతి ప్రజా సమస్యను కూడా online లో ఉంచి గతంలో మనం ఎన్ని అర్జీలను పరిష్కరించాం? ఇంకా ఎన్ని అర్జీలను పరిష్కరించాల్సి ఉందనే సమాచారాన్ని కూడా తెలుసుకునే విధంగా ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వం ముందు ఉంది కాబట్టి ముఖ్యంగా ఈ జన్మభూమి కార్యక్రమం అనేది పేద ప్రజలకు ఎంత గానో ఉపయోగపడుతోందని చెప్పక తప్పదు. అయితే, ముఖ్యంగా ఈ జన్మభూమి కార్యక్రమం క్రింద ప్రభుత్వం దృష్టికి వచ్చినటువంటి అర్జీల్లో ముఖ్యంగా రేషన్ కార్డుల జారీ కొరకు ఉంటాయి. ముఖ్యంగా రేషన్ కార్డుల జారీ విషయంలో ఆర్.సి. నంబర్ ఇచ్చి కూడా రేషన్ కార్డులు రానటువంటి పరిస్థితులు 1, 2 మరియు మొన్న జరిగిన జన్మభూమి కార్యక్రమాల సందర్భంగా కనిపించింది. తప్పనిసరిగా ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం ద్వారా రేషన్ కార్డుల పంపిణీని పేద

ప్రజానీకానికి ఇవ్వాలనుకుంటుందో, ఆర్.సి. నంబర్ ఇచ్చి కూడా రేషన్ కార్డు రానటువంటి కార్డుహోల్డర్స్‌కు కూడా కొత్తగా రేషన్ కార్డ్స్ మంజూరు చేయవల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: సత్యప్రభ గారూ ...

శ్రీమతి డి.ఎ. సత్యప్రభ (చిత్తూరు): ధన్యవాదాలు అధ్యక్షా, జన్మభూమి కార్యక్రమంలో మనం ప్రజలతో పాటు పశువులను కూడా చాలా ఇంపార్టెంట్‌గా చూస్తుంటాం. ప్రస్తుత పరిస్థితుల్లో మనం చిత్తూరు జిల్లా వరకు పరిగణనలోకి తీసుకుంటే, పశువుల ఆసుపత్రులు చాలా వరకు పాడైపోయి, చాలా పశువుల ఆసుపత్రులు పనిచేయనటువంటి విధానంలో మన ట్రస్ట్ ద్వారా స్పందించి ఒక వెటర్నరీ మొబైల్ వ్యాన్‌ను అక్కడ మన మండలాల్లో వదిలాం. దానివల్ల పాడి రైతులకు ఎంతో ఉపయోగం కల్గుతోంది. అనారోగ్యంభారీన పడిన పశువులను తక్షణమే ఆ మొబైల్ వ్యాన్ ద్వారా తరలించి చికిత్స అనంతరం మళ్లీ గ్రామాలకు తరలించడమనే విధానం బాగానే అమలులో ఉండేది. మొత్తం మండలం అంతా ఆ వెటర్నరీ మొబైల్ వ్యాన్ కవర్ చేయడం వల్ల పశువులు క్షేమంగానే ఉండేవి. అలాగే రెండు, మూడు చోట్ల వెటర్నరీ ఆసుపత్రుల ఏర్పాటు నిమిత్తం పనులకు అధికారులు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం సడన్‌గా ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ మొబైల్ వెటర్నరీ వ్యాన్‌ను నిర్వహించడం కష్టమవుతుందనే నెపంతో గత 15 రోజులుగా ఆ మొబైల్ వెటర్నరీ వ్యాన్‌ను నిలిపివేశారు. అంటే వ్యాన్‌ను నడపలేని స్థితిలో మన ప్రస్తుత గవర్నమెంట్ ఉంది. వెటర్నరీ డిపార్ట్‌మెంట్ అధికారులు వ్యాన్ నడపడానికి వీలుపడదని అంటున్నారు. ఆ విధంగా వెటర్నరీ ఆసుపత్రి లేని ప్రాంతాల్లో ఒక మొబైల్ వ్యాన్‌ను నడపగల్గితే 10 వెటర్నరీ ఆసుపత్రులు ఎంత సర్వీస్ చేస్తాయో అంత సర్వీస్‌ను ఒక మొబైల్ వ్యాన్ చేస్తుంది కాబట్టి అలాంటి మొబైల్ వెటర్నరీ వ్యాన్‌ను నడపడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

MR SPEAKER: Minister garu...............

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. చెప్పిన అన్ని విషయాలు కూడా ఇంచుమించుగా రూ. 59.00 లక్షల దాంట్లోకే వస్తాయి. వీటిలో రాకుండా ఇంకా వేరే ఉన్నట్లైతే అవి కూడా గౌరవ సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చు. అన్ని కూడా చాలా డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన ఇష్యూస్. దృష్టికి వచ్చిన అన్ని అంశాలను ఆయా డిపార్ట్‌మెంట్స్‌కు పంపించడం జరుగుతుంది. ఎందుకంటే, ప్రభుత్వం యొక్క ఆలోచన ఒకటే. ఏవైతే మనం ప్రజల నుంచి అర్జీలు తీసుకున్నామో, అదే విధంగా పబ్లిక్ రెప్రజెంటేటివ్స్ దగ్గర్నుంచి వాటినన్నింటిని పరిష్కరించాలనేటటువంటి ఉద్దేశంతో ప్రభుత్వం serious attempt చేస్తోంది. వీలైనంత వరకు బడ్జెట్‌లో కూడా చాలా ఇష్యూస్ ప్రస్తావనకు వస్తాయి. అన్నింటిని పరిష్కరించి మళ్లీ A.T.Rs. (Action Taken Report) ను ప్రభుత్వం ఇస్తోంది. ఎందుచేతనంటే, ప్రతి జన్మభూమి ప్రోగ్రామ్‌లో కూడా

యాక్షన్ టేకన్ రిపోర్ట్స్ అనేటివి మళ్లీ పెడుతున్నారు. అందుచేత గత ఐదు జన్మభూమి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం దృష్టికి ప్రజలనుంచి ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన అర్జీలన్నింటిలో ఎన్నింటిని పరిష్కరించాం, ఇంకా ఎన్ని పరిష్కరించాల్సి ఉంది, ఇంకా ఎన్నింటిని పరిష్కరించలేకపోయామనేటటువంటి వివరాలను, సమాచారాన్ని రాబోయే జన్మభూమి కార్యక్రమంలో కూడా ప్రభుత్వం పెడుతుంది. అదే విధంగా గౌరవ సభ్యులకు ఇన్ఫర్మేషన్ కూడా చేస్తున్నారు. అదే విధంగా పబ్లిక్ కూడా ఎప్పటికప్పుడు ఆర్.టి.జి. ద్వారా ఇన్ఫర్మేషన్ కూడా అడుగుతున్నారు. మీరిచ్చినటువంటి అర్జీలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం అయ్యాయా, లేదా అనే సమాచారాన్ని ఇవ్వడం జరుగుతోంది. అందుచేత అన్ని ఇష్యూస్‌ను continuous గా follow up చేస్తున్నాం. వీలైనంతవరకు కూడా అన్ని ఇష్యూస్‌ను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

MR SPEAKER: Question No. 3695 (11) On behalf of Minister for H.R.D., Agriculture Minister will answer the question.

పేదవారికి ఉచిత విద్య

ప్రశ్న నంబర్: 3695 (11)

సర్వశ్రీ / శ్రీమతి
ఆర్.కె.రోజ,
రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి,
నారాయణ స్వామి, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:-

అ) 2014, జూన్ నుండి రాష్ట్రంలోని పేద విద్యార్థులకు కె.జి. నుండి పి.జి. వరకు ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలేమిటి;

ఆ) ఇప్పటి వరకు కె.జి. నుండి పి.జి.వరకు ఉచిత విద్య సదుపాయాన్ని పొందుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత;

ఇ) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి ; పేద విద్యార్థులకు ఉచిత విద్యను ఎప్పటిలోగా అందించడమవుతుంది?

గౌరవ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు) గారి తరఫున గౌరవ వ్యవసాయం, అనుబంధ రంగాల శాఖ మంత్రి (శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి) గారి సమాధానం:

అ) ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలన్నింటిలో 1 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తున్నది. అండర్ గ్రాడ్యుయేషన్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ విషయంలో, ఎస్.సి., ఎస్.టి., బి.సి. మరియు మైనారిటీ విద్యార్థులకు ఫీజును రీయింబర్సు చేయడమయింది.

ఇ) ఉచిత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంఖ్య క్రింది విధంగా ఉంది:

1. 1 నుండి 10 వ తరగతి వరకు గల విద్యార్థులు - 35,41,000
2. ఇంటర్మీడియట్ విద్యార్థులు - 5,34,757
3. అండర్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులు - 4,670

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

***

మిస్టర్ స్పీకర్: పల్లె రఘునాథ రెడ్డి గారూ ..

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రి గారు సమాధానం ఇస్తూ పదవ తరగతి వరకు 35,41,000 మందికి ఉచిత విద్యను, ఇంటర్మీడియట్ విద్య క్రింద 5,34,757 మంది విద్యార్థులు, అండర్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులు - 4,670 మందికి ప్రభుత్వం ఇస్తోందని చెప్పారు. అంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 40,80,427 మందికి ఉచితంగా విద్యను అందిస్తోందని మంత్రి గారు చెప్పారు. కానీ, పి.జి. స్టూడెంట్స్‌కు ఎంత మందికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తోందనే సమాచారాన్ని మాత్రం ప్రభుత్వం అందించలేదు. ఎంత మంది పి.జి.స్టూడెంట్స్‌కు ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తోంది, అందుకు అవుతోన్న ఖర్చు ఎంత? ఆ విషయాన్ని గౌరవ మంత్రి గారు తమరి ద్వారా సభకు తెలియజేయాలి.

రెండవ అంశం - గవర్నమెంట్ కాలేజీలు గానీ, ఎయిడెడ్ కాలేజీలు గానీ, మునిసిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి విద్యాసంస్థల్లో ఫీజులు మాత్రం బాగానే ఉన్నాయి. రీఎంబర్స్‌మెంట్ సౌకర్యాన్ని విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తోంది. కానీ, ఈ రాష్ట్రంలో కొన్ని ప్రైవేట్ స్కూల్స్ నందు మాత్రం ఫీజులు చాలా అస్తవ్యస్తంగా ఉన్నాయి. ధరలు పెరుగుతున్నాయో, లేదో నాకు తెలియదు గానీ ఈ ఫీజులు మాత్రం అమాంతం ఆకాశానికి పోతున్నాయి. ఉదాహరణకు ప్రైవేట్ విద్యాసంస్థలు ఎల్.కె.జి. విద్యకు రూ. 40 వేల నుంచి రూ. 2.00 లక్షల వరకు ఫీజు క్రింద పిల్లల తల్లిదండ్రుల వద్ద నుంచి తీసుకుంటున్నాయి.

చాలా ఉద్యమాలు జరుగుతున్నాయి. పేద ప్రజానీకం క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ స్కూల్ ఫీజులు confine చేసేందుకు, నిర్ధారణ చేసేందుకు, ఇంత మేరకే ఫీజు ఈ ఫెసిలిటీస్ స్కూల్స్ నందు ఉంటే అనే విధంగా ప్రభుత్వం ఏమైనా ఒక ప్రయోగం చేసి, ఫీజులు ఫిక్స్ చేసే అవకాశం ఏమైనా ఉందా? ఉంటే ఎప్పటిలోగా ప్రభుత్వం చేస్తుంది? ఇది చాలా చాలా ప్రధానమైన అంశం. వేలాది మంది, లక్షలాది మంది బాధపడుతోన్న సమస్య. దాన్ని ప్రభుత్వం యొక్క దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రైవేట్ స్కూల్స్ నందు ఫీజులను రెగ్యులరైజ్ చేయవల్సిన అవసరం ఉంది. దాన్ని ఫిక్స్ చేయవల్సిన అవసరముంది. ఇంత మాత్రమే ఫీజు క్రింద వసూలుచేయాలనే టార్గెట్‌ను ప్రైవేట్ విద్యా సంస్థలపైన ఫిక్స్ చేయవల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. ఎందుకంటే, మొన్న ఒక ప్రైవేట్ విద్యా సంస్థలో ఎల్.కె.జి. అడ్మిషన్ నిమిత్తం రూ. 3.00 లక్షలు తీసుకుంటుందనే విషయం తెలిసి చాలా ఆశ్చర్యానికి గురి అయ్యాను.

మరొక అంశం ఏమిటంటే, ఈ దేశంలో నాకు తెలిసి రూ. 6,000.00 కోట్లు ఫీజు రీఎంబర్స్‌మెంట్ క్రింద అర్హులైన విద్యార్థులకు ఇస్తోంది అంటే అది కేవలం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలోనే. ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇస్తోన్న ప్రభుత్వం ఏదైనా భారత దేశంలో ఉందంటే అది ఒక్కటే చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం. దానికి గానూ అందరం గర్వించాలి. అందు నిమిత్తం చాలా మొత్తం ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. కాకపోతే, బి.టెక్. గానీ, బి.ఫార్మసీ వంటి కోర్సులకు ప్రభుత్వమే మొత్తం ఫీజు రీఎంబర్స్‌మెంట్ క్రింద ఇస్తోంది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ వంటి పి.జి.కోర్సుల్లో మొత్తం ఫీజు రూ. 27 వేలు ఉండగా, అందులో రూ. 20 వేలు మాత్రమే ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్‌మెంట్ క్రింద ఇస్తోంది మిగతా మొత్తం రూ. 7 వేలు మాత్రం ఇవ్వడం లేదు. అదే విధంగా ఎం.సి.ఎ. మరియు ఎం.బి.ఎ. కోర్సులకు కూడా ఫీజు రిఎంబర్స్‌మెంట్ క్రింద మొత్తం సొమ్మును ప్రభుత్వం ఇవ్వడం లేదు. "నిండా మునిగినోడికి చలి లేదు" అన్నట్టుగా పి.జి. విద్యార్థులకు కూడా ఫీజు క్రింద చెల్లించిన మొత్తం సొమ్ము ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్‌మెంట్ క్రింద ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా? గౌరవ మంత్రి గారు తమరి ద్వారా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి (అనంతపురం): థ్యాంక్యూ సార్, ప్రభుత్వ కళాశాలల్లో మరియు మునిసిపాలిటీ పరిధిలో కూడా మెరుగైనటువంటి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికి కూడా ప్రధానంగా ఈ ప్రైవేట్ కళాశాల మీద కూడా కొంత నియంత్రణ ప్రభుత్వానికి ఉండాల్సిన అవసరముంది. ప్రైవేట్ కళాశాలలైన ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు ఎందుకంటే కె.జి. నుండి పి.జి. విద్య వరకు అని అన్నారు కాబట్టి ప్రభుత్వపరంగా అధిక ఫీజులు, డొనేషన్ల రూపంలో వసూలు చేయకుండా ఉండేట్టుగా ఒక నిర్దిష్టమైన విధానాన్ని ప్రభుత్వపరంగా

విధించాలి. గవర్నమెంట్ నార్మ్స్ ప్రకారం ఫలానా క్లాస్‌కు ఫలానా మొత్తం ఫీజు క్రింద వసూలు చేయాలని ప్రభుత్వం నిర్దేశించినప్పటికి కూడా పలు రకాలుగా ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యార్థిని, విద్యార్థుల వద్ద నుంచి వసూలుచేస్తోన్న పద్ధతిని అవలంభిస్తున్నాయి. దాని మీద ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ఫీజు మొత్తాన్ని నియంత్రించాలి. ఎందుకంటే, ఈ రాష్ట్రంలో విద్య అనేది చాలా వ్యాపారం అయింది. విద్యను వ్యాపారంగా మార్చేటటువంటి వ్యక్తులున్నప్పుడు ప్రభుత్వపరంగా ఎంత ప్రయత్నం చేసినా కూడా అనుకున్నట్టి ఫలితాలు పేదవాడికి అందేటటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదు. అందుచేత దయచేసి ప్రభుత్వపరంగా ఒక నిర్దిష్టమైనటువంటి విధానాన్ని ఫీజుల విషయంలో ప్రైవేట్ యాజమాన్యాలను నియంత్రించే విధానాన్ని ప్రత్యేకంగా ప్రభుత్వం నుంచి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రవణ్ కుమార్ గారూ ....

9.30 AM

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ): అధ్యక్షా, ఉచిత విద్యను అందించి పేద విద్యార్థులను ఆదుకోవడమే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రిగారు చెప్పిన సమాధానం ప్రకారం తెలుస్తోంది. గౌరవసభ్యులు చెప్పినట్లు ప్రయివేటు ఉన్నత పాఠశాలల్లో రకరకాల పేర్లతో ఫౌండేషన్ స్కూళ్లని, ఒలింపియాడ్ స్కూళ్లని, మోడల్ స్కూళ్లని, టెక్నో స్కూళ్లని పెట్టి ఆ పాఠశాలల్లో ఏమి చెబుతారు, ఎలా చెబుతారనేది ప్రభుత్వం నిర్దుష్టంగా ఏదైనా ఆలోచన చేసిందా? ఈ టెక్నో స్కూళ్లకు, ప్రభుత్వ మునిసిపల్ స్కూళ్లకు బోధనా విధానంలో ఏమైనా తేడాలున్నాయా? పేర్లు పెట్టుకుని డబ్బులు ఎక్కువగా వసూలు చేసుకోవడంలో ఏదైనా ఆలోచన ఉందా అనే విషయాన్ని కూడా ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరముంది.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు వచ్చిన తర్వాత జిల్లాపరిషత్ పాఠశాలలు అభివృద్ధి చెందిన మాట వాస్తవం. అయితే, ఇంటర్మీడియట్ విద్యపై ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి నియంత్రణ లేదేమోనని అనిపిస్తోంది. ప్రభుత్వ పరంగా ఒక ఇంటర్మీడియట్ కళాశాలను పెట్టాలని అనుకున్నప్పుడు ఇంత ఆటస్థలం, ఇన్ని క్లాసురూములు ఉండాలని ఖచ్చితమైన నిబంధనలు ఉన్నాయి. కానీ, విజయవాడ, గుంటూరు లేదా ఏ చిన్నపాటి పట్టణానికి వెళ్లినా అనేక కళాశాలలు అపార్టుమెంట్లలో నడుస్తున్నాయి. ఆ అపార్టుమెంట్లలో నడిచే కళాశాలలకు ఈ నిబంధనలు వర్తిస్తున్నాయా, లేదా? ఇది అడ్మిషన్ల సీజన్. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలను వ్రాయకముందే ఇంటర్మీడియట్‌లో జాయిన్ చేసుకోవడానికి మార్కెటింగ్ ఏజెంట్లు వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి కాంటాక్టు చేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు లేదా మొబైల్ నెంబర్లు వారు సేకరించడంలో అధికారుల పాత్ర ఏదైనా

ఉన్నదా? ఎందుకంటే, వారి మొబైల్ నెంబర్లు మరియు ఇంటి ఫోన్ నెంబర్లు వారివద్ద ఉన్నాయి. మీ పిల్లలు పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నారు, ఆ తర్వాత ఇంటర్మీడియట్ మా కళాశాలలోనే జాయిన్ చేయించండని వారికి ఫోన్‌లు వస్తున్నాయి. ప్రయివేటు కళాశాలలకు చెందిన వారికి విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు ఎక్కడ నుంచి వస్తున్నాయి?

అధ్యక్షా, ఈ కళాశాలకు ఆటస్థలం ఉందని, ఈ కళాశాలకు అనుమతి ఉందని, ఈ కళాశాలకు ల్యాబ్ ఉందని ప్రభుత్వం ప్రకటించవలసిన ఆవశ్యకత ఉంది. ఎందుకంటే, ఇంటర్మీడియట్ విద్యను రక్షించవలసిన పరిస్థితి ఉంది. ఇటీవల ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు జరిగినపుడు వార్తాపత్రికల పతాక శీర్షికలలో మనం గమనించాము. చాలా ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఎం.పి.సి. లేదా బై.పి.సి. చదువుతున్న విద్యార్థుల్లో ప్రాక్టికల్స్ పరీక్షలు స్వయంగా చేయని విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉందని, అటువంటి కళాశాలల సంఖ్య ఎక్కువగా ఉందని, కనీసం సైంటిఫిక్ ఇన్‌స్ట్రుమెంట్లని కూడా చూడని విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉందని వార్తాపత్రికలలో మనం గమనించడం జరిగింది. ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించి అనేక విషయాలపై రాష్ట్రప్రభుత్వం దృష్టి సారించాలి. అంతేగాక, ఏయే కళాశాలలకు అనుమతులు ఉన్నాయి? కళాశాలలు నిజంగా కోఆపరేటివ్ సెక్టార్‌లో నడుస్తున్నాయా, ప్రభుత్వం యొక్క ఎయిడ్ ద్వారా నడుస్తున్నాయా లేదా అనేది చూడాలి. వారంతట వారు వేలాదిమంది విద్యార్థులను చేర్చుకోవడం, ఒక్కొక్క విద్యార్థికిచ్చే స్పేస్ విషయంలో కూడా ఇబ్బందులు కూడా ఉన్నాయి. హాస్టళ్ల నిర్వహణలో కూడా లక్షలాది రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రులనుంచి వసూలుచేయడం జరుగుతోంది. ఇది చాలా దారుణం. ఈనాడు వార్తాపత్రికలో ఒకసారి ఆర్టికల్‌ను కూడా దీనిపై ప్రచురించడం జరిగింది. మధ్యతరగతి ప్రజలు తమ స్వేదం, రక్తాన్ని ధారపోసి తమ పిల్లల ఇంటర్ విద్యకోసం ఖర్చుపెడుతున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని మనం గమనించాలి. దీనిపై ఖచ్చితంగా విద్యాశాఖ అలర్ట్ అయి అడ్వాన్సుగా రేపు జరగబోయే అడ్మిషన్ల లోపుగానే ఈ చర్యలన్నీ కూడా తీసుకుని విద్యార్థులను వారి తల్లిదండ్రులను, ఇంటర్ విద్యపై ఉన్న ఒత్తిడి నుంచి అటు ఆర్థికపరమైన భారం నుంచి, ఇటు నాణ్యమైన విద్యను ఇంప్రూవ్ చేసే దిశగా మనం ఆలోచన చేయాలని తమద్వారా ప్రభుత్వాన్ని నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ...

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి (వ్యవసాయ శాఖామంత్రి): అధ్యక్షా, శ్రీ పల్లె రఘునాథరెడ్డి గారు అడుగుతూ, ఉన్నత విద్యకోసం పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదలైన వాటికి ఎంత మొత్తాన్ని చెల్లిస్తున్నారని అడిగారు. మొత్తం పాఠశాల విద్యకు రూ.18,306 కోట్లు మనం ఈ సంవత్సరం ఖర్చుచేస్తున్నాము. పాఠశాల విద్య, ఉన్నతవిద్య, ఇంటర్మీడియట్ విద్య, విశ్వవిద్యాలయ విద్య, సాంకేతిక

విద్య మొదలైన అన్నింటికోసం స్కాలర్‌షిప్పుల కోసం రూ.2886 కోట్లు మనం ఖర్చుచేస్తున్నాము. సాంకేతిక విద్యకోసం రూ.765 కోట్లు ఈ సంవత్సరం ఖర్చు చేస్తున్నాము. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌లో 534757 మంది విద్యార్థులకు మూడు క్వార్టర్లలో రూ. 152.38 కోట్లు, గత సంవత్సరం రూ. 249 కోట్లు ఖర్చుచేశాము. 4వ క్వార్టరు నిధులు ఇంకా ఖర్చుచేయవలసిన అవసరముంది. ఉన్నతవిద్యలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌తో కలిపి సాంకేతిక విద్య, కళాశాల విద్య, విశ్వవిద్యాలయ విద్య అంతా కలిపి 9.94 లక్షల మంది విద్యార్థులకు రూ. 2391 కోట్లు మనం ఖర్చుచేయడం జరుగుతోంది.

అధ్యక్షా, సభ్యులు శ్రీ శ్రావణ్ కుమార్ గారు అడిగిన ప్రశ్నకు, కొన్ని కళాశాలలు అద్దె భవనాల్లో నడుపుతున్నారనే విషయంలో ఇంటర్మీడియట్ కళాశాలల్లో మంజూరైన వాటికి నిబంధనలు ప్రకారమే మంజూరుచేయడం జరుగుతోంది. మౌలికసదుపాయాల విషయంలో ఏవైతే కళాశాలల్లో నిబంధనలు పాటించలేదో 284 జూనియర్ కళాశాలల గుర్తింపును ఈ సంవత్సరం విత్‌డ్రా చేయడం, రద్దుచేయడం జరిగింది. అందువల్ల ఎవరైనా సరే ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ప్రభుత్వ కళాశాలలను నడపవలసిన అవసరముంది. ఆ విధంగా లేనపుడు తప్పకుండా ఆ కళాశాలల అనుమతులు రద్దుచేయడం జరుగుతుంది.

అదేవిధంగా, ప్రయివేటు మరియు కార్పోరేట్ కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని సభ్యులు శ్రీ ప్రభాకర్ చౌదరి గారు కూడా అడిగారు. పిల్లలను ఒత్తిడికి గురిచేసి కార్పోరేట్ మరియు ప్రయివేటు పాఠశాలల్లో పెట్టడం విషయంలో తల్లిదండ్రులు కూడా ఆలోచించవలసిన అవసరముంది. ప్రభుత్వ టీచర్లు మరియు సిబ్బంది కూడా మంచి మనసుతో ఆలోచించవలసిన అవసరముంది. ఈరోజు ఏ పిల్లల కోసం అయితే ఉద్యోగ వ్యవస్థలో వారు ఉన్నారో, వారికి జాబ్ సెక్యూరిటీ ఉంది, పదవీవిరమణ చేసిన తర్వాత కూడా వారికి పెన్షన్లు వస్తున్నాయి. ఏ పిల్లల చదువుల కోసం వారు నియమించబడ్డారో ఆ పిల్లల చదువుల విషయంలో ప్రయివేటు మరియు కార్పోరేట్ పాఠశాలల కంటే మంచి పర్‌ఫార్మన్స్ ఇచ్చి, ఆ బిడ్డల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించవలసిన అవసరముంది. అటువంటపుడు ఆటోమేటిక్‌గా ప్రభుత్వ పాఠశాలల్లోనే ఎక్కువమంది పిల్లలు చదువుకుంటారు. తల్లిదండ్రులపై కూడా ఆర్థికభారం ఎక్కువగా పడకుండా ఉంటుంది. ఆ దిశగా తల్లిదండ్రులు కూడా ఆలోచించవలసిన అవసరముందని నేను తెలియజేస్తున్నాను. విద్యార్థుల మొబైల్ నెంబర్లు లేదా వారి తల్లిదండ్రుల మొబైల్ నెంబర్లు డేటాను సిబ్బంది బయట వారికి ఇవ్వడానికి వీలు లేదు. ఆ విధంగా ఎవరైనా ఇచ్చినపుడు తప్పకుండా వారిపై చర్యలు తీసుకుంటామని మీద్వారా నేను సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Question No. 3593 (12) Minister for Marketing.

09.40 AM

రాష్ట్రంలో పాల ఉత్పత్తి

ప్రశ్న నం.3593 (12)

సభ్యులు శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

గౌరవ నీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) మన రాష్ట్రంలో పాల ఉత్పత్తిని పెంచే ఒక లక్ష్యంతో గతంలో పశుక్రాంతి పథకం క్రింద ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చిన పాడి పశువులు స్థానిక వాతావరణ పరిస్థితులకు తట్టుకోలేక మరణించినందువల్ల ఆశించిన లక్ష్యం నెరవేర లేదన్న విషయం ప్రభుత్వానికి తెలుసా ?

ఆ) ఇతర రాష్ట్ర పాడి పశువులు మరణిస్తున్నప్పటికి కూడా అధికారులు ఇప్పుడు కూడా అదే విధానాన్ని కొనసాగిస్తున్నారన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడమయిందా ?

ఇ) అయితే రాష్ట్రంలో స్థానిక పాడి పశువులలో పాల దిగుబడిని పెంచడానికి మరియు రాష్ట్రంలో పాల ఉత్పత్తిని పెంచే లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

పశుసంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ సీహెచ్. నారాయణ రెడ్డి) గారి సమాధానం

అ) లేదండీ. అయితే స్థానిక వాతావరణ పరిస్థితులకు తట్టుకునే అంశాలే కాకుండా జీవక్రియా రాహిత్య, ఒత్తిడి, గాయాలు మరియు ప్రమాదవశాత్తు మరణాలు మొదలైనటువంటి కారణాల వల్ల కొన్ని సందర్భాలలో ఇతర రాష్ట్రాల నుండి తీసుకు వచ్చిన పశువులు మరణించాయి.

అధ్యక్షా మొదటి ప్రశ్నకు మా అధికారులు అయితే లేదండి అన్నారు. వాస్తవం అధ్యక్షా. పాల ఉత్పత్తి పెంచే లక్ష్యంతో పశుక్రాంతి లక్ష్యం కింద పాడిపశువులను ప్రక్క రాష్ట్రాల నుండి తీసుకువచ్చినప్పుడు కొన్ని పశువులు చనిపోయేది వాస్తవమే.

ఆ) రాష్ట్రంలో పాల ఉత్పత్తిని పెంచడమే కాకుండా సంకరణాన్ని నివారించడంతోపాటుగా కొత్త మరియు మెరుగైన జెర్మ్ ప్లాస్మాను పరిచయం చేయాల్సిన అవసరం ఉన్నందున ఇతర రాష్ట్రాల నుండి పశువులను తీసుకొచ్చే విధానాన్ని కొనసాగించడమవుతున్నది.

సి) రాష్ట్రంలో పాల దిగుబడిని పెంచడానికి ఇతర రాష్ట్రాల నుండి పశువులను తీసుకొచ్చే కార్యక్రమంతోపాటు అనేక ఇతర పథకాలను రూపొందించి, అమలు చేయడమవుతున్నది. రాష్ట్రంలో

పాల దిగుబడిని పెంచడంలో సహాయ పడుతున్న ఊరూరా పశు గ్రాస క్షేత్రాలు, మెగా పశు గ్రాస క్షేత్రాలు, గడ్డి పంపిణీ, మొత్తం మిశ్రమ రేషన్ (టిఎంఆర్) మరియు సాంద్రీకృత దాణా మరియు సబ్సిడీ ప్రాతిపదిక పై ఇతర ఉత్పాదకాలు వంటి పథకాలను పశు గ్రాస భద్రత విధానం క్రింద వర్తింపచేయడమయింది.

ప్రవేశ పెట్టిన దీర్ఘకాలిక చర్యలలో ఎఐ, ఐవిఎఫ్, లైంగిక వీర్యం, దేశీయ జాతులను ప్రోత్స హించడం వంటివి చేరి ఉన్నాయి. గాలి కుంటు వ్యాధి నియంత్రణ కార్యక్రమం (ఎఫ్ఎండిసిపి) బ్రుసెల్లో సిస్ నియంత్రణ కార్యక్రమం (బిసిపి) మరియు హీమెదరాజిక్ సెప్టేసిమియ (హెచ్ఎస్) బ్లాక్ క్వార్టర్ (బిక్యూ) వ్యాధి నివారక టీకాలు మొదలైనటువంటి వ్యాధి నియంత్రణ కార్యక్రమాలు కూడా పరోక్షంగా పాల దిగుబడిని పెంచడంలో సహాయపడుతున్నాయి. పశువులకు వచ్చే గొంతువ్యాపు, జబ్బ వ్యాపు వ్యాధి, గర్భశ్రావం వంటి జబ్బులకు ఉచితంగా టీకాలు వేస్తున్నాం.

అధ్యక్షా, అధిక పాల ఉత్పత్తుల రాగలవనే ఉద్దేశంతో పంజాబ్ హర్యానా వంటి ఇతర రాష్ట్రాల నుండి పాడి పశువులను కొనుగోలు చేసుకోవడం వాస్తవమే. పాల ఉత్పత్తులను పెంచేందుకు ప్రభుత్వ పరంగా గ్రామీణ ఉపాధి హామీపథకం కింద ఊరూరా పశుగ్రాస క్షేత్రాలను, కిలో రూ.1/–కే గడ్డి పంపిణీ, టిఎంఆర్ రూ.3.50, శైలేజ్ గడ్డి పంపిణి కిలో రూ.2/– లకు సరఫరా చేస్తున్నాం.

అధ్యక్షా, తెలుగు జాతి గేదలే ఇక్కడ ఉండాలంటూ పత్రికల్లో వచ్చాయని పిఠాపురం శాసనస భ్యులు వర్మ గారు సభలో ప్రస్తావించారు, నేను ఆ సమయంలో మండలిలో ఉన్నాను. గతంలో మన రాష్ట్రంలోని జిల్లాల్లో అనగా గుంటూరు జిల్లా వారు కృష్ణా, ప్రకాశం జిల్లాలోనూ, కృష్ణా జిల్లా వారు గుంటూ రు జిల్లాల తోపాటుగా, పాలు అధిక దిగుబడులు కలిగి ఉన్న ఇతర రాష్ట్రాల నుండి గేదలను తీసుకు రావాలన్న గౌరవ ముఖ్యమంత్రి గారి ఉద్దేశం మేరకు మన రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా గేదలను కొనుగోలు చేసి తీసుకురావడం జరుగుతోంది. పంజాబ్, హర్యానా రాష్ట్రాల గేదలతోపాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా అధిక పాల దిగుబడులు కలిగిన గేదలను గుర్తించి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వ పరంగా అనుమతులు ఇవ్వడం జరిగింది. ఇంకా చెప్పాల్సిన మరో ఏడు, ఎనిమిది విషయాలను గౌరవ సభ్యులు అడిగిన తరువాత చెప్పడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ ః రాజేంద్రప్రసాద్ గారు..

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ః నమస్కారం అధ్యక్షా, మంత్రి గారు మూడు విషయాలు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఒకటి ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చిన పశువులు మరణించాయి. ఇదే అధ్యక్షా మేము కూడా కోరుకుంటుంది. మరణించాయి అనేది వాస్తవం అయితే మరణించకుండా ఉండటానికి ప్రభుత్వం తరఫున పశు సంవర్ధక శాఖ.. వారికి ఉన్న మౌలిక సదుపాయాలు ఏంటీ, గతంలో ఎన్ని పశువులు ఉన్నాయి, ఇప్పుడు ఆ పశువుల సంఖ్య ఎందుకు తగ్గింది. పక్క జిల్లా నుండి ఈ

జిల్లాకు, ఈ జిల్లా నుండి పక్క జిల్లాకు సంకరణ ఆపాలి అనే ఆలోచన మంచిది. మేలు రకాలైన పశువులను ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడకు తీసుకు వచ్చినప్పుడు ఆ పశువుల పాల ఉత్పత్తి తగ్గిపోయిన తరువాత ఎదకు రావడానికి మనం ఈ పంపిణీ కార్యక్రమం పెట్టుకున్నాం. ఈ రాష్ట్రంలో బలహీన వర్గాలు ఎక్కడైతే ఉన్నాయో వారి ఆదాయ పెంచడానికి గ్రామీణాభివృద్ధి జరుగాలంటే గ్రామాలు పాడి-పంటలతో కళకళలాడాలనే ఉద్దేశంతో, పాడిపరిశ్రమను అభివృద్ధి చేయాలనే మంచి ఆలోచన ప్రభుత్వ చేస్తుంది. అందులో ఏమి పొరపాటు లేదు. కాని కార్యాచరణకు వచ్చే సరికే ఇతర రాష్ట్రాల నుండి పశువులను ఏవైతే ఇక్కడకు తీసుకు వస్తున్నారో అవి ఏడు, ఎనిమిది నెలలు పాలు ఇస్తున్న తరుణంలో హీట్ వచ్చినప్పుడు ఆ హీటుకు ఇన్‌సెమినేషన్ ప్రభుత్వ పరంగా చేసే వసతులు లేవు అధ్యక్షా. పశువుకు హీట్ వచ్చినప్పుడు ఆ హీట్‌ను గుర్తించే వసతులు కూడా లేవు. ఎందుకంటే ఈ రోజున ఒక దళిత కుటుంబం అభివృద్ధి చెందేందుకు వారి జీవన ప్రమాణాలను మార్చడానికి మనం సహాయపడుతున్నాం, అదే విధంగా ఒక బి.సి.లకు పశువులను పంపిణీ చేస్తున్నాం. అక్కడ గుండు ఉండదు, Artificial Insemination జరగాల్సి ఉంటుంది. జరగాలి అంటే సమీపంలో పశు వైద్యశాల ఉండాలి. లేదా సరైన సమయంలో దానిని గుర్తించాలి. ఆ హీట్ కరెక్ట్ టైంలో చేయకపోయినట్లైతే అది Flop అవుతుంది అంత వ్యయంతో విలువ కలిగిన పశువును కొనుగోలు చేసుకుంటే ఉపయోగపడకుండా ఆ ఇంటిలో ఉందంటే అది పేదవాడు మోయలేనంత భారం అవుతోంది. అనవసరంగా పశువులు Slaughter houses కు వెళుతున్నాయి. దీనిని కాపాడే విధానం సక్రమంగా లేకపోయినట్లైతే సంకర జాతి, ముర్రా జాతుల పశువులను తీసుకు వచ్చి, లేదా ఎక్కువ పాలు వస్తున్నాయని అనడానికి ఈ రోజు పశువుల సంఖ్య కృష్ణా, గుంటూరు రెండు జిల్లాల పశువుల గణాంకాలు తీయమనండి.. పశువు సంఖ్య తగ్గుతున్నాయి. ఎందుకు తగ్గుతున్నాయనేది ఆలోచించాలి. తక్కువ పశువులతో ఎక్కువ పాలు గణాంకాలు మాత్రం కనిపిస్తున్నాయి. ప్రతి కుటుంబానికి పంటలతోపాటుగా పాడి కూడా ఉండే లాగా చేయాలన్న భావన, సత్ సంకల్పంతో ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేసే విధానంపై మనం ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. అందుకు తగినన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయా అని చూస్తే పశువుల వైద్యశాలలు లేవు, డాక్టర్స్ లేరు Artificial Insemination జరగాలి అంటే ప్రాపర్ టైం లో జరగాలి అంటే సాధ్యమా అధ్యక్షా! అందుకనే ఈ రోజున ఇది కష్టతరంగా ఉంది అని చెప్పాల్సి వస్తుంది. తరువాత ఇక్కడ ఉండే ఉష్ణోగ్రతకు అక్కడ నుండి వచ్చిన గేదలు తట్టుకోలేక పోతున్నాయి. రూ.50వేలు, 60వేలు వెచ్చించి ఒక్కొక గేదను కొనుగోలు చేసి రవాణా ఖర్చులు రూ.10వేలు ఖర్చు అవుతున్నాయి. ఇంత ఖర్చు పెట్టి కొనుగోలు చేసిన పాడి గేదల దూడలు బ్రతకడం లేదు. చెప్పమనండి వారి లెక్కల ప్రకారం కొనుగోలు చేసి తీసుకు వచ్చిన నూరు పశువుల్లో ఎన్ని దూడలు బ్రతుకుతున్నాయో చెప్పమనండి, చనిపోవడానికి కారణాలేంటో చెప్పమనండి అది చర్చించాల్సిన అవసరం ఉందని తమ ద్వారా మంత్రి వర్యులను అడుగుతున్నాను. ఈరోజు దూడలు బ్రతకడం లేదు సక్రమమైన రీతిలో గేదలు కూడా బ్రతుకడం లేదు పశువులకు ఏదైనా జబ్బు వస్తే సకాలంలో చికిత్స చేసుకోలేక పోతున్నాం అదే దేశవాళీలో అయితే.. దేశవాళీ

పశువులు కలిగిన రాష్ట్రాల్లో మన పక్క రాష్ట్రాలు అయిన తమిళనాడు, తెలంగాణా, ఒడిశా రాష్ట్రాల్లోను ఉన్నాయి. ఆ రాష్ట్రాలు తీసుకోమని కోరుతున్నాయి. కాని హర్యానా రాష్ట్రంలోనే కొనుగోలు చేసి తీసుకురావాలంటే అది కరెక్ట్ కాదని నా ఉద్దేశం.

మిస్టర్ స్పీకర్ ః శ్రావణ్ కుమార్ గారు..

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ ః అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో పశువులు చనిపోతున్నాయన్న మాట వాస్తవం అని ఒప్పుకున్నారు. డీఆర్‌డీఏ ద్వారా కాని, ఎస్సీ కార్పోరేషన్, బీసీ కార్పోరేషన్, కోఆపరే టివ్ డెయిరీస్ ద్వారాను రాష్ట్రంలోని పేదవర్గాల వారికి పశువులు కొనుగోలు చేసి ఆ యా కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని ఇస్తున్నారు. ఈ విధానం మంచిదే హర్యానా నుండి తీసుకు వచ్చి ఇవ్వాలనే ప్రభుత్వ ఉద్దేశం. కారణం ఏమంటే గతంలో ఉండే విధానం ఏమనగా ఒకే గేదను 25–30 ఇళ్లకు తిప్పుతూ వారందరూ రుణం పొంది గేద గొనుగోలు చేస్తున్న విధానాన్ని మనందరం చూస్తున్నాం. విధానం మంచిదే పెట్టారు. కాకుంటే జరుగుతుందేంటి ఇచ్చిన రూ.50వేలు డీఆర్‌డీఏలో డ్వాక్రా మహి ళలకు రుణాలు ఇస్తున్నామో, అలాగే ఎస్సీ కార్పోరేషన్ ద్వారా లోన్ ఇస్తున్నామో దానికి తోడు గేద రవా ణా ఛార్జీలు పదివేల రూపాయలు ఖర్చు అవుతున్నాయు. ఆ గేదలు ఇక్కడకు చేరి ఈ వాతావరణానికి తట్టుకుని నిలబడే దాకా పశు సంవర్థక శాఖ బాధ్యత తీసుకోవాల్సి ఉంది. అలా చేయకపోతే ఈ రుణం కట్టుకోలేక పోతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ పేదవర్గాల ఆదుకోవాలంటూ ముందుకు తీసుకు వస్తున్నామో ఆ యా వర్గాలు ఆర్థికంగా Red trap లో పడిపోయే ప్రమాదం ఉంది అధ్యక్ష. ఇదొక ముఖ్యమైన అంశం దీనిపై ప్రభుత్వానికి సూచన ఏమంటే కచ్చితంగా పశువులను తీసుకువచ్చి stebilize అయిన తరువాత ఇక్కడ అప్పగించే బాధ్యతను డిపార్టుమెంట్ కాని లేదా ఏజన్సీలు అయినా తీసుకోవాల్సి ఉందని కోరుతు న్నాను. అది కాకుండా పాడిపశువులు డిపార్టుమెంట్ వారు సప్లై చేస్తున్నారు, వారి పర్యవేక్షణలోనే జరు గుతోంది. కాకపోతే మా నియోజకవర్గంలో పశుసంవర్థక శాఖను గమనించాను వీరు పశు వైద్యశాలను దాటి బయటకు వెళ్లి పనిచేయరు. పశువులు వైద్యశాలకు తోలుకు వస్తేనే వైద్యం చేస్తారు. అనేక సార్లు గమనించాను. మీ వైద్యశాల పరిధిలో ఉండే గ్రామాలలో కూడా క్యాంప్‌లు నిర్వహించాలి. డాక్టరు గారు గ్రామాలకు వస్తారు, అత్యవసర సమయంలో పలానా గ్రామంలో అందుబాటులో ఉంటారనే సమా చారం ఉంటే మరింత సర్వీసును అందించే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు ప్రణాళిక ప్రకారం గ్రామాలను సందర్శించాలనేది వారి జాబ్ చార్ట్‌లో లేదనేది డాక్టర్ల ద్వారా సమాచారం తెలుసుకున్నాను. ప్రణాళికతో పని చేయడం ద్వారా వెనువెంటనే వెళ్లి వైద్యం చేయడానికి అవకాశం ఉంటుంది. పశువైద్యంలో శిక్షణ పొందిన వారిని గోపాల మిత్రులుగా గతంలో నియమించే వారు. ఆ గోపాల మిత్రులు కూడా పనిచేస్తున్న దాఖలాలు ప్రస్తుతం ఎక్కడా కనిపించడం లేదు. ఏ వర్గాలు అయితే అభివృ ద్ధి చెందాలని పశువుల కొనుగోలుకు రుణాలు ఇస్తున్నామో, గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలోని ప్రతీ కుటుంబం నెలకు పదివేల రూపాయలు సంపాదించుకోవాలనే ఆలోచనతో వివిధ పథకాలు ప్రవేశపెట్టారో

అందులో భాగంగా పశువుల కొనుగోలుకు రుణాలు పొందిన వారు వారి పశువులు చనిపోయిన సందర్భంలో కొద్దికాలం సమయం నిర్ణయించుకుని కొనుగోలు చేసిన అనంతరం నిర్ణీత సమయంలోగా చనిపోయిన పశువు తాలూకూ చెల్లించాల్సిన రుణం నుండి విముక్తి కలిగించేందుకు ఆలోచించాలి లేదా ప్రభుత్వంలోని ఏదో ఒక యంత్రాంగం ఆ బాధ్యతను తీసుకునే ఏర్పాటు చేయాల్సి ఉంది.

09.50AM.

హరియానా నుంచే మేలు జాతి పశువులు, అక్కడ చల్లటి వాతావరణం నుంచి సౌత్ ఇండియాలో ఉన్న వేడి వాతావరణంలో వచ్చినపుడు ఏవైతే తట్టుకునేలాంటి species ఉన్నాయో వాటిని సజెస్ట్ చేసి వాటినే సప్లయి చేస్తే పాల ఉత్పత్తి పెరగటానికి, మనము ఇచ్చిన డబ్బుకి న్యాయం జరుగుతుందని నేను ప్రత్యేకంగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: సూర్యారావుగారు, బ్రీఫ్‌గా చెప్పండి. Time is not enough.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు): అధ్యక్షా, ఇవాళ ఆంధ్రప్రదేశ్ మన కొత్త నూతన రాష్ట్రం, ఒక వ్యవసాయాధారిత రాష్ట్రం అధ్యక్షా. ఈ రాష్ట్రంలో ప్రత్యేకంగా ఈ పాడి పరిశ్రమను, పశు సంపదను మాత్రమే మనం పెంపొందించుకోవాలి, దానిని పరిరక్షించుకోవాలి అన్న ఒక ప్రధానమైన ఆర్థిక వనరులను పెంచుకోవడానికి ఈ పశు సంపదే ముఖ్యమైన కారణం. అందుచేత ఈ సందర్భంలో హరియాణా నుంచి తీసుకొచ్చినటువంటి, ఇప్పటికే మన రాష్ట్రంలో లెక్కలేసుకుంటే కొన్ని లక్షలు దాటి ఉంటాయి. ఇప్పటికీ కూడా నికరమైన గణాంకాలు పశు సంపద ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఎంత ఉంది. మనం ఎంతసేపూ మనుషులే 5 కోట్ల మంది.. 5 కోట్ల మంది అని చెబుతున్నాము తప్ప సేమ్ మనం కూడా పశు సంపద ఇన్ని కోట్లు కలిగిన రాష్ట్రంగా మనం చెప్పుకోవాలి. ఇది ఓన్లీ వ్యవసాయాధారితం. వ్యవసాయాధారితం అన్నప్పుడు పశుగ్రాసము, పశుగణాభివృద్ధి ఇవన్నిటికీ మిలితమైనది. ఇప్పుడు చాలామంది స్నేహితులు నాతో చెప్పినట్లుగా ఈ పశువులు గర్భం దాల్చినప్పుడు గాని, లేకపోతే గర్భం దాల్చేముందు తీసుకోవలసిన ప్రికాషన్స్ గాని అధికారులు పెద్దగా శ్రద్ధ చూపించని పరిస్థితులు కనపడుతున్నాయి.

పూర్వ కాలంలో ఏ గ్రామం వెళ్లినా పాడి పశువులు కూతలతోటి, వాటియొక్క కలయికతోటి గ్రామాలన్నీ సందడిగా కనపడేవి. ఇవాళ నేను ఏమంటున్నానంటే ప్రత్యేకంగా ఈ ప్రభుత్వం ఈ పశు గణాభివృద్ధి, పశు సంపదను అభివృద్ధి చేసే విషయంలో ఒక ప్రత్యేకమైన అవేర్‌నెస్ క్యాంపులు గ్రామాల్లో

గాని అదేవిధంగా సంబధిత అధికారుల్లో గాని తీసుకురావడం, తర్వాత ఏదైతే అనారోగ్యంతో ఉన్నాయో, పూర్వకాలం వెటర్నరీ మొబైల్ హాస్పిటల్స్ పెట్టేవాళ్లం. మీకు కూడా తెలుసు అధ్యక్షా. అటువంటివి మరలా తిరిగి ఇప్పుడు మనం ప్రారంభించుకుని నాలుగైదు గ్రామాలకు వారానికి ఒకటి, రెండు పర్యాయాలు మొబైల్ వెటర్నరీ హాస్పిటల్స్ అనేవి తిరుగుతూ ఆ గ్రామాల్లో ఉన్నటువంటి... మనుషులం అయితే ఎక్కడికైనా, ఎంత దూరం అయినా వెళ్లి వైద్యం చేయించుకోడానికి అవకాశాలు ఉన్నాయి. పశువులు అనేవి చెప్పలేవు, ప్రత్యేకంగా వాటిమీద ఒక రైతు గాని, ఒక వ్యక్తి గాని ఎవరైతే ఆధారపడి ఉన్నాడో ఆ వ్యక్తి కూడా పెద్దగా ప్రాధాన్యత చూపించే పరిస్థితులు కనపడటం లేదు. అందుచేత రెండు రకాలుగా పబ్లిక్‌లో ఒక అవేర్‌నెస్ తీసుకురావాలి. ప్రభుత్వం కూడా తనకు తానుగా ఈ పశు సంపదను పెంపొందించుకోవడానికి ఒక మెరుగైన ఆలోచనతో నడవాలని నేను ఈ సందర్భంగా మన ప్రభుత్వానికి, మరీ ముఖ్యంగా మంత్రిగారికి తెలియజేసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః రవికుమార్‌గారు.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస)ః అధ్యక్షా, వేరే రాష్ట్రాల నుంచి ఆవులను గాని, గేదెలను గాని తీసుకొచ్చే విధానం ప్రభుత్వ పరంగా ఆలోచన మంచిదే అయినా, అమలులో లోపాలున్న మాట సహచర శాసనసభ్యులు చాలామంది సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇందులో శ్రీకాకుళం, విజయనగరం ఉత్తరాంధ్రా జిల్లాల్లో గేదెలు కన్నా ఆవులను ఎక్కువగా పెంచుతారు. అక్కడ ఇచ్చే వెనుకబడిన తరగతులకు గాని, ఎస్సీలకు గాని, ఎస్టీలకు గాని మనం ఎవరికైతే upliftment కోసం ఇస్తున్నామో, అందులో ఈ కోయంబత్తూర్ నుంచే ఆవులను తీసుకురావాలని చెప్పి నిబంధన పెడుతున్నారు. దానివలన ఏమంటే అక్కడకు వచ్చేటప్పటికి ఈ ఆవు తట్టుకోలేకపోతుంది. ముఖ్యంగా వాతావరణం, ఆ వేడికి తట్టుకునే పరిస్థితి లేదు. చాలా ఆవులు శ్రీకాకుళం జిల్లాలో తీసుకొచ్చినవి వారం పదిరోజుల్లోనే చనిపోయిన సందర్భాలు అనేకం, కోకొల్లలుగా ఉన్నాయి. వాళ్లకి కొంత సబ్సిడీ, కొంత లోను పోర్షన్‌తో మనం ఇస్తున్నాము. లబ్ధిదారులు ఏమంటున్నారంటే ట్రాన్స్‌పోర్టేషనే మీరు రూ.10,000లు తీసుకునేటప్పుడు మా అప్పే మిగులుతుంది తప్ప, మేము దీనివలన తిరిగి నష్టపోతున్నాము, ఆర్థికంగా ఇంకా చిదిగిపోతున్నామనే ఆందోళనకు ఈరోజు శ్రీకాకుళం జిల్లాలో గాని, ఉత్తరాంధ్రా జిల్లాల్లో గ్రామీణ వాతావరణంలో ఉన్న లబ్ధిదారులందరూ కూడా ఇబ్బందిపడుతున్న మాట వాస్తవం అధ్యక్షా. కాబట్టి, ఒక్క కోయంబత్తూరు అనే కాకుండా, పక్కనున్న ఒడిశా, ఒడిశాలో మాకు చాలా shandies ఉంటాయి. విజయనగరం జిల్లాకు పక్కనే ఆనుకుని ఒడిశా ఉంటుంది, అలాగే శ్రీకాకుళం జిల్లాకు, విశాఖపట్నం

జిల్లాకు కూడా ఉంటుంది. Shandies కూడా in and around ఉంటాయి. కాబట్టి, ఏ రాష్ట్రం నుంచి అయినా ఆ లబ్ధిదారుడికి నచ్చినది కొనుక్కునే విధంగా ప్రభుత్వ నిబంధనలు ఉంటే కొంత వెసులుబాటు ఉంటుందన్నది ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః మృణాళినిగారు.

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి)ః అధ్యక్షా, ప్రత్యేకంగా నిన్న కూడా దీనిమీద చర్చ జరిగింది. ఇది మాత్రం వాస్తవం. ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశంతో ఇతర రాష్ట్రాల నుంచి పాడి పశువులను తీసుకురావాలనేది నిర్ణయించటం మంచిది గానీ, గ్రామాల్లో మాత్రం దీనిపైన వేరే భావం కలుగుతుంది. మాకు నచ్చిన ఆవులను మేము లోకల్‌గా తీసుకుంటాము, ఇతర రాష్ట్రాల నుంచి తీసుకోవటం వల్ల వాతావరణ పరిస్థితులు గాని, ఆహార పరిస్థితులు గాని తేడా రావటం వల్ల ఇక్కడికి వచ్చిన తర్వాత వాటి యొక్క పాల ఉత్పత్తి తగ్గుతుంది, మేము నష్టపోతున్నాము అనేటువంటి విధానం ఏకగ్రీవంగా ప్రజలందరి నుంచి వ్యక్తం అవుతుంది. అది మా యొక్క అందరి భావం అధ్యక్షా.

రెండవ విధానం, పశువులు ఏవైనా చనిపోయినప్పుడు ఇన్స్యూరెన్స్ గాని, దానికి కావలసినటువంటి లోటు ఏవిధంగా తీర్చాలనేది ప్రభుత్వపరంగా లేదు. ఏదైనా ఒక పశువుకి అనారోగ్యం వస్తే ట్రీట్‌మెంట్ ఇవ్వటమో లేదా ప్రత్యేక పరిస్థితిలో ఒకటో, రెండో అయితే వేరు గాని అధ్యక్షా, మా నియోజకవర్గంలో ఈమధ్య జరిగిన సంఘటనలు చూస్తే, కుక్కలు దాడిచేసి ఒకేసారి 20, 30 గొర్రె పిల్లలు చనిపోయాయి. దానికి ఏవిధంగా వాళ్లకి నష్టపరిహారం ఇవ్వాలనేది పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడితో మాట్లాడితే దానిపైన ప్రత్యేక విధానం ఏమీ లేదని చెప్పారు. అలాగే 7, 8 ఆవులు హోటల్స్ నుంచి పప్పు కడిగిన నీరును తీసుకుని వెళ్లి ఉదయమే వాటికి ఆహారంగా పెడితే 7, 8 ఆవులు ఒకేసారి చనిపోయాయి. ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో ప్రభుత్వ పరంగా ఏదైనా, ఒకేసారి ఎక్కువ నష్టపోవడం వల్ల ప్రత్యేక పరిస్థితిలో ఏదైనా ప్రభుత్వ పరంగా ఆర్థిక సహకారం అందించాలనే విధానం ప్రజల్లో ఉంది. గౌరవ మంత్రివర్యులు దానిగురించి ఆలోచించాల్సిందిగా నేను కోరుకుంటున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ః మినిస్టరుగారు.

శ్రీ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి (జమ్మలమడుగు): అధ్యక్షా, మృణాళిని గారు, రవికుమార్‌గారు, సూర్యారావుగారు, శ్రావణ్‌కుమార్‌గారు అందరూ అడిగిన ప్రశ్నలో కామన్‌గా కాకుండా, చాలామంది నా దగ్గరకు వచ్చినప్పుడు ప్రత్యేకంగా ఇదే విషయాలు చాలాసార్లు రెయిజ్ చేసినప్పుడు మా ప్రిన్సిపల్ సెక్రటరీగారు, మేము మాట్లాడిన ప్రకారం పక్క రాష్ట్రాల నుంచే అంటే శ్రీకాకుళం, విజయనగరం వాళ్ల పక్కనుండే ఒడిశా నుండి గాని, చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాల వాళ్ల పక్కన కర్ణాటక నుండి గానీ తెచ్చుకునేదానికి పర్మిషన్ కూడా ఇవ్వడం జరిగింది. మా వాళ్లందరికీ చెప్పడం జరిగింది. కానీ అది అమలుచేయడంలో ఆలస్యం అవుతుందనే ఉద్దేశంతో మళ్లీ మళ్లీ మా అధికారులకు చెప్పడం జరుగుతూ ఉంది. వీళ్లు కూడా జిల్లాలో జె.డి.గారితో మాట్లాడితే దానిని వెంటనే అమలుచేయడానికి వాళ్లు కూడా రెడీగా ఉన్నారు. అది కాకుండా, వాస్తవానికి ఇంకా వీళ్లు చెప్పని విషయాలు, కొందరు ట్రాన్స్‌పోర్టు విషయంలో పర్టిక్యులర్‌గా ఫలానా ట్రాన్స్‌పోర్టు ద్వారానే అన్నప్పుడు కొంత మొత్తం కూడా వాళ్లు ఎక్కువ లాగేది కూడా వాస్తవం. దాని నివారణ కోసం మేము గేదెకు అయితే రూ.15,000లు, ఆవుకు అయితే రూ.10,000లు, మళ్లీ ఈ అమౌంట్ ఖర్చు కాకుండా incentive గా ఇవ్వాలని ప్లాన్ కూడా చేశాము. అది కాకుండా ఇన్స్యూరెన్స్ ప్రీమియం.. గేదెలు గాని, ఆవులు గాని, దూడలు గాని చనిపోయినప్పుడు ఇన్స్యూరెన్స్ గురించి మా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగారికి చెప్పడం జరిగింది. కేవలం 1.5%. ఇప్పటివరకూ గేదె ఖరీదులో మూడున్నర శాతం ఉంది. అది భరించలేని పరిస్థితిలో అది 1.5% అంటే రూ.60,000లో లేక రూ.50,000లో అయినప్పుడు మాగ్జిమమ్ రూ.900లు. ఆ రూ.900 లు భరించినప్పుడు చనిపోతే టోటల్ రికవరీ అవుతుంది. ఇది కూడా సభ్యులందరూ నోట్ చేసుకుని కచ్చితంగా రైతులకు చెప్పాల్సిన అవసరం ఉంది. అది కాకుండా కేవలం రెండు గేదెలకే ప్రభుత్వం పర్మిషన్ ఇస్తుంది. నేను దానికి సవరణ చేసి రూ.1,20,000 లు కాకుండా రూ.2,00,000 వరకూ పర్మిషన్ ఇవ్వాలని సూచన చేయడం కూడా జరిగింది. దానివలన రెండు పశువులు, కొన్ని గొర్రెలు గాని, లేక మేకలు గాని, లేక కొన్ని కోళ్లు గాని అన్నీ కలిసి రెండు లక్షల యూనిట్‌కు వస్తే వాళ్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పోరేషన్ వాళ్లు రెండు లక్షలకు ఒక లక్ష రూపాయల వరకూ వాళ్లు సబ్సిడీ ఇచ్చేదానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు కేవలం యూనిట్ కాస్ట్ చాలామంది బాధపడేది రూ.1,20,000 లే ఇవ్వడం వలన రూ.60,000లే మాకు దక్కుతుంది. ఆ రూ.60,000లలో కూడా చాలావరకు కొందరు ఏజెంట్లు తినటం వల్ల గాని, ట్రాన్స్‌పోర్టు వలన గాని, మాకు దక్కేది పేరుకు రూ.60,000లలో అందులో రూ.30,000లు పోతే రూ.30,000లే మాకు వస్తుందని విషయం చెప్పడం కూడా వాస్తవమే. వీటి అన్నిటికీ నివారణలో భాగంగా మేము క్షుణ్ణంగా ప్రీమియం తగ్గియ్యాలని,

ట్రాన్స్‌పోర్టు ఖర్చు కూడా మేమే భరించాలని, అదేగాకుండా కృత్రిమంగా గర్భాదారణ కోసం కూడా "సుఫలం" అనే స్కీమ్ పెట్టి దాని ద్వారా కూడా గేదెలకు ఫలదీకరణ జరిగేదాని కోసం ఉచితంగా వైద్యం కూడా చేయడం కోసం అందరికీ చెప్పడం జరిగింది అధ్యక్షా.

అంతేగాకుండా సంచార పశు వైద్య శాలలు, అంటే మొబైల్ వెటర్నరీ వెహికల్స్. ఇప్పుడు కేవలం 39 ఉన్నాయి. రాష్ట్రంలో ప్రతీ ఒక్క నియోజకవర్గానికి ఒక్కొక్కటి చొప్పున ఇవ్వాలని కూడా ప్లాన్ చేశాము. అది కూడా ఒక ప్రైవేటు ఏజెన్సీకి పిపిపి విధానంలో ఈ సంవత్సరం ప్రవేశపెట్టేదుంది.

10.00 AM

దానికితోడు, మా శాఖకు బడ్జెట్ అయితే లేదు అధ్యక్షా. ఈ బడ్జెట్ కోసం ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని.. ప్రతిరోజూ కేవలం 12 శాతం మాత్రమే పాల ఉత్పతి ఉంది, రాష్ట్రంలో 20 శాతం ఉత్పత్తి పెంచడానికి ప్రయత్నంలో భాగంగా ఛీఫ్ సెక్రటరి గారికి చెప్పడం జరిగింది. ఈసారి బడ్జెట్‌లో ప్రవేశపెట్టి, సభ్యులు చెప్పిన అన్ని సూచనలతోపాటు, మేము కూడా చాలా విషయాలు పరిశోధన చేసి, పశు ఉత్పత్తి, పాల ఉత్పత్తి పెంచడానికి, జీవాలను, గొర్రెలను, కోళ్లను పెంచడానికి ప్రయత్నాలు చేస్తున్నాం.

(ఈ సందర్భంలో గౌరవసభ్యులు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

MR.SPEAKER: Anything special, you want to talk.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ : ఎస్టీ, ఎస్సీ, బీసీలతోపాటు సన్నకారు, చిన్నకారు రైతులకు కూడా ఈ యూనిట్స్ ఇవ్వగలిగితే పంటలతోపాటు, పాడి పెంచుకోడానికి అవకాశం ఉంటుంది. రెండోవది, Veterinary Farm Houses ప్రతి గ్రామంలో పెట్టగలిగితే చాలా సమస్యలు తగ్గుతాయనే ఉద్దేశంతో ఈ సూచనలు చేస్తున్నాను. ఎందుకంటే Veterinary Farm Houses ఉంటే ప్రతి ఇంటి దగ్గర జాగా ఉండదు, దళితులు, బీసీలకు చిన్న చిన్న ఇళ్లు ఉంటాయి, అదే Farm Houses లాగా ప్రభుత్వం తరఫున కట్టి ఇవ్వగలిగితే, అక్కడకు వచ్చి గేదెలను పెట్టుకుంటారు, పాలు పిండుకొని వెళతారు, మేత కామన్‌గా సొసైటీగా వేస్తుంటారు.

శ్రీ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి : ఫాంహౌజ్‌తోపాటు, స్థలం లేకపోతే Shed House కూడా వేస్తే బాగుంటుంది, ఒక చిన్న వానపాక మాదిరి ఒక ఇంటికి సైడుకు.. ఎందుకంటే చాలాచోట్ల సిటీల్లో ఉండేవారికైతే ఖాళీ స్థలం ఉండదు, ఇంటికి పక్కనే షెడ్ హౌజ్ రెండు లక్షల యూనిట్లు చేయడం జరగాలనే ఉద్దేశంతో ప్లాన్ చేశాం. గౌరవసభ్యులు శ్రావణ్ కుమార్ గారి మరొక పాయింట్లో భాగంగా కొన్ని రోజులపాటు మేము ఒకచోట పక్కరాష్ట్రాల నుంచి తెచ్చిన పశువులను మా మార్కెటింగ్ శాఖలోని Agriculture Market Committee (AMC) లో పది రోజులపాటు ఉంచి, పరిస్థితులనుబట్టి, ఇన్సూరెన్స్ ఏర్పరచిన తరువాత వాళ్ల ఇళ్లకు పంపిస్తే ఒక రెగ్యులరైజేషన్ కూడా జరుగుతుంది. ఇది కూడా మా ప్లాన్‌లో ఉంది అధ్యక్షా.

శ్రీ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి : ఎస్సీ, ఎస్టీలకు ముద్ర స్కీం అమలు అవుతుంది అధ్యక్షా, Government of India..

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ : ఎస్సీ, ఎస్టీ, బీసీలు కాకుండా మిగతా వారికి అంటే చిన్న, సన్నకారు రైతులకు...

శ్రీ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి : ఎస్సీ, ఎస్టీ, బీసీలు కాకుండా మిగతా వారికి చిన్న, సన్నకారు రైతులకు ముద్ర లోన్స్.. అందులో సబ్సిడీ అయితే ఉండదు, ముద్ర లోన్స్ ఈసారి Government of India పెట్టిన ప్రకారం ప్రతి ఒక్కరికీ కిసాన్ కార్డ్ ఇచ్చి, ఆ కార్డు ద్వారా ఇవ్వాలని...

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ : మన చరిత్ర చూసుకుంటే మన సంపద పశువులు, తరువాత మనం వ్యవసాయదారులమయ్యాం. పాడిపంటలో పాడి ముందు, అది మన సంపద. ఇందులో కులం, మతం కాకుండా అందరికీ దక్కేలాగా చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి : ఇంతకుముందు వ్యవసాయ మంత్రి గారు చెప్పినపుడు.. ప్రభుత్వం దగ్గర నిధులు లేనప్పటికీ, ముద్రాలోన్స్ కూడా ఈ సంవత్సరం ముద్రాలోన్ ద్వారా కిసాన్ కార్డు ఇచ్చి, కోళ్లు, పశువులు పెంచడానికి గతంలో ఈ ముద్రాలోన్స్ అప్లై అయ్యేది కాదు, ఈ బడ్జెట్‌లో ముద్రాలోన్స్ కూడా అప్లై అవుతుంది, అందరికీ ఇవ్వడానికి ఆస్కారం ఉంది.

MR.SPEAKER: OK, Question No: 3652 is postponed, Question No: 3615 Minister for Mines.

రాళ్ళ గనుల కార్మికులకు భద్రతా ఏర్పాట్లు

ప్రశ్న నెం. 3615(14)

సర్వశ్రీ అశోక్ బెందాళం,
డా.అప్పలనాయుడు కొండపల్లి, ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలోని క్వారీలలో ఎటువంటి భద్రత చర్యలు లేనందువల్ల చాలామంది కార్మికులు ప్రమాదాలకు గురవుతూ చనిపోతున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా;

బి) అయితే, క్వారీలలో 2014 నుండి ఇప్పటి వరకు చనిపోయిన కార్మికుల సంఖ్య ఎంత?

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీ సుజయ కృష్ణ రంగారావు) సమాధానం

ఎ) కొన్ని సంఘటనలు జరిగాయి.

బి) 2014 నుండి 4 సంఘటనలు జరిగాయి.

వివరాలను అనుబంధంగా జతపరచడమయింది.

<u>అనుబంధం</u>

వరుస సంఖ్య	క్వారి పేరు,ప్రదేశం	ప్రమాదం జరిగిన తేదీ	చనిపోయిన కార్మికుల సంఖ్య	కారణం
1	మెసర్స్ శ్రీనివాస గ్రానైట్స్, బల్లికురవ మండలం, ప్రకాశంజిల్లా	09.05.2017	3	భారీ గ్రానైట్ బ్లాక్ ను పగలకొడుతున్నందువల్ల.
2	వైష్ణవి స్టోన్ క్రషర్, ఫిరంగి పురం, గుంటూరు జిల్లా.	27.05.2017	7	బండరాళ్లు మరియు మట్టి పెళ్లలు

				జారిపడటం వల్ల.
3	శ్రీ శ్రీనివాస స్టోన్‌క్రషర్, పరిటాల, కృష్ణాజిల్లా.	28.06.2017	1	పైనుండి పెద్ద రాయి పడిన కారణంగా.
4	ఎ) శ్రీ సత్య స్టోన్ క్రషర్, గరుడబిల్లి గ్రామం, విజయనగరం జిల్లా.	11.12.2017	1	పైనుండి వదిలిన బండరాళ్లు పడిన కారణంగా.
	బి) మెసర్స్ ఎస్ కె సర్వాగి మరియు కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొబ్బిలి (మండలం), విజయనగరం జిల్లా	12.12.2017	2	గని పై భాగం నుండి రాతి శిలలు దొర్లపడిన కారణంగా
మొత్తం			14	

మిస్టర్ స్పీకర్ : శ్రావణ్ కుమార్ గారూ.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ : ధన్యవాదాలు అధ్యక్షా, నా నియోజకవర్గంలో పోయిన సంవత్సరం ఒక ఇన్సిడెంట్ జరిగింది. దానిలో ఐదుగురు చనిపోయారు. ఫిరంగిపురంలో జరిగింది. చనిపోయినవారికి పరిహారం ఇస్తామని ప్రభుత్వం నుంచి 'చంద్రన్న బీమా' ద్వారా ఐదు లక్షల రూపాయలు అందించారు. అయితే ఆరోజు మంత్రివర్యులు, మా జిల్లా స్థానిక మంత్రులు హామీ ఇచ్చిన మేరకు, మిగిలిన పరిహారం అమౌంట్ మైనింగ్ యాజమాన్యం నుంచి అందలేదు. అది అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

రెండు, మూడు విషయాలు ఉన్నాయి అధ్యక్షా. మైన్స్ చేసే సందర్భంలో అక్రమ మైనింగ్ జరపడం ద్వారా నా నియోజకవర్గంలో రెండు చోట్ల ప్రభుత్వమే ఫైన్ వేసి గత మూడున్నర సంవత్సరాల నుంచి, ఆ ఫైన్‌ను వసూలు చేయాలో, ఆయా సంస్థల నుంచి లేదా ఆ సొసైటీల నుంచి, మూడున్నర సంవత్సరాలుగా నేను అడుగుతున్నా కూడా ఇంతవరకు వసూలు చేయడానికి ఏ మాత్రం చర్యలు.. ఇది ఎవరో కంప్లైంట్ ఇచ్చింది కాదు, on their own Vigilance Department enquiry చేసి ఫైన్ ఫిక్స్ చేసి ఆ ఫైన్‌ను ఇంతవరకు వసూలు చేయలేని పరిస్థితుల్లో.. కోట్ల రూపాయలు.. ఒకటి, రెండు, వేల రూపాయలు కాదు కోట్లాది రూపాయల డబ్బును రెండు సొసైటీల నుంచి వసూలు చేయడంలో ఏ

మాత్రం చర్య తీసుకోలేని పరిస్థితి ఉంది. తమరి ద్వారా మంత్రివర్యులకు రెండు అంశాలు మనవిచేస్తున్నాను. ఆ ఫైన్ ఎప్పటిలోగా వసూలు చేస్తారు. రెండోది మైనింగ్ జరుగుతున్నప్పుడు ఎవరైతే చనిపోయారో వారికి నష్టపరిహారం మైనింగ్ యాజమాన్యం నుంచి రావలసిన పరిహారం ఎప్పటిలోపల అందిస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : సత్యనారాయణ గారూ.

శ్రీ పీలా గోవింద సత్యనారాయణ : నా అనకాపల్లి నియోజకవర్గంలో 69 stone crushers ఉన్నాయి. వీటిలో మైన్స్‌కు కట్టే సెస్‌లో, నా నియోజకవర్గం డ్యామేజ్ అయిన రోడ్లు గానీ, infrastructure development లో గానీ ఈరోజుకు ఆ మైనింగ్ సెస్‌లో మాకు రావలసిన భాగం ఇంతవరకు కూడా రాలేదు అధ్యక్షా.

రెండో ఇష్యూ, నా నియోజకవర్గంలో గ్రామాలకు ఆనుకొని ఉన్న క్వారీల బ్లాస్టింగ్స్ వల్ల బిల్డింగ్స్‌కు పగుళ్లు ఏర్పడి, ఇండ్లపై రాళ్లు, మెటీరియల్స్ పడి ప్రతి ఒక్కరూ అనునిత్యం ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులకు పలుమార్లు చెప్పడం జరిగింది. 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో వెళ్లినపుడు, పబ్లిక్‌లో ఒకవిధమైన తిరుగుబాటు వచ్చింది. ముఖ్యంగా పొల్యూషన్, ఆ stone crushers ఊరికి ఆనుకొని ఉండడం వల్ల పొల్యూషన్ జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల, ప్రతి గ్రామంలో కూడా కిడ్నీ బాధితులు కూడా ఎక్కువ అయ్యారు. నా నియోజకవర్గంలో 270 మంది only stone crushers dust వల్ల కిడ్నీ బాధితులు కూడా ఎక్కువయ్యారు. Stone crushers వల్ల ఒక గ్రామాన్ని కూడా తరలించాం. మైన్స్ తాలూకు కట్టే సెస్‌లో ఏవిధమైన రూపాయి కూడా మా నియోజకవర్గ రోడ్లకు గానీ.. గతంలో తమకు తెలుసు అధ్యక్షా, 15 టన్నుల లారీ పోవడానికి డిజైన్ చేసిన రోడ్లు, ఈరోజు 50 టన్నులు stone crushers load lorries రోడ్లపై తీసుకొవెళుతున్నారు. ఆ క్రషర్స్ ఓనర్స్ కూడా రోడ్డుకు గోతి పడినా మట్టి కూడా వేయరు. ప్రజలు చాలా అసౌకర్యాలకు లోనవుతున్నారు.

ముఖ్యంగా రెండు ప్రధాన అవసరాలు ఉన్నాయి. మొదటిది పొల్యూషన్, తమరు వైద్య వృత్తిలో ఉన్నారు, తమరికి కూడా తెలుసు అధ్యక్షా. ఈ పొల్యూషన్ వల్ల కిడ్నీ బాధితులు రోజురోజుకు పెరుగుతున్నారు. గౌరవమంత్రివర్యులకు తమరి ద్వారా విన్నవించుకుంటున్నాను. పొల్యూషన్‌కు

సంబంధించిన శాఖ కాకపోయినా ఈ పర్యవేక్షన మైన్స్ శాఖే కాబట్టి ఈ పొల్యూషన్‌ను కంట్రోల్ చేయకపోతే అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు. అలాగే రోడ్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో మైన్స్ నుంచి ఎక్కువ మొత్తాన్ని ఇచ్చి, రోడ్లు నిర్మించాలని విన్నవించుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : డా. అప్పల నాయుడు గారూ.

డా.కొండపల్లి అప్పల నాయుడు (గజపతినగరం) : ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు మన రాష్ట్రంలో మైనింగ్ శాఖలో ఒకసారి చూస్తే ముఖ్యంగా గజపతినగరం నియోజకవర్గంలో బొండపల్లి మండలం, దత్తరాజేరు మండలంలో Road Metal Quarries చాలా ఎక్కువగా ఉన్నాయి. Road Metal Quarries లో safety measures లేకపోవడం వల్ల అక్కడ పనిచేసే కార్మికులు చనిపోవడం చాలా ఎక్కువగా (న్యూస్ పేపర్ క్లిప్పింగ్స్ చూపిస్తూ) జరుగుతోంది. గత డిసెంబర్‌లోనే క్వారీ రాయి కార్మికుడి మీద పడి కార్మికుడు మృతి చెందాడు, అటువంటి సంఘటనలు చాలా తరచుగా జరుగుతుంటాయి. ఈ క్వారీలు బ్లాస్ట్ చేసినపుడు ఎన్ని క్వారీలకు బ్లాస్ట్ పర్మిషన్స్ ఉన్నాయి, అనేది ఒకసారి చూడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ క్వారీలల్లో బ్లాస్ట్ పర్మిషన్స్ లేకపోవడం వల్ల, safety measures తీసుకోకపోవడం వల్ల అక్కడ పనిచేసే కార్మికులు చనిపోవడం జరుగుతూ ఉంది. అదొక అంశమైతే, ఆ పక్కనే, ఏదైతే నేను ఇప్పుడు ఈ బొండపల్లిలో ఇన్సిడెంట్ జరిగిందన్నానో, ఆ పక్కనే గరుగుబిల్లి అనే ఒక గ్రామం ఉంది.

10.10AM

ఆ గ్రామంలో ఈ క్వారీ డస్ట్ వలన ఆ గ్రామంలో 80శాతం అందరికీ కూడా tuberculosis, upper respiratory tract infections రావడం. నేను ప్రాక్టీసులో ఉన్నప్పుడు tuberculosis camps కూడా కండక్టు చేశాను. ఈ పొల్యూషన్ వల్ల ఆ గ్రామాల్లో ఉండే వాళ్లు tuberculosis వచ్చి వ్యాధుల బారీన పడుతున్నారు. అలాగే సేఫ్టీ మెజర్స్‌తోపాటు ఈ health precautions కూడా ఆ గ్రామం మొత్తానికి తీసుకోవాల్సిన అవసరముందని మీ ద్వారా మంత్రివర్యులకు తెలియజేసుకుంటున్నాను. అలాగే దత్తరాజేరు మండలంలో సారయ్యవలస అనే గ్రామం పొరాలీలో...

MR SPEAKER: Please be brief..

డా. కొండపల్లి అప్పలనాయుడు: అధ్యక్షా, మరడాం గ్రామంలో క్వార్జ్ మైనింగ్ చేస్తున్నారు. ఈ క్వార్జ్ మైనింగ్ రోడ్డు పక్కనే ఉండటం వల్ల అక్కడ వచ్చే డస్ట్ వలన రోడ్డు మీద బైక్‌లో వెళుతున్నప్పుడు

బైక్ యాక్సిడెంట్ జరగడం, ఈ మూడు గ్రామాల్లో కూడా ఆ పొల్యూషన్ వలన కళ్లకు సంబంధించి ఇన్ఫెక్షన్స్ రావడం వలన ప్రాబ్లమ్స్ అయితే ఉన్నాయి.

ఇంకొక అంశం. రూరల్ ప్రాంతంలో ఏవైతే రోడ్లు ఉన్నాయో, 10, 15టన్నులకు మాత్రమే రూరల్ ప్రాంతంలో ఉన్న రోడ్లను డిజైన్ చేయడం జరుగుతుంది. మైనింగ్ జరుగుతున్న ఏరియాలో ట్రాఫిక్ చూస్తే ఒక్కొక్క లారీ 30 నుంచి 50 టన్నులు వెళ్లడం వలన తరచుగా రోడ్డులు దెబ్బతినడం జరుగుతోంది. 2014లో వేసిన రోడ్లు ఈ రోజు పూర్తిగా పాడైపోవడం వల్ల అక్కడున్న ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి సేఫ్టీ మెజర్స్ పైన, పొల్యూషన్ పైన, infrastructure damages పైన మంత్రివర్యులు కచ్చితంగా దృష్టి సారించి ఈ సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపిస్తారని మీ ద్వారా మంత్రి వర్యులను కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు.

శ్రీ వెంకట సుజయ్ కృష్ణ రంగారావు రావు (బొబ్బిలి): అధ్యక్షా, 1952 Mines Act కింద సేఫ్టీ, వర్కర్స్ వెల్ఫేర్, హెల్త్ ఇవన్నీ కేంద్రప్రభుత్వానికి సంబంధించిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ. మన దక్షిణాది ప్రాంతానికి సంబంధించి హైదరాబాదులో కార్యాలయం ఉంది. దానికి సంబంధించిన డెప్యూటీ డైరెక్టర్ ఆఫీసు, నెల్లూరులోను మరియు బళ్లారి ప్రాంతంలో ఉంది. ఈ అంశాలన్నీ కూడా వారు పూర్తిగా చూడవలసిన అంశాలు కాబట్టి, తనిఖీల దగ్గర నుంచి ఇతర అనుమతులతోపాటు, స్టాట్యుటరీ అనుమతులు ఇవ్వడం, అవగాహన కల్పించడం, బాగా చేసిన వాళ్లకు అవార్డులు ఇవ్వడం ఇవన్నీ వారి బాధ్యత కిందకే వస్తుంది. ఎక్కడైతే సక్రమంగా జరగడం లేదో, ఎక్కడైతే తప్పిదాలు జరుగుతున్నాయో, ఎక్కడైతే సేఫ్టీ నామ్స్ పాటించడం లేదో, మైన్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కి వాళ్లు రిపోర్టు ఇవ్వడం జరుగుతుంది. ఇచ్చినప్పుడు వెంటనే యాక్షన్ తీసుకునే విధానం ప్రస్తుతం ఉందని తెలియజేస్తున్నాను. ప్రాణాలు అనేవి అత్యంత విలువ అయినవి, కచ్చితంగా అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసినవి. ప్రాణాలు కోల్పోకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందనే ఆలోచనతోనే, మైనింగ్ డిపార్ట్‌మెంట్‌తో కేవలం ఏదైతే మైన్ సేఫ్టీ డైరెక్టర్ జనరల్ ఆఫీసు వారికి సిబ్బంది తక్కువ ఉన్నారు, కాబట్టి మేము కూడా కొంత బాధ్యత తీసుకొని ఇతర తనిఖీలకు వెళ్లినప్పుడు ఖచ్చితంగా మీరు mine safety aspect లో కూడా మైనింగ్ డిపార్ట్‌మెంట్ సిబ్బందిని ప్రత్యేకంగా చూడవలసిన అవసరముందని చెప్పడం జరుగుతుంది. ప్రధానంగా మైనింగ్ సేఫ్టీకి సంబంధించి ఏవిధంగా ఇబ్బందులు వస్తున్నాయనేది రకరకాల కారణాలు ఉన్నాయి. సైడు గోడలు ఏవైతే ఉన్నాయో అవి collapse అయిపోవడం వల్ల గానీ, పనిచేసే కార్మికులు

పడిపోవడం వల్ల గానీ, పనిచేసేటప్పుడు ఆ మిషనరీ కింద పడి చనిపోవడం గానీ, explosive వల్ల గానీ ఇలాగే రకరకాల కారణాల వల్ల ఈ సంఘటనలు జరుగుతున్నాయని ఒక నిర్ణయానికి రావడం జరిగింది. సుమారు 7300 క్వారీ లీజులు మన రాష్ట్రంలో ఇస్తే, 5వేల చిల్లర పనిచేస్తున్నాయి. 2014 నుంచి ఏవైతే వివరాలు కోరారో అప్పటి నుంచి ఇప్పటివరకు నాలుగు సంఘటనలు జరిగాయి. ఇందాక గౌరవ సభ్యులు ఈ నాలుగింటినీ ప్రస్తావించారు. ఫిరంగిపురంలో ఒకేసారి 7మంది మరణించడం, అదేవిధంగా గజపతి నగరం నియోజకవర్గంలో గరుగుబిల్లి. ఇవన్నీ కూడా వర్టికల్ మైనింగ్ చేయడం వల్ల ఒక బెంచ్ సిస్టం ఏదైతే ఏర్పాటు చేయాలో, ఆ మైనింగ్ సేఫ్టీ నిబంధనల ప్రకారం చేసుకోకపోవడం వల్ల, వర్టికల్‌గా జరగడం వల్ల ప్రమాదానికి గురవడం జరుగుతోంది. మైనింగ్ సిస్టంలో రోప్ సిస్టం వాడటం వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించడం జరిగింది. దీనికి సంబంధించి ప్రత్యేకంగా ఒక సమావేశం పెట్టి మొత్తం మైన్స్ డిపార్ట్‌మెంట్ అధికారులను కూడా పిలిచి, డైరెక్టర్ జనరల్, మైన్స్ సేఫ్టీ వారిని కూడా పిలిచి ఒక రోజు మీటింగు పెట్టడం కూడా జరిగింది. ఆ మీటింగులో అనేక నిర్ణయాలు మైన్ సేఫ్టీకి సంబంధించి తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా self regulation, ఏదైతే మైన్స్ ఉన్నాయో వాళ్లకు సంబంధించి self regulation గా పెట్టుకొని ఒక నాలుగు గ్రేడ్స్ a,b,c,d అని ఇచ్చి, గ్రేడ్స్‌లో అక్కడున్న సదుపాయాలను బట్టి ఆ గ్రేడ్స్ ఇవ్వడం, దానిని ఏవిధంగా మెరుగుపరచడం, అదేవిధంగా ప్రమాదకరమైన పరిస్థితుల దగ్గర ఎరుపు రంగు పెట్టడం, అదేవిధంగా బాగున్న దగ్గర గ్రీన్ కలర్ ఇచ్చి కచ్చితంగా క్వార్టర్లీ ఫైల్ చేసి ఇంప్రూవ్‌మెంట్స్ ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎక్కడైతే సేఫ్టీ మెజర్స్ పాటించడం లేదో అక్కడ మూసివేయడానికి అభ్యంతరం ఏమీ లేదు. కానీ అక్కడ స్థానికంగా ఉపాధి కోల్పోతున్నారు. అక్కడ పెద్ద ఎత్తున infrastructure works అవుతున్నాయో, అది మూసివేస్తే అక్కడ infrastructure రావడం లేదని, మూసేస్తున్నారని, ప్రజాప్రతినిధులు అనేక సందర్భాల్లో రిప్రజెంట్ చేయడం వల్ల ఈవిధమైన ఇబ్బంది వస్తోంది. కాబట్టి కచ్చితంగా మానవ ప్రాణాలకి విలువ ఇవ్వవలసిన అవసరముంది. ఆ ప్రకారంగా ఇప్పటికే అందరిని sensitize చేయడం జరిగింది. ఆ sensitize చేసిన తరువాత తప్పనిసరిగా ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడటం జరుగుతుంది. ముఖ్యంగా సభ్యులు శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ గారు చెప్పినట్లు ఫిరంగిపురం కేసులో పరిహారం చెల్లించలేదన్నారు. తప్పనిసరిగా వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికి అయితే వాళ్లకు పర్మిషన్ ఇవ్వలేదు. ఎక్కడైతే తప్పులు జరుగుతున్నాయో వాళ్లకు పర్మిషన్ ఇవ్వకుండా, నేనే స్వయంగా ఆ ప్రాంతానికి వెళ్లి పరిహారం ఇప్పించే ప్రయత్నం చేస్తాం. లేబర్ యాక్ట్ ప్రకారం అయితే పరిహారం ఇవ్వాలి, అది కాకుండా మానవతా దృక్పథంతో అదనంగా ఇప్పించే కార్యక్రమం చేస్తున్నాం.

అదేవిధంగా కొన్ని తప్పిదాలకు పెనాల్టీలు impose చేసినప్పటికీ కూడా అవి వసూలు చేయలేదని, కొన్ని సొసైటీల గురించి వారు చెప్పడం జరిగింది. వారు గతంలో స్వయంగా నా దృష్టికి తీసుకురావడం జరిగింది. తప్పనిసరిగా దాని మీద కూడా చర్యలు తీసుకొని ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా పెనాల్టీలు వసూలు చేసే ప్రయత్నం జరుగుతుంది. అదేవిధంగా అనకాపల్లి ఎమ్మెల్యే గారు, గజపతినగరం ఎమ్మెల్యే గారు ఈ పొల్యూషన్ గురించి మాట్లాడటం జరిగింది. వారు చెప్పినట్లుగానే ఈ పొల్యూషన్ అనేది ఫారెస్టు అండ్ ఎన్విరాన్‌మెంట్ సమస్య అయినా కూడా మైన్స్ ద్వారా ఏదైతే పొల్యూషన్ వస్తుందో మా బాధ్యతగా తీసుకొని పొల్యూషన్ తగ్గించే సూచనలు, ఆవిధంగా పాటించడానికి అన్ని విధాలా ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఏదైతే రోడ్డుల గురించి ప్రస్తావించారో, పంచాయతీరాజ్ సాధారణంగా ఉండే రోడ్డుల ప్రాంతానికి క్వారీలు, మైన్స్ ఉంటాయి. కాబట్టి పంచాయతీరాజ్ డిజైన్స్‌కి హెవీ మిషనరీలు, హెవీ లారీలు వెళ్లే పరిస్థితి వల్ల రోడ్లు చెడిపోతున్నాయి కాబట్టి ప్రత్యేకంగా డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ఏదైతే ఉందో దానికి సంబంధించి ఇప్పటికే నిధులు అన్ని జిల్లాలకీ ఇక్కడి నుంచి ఇవ్వడం జరుగుతుంది. డిసెంబర్ 2017 వరకు సుమారు 379 కోట్ల రూపాయలు అన్ని జిల్లాలకూ ఇవ్వడం జరిగింది. కలెక్టరు గారి ఆధ్వర్యంలో ఈ నిధులు ఇవ్వడం జరుగుతుంది. ప్రత్యేకంగా రోడ్ల గురించి గజపతినగరం ఎమ్మెల్యే గారు, అనకాపల్లి ఎమ్మెల్యేగారు చెప్పారు, ఆ రోడ్డుని నాకు ఇస్తే ప్రత్యేకంగా వాటిని నేను మంజూరు చేస్తాను.

ఉ.10.20

అనకాపల్లి, గజపతినగరం శాసనసభ్యులు కొన్ని రోడ్ల గురించి చెప్పారు. వాటి గురించి నాకు తెలియజేస్తే తప్పకుండా వాటిని మంజూరుచేయడానికి, ఆరోగ్యపరమైన ఇబ్బందులు వస్తే వాటికి సంబంధించి కూడా ఎటువంటి సౌకర్యాలు అవసరమైతే వాటికి తప్పనిసరిగా నిధులు మంజూరు చేయడం జరుగుతుంది. వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ బి.సి.జనార్ధనరెడ్డి (బనగానపల్లె): అధ్యక్షా, ఇపుడే మంత్రిగారు మాట్లాడుతూ మైనింగ్ గురించి చెప్పారు. మా ప్రాంతంలో అల్ట్రాటెక్ సిమెంట్, పెన్నా సిమెంట్, జయజ్యోతి సిమెంట్ కర్మాగారాలున్నాయి. ఆయా కంపెనీలు మైనింగ్ తీసుకొన్న ప్రాంతంలో బఫర్ జోన్‌ను కూడా వదలకుండా తవ్వడంవలన చాలా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. రాత్రి సమయాల్లో మోటారుసైకిళ్లపై ప్రయాణించే వారు ఇబ్బందిపడుతున్నారు. ట్రాక్టర్లు, లారీలు కూడా చాలా ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ విష

యంలో చాలా సార్లు జిల్లా మైనింగ్ అధికారులకు చెప్పడం జరిగింది. స్థానికంగా జిల్లా మైనింగ్ శాఖాధి కారులకు తగినంత సిబ్బంది లేరు. కాబట్టి తగినంత సిబ్బందిని నియమించాలని కోరుతున్నాను.

శ్రీమతి వంగలపూడి అనిత (పాయకరావు పేట)ః అధ్యక్షా, మా పాయకరావుపేట నియోజక వర్గం రెండు నదులు అనగా తాండవ, వరాహ నదుల మధ్య ఉంది. ఆ రెండు నదులలో ఇసుక అక్రమ వ్యాపారం చాలా ఎక్కువగా జరుగుతున్నది. మేం చాలా సార్లు స్వయంగా ..

MR.SPEAKER: That is a different issue. Talk relevantly. Now, we are questioning about mine safety and mine accidents.

శ్రీమతి వంగలపూడి అనితః అధ్యక్షా, నేను ఇసుక అక్రమ వ్యాపారం గురించి మాట్లాడదామను కున్నాను. క్షమించండి అధ్యక్షా.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస)ః అధ్యక్షా మంత్రిగారు మాట్లాడుతూ మైన్స్ సేఫ్టీ డిపా ర్టుమెంట్‌వారు మైన్స్‌లలో ప్రమాదాల గురించి పరిశీలన చేస్తారు. వారు సూచించిన విధంగా గనులశాఖ పనిచేస్తుందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు హైదరాబాద్ కేంద్రంగా కేంద్ర మైన్స్ సేఫ్టీ డిపార్టు మెంట్ ఉంది. రాష్ట్రం విడిపోయింది కాబట్టి మన రాష్ట్రానికి కూడా మైన్స్ సేఫ్టీ డిపార్టుమెంట్ ప్రత్యేకంగా ఉండాలి. గతంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మూడు జిల్లాలు భువనేశ్వర్‌లోని మైన్స్ సేఫ్టీ డిపార్టుమెంట్ పరిధిలో ఉండేవి. దానిని పునర్వ్యవస్థీకరించి ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదులో కార్యా లయం ఉండేది. ఇపుడు మన రాష్ట్రం నుంచి తెలంగాణ విడిపోయింది కాబట్టి మన రాష్ట్రానికి మన ఐడెంటిటీ ఉండాలి. మైన్స్ సేఫ్టీ డిపార్టుమెంట్‌ను మన రాష్ట్రానికి తీసుకురావాల్సిన అవసరం ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేయాల్సిన అవసరముంది. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలేమైనా పంపించారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతు న్నాను.

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారూ, మీరు సమాధానమిస్తూ రాష్ట్రంలో నాలుగు పెద్ద ప్రమాదాలు జరిగా యని చెప్పారు. కానీ రాష్ట్రంలో చిన్నా చితకా ప్రమాదాలు చాలా జరుగుతున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగి ఎవరైనా చనిపోతే మీడియా ముందు మాట్లాడడం, ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం చేస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. అలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవ డంవల్ల చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయి. అటువంటపుడు చుట్టుపక్కలవారికి కుడా నష్టం జరుగుతుంది. వాటిమీద చర్యలు తీసుకోవాలి. ఇపుడుమీరు స్థూలంగా వివరణ ఇవ్వండి.

శ్రీ ఆర్.వి.సుజయకృష్ణ రంగారావు: అధ్యక్షా, తమరు చెప్పినట్లు నూరుశాతం చేయవలసిందే. దాని ప్రకారం ప్రత్యేకమైన సమావేశం నిర్వహించి ప్రత్యేకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. వాటి గురించి స్థూలంగా తెలియజేస్తాను. ముఖ్యంగా వెర్టికల్ మైనింగ్‌వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి అటువంటి మైనింగ్‌ను నిలిపివేయాలి. కార్మికులు గనిలోకి వెళ్లి పనిచేస్తుంటే కూలిపోతున్నాయి కాబట్టి పైనుంచి కిందకు రావలసిన అవసరముంది. బెంచ్ విధానం సరిగా పాటిస్తే ప్రమాదాలు తక్కువగా జరగడానికి అవకాశముంటుంది. సేఫ్టీ ఎక్విప్‌మెంట్స్ అంటే హెల్మెట్లు, క్లైంబింగ్ రోప్స్ ప్రతి మైన్‌లో కూడా ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం. నిపుణుల సూచనలు కూడా పరిగణనలోకి తీసుకొంటున్నాం. గనులు చిన్నగా అంటే అర హెక్టారు ఉండడంవల్ల గనుల యజమానులు పూర్తిస్థాయిలో రక్షణ చర్యలు, మౌలికసదుపాయాలు కల్పించలేకపోతున్నారు. ఇకనుంచి లీజు మంజూరు సమయంలో కనీసం ఐదు హెక్టార్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. గౌరవ విప్‌గారు చెప్పినట్లు ఉమ్మడి రాష్ట్రంలో మైన్స్ సేఫ్టీ డిపార్టుమెంట్ హైదరాబాదులో ఉండేది. మన రాష్ట్రం పెద్ద రాష్ట్రం కావడంతోబాటు మైనింగ్ బాగా జరుగుతున్నది కాబట్టి తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం. కాలుష్యం గురించి అటవీ, పర్యావరణశాఖ చూడాలి కాబట్టి ఆ శాఖతో సమన్వయ సమావేశం నిర్వహించి ఆ శాఖ మంత్రిగారిని కూడా కోరి తప్పనిసరిగా కాలుష్యం తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు

ప్రశ్న నెం. 3663 (15)

సర్వశ్రీ/శ్రీమతి గౌరు చరితా రెడ్డి,

పాముల పుష్ప శ్రీవాణి,

విశ్వసరాయి కళావతి, ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన వినియోగదారు వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకై ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకుందా;

ఆ) గతంలో ధరల స్థిరీకరణ నిధికై ప్రభుత్వం ఏదేనీ మొత్తాన్ని కేటాయించిందా;

ఇ) అయితే, ప్రస్తుతం కేటాయించిన నిధి ఎంత?

వినియోగదారు వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు)ః

అ) అవునండీ. కూరగాయలతో కలుపుకొని నిత్యావసర వస్తువుల ధరలను రోజూ పర్యవేక్షించి, విశ్లేషించి పరిశీలనకై ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ధరలలో అసమంజసమైన పెరుగుదల ఉన్నపుడు, చిల్లర బహిరంగ మార్కెట్ రేట్ల కంటే తక్కువకు రైతుబజార్లు మరియు ప్రత్యేక కౌంటర్ల ద్వారా మార్కెట్ జోక్యం క్రింద సేకరించి సరఫరా చేసేటట్లు చూడటానికి సత్వర చర్యను తీసుకోవడమవుతున్నది.

ఆ) అవునండీ.

ఇ) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటా 50:50 ప్రాతిపదికన రూ.100 కోట్లతో ధర స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయడమయింది.

ప్రశ్న నెం. 3605 (16)

శ్రీ శ్రీరామ్ రాజగోపాల్, ఎమ్మెల్యే

గౌరవనీయులైన ఆరోగ్య మరియు వైద్యవిద్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలలోని టెలీమెడిసిన్ కార్యక్రమం క్రింద డాక్టర్లు సకాలంలో ఆన్‌లైన్‌లోకి రాకపోవడం వల్ల గంటల తరబడి రోగులు వేచి ఉంటున్న విషయం ప్రభుత్వం దృష్టికి తేవడమయిందా;

ఆ) టెలీమెడిసిన్ కార్యక్రమంలో పాల్గొనడానికి డాక్టరుకు నిర్ధారించిన సమయమెంత?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలేమిటి?

ఆరోగ్య మరియు వైద్యవిద్య శాఖ మంత్రి (డా.కామినేని శ్రీనివాస్)ః

అ) లేదండీ.

ఆ) ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంకాలం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) (జగ్గయ్యపేట): అధ్యక్షా, ధన్యవాదాలు. ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు బాగా ఉపయోగపడుతున్నాయి. టెలీమెడిసిన్‌లో ఆలస్యమైతే డాక్టర్లు అందుబాటులో ఉండడంలేదని, మందులు కొరత కుడా ఉందని మా దృష్టికి వచ్చింది. కాబట్టి మందుల కొరత లేకుండా చేయాలని కోరుతున్నాను. ఇపుడు ఎనిమిది గంటలు మాత్రమే పనిగంటలుగా ఉన్నందున వాటిని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి. ఆ సెంటర్లలో ఎక్స్‌రే ప్లాంట్లు, ఈసీజీ మెషీన్లు లాంటి మెషినరీ, ఇన్వెస్టిగేషన్లు కూడా ఉంటే బాగుంటుందని వారి దృష్టికి తీసుకొస్తున్నాను. అన్ని ఏరియాలలో స్పెషలిస్టులు అందుబాటులో ఉండరు కాబట్టి టెలీమెడిసిన్‌ను ప్రభుత్వాసుపత్రులలో కూడా ఏర్పాటుచేస్తే బాగుంటుంది. జగ్గయ్యపేటలో మంత్రిగారి సహకారంతో టెలీమెడిసిన్ ఏర్పాటుచేశాం. హార్ట్ స్ట్రోక్ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినపుడు వాటిని ట్యాకిల్ చేయడం చాలాకష్టం కాబట్టి 24 గంటలూ టెలిమెడిసిన్ పని చేసేవిధంగా ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. ఎమర్జెన్సీ మందులు కూడా అందుబాటులో ఉండాలి. ప్రభుత్వాసుపత్రులలో స్పెషలిస్టుల కొరత చాలా ఉంది. విజయవాడ నగరంలోని ఆసుపత్రులలో తప్ప జగ్గయ్యపేట ఆసుపత్రులలో స్పెషలిస్టులు ఉండరు. అటువంటప్పుడు ప్రైవేట్ వైద్యులనుంచి సేవలు పొంది గైనిక్ కేసులు లాంటివి చేపట్టేందుకు వారికి పేమెంటు ఇచ్చే ఏర్పాటు ఉండాలని కోరుతున్నాను.

మా జగ్గయ్యపేటలో ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుచేయాలి. ర్యాకింగ్ కెమికల్స్ వారు అవసరమైన పరికరాలను ఇస్తామని ముందుకు వచ్చినందున పర్మిషన్ ఇవ్వమని కోరుతున్నాను. ట్రామా కేర్ సెంటర్ కూడా మా జగ్గయ్యపేటలో ఏర్పాటుచేయాలి. ఏర్పాటుచేయలేని పక్షంలో కరుణానంద ట్రస్టువారు ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుచేయడానికి ముందుకు వచ్చినందున వారికి స్థలం కేటాయిస్తే మాకు ట్రామా కేర్ సెంటర్ తప్పకుండా ఏర్పాటవుతుంది. కాబట్టి డయాలిసిస్ సెంటర్, ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుచేయమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.బి.జయనాగేశ్వరరెడ్డి (ఎమ్మిగనూరు): అధ్యక్షా, ధన్యవాదాలు. హేతుబద్ధత లేకుండా రాష్ట్ర విభజన జరిగిన తరవాత అత్యంత ముఖ్యమైన ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మన రాష్ట్రాన్ని మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు అనేక సంస్కరణలు ఆరోగ్యరంగంలో తీసుకురావడం జరిగింది. దానిలో భాగంగా పట్టణ ప్రాంతాలలో చంద్రన్న ఆరోగ్య కేంద్రాల గురించి సోదర శాసనసభ్యులు చెప్పిన విధంగా వేళకు సక్రమంగా డాక్టర్లు రాకపోవడం, రాష్ట్ర కార్యక్రమాలలో అపోలో ద్వారా అనుసంధానమైన పిపిపి విధానంలో డాక్టర్లు ఎవరైతే ఉన్నారో, వారు రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనే ఏర్పాటుచేయాలి. మా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మూడు కేంద్రాలున్నాయి. లక్ష జనాభా ఉన్న ఎమ్మిగనూరు మునిసిపాలిటీలో విలువైన భూములున్నాయి. కాబట్టి చంద్రన్న ఆరోగ్య కేంద్రాలు మరో రెండు మా ఎమ్మిగనూరుకు మంజూరు చేయాలి, సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు ఏదైతే పేదవారికి పెట్టారో వాటిని సక్రమంగా అందరికీ అందే విధంగా ముందుకు తీసుకువెళ్లాలి.

10.30 AM

అధ్యక్షా, తమరు కూడా వైద్య వృత్తిలో ఉన్నారు. వైద్య వృత్తిలో మీరు చాలా నిష్ణాతులు. ప్రజల ఆరోగ్య సమస్యలకు సంబంధించి నేను పలుమార్లు ప్రశ్నలు వేయడం జరిగింది. తమరు కూడా ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. ప్రశ్నలు వేసాము కానీ సభలో మాకు సమాధానాలు రావడం లేదు. కనీసం పరిష్కారం ఏమిటని అడిగినప్పుడు దానికి వైద్య, ఆరోగ్య శాఖ నుంచి సమాధానం ఇంత వరకూ మాకు రావడం లేదు. మేము అడిగిన సమస్యలకు పరిష్కారం జరిగిందా, లేదా కూడా తెలియడం లేదు. తమరు వైద్య వృత్తిలో ఉన్నారు.

మా ఎమ్మిగనూరు నియోజక వర్గంలో సూపర్ స్పెషాలిటీకి సంబంధించిన క్రిటికల్ కేర్ యూనిట్లు గానీ, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు గానీ, సిహెచ్‌సీలు గానీ చాలా అవసరముంది. దీనికి సంబంధించి ఏవైనా ప్రశ్నలు వేసినప్పుడు మీతో ప్రత్యేకంగా మాట్లాడతామని మొన్న సభలో చెప్పడం జరిగింది. కానీ సభద్వారా, తమరి ద్వారా కోరడమేమంటే అత్యంత కీలకమైన ఆరోగ్యానికి సంబంధించిన విషయాల మీద సభ్యులు అడిగినప్పుడు దానికి సంబంధించి పరిష్కారమో, సమాధానమో వస్తే బాగుంటుందని తమరి ద్వారా మంత్రి గారిని అభ్యర్థిస్తున్నాను.

డా.కామినేని శ్రీనివాస్ (కైకలూరు): అధ్యక్షా, మన రాష్ట్రంలో ఒకప్పుడు 193 అర్బన్ హెల్త్ సెంటర్లు ఉండేవి. ఒక్కొక్క దానికి రూ.80,000 ఇచ్చారు. ఇవి ఎట్లా పనిచేస్తున్నాయని నేను ఒక రిపోర్టు తెప్పించుకుంటే 5 శాతం బాగా పనిచేస్తున్నాయి, 10 శాతం యావరేజీగా పని చేస్తున్నాయి, మిగిలిన 85 శాతం పని చేయడం లేదు అన్నారు. అప్పుడు మోడల్‌గా విజయవాడలో ఒకటి, వైజాగ్‌లో ఒకటి ఈ–వైద్య అని ఒకటి మొదలు పెట్టాం. దానిని మొదలు పెట్టినప్పుడు విజయవాడలో స్థానిక శాసనసభ్యులు, ఎంపీలు గద్దె రామ్మోహన్‌రావు గారు, బొండా ఉమామహేశ్వరరావు గారు, నాని గారు, విశాఖపట్టణంలో విష్ణుకుమార్ రాజు గారు, గణేష్ గారు అందరూ చూసి మాకు ఇట్లాంటివే కావాలని అడిగారు. అప్పుడు దేశంలో ఎక్కడా లేని విధంగా దీనిని ఒక మోడల్‌గా అభివృద్ధి చేసి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపితే first of its kind గా మన రాష్ట్రంలో అనుమతించింది. దేశంలోనే ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల కాన్సెప్ట్ మొదటిసారి తీసుకు వచ్చింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే. ఈ కాన్సెప్ట్ ఉద్దేశం ఈ అర్బన్ హెల్తు సెంటర్లు కాకుండా మునిసిపల్ డిస్పెన్సరీగా ఉన్న 19, అదనంగా మరో 10 కలిపి మొత్తం 222 అర్బన్ హెల్తు సెంటర్లు పెట్టాం. దీని కాన్సెప్ట్ ఏమిటంటే... ప్రతీసారీ మెయిన్ హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు 3000 ఓ.పి.ల్లో ప్రతీసారీ పేద రోగులకు మూడు, నాలుగు గంటలు పడుతోంది. చిన్న చిన్న జబ్బులు దగ్గు, జ్వరం, విరోచనాలకు కూడా పెద్ద హాస్పిటల్‌కు వెళ్లే అవసరం లేకుండా ఎక్కడికక్కడ పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్న ఏరియాల్లో ఈ ఆసుపత్రులున్నాయి. ఈ ఆసుపత్రులకు సెలవు లేదు. 365 రోజులూ పని చేయాలి. వర్కింగ్ అవర్స్ ఉదయం 8 గంటల నుంచి

మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు ఉంటుంది. పేదవాడికి కార్పోరేట్ వైద్యం అందాలని సంకల్పించడం జరిగింది.. రోగి ఆసుపత్రికి రాగానే రిజిస్టర్ చేసి ఏ.సి.రూములో కూర్చోబెట్టి ఒక డాక్టర్ అక్కడుండి ఆయన జబ్బు కనుక్కుంటాడు. నాలుగు విభాగాలు టెలిమెడిసిన్‌లో ఉన్నాయి. జనరల్ మెడిసిన్ ఆరు రోజులుంటుంది. రెండు రోజులు ఆర్థోపెడిక్స్, కార్డియాలజీ రెండు రోజులు, ఎండోక్రైనాలజీ అంటే డయాబెటిక్స్ లాంటివి రెండు రోజులు ఈ విధంగా టెలి మెడిసిన్‌లో ఉండాలి. దీనిని పారదర్శకంగా పబ్లిక్, ప్రైవేటు మోడల్‌లో మూడు డివిజన్లు చేసి పెట్టాం. ఒక డివిజన్ ఉత్తరాంధ్ర మరియు ఈస్ట్ గోదావరి కలిపి అవి కాక ఇందాక చెప్పిన రెండు డివిజన్లు, ఈ రెండు డివిజన్లలో అపోలో వచ్చింది. అక్కడ ఈ–ఔషధి అని ధనుష్ వాళ్లు వచ్చారు. దీని వలన ఓపి చాలా బాగా పెరిగింది. ఓపి 30 దగ్గర మొదలు పెట్టి ఇప్పుడు 60 వచ్చింది. అక్కడ 70, ఇక్కడ 55 యావరేజీగా ఓపిలున్నాయి. దానివలన అందరికీ లాభంగా ఉంది. దానిని ఇంప్రూవ్ చేస్తాము.

సభ్యులు తాతయ్య గారు అడిగిన విషయానికి సంబంధించి టెలిమెడిసిన్ మొదట్లో కొంత డిలే జరిగింది. ఇప్పుడు 10 నుంచి 35 నిమిషాల్లో టెలి మెడిసిన్ జరుగుతున్నది. మొదటి జోన్‌లో బాగా వేగంగా జరుగుతున్నది. రెండవ జోన్‌లో కూడా జరుగుతున్నది. వర్కింగ్ అవర్స్ మార్చాల్సిన అవసరముందని ప్రభుత్వం కూడా గుర్తించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కాకుండా మరో గంట అంటే 1 గంట వరకు, సాయంత్రం 4 గంటల నుంచి ఓపీలు తక్కువ ఉంటాయి కాబట్టి రాత్రి 8 గంటల వరకు కాకుండా రాత్రి 7 గంటల వరకు మారుస్తాము. 30 రకాల ఇన్వెస్టిగేషన్స్ చేస్తున్నారు. ప్రెగ్నెన్సీ, డెంగ్యూ లాంటి పరీక్షలు కూడా అక్కడే చేసి మందులు కూడా అన్నీ ఇస్తున్నారు. ఈ మధ్య ఇన్వెస్టిగేషన్స్‌లో యూరిన్ ఎగ్జామ్ పెంచడం జరిగింది. ఆ విధంగా 30 రకాల ఇన్వెస్టిగేషన్స్, మందులు ఇస్తున్నారు. ఈ మధ్య బొండా ఉమామహేశ్వర రావు గారు ఒక ఫంక్షన్‌లో కలిసినప్పుడు విజయవాడలోని హెల్తు సెంటరులో మందులు లేవంటున్నారని చెబితే, అక్కడకు విజిటింగ్‌కు వెళ్లాం. అక్కడున్న మందుల లిస్టులో ఒక మందు డయాబెటీస్‌కు సంబంధించినది లేదు. అక్కడ వందల మందులు ఉన్నా ఒక్క మందు లేదని చెబుతున్నారు. అందువలన కొన్ని సమస్యలు ఉంటాయి. సమస్యలు లేకుండా ఉండవు. ప్రభుత్వానికి ఒక ఆలోచన ఉంది. మనకు దాదాపుగా 30 మెడికల్ కాలేజీలున్నాయి. ఈ కాలేజీలకు టెలిమెడిసిన్ ద్వారా పార్లమెంటు ఏరియాల వారీగా ఉన్న పిహెచ్‌సీలను డివైడ్ చేసి ఇస్తే బాగుంటుందనే ఆలోచన ఉంది. అది చేస్తాం. స్పెషలిస్టులను ప్రభుత్వం పిలిచినా కూడా రావడం లేదు. ఎంబిబిఎస్ వాళ్లు వస్తున్నారు తప్ప వేరు వేరు కారణాల వలన స్పెషలిస్టులు రావడం లేదు. అందుకని కొత్తగా in sourcing of Specialist అని ఒక పాలసీ తీసుకుని వచ్చాం. ఏ స్పెషలిస్టు అయినా వాళ్ల స్పెషాలిటీ చేసిన మూడేళ్ల తరువాత హాస్పిటల్‌లో పనిచేస్తే ఎన్‌టిఆర్ వైద్యసేవలో ఇచ్చే 25 శాతం వాళ్లకు వెళుతుంది. అందుకని ఎవర్నైనా మనం చేర్చుకోవచ్చు. ఇప్పటికే ఆ పాలసీ ఉంది. తప్పకుండా డయాలసిస్ సెంటర్లను మీరు చెప్పినట్లు ఆయా ప్రాంతాల్లో పెట్టి దానిని

ఎన్‌టిఆర్ వైద్య సేవలో దానిని ఇంటిగ్రేట్ చేసేందుకు తప్పకుండా చెబుతాం. హైవే మీద ఉన్న అన్ని సిహెచ్‌సీ ఏరియాల్లో ఉన్న అన్ని ఆసుపత్రులలో ఒక ఆర్థోపెడిక్ డాక్టర్‌ని వేయవలసిన అవసరముంది. ఎందుకంటే క్రిటికల్ ఇల్‌నెస్ ఉన్న వాళ్లు దూరం వెళ్లాలంటే కష్టం కాబట్టి దానిని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఇప్పటికే ప్రతిపాదనలు కూడా పంపించాం. నాగేశ్వరరెడ్డి గారు చెప్పినట్లుగా తప్పనిసరిగా టైమింగ్స్ మారుస్తాం. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్పులో ఏమి కావాలి, ఏమి చేయాలనేది వాళ్లతో ముందు మాట్లాడుకుంటాం. అందులో terms and conditions పెట్టి ఆ terms వాళ్లు డీవియేట్ అయితే వాళ్లకు ఓ.పి. తక్కువ ఉంది కాబట్టి వాళ్లకు పేమెంటు తక్కువగా ఇస్తున్నాం. ఇవాళ ఎక్స్‌ట్రా చేయాలంటే ఒరిజినల్ కండిషన్‌లో ఉండి వాళ్లతో మాట్లాడి చేయవచ్చు. బయటకు వచ్చి చేయండి అనేది తప్పకుండా ఆలోచించి ఏమి చేయాలో చూద్దాం. కానీ ఒరిజినల్ కండిషన్‌లో అది లేదు. ఆ ఏరియాలోనే అక్కడ చేయాలని ఉంది. ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం సెంటర్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం మన పాలసీ చూసి నిన్ననే జాయింట్ సెక్రటరీ వచ్చి ముఖ్యమంత్రి గారిని కలిసి ఆంధ్రప్రదేశ్‌లో జరిగే చాలా ప్రోగ్రామ్స్ దేశంలో ఎక్కడా జరగడం లేదని మీరు చేసే ప్రోగ్రామ్స్ అన్నీ మాకు ఇవ్వాలని అడిగితే ముఖ్యమంత్రి గారు ఆయనతో మేము ఇంత కష్టపడి, ఖర్చుపెట్టి చేస్తున్నాం కదా, దానికి గుడ్‌విల్ కూడా ఇచ్చి తీసుకోండి అని వారితో సరదాగా అన్నారు. తప్పకుండా చేస్తాం. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపించడానికి వచ్చే ముఖ్యమైన సమస్య ఏమిటంటే మనం అన్నిచోట్ల హెల్తు సెంటర్లు పెట్టినా కూడా డాక్టర్లు అందుబాటులో లేరు. అందువలన తప్పకుండా ఇవన్నీ చేయవలసిన బాధ్యత ఉంది. తప్పకుండా చేస్తామని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం) : అధ్యక్షా, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రానికి జాతీయ ఆరోగ్య సంస్థ నుంచి నిధులు వస్తున్నాయనేది మాకున్న సమాచారం. సుమారు రూ.4 లక్షల నుంచి రూ.4.50 లక్షల వరకు వస్తుందనుకుంటాను. కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం వస్తుంది కాబట్టి దానికి ప్రధానమంత్రి గారి ఫొటో కూడా పెడితే బాగుంటుంది. ఇంకొక విషయం ఏమిటంటే నేను ఎప్పుడో మా మంత్రి గారికి మా నియోజక వర్గంలో మరొక ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం పెట్టమని ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారు చూస్తామని చెబుతున్నారు. మీద్వారా నేను మంత్రి వర్యులను సభలో ఒక హామీ ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ పాలపర్తి డేవిడ్ రాజు (ఎర్రగొండపాలెం): అధ్యక్షా, మా యర్రగొండపాలెం నియోజక వర్గం వైద్య రంగం విషయంలో చాలా నిర్లక్ష్యం కాబడిన ప్రాంతం. మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి డా.కామినేని శ్రీనివాస్ గారు వాళ్లిద్దరూ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని మా నియోజక వర్గ కేంద్రంలో మూడున్నర కోట్ల రూపాయల నిధులతో మంచి ఆసుపత్రి భవనాన్ని నిర్మాణం చేయించడమే కాకుండా ఇటీవల గౌరవ మంత్రివర్యులు వచ్చి ఆ ఆసుపత్రి భవనాలను ప్రారంభోత్సవం చేయడం జరిగింది.

ఆరోజు జరిగిన ఆ సభలో ప్రజలందరూ లేడీ డాక్టర్‌ని నియమించి మహిళలకు డెలివరీ కేసుల విషయంలో చికిత్స చేయాలంటే లేడీ డాక్టర్ తప్పనిసరిగా అవసరమని అందరూ అడగటం జరిగింది. గౌరవ మంత్రివర్యులు వెంటనే లేడీ డాక్టర్ నియామకం చేస్తామని హామీ కూడా ఇవ్వడం జరిగింది.

10.40 AM

అయితే ఇంత వరకు లేడీ డాక్టర్‌ని నియమించలేదు. అంతేకాకుండా దోర్నాల మండల కేంద్రంలో అక్కడి ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్‌ని తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

(మైక్ కట్ అయ్యింది)

డా.కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా గౌరవ సభ్యులు విష్ణుకుమార్‌రాజు గారు చెప్పిన నేషనల్ హెల్త్ మిషన్ క్రింద కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భరిస్తుంది. పూర్తిగా కేంద్రం కాదు. పూర్తిగా రాష్ట్రం కాదు. ఇది కేంద్ర ప్రభుత్వ పథకం కాబట్టి తప్పకుండా ప్రధాన మంత్రి గారి ఫోటోను పెట్టడానికి చర్యలు తీసుకుంటాము. విశాఖపట్నం టౌన్లో 24 అర్బన్ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. మొత్తం 222 ఉన్నాయి. కొత్తగా చాలా మునిసిపాలిటీలు వచ్చాయి కాబట్టి 40 నుండి 50 మునిసిపాలిటీలలో అర్బన్ హెల్త్ సెంటర్లు లేవు. ఇంకా ఎక్స్‌ట్రా శాంక్షన్స్ తెచ్చుకోగలిగితే, తప్పకుండా ఏర్పాటు చేయవచ్చు. అలాగే గౌరవ సభ్యులు డేవిడ్ రాజు గారు కోరిన విధంగా లేడీ డాక్టర్‌ని వెంటనే నియమిస్తాం.

రాష్ట్రంలో పశుగ్రాస క్షేత్రాలు

ప్రశ్న నెం.3584 (18) శ్రీ బిసి జనార్ధనరెడ్డి, ఎమ్మెల్యే.

గౌరవనీయులైన పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో "ప్రతి గ్రామ పథకంలోని పశుగ్రాస కేంద్రాల" విషయంలో రైతులు ఆసక్తి చూపడం లేదన్న విషయాన్ని ప్రభుత్వం గమనించిందా?

ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

ఇ) సదరు పథకం క్రింద రైతులకు సమకూర్చుతున్న ప్రోత్సాహకాల వివరాలేమిటి?

ఈ) పశుగ్రాస కొరతను తీర్చడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యపరిశ్రమల శాఖ మంత్రి
(శ్రీ సిహెచ్.ఆదినారాయణ రెడ్డి)

అ) నుండి ఈ) వరకు

గ్రామ స్థాయిలో తగినంత పశుగ్రాస స్వయంసమృద్ధిని సాధించడానికి మరియు పాడిపరిశ్రమ లాభదాయకంగా చేయాలనే లక్ష్యంతో 2017-18 ఆర్థిక సంవత్సరంలో గ్రామ స్థాయిలో ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు (ఓపిజికె) అనే సరికొత్త పథకాన్ని ప్రభుత్వం ప్రారభించింది. ఈ కార్యక్రమం అంటే 1) జిల్లా స్థాయి కమిటీ నిర్ణయించిన కౌలు ప్రకారంగా ప్రభుత్వం భూ-యజమానికి 100 శాతం కౌలు విలువను చెల్లించడం 2) ఒక వ్యవస్థాపకుడు (పశుగ్రాస సాగుదారులు) చేస్తున్న పశుగ్రాస సాగు మొత్తం ఉత్పత్తి వ్యయాన్ని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం నుండి భరించడం మరియు 3) ఈ పథకం క్రింద ఉత్పత్తి చేసిన పచ్చి పశుగ్రాసాన్ని కేజీ రూ.1/- చొప్పున పచ్చి పశుగ్రాసం లేదా కేజీ రూ.2/- చొప్పున మాగుడుగడ్డి సబ్సిడీ మరియు అత్యంత అందుబాటు ధరలలో రైతులకు (వినియోగదారులు) సరఫరా చేయడం వంటి ప్రోత్సావకాలను ఈ కార్యక్రమంలో ప్రమేయమున్న భాగస్వాములకు సమకూర్చడమైనది.

పశుగ్రాస కొరతను అధిగమించడానికి ఈ క్రింది చర్యలను చేపట్టడమవుతుంది.

1) 45,980 క్వింటాళ్ల పశుగ్రాస విత్తనాలను 75 శాతం సబ్సిడీ పై సరఫరా చేయడమైంది.

2) ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు (ఓపిజికె) పథకం క్రింద పెత్తఎత్తున పశుగ్రాస ఉత్పత్తిని ప్రోత్సహించడమవుతున్నది.

3) అధిక పరిమాణంలో పోషకాలు గల మొక్కజొన్న పంటతో చేసిన మాగుడుగడ్డి వంటి పశుగ్రాసాన్ని కూడా ఈ కార్యక్రమంలో నిమగ్నమైన పశుగ్రాస రైతులకు కేజీ ఒక్కింటికి రూ.2/- చొప్పున పంపిణీ చేయడమవుతున్నది.

అధ్యక్షా, రాష్ట్రంలో పశుగ్రాస క్షేత్రాల విషయంలో కొంత కొరత ఉన్న మాట వాస్తవం. దానికి ప్రధాన కారణం, ఇచ్చే కౌలు రేటు తక్కువగా ఉండటం. దానికి ప్రభుత్వం రకరకాలుగా ప్రోత్సాహకాలను ఇవ్వడం జరుగుతోంది. సైలేజ్ గ్రాస్ గానీ సాధారణ గడ్డి గానీ టిఎంఆర్ గానీ, మిక్సర్ దానా గానీ ఈ

విధంగా నాలుగు రకాలను ఇవ్వడమే కాకుండా, 50 వేల క్వింటాల పశుగ్రాస విత్తనాలను 75 పర్సెంట్ అంటే పర్ క్వింటాల్ రూ.5200 అయితే అందులో 25 పర్సెంట్ మాత్రమే రేటును ఫిక్స్ చేసి, పశుగ్రాస విత్తనాల కోసం కూడా సబ్సిడీనిచ్చేది వాస్తవం. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం బ్రహ్మాండంగా సక్సెస్ కావడం వలన, గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 2017కి అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డ్ కూడా రావడం జరిగింది. దీని విషయంలో ముఖ్యంగా పంచాయితీరాజ్ శాఖామంత్రి గారిని మనందరం అభినందించాల్సిన అవసరం ఉంది. గౌరవ సభ్యులందరికీ చెప్పేదేమంటే, ఎంతైనా కూడా రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు ఫిక్స్ చేయమని అగ్రికల్చర్ జేడీ, వెటర్నరీ డిపార్ట్‌మెంటు జేడీ మరియు జాయింట్ కలెక్టర్ గార్ల ఆధ్వార్యంలో త్రీ మెన్ కమిటీని నియమించి కలెక్టర్ దగ్గర అప్రూవల్ తీసుకుంటే ఎన్ని పశుగ్రాస క్షేత్రాలనైనా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ బి.సి.జనార్థన్ రెడ్డి : ధన్యవాదాలు అధ్యక్ష. స్వయంగా మంత్రిగారే కొన్ని ఇబ్బందులు ఉన్నట్లు ఒప్పుకుంటున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ఈ పాల ఉత్పత్తిని పెంచాలి, పశు సంపద వలన ఒకటి రెండు గేదెలను మేపుకొని బ్రతికే చిన్న చిన్న కుటుంబాల వాళ్లు లాభపడతారనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేయడం జరుగుతోంది. వారికి పొలాలు ఉండవు. వారికి వచ్చే ఆదాయం తక్కువ కాబట్టి వారి గేదెలకు వేసే పశుగ్రాసం విషయంలో ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీ అని కాదు ఏమి లేకుండా ఇవ్వాల్సిన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి. చాలా చోట్ల గ్రామాల్లో ఈ పశుగ్రాస క్షేత్రాలకు పొలాలను ఇవ్వాలంటే రైతులు ముందుకు రావడం లేదనే మాట వాస్తవం. మేమేమి చెబుతున్నామంటే రాయలసీమలో బంజరు భూములు ఎక్కడైతే ఎక్కువగా ఉన్నాయో, ఆ బంజరు భూములన్నింటినీ ఈ పశుగ్రాస క్షేత్రాలుగా మార్చాలి. అదే విధంగా వాగు పోరంపోకు ల్యాండ్స్ కూడా ఉంటాయి. ఆ వాగు పోరంబోకు ల్యాండ్స్‌లో కూడా పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేస్తే చాలా వరకు ఈ సమస్య పరిష్కారమవుతుంది.

అదేవిధంగా ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఇజిఎస్ క్రింద కూడా ఈ పథకాన్ని అమలు చేసినట్లయితే కొంత మంది కూలీలకు ఆదాయం వస్తుంది. వారికి కూడా పని కల్పించినట్లు అవుతుంది. ఆయా పశుగ్రాస క్షేత్రాలలో గడ్డి కూడా చాలా వరకు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మంత్రిగారు ఏదైతే సైలేజ్ గడ్డి అని చెబుతున్నారో చాలా వరకు ఇస్తున్నారు గానీ, అక్కడ కావాల్సిన పశువులు ఎన్ని ఉన్నాయి, దానికి

సంబంధించినంత వరకు ఇవ్వడం లేదు. కాబట్టి ఆ కెపాసిటీని, మెట్రిక్ టన్నులను కూడా కొంత పెంచి పశుగ్రాసం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ (పిఠాపురం)ః నమస్కారం అధ్యక్ష. ఈ పశుగ్రాస క్షేత్రాలకు సంబంధించి గ్రామాలలో పశువులకు ఎండు గడ్డిని తెచ్చుకోవాలన్నా సరే రోడ్లు సరిగ్గా లేవు. వ్యవసాయం భూములు ఎక్కడో రెండెకరాలు మూడు ఎకరాలు చిన్న చిన్న రైతులకు ఎక్కడో లోపల ఉండటం, ఆ లోపల ఉన్న ఎండు గడ్డిని తెచ్చుకొని పశువులకు మేత వేసుకోవాలన్నా సరే, సరైన రహదారి లేక ఆ ఎండు గడ్డిని అక్కడే పొలాల్లో ఒదిలేసి కాల్చివేసే పరిస్థితి. ఇదివరకు మొన్న సెషన్‌లో కూడా గౌరవ మంత్రి గారిని అడిగితే రెండు నెలల్లో జీఓ ఇష్యూ చేసి పుంత రోడ్లను వేస్తాం రైతులందరికీ ఉపయోగపడుతుంది అన్నారు. ఎందుకంటే ఆ గడ్డిని ట్రాన్స్‌పోర్ట్ చేసుకోవడానికి ఎకరానికి ఆరేడు వేలు నష్టం వస్తుంది. మంత్రి గారు చెప్పిన తర్వాత మేము మార్కెటింగ్ జేడీ గారిని అడిగితే ఇంకా జీవో రాలేదని చెబుతున్నారు. గత రెండు సంవత్సరాల నుండి మార్కెట్ యార్డులకు ఏదైతే ఆదాయం ఉందో దాంట్లో 20 పర్సెంట్ కాకుండా 30 పర్సెంట్ పైనా ఇవ్వడం వలన రైతులకు ఉపయోగపడుతుంది. ఎందుకంటే గ్రామాల్లో సిసి రోడ్లు వేస్తున్నాం, అన్నీ వేస్తున్నాం బాగానే ఉంది. కానీ రైతు పొలంలోకి వెళ్లాలంటే అయిదారు కిలో మీటర్లు బురదలో, రాళ్లలో వెళ్లాలి. ఈ విధంగా ఇబ్బంది ఉంది కాబట్టి, గౌరవ మంత్రి గారు మొన్న చెప్పిన దానికి అనుగుణంగా అసలు జీఓ ఎప్పుడు రిలీజ్ చేస్తారు? రెండు సంవత్సరాల్లోని డబ్బుల్లో ఎంత పర్సెంటేజ్ ఇస్తారు? దాని ద్వారా రైతులను ఎప్పుడు ఆదుకుంటారో తెలియజేయాల్సిందిగా గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాము.

డా. ఆకుల సత్యనారాయణ (రాజమండ్రి నగరం)ః అధ్యక్షా ఇవాళ పశుగ్రాస క్షేత్రాల గురించి మాట్లాడుతున్నామో, మనందరికీ తెలుసు ఇవాళ ల్యాండ్ లీజ్ రేట్లు ఎక్కువగా ఉండటం, లేబర్ కాస్ట్ కూడా ఎక్కువగా ఉండటం మూలానా కొత్త తరహాలో ఆలోచిస్తే, Hydroponics ద్వారా Effective Nutritious cattle feed వచ్చే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని, ఒక యూనిట్‌ని పెడితే ఇరవై పశువులకు సరిపడా పశుగ్రాసం వచ్చే అవకాశం ఉంది. అది కూడా రైతుగానీ, ఆ ఇంటి కప్పు మీద షేడ్‌నెట్ వేసుకొని చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ విధంగా కొత్త తరహాలో ఆలోచిస్తే More Effective, ట్రాన్స్‌పోర్ట్ కాస్ట్ తగ్గుతుంది. కటింగ్ కూలీలు తగ్గుతాయి. Silage cost లు కూడా తగ్గుతాయి. More Protein ఉంటుంది. Content ఉన్న క్యాటిల్ ఫాడర్ వచ్చే అవకాశం ఉంది. మన ప్రభుత్వం దాని మీద దృష్టి పెట్టాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ బొబ్బిలి చిరంజీవులు (పార్వతీపురం): ధన్యవాదాలు అధ్యక్ష. ఏదైతే పశుగ్రాసం విషయంలో చర్చ జరుగుతుందో, ప్రభుత్వం పెద్దఎత్తున పాడి రైతులను ప్రోత్సహిస్తూ పాడి విధానాన్ని అమలు చేస్తున్న తరుణంలో, ప్రత్యేకంగా తమరి ద్వారా నేను కోరేదేమంటే, ఎస్సీ గానీ, ఎస్టీ గానీ, బీసీ గానీ, ఏదైతే పెద్దలు జనార్థన్‌రెడ్డి గారు చెప్పినట్లు, ఈ పశుగ్రాస క్షేత్రాలు పోరంబోకు ల్యాండ్స్‌ని ఉపయోగించి, ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా ఈ గడ్డిని పెంచే విధానానికి శ్రీకారం చుట్టాలి. అంతేకాకుండా పాడిపశువుల కొరకు రైతులు నిర్మించుకున్న షెడ్స్ ఏవైతే ఉన్నాయో, ఆ షెడ్లు వేసవి కాలంలో గాలులు వీచినప్పుడు కాలిపోతున్నాయి. కాబట్టి ఆ షెడ్లను కూడా ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా నిర్మించుకునేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టాల్సిందిగా తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పెందుర్తి వెంకటేశ్ (రాజానగరం): అధ్యక్షా పశుగ్రాస క్షేత్రాలు ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా జరుగుతున్నాయి. అవి పశువైద్య డాక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోంది. ఈ క్షేత్రాలు ఎంత బాగున్నప్పటికీ కూడా, అక్కడ పెంచే గడ్డి మా జిల్లాలోని పశువులు మేయడం లేదన్న కారణంతో రైతులెవ్వరూ ఆ గడ్డిని కొనుగోలు చేయడం లేదు. కాబట్టి ఒకే రకమైన గడ్డిని పెంచకుండా, ఆ ప్రాంతంలోని పశువులు మేసేందుకు అనువుగా ఉన్న గడ్డిని పెంచే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా silage గడ్డి ఏదైతే ఉందో, అది కేవలం ఎస్సీ రైతులకు మాత్రమే ఇస్తున్నారు. మిగిలిన అన్ని వర్గాల రైతులకు కూడా ఆ గడ్డిని అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.ఆదినారాయణ రెడ్డి : అధ్యక్షా వర్మగారు అడిగినట్లు గతంలో ఈ యొక్క డొంక రోడ్లు మూల రస్తాల కోసం 20 పర్సెంటు వాళ్ల దగ్గర నిలువ ఉన్న డబ్బులో ఖర్చు పెట్టే దాని కోసం ప్రతిపాదనలను పంపించడం జరిగింది. చివరికి మార్కెటింగ్ కమీషనర్ గారు ఆ ఫైల్‌ను మాకే పంపించారు. మా దగ్గరకు వచ్చినప్పుడు మా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ గాను నేను కలిసి దానికి క్లియరెన్స్ కూడా ఇవ్వబోతున్నాము. ఆ 20 పర్సెంటుకు అదనంగా మరొక 20 పర్సెంట్ ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులను యాడ్ చేస్తున్నాము. అది కాకుండా డా.సత్యనారాయణ గారు చెప్పినట్లు Hydroponics విధానం అనేది కొత్త విధానం గనుక దానికి ఎంత ఖర్చువుతుందనేది ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. silage గడ్డిని అందించే అంశం గురించి గౌరవ సభ్యులు కోరిన విధంగా, ఎస్సీ, ఎస్టీలకే కాకుండా అందరికీ ఇచ్చే దాని కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దానికి తోడు నేను ఇంతకు ముందు చెప్పినట్లు ఒక ఎకరానికి రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పుడు, వీళ్లందరూ దానిని ఎంకరేజ్ చేసి ఉపయోగించుకుంటే ఉపయోగం ఉంటుంది. దానికి తోడు కొన్ని చోట్ల

ఫలాగా గడ్డే అని మేమైతే చెప్పడం లేదు. అక్కడి ఉన్న పరిస్థితులను బట్టి ఏ గడ్డిని వాడుకున్నా, ఆ గడ్డికి సంబంధించిన విత్తనాలను సరఫరా చేస్తాము. కావాలంటే ఆ జేడీ గారికో లేక ఏడీ గారికో సమాచారమిస్తే నోట్ చేసుకొని ఆ గడ్డి విత్తనాలను సరఫరా చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నాము.

10.50 AM

ఆయొక్క పరిస్థితులను బట్టి ఏ గడ్డి వాడుకోవాలనుకుంటే ఆ గడ్డి విత్తనాలను సప్లై చేయడం జరుగుతుంది. సంబంధిత జాయింట్ డైరెక్టర్ గారికి గానీ, అసిస్టెంట్ డైరెక్టర్ గారికో వివరాలు ఇస్తే మాత్రం నోట్ చేసుకుని సత్వరమే గడ్డి విత్తనాలను సప్లై చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అంతేకాకుండా సైలేజ్ గడ్డి గానీ, టి.ఎం.ఆర్. గానీ మేం పెద్ద ఎత్తున మెగా పశుగ్రాస క్షేత్రాల ద్వారా అంటే 11 ఎకరాల నుండి 100 ఎకరాల వరకు అనుమతించి పెద్ద పెద్ద రైతులు అందరు కలిసి ఒక సముదాయంగా ఏర్పడితే వాళ్లకు కూడా భూమిని కౌలుకు ఇచ్చి ఆ పథకాన్ని అమలు చేయడం జరుగుతుంది. కొన్ని చోట్ల పోరంబోకు భూములని సభ్యులు శ్రీ జనార్ధన్ రెడ్డి గారు అడిగినారు. పోరంబోకు భూములను స్థానికంగా ఉండే తహసిల్దార్ గారిని అడిగి పోరంబోకు భూములను లీజుకు తీసుకుంటే మాకేమి అబ్జక్షన్ లేదు. ఎందుకంటే, ముఖ్యంగా పోరంబోకు భూములకు వాటర్ వసతి ఉండాలి. వాటర్ ఉండే సోర్స్‌లో తప్ప ఎక్కడంటే అక్కడ ఆ గడ్డి పెరగదు కాబట్టి దానికి ఇరిగేషన్ ఫెసిలిటీ అంటూ ఉంటే మాత్రం మాకు ఎటువంటి అబ్జక్షన్ లేదనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR SPEAKER: Question No. 3655 Minister for Agriculture...........

ఎస్.ఎల్.బి.సి కింద రైతులకు రుణాలు

ప్రశ్ననెం.3655 (19)

సర్వశ్రీ
చిర్ల జగ్గిరెడ్డి,
వై. విశ్వేశ్వర రెడ్డి,
కాకాని గోవర్ధన్ రెడ్డి,
ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) ఎస్ఎల్‌బిసి క్రింద ఈ ఆర్థిక సంవత్సరానికి (2017-18) రైతులకు ఏ మేరకు రుణాలు మంజూరు చేయాలని ప్రతిపాదించారు ;

బి) ఎస్ఎల్‌బిసి క్రింద గత 2016-17 సంవత్సరానికి రైతులకు ఏ మేరకు రుణాలు మంజూరు చేశారు ;

సి) పూర్తి స్థాయిలో రైతులకు రుణాలు మంజూరు చేశారా ;

డి) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి ?

సమాధానం

ఎ) 2017-18 కాలానికి రైతులకు రూ.24365.16 కోట్ల మేరకు అనుబంధ రంగం రుణాలు సహా కాలిక రుణాలు మరియు రూ.63105.51 కోట్ల మేరకు పంట రుణాలు జారీ చేయాలని ఎస్ఎల్‌బిసి ప్రతిపాదించింది. వివరాలను అనుబంధం - I గా సభా సమక్షంలో ఉంచడమయింది.

బి) 2016-17 సంవత్సర కాలానికి రైతులకు పంట రుణాల నిమిత్తం రూ.58839.84 కోట్లను అనుబంధ రంగం రుణాలు సహా కాలిక రుణాల నిమిత్తం రూ.19274.13 కోట్లను పంపిణీ చేయడమైనది. వివరాలను అనుబంధం - II గా సభా సమక్షంలో ఉంచడమయింది.

సి) 2016-17 కాలానికి, ప్రతిపాదించిన వ్యవసాయ క్రెడిట్ లక్ష్యాలను 94.11 శాతం సాధించడమయింది. వివరాలను అనుబంధం - II గా సభా సమక్షంలో ఉంచడమయింది.

2017-18 కాలానికి, ఇప్పటివరకు ప్రతిపాదించిన వ్యవసాయ క్రెడిట్ లక్ష్యాలను 89.32 శాతం సాధించడమయింది. వివరాలను అనుబంధం - III గా సభా సమక్షంలో ఉంచడమయింది.

డి) 2016-17 కాలానికి, బ్యాంకులను ఆశ్రయించిన అర్హతగల రైతులందరికీ పంట రుణాలను మంజూరు చేయడమయింది.

2016-17 సంవత్సరానికి రుణాల మంజూరు 2015-16తో పోల్చితే రూ.2,666 కోట్లు అధికంగా ఉంది. ఆ సంవత్సరంలో రూ. 75448 కోట్ల రుణాలు పంపిణీ చేయడమయింది.

2017-18 కాలానికి, రూ.87470.67 కోట్ల లక్ష్యం (89.32 శాతం) వ్యవసాయ క్రెడిట్ నిమిత్తం ఇప్పటివరకు రూ.78125.95 కోట్ల మొత్తాన్ని పంపిణీ చేయడమయింది. రబీ రుణాలు పురోగతిలో ఉన్నాయి. 31-03-2018 వరకు కొనసాగుతాయి.

అనుబంధం - I

2017-18 కాలానికి రాష్ట్రంలో వ్యవసాయ క్రెడిట్ - జిల్లా వారీ లక్ష్యాలు

తేదీ: 18-05-2017 (రూ. కోట్లలో)

వరుస సంఖ్య	జిల్లా పేరు	పంట రుణాలు			అనుబంధ రంగాలతో సహా వ్యవసాయ టర్మ్ రుణాలు			మొత్తం వ్యవసాయం		
		ఖరీఫ్ లక్ష్యం	రబీ లక్ష్యం	మొత్తం	ఖరీఫ్ లక్ష్యం	రబీ లక్ష్యం	మొత్తం	ఖరీఫ్ లక్ష్యం	రబీ లక్ష్యం	మొత్తం
1	శ్రీకాకుళం	1518.29	1012.19	2530.48	511.15	511.15	1022.30	2029.44	1523.34	3552.78
2	విజయనగరం	1295.00	555.00	1850.00	305.15	305.15	610.30	1600.15	860.15	2460.30
3	విశాఖపట్నం	1600.00	600.00	2200.00	689.44	689.44	1378.88	2289.44	1289.44	3578.88
4	తూర్పు గోదావరి	4428.04	2952.03	7380.07	1872.77	1872.77	3745.54	6300.81	4824.80	11125.61
5	పశ్చిమ గోదావరి	3198.67	2949.88	6148.55	1267.48	1267.48	2534.96	4466.15	4217.36	8683.51
6	కృష్ణా	3210.05	2140.03	5350.08	1421.01	1421.01	2842.02	4631.06	3561.04	8192.10
7	గుంటూరు	5412.19	3608.12	9020.31	1156.25	1156.25	2312.50	6568.44	4764.37	11332.81
8	ప్రకాశం	2829.12	2829.12	5658.24	923.92	923.92	1847.84	3753.04	3753.04	7506.08
9	నెల్లూరు	1818.81	2728.21	4547.02	837.34	837.34	1674.68	2656.15	3565.55	6221.70
10	కర్నూలు	3297.68	1533.55	4831.23	690.53	690.53	1381.06	3988.21	2224.08	6212.29
11	అనంతపురము	4264.53	581.53	4846.06	685.16	685.16	1370.32	4949.69	1266.69	6216.38
12	వైఎస్ఆర్ కడప	2954.28	985.30	3939.58	883.80	883.80	1767.60	3838.08	1869.10	5707.18
13	చిత్తూరు	2909.39	1894.50	4803.89	938.58	938.58	1877.16	3847.97	2833.08	6681.05
	మొత్తం	***38736.05***	***24369.46***	***63105.51***	***12182.58***	***12182.58***	***24365.16***	***50918.63***	***36552.04***	***87470.67***

అనుబంధం - II

2016-17 సంవత్సరానికి రాష్ట్రంలో వ్యవసాయ క్రెడిట్ – జిల్లా వారీ లక్ష్యాలు మరియు సాధించిన విజయాలు

తేదీ : 31.3.2017. (రూ. కోట్లలో)

వరుస సంఖ్య	జిల్లా పేరు	పంట రుణాలు				అనుబంధ రంగాలతో సహా వ్యవసాయ టర్మ్ రుణాలు				మొత్తం వ్యవసాయం			మొత్తం ఖాతాల సంఖ్య
		లక్ష్యం	సాధించినది	శాతం	ఖాతాల సంఖ్య	మొత్తం లక్ష్యం	మొత్తం సాధించినది	శాతం	ఖాతాల సంఖ్య	మొత్తం లక్ష్యం	సాధించినది	శాతం	
1	శ్రీకాకుళం	2409.98	2297.26	95	344897	1164.14	786.84	68	48712	3574.12	3086.10	86	393609
2	విజయనగరం	1747.00	1489.87	85	277309	634.38	476.07	75	32393	2381.38	1965.94	83	309702
3	విశాఖపట్నం	2113.00	2046.44	97	320048	1402.18	1120.19	80	48106	3515.18	3166.63	90	368154
4	తూర్పు గోదావరి	7084.15	7101.00	100	708344	3420.53	3108.72	91	63121	10504.68	10209.72	97	771465
5	పశ్చిమ గోదావరి	6585.18	6069.00	92	628106	3152.38	2016.60	64	50631	9737.56	8085.60	83	678737
6	కృష్ణా	4853.52	5715.12	118	765197	2531.49	2203.65	87	67971	7385.01	7918.77	107	833168
7	గుంటూరు	9061.40	8126.42	90	774443	2214.90	1835.34	83	73371	11276.30	9961.76	88	847814
8	ప్రకాశం	4793.84	5572.43	116	508618	1844.93	1455.66	79	73332	6638.77	7028.09	106	581950
9	నెల్లూరు	3580.62	2940.87	82	286399	1405.28	1333.74	95	65862	4985.90	4274.61	86	352261
10	కర్నూలు	4166.17	4081.37	98	547163	1408.84	1070.31	76	61637	5575.01	5151.68	92	684574
11	అనంతపురము	5217.00	5132.99	98	681354	1303.87	1055.64	81	48983	6520.87	6188.63	95	449946
12	కడప	3607.00	3141.77	87	401936	1280.90	1357.93	106	48010	4887.90	4499.70	92	730337
13	చిత్తూరు	4781.09	5125.30	107	627480	1239.62	1451.44	117	57094	6020.71	6576.74	109	608800
	మొత్తం	59999.95	58839.84	98	6871294	23003.44	19274.13	84	739223	83003.39	78113.97	94	7610517

అనుబంధం - II

2017-18 సంవత్సరానికి రాష్ట్రంలో వ్యవసాయ క్రెడిట్ – జిల్లా వారీ లక్ష్యాలు మరియు సాధించిన వివరాలు

తేది : 28-2-2018 | రూ. కోట్లలో

క్రమ సంఖ్య	జిల్లా పేరు	పంట రుణాలు							అనుబంధ రంగాలతో సహా వ్యవసాయ టర్మ్ రుణాలు							మొత్తం వ్యవసాయం						
		ఖరీఫ్ లక్ష్యం	సాధించినది	రబీ లక్ష్యం	సాధించినది	మొత్తం లక్ష్యం	మొత్తం సాధించినది	శాతం	ఖరీఫ్ లక్ష్యం	సాధించినది	రబీ లక్ష్యం	సాధించినది	మొత్తం లక్ష్యం	మొత్తం సాధించినది	శాతం	ఖరీఫ్ లక్ష్యం	సాధించినది	రబీ లక్ష్యం	సాధించినది	మొత్తం లక్ష్యం	మొత్తం సాధించినది	శాతం
1	శ్రీకాకుళం	1518.29	1397.55	1012.19	627.42	2530.48	2024.97	80.02	511.15	373.21	511.15	224.24	1022.30	597.45	58.44	2029.44	1770.76	1523.34	851.66	3552.78	2622.42	73.81
2	విజయనగరం	1295.00	1120.00	555.00	430.00	1850.00	1550.00	83.78	305.15	205.00	305.15	96.00	610.30	301.00	49.32	1600.15	1325.00	860.15	526.00	2460.30	1851.00	75.23
3	విశాఖపట్నం	1600.00	1405.35	600.00	564.10	2200.00	1969.45	89.52	689.44	708.15	689.44	517.20	1378.88	1225.35	88.87	2289.44	2113.50	1289.44	1081.30	3578.88	3194.80	89.27
4	తూర్పు గోదావరి	4429.04	4694.00	2952.03	2893.00	7380.07	7587.00	102.80	1872.77	1050.00	1872.77	1835.31	3745.54	2885.31	77.03	6300.81	5744.00	4824.80	4728.31	11125.61	10472.31	94.13
5	పశ్చిమ గోదావరి	3198.67	3500.00	2949.88	2302.00	6148.55	5802.00	94.36	1267.48	525.00	1267.48	835.00	2534.96	1360.00	53.65	4466.15	4025.00	4217.36	3137.00	8683.51	7162.00	82.48
6	కృష్ణా	3210.05	3368.00	2140.03	2363.60	5350.08	5731.60	107.13	1421.01	1144.00	1421.01	1386.13	2842.02	2530.13	89.03	4631.06	4512.00	3561.04	3749.73	8192.10	8261.73	100.85
7	గుంటూరు	5412.19	5492.00	3608.12	2890.00	9020.31	8382.00	92.92	1156.25	768.00	1156.25	572.00	2312.50	1340.00	57.95	6568.44	6260.00	4764.37	3462.00	11332.81	9722.00	85.79
8	ప్రకాశం	2829.12	3576.42	2829.12	2621.00	5658.24	6197.42	109.53	923.92	786.73	923.92	835.00	1847.84	1621.73	87.76	3753.04	4363.15	3753.04	3456.00	7506.08	7819.15	104.17
9	నెల్లూరు	1818.81	1887.00	2728.21	1499.00	4547.02	3386.00	74.47	837.34	708.00	837.34	636.00	1674.68	1344.00	80.25	2656.15	2595.00	3565.55	2135.00	6221.70	4730.00	76.02
10	చిత్తూరు	2909.39	2950.00	1894.50	1964.00	4803.89	4914.00	102.29	938.58	990.00	938.58	630.00	1877.16	1620.00	86.30	3847.97	3940.00	2833.08	2594.00	6681.05	6534.00	97.80
11	వైయస్ఆర్ కడప	2954.28	2810.80	985.30	784.78	3939.58	3595.58	91.27	883.80	532.00	883.80	486.00	1767.60	1018.00	57.59	3838.08	3342.80	1869.10	1270.78	5707.18	4613.58	80.84
12	అనంతపురము	4264.53	4576.92	581.53	585.22	4846.06	5162.14	106.52	685.16	287.13	685.16	758.97	1370.32	1046.10	76.34	4949.69	4864.05	1266.69	1344.19	6216.38	6208.24	99.87
13	కర్నూలు	3297.68	3293.63	1533.55	920.00	4831.23	4213.63	87.22	690.53	431.09	690.53	290.00	1381.06	721.09	52.21	3988.21	3724.72	2224.08	1210.00	6212.29	4934.72	79.43
	మొత్తం	38736.05	40071.67	24369.46	20444.12	63105.51	60515.79	95.90	12182.58	8508.31	12182.58	9101.85	24365.16	17610.16	72.28	50918.63	48579.98	36552.04	29545.97	87470.67	78125.95	89.32

MR SPEAKER: Question No. 3603 Minister for Marketing..

రాష్ట్రంలో రైతుబంధు పథకం అమలు

ప్రశ్న నెం.3603 (2c) శ్రీ డా॥ నిమ్మల రామానాయుడు, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన మార్కెటింగ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో రైతు బంధు పథకాన్ని ఏ పద్ధతిలో అమలు చేయడమవుతున్నది ;

బి) 2014 నుండి రైతు బంధు పథకం క్రింద విడుదల చేసిన నిధులకు సంబంధించిన వాటితో పాటు మార్కెట్ కమిటీ వారీ వివరాలేమిటి ;

సి) రైతు బంధు పథకం రైతులకు సక్రమంగా వినియోగపడేటట్లు చూడటానికి ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలేమిటి ?

సమాధానం

ఎ) ప్రకటిత ప్రాంతాలలో రైతులకు 5 సంవత్సరాలు చెల్లుబాటు అయ్యే రైతు బంధు పథకం కార్డులను వ్యవసాయ మార్కెట్ కమిటీలు జారీ చేశాయి. అయినకాడికి అమ్ముకోకుండా వారిని ఆపేందుకు ఎఎంసిల గోదాములు / ఎస్‌డబ్ల్యుసి / సిడబ్ల్యుసి గిడ్డంగులు / శీతల గిడ్డంగులలో వారి వ్యవసాయ ఉత్పత్తుల తనఖాపై రుణాలను సమకూర్చడం ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీలలో ఈ పథకాన్ని అమలు చేయడమవుతున్నది. రుణాలను మంజూరు చేయడంలో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యతనివ్వడమవుతుంది. ఒక్కొక్క రైతుకు గరిష్ట రుణ మొత్తాన్ని 1.00 లక్ష నుండి 2.00 లక్షలకు లేదా మొత్తం ఉత్పత్తి విలువలో 75 శాతం వీటిలో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని పెంచుతూ 19-09-2014 తేదీగల వ్యవసాయ & సహకార (మార్కెటింగ్.I) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.44 ద్వారా ప్రభుత్వం సవరించిన మార్గదర్శకాలను జారీచేసింది. అంతేగాక, 180 రోజుల కాలం వరకు ఎటువంటి వడ్డీని విధించడం జరగదు. ఆ తరువాత 270 రోజుల వరకు 12 శాతం వడ్డీని విధించడమవుతుంది.

బి) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

సి) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

శాసన సభ ప్రశ్న నెం.3603 లోని (బి) ఖండానికి సమాధానం

2014-15 నుండి 2017-18 (2018, జనవరి వరకు) వరకు రైతు బంధు పథకం క్రింద విడుదల చేసిన నిధులు

(రూ. లక్షలలో)

వరుస సంఖ్య	జిల్లా & ఎఎంసి పేరు	2014-15		2015-16		2016-17		2017-18 (2018, జనవరి వరకు)	
		మొత్తం	లబ్ధిపొందిన రైతులు	మొత్తం	లబ్ధిపొందిన రైతులు	మొత్తం	లబ్ధిపొందిన రైతులు	మొత్తం	లబ్ధిపొందిన రైతులు
శ్రీకాకుళం									
1	ఇచ్ఛాపురం	..	..	..	..	..	..	-	-
2	హీరమండలం	..	..	..	..	..	..	-	-
3	శ్రీకాకుళం	..	..	..	..	1.20	1	1.55	3
4	ఆమదాలవలస	3.41	7	14.85	18	30.97	31	7.16	8
5	రాజాం	..	..	..	..	..	..	0.66	5
6	కోటబొమ్మాళి	..	..	10.70	10	22.70	18	2.50	2
7	పలాస	0.58	2	9.89	9	9.90	16	-	-
8	పొందూరు	..	..	..	..	..	..	10.00	9
9	పాలకొండ	5.03	10	4.42	11	3.04	8	4.92	10
10	పాతపట్నం	2.18	4	6.54	10	15.15	27	17.76	20
11	నరసన్నపేట	8.25	23	8.58	25	19.85	41	38.82	74
12	కంచిలి	..	..	1.47	3	..	..	-	-
13	జాలుమూరు	..	..	..	..	2.34	5	0.50	1
14	ఎచ్చెర్ల	..	..	2.00	2	1.00	1	2.00	2
	మొత్తం	19.45	46	58.45	88	106.15	148	85.87	134
విజయనగరం									
1	విజయనగరం	..	..	..	..	..	..	0.97	1
2	పార్వతీపురం	..	..	0.80	1	..	..	0.23	1
3	బొబ్బిలి	..	..	..	..	10.88	6	4.04	7
4	సాలూరు	..	..	..	..	..	..	0.80	2
5	గజపతినగరం	..	..	2.67	3	1.10	2	1.79	6
6	చీపురుపల్లి	0.65	1	0.98	2	10.99	7	21.59	13
7	కొత్తవలస	-	..	-	..	-	..	-	-
8	కురుపం	-	..	-	..	-	..	-	-
9	పూసపాటిరేగ	..	..	3.60	2	4.55	3	4.74	3
	మొత్తం	0.65	1	8.05	8	27.52	18	34.16	33

4

విశాఖపట్నం									
1	విశాఖపట్నం	..	..	..	..	..	..	..	-
2	అనకాపల్లి	..	..	..	..	..	..	..	-
3	నర్సీపట్నం	16.48	22	..	..	13.20	8	65.00	33
4	భీమునిపట్నం	..	..	..	..	..	..	..	-
5	యలమంచిలి	..	..	..	..	..	..	0.25	1
6	పాడేరు	..	..	..	..	..	..	4.50	4
7	చింతపల్లి	..	..	..	..	..	..	..	-
8	చోడవరం	..	..	..	..	..	..	..	-
	మొత్తం	16.48	22	0.00	0	13.20	8	69.75	38
తూర్పు గోదావరి									
1	ఆలమూరు	..	..	..	..	..	..	..	..
2	కొత్తపేట	..	..	4.25	3	..	..	15.70	12
3	అనపర్తి	..	..	..	..	..	..	..	-
4	అంబాజీపేట	..	..	..	..	..	..	1.85	2
5	రాజమండ్రి	..	..	5.40	3	12.17	10	41.31	24
6	తాళ్లరేవు	..	..	..	..	..	..	-	-
7	రామచంద్రాపురం	0.42	1	16.11	12	11.76	11	20.13	16
8	ఆల్లవరం	..	..	..	..	..	..	-	-
9	రాజోలు	..	..	..	..	..	..	0.82	3
10	ముమ్మిడివరం	..	..	..	..	0.51	1	26.86	22
11	తుని	..	..	..	..	..	..	-	-
12	పిఠాపురం	4.25	5	7.64	9	11.98	17	21.08	25
13	సంపర	..	..	..	..	..	..	4.39	4
14	సామర్లకోట	..	..	..	..	..	..	-	-
15	పెద్దాపురం	..	..	..	..	..	..	-	-
16	నగరం	..	..	..	..	..	..	1.57	2
17	ప్రత్తిపాడు	0.17	1	2.57	6	4.96	6	0.21	1
18	జగ్గంపేట	..	..	..	..	..	..	-	-
19	మండపేట	..	..	2.50	2	0.77	2	26.25	19
20	కాకినాడ	..	..	..	..	..	..	-	-
-	మొత్తం	4.84	7	38.47	35	42.15	47	160.17	130
పశ్చిమ గోదావరి									
1	ఆచంట	36.96	57	92.83	92	57.21	44	51.66	48

2	ఆకివీడు	58.32	74	7.15	10	6.45	7	4.92	6
3	అత్తిలి	5.79	12	17.31	22	14.83	26	28.15	33
4	భీమడోలు	5.00	8	4.55	3	58.68	32	70.47	39
5	భీమవరం	5.80	7	..	..	1.80	2	-	-
6	చింతలపూడి	51.21	57	6.03	7	47.74	29	66.89	40
7	దెందులూరు	1.98	2	..	..	11.93	8	52.82	32
8	ఏలూరు	..	..	1.95	1	..	..	-	-
9	గోపాలపురం	2.70	2	..	..	7.15	7	7.48	5
10	కొవ్వూరు	..	..	..	..	..	..	-	-
11	నరసాపురం	..	..	..	..	..	..	-	-
12	పాలకొల్లు	..	..	..	..	..	..	-	-
13	పెనుగొండ	96.65	107	92.24	117	47.58	38	76.69	55
14	పోలవరం	..	..	..	..	1.65	1	-	-
15	తాడేపల్లిగూడెం	25.02	30	73.82	55	154.60	87	439.50	228
16	తణుకు	..	..	..	..	..	..	-	-
17	ఉండి	10.55	11	23.35	17	..	..	6.00	8
18	ఉంగుటూరు	..	..	..	..	..	..	-	-
	మొత్తం	299.98	367	319.23	324	409.62	281	804.58	494
కృష్ణా									
1	కైకలూరు	..	..	0.75	1	0.70	1	-	-
2	గుడివాడ	42.06	60	25.27	26	31.83	37	26.27	28
3	మచిలీపట్నం	20.75	36	15.25	26	18.44	29	6.28	10
4	విజయవాడ	34.81	27	83.49	60	72.40	80	28.45	35
5	దివి	100.00	143	175.97	208	175.97	208	226.99	220
6	గన్నవరం	21.84	29	51.74	56	82.48	73	19.55	15
7	మొవ్వ	..	..	5.75	14	6.60	7	27.81	22
8	తిరువూరు	137.46	152	119.63	130	270.29	293	179.88	158
9	ఉయ్యూరు	3.66	5	8.86	9	4.97	7	-	6
10	నూజివీడు	13.45	21	..	..	8.00	6	1.50	1
11	పామర్రు	9.73	20	26.27	34	23.42	31	33.13	36
12	మల్లేశ్వరం	10.93	12	11.15	13	28.69	40	9.90	19
13	నందిగామ	38.04	81	59.85	71	97.76	111	36.69	40
14	జగ్గయ్యపేట	12.67	19	8.40	12	25.18	32	9.75	12
15	మైలవరం	18.84	35	56.53	79	72.71	90	27.15	34

16	కంచికచర్ల	5.70	7	2.35	4	8.13	12	1.50	2
17	కలిదిండి	3.26	6	3.25	6	..	..	-	-
18	పెడన	9.00	16	30.67	35	18.41	28	23.66	23
19	పెనుమలూరు (Hq.) కంకిపాడు	2.41	2	5.17	5	6.32	6	2.82	2
	మొత్తం	484.61	671	690.35	789	952.30	1091	661.33	663
గుంటూరు									
1	గుంటూరు	..	..	..	..	..	..	-	-
2	తెనాలి	99.42	198	86.21	181	16.07	33	44.45	79
3	చిలకలూరిపేట	36.53	29	10.29	8	0.60	1	-	-
4	సత్తెనపల్లి	42.24	39	32.25	24	17.31	13	8.22	7
5	పిడుగురాళ్ల	10.30	11	20.70	22	36.48	39	114.43	120
6	పొన్నూరు	130.62	172	159.43	168	233.93	207	315.29	268
7	దుగ్గిరాల	6.33	10	35.39	29	32.45	20	32.30	22
8	రేపల్లె	198.67	378	290.74	400	192.43	213	258.94	255
9	నరసరావుపేట	49.82	34	54.74	30	59.40	30	60.08	31
10	బాపట్ల	50.56	72	80.26	106	53.15	77	91.55	112
11	వినుకొండ	31.51	36	89.65	75	99.99	76	72.90	47
12	తాడికొండ	2.81	3	..	..	2.81	3	-	-
13	క్రోసూరు	..	..	20.65	28	27.59	32	14.95	19
14	మాచర్ల	..	..	..	..	36.74	25	50.56	46
15	రొంపిచెర్ల	..	..	..	..	..	..	-	-
16	మంగళగిరి	26.54	35	19.69	23	20.51	22	22.47	22
17	ఐపూరు	23.75	31	8.50	7	3.00	2	4.83	3
18	కుచినపూడి	..	..	..	..	..	..	-	-
19	ఫిరంగిపురం	6.95	8	..	..	0.63	1	-	-
20	రాజుపాలెం	..	..	..	..	..	..	-	-
21	వేమూరు	..	..	44.68	78	27.33	46	36.00	52
	మొత్తం	716.05	1056	953.18	1179	860.42	840	1126.97	1083
ప్రకాశం									
1	ఒంగోలు	..		..	..	..	..	..	-
2	కందుకూరు	25.27	30	37.20	23	38.20	26	..	-
3	మార్టూరు	30.52	26	50.95	33	38.10	26	6.30	4
4	పర్చూర్	..	..	..	..	4.17	3	..	-

7

5	దర్శి	39.80	42	26.80	25	57.10	43	52.75	33
6	అద్దంకి	11.25	8	6.71	5	10.85	9	1.60	2
7	చీరాల	..	..	..	..	0.25	1	1.50	4
8	కొండపి	..	..	..	..	8.73	8	0.97	1
9	మద్దిపాడు	..	..	..	..	..	..	..	-
10	మార్కాపురం	10.40	11	6.11	5	8.42	6	14.12	20
11	కనిగిరి	..	..	..	..	..	..	..	-
12	గిద్దలూరు	..	..	..	..	..	..	..	-
13	పొదిలి	..	..	..	..	..	..	..	-
14	వై. పాలెం	..	..	..	..	..	..	..	-
15	కంబం	..	..	..	..	..	..	..	-
	మొత్తం :	117.24	117	127.77	91	165.82	122	77.24	64
నెల్లూరు									
1	నెల్లూరు	..	..	..	..	34.77	21	67.23	42
2	కొవ్వూరు	87.00	87	208.00	116	287.20	160	297.60	166
3	కావలి	58.79	66	120.70	81	141.30	93	146.23	97
4	సూళ్లూరుపేట	130.00	156	84.78	114	..	..	36.25	41
5	నాయుడుపేట	109.50	110	141.70	143	142.15	151	165.00	139
6	గూడురు	..	..	..	..	..	..	..	-
7	వాకాడు	77.40	65	71.50	36	71.10	36	..	-
8	రాపుర్	..	..	..	..	24.98	17	10.76	8
9	ఆత్మకూరు	38.67	43	108.04	69	98.84	66	97.21	67
10	ఉదయగిరి	..	..	..	..	..	..	..	-
11	వెంకటగిరి	..	..	..	..	26.44	27	24.60	21
	మొత్తం	501.36	527	734.72	559	826.78	571	844.88	581
చిత్తూరు									
1	చిత్తూరు	..	..	..	..	..	..	..	--
2	శ్రీకాళహస్తి	31.13	28	43.81	44	78.28	87	13.95	13
3	పుంగనూరు	..	..	..	..	..	..	..	--
4	మదనపల్లి	..	..	..	..	..	..	..	--
5	వాల్మీకిపురం	..	..	..	..	..	..	..	--
6	పీలేరు	..	..	..	..	..	..	..	--
7	తొట్టంబేడు	..	..	..	..	32.87	21	41.07	28

8

8	పుత్తూరు	..	..	..	..	..	..	..	..
9	పలమనేరు	..	..	..	..	..	..	..	..
10	ఎం. చెరువు	..	..	..	..	..	..	..	..
11	పాకాల	..	..	..	..	..	..	..	..
12	తిరుచానూరు	..	..	..	..	..	..	..	..
13	నాగలపురం	..	..	..	..	..	..	..	..
14	బంగారుపాలెం	..	..	..	..	..	..	..	..
15	నగరి	..	..	..	..	..	..	..	..
16	సోమల	..	..	..	..	..	..	..	..
17	కుప్పం	..	..	..	..	..	..	..	..
18	వేపంజరి	..	..	..	..	..	..	..	..
19	రొంపిచెర్ల	..	..	..	..	..	..	..	..
	మొత్తం	31.13	28	43.81	44	111.15	108	55.02	41
కడప									
1	కడప	14.50	18	..	..	..	..	..	..
2	ప్రొద్దుటూరు	173.12	129	129.25	113	277.62	198	70.64	51
3	కోడూరు	..	..	..	..	..	..	..	..
4	బద్వేల్	1.31	5	10.70	19	29.69	45	46.03	55
5	జమ్మలమడుగు	..	..	..	..	..	..	..	..
6	పులివెందుల	..	..	..	..	..	..	..	..
7	మైదుకూరు	22.06	30	..	..	..	..	..	..
8	రాజంపేట	..	..	..	..	..	..	..	..
9	కమలాపురం	..	..	..	..	..	..	..	..
10	రాయచోటి	..	..	..	..	..	..	..	..
11	లక్కిరెడ్డిపల్లి	..	..	..	..	..	..	..	..
12	సిద్దవటం	..	..	..	..	..	..	..	..
	మొత్తం :-	210.99	182	139.95	132	307.31	243	116.67	106
అనంతపురము									
1	అనంతపురము	21.43	18	31.54	23	11.51	10	10.99	7
2	ధర్మవరం	..	..	..	..	..	..	-	-
3	గుత్తి	..	..	..	..	..	..	-	-
4	గుంతకల్	..	..	..	..	..	..	-	-
5	హిందూపూర్	..	..	..	..	..	..	-	-
6	కదిరి	..	..	1.60	4	3.53	6	2.00	3

7	కళ్యాణదుర్గం	..	..	..	..	..	..	-	-
8	మదకశిర	..	..	..	..	102.50	53	40.00	20
9	పెనుకొండ	..	..	..	..	..	..	-	-
10	రాయదుర్గం	..	..	..	..	..	..	-	-
11	తాడిపత్రి	..	..	..	..	10.00	6	-	-
12	తనకల్లు	..	..	..	..	..	..	-	-
13	ఉరవకొండ	..	..	0.25	1	..	..	0.40	1
	మొత్తం	21.43	18	33.39	28	127.54	75	53.39	31
కర్నూలు									
1	కర్నూలు	..	..	..	..	..	..	-	-
2	ఆదోని	4.40	4	5.10	5	16.95	14	5.38	5
3	నంద్యాల	89.87	152	126.33	143	189.39	201	92.70	96
4	ఎమ్మిగనూరు	3.26	4	2.00	2	12.93	10	1.00	1
5	ఆళ్లగడ్డ	10.96	25	12.30	13	34.94	37	44.32	37
6	డోన్	..	..	..	..	..	..	-	-
7	నందికొట్కూరు	50.00	35	22.35	19	52.45	38	18.05	15
8	ఆత్మకూరు	28.79	26	5.30	5	36.45	33	30.80	28
9	బనగానపల్లి	2.30	4	3.80	6	..	..	0.50	1
10	కోయిలకుంట్ల	50.00	44	126.05	89	146.80	103	56.45	56
11	ఆలూరు	2.00	1	..	..	..	..	-	-
12	పత్తికొండ	..	..	..	..	..	..	-	-
	మొత్తం	241.58	295	303.23	282	489.91	436	249.20	239
వెరసి మొత్తం		2665.79	3337	3450.60	3559	4439.87	3988	4339.23	3637

10

శాసనసభ ప్రశ్న నెం. 3603 లోని (సి) ఖండానికి సమాధానం

తీసుకోదగిన చర్యలపై వివరణ

రైతుబంధు పథకం సక్రమ అమలు కోసం తీసుకోదగిన అవసరమయిన చర్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

* ప్రకటిత ప్రాంతంలోని గ్రామాలలో వాస్తవ రైతులకు ఆర్‌బిపి కార్డుల జారీని వ్యవసాయ మార్కెట్ కమిటీలు కట్టుదిట్టం చేయాలి.
* రుణాలను మంజూరు చేస్తున్నప్పుడు మొదట వచ్చిన వారికి ముందుగా మంజూరు చేయాలని నియమాన్ని పాటించాలి.
* రైతుల నుండి రుణాల కోసం అందిన దరఖాస్తులను తగిన క్రమంలో రిజిష్టరులో నమోదు చేయాలి.
* రైతుల ముసుగులో దళారులు / ప్రైవేటు గ్రామ వర్తకులు రుణాలను పొందకుండా కట్టుదిట్టం చేయాలి.
* చిన్న / సన్న / ఎస్‌సి / ఎస్‌టి రైతులకు ప్రాధాన్యత ఇవ్వడమవుతుంది.
* ఆయా గ్రామాలు / మండలాల నోటీసు బోర్డులో మంజూరు చేసిన రుణాల జాబితాను ప్రదర్శించాలి.
* రైతుల ప్రయోజనార్థం మిరప / పసుపు / చింతపండు / వక్కలు మరియు గిరిజన ఉత్పత్తులు మొదలైనటువంటి వివిధ ప్రకటిత నిత్యావసర వస్తువులకు ఈ పథకాన్ని విస్తరింపచేయాలి.
* జాప్యాలను నివారించడానికి మరియు ఈ పథకాన్ని సులభంగా అమలు చేయడానికి రైతులు గోదాము స్థలాన్ని ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవడానికి వీలు కల్పించడానికి వీలుగా ప్రణాళికను రూపొందించడమయింది.
* మిరప, పసుపు మరియు చింతపండు వంటి నిత్యావసర వస్తువులకు ఆర్‌బిపిని విస్తరింపచేయడానికి 13 శీతల గిడ్డంగులను నిర్మించడమవుతున్నది.

అధ్యక్షా, రైతు బంధు పథకం అనేది ఒక Agriculture Market Committee area లో నోటిఫైడ్ ఏరియాలో ఐదు సంవత్సరాల పాటు గోదాములను లీజు ఇచ్చేందుకు గానూ ఒక కార్డ్ ఇచ్చి తద్వారా రైతులు ఏదైతే సరుకు స్టాక్ పెట్టుకుంటారో, తక్కువ రేటు ఉన్నప్పుడు సరుకు స్టాక్ పెట్టేట్టుగా పర్మీషన్ ఇస్తూ, రైతులు దాచుకునే సరుకులో 75% maximum గతంలో రూ.1.00 లక్ష ఉంటే ఆ మొత్తాన్ని రూ. 2.00 లక్షల వరకు పెంచి 180 రోజుల వరకు జీరో పర్సంట్ ఇంట్రెస్ట్‌తో

ఇవ్వడం జరుగుతోంది. ఆ తరువాత 270 రోజుల వరకు 12 శాతం వడ్డీతో రైతు బంధు పథకాన్ని రాష్ట్రంలోని 191 మార్కెట్ కమిటీలుంటే అందులో 111 మార్కెట్ కమిటీల్లో పథకాన్ని అమలు చేయడం జరుగుతోంది. దాన్ని మిగతా చోట్ల కూడా అమలుచేసేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. రెండవ ప్రశ్నకు సంబంధించి వివరాలు చాలా ఉన్నాయి. ఆ వివరాలను సభా సమక్షంలో పెట్టడం జరిగింది. అదే విధంగా మూడవ ప్రశ్నకు సంబంధించి కూడా వివరాలను సభా సమక్షంలో పెట్టడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: రామానాయుడు గారూ...........

డా. నిమ్మల రామానాయుడు (పాలకొల్లు): అధ్యక్షా, ఈరోజు రైతు రాత్రనక, పగలనక, ఎండనక, వాననక ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకునేటటువంటి దశలో సరైనటువంటి గిట్టుబాటు ధర లభించక నిల్వ చేసుకునేటటువంటి సామర్థ్యం స్థానికంగా అక్కడ లేని పరిస్థితుల్లో ఆ వ్యాపారస్తుడికి అయినంత వరకు సరుకును అమ్ముకుని అప్పులపాలైన పరిస్థితుల్లో ఈ రైతు బంధు పథకం ఏదైతే ఉందో, ఎందుకంటే రైతు పండించినటువంటి పంటను గిడ్డంగుల్లో నిల్వ చేసుకుని రూ. 2.00 లక్షల వరకు జీరో పర్సంట్ ఇంట్రస్ట్‌తో రుణం తీసుకుని సరుకుకు మంచి ధర వచ్చినప్పుడు అమ్ముకునేటటువంటి విధంగా ఈ యొక్క రైతు బంధు పథకాన్ని ప్రభుత్వం తీసుకోవడం చాలా సంతోషం. అయితే దీని అమలులో క్రింది స్థాయిలో కనుక చూసినట్లైతే ఈ పథకంపై కొరవడినటువంటి ప్రచారం సకాలంలో రుణాలివ్వకుండా తాత్సర్యం, నిబంధనల పేరుతో చుక్కలు చూపుతున్నటువంటి మార్కెటింగ్ శాఖ సిబ్బంది, వ్యాపారులకు వరంగా మారిన గోదాములు. ఇవి క్రింది స్థాయిలో గ్రౌండ్ లెవెల్‌లో ఉన్నటువంటి ఈ రైతు బంధు పథకం పరిస్థితి అని చెప్పుకోవచ్చు. మరీ ప్రత్యేకించి మీ ద్వారా గౌరవ మంత్రి గారిని నేను కోరేదేమిటంటే, ఏదైతే ఈ రైతు బంధు పథకం మీద అవగాహన రైతాంగానికి కల్పించవల్సినటువంటి బాధ్యత కచ్చితంగా అధికారుల మీద ఉంది. ఈ అవగాహన, చైతన్యాన్ని కల్పించవల్సినటువంటి మార్కెటింగ్ శాఖ ఎందుకు మౌనంగా ఉంటుందో మాకైతే అర్థం కావడం లేదు. ఎందుకంటే, ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది మంది రైతులుంటే ఇవాళ రాష్ట్రంలో మూడు వేల మంది మాత్రమే రైతు బంధు పథకాన్ని ఉపయోగించుకుంటున్నారు అంటే ఇవాళ ఆ పథకానికి సంబంధించి ఎంత ప్రచారం కొరవడిందో ఇదొక ఉదాహరణ అని చెప్పి మీకు తెలియజేసుకుంటూ అదే విధంగా ఈ రైతు బంధు పథకాన్ని కూడా ఏదైతే రైతు సంఘాల వారు గానీ, అనేక మంది రైతులు గానీ చెప్పేదేమిటంటే, రైతుల ముసుగులో ఎక్కువ మంది వ్యాపారస్తులు పాస్ బుక్‌లు సంపాదించి ఆ రుణాన్ని వడ్డీ లేకుండా ఈ రైతు బంధు పథకంలో ఉపయోగించుకుంటున్నారని చెబుతున్నారు. దాని మీద కూడా సరైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాం. అదే విధంగా ఏదైతే రైతు బంధు పథకం పూర్తి స్థాయిలో ఉపయోగపడాలంటే ముందుగా ఉద్యోగస్తుల యొక్క సంఖ్య పెంచాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకంటే, తక్కువ మంది ఉద్యోగస్తులు మార్కెటింగ్ శాఖలో పనిచేస్తుండటం చేత రైతులు పదే, పదే ఆఫీసుల చుట్టూ తిరగడంతోటే ఈ పథకం పట్ల నిరాశక్తత వ్యక్తం చేస్తున్నారు.

అందుచేత ఉద్యోగస్తుల సంఖ్య పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అదే విధంగా గోదాములు. గోదాములు ప్రస్తుతం ఒక Agriculture Market Committee ఆవరణలో మాత్రమే ఉన్నాయి. ఈ ఎ.ఎం.సి. ఆవరణలో నుంచి గోదాములను పెద్ద పెద్ద పంచాయతీల్లో అంటే మేజర్ పంచాయతీ గ్రామాలేవైతే ఉన్నాయో అక్కడ గోదాములను ఏర్పాటుచేస్తే రైతులు తాము పండించిన ధాన్యాన్ని భద్రపర్చుకోవడానికి ఎక్కువ వీలుంటుందని కూడా మీ ద్వారా తెలియజేస్తున్నాం. అంతేకాదు, ఇవాళ గోనెసంచులు కూడా కొరతగా ఉన్నాయి. ఇవాళ రైతు పండించిన పంటను నిల్వ చేసుకోవాలంటే గోనెసంచులు చాలా చాలా అవసరం. అయితే, వాటి అవసరం వచ్చినటువంటి పరిస్థితుల్లో అక్కడ ఎ. ఎం.సి.ల్లో లభ్యం కానటువంటి పరిస్థితి ఉంది. అందుచేత, ఆ గోదాముల్లో ఆ గోనెసంచులను ముందస్తుగానే భద్రపర్చి రైతులకు అందించాలని కూడా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అంతేకాదు, ఇవాళ కౌలు రైతులు 80% వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారు. ఆ కౌలు రైతులందరు కూడా పంటను పండించేటప్పుడే తగినటువంటి పెట్టుబడులు లేక అక్కడ స్థానికంగా దళారుల చేతుల్లో గానీ, మధ్యవర్తుల చేతుల్లో గానీ ఉండి పంట చేతికొచ్చే దశలో, సరుకును భద్రపర్చుకునేటటువంటి ఆర్థిక పరిస్థితి కౌలు రైతుకు లేకపోవడం వల్ల అయినంత వరకు సరుకును దళారులకు, మధ్యవర్తులకు అమ్ముకుంటున్నారు. అందుచేత కౌలు రైతులకు ముందస్తుగానే ఈ రైతు బంధు పథకం ద్వారా కొంత పెట్టుబడి సొమ్ము ఇచ్చేట్టుగా అవకాశం కల్పిస్తే కౌలు రైతుకు ధాన్యాన్ని భద్రపర్చుకునే అవకాశం వస్తుందని కూడా మీద్వారా ప్రభుత్వం దృష్టికి తెలియజేస్తున్నాను. అంతేకాకుండా ఇవాళ రైతులు ఈ రైతు బంధు పథకాన్ని ఉపయోగించుకోవాలనుకుంటే ఎగుమతులు గానీ, దిగుమతులు గానీ, ట్రాన్స్‌పోర్ట్ గానీ, ఇవాళ అదనంగా రైతు మీద భారం పడుతోంది. ఎందుకంటే, ఇవాళ గ్రామంలో రైతు పండించిన పంటను బస్తాలో పట్టి మళ్లీ ధాన్యాన్ని గోదాముల వరకు ట్రాన్స్‌పోర్ట్ చేసుకున్న తరువాత మళ్లీ ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడం జరుగుతోంది. అంటే, ఈ రకంగా ఎగుమతి, దిగుమతికి సంబంధించి బస్తాకు ఒక పాతిక రూపాయల నుంచి నలభై రూపాయల దాకా మళ్లీ ట్రాన్స్‌పోర్ట్ నిమిత్తం మరో నలభై రూపాయల దాకా అంటే దగ్గర దగ్గర బస్తాకు యాభై నుంచి వంద రూపాయల వరకు ట్రాన్స్‌పోర్ట్‌కు అదనంగా రైతుకు ఖర్చు అవుతోంది. ట్రాన్స్‌పోర్ట్ క్రింద రైతుకు అయ్యే అదనపు ఖర్చులేవైతే ఉన్నాయో, ఆ మొత్తాన్ని రైతు బంధు పథకం ద్వారా రైతులకు అందిస్తే ఈ పథకం రైతులకు మరింత మేలు చేస్తుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటూ అదే విధంగా ఇవాళ పుంత రోడ్స్ గ్రామాల్లో ఉన్నాయి. ఎందుకంటే, ఇవాళ రైతు ఆ ధాన్యాన్ని గోదాముల దగ్గరకు తీసుకురావాలంటే సరైనటువంటి లింక్ రోడ్స్ లేనటువంటి పరిస్థితులు ఇవాళ గ్రామాల్లో ఉన్నాయి. ఇవాళ రైతు తన పొలానికి ఒక బస్తా ఎరువు సంచిని పట్టుకెళ్లాలంటే సైకిల్ మీద కూడా పట్టుకెళ్లలేక నెత్తి మీద పెట్టుకుని కిలోమీటర్ మేర మోసుకుని పొలానికి ఎరువుల బస్తాను తీసుకువెళ్తున్నాడు. గతంలో యాభై కేజీల బస్తాను మోసే మనిషి ఉండేవాడు. ఇవాళ నేను గ్రామాల్లో చూస్తున్నాను. 50 K.Gs. బస్తాను రెండు పాతిక కేజీల బస్తాలుగా చేసి ఇద్దరి నెత్తి మీద పెట్టి ఆ పొలానికి తీసుకువెళ్తోన్న పరిస్థితి

కనబడుతోంది. అందుచేత అటువంటి మట్టి రోడ్లను పుంత రోడ్లుగా మార్చాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే రైతు పండించిన పంటను కూడా మళ్లీ గోదాములకు తేవాలంటే కూడా చిన్న పాటి వర్షం ఉంటే ఆ పొలం దగ్గరే బురకాలు కప్పుకుని అక్కడే ధాన్యాన్ని ఉంచే పరిస్థితి ఉంది తప్ప రవాణా చేసే పరిస్థితి లేదు. అందుచేత తప్పనిసరిగా మార్కెట్ యార్డ్ నుంచి ఈ పుంత రోడ్లను.. ఎందుకంటే మేం ఇవాళ మార్కెటింగ్ ఫీజు క్రింద ప్రభుత్వానికి చెల్లిస్తున్నాం. ఇవాళ ప్యాడీకి 1% ఫీజు క్రింద కడుతున్నాం. అదే విధంగా ఫిష్‌కు 0.5% ఫీజు కడుతున్నాం. అదే విధంగా ప్రాన్‌కు 0.25%, coconut కు 1% ఫీజు కడుతున్నాం. ఇవాళ ఎ.ఎం.సి.కి సంవత్సరానికి రూ.3 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు ఆదాయం క్రింద ఫీజు రూపంలో రైతులు ప్రభుత్వానికి చెల్లిస్తుంటే, ఇవాళ రైతులకు ఆ పుంత రోడ్లను ఇవ్వడానికి అధికారులు మీనమేషాలు లెక్కెడుతున్నారు. ఇది చాలా అన్యాయం. 2004వ సంవత్సరానికి ముందు చంద్రబాబు నాయుడు గారు పుంత రోడ్లను వేయడం ద్వారా మంచి పేరు ఈ ప్రభుత్వానికి వచ్చింది. మళ్లీ 2014 తరువాత ముఖ్యమంత్రి గారిని పుంత రోడ్ల గురించి అడిగితే వారు మాకు హామీ ఇచ్చారు. ఆ ప్రకారం 2015-16 వసంవత్సరంలో మాత్రమే ప్రభుత్వం పుంత రోడ్లను ఇచ్చింది. 2016-17 సంవత్సరంలో పుంత రోడ్లను ఇవ్వలేదు. అదే విధంగా 2017-18 రెండు సంవత్సరాలు కూడా పుంత రోడ్లను ఇవ్వలేదు కాబట్టి కచ్చితంగా రెండు సంవత్సరాల పాటు రెండు ఇరవైలు, నలభై శాతం పుంత రోడ్లకు మరో నలభై శాతం MGNREGS కచ్చితంగా స్పష్టంగా ప్రభుత్వం పుంత రోడ్ల నిమిత్తం ఇవ్వాలని చెప్పి మీ ద్వారా మంత్రి వర్యులను కోరుతున్నాను. థ్యాంక్యూ.

11.00 AM

మిస్టర్ స్పీకర్: పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారూ...

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు): అధ్యక్షా, ఈరోజు గౌరవసభ్యులు శ్రీ రామానాయుడు గారు చెప్పినట్లుగా ఆ అంశాలన్నింటినీ మంత్రిగారు పరిశీలన చేయవలసిన అవసరముంది. పూర్తి డెల్టా ప్రాంతమైన మా కోవూరు నియోజకవర్గంలో రైతులు పండించినటువంటి పంటలు ఒకేసారి చేతికి వచ్చినటువంటి పరిస్థితిలో దళారీ వ్యవస్థ నుంచి రైతులను కాపాడాలంటే రైతుబంధు పథకాన్ని తప్పనిసరిగా ఈ ప్రభుత్వం పకడ్బందీగా అమలుచేయవలసిన అవసరముంది. ధాన్యాన్ని నిల్వ చేసుకున్నటువంటి క్రమంలో ఇప్పుడున్నటువంటి అగ్రికల్చర్ మార్కెటింగ్ గౌడౌన్లు సరిపోయేటటువంటి పరిస్థితి లేదు. గ్రామీణ ప్రాంతాలలో ఈరోజు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ ద్వారా మేజర్ పంచాయితీలు లేదా మైనర్ పంచాయితీలలో గానీ ఏవైతే ప్రభుత్వభూములు ఉంటాయో వాటిని గుర్తించి అక్కడ పెద్దఎత్తున కల్లాలు ఏర్పాటుచేయడంతో పాటు రైతులకు సంబంధించి సబ్సిడీపై డ్రైయర్లను సరఫరాచేసే కార్యక్రమాన్ని కూడా మార్కెటింగ్ శాఖ ద్వారా చేపట్టవలసిన అవసరముంది.

అధ్యక్షా, ఈరోజు దళారీ వ్యవస్థ వల్ల దారుణంగా రైతులు నలిగిపోతున్న పరిస్థితిని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచాలి, రైతుబంధు పథకాన్ని పటిష్టంగా అమలుచేయాలి, రైతులకు అన్ని విధాలా ఈ పథకం ద్వారా వెసులుబాటు కల్పించాలి, పెద్దఎత్తున గొడౌన్లు నిర్మించాలి. అంతేగాక, పెద్దఎత్తున కల్లాలు ఏర్పాటుచేసి పండిన ధాన్యాన్ని డ్రైయర్లద్వారా జాగ్రత్తచేసుకుని రైతులు నిల్వచేసుకునే వెసులుబాటు కల్పించినపుడే రైతులకు గిట్టుబాటు వస్తుంది. రైతులు ఎకరాకు రూ.35 వేలు ఖర్చు చేస్తున్నప్పటికీ అనుకున్న దిగుబడిని రైతులు సాధించలేక పోతున్నారు. దానివల్ల రైతులు దారుణంగా నష్టపోతున్న పరిస్థితిని తమరిద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా పెద్దఎత్తున గొడౌన్లు నిర్మాణం చేయాలి.

గౌరవసభ్యులు చెప్పినట్లు మార్కెటింగ్ శాఖ నిధుల ద్వారా రైతుల పొలాల్లో ఉన్నటువంటి ధాన్యాన్ని తోలుకునే విషయంలో ఇప్పుడు సభలో ప్రకటించిన విధంగా 20 శాతం ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. ద్వారా నిధులిస్తామని చెప్పారు. ఆ నిధులు ఒక పక్కకు కూడా సరిపోవు. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాల కాలంలో పూర్తిగా లింక్‌రోడ్లకు సంబంధించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఈరోజు శ్రీ చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వంపై రైతులకు ఒక నమ్మకం, విశ్వాసం ఉన్నాయి. తప్పనిసరిగా వారు పొలాలకు వెళ్లడం కోసం మట్టిరోడ్లు ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందనే ఆలోచన ఈరోజు రైతుల్లో ఉంది. కాబట్టి మంత్రిగారు సభలో ప్రకటించిన విధంగా 20 శాతం మాత్రమే కాక కనీసం 30 లేదా 40 శాతానికి నిధులను పెంచి వాటికి ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులను కూడా కలిపి ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు మంజూరుచేయాలని, రైతుబంధు పథకంలో మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టపరచి దళారీ వ్యవస్థ నుంచి రైతాంగాన్ని కాపాడే విషయంలో అన్ని విధాలుగా సహకరించవలసిందిగా తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారూ...

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, తమరి ద్వారా నేను గౌరవ మంత్రిగారిని ఒకే విషయాన్ని అడుగుతున్నాను. ఎందుకంటే, సభ ముందు ఉంచిన సమాచారం చూస్తే, 2014-15, 2015-16, 2016-17, 2017-18 ఈ నాలుగు సంవత్సరాలు చూసుకున్నా కూడా గతం కంటే ఎక్కువగా రుణాలు ఇస్తున్నా కూడా రాష్ట్రం మొత్తం మీద చూస్తే, 4 వేలకు మించి రైతులకు రైతుబంధు పథకాన్ని అమలుచేసిన నేపథ్యం లేదు. ఎందుకంటే, గ్రామీణ ప్రాంతంలో లక్షలాది మంది రైతులు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. అటువంటి పరిస్థితుల్లో ఈ పథకాన్ని విస్తృతపరిచే విధంగా

ఎక్కువమంది రైతులకు లాభం జరిగే విధంగా ఏవిధమైన మార్పులు ఈ పథకంలో చేయదలచుకున్నారో సభకు చెప్పవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవది, రైతుబంధు పథకం ద్వారా రుణం ఇవ్వడంలో కూడా చాలా జాప్యం జరుగుతోంది. వారు దరఖాస్తు చేసుకున్న నాటి నుంచి నెలల సమయం పడుతున్నందువల్ల రైతుకు లాభం ఉండదు. ఒక రైతు వచ్చి మార్కెట్‌యార్డులో దరఖాస్తు చేస్తే, ఎన్నిరోజుల్లో రైతుబంధు పథకం క్రింద రుణాన్ని మంజూరుచేస్తారు? అది వారం రోజులా లేక పది రోజులా అనేది ఖచ్చితమైన ఆదేశాలు ప్రభుత్వ పరంగా ఉండవలసిన అవసరముంది. లేని పరిస్థితిలో రైతులు దరఖాస్తు చేసుకున్న నాటి నుంచి వ్యవసాయ అధికారులు చుట్టూ రోజుల తరబడి ఎదురుచూడవలసిన పరిస్థితి ఉంది కాబట్టి నిర్దుష్టంగా రైతు దరఖాస్తును మార్కెట్ యార్డులో ఇచ్చిన నాటి నుంచి ఎన్ని రోజుల్లో రుణం ఇచ్చే విధంగా చేస్తారో తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మనందరికీ తెలుసు. మినుములు కావచ్చు, కందులు కావచ్చు, నేడు రైతులు చాలా ఆందోళన చేస్తున్నారు. నీటికి గిట్టుబాటు ధర లేనందువల్ల రైతులు తాము పండించిన ఉత్పత్తులను నిల్వచేసుకోవడానికి కూడా గొడౌన్లు ఎక్కువగా లేనందువల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఏవిధంగా గొడౌన్ల సామర్థ్యాన్ని పెంచాలో మార్కెటింగ్ శాఖ పరంగా ఎటువంటి చర్యలు తీసుకుంటారో తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గత సంవత్సరం మిర్చియార్డుకు సంబంధించి మిర్చి రైతులకు ధరలు పడిపోవడం కారణంగా ఎంతోమంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారు ఆ పంటను అమ్ముకోలేకపోయారు. ప్రభుత్వ పరిధిలో ఉన్న శీతల గిడ్డంగులు నామమాత్రంగానే ఉన్నాయి. గుంటూరు మిర్చియార్డు చూస్తే, నాకు తెలిసి సంవత్సరానికి సుమారు రూ. 7 వేలకోట్ల నుంచి రూ. 8 వేలకోట్ల వ్యాపారం జరుగుతోంది. ప్రభుత్వానికి కూడా ఆ మిర్చియార్డు ద్వారా దాదాపు రూ. 300 కోట్ల నుంచి రూ. 400 కోట్ల వరకూ ఆదాయం వస్తోంది. కాబట్టి ఈ రాష్ట్రంలో ఉన్న ప్రయివేటు శీతలగిడ్డంగుల యజమానులతో మాట్లాడి వారితో అనుసంధానం చేసుకుని అక్కడున్న రైతులకు రైతుబంధు పథకం ద్వారా రుణాలిచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా అనేది తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

చివరగా, సభ్యులు శ్రీ రామానాయుడు గారు చెప్పిన విషయం లింకురోడ్లు, గతంలో ప్రభుత్వం 20 శాతం నిధులు ఇవ్వాలని జి.ఓ.ని జారీచేయడం జరిగింది. కానీ, ఒక సంవత్సరం మాత్రమే ఇచ్చారు. మేము దానికోసం ప్రతిపాదనలు గౌరవ మంత్రిగారికి, ముఖ్యకార్యదర్శికి కూడా ఇవ్వడం జరిగింది. అక్కడ నుంచి వారు పంపించినా కూడా నెలల తరబడి వాటిని టేకప్ చేయడం లేదు. కాబట్టి ప్రతి సంవత్సరం మార్కెట్ యార్డులో వచ్చే ఆదాయం ఏదైతే ఉందో దానిలో నుంచి 20 శాతం నిధులను

వెచ్చించి లింకు రోడ్లు నిర్మించినపుడు రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. రైతులకు ఒక్కొక్క బస్తాకు రూ. 100 ల వరకూ చెల్లించవలసిన అవసరముంది. కాబట్టి అటువంటి పరిస్థితులు ఎదురుకాకుండా తక్షణమే గత రెండు సంవత్సరాలుగా లింకురోడ్ల కోసం ఇవ్వవలసిన 20 శాతం నిధులను వెంటనే మంజూరుచేసి లింకురోడ్లను నిర్మించవలసిందిగా తగిన ఆదేశాలు జారీచేయాలని తమరిద్వారా గౌరవ మంత్రిగారిని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: శేషారావు గారూ ఒక్క నిమిషం...

శ్రీ బూరుగుపల్లి శేషారావు (నిడదవోలు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు రైతుబంధు కార్యక్రమం అమలు జరిగే విధానంపై మిత్రులు ప్రశ్న వేశారు. నేను కూడా దానిపై ఒక సమస్యను మంత్రిగారి దృష్టికి తమరిద్వారా తీసుకువస్తాను. రైతుబంధు పథకం ద్వారా గిడ్డంగులు, శీతల గిడ్డంగులు చాలా అవసరం. రైతు పండించే పంటను వెంటనే అమ్ముకోవడానికి వీలు లేకపోయినా, ధరల్లో వ్యత్యాసం ఉన్నా, రేటు తక్కువ వస్తున్నా కూడా రైతు ఆ పంటను నిల్వ ఉంచుకోవాలంటే గిడ్డంగులు లేనందువల్ల చాలా ఇబ్బందిగా ఉంది.

11.10 AM

ఒక రైతుకు వెసులుబాటు కల్పించాలంటే, పండించిన పంటను వెంటనే అమ్ముకోవాలంటే వీలు లేకున్నా, ధరలలో వ్యత్యాసాలు ఉన్నా అధిక ధరలు వచ్చే వరకు పంటను నిల్వ ఉంచుకోవాలంటే వీలు లేని పరిస్థితి గిడ్డంగుల సదుపాయం తనకు లేనందు వలనే ఇబ్బందులు ఉంటున్నాయి. ఈ రోజు మనం గమనిస్తే, ప్రభుత్వ పరంగా రైతుకు అందించాల్సిన అన్నీ అంశాలలోనూ కూడా రైతును వెన్నంటి ఉండాల్సిన నీరు, విద్యుత్, సాంకేతికతను వినియోగించుకుంటూ పంటలు ఎలా పండించాలో తెలియ జేస్తు చక్కగా ఈ నాటి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. మార్కెటింగ్‌కు సంబంధించి గిడ్డంగులు సమస్య ఒకటి కాగా ప్రధానంగా అన్నీ ఉన్నా కూడా ఏదో ఇబ్బంది కలిగినట్లు ఏవైతే లింకు రోడ్లు, పుంత రోడ్లు ఉన్నాయో అదే ప్రధానమైన సమస్యగా ఉంది. ఆ రోడ్ల నిర్మాణానికి రైతులు ఏవైతే మార్కెట్ కమిటీలకు రుసుములు చెల్లిస్తున్నారో ఆ సొమ్ము నుండి ప్రతి సంవత్సరం కొంత మొత్తాల్ని తీసుకుని లింకు, పుంత రోడ్లను నిర్మించుకోవాల్సి ఉంది. ఈరోజు బురద, మట్టి రోడ్లు నుండి కూలీలు పొలంలోకి వచ్చే పరిస్థితి లేదు. మనకున్న యంత్ర పరికరాలు కూడా వెళ్ల లేవు. మన ప్రభుత్వం మీద ప్రజలకు ఒక ఆశ ఉంది, గత ప్రభుత్వాలన్నీ రైతాంగాన్ని వెనుకబాటు తనానికి గురి చేశాయి. అన్నీ విషయాల్లోను రైతుకు సహకారంగా ఉన్నాం. కాబట్టి అన్నీ మెటల్, మట్టి, పుంత, రోడ్లను సక్రమంగా, శాశ్వత రహదారులుగా

నిర్మించి రైతాంగానికి ఉండే ఆ కొద్దిపాటి లోటును తీర్చాలని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారు..

శ్రీ బూర్గుపల్లి శేషారావు : అధ్యక్షా.. చిన్న విషయం అధ్యక్షా, నియోజక వర్గాల వారీగా రాష్ట్ర విభజరిగింది, 2009 Delimitation లో కొత్త కొత్త నియోజకవర్గాలు ఏర్పడ్డాయి. నా నియోజక వర్గానికి సంబంధించి మార్కెట్ కమిటీలను చూస్తే, నా నియోజకవర్గంలో కొవ్వూరు, పెనుగొండ, తణుకు తాడేపల్లి గూడెం వైపు ఒకటి నాలుగు మార్కెట్ కమిటీలు ఉన్నాయి. నియోజకవర్గం వారీగా మార్కెట్ కమిటీలను పునర్విభజన చేస్తే బాగుంటుందని, అది చేయాలని, పుంత రోడ్లపై దృష్టి ఉంచి వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి వర్యులను కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారు..

శ్రీ సీహెచ్. నారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు మూడు అంశాలు ప్రస్తావించారు. ఒకటి రైతు బంధు పథకం. రాష్ట్రంలో ఇంత వరకు 3,590 మందికి మాత్రమే అంటే రాష్ట్రంలో 43 శాతం ఉన్న రైతులకు తక్కువ అంటే చాలా బాధాకరం. ప్రచారంలో తక్కువగా ఉందని అందరు చెబుతున్నందున వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు చొరవ తీసుకోవాల్సి ఉంది. మా జమ్మల మడుగు నియోజకవర్గంలోనూ చెబుతున్నారు. ఇందుకు ప్రభుత్వం ఎంత ప్రోత్సహిస్తున్నప్పటికీ స్థానిక రైతులు అనుమాన పడకుండా ముందంజలో ఉండాలి. ఆన్‌లైన్ విధానం ద్వారా రైతులకు త్వరితగతిన మొత్తాలు చేరేందుకు ఆస్కారం ఉంటుంది. రెండవ విషయం ఏమనగా పుంత రోడ్లను 2014-15 వరకు రహదారుల నిర్మాణంలో 20 శాతం రహదారుల నిర్మాణాలు పుంత రోడ్లకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగింది. ఆ రహదారుల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు కమీషనర్ కార్యాలయానికి పంపగా తిరిగి కమీషనర్ కార్యాలయం నుండి ప్రభుత్వానికి చేరింది, త్వరలో ప్రభుత్వం జి ఓ రూపంలో కాకుండా అడ్వాన్స్‌గా చేసిట్లు ఉంటుంది. దానికి తోడు గౌరవ సభ్యులకు తెలియజేయడం ఏమనగా పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి గారి దృష్టికి తీసుకు రావడం జరిగిందనీ, గతంలో కన్నా భిన్నంగా యాభై శాతం గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారానూ మరో యాభై శాతం లేబర్ కాంపోనెంట్ కింద కిలో మీటరుకు రూ.5.00 లక్షలు చొప్పున ఇచ్చేందుకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డి గారు ఈ నెలలోనే ఇస్తామని చెప్పడం జరిగింది. కాబట్టి మార్కెటింగ్ శాఖ నుండి నిధులు వచ్చిన వారికి ఆ నిధుల నుండి ఇస్తాం. గౌరవ సభ్యులు పంచాయితీరాజ్ ఏఈలు, లేదా గ్రామీ

ణాభివద్ధి శాఖలోని ఇంజనీరింగ్ కన్సల్టెన్స్‌తో రిపోర్టు తయారు చేసుకుని ప్రతిపాదనలు సిద్ధం చేసుకున్న ట్లైతే ఏప్రిల్ నెలలోనే వర్షాలు మొదలు కాక మునుపే అనుమతులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని సభా ముఖంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో గిడ్డంగుల నిర్మాణానికి ఒక్కొక్క గిడ్డంగి రూ.4.00 కోట్లుతో 13 గిడ్డంగులను నిర్మించేందుకు టెండర్ ప్రాసెస్ పూర్తి చేసుకుని ప్రభుత్వం వద్ద ఉంది. ఈఓటీలకు అనుమతులు ఇవ్వ నందున ఈఓటీలకు కూడా అనుమతులు తీసుకుని ప్రభుత్వమే చేస్తుంది. గౌరవ సభ్యులకు తెలియ జేయడం ఏమనగా ఈ సంవత్సరం ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్క గిడ్డంగి రూ.2.40కోట్లుతో నాలుగు వేల మెట్రిక్ టన్నులు కెపాసిటీ కలిగిన గిడ్డంగులను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. అందుకు కావల్సిన స్థలం ఆయా నియోజకవర్గాల్లో ఇచ్చినట్లైతే నిర్మించగలం. గౌరవ సభ్యులు ప్రతి నియోజకవర్గంలోనూ గిడ్డంగులు కావాలంటూ ప్రతిపాదనలు ఇచ్చినట్లైతే ఏప్రిల్ నెలలోనే టెండర్లు పిలిచే కార్యక్రమం కూడా జరుపనున్నాం.

మిస్టర్ స్పీకర్ ః రైతులు పెట్టిన డబ్బు ఇచ్చే ప్రాసెస్ త్వరగా చేయాలని కోరుతున్నారు.

శ్రీ సీహెచ్. నారాయణ రెడ్డి ః పాత పేమెంట్ చేస్తాం సార్. అవి కాకుండా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ రూ.500కోట్లుతో వ్యవసాయ శాఖ మంత్రి గారు బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం జరుగుతుంది. చాలా మంది అడుగుతున్నారు. కందులు, శనగలు, మినుములు, మొక్కజొన్న, పసుపుకొమ్ములు కొన్నాం వాటన్నింటికీ పేమెంట్స్ ఇవ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ ః క్వశ్చన్ అవర్ ఈజ్ ఓవర్.. సంతాప ప్రతిపాదనలు..

సంతాప ప్రతిపాదనలు

1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ మాదాల జానకీరామ్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తు శోకార్తులు అయిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుబూతిని తెలియజేస్తున్నది.

శ్రీ మాదాల జానకీరామ్ గారు 1989-94 సంవత్సర కాలంలో నెల్లూరు జిల్లా ఉదయగిరి శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు 1994వ సంవత్సరంలో శ్రీ ఎన్.జనార్ధన రెడ్డి

గారి మంత్రివర్గంలో భూగర్భ, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2018 సంవత్సరం డిసెంబర్ నెల 6వ తేదీన మరణించారు.

2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుబూతిని తెలియజేస్తుంది.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు గారు 1983-84, 1985-1989, 1989-1994, 1994-1999, 2004-2009 సంవత్సర కాలంలో చిత్తూరు జిల్లా పుత్తూరు శాసనసభ నియోజకవర్గం నుండి మరియు 2009-2014 సంవత్సర కాలంలో చిత్తూరు జిల్లా నగరి శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు 2009-2014వ సంవత్సర కాలంలో శ్రీ ఎన్.టి రామారావు గారి మంత్రి వర్గంలో విద్య, మరియు అటవీ శాఖా మంత్రులుగా బాధ్యతలు నిర్వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018 ఫిబ్రవరి 06వ తేదిన మరణించారు.

3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎంవీ. కృష్ణారావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తు లైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుబూతిని తెలియజేస్తుంది.

శ్రీ ఎంవీ.కృష్ణారావుగారు 1983-84, 1985-1989, 1989-1994 మరియు 1999-2004 కాలంలో శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియో జకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018వ సంవత్సరం ఫిబ్రవరి14వ తేదిన మరణించా రు.

4. ఆంధ్రప్రదేశే శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పగడాల రామయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ పగడాల రామయ్య గారు 2004-2009 సంవత్సరంలో ప్రకాశం జిల్లా గిద్దలూరు శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018 ఫిబ్రవరి 19వ తేదీన మరణించారు.

గౌరవ సభ్యుల మరణం పట్ల సభ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సభ రెండు నిమిషాలు మౌనం పాటిస్తుంది.

(అనంతరం సభలో సభ్యులందరూ తమతమ స్థానం నుండి లేచి నిలుచొని రెండు నిమిషములు పాటు మౌనం పాటించారు.)

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి.

11.20AM.

MR.SPEAKER: Papers Included in the agenda are deemed to have been laid on the Table of the House.

<u>Paper laid on the Table</u>

A copy of the Annual Report of Andhra Pradesh Power Generation Corporation Limited for the year 2016-17, is required under Section 394 of the Companies Act, 2013."

MR SPEAKER: Now, Zero Hour, ఉప్పులేటి కల్పనగారు.

శ్రీమతి ఉప్పులేటి కల్పన (పామర్రు)ః ధన్యవాదాలు అధ్యక్షా. "చంద్రన్న బీమా పథకం" అమలులో ప్రజలకు కొన్ని డౌట్స్ ఉన్నాయి. ఈ పథకం చాలా అద్భుతమైన పథకం. ఈ పథకం ద్వారా పేద కుటుంబాలు, అనేక వేల కుటుంబాలు లబ్ధి పొందాయి. అయినప్పటికీ ప్రజల్లో అవగాహన లేక, అదేవిధంగా ఈ పథకాన్ని ఎవరైతే బీమా మిత్రులు రిజిష్టరు చేస్తున్నారో, వయసు గురించి వీళ్లకి క్లారిటీ ఇవ్వక, వాళ్లు చాలామందిని 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వయసు వారిని విద్యార్థులు రిజిష్టరు చేస్తున్నారు, పాలసీ ఇస్తున్నారు. పాలసీ తీసుకున్న తర్వాత వీళ్లు ఒకవేళ యాక్సిడెంటల్‌గా గాని, సహజంగా గానీ మరణించినప్పుడు వాళ్లు బీమా ఇవ్వటానికి క్లెయిమ్ చేసినప్పుడు మీకు ఎలిజిబిలిటీ లేదని చెప్పి చెప్పటం జరుగుతోంది. ఆ తర్వాత 60 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల వరకు బీమా పాలసీ అయితే ఇస్తున్నారు గానీ, అది యాక్సిడెంటల్ డెత్ అయితేనే ఆ పాలసీ

అమలవుతుందని చెప్పి వాళ్లకు కూడా ఇవ్వటం లేదు. అయితే నేను కోరేదేమంటే ఈ బీమా మిత్రులు ఎవరైతే ఉన్నారో వాళ్లు పాలసీ చేసుకునేటప్పుడు వీళ్లు సాధికార సర్వే ప్రకారం పాలసీ వాళ్లకు ఇవ్వవచ్చా లేదా అనేది డిసైడ్ చేసుకుని, ఎవరికైతే పాలసీ ఇస్తున్నారో వాళ్లకి age limits, తర్వాత ఏ వయసు నుంచి ఏ వయసు వరకు అయితే యాక్సిడెంటల్ డెత్స్‌కు ఎంత వస్తుంది, సహజ మరణాలకు ఎంత వస్తుంది అనేది వాళ్లకు క్లారిటీ ఇచ్చి రిజిష్టరు చేసి, పాలసీ ఇవ్వాలని చెప్పి నేను కోరుతున్నాను. అదేవిధంగా 60 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల వరకు దాదాపు అన్నీ కూడా సహజ మరణాలే ఉంటాయి, యాక్సిడెంటల్ డెత్స్ చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి ఆ 60 నుంచి 70 సంవత్సరాలు వరకూ కూడా సహజ మరణాలకు ఎంతో కొంత అమౌంట్, ఇప్పుడు మనం 50 నుంచి 60 సంవత్సరాల వరకూ రూ.30,000లు ఇస్తున్నాము. దానిని 60 నుంచి 70 సంవత్సరాల వరకూ కూడా సహజ మరణాలకు ఎంతో కొంత ఇస్తే బాగుంటుందని కోరుతున్నారు. ఎందుకంటే వీళ్లందరూ పాలసీ తీసుకుని, తర్వాత సహజంగా మరణించినప్పుడు వాళ్లు క్లెయిమ్ చేసుకుంటుంటే మీకు రాదు, మీకు ఎలిజిబిలిటీ లేదు అని చెప్పినప్పుడు, మేము గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు మాకు అవకాశం లేనప్పుడు, మేము ఎలిజిబిలిటీ కానప్పుడు మీరు ఎందుకు కట్టించుకుంటున్నారు అని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి కేసులు ప్రతీ గ్రామంలో కూడా ఒకటి, రెండు తగులుతున్నాయి. దానివలన చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఇప్పుడు మా నియోజకవర్గంలోనే ఒక స్టూడెంట్ డిగ్రీ అయిపోయిన తర్వాత వచ్చి తండ్రికి వ్యవసాయంలో సహాయం చేస్తున్నాడు. అయితే అతను కరెంటు షాకు వల్ల చనిపోయాడు. అతనికి బీమా పాలసీ అయితే ఇచ్చారు గానీ అతను క్లెయిమ్ చేసుకోటానికి నువ్వు స్టూడెంట్‌వి, డిగ్రీ చదువుకున్నవాడివి, నీకు ఎలిజిబిలిటీ లేదని చెప్పి అతనికి ఈరోజు బీమా ఇవ్వటం లేదు. కాబట్టి ఇలాంటివన్నీ కూడా మంత్రిగారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నాము. కొద్దిగా కరెక్షన్స్ చేసి ఇవి కూడా consider చేయాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరుగారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట)ః గౌరవ సభ్యురాలు శ్రీమతి కల్పనగారు చెప్పినది నోట్ చేసుకుని సంబంధిత మినిష్టరుగారికి కమ్యూనికేట్ చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ః సూర్యనారాయణ గారు.

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ (ధర్మవరం): ధన్యవాదాలు అధ్యక్షా. 2016వ సంవత్సరం ఆగస్టు 6వ తేదీన గౌరవ ముఖ్యమంత్రిగారు మా నియోజకవర్గానికి వచ్చారు. అందులో భాగంగా 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా చేస్తామని పబ్లిక్ మీటింగ్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారు తెలియజేశారు, దానికి సంతోషం. సంబంధిత మంత్రివర్యులకు ఇప్పటికి దాదాపు 20 సార్లు రిక్వెస్ట్ చేశాము. ఎందుకంటే జిల్లాలో అత్యధికంగా అనంతపురాన్ని హెడ్‌క్వార్టర్‌గా చేసిన తర్వాత మా ధర్మవరంలోనే ఎక్కవ ఓపీలు ఉన్నాయి. అదేవిధంగా చాలామంది రోగులు కూడా వస్తున్నారు. దాదాపు 12, 13 మండలాల నుంచి రోగులు వస్తున్నారు. కానీ మంత్రివర్యుల దగ్గరికి ఇప్పటికి దాదాపు 20 సార్లు వెళ్లాను. ఇప్పటిదాకా కనీసం అక్కడ డాక్టర్లను పెంచమన్నా కూడా పెంచే పరిస్థితి లేదు. కేవలం 5, 6 మంది డాక్టర్లతోనే రోజూ దాదాపు 1000 మంది రోగులను చూసే పరిస్థితి వస్తోంది. కాబట్టి దయచేసి సంబధిత మంత్రివర్యులు కనీసం డాక్టర్లను పెంచినా కూడా ఎంతోకొంత వరకు మేలు జరుగుతుందని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిష్టరుగారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకుని సంబంధిత మినిష్టరుగారికి కమ్యూనికేట్ చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: రామకృష్ణ బాబు గారు.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (విశాఖపట్నం తూర్పు): ధన్యవాదాలు అధ్యక్షా. విశాఖ నగరంలోని తూర్పు నియోజకవర్గంలో మద్దెలపాలెం మరియు హనుమంతువాక అనే రెండు ప్రధాన కూడలిలు ఉన్నాయి. ఈ మద్దెలపాలెం కూడలిలో మామూలు ట్రాఫిక్కే కాకుండా అక్కడ ఆర్‌టిసి డిపో, ఆర్‌టిసి వర్క్‌షాపు కూడా ఉంది. ఇంజనీరింగ్ కాలేజీలు, మాల్స్ కూడా ఉన్నాయి. అదేరకంగా హనుమంతువాక జంక్షన్ చాలా ప్రధానమైన జంక్షన్. అది శ్రీకాకుళం, విజయనగరం నుంచి రోజూ సుమారు 1000 బస్సులు ఈ రెండు జంక్షన్ల మీద నుంచి వచ్చి వెళ్తూ ఉంటాయి. అవే కాకుండా ఈ హనుమంతువాక జంక్షన్ నుంచి కాలేజీ బస్సులు కూడా వెళ్తూ ఉంటాయి. పబ్లిక్, ట్రాఫిక్ కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. మునిసిపల్ శాఖా మంత్రిగారికి ఈ మద్దెలపాలెం, హనుమంతువాక జంక్షన్లలో ఫ్లైఓవర్‌లను నిర్మించాలని చాలాసార్లు ఆయన దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. ఇప్పటివరకూ కనీసం

డిపిఆర్‌లు కూడా తయారుకాలేదు. మద్దెలపాలెం, హనుమంతువాక జంక్షన్‌లకు వెంటనే డిపిఆర్ తయారుచేసి ఫ్లైఓవర్‌లను నిర్మించాలని మీద్వారా మునిసిపల్ మంత్రిగారిని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ః మినిష్టరుగారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు రామకృష్ణబాబుగారు చెప్పిన అంశాన్ని పురపాలక శాఖామాత్యులకు తెలియజేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిష్టర్ స్పీకర్ః ఈరన్నగారు.

శ్రీ కె. ఈరన్న (మడకశిర)ః ధన్యవాదాలు అధ్యక్షా. అనంతపురం జిల్లా అనగానే గుర్తుకు వచ్చేది కరవు జిల్లా. ఎందుకంటే అత్యంత తక్కువ వర్షపాతం కలిగిన జిల్లా. అందులో భాగంగానే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు కరవు జిల్లాలకు త్వరగా హంద్రీనీవా కాలువ ద్వారా నీరు అందించాలనే ఉద్దేశంతో కృషి చేస్తున్నారు. అందులో భాగంగా మడకశిర నియోజకవర్గంలో మరియొక .06 టిఎంసీ సామర్థ్యం గల రిజర్వాయర్‌ని నిర్మించాలని ప్రతిపాదనలు కూడా పంపించాము. మరి ఎక్కడైతే రిజర్వాయర్ నిర్మించాలని అనుకున్నామో దానిని సంబంధిత శాఖామంత్రి శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావుగారు కూడా వచ్చి దానిని తనిఖీ చేశారు. కానీ ఇంతవరకూ డిపిఆర్ ప్రతిపాదనలు పంపియ్యలేదు. దయచేసి మీద్వారా సంబధిత శాఖా మంత్రివర్యులకు తెలియజేయడం ఏమంటే వెంటనే దానికి సంబంధించిన డిపిఆర్ రిపోర్టులను తెప్పించి అక్కడ పనులను ప్రారంభించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ః మినిష్టరుగారు.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు (మైలవరం)ః అధ్యక్షా, నేను కూడా ఆ ప్రాంతానికి స్వయంగా వెళ్లాను. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

మిష్టర్ స్పీకర్ః ఆనందరావు గారు.

శ్రీ అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం)ః నమస్కారం అధ్యక్షా. నా నియోజకవర్గంలోని అల్లవరం మండలం, గోడి పిహెచ్‌సి ఉంది. ఆ గోడి పిహెచ్‌సికి కాంగ్రెస్ ప్రభుత్వంలో 2013, 2014 సమయంలో అప్‌గ్రెడేషన్‌లో సిహెచ్‌సి భవనాన్ని మంజూరు చేసి దానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో మండల హెడ్ క్వార్టర్‌లో భవనం నిర్మించారు. కానీ గత మంత్రివర్యులు ఈ సిహెచ్‌సి ఓపెన్ చేసే ముందు ఆ పిహెచ్‌సిని ఇక్కడకి షిఫ్ట్ చేసి ఓపెన్ చేయాలి. కానీ షిఫ్ట్ చేయకుండా సిహెచ్‌సిని ఓపెన్ చేయటం వల్ల అక్కడ సగం సిబ్బంది, ఇక్కడ సగం సిబ్బంది ఉన్నారు. నాలుగు కిలోమీటర్ల దూరంలో రెండూ ఉన్నాయి. మండల హెడ్ క్వార్టర్‌లో ఉన్న ఈ సిహెచ్‌సికి ఆ పిహెచ్‌సిని షిఫ్ట్ చేయమని నేను గౌరవ మంత్రివర్యుల గారికి, సిబ్బందికి, గౌరవ అధికారులకు కూడా రిప్రజెంటేషన్ పెట్టాను. కానీ రిప్రజెంటేషన్‌కు ఇంతవరకూ కూడా ఎలాంటి కదలికలు లేవు. కానీ అక్కడి రోగులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే తక్షణం ఇప్పటికైనా ఆ పిహెచ్‌సిని సిహెచ్‌సికి షిఫ్ట్ చేసి మండల హెడ్‌క్వార్టర్‌లో ఉన్న సిహెచ్‌సిని మరింత వైద్య సేవల్లో ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ః మినిష్టరుగారు.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావుః అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. తప్పకుండా సంబంధిత మంత్రిగారికి తెలియజేసి తగు చర్యలు తీసుకుంటాము.

మిష్టర్ స్పీకర్ః బాబూరావు గారు.

శ్రీ కదిరి బాబూరావు (కనిగిరి)ః అధ్యక్షా, ప్రకాశం జిల్లాలోనే అత్యధికంగా పండ్ల తోటలు వేసే ప్రాంతం కనిగిరి నియోజకవర్గం. నిమ్మ తోటలు గాని, బత్తాయిలు గాని. గత మూడు సంవత్సరాల నుంచి వర్షాలు లేక తోటలన్నీ ఎండిపోవటం కూడా జరిగింది. కొన్ని తోటలు ఉన్నవాటికి మన ప్రభుత్వం ట్రాన్స్‌పోర్టు ద్వారా నీళ్లు ఇవ్వటం కూడా జరిగింది. వాటిల్లో గత సంవత్సరం ట్రాన్స్‌పోర్టు జరిపిన నీళ్లకు సంబంధించి ఇప్పటికి కూడా బకాయిలు ఇంకా కోటి రూపాయలు పైగా కనిగిరి నియోజకవర్గ రైతులకు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటివరకూ అది ఇవ్వలేదు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా వర్షాలు లేక చాలా తోటలు కూడా ఎండిపోతున్న పరిస్థితి అధ్యక్షా.

11.30 AM

ఆ తోటలను కాపాడాలంటే ఈ సంవత్సరం కూడా ఎంతోకొంత మంజూరు చేయించి ఆ రైతులకు ట్రాన్స్‌పోర్ట్ ద్వారా నీళ్లు అందిస్తే కొన్ని తోటలు బ్రతితే అవకాశాలున్నాయి కాబట్టి ట్రాన్స్‌పోర్ట్ ద్వారా నీళ్లు అందించే దానికి ఎక్కువ నిధులు మంజూరు చేయిస్తే తోటలు బ్రతికే అవకాశాలున్నాయని మీ ద్వారా నేను సంబంధింత మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : నోట్ చేసుకున్నాం అధ్యక్షా. తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్ : రాజేశ్వరీ.

శ్రీమతి వంతల రాజేశ్వరి (రంపచోడవరం): అధ్యక్షా, ఫైబర్ నెట్ వర్క్ కనెక్షన్ ఇచ్చినందుకు నా నియోజకవర్గ ప్రజల తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. పట్టలేని సంతోషం, ఆనందంతో ఉన్నారు. నాకు చాలా సంతోషమేసింది. గౌరవ ముఖ్యమంత్రి గారు దావోస్ నుంచి మా గిరిజనులతో మాట్లాడడం నాకు సంతోషంగా ఉంది. ప్రజలు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా ప్రధాన అంశమేమంటే మన ప్రభుత్వం పెన్షన్స్ ఇస్తోంది. నా నియోజకవర్గంలో ఫింగర్ ప్రింట్స్ పడక వృద్ధులు, వికలాంగులు, అర్హులైన వారందరూ కూడా సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, గౌరవసభ్యురాలు చెప్పిన విషయాలు నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ : నరేంద్ర కుమార్ ధూళిపాళ్ల గారూ.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : స్పీకర్ సార్, గుంటూరు నగరం అనేది రాజధానిలో భాగం. గుంటూరు నగరంలో గత నాలుగు రోజులుగా వందలాదిమంది అతిసారా వ్యాధి వల్ల హాస్పిటల్స్‌లో

చేరుతున్నారు. ఐదుగురు చనిపోయారు, ఇది చాలా దురదృష్టకరం. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే రాజధానిలో భాగమైన గుంటూరు లాంటి నగరంలో ఇంతమంది హాస్పిటల్స్‌లో జాయిన్ కావడం, ముఖ్యంగా ఆనందపేట, పాత గుంటూరు, సంగడిగుంట ప్రాంతాలలో వందలాది మంది వివిధ హాస్పిటల్స్‌లో జాయిన్ అయి వైద్యాన్ని పొందుతున్నారు.

దీనిపై సమగ్రమైన విచారణ జరపాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కలుషితమైన నీటివల్లే ఇది జరిగిందని ప్రజల్లో ఒక భావన నెలకొని ఉంది. కాబట్టి సమగ్రమైన విచారణ చేసి, వెంటనే ప్రజలను ఆదుకొనేవిధంగా, సత్వరంగా చర్యలు చేపట్టి, వారికి కావలసిన వైద్య సౌకర్యాలు కల్పించాలని, లేదా కలుషిత నీరు ప్రజలు త్రాగకుండా ఉండేవిధంగా నివారణ చర్యలు చేపట్టవలసిందిగా నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్ గారూ.

శ్రీ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి ః నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా. ఆర్ఓ ప్లాంట్ పెడితే పరిష్కారం జరుగుతుంది. ఆ విషయాన్ని సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాం.

మిస్టర్ స్పీకర్ ః ఆర్ఓ ప్లాంట్ కాదు, చాలామంది బాధితులు ఉన్నారు. గీతా.. సుగుణా..

(గౌరవసభ్యులు శ్రీమతి మీసాల గీతా సభలో లేనందున తదుపరి సభ్యులను పిలివడం జరిగింది)

శ్రీమతి మన్నూరు సుగుణమ్మ (తిరుపతి)ః ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశుగణాభివృద్ధి సంస్థ ద్వారా, పాడిపరిశ్రమలో గణనీయమైన అభివృద్ధిని సాధించాం. అదేవిధంగా రాష్ట్రంలో చిత్తూరు జిల్లా కూడా పాడిపరిశ్రమ అభివృద్ధిలో మొట్టమొదటి స్థానంలో ఉంది. అటువంటి డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే శ్రీ గోపాల్ అనే వ్యక్తి ఉన్నారు. ఆయనకు కేవలం రూ.3,500 జీతం ఇచ్చి వారితో మనం పనిచేయించుకుంటున్నాం. వేరేవిధమైన ఎలాంటి సదుపాయాలు కూడా వారికి లేవు. రూ.3,500 ను కొద్దిగా పెంచి వారికి సహాయం చేయాలని కోరుతున్నాను. 108 వాహనం కన్నా ముందుగా వెళ్లి, పశువులకు అత్యవసర చికిత్స చేసి పాడిపరిశ్రమను చాలా అభివృద్ధిలోకి

తీసుకొస్తున్నారు. వారికి జీతం పెంచి సహాయం చేయవలసిందిగా మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి : రూ.3,500 కాదు అధ్యక్షా, ఇప్పుడు రూ.5,000 చేయబోతున్నాం.

మిస్టర్ స్పీకర్ : పార్థసారథి గారూ.

శ్రీ బి.కె.పార్థసారథి (పెనుకొండ): ధన్యవాదాలు అధ్యక్షా, ముఖ్యంగా బెంగళూరు నుంచి హైదరాబాదు నేషనల్ హైవే అనంతపురం జిల్లా గుండా వెళుతోంది. అయితే ఆ నేషనల్ హైవే మధ్యలో నా నియోజకవర్గం పెనుకొండ నుండి అనంతపురం వరకు ఎక్కడా కూడా ఫ్లైఓవర్స్ గానీ, అండర్ పాసెజ్‌లు లేనందువల్ల తరచుగా యాక్సిడెంట్లు జరిగి చాలమంది దుర్మరణంపాలు అవుతున్నారు. అందుకోసమే దాదాపుగా నా పెనుకొండ నియోజకవర్గంలో పాలసముద్రం సర్కిల్‌లో, అదేవిధంగా పెనుకొండ దగ్గర కృష్ణదేవరాయ సర్కిల్, అమ్మవారిపల్లె దగ్గర, కియ ఫ్యాక్టరీ దగ్గర, రాప్తాడు దగ్గర, మరూర్ దగ్గర అండర్ పాసెజ్‌లు గానీ, ఫ్లైఓవర్స్ గానీ లేనందున చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయి. చాలామంది దుర్మరణంపాలు అవుతున్న సందర్భాన్ని మీ ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రి గారిని కోరేది త్వరితగతిన దానిపై యాక్షన్ తీసుకొని ఫ్లైఓవర్స్, అండర్ పాసెజ్‌లు నిర్మించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి : నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా. ఆర్‌ఓబి, ఆర్‌యూబి నిర్మించేందుకు సంబంధిత మంత్రిగారికి సమాచారం ఇస్తాం.

MR. SPEAKER: Now, Tea reak for 10 minutes.

(Then the House adjourned at 11.35 AM)

11.50AM

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం 11.56నిమిషాలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు గవర్నర్ గారి ప్రసంగంపైన ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ. Now, I request Sri Palle Raghunadha Reddy to speak on the Governor's Address.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి ః అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంపైన ధన్యవాదాలు చెప్పే అవకాశం నాకు కలిగించినందుకు మీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గవర్నర్గారు తన ప్రసంగంలో ఈ నవ్యాంధ్రప్రదేశ్లో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో ఈ రాష్ట్రంలో జరిగిన ప్రజాయుత, ప్రజాహిత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో చాలా చక్కగా, సూటిగా, స్పష్టంగా అందరికీ అర్థమయ్యే రీతిలో అన్ని కార్యక్రమాలూ వివరించడం జరిగింది. వీటిల్లో అన్ని విషయాలు తెలపడం లేదు గానీ, కొన్ని విషయాలను ప్రస్తావిస్తున్నాను. ఈరోజు ఆంధ్రప్రదేశ్లో అన్ని వర్గాల ప్రజలను పార్టీలకు, కులాలకు, మతాలకు, వర్గాలకు, వర్ణాలకు అతీతంగా అందరూ ఆలోచించేది ప్రత్యేక హోదా. ఇది 5కోట్ల మంది ప్రజల యొక్క ఆత్మగౌరవానికి, మనోభావాలకు సంబంధించిన అతి ప్రధానమైన, కీలకమైన సున్నితమైన సమస్య. విడిపోయిన ఆంధ్రప్రదేశ్ 16వేల కోట్ల రూపాయల లోటు బడ్జెటులో ఉంది. అశాస్త్రీయంగా ఈ రాష్ట్ర విభజన జరిగింది. రాష్ట్ర విభజన అనేది 8కోట్ల మంది ప్రజల యొక్క ఆలోచనలకు అనుగుణంగా కాకుండా అడ్డగోలుగా విభజించారు. బాగా తీవ్రమైన అన్యాయం జరిగింది. విభజన చట్టంలో కొన్ని అంశాలు, హామీలు ఆరోజున పొందపరచడం జరిగింది. విభజన చట్టంలో ఉండే 19 అంశాలను తూ.చ. తప్పకుండా అమలు చేయాలి. అదేవిధంగా ప్రత్యేక హోదా ఇవ్వాలని చెప్పి ప్రజలందరూ, భారతీయ జనతా పార్టీతో సహా, ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అందరూ ముక్తకంఠంతో, ఇక్కడే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలంతా, నాకు తెలిసి 18కోట్ల మంది తెలుగు ప్రజలంతా ఒకే మాట మీద, ఒకే బాట మీద, ఒకే తాటి మీద మాకందరికీ ప్రత్యేక హోదా కావాలి, విభజన చట్టంలో ఏవైతే 19 అంశాలు పొందుపరిచారో వాటిని తూ.చ. తప్ప కుండా అమలు చేయాలని ఏకగ్రీవంగా కోరుతున్నాం. కానీ దురదృష్టవశాత్తు నిన్న పార్లమెంట్లో గానీ, బయట గానీ భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితిలోను ప్రత్యేక హోదా ఇచ్చేందుకు అవకాశం లేదు, ప్రత్యేక హోదా ఇవ్వము అని చెప్పడం చాలా బాధకరం, చాలా శోచనీయమని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కారణమేమంటే వాళ్ల ఎన్నికల మేనిఫెస్టోలో ఈ మూడో పేజీలో వాళ్లు పెట్టిన అంశాలు

చెబుతాను. (ఆ సందర్భంలో మేనిఫెస్టోను తీసి చదువసాగారు) (1) కేంద్ర సహాయంలో భాగంగా విభజన అనంతరం ఐదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకమైన హోదా.

మ.12.00

బీజేపీ ఈ హోదాను మరో ఐదేళ్లు పొడిగిస్తుంది. అంటే ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పడమే కాకుండా మరో ఐదేళ్లు పొడిగిస్తామని చెప్పింది. ప్రత్యేక హోదా ఐదు సంవత్సరాలు చాలదు, మరో ఐదేళ్లు పొడిగిస్తామని చెప్పడం జరిగింది. పారిశ్రామికీకరణకు ప్రోత్సహించేందుకై పన్ను ప్రోత్సాహకాలను కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు హామీ ఇచ్చారు. మూడోది, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు వర్తించే విధంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ అనగా ఒడిశాలోని కోరాపుట్, బోలంగి, కలహండి, బుందేల్‌ఖండ్ ప్రత్యేక ప్యాకేజి తరహాలో ప్యాకేజీ ఉంటుంది. విభజనానంతరం ఆర్థికలోటును కేంద్రమే పూర్తిగా భరిస్తుందని, ఈ హామీలన్నీ రాబోయే బీజేపీ ప్రభుత్వంలో ఆచరణలో పెడుతుందని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్, సీమాంధ్ర ప్రజల ఆకాంక్షల అక్షరరూపం 2014 ఎన్నికల ప్రణాళిక. మేమెంతో న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా, సమంజసంగా మహాభారత కాలంలో పాండవులు ఏవిధంగా ఐదు ఊర్లు అడిగారో వారు ఢిల్లీలో అత్యంత పవిత్రమైన పార్లమెంట్ సాక్షిగా చేసిన నిర్ణయాలను అమలుచేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో, వాటిని నెరవేర్చాలని మనసు ఎందుకు రాకపోవడం చాలా బాధాకరం.

జీఎస్టీ తొలి సమావేశంలో ఒక మాట చెప్పారు. ప్రత్యేక హోదా అన్ని రాష్ట్రాలకూ రద్దుచేస్తున్నాం, ప్రత్యేక హోదా ఇవ్వలేకపోతున్నామని చెప్పారు. కానీ 2027 మార్చి 31వరకు కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక హోదాను పొడిగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు కూడా విడుదల చేశారు. On 17th August, 2016 rationalisation of centrally sponsored schemes based on the recommendations are suggested course of action by the subject group of Chief Ministers approved by the Cabinet. అని చెప్పి, దానిలో ఒకచోట For core schemes, ''funding pattern for core schemes. The funding pattern for the eight North Eastern and Himalayan States of Uttarakhand, Himachal Pradesh, Jammu and Kashmir shall be Centre 90% and State 10%, whereas for the rest of the States this ratio shall be Centre 60% and State 40%. For optional schemes, the funding pattern for the eight North Eastern and Himalayan States of Uttarakhand, Himachal Pradesh, Jammu and Kashmir shall be Centre 80% and State 20%, whereas for the rest of the States this ratio shall be Centre 50% and State 50%''. దీనిలో సీజీఎస్టీ గానీ, ఐజీఎస్టీ గానీ, పన్నులరూపంలో వసూలైన మొత్తాన్ని తిరిగి ఇస్తామని, ఇండస్ట్రియల్ పాలసీలో ప్రోత్సాహకాలిస్తామని, అవసరమైన నిధులిస్తామని కూడా చెప్పడం జరిగింది. మేం ఈ సభ సాక్షిగా ఒకటే అడుగుతున్నాం, వేరే ఇతరాలేమీ మేం అడగ

డంలేదు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఏమి పొందుపరచారో, పార్లమెంట్‌లో ఏమి హామీలిచ్చారో ఆ 19 అంశాలు అమలుచేయాలని, ప్రత్యేక హోదాను మాత్రమే కోరుతున్నాం. మిగతా రాష్ట్రాలకు ఈ ప్రత్యేక హోదా గురించి ఎక్కడా పొందుపరచలేదు. చట్టం ఆమోదం పొందినపుడు భారతీయ జనతా పార్టీ ప్రతిపక్షంలో ఉండి, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పార్లమెంట్‌లో ఒప్పుకున్నది. కాబట్టి ఇద్దరూ కలిసి చేసిన దానిని అమలుచేయమని మేం కోరుతున్నాం. పార్లమెంట్‌లో అంగీకరించినవాటిని అమలుచేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడంలేదు.

అంతేగాకుండా అమరావతి నిర్మాణానికి తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి సాక్షిగా దిల్లీ నగరానికి మించిన అందమైన రాజధాని నగరాన్ని నిర్మిస్తామని గౌరవ ప్రధానమంత్రిగారు ప్రామిస్ చేశారు. అపుడు ప్రామిస్ చేశారు గానీ, నాకు ఇపుడు అర్థమైనదేమంటే, గుజరాత్‌లో రూ.70వేల కోట్లతో కొత్త నగరాన్ని నిర్మిస్తున్నారు. ఆరోజు ప్రధానమంత్రిగారు ప్రామిస్ చేసినది ఆంధ్రప్రదేశ్‌కా, లేక గుజరాత్‌కా అనేది ఇపుడు నాకు అర్థం కావడంలేదు. అలా అంటే మిగతా రాష్ట్రాలకు సహాయం చేయడంలేదా అంటే చాలా చోట్ల సహాయం చేస్తున్నారు. ముంబై బుల్లెట్ ట్రైన్‌కు లక్ష కోట్లు ఇస్తున్నారు, యాభై వేల కోట్లు కాదు, లక్ష కోట్లు మంజూరు చేశారు. కర్ణాటకకు మెట్రోకు ఆ రాష్ట్రం అడిగిందో, లేదో నాకు తెలియదు కానీ రూ.17వేల కోట్లు కేటాయించారు. బుందేల్‌ఖండ్ లాంటి ప్యాకేజీ వెనుకబడిన రాయలసీమకు ఇస్తామని చెప్పారు, కానీ బుందేల్‌ఖండ్‌కు రూ.20వేల కోట్లు కేటాయించారు. దానిలో ఇప్పటికే ఆరు వేల కోట్లు విడుదల చేశారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్‌కు రూ.20వేల కోట్లు కేటాయించారు. హిమాచల్ ప్రదేశ్‌కు రూ.8వేల కోట్లు ఇచ్చారు. అలా చాలా నిధులు ఇస్తున్నారు. ఎవరికైతే ప్రామిస్ చేయలేదో వారికి వేల కోట్ల రూపాయలు కేటాయించడం, మన రాష్ట్రానికి కేటాయించకపోవడం చాలా బాధాకరం. వెనుకబడిన ప్రాంతాలకు రూ.50 కోట్లు ఇస్తామన్నారు. అలా రూ.24వేల కోట్లు ఇవ్వాల్సి ఉంది. బుందేల్‌ఖండ్‌కు రూ.6000కోట్లు ఇప్పటికే ఇచ్చారు. కానీ రాయలసీమకు కనీసం రూ.600కోట్లు కూడా ఇవ్వలేదంటే ఎందుకు ఈ వ్యత్యాసం, ఎందుకు ఈ వివక్ష అని ప్రశ్నిస్తున్నాను. మేం కేంద్రంలో మిత్రపక్షంగా ఉన్నా కూడా కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా ప్రవర్తించడం చాలా బాధగా ఉంది. ఇంకా విచిత్రమైన విషయమేమంటే, మీరు ప్రత్యేక హోదా అడిగితే, వెనుకబడిన రాష్ట్రాలైన పశ్చిమ బంగ, ఉత్తరప్రదేశ్, బిహార్, ఒడిశా కూడా ప్రత్యేక హోదా అడుగుతాయని చెప్పడం నాకు ఆశ్చర్యంగా ఉంది. వారికి ప్రత్యేక హోదా ఇస్తామని కమిట్‌మెంట్ లేదు, పార్లమెంట్‌లో చట్టం చేయలేదు, వారి రాష్ట్రాలను అడ్డగోలుగా విభజించలేదు. వారు రాజధాని లేకుండా రోడ్డుమీద లేరు. కష్టాలు పడుతున్నది మనం, సమస్యలున్నది మనకు, ఇబ్బందులున్నది మనకు, చట్టం చేసినది మనకోసం. దానికీ, దీనికీ పోలిక ఎక్కడ? మోకాలికి, బోడిగుండుకు ముడివేసినట్లుగా ఉంది. సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. సముద్రమంత శాంతంగా చంద్రబాబు నాయుడుగారు మిత్రధర్మాన్ని పాటించి, 29సార్లు దిల్లీ వెళ్లి మాట్లాడి వేచియున్నారు.

ప్రస్తుత ప్రపంచంలో నవీన రాజకీయాలలో చంద్రబాబు నాయుడుగారికున్న స్టేచర్ నాకు తెలిసి చాలా మంది ముఖ్యమంత్రులకు లేదు.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

నాకు తెలిసి ఈ రాష్ట్రంలోనే కాదు, ఈ ప్రపంచంలోని 186దేశాలలో నివసిస్తున్న తెలుగువారందరూ చంద్రబాబునాయుడుగారి గురించి గర్వంగా మాట్లాడతారు. నేను ఎన్ఆర్ఐ మంత్రిగా ఉన్నప్పుడు జపాన్‌లో, ఇంగ్లాండ్‌లో పర్యటించాను. తమరివెంట అమెరికా కూడా వచ్చాను. మనమిద్దరం అక్కడ అనేక సభలలో పాల్గొన్నాం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువారందరికీ చంద్రబాబునాయుడుగారే గుర్తుకు వస్తారు తప్ప ఇతర ఏ నాయకుడినీ గుర్తించరు. ఆయనతో పోటీగా ఎవరూ పనిచేయలేరు, ఆయనకు ఆయనే సాటి. అటువంటి వ్యక్తి 29సార్లు 115 పేజీల పుస్తకం పట్టుకొని ఒక రాష్ట్రానికి పదమూడు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, పది సంవత్సరాలు ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా, ఎన్డీయే కన్వీనర్‌గా పనిచేసి, దేశవిదేశాల నుంచివచ్చిన బిల్ గేట్స్, బిల్ క్లింటన్‌లాంటి వ్యక్తులు ఎంతో విలువనిచ్చే ముఖ్యమంత్రి వారి ముందు నిలబడితే కనీసం ప్రధానమంత్రిగా ఉండి కూడా ఇంటర్వ్యూ ఇవ్వడానికి కూడా మనసొప్పలేదు. ఇదెంతో బాధాకరం, అన్యాయం, తెలుగు ప్రజలను అవమానించడమే. కానీ 11కేసులలో ప్రథమ ముద్దాయిగా ఉండి 16నెలలు జైలులో గడిపిన వ్యక్తిని ఇంటర్వ్యూ ఇచ్చి దగ్గరకు తీసుకుంటారు, కానీ విలక్షణమైన స్టేట్స్‌మన్‌ను అవమానించడాన్ని మనం గుర్తుపెట్టుకోవాలి. ఈ మధ్య కాలంలో నేను పేపర్లలో చూశాను. ఫాక్స్‌కాన్ సంస్థ, కియా మోటార్స్ మన రాష్ట్రానికి వచ్చాయి. ఫాక్స్‌కాన్ సంస్థ తొమ్మిది వేల మంది ఉద్యోగాలిస్తున్నది. చాలా ప్రముఖ సంస్థ అది. కియా మోటార్స్ మా సహచర సభ్యులు పార్థసారథిగారి నియోజకవర్గంలో వస్తుంది. ఇది ప్రపంచ దిగ్గజ సంస్థలలో అయిదో స్థానంలో ఉంది. Hats off, Marvellous. ఈ రెండు కంపెనీలు చంద్రబాబు నాయుడుగారిని చూసి వచ్చినవి తప్ప ఇతరులను చూసి రాలేదు. వారి శక్తిసామర్థ్యాలు ప్రపంచానికంతటికీ తెలుసు. ఎక్కడికెళ్లినా ఆయన ఐకాన్, రోల్ మోడల్ కాబట్టి ఆ సంస్థలు రాష్ట్రానికి వచ్చాయి. ఆయా సంస్థలను మహారాష్ట్రకు, గుజరాత్‌కు తరలించాలని ఢిల్లీ స్థాయిలో ప్రయత్నించారు. దానిని ఎవరూ కాదనలేరు. తప్పు జరిగినది ఢిల్లీలో కాబట్టి ఢిల్లీలోనే దానిని సరిదిద్దాల్సిన అవసరముంది.

ఇంకో విచిత్రమైన కేసు ఏమంటే, బీజేపీ రాయలసీమ డిక్లరేషన్‌ను తయారుచేశారు. కర్నూలులో రెండో రాజధానిని తీసుకురావాలని ప్రకటించారు. కర్నూలు రెండో రాజధాని వస్తే మాకు సంతోషమే. వారి చేతిలోనే కేంద్రంలో అధికారముంది. కానీ అమరావతిని దేశ రెండో రాజధానిగా ఎందుకు చేయలేదో నాకు అర్థం కావడంలేదు.

12.10 PM

సదరన్ స్టేట్స్‌లో అమరావతి రెండో రాజధాని అయితే కేరళకు గానీ, తమిళనాడుకు గానీ, కర్ణాటకకు గానీ మధ్యలో ఉంటే బాగుంటుంది. One hour flow ఉంటుంది. కాబట్టి అమరావతిని దేశ రెండో రాజధానిగా ప్రయత్నం చేస్తే చాలా సంతోషంగా ఉంటుంది. హైకోర్టు బెంచ్‌ను కర్నూలులో పెట్టమని డిక్లరేషన్ చేశారు. ఎందుకంటే మా నియోజక వర్గం పక్కనే 140 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఒక గంట ప్రయాణం ఉంటుంది. సుప్రీంకోర్టు బెంచ్‌ను అమరావతిలో పెట్టాలని ఎందుకు ఆలోచన చేయడం లేదో నాకు అర్థం కావడం లేదు. వాళ్లది జాతీయ పార్టీ, ప్రాంతీయ పార్టీ ఆలోచనకు రాకూడదు. ప్రాంతీయతత్వం రాకూడదు. రెచ్చగొట్టకూడదు. రాయలసీమకు రూ.20,000 కోట్ల ప్యాకేజీ కావాలన్నారు. నేను రాయలసీమ వాడిని. ముఖ్యమంత్రి గారు కూడా రాయలసీమ వ్యక్తి. కాబట్టి రాయలసీమకు ప్రత్యేకంగా రూ.20,000 కోట్లు ఇవ్వాలన్నది చాలా సంతోషకరంగా ఉన్నది. వాళ్ల మాగ్నానిమిటీకి చాలా సంతోషం. కాకపోతే వాళ్లు గుర్తు పెట్టుకోవాలి. ఇంత వరకూ రాయలసీమలో 14 ప్రాజెక్టులు ప్రవేశ పెట్టాము. మొత్తం ప్రాజెక్టులకు గాను రూ.40,000 కోట్లు రాష్ట్రంలో ఖర్చు పెడితే ఒక్క రాయలసీమలోనే రూ.20,000 కోట్లు ప్రాజెక్టుల కోసం ఖర్చు పెట్టడం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో, ఎంత కమిట్‌మెంటు ఉందో, ఎంత జవాబుదారీతనం ఉందో దీనికంటే పెద్ద నిదర్శనం లేదు.

(ఈ సందర్భంలో టిడిపి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వచ్చిన తరువాత రాయలసీమకు వెలుగు వచ్చింది, వెలుతురు వచ్చింది. రాయలసీమ ప్రజల్లో ఒక ధైర్యం, స్థైర్యం కలిగింది. కారణమేమంటే అనంతపురం జిల్లాలో రక్తపు చుక్కైనా లభిస్తుందేమో గానీ వెయ్యి అడుగులలోతు లోపల ఒక్క నీటి చుక్క కూడా లభించదు. అటువంటి పరిస్థితుల్లో ఎక్కడ కృష్ణా నది, ఎన్నివేల కిలోమీటర్లు రావాలి, ముఖ్యమంత్రి గారు తమ చాకచక్యంతో, తమ సమయస్ఫూర్తితో, తమ దూరదృష్టితో పట్టిసీమ నిర్మాణం చేసి అక్కడకు కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లు తీసుకుని వచ్చి, అక్కడ సేవ్ అయిన కృష్ణా నీళ్లను, శ్రీశైలం నుంచి అనంతపురం జిల్లాకు తెస్తున్నారంటే ఇంత కంటే అపరభగీరథుడు ఎవరున్నారు. నిజం చెప్పాలంటే రాయలసీమ పాలిట ఎవరైనా దేవుడున్నాడని అంటే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆ నీళ్లు వస్తున్నాయి కాబట్టే మా ధర్మవరం చెరువు, బుక్కపట్నం చెరువు ఇంకా వేలాది చెరువుల్లో భూగర్భ జలాలు పెరిగాయి. ఒకటే కమిట్‌మెంటు ఉంది. హంద్రీనీవాను పూర్తి చేస్తాను, ఈ హంద్రీనీవా వలన రాయలసీమలో అన్ని చెరువులు నింపుతాను, భూగర్భజలాలు పెంచుతాను, పంటలు పండిస్తాను అని చెప్పిన ముఖ్యమంత్రి గారి వ్యాఖ్యలు ఇప్పటికీ మా చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. మనషుల హృదయాల్లో నిలిచిపోయాయి. ప్రతీ ఒక్కరూ గుండెల్లో గుడి కట్టుకుని పూజిస్తున్నారు. అధ్యక్షా, అంతెందుకు, వెనుకబడిన ప్రాంతానికి కియా మోటార్ వచ్చింది. ఆటోమొబైల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్‌లో కియా మోటార్స్ ప్రపంచంలోనే 5వ

కంపెని. అలాంటి కంపెనీ చంద్రబాబు నాయుడు గారిని చూసి, అక్కడి నీళ్లను చూసి అనంతపురం జిల్లాకు వచ్చింది. దీని ఉద్దేశం రూ.13,500 కోట్లు పెట్టుబడి పెట్టడమే కాకుండా, 17 ancillary Industries రావడమే కాకుండా.... ఈ పొద్దు అనంతపురం జిల్లా రెండు విషయాల మీద ఆధారపడి ఉంది. ఒకటి హంద్రీనీవా ఇది రైతుల పంటలను పండిస్తుంది. వాళ్ల కలలను పండిస్తుంది. వాళ్లకు సాధికారతనిస్తుంది. ఆత్మహత్యలు చేసుకోకుండా ధైర్యంగా గుండె మీద చెయ్యి వేసుకుని నిలబడుతున్నారంటే హంద్రీనీవా నీరు కారణం. భగవంతుడు ఎవరికీ ఇవ్వని అవకాశం ముఖ్యమంత్రి గారికి ఇచ్చారు. ఇన్నేళ్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రపంచం మెచ్చుకునే నాయకుడిగా అవకాశం వచ్చింది కాబట్టి ఈ రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకోవాలని, రాత్రింబగళ్లు తమ కుటుంబ సంక్షేమం కంటే, తమ బంధువుల కంటే కూడా రాష్ట్ర ప్రజలే నా బంధువులని, వాళ్లే తమకు ముఖ్యమని అహర్నిశలు చేసిన కృషిలో భాగంగానే ఇండస్ట్రీస్ ఉన్నాయి. దావోస్‌కు ఇన్నిసార్లు పోవడం, దేశ, విదేశాలకు పోవడం, ఆయనకేమి పట్టింది? ఏ ముఖ్యమంత్రైనా ఆరోగ్యంతో, సంతోషంగా ఉండాలని కోరుకుంటారు గానీ ఈ విధంగా రోజుకి 24 గంటలూ, ఒకవేళ 28 గంటలుంటే అది కూడా కష్టపడేవాళ్లేమో నాకైతే అర్థం కాదు. రాయలసీమలోని అనంతపురం జిల్లాలో చూస్తే మెగాసోలార్ ప్రాజెక్టు వచ్చింది, BEL వచ్చింది, ఎయిర్ బస్సు వచ్చింది. సెంట్రల్ యూనివర్సిటీ వచ్చింది. Central Excise Academy of Narcotics వచ్చింది. ఇంకా చాలా వచ్చాయి. అనంతపురం జిల్లాలో నీళ్లు వచ్చాయి, ఇండస్ట్రీలు వచ్చాయి. ఈ విధమైన సౌకర్యం ఎవరూ చేయలేదు. ఇంతకు ముందు ముఖ్యమంత్రులుగా రాయలసీమ నుంచి రాజశేఖర్ రెడ్డి గారున్నారు, కిరణ్‌కుమార్ రెడ్డి గారున్నారు. గతంలో దామోదరం సంజీవయ్య కూడా ఉన్నారు. కానీ ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి ఎవరూ చేయని విధంగా చరిత్రలో చిరస్థాయిగా, చిరస్మరణీయంగా నిలిచి పోయే విధంగా చంద్రబాబు నాయుడు గారు చేయడం జరిగింది.

అధ్యక్షా, చిత్తూరు జిల్లాకు హీరో మోటార్స్ వచ్చింది. ఇవన్నీ చాలా పెద్ద కంపెనీలు. గుజరాత్, హర్యానా, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు వెళ్లాల్సినవి మన రాష్ట్రానికి వచ్చాయి. ఇండస్ట్రియల్ రాయితీలు లేకపోయినా ముఖ్యమంత్రి గారే అంబాసిడర్‌గా, ముఖ్యమంత్రి గారే పెట్టుబడిగా, ముఖ్యమంత్రి గారి మీద నమ్మకంతో ఏదైనా మాకు రాయితీలు ఇస్తారు, మమ్మల్ని ఆదుకుంటారు అని భావిస్తున్నారు. అన్నింటి కంటే అతి ముఖ్యమైనది, కంపెనీలు మన రాష్ట్రానికి వచ్చాక శాంతి భద్రతలు చాలా ముఖ్యం. బ్లాక్‌మెయిలింగ్ చేస్తే ఇండస్ట్రీలు రావు. అది మెయింటెయిన్ చేస్తున్నారు. ధారాళంగా ఉంటున్నారు. వాళ్లకు మంచి రాయితీలు ఇస్తున్నారు. వాళ్లతో కోఆర్డినేట్ చేసుకుంటున్నారు కాబట్టే వాళ్లు రాగలిగారు. ఫ్యాక్సికాన్, సెలికాన్, కార్బన్, మైక్రోమ్యాక్స్, అపోలో టైర్స్, IISER, IIT, ఈ విధంగా చెప్పుకుంటూ పోతే Sri City, it is a role model city. తప్పకుండా ముఖ్యమంత్రి గారు ఎంఎల్ఏలు అందరికీ ఒకసారి శ్రీసిటీ చూపిస్తే చాలా గొప్పగా ఉంటుంది. శ్రీసిటీ అద్భుతంగా, అమోఘంగా, అసాధారణంగా,

తిరుగులేని విధంగా... అక్కడకు పోతే కాలిఫోర్నియా పనికిరాదు. ఆ విధంగా దానిని తయారు చేశారు. కడప జిల్లాలో ఎయిర్‌పోర్టు ఉంది, సోలార్ పార్కు గాలివీడు వద్ద ఉంది, కడప స్టీల్ ప్లాంటు ఉంది. హంద్రీనీవా, గాలేరు నగరి వచ్చి గండికోట ప్రాజెక్టుకు నీళ్లిస్తే శ్రీకృష్ణదేవరాయల కాలంలో కూడా ఇంత వైభవంగా జరగలేదు. ఇన్ని పంటల దిగుబడి రాలేదు. కర్నూలులో ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు ఉంది. సిమెంటు ఫ్యాక్టరీలున్నాయి. సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్లాంట్లు వచ్చాయి. ఈ విధంగా రాయలసీమలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ఎక్కడా జరగలేదు. ఇంకా ఏమి అడుగుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఇవన్నీ పూర్తైతే హంద్రీనీవా వస్తే, ఇండస్ట్రీలు వస్తే ఇంక ఏమి మిగిలిందో నాకు అర్థం కాదు. అధ్యక్షా, కొన్ని అంశాల్లోకి పోతే కేపిటల్ సిటీకి సంబంధించి, చాలా అన్యాయం, ఆరోజున వెంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రమాణం చేశారు. గుజరాత్‌లో ఉన్న నగరాలకు రూ.75,000 కోట్లు ఇచ్చిన మనస్సు అమరావతి నిర్మాణానికి ఇవ్వడానికి రాలేదు. ఎంతగా గౌరవించాము. ప్రధాన మంత్రిగా అందరం కొనియాడుతున్నాం. మిత్రపక్షంగా ఉన్నాం. మా ధర్మాన్ని పట్టించుకోకుండా కేవలం రూ.1500 కోట్లు ఇచ్చారు. విష్ణుకుమార్ రాజు గారు ఎట్లా జీర్ణించుకున్నారో నాకైతే అర్థం కాలేదు. లోపల ఆయనకు కూడా బాధ ఉండి ఉంటుందని అనుకుంటున్నాను. రూ.1500 కోట్లు ఏమి అమౌంట్? విష్ణుకుమార్ రాజు గారు గానీ, మిగతా వాళ్లు ఎందుకు అడగటం లేదో నాకైతే అర్థం కావడం లేదు. ఏదో వెయ్యి కోట్ల రూపాయలు డ్రైనేజీకిచ్చారు. మరో రూ.500 కోట్లిచ్చారని అంటున్నారు. కానీ ధారాళంగా ఇవ్వవలసిన అవసరముంది. 11 జాతీయ సంస్థలను ఇచ్చారు. వీటిల్లో రెండు జాతీయ సంస్థలను ఇంకా ప్రారంభం చేయలేదు. ఆ ఇన్‌స్టిట్యూట్స్ పేర్లన్నీ చదివితే చాలా సమయం పడుతుంది. ఇంకా ముఖ్యమంత్రి గారి ప్రసంగం ఉంది. విష్ణుకుమార్ రాజు గారు కూడా మాట్లాడాలి. ఈ 11 ఇన్‌స్టిట్యూట్స్‌లో మా అనంతపురం జిల్లాకు సెంట్రల్ యూనివర్సిటీ వచ్చింది. విజయనగరంకు ట్రైబల్ యూనివర్సిటీ వచ్చింది. దానికి రూ.10 కోట్లు కేటాయించారు గానీ అక్కడ ప్రభుత్వం అనుమతులే ఇవ్వలేదు. ఇంకా రూ.9600 కోట్లు ఇవ్వాలి. వాళ్లు ఇచ్చింది దాదాపుగా రూ.400 కోట్లు అంటే దాదాపుగా 4 శాతం కూడా ఇవ్వలేదు. ఇన్ని జాతీయ సంస్థలను ఇచ్చి, మిగతా వాళ్లకు వేల కోట్ల రూపాయలిచ్చి మిత్రపక్షంగా సంతోషంగా ఉన్నా మనకు డబ్బులిచ్చిన పాపాన పోలేదు.

అధ్యక్షా, జీఎస్టీ కౌన్సిల్ తొలి సమావేశాల్లో వాళ్లు ఏమన్నారంటే ప్రత్యేక హోదా ఇవ్వమన్నారు. కానీ ప్రత్యేక రాయితీలిస్తామన్నారు. కానీ 22 జీఎస్టీ కౌన్సిల్ సమావేశాల్లో..... మీకు చెప్పాను. జీ.ఓ. కూడా చదివాను. వీళ్లు మేనిఫెస్టోలో కూడా పెట్టారు. తరువాత జీ.ఓ. కూడా ఇచ్చారు. ఆ జీఓను కూడా తమరికి పంపిస్తాను. రాష్ట్రాలకు సిజిఎస్టీ గానీ, ఐజిఎస్టీ గానీ వాపసు ఇస్తామన్నారు. ఈశాన్య రాష్ట్రాలకు ఏవైతే ఇస్తారో వాటిని మాకు కూడా ఇవ్వమని అడుగుతున్నాం. ఎంత ధర్మబద్ధంగా అడుగుతున్నామంటే నాకు తెలిసీ పూర్వ కాలంలో ధర్మం త్రేతాయుగంలో నాలుగు పాదాల మీద నడిచిందని అంటారు. ఇక్కడ నవ్యాంధ్రప్రదేశ్‌లో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలోని ఈ రాష్ట్ర ప్రభుత్వం ధర్మాన్ని ఆరు పాదాలతో నడుపుతోంది.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

ఇంతగా అడిగినా కేంద్ర ప్రభుత్వానికి మన మీద మనస్సు కలుగకపోతే చాలా విచిత్రంగా ఉంది. 90:10 రేషియోలోకి వస్తే centrally sponsored schemes కి సంబంధించి 5 సంవత్సరాల్లో రూ.16,477 కోట్లు రావాలి. రూ.4000 కోట్లు ఇవ్వాలని కుంటిసాకులు చెబుతున్నారు. ఏవో లెక్కలు చెబుతున్నారు. నాకైతే అర్థం కాదు. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ యొక్క జీవనాడి. ఒక ఐడియా జీవితాన్నే మారుస్తుందని అంటే నేను నమ్మేవాడిని కాదు. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రజల యొక్క రూపు రేఖలను మారుస్తుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. పోలవరానికి ఇంత వరకూ రూ.7780 కోట్లు ఖర్చు పెడితే, వీళ్లిచ్చింది రూ.4239 కోట్లు. ఇంకా బ్యాలెన్స్ రూ.3420 కోట్లు ఉంది. ఏమన్నా అంటే U.C. లేదని అంటున్నారు. ఉమామహేశ్వర రావు గారు కాగితాలన్నీ ట్రక్కులో వేసుకుని వెళ్లారు. అయినా వాళ్లకు దయ కలుగలేదు.

12.20 pm

అదే విధంగా ఇక్కడ అమరావతి నిర్మాణం గురించి చెప్పాను. ఇది చాలా ముఖ్యం. ఇంకా 9వ షెడ్యూలు, 10వ షెడ్యూలులోని అంశాలు ఉన్నాయి. ఏపీ భవన్‌కి సంబంధించిన అంశం ఉంది. ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి. కానీ ఏమి చేస్తారో భగవంతుడికే తెలుసు. కాబట్టి నేను కేంద్ర ప్రభుత్వాన్ని ఖచ్చితంగా అడిగేదేమంటే, మేము వేరే విధంగా ఏమి అడగటం లేదు. ఈశాన్య రాష్ట్రాలకు ఏ విధంగా రాయితీలను ఇస్తున్నారో, ఏవిధంగా పన్నుల్లో మినహాయింపులు ఇస్తున్నారో, ఏ విధంగా ఇండస్ట్రియల్ పాలసీని పెట్టారో మాకు కూడా ఆ విధంగా పెట్టండి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కష్టాల్లో ఉన్నారు నష్టాల్లో ఉన్నారు బాధల్లో ఉన్నారు సమస్యల్లో ఉన్నారు. కాబట్టి వీటిని ఎట్టి పరిస్థితుల్లో కూడా మాకు న్యాయం చేయండని మేము వేడుకుంటున్నాము. మేమేమి వేరే విధంగా అడగటం లేదు, ఇది ప్రజల యొక్క కోరిక. ఈ రాష్ట్రంలో ఉండే అయిదు కోట్ల మంది ప్రజలు మాత్రమే కాకుండా ప్రపంచంలో ఉన్న 18 కోట్ల మంది తెలుగువారు వారి ఆత్మలో వారి మనస్సులో ఉండే ఒక బలీయమైన కోరిక, కాంక్ష ఈ ఆంధ్రప్రదేశ్ బాగుపడాలి, బాగుపడాలంటే ప్రత్యేకమైన హోదా ఇచ్చి తీరాలి. దీని కోసం ఎన్ని కష్టాలైనా ఎన్ని నష్టాలైన ఎన్ని బాధలైన ఎన్ని సమస్యలైనా చివరికి ఎన్ని కేసులైనా దేనినైనా ఎదుర్కోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను.

ఇక్కడ వైఎస్ఆర్‌సిపీ పార్టీ పరిస్థితి కూడా కొంత బాగా లేదు. వాళ్లు లోపల ఒకటి బయట ఒకటి చేస్తున్నారు. వీళ్లు పార్లమెంటులో ఎవరు కూడా, ఈ విజయసాయిరెడ్డి గానీ ఎవ్వరూ కూడా వెల్‌లోకి వెళ్లరు. ఎందుకంటే మోడీని చూస్తే వీళ్లకు ఒణుకు. ఎటువంటి పరిస్థితుల్లో కూడా బయటకు పోయి,

ఢిల్లీలో జంతర్‌మంతర్ అని ఉంది. అక్కడికి వెళ్లి చంద్రబాబు నాయుడు గారి మీద విమర్శలు చేస్తారు. అంతేకాకుండా నిన్న మరొకటి చూశాను. ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఒక మాట చెప్పాడు. పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందంటే, ప్రత్యేకమైన హోదా కోసం మేము పోరాడతాము, దీనివల్ల భారతీయ జనతా పార్టీతో మాకు అనుబంధం వస్తుంది. ఎన్నికల తర్వాత వాళ్లకు మేము సపోర్ట్ చేస్తామని చెబుతున్నారంటే, నాకు అర్థం కాలేదు. వాళ్లు ఎప్పుడు కూడా రాజకీయము, రాజకీయ లబ్ధి కోసమే వైఎస్ఆర్‌సీపీ రాజకీయాలను చేస్తున్నారు తప్ప ప్రజల కోసం చేయడం లేదు. మా పోరాటం ఎల్లప్పుడూ ప్రజల కోసం మాత్రమే పార్టీ కోసం కాదు. పార్టీ ప్రయోజనాల కంటే ప్రజల ప్రయోజనాలు మాకు చాలా ముఖ్యం. నిన్న జగన్మోహన్‌రెడ్డి గారు ప్రజలకు ఏదో ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. నాలుగు వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానని అన్నారు. అంటే రైతులకు స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానన్నాడు. ఆరోజున గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, అనంతపురం జిల్లాలో పాదయాత్ర చేస్తూ పర్యటించిన సందర్భంలో రైతుల కష్టాలను కన్నీళ్లను చూసి చలించిపోయి, ఆరోజున ఒక చారిత్రాత్మకమైన సహసోపేతమైన ప్రకటనను చేశారు. అదేమంటే, నేను అధికారంలోకి వస్తే ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఈ రాష్ట్రంలోని రైతులకు ఋణమాఫీ చేస్తాను - వాళ్ల కన్నీళ్లు తుడుస్తాను - వాళ్లను ఓదారుస్తానని ఎన్నికల ముందు సమైక్యాంధ్రప్రదేశ్‌లో మాట ఇచ్చారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఇచ్చిన మాటకు కట్టుబడి, మాటను నిలబెట్టుకోవాలనే ఆలోచనతో తపనతో లక్ష్యంతో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనంతగా నా భూతో న భవిష్యతిగా ఏ ముఖ్యమంత్రి సాహసం చేయనంతగా, 84 లక్షల మందికి 24 వేల కోట్ల ఋణమాఫీని ప్రకటించడమనేది ఈ భారతదేశ చరిత్రలో ఒక అసాధారణమైన అద్భుతమైన తిరుగులేని రికార్డ్ అని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను.

ఆరోజు వైఎస్ రాజశేఖరరెడ్డి గారు అన్నారు, ఈ రైతులకు మనం అప్పులను తీరిస్తే సోమరిపోతులైపోతారు. వారి అప్పులను తీర్చకూడదని ఆపొద్దు చెప్పాడు. ఈ జగన్మోహన్‌రెడ్డి గారుకూడా ఆపొద్దు అన్నాడు, ఇది సాధ్యమయ్యే పని కాదు, అమెరికా అంత బడ్జెట్ కావాలన్న వ్యక్తి - ఈ రోజు ఏ విధంగా అట్లా ప్రకటిస్తున్నాడో - ప్రజలేమి చెవుల్లో పూలు పెట్టుకోలేదు. ప్రజలేమి అమాయకులు కాదు. 2014వ సంవత్సరంలోనే ఆయనకు తగిన గుణపాఠం చెప్పారు. ఇప్పుడు 2019వ సంవత్సరంలో దిమ్మతిరిగే గుణపాఠం చెబుతారు. కపట ప్రేమను, మొసలి కన్నీళ్లను, కల్లబొల్లి కబుర్లను ఎవరూ వినే పరిస్థితి లేదు. అప్పుడు రాష్ట్రం విడిపోవడానికి కెసిఆర్, జగనే కారణం. ఈరోజు ఈ రాష్ట్రానికి ఇంత అన్యాయం జరగడానికి, ఇన్ని ఇబ్బందులు రావడానికి కారణమైన వ్యక్తి, ఇప్పుడు

ప్రత్యేక హోదా కోసం అక్కడ కొట్లాడడు. వీళ్లు పార్లమెంటులో మాట్లాడరు. పార్లమెంటులో బడ్జెట్ బాగుంది అంటారు. అక్కడేమో వెల్‌లోకి పోరు. బయట మాత్రం మోకపోతు గంభీరాన్ని ప్రదర్శిస్తారు. ఇలాంటి కపట ప్రేమను ప్రజలు గమనిస్తున్నారు.

ఇక మిగతా విషయాలను చూస్తే, ఈ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ఆలోచిస్తే, మన గౌరవ ముఖ్యమంత్రి గారికి ఎక్కడి నుంచి ఇటువంటి ఆలోచనలు వస్తాయో మాకు అర్థం కాదు గానీ, రాత్రింబవళ్లు వారు కష్టపడతారు. రేషన్ కార్డుల విషయంలో ఒక్కటే ఆలోచన. తెలుగుదేశం పార్టీ కడుపు కొట్టే ప్రభుత్వం కాదు కడుపునింపే ప్రభుత్వం. ఈ రాష్ట్రంలోని నీరు పేదలు కడుపు నిండా అన్నం తినాలనే ఏకైక లక్ష్యంతో స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు ఆంధ్రప్రదేశ్ ప్రజల యొక్క ఆత్మ గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని, ఆత్మ విశ్వాసాన్ని యావత్ భారతదేశానికే చాటి చెప్పిన మహోన్నతమైన మానవతావాది మహానాయకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు పెట్టిన పథకం ఇది. కోటి 42 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులను ప్రస్తుతం ఇస్తున్నాము. అంటే ఈ ప్రభుత్వం ఆలోచించింది ఒక్కటే, పేదలందరూ కడుపునిండా అన్నం తినాలి. ఈ లక్ష్యంలో శాచ్యురేషన్ పాయింట్‌లో, నాకు గుర్తుంది నేను చాలా ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నాను. ఎవరికైనా బియ్యం కార్డు ఇవ్వాలంటే ఎంత ఇబ్బందైయ్యేది నాకు తెలుసు. గత ప్రభుత్వాలు ఒక్కటంటే ఒక్కటి కూడా బియ్యపు కార్డును ఇచ్చిన పాపాన పోలేదు. ఈరోజు శాచ్యురేషన్ పాయింట్‌లో ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడమంటే పేద ప్రజల పట్ల గౌరవ ముఖ్యమంత్రి గారికి ఎంత అభిమానం ఉందో దీనికంటే పెద్ద ఉదాహరణ అవసరం లేదు.

పెన్షన్ విషయంలో ఇంతకుముందు రూ.200 ఇచ్చి 200 సార్లు చెప్పుకునే వారు. రెండు వందల రూపాయలు ఏమి సరిపోతుంది. ఈ పొద్దు ఉద్యోగస్తులకు ఏ విధంగా ఠంచనుగా నెల జీతం వస్తుందో అదే విధంగా మీ ఇంటి దగ్గరకొచ్చి తీసుకో వెయ్యి లేక పదిహేను వందల రూపాయలు అంటే ఈరోజు మా ఇంటి పెద్దకొడుకు చంద్రబాబు నాయుడు గారు అనుకుంటున్నారంటే, ఇంతకంటే ఘనకార్యం ఏ ప్రభుత్వం ఎక్కడ కూడా చేయలేదు. It is a record. రూ.5450 కోట్లు 50 లక్షల మంది, దాదాపు ఆల్టర్‌నేటివ్ ఇంట్లో పెన్షన్ ఉంటుంది. నాకు తెలిసి ఆఫీసర్లు తప్ప ప్రతి ఒక్క ఇంట్లో ఒక పెన్షన్ ఉంటుంది.

ఇళ్ల నిర్మాణం విషయంలో ఇంతకు ముందు రూ.70 వేలు ఇచ్చేవాళం ఇప్పుడు రూ.1,50,000తో ఉచితంగా ఇళ్లను ఇస్తున్నాము. ఈ ఇంటిని కూడా లబ్ధిదారుడు బాగా కట్టుకోవాలని

ఆలోచించి, బిల్లు బాగా ఇవ్వాలని, 750 స్క్వేయిర్ ఫీట్లను పెంచి, ఇల్లు రెగ్యులరైజ్ చేసి, హౌస్‌సైట్స్‌ని రెగ్యులరైజ్ చేసి, రికార్డు స్థాయిలో గౌరవ మంత్రి కాలువ శ్రీనివాసులు గారు రాత్రింబవళ్లు కష్టపడి దాని కొరకు ప్రయత్నం చేస్తున్నాడు. ఇళ్లను కూడా ఇస్తున్నాము. ఇది కూడా చాలా ఎక్సలెంట్ వర్క్. దీపం పథం క్రింద గ్యాస్ కనెక్షన్ గురించి ఇంతకు ముందు ఎంపీలను, మంత్రులను, ముఖ్యమంత్రి గారిని అడిగి రికమెండేషన్ చేయించుకునే వాళ్లు. ఇప్పుడు శాచ్యురేషన్ పద్ధతిలో దీపం కనెక్షన్లను ఇస్తున్నాము. ఆత్మగౌరవానికి ప్రతీక అయిన మరుగుదొడ్లను సెంట్ పర్సెంట్ ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఈ రాష్ట్రంలో నవ్యాంధ్రప్రదేశ్‌లో 974 కిలో మీటర్ల సముద్ర తీరం ఉంది. లాజిస్టిక్స్ ఉన్నాయి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. Above all Chandra Babu Naidu గారు ఉన్నారు. కాబట్టి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రెండు సంవత్సరాలుగా కాన్సిక్వెంట్‌గా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్ ఒన్ ఉన్నామంటే, దానికి కారణం ఎవరో కాదు మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు.

మనం స్టేట్‌లో తీసుకున్నా అవార్డ్స్‌గానీ, ప్రతి ఒక్క దాంట్లో అధ్యక్షా ఒక్కటి చెప్పాలి. ఈ రాష్ట్రానికి ఇటువంటి ముఖ్యమంత్రి దొరకడం అదృష్టం. కష్టమొస్తే కన్న కొడుకులాగా, ఆపదొస్తే అన్నలాగా ఆదుకొనే నాయకుడు చంద్రబాబులాగా అన్నట్లు. ఏ కష్టమొచ్చినా క్రైసెస్ వచ్చినా రాత్రింబవళ్లు కష్టపడి ఈ రాష్ట్ర అభివృద్ధికి సమగ్రతకు డబుల్ డిజిట్ గ్రోత్‌కి అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు ఒక ప్రక్క, సంక్షేమ కార్యక్రమాలు మరొక ప్రక్కన, అప్పులు ఉన్న ఈ లోటు బడ్జెట్ పరిస్థితుల్లో కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నారు కాబట్టి ఆంధ్రప్రదేశ్ ప్రజలు నిచ్చింతగా గుండెమీద చెయ్యి వేసుకొని నిద్రపోతున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు ఎన్ని కుయుక్తులు పన్నినా, తాతకు దగ్గులు నేర్పాల్సిన అవసరం లేదు. వాళ్లు ఏమి చేసినా ఎన్ని కుప్పిగంతులు వేసినా కాదు భూస్థాపితం. ఎప్పుడైతే నీళ్లొచ్చాయో ఆ నీళ్లలో ఆ పార్టీ కొట్టుకొని పోయింది. ఆ భయంతో ఇదొక్కటి పెట్టుకున్నారు. ప్రత్యేకమైన హోదా అనేది బూచి. మనస్ఫూర్తిగా ప్రత్యేక హోదా రావాలని లేదు. దానిని అడ్డు పెట్టుకొని పదవిలోకి రావాలనుకుంటున్నారు. ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. నేను మిగతా భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ కామినేని శ్రీనివాస్ గారంటే మాకు విపరీతమైన ప్రేమ అభిమానం గౌరవం అన్న ఉన్నట్లే భావిస్తాము. మాణిక్యాలరావు గారు కూడా చాలా పెద్ద మనిషి, నేను చూసిన రాజకీయ నాయకుల్లో ఒక డీసెంట్ మ్యాన్. విష్ణుకుమార్ రాజు గారు కూడా పద్ధతి కలిగిన నాయకుడే. ఏదో ఒకసారి excite అవుతాడు గానీ మరలా అర్థం చేసుకుంటాడు. ఆకుల సత్యనారాయణ జెంటిల్‌మెన్. వీళ్లు నలుగురు ఉన్నారు. దయచేసి మీరు కూడా ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన వాళ్లు. మీది పాకిస్తాన్ కాదు ప్రక్క రాష్ట్రం

కాదు. మీరు దయచేసి ధైర్యంగా వెళ్లి ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయం జరిగిందని చెప్పండి. ఎందుకంటే మోడీ మంచోడే కానీ ఆయనకు తెలియదు పాపం, తెలియజెప్పాలి. మీరు వెళ్లి, మా రాష్ట్రానికి ఇవ్వాలని మీరు అడిగితే ఆయన తప్పకుండా ఇస్తారు. ఎందుకంటే మీరు చాలా మంచోళ్లు గౌరవం ఇస్తున్నాం మీకు. దయచేసి దీనిని విమర్శ పూర్వకంగా కాదు, మీరంటే మాకు గౌరవం. మీరంటే మాకు అభిమానం. అదే సమయంలో మా ప్రజలకు అన్యాయం జరిగితే మాత్రం ఎదురు తిరుగుతాం. ప్రజల కోసం మేము పోరాడతాం. ప్రజల పక్షాన ఉంటాము. ప్రజల కోసమే జీవిస్తాం. After all, సార్‌కి ఇంతకంటే పెద్ద కోరిక ఏమి లేదు. ఇంతకంటే పెద్ద గౌరవం ప్రపంచంలో ఎవరికీ రాదు. ఆయనకు భగవంతుడు అన్నీ ఇచ్చాడు. ఒక్క కొడుకే, కోడలు, పెద్ద సంసారం ఏమి లేదు. ఫైనాన్షియల్‌గా సౌండు. ఇన్ని ఉన్నప్పుడు ముఖ్యమంత్రి గారి కోరిక ఒక్కటే ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమం. మోడీ గారికి వినబడుతుందో లేదో నాకు తెలియదు గానీ, ప్రెస్ ద్వారా, మీడియా ద్వారా ధైర్యంగా ఈ ఆంధ్రప్రదేశ్‌లో అందరి కోరిక ఒక్కటే, శాసనసభ సాక్షిగా చెబుతున్నాము. ప్రత్యేక హోదా ఇచ్చి తీరాలి. అదేవిధంగా రీ-ఆర్గనైజేషన్ యాక్టులో పొందుపరచిన 19 అంశాలను అమలు చేయని పక్షంలో దేనికైనా ఎన్ని త్యాగాలకైనా సిద్ధమే.

12.30 PM

మిస్టర్ స్పీకర్: విష్ణుకుమార్ రాజు గారూ..........

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, అందరికీ నమస్కారం. 2018-19 బడ్జెట్ సమావేశాల సందర్భంగా గౌరవనీయులైన గవర్నర్ గారి ప్రసంగం పైన మాట్లాడేందుకు తమరు నాకు అవకాశం ఇచ్చారు. ఈ చట్ట సభలో, ఈ tenure లో గవర్నర్ గారి ప్రసంగం పైన మాట్లాడేందుకు ఇదే ఆఖరి అవకాశం.

అధ్యక్షా, ఇప్పటి వరకు గౌరవనీయులైన పల్లె రఘునాథరెడ్డి గారు చెప్పారు. ఆయన మాట్లాడుతుంటే చాలా smooth గా ఉంటుంది. ఎక్కడా ఒడిదుడుకులుండవు. Perfect గా ప్రసంగం ఉంటుంది. వారు చాలా బాగా చెప్పడం జరిగింది. మనస్సుకు కూడా బాగా అతుక్కునేట్టుగా మాట్లాడిన ఘనత కూడా మా గౌరవ పల్లె రఘునాథరెడ్డి గారికే దక్కుతుంది.

అధ్యక్షా, అందరికీ తెలిసిన విషయం. రాష్ట్ర విభజన సందర్భంగా జరిగిన పరిణామాలు, అనంతరం మన రాష్ట్రానికి జరిగిన అన్యాయం కూడా అందరికీ తెలుసు. అది ఎవరూ మర్చిపోరు. నేను కూడా 2014 వ సంవత్సరానికి ముందు బిజినెస్‌లో ఉన్నప్పటికి కూడా సమైఖ్య ఆంధ్ర ఉద్యమంలో మొత్తం అన్నీ వదిలేసుకుని ఒక మూడు మాసాల పాటు రాష్ట్ర విభజన జరగకుండా ఉండటం గురించి విశాఖపట్టణంలో ఒక Non Political J.A.C. క్రింద ఏర్పర్చి దాంట్లో నా పాత్ర కూడా నేను నిర్వహించాను. కారణమేమిటంటే, రాష్ట్రం విడిపోతే ఈ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది.

విభజన జరగకూడదనే భావనతో నా ప్రయత్నం నేను చేయడం జరిగింది. అప్పుడు నేను రాజకీయాల్లో లేను. దానికి కారణమేమిటంటే, నేను ఆంధ్రుడిని, చిన్నప్పటి నుంచి కూడా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న వ్యక్తిని. నాకు ఇంజనీరింగ్ విద్య నందు ఎక్కడో కొచ్చిన్‌లో సీటు వచ్చింది. ఇతర రాష్ట్రానికి వెళ్లి చదువుకోకుండా సొంత రాష్ట్రంలోనే చదువుకుంటే బాగుంటుందని భావించి అక్కడ సీటు వచ్చినప్పటికి కూడా నేను ఇతర రాష్ట్రానికి వెళ్లి చదువుకోవాలని అనుకోలేదు. అందుకు కారణం ఆంధ్ర రాష్ట్రం. ఆంధ్ర రాష్ట్రమంటే అమితమైన ప్రేమ కల్గిన వ్యక్తుల్లో నేను ఒకడిని. నేను ఆంధ్ర యూనివర్శిటీలో చదువుకున్నాను. ఇప్పుడే మా గౌరవ పల్లె రఘునాథ రెడ్డి గారు మా రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరిగితే మేం చూస్తూ ఊరుకోం అని చెప్పారు. వారి రాష్ట్ర ప్రజలే కాదు. మన ప్రజలు, మన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు. మాకు కూడా ఆంధ్ర రాష్ట్రమంటే అందరికీ కూడా భారతీయ జనతా పార్టీలో ఉన్న వ్యక్తులందరికి కూడా ఇక్కడ సభలో నాతో పాటు ఉన్న నా సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి పైనే మా ధ్యేయం ఉంది. దానికి ఏ మాత్రం సందేహించవల్సిన అవసరం లేదు. ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందంటే చూస్తూ ఊరుకోవడానికి నేను సిద్ధంగా లేను. అదేవిధంగా మా సహచర సభ్యులు కూడా తప్పనిసరిగా ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం జరగకుండా చూడటంలో ముందు ఉంటారని చెప్పి చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు.

అధ్యక్షా, రాష్ట్ర విభజన అనివార్యమని తెలిసినప్పుడు రాష్ట్రం విడిపోతే ఏయే విద్యా సంస్థలు గానీ, ఏయే ప్రభుత్వ రంగ పరిశ్రమలు కావాలి ఆంధ్ర రాష్ట్రానికి అనేటటువంటి ఉద్దేశంతో నేను కూడా మా మిత్రులతోటి ఇతర సంస్థలతోటి అంటే సి.ఐ.ఐ. (Confederation of Indian Industry) తరువాత బట్లియర్ అసోషియేషన్స్ అట్లాగే various Industries యాజమాన్యాలతో, స్వచ్ఛంద సంస్థలతో కూడా కూర్చొని ఒక నివేదికను రూపొందించి అప్పుడున్న కేంద్ర మంత్రులతో కూడా చర్చించి ఒక నివేదికను ఇవ్వడం జరిగింది. ఆనాడు శ్రీ కె.హరిబాబు గారు ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆనాడు సీనియర్ నేతగా ఉన్నారు. వారి ద్వారా మేం గౌరవనీయులైన శ్రీ ఎం.వెంకయ్య నాయుడు గారికి ఆనాడే మేం ఒక నివేదికను పంపించడం జరిగింది. అంటే, అందులో మీరు గుర్తుపెట్టుకోవల్సిందేమిటంటే, రాష్ట్ర విభజన ముందు కూడా ఒకవేళ ప్లాన్ - బి క్రింద విభజన జరిగిపోతే ఏ విధంగా రాష్ట్రానికి అన్యాయం జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో మేం మా పార్టీ తరఫున నివేదికను రూపొందించి ఆ నివేదికను శ్రీ హరిబాబు గారి ద్వారా శ్రీ ఎం.వెంకయ్య నాయుడు గారికి, అట్లాగే un-official గా అప్పుడున్న కొంత మంది కేంద్ర మంత్రులకు కూడా ఆనాడే ఇవ్వడం జరిగింది. అందులో ఇన్‌స్టిట్యూషన్స్ ఏర్పాటుకు సంబంధించి గానీ, అప్పుడేదైతే చట్టంలో చెప్పబడిందో అవన్నీ కూడా వ్యక్తిగతంగా గానీ, పరోక్షంగా గానీ మా ప్రమేయం ఉంది.

అధ్యక్షా, దురదృష్టవశాత్తు ఏమిటంటే, విభజన చట్టం చేసినప్పుడు కొన్ని చోట్ల ''examine the feasibility'' అని వచ్చింది. దాని మూలంగానే కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితులు మనకు ఎదురైనాయి.

అయినప్పటికి కూడా అవన్నీ ఏమి పట్టించుకోకుండా భారతీయ జనతా పార్టీ విభజన చట్టంలో ఏవైతే పేర్కొని ఉన్నాయో అవన్నీ అమలుచేస్తోంది. అందులో ఏ మాత్రం సందేహం లేదు. విభజన చట్టంలో ఉన్నవన్నీ కూడా అమలుచేయడానికి మా పార్టీ కట్టుబడి ఉందని మరొకసారి ఈ సభాపూర్వకంగా మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, విభజనానంతరం జరిగిన ఎన్నికల్లో టి.డి.పి., బి.జె.పి. కూటమిని మన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఆదరించి మన అందరికి కూడా అధికారం ఇవ్వడం జరిగింది. విభజన తరువాత ఆంధ్ర రాష్ట్రానికి ఏదైనా ఒక అదృష్టం వచ్చిందంటే అది కేవలం గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సీఎం కావడమే.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

లేకపోతే, మీకు తెలియనిదేముంది? ప్రతిపక్షపార్టీ నాయకులు ఏ విధంగా బిహేవ్ చేస్తున్నారు? చట్ట సభల్లోకి వెళ్లి ప్రజా సమస్యలన్నీ పరిష్కరించడానికి ఎమ్మెల్యేలుగా ప్రజలంతా కలిసి ఎన్నుకుంటే, చివరకు సభకు వచ్చి వారి వారి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించడానికి అవకాశం ఉన్నప్పటికి కూడా సభకు రాకుండా, ప్రతిపక్షనాయకుడు చేస్తోన్న పాదయాత్రలో ప్రతిపక్షపార్టీ ఎమ్మెల్యేలు పాల్గొంటోన్న వారు కొందరైతే, మరి కొంత మంది ఎమ్మెల్యేలు ఇండ్లలో ఉండి ఒక నాయకుడు చెప్పిన మాటలకు కట్టుబడి, తీరా మనస్సు చంపుకుని కూడా కొంత మంది ఎమ్మెల్యేలున్నారు. వాళ్లకు సభకు రావాలని మనసులో ఉంది. కానీ, నాయకుడి మాట జవ దాటకూడదనే ఉద్దేశంతో, మరొక కారణమో నాకైతే తెలియదు గానీ వారు చేసింది మాత్రం ఏ మాత్రం కర్తవ్యం కాదు. తప్పనిసరిగా ప్రతిపక్షపార్టీ సభ్యులు సభకు వచ్చి ఉంటే, వారిని ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజలకు అట్లాగే ఆ నియోజకవర్గంలో ఉన్న వ్యక్తులకందరికి కూడా కొంత ఉపశమనం ఉండి ఉండేది. ప్రజా సమస్యలను పరిష్కరించడం గురించే వారిని ప్రజలు ఎన్నుకుంది.

అధ్యక్షా, ఎట్టి పరిస్థితుల్లో మీకు ఒకటే చెబుతున్నాను. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోవడానికి మేం సిద్ధంగా లేము. అట్లాగే మా సభ్యులతో సహా చెప్పిందే రెండవ సారి కూడా చెబుతున్నాను. మా సభ్యులు కూడా అదే ఓపినియన్‌లో ఉన్నారు. తప్పనిసరిగా మేం మా కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు ఆంధ్ర రాష్ట్ర ప్రజల మనోభావాలను కూడా మేం వారి దృష్టికి తీసుకుని వెళ్తాం. తీసుకుని వెళ్లి మనకు ఏ విధంగా కేంద్రం నుంచి సహాయం కావాలో, ఆంధ్ర రాష్ట్రానికి ఏ విధంగా న్యాయం జరుగుతుందో ఆ విధంగా మేం మా పార్టీ తరఫున పూర్తి ప్రయత్నం చేస్తామని చెప్పి మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఇప్పుడు మనం చూసినట్లైతే కేంద్రంలో, రాష్ట్రంలో కూడా ఇరు పార్టీలకు చెందిన సభ్యులు ఇక్కడ రాష్ట్ర మంత్రి వర్గంలో బి.జె.పి. శాసనసభ్యులు ఇద్దరు మంత్రులుగా ఉన్నారు అదే విధంగా కేంద్రంలోని మంత్రి వర్గంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు మంత్రులుగా ఉన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి న్యాయపరంగా నిధులు గానీ,

ప్రాజెక్టులు గానీ తీసుకురావల్సిన బాధ్యత భారతీయ జనతా పార్టీ మీద కూడా ఉంది. దాని తరువాత తెలుగుదేశం పార్టీకి కూడా బాధ్యత ఉంది. బాధ్యత అందరి మీద ఉంది. అందరూ కలిసికట్టుగా ప్రయత్నం చేయవల్సిన అవసరముంది.

12.40 PM

ఇక్కడ రాజకీయాలకు సంబంధం లేదు. Political advantage is the next. మొట్టమొదట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల గురించి రాజకీయ ప్రయోజనాలను ప్రక్కన పెట్టి అందరూ కూడా కలిసికట్టుగా పనిచేయవలసిన అవసరముంది. ఆ విధంగానే ప్రయత్నం చేయవలసిన బాధ్యత కూడా మనందరిపై ఉంది. ఎందుకంటే, ప్రజలు మనల్ని దానికోసమే ఎన్నుకున్నారు. కొన్ని రాజకీయ పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు ఎప్పుడూ కూడ ఏదో ఒకటి కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలలోకి వెళ్లి వారి ఉనికిని కాపాడుకోవడానికి చేస్తోన్న కుటిల ప్రయత్నం సుమారు ఐదారు నెలల నుంచి జరుగుతోంది. ఆ పార్టీల పేర్లు చెప్పాలంటే వై.యస్.ఆర్.పార్టీ, కాంగ్రెస్ పార్టీ, సి.పి.ఐ. మరియు సి.పి.ఎం. పార్టీలు, వాటికి తోడు మన మిత్రపక్షం కూడా ఈ మధ్యనే కలిసింది.

అధ్యక్షా, విభజన జరిగిన తర్వాత ప్రధానమైన సంఘటనలను మనం ఒకసారి గుర్తుచేసుకోవాలి. హుదుద్ తుపాను రూపంలో, విశాఖపట్నం మరియు ఇతర ఉత్తరాంధ్ర జిల్లాలకు పెనుముప్పు కలిగింది. అప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రి గారు, వారి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రతి ఒక్కరూ కూడా నిస్వార్థంగా మేము ఏ రీజియన్ లేదా ఏ జిల్లాలో ఉన్నామనేది చూడకుండా అందరూ కూడా కష్టపడి తుపానుకు దెబ్బతిన్న విశాఖపట్నం మరియు ఉత్తరాంధ్ర జిల్లాల రూపును మార్చడం జరిగింది. హుదుద్ తుపాఫాను వచ్చిన తర్వాత, వాస్తవంగా అంతకుముందు ఉన్న పరిస్థితి నుంచి విశాఖపట్నాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడం జరిగింది. ఆవిధంగా చేయడంలో ప్రధానపాత్ర పోషించింది గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. పరిణామాలు ఏవిధంగా ఉన్నప్పటికీ కూడా ఉన్నది ఉన్నట్లుగా చెప్పడమే నాకు చేతనవుతుంది. అదేవిధంగా, కేంద్రప్రభుత్వం కూడా విశాఖపట్నం నగరాన్ని ఒక స్మార్ట్‌సిటీగా ప్రకటించి వారు చేయవలసిన సహాయం వారు కూడా చేశారు. ఎన్నో సంస్థలతో పాటు, పెట్టుబడుల సదస్సులు ఇవ్వడం వంటి అన్ని ప్రయత్నాలు కేంద్రప్రభుత్వం చేస్తోందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు 2022 సంవత్సరం నాటికి దేశంలో మొదటి 3 రాష్ట్రాలలో ఆంధ్రరాష్ట్రం ఒక రాష్ట్రంగా నిలబెట్టడం గురించి చేస్తున్న ప్రయత్నం తప్పనిసరిగా ఫలిస్తుందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. ప్రకృతి రీత్యా వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ ఉన్న నీటిని సద్వినియోగం చేసుకుని నదుల అనుసంధానం చేసి ఒక ప్రత్యేకమైన దృష్టిని సారించి పట్టిసీమ ప్రాజెక్టును నిర్మించి ఎన్నో లక్షల ఎకరాల భూమిని సాగులోకి తీసుకువచ్చిన ఘనత కూడా గౌరవ ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. పట్టిసీమ ప్రాజెక్టు లేకపోతే రకరకాల ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి వచ్చి ఉండేది. నేను పట్టిసీమ ప్రాజెక్టు గురించి ఎందుకు స్పెసిఫిక్‌గా చెబుతున్నానంటే, మొన్ననే అనుకోని సందర్భంగా ఒక సంఘటన జరిగింది. నేను పట్టిసీమ ప్రాజెక్టుపై సానుకూలంగా చెప్పినప్పటికీ కూడా పట్టిసీమ వల్ల తేడా జరిగింది, ఏదో వ్యతిరేకం చేశామని అన్నట్లుగా వార్తాపత్రికలలో రావడం అనేది అందరికీ తెలుసు. Pattiseema project is a perfect project. అది సాంకేతికంగా కావలసిన ప్రాజెక్టు. పట్టిసీమ ప్రాజెక్టు అంటే ఏదో పైపులు పెట్టి నీటిని తోడేసి నీటిని పోసివేయడమే కదా అని, అది ఎందుకు ఉపయోగమని చెప్పి ప్రతిపక్ష సభ్యులు కూడా విమర్శించడం జరిగింది. పనిచేసి చూపించిన ఘనత ప్రభుత్వానిదైతే లేని విమర్శలు చేసే ఘనత ప్రతిపక్షసభ్యులకు దక్కుతుంది. మంచి చేస్తే మంచి చేశారని చెప్పడానికి వారికి ఎప్పుడూ నోరు రాదు. వారు ఇక్కడ లేరు కాబట్టి లేని వాళ్ల గురించి మాట్లాడడం అనేది సభ్యతగా ఉండదనే ఉద్దేశంతో నేను ఎక్కువ మాట్లాడడం లేదు.

అధ్యక్షా, కేంద్రప్రభుత్వ సహకారంతో మన రాష్ట్రప్రభుత్వం కంటిన్యూగా మూడుసార్లు విశాఖపట్నంలో పెట్టుబడుల సదస్సులను నిర్వహించి గౌరవ ముఖ్యమంత్రి గారే పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వడమనేది చాలా ఆశ్చర్యకరం. ఎందుకంటే, ఇప్పుడున్న ముఖ్యమంత్రుల్లో ఎంతమంది పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తారనేది నాకైతే తెలియదు. ఎందుకంటే, ముఖ్యమంత్రి గారే ఒక సి.ఇ.ఓ.గా ఉండి రాష్ట్ర అభివృద్ధి గురించి, పెట్టుబడులను ఆకర్షించడం గురించి చేసిన ప్రయత్నం మెచ్చుకోదగ్గ ప్రయత్నంగా చెప్పవచ్చు. మనకున్న ఆశయాలకు ఫలితాలు వెంటనే రావు. దానికి hit rate ఉంటుంది. National average hit rate is something about 12 to 13%. గతసారి పెట్టుబడుల సదస్సులో సుమారు 46 శాతం వచ్చిందని చెప్పడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ, this concept of calling for investors into a place is wonderful concept. అది కంటిన్యూగా చేస్తున్నారు, సంతోషం. దానిమూలంగా రాష్ట్రాభివృద్ధి పెరుగుతుంది. రాష్ట్రంలో ఉద్యోగావకాశాలు కూడా

పెరుగుతాయి. ఇది మంచి శుభపరిణామం. దీనివల్ల నిరుద్యోగ సమస్య కూడా రెండు లేదా మూడు సంవత్సరాలలో పూర్తిగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్మూలించడానికి అవకాశముంది.

అధ్యక్షా, మరొక అద్భుతమైన పథకం, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాయోజన చంద్రన్న బీమా పథకం, really it is a wonderful programme which was originally launched by Central Government . ఆ నిధులను కూడా రాష్ట్రప్రభుత్వమే భరిస్తూ, రూ. 15 లు చెల్లించి ఎవరైనా నమోదు చేసుకున్న వారు దురదృష్టవశాత్తూ మరణించినట్లయితే వారి కుటుంబానికి రూ. 5 లక్షలు ఇవ్వడం, ఒక వేళ సహజ మరణం సంభవించినప్పటికీ కూడా వారి వయస్సు 18 నుంచి 50 సంవత్సరాల లోపు ఉంటే, వారికి కూడా రూ. 2 లక్షలు, 50 నుంచి 75 సంవత్సరాల లోపు వయస్సున్న వారు సహజ మరణం పొందినప్పటికి కూడా రూ. 30 వేలు చెల్లించడమనేది ఈ రాష్ట్రంలో ఒక అద్భుతమైన కార్యక్రమంగా చెప్పవచ్చును.

అధ్యక్షా, ఈ రాష్ట్రాన్ని ఒక గేమ్ ఛేంజర్‌గా చేసేది ఏమిటంటే, అందరికీ గృహాల పథకం. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు 2022 సంవత్సరానికి ఈ భారతదేశంలో ఇల్లు లేని వారు ఉండకూడదని ఒక పథకం ప్రకారం పాకలు లేదా రేకుల షెడ్లు కాకుండా పేదవారు ఆర్.సి.సి. స్లాబు ఉన్న ఇంటిలో ఉండాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన అద్భుతమైన పథకం, అందరికీ ఇల్లు, House for all. ఎప్పుడైనా ఏదైనా కొత్త పథకం కేంద్రప్రభుత్వం ప్రవేశపెడితే, మొదటి డి.పి.ఆర్.లు ఆంధ్ర రాష్ట్రం నుంచే ముందు వెళతాయని నేను విన్నాను. ఏదైనా కొత్త పథకం వచ్చిన వెంటనే అన్ని అవకాశాలను వినియోగించుకుని అధికారులు కూడా మంచిగా పనిచేస్తున్నందు వల్ల గౌరవ ముఖ్యమంత్రి గారు విజన్‌తో ఉండడం వల్ల మొట్టమొదటి సారి ఆనాటి గౌరవ కేంద్రమంత్రిగా శ్రీ ఎం. వెంకయ్యనాయుడు గారు ఉన్నప్పుడు 1.93 లక్షల ఇళ్లు మన రాష్ట్రానికి కేటాయించడం జరిగింది.

12.50 noon

అన్నీ అవకాశాలను వినియోగించుకుంటూ అధికారులు కూడా బాగా పనిచేసిన కారణంగానూ, గౌరవ ముఖ్యమంత్రి గారి ముందుచూపు కారణంగానే మనకు మొట్ట మొదటి సారిగా అప్పటి కేంద్ర మంత్రి వర్యులు వెంకయ్య నాయుడు గారి కాలంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1.93లక్షల ఇళ్లు కే

టాయించడం జరిగింది. 1.93లక్షల ఇళ్లు అని ఎందుకు స్పెసిఫిక్ గా చెబుతున్నానంటే అప్పట్లో భారత దేశానికే 2.12లక్షల ఇళ్లు కేటాయించడం జరుగగా అందులో 1.93 లక్షలు ఇళ్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే ఇవ్వడం జరిగిందంటే.. భారతీయ జనతా పార్టీకి కేంద్రంలో ఉన్న నాయకునికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంటే ఎంత అభిమానమో, ప్రేమో అని చెప్పడానికి నేను చెబుతున్న ఉదాహరణ. ఇళ్ల నిర్మాణ రంగం గురించి చూస్తే, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో.. Shearwall Technology ప్రకారం మనము గ్రౌండ్ నుండి, పౌండేషన్ అయిన తరువాత స్లాబ్ వరకు సింగిల్ ఫ్లోర్ ఆఫ్ కాంక్రీట్ వారం రోజుల్లో నిర్మాణం జరుగుతోంది. ఫౌండేషన్ పూర్తయిన తరువాత 4 stare building, ground + 3 stare building, one month లో బిల్డింగ్ స్ట్రక్చర్ తయారు అవుతోంది, ఫినిషింగ్‌కు కొంత సమయం పడుతుంది. తరువాత ఈ సాంకేతిక పరిజ్ఞానంతో ఎక్కడా ఆ భవనంలో పగుళ్లు ఏర్పడటం కానీ, లీక్స్ ఏర్పడటం కాని ఆస్కారం లేదు. ఇదివరకు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లు, ఈ ఇళ్ల నిర్మాణం క్వాలిటీ చూస్తే, అసలు పోల్చుకోడానికి కూడా పనికిరాదు. ఇదివరకు ఉన్న ఇళ్లు ఇందిరమ్మ గృహాలు కాని, రాజీవ్ గృహకల్ప కావచ్చు ఇంకేమన్నా గృహాలు కాని ఇది వరకు ఉన్న ఇళ్లు ఎనిమిది పది సంవత్సరాలకే మా నియోజకవర్గంలో ఆ ఇళ్లుకు స్లాబ్‌కు పెచ్చులు ఊడి పోయిన ఇళ్లను పడగొట్టుకుని మాకు ఇళ్లు ఇవ్వండని అడుగుతున్న పరిస్థితి ఉంది.

అధ్యక్షా, ఎప్పుడైతే సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించిందో అప్పటి నుండి మంచి ఫలితాలు వస్తున్నాయి. గౌరవ మంత్రివర్యులు నారాయణ గారు సభలో లేరు అధ్యక్షా, ఉంటే బాగుండేది. ఇళ్ల నిర్మాణం విషయంలో గౌరవ మంత్రి వర్యులు మా నియోజకవర్గంలో ఇళ్లను ఆరు నెలలులో కట్టిస్తామని చెప్పడం జరిగింది. మా నియోజకవర్గ ప్రజలందరి ఎదుటే తొందరగా కట్టిస్తామని, తొమ్మిది నెలలులో కట్టిస్తామని చెప్పడం జరిగింది. తొమ్మిది నెలలులోనే కచ్చితంగా ఇళ్లు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ Shearwall Technology, it is wonderful technology, we fully support that. ఎందుకంటే అంతా కాంక్రీట్ తో నిర్మిస్తారంటా, బ్రిక్స్ వాడరంటా అంటూ చాలా మంది నుండి ఫోన్ కాల్స్ వస్తున్నాయి. So this is wonderful technology ఇందులో విమర్శించేందుకు, తప్పు పట్టేందుకు ఏమాత్రం తావు లేదు, అవసరం లేదు. అలాగే పారిశ్రామిక, ఐటీ, పర్యాటక రంగంలో కూడా ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోయే విధంగా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తప్పనిసరిగా మనం మెచ్చుకోవాల్సిన అవసరం ఉంది.

అలాగే విశాఖపట్నంలో కూడా ఐఎన్ఎస్ విరాట్ అనే ఒక షిప్‌ను కేంద్ర ప్రభుత్వం ఫ్రీ గా ఇచ్చింది. అది కూడా ఒక్క రూపాయ.. అదికూడా తీసుకువచ్చి విశాఖపట్నంలో ఉంచితే పర్యాటక రంగం బాగా అభివృద్ధి చెందుతుంది.

(ట్రాన్స్‌పోర్ట్‌కు ఖర్చు అవుతుంది అంటూ కొంతమంది అధికార పక్ష సభ్యులు అన్నారు)

పరవా లేదు, ఫ్రీగా ఇచ్చినప్పుడు ట్రాన్స్‌పోర్టేషన్ పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే ఆ ఖర్చులను కూడా అడుగవచ్చు, మనం అడుగటానికి ఏముంది అధ్యక్షా.. ఎస్.సీ, బి.సీ, మైనారిటీస్ కే కాకుండా ఫార్వర్డ్ క్లాసెస్ లో ఉన్న ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రభుత్వానికి నేను ఒక్కసారి కృతజ్ఞతలు చెప్పవలసిన అవసరం ఉంది. అధ్యక్షా ఈ 1100 కాన్సెప్ట్‌ను ముఖ్యమంత్రి గారికి ఎవరు ఐడియా ఇచ్చారో కాని చాలా అద్భుతమైన కాన్సెప్ట్. ఇది వరకు ప్రభుత్వం లో ఉన్న అధికారులతోటి కాని, ప్రభుత్వంలో ఉన్న నేతలుకు కాని, ఏదైన ఫిర్యాదు చెయ్యాలి అంటే ఎవరో నాయకుల ద్వారా లేదా శాసనసభ్యుల ద్వారా వారి దగ్గరకు వెళ్లి వాళ్లను పట్టుకుని వారి ద్వారా ఫిర్యాదుల చేయడం జరుగుతుండేది, అది చాలా కష్ట సాధ్యమైన విషయం. అటువంటిది నేరుగా ఫోన్ చేసి వారిచ్చిన ఫిర్యాదును రికార్డు చేసుకునే పరిస్థితి 1100 ద్వారా చాలా వరకు బాగుందని విన్నాను, ఇది చాలా సంతోషం. ఇందు మూలంగా ప్రజలకు చాలా వరకు భరోసా కూడా ఏర్పడ గలదు.

అధ్యక్షా, ఈ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి కూడా చాలా వరకు సహాయ, సహకారాలు అవసరం అవుతాయి. అవసరం ఉంది కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర అవగాహనతో ముందుకు వెళ్ల వలసిన అవసరం ఉందని నేను మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఇప్పుడు మనం చూస్తే, కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన ప్రాజెక్టులు కాని, సంస్థలు కాని, నిధులను బట్టి చూస్తే, ఎప్పుడు కూడా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో ఏ రాష్ట్రానికి ఏ ప్రభుత్వము ఈ మూడున్నర సంవత్సరాలు లోపల చేసిన పరిస్థితి ఎక్కడా లేదు. రికార్డులను చూస్తే తెలుస్తుంది. కాబట్టి తమరి ద్వారా మరొక్కసారి తెలియజేసుకునేది ఏమనగా అధ్యక్షా, కేంద్ర, రాష్ట్రాల పరస్పర సహకారంతోనే మన రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, మనందరకు తెలుసు రాష్ట్ర విభజన తరువాత రెవెన్యూ బడ్జెట్.. లోటు ఉంది. ఆ లోటును కూడా కేంద్ర ప్రభుత్వం ఇస్తామని చెప్పింది కాబట్టి ఆ లోటును తీసుకు రావడానికి ఎంత అయితే నిధులు కావాల్సి ఉందో ఆ నిధులను తీసుకు రావాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. నాకున్న సమాచారం ప్రకారం 2014-2015 సంవత్సరంలో పది నెలలు కాలానికి సుమారు 16 వేల 78 కోట్లు

కావాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెవెన్యూ లోటు ఉందని కేంద్ర ప్రభుత్వానికి మనం నివేదిక పంపించడం జరిగిందని తెలిసింది. సహజంగా ఎంత ఎక్కువ సాధ్యమయితే అంత ఎక్కువ నిధులు మన రాష్ట్రానికి తెచ్చుకోవాల్సిన బాధ్యత ఉంది. కాబట్టి మనం సాధ్యమైనంత ఎక్కువ ప్రయత్నం చేసి రూ.16,078 కోట్లు కావాలని అడగడమైంది, కాని రెవెన్యూ లోటు లెక్కలను ఒక పద్ధతి ప్రకారం అంటే వారికున్న ఆలోచన కానివ్వండి, లేదా సాంకేతిక పరిస్థితులు కానివ్వండి ఆ పద్ధతి ప్రకారం కేంద్ర ప్రభుత్వం చూస్తే ఇందులో రైతు రుణమాఫీ రూ.7069 కోట్లు ఉందని చెప్పడం జరిగింది. డి స్కాం సంస్థకు రూ.1500కోట్లు, అలాగే పెన్షన్స్‌కు రూ.3395కోట్లు ఏదైతే రూ.200 నుండి రూ.1000లకు పెంచారో అలాగే రూ.200 నుండి రూ.1500 లకు పెంచడం జరిగిందో పది నెలలు కాలంలో రూ.3391కోట్లు ఉందనే ఉద్దేశంతో అవన్నీ కేంద్ర ప్రభుత్వంలో ఉండే అధికారుల లెక్కల ప్రకారం రెవెన్యూ డెఫిషిట్ వారి లెక్కల ప్రకారం సుమారు రూ.4100-4200కోట్లుగా చెబుతున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుండి రూ.3979కోట్లు విడుదల చేయడం జరిగింది. ఇంకా లెక్కల ప్రకారం రూ.138కోట్లు ఉందని వారు అంటున్నారు. అయినప్పటికీ నాకు తెలిసిన అనధికారిక సమాచారం ప్రకారం మన అధికారులు టెక్నికల్‌గా ప్రూవ్ చేసి ఇంకా కొంత మొత్తం ఇవ్వాల్సి ఉందని అంటున్నారు.

1.00 PM.

అధ్యక్షా, 14వ ఆర్థిక సంఘం అమలయ్యే సంవత్సరం 2015 నుంచి 2020 వరకు. 2015 నుంచి 2020 వరకూ అంటే 5 సంవత్సరాల కాలానికి మన డెఫిషిట్ రూ.22,113 కోట్లు ఉంది.

(బెల్)

ఈ రాష్ట్రానికి రూ.22,113 కోట్లు కేటాయించటానికి ప్రభుత్వం నిర్ణయించింది. దానిమీద difference of opinion ఉందని చెప్పి ఎవరూ అనుకోవటం లేదు. మీరు compare చేస్తే ఈ 5 సంవత్సరాల్లో రూ.22,113 కోట్లు అయితే యావరేజ్‌గా రూ.4,400 కోట్లు వస్తుంది. అందులో భాగంగా సుమారు రూ.4,000 కోట్లు కేంద్రం కూడా ఇచ్చిందని చెప్పి మనదగ్గరున్న సమాచారం.

అధ్యక్షా, ఇప్పుడు మెయిన్ ఇంపార్టెంట్ ఇష్యూ "Special Status". Special status is very important thing, no doubt about it. కానీ అసలు ఈ "Special Status" అంటే ఏదైతే Centrally Sponsored Schemes, ఒక రాష్ట్రానికి "Special Status" ఇచ్చినప్పుడు 90 శాతం నిధులు కేంద్రప్రభుత్వం ఇస్తుంది, 10 శాతం మన రాష్ట్ర ప్రభుత్వం భరించవలసిన అవసరం ఉంది. ఒకవేళ

స్పెషల్ స్టేటస్ గనుక లేకపోతే 60 శాతం నిధులు కేంద్రప్రభుత్వం భరిస్తుంది, 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. ఇప్పుడు "Special Status" ఉన్నదానికీ లేనిదానికీ డిఫరెన్స్ 30 శాతం. ఇప్పుడు ఏదైతే మన గౌరవనీయులైన పల్లె రఘునాథరెడ్డిగారు చెప్పారో, "ఆరోజు స్పెషల్ స్టేటస్ ఇస్తామని చెప్పిన మాట", డిమాండ్ చేసింది కూడా గుర్తుంచుకోవలసిన విషయం. రాజ్యసభలో డిమాండ్ చేసింది కూడా మా వెంకయ్యనాయుడుగారే. వెంకయ్యనాయుడుగారే డిమాండ్ చేశారు.

(ఆ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు మరి ఇవ్వలేదేం అని అన్నారు)

చెబుతాను, చెబుతాను, ఎందుకు ఇవ్వలేదో చెబుతాను. ఇప్పుడు డిమాండ్ చేసింది భారతీయ జనతా పార్టీ. దురదృష్టవశాత్తు చట్టంలో పెట్టలేదు. అయినప్పటికీ కూడా కమిటట్‌మెంట్ ఉంది కాబట్టి ఏదైతే స్పెషల్ స్టేటస్ ఇవ్వలేనప్పటికీ కూడా, ఒకవేళ ఇచ్చి ఉండి ఉంటే ఈ రాష్ట్రానికి ఎంత నిధులు వస్తాయో లెక్క వేసి, ఆ నిధులు ఇవ్వటానికి కేంద్రప్రభుత్వం రెడీగా ఉంది.

(ఈ సందర్భంలో కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు ఎప్పుడు ఇస్తారు, ఇప్పటికి నాలుగు సంవత్సరాలు అవుతోందని అన్నారు)

(ఈ సందర్భంలో భారతీయ జనతాపార్టీ సభ్యులు డా. ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ ఎప్పుడో ఒకప్పుడు ఇస్తాములే, కంగారు ఎందుకులే అంటూ నవ్వుతూ అన్నారు)

సభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజుగారు (నవ్వుతూ, తెలుగుదేశం పార్టీ సభ్యుల వైపు చూస్తూ) చెప్పనివ్వండి. అధ్యక్షా, నాకు ఒక ప్రాబ్లం ఉంది. నా ప్రాబ్లం ఏంటంటే, ఎవరన్నా మాట్లాడుతూ ఉంటే నా నోటి వెంబట మాటలు రావు. అది మా వెలగపూడి రామకృష్ణబాబుగారికి కూడా తెలుసు. అందుకనే కావాలనే అప్పుడప్పుడూ చేస్తూ ఉంటారు. నేను మాట్లాడిన తర్వాత మీరు మాట్లాడండి. నేను ఏదైనా తప్పు మాట్లాడినా, మీరు ఏమీ విమర్శించుకోవాలన్నా ఏదైనా చేయొచ్చు.

అధ్యక్షా, ఏదైతే ఈ 30 శాతం ఉందో, ఈ 30 శాతం కూడా కేంద్రప్రభుత్వం ఇవ్వటానికి పూర్తిగా సంకల్పంతో ఉంది. తర్వాత, ఈ స్పెషల్ స్టేటస్ ఎందుకు ఇవ్వలేదు. ఇది 14వ ఆర్థిక సంఘం రికమెండేషన్స్ ప్రకారం అప్పుడు ఈ స్పెషల్ స్టేటస్ అనౌన్స్‌మెంటు చేయక ముందు Devolution of funds from the Central to the State 32 శాతం ఉండేది. ఈ 14వ ఆర్థిక సంఘం రికమెండేషన్స్

ప్రకారం 32 శాతం నుంచి 42 శాతం చేయటం జరిగింది. దాని రికమెండేషన్స్‌లో ఏమని పెట్టారంటే అధ్యక్షా, ఇకనుంచి ఏ రాష్ట్రానికీ కూడా స్పెషల్ స్టేటస్ అనేది ఇవ్వకూడదు, అన్ని రాష్ట్రాలనూ ఒకే విధంగా చూడాలని చెప్పటం జరిగింది. దాని గురించే ఏదైతే ఈ 30 శాతం డిఫరెన్స్, ఒకవేళ స్పెషల్ స్టేటస్ ఇచ్చి ఉండి ఉంటే ఎంత డబ్బు ఈ రాష్ట్రానికి కావాలి? ఆ డబ్బు ఇవ్వటానికి మళ్లీ మళ్లీ చెబుతున్నాము అధ్యక్షా, Central Government is prepared to pay and we are with this same opinion, భారతీయ జనతా పార్టీ ఆంధ్ర రాష్ట్రం యూనిట్ కూడా తప్పనిసరిగా ఈ డబ్బులు తీసుకుని వచ్చేదానికి మేము మీకంటే ముందు ఉంటాము, లేకపోతే మీతోపాటు ఉంటాం, తప్పనిసరిగా తీసుకొచ్చే బాధ్యత మా పైన ఉంది.

ఈ స్పెషల్ స్టేటస్ మూలాన మన రాష్ట్రానికి External Aided Projects కింద సుమారు రూ.16,447 కోట్లు, వంద కోట్లు అటో ఇటో అవ్వచ్చు, వస్తుందని చెప్పి అంచనా వేయడం జరిగింది. కానీ ఈ "ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ" కింద ప్రకటించిన మొత్తం కూడా విదేశీ సంస్థల సహాయంతో చేపట్టే ప్రాజెక్టుల రూపంలోనే కాకుండా, ప్రత్యామ్నాయ మార్గాల్లో కూడా ఇవ్వవలసిందిగా మన రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఎందుకంటే ఈ External Aided Projects అంటే వరల్డ్ బ్యాంకు నుంచి, తర్వాత ఏడిబి నుంచి మన ప్రాజెక్టులు పంపించి, JICA నుంచి మన ప్రాజెక్టులు పంపించి అప్రూవ్ అయి, వాళ్లకు మన ప్రాజెక్టు నచ్చడం, ఇవన్నీ కొంత టైం టేకింగ్ ఇష్యూస్ కాబట్టి ఇది సమయం సరిపోవటం లేదనే ఉద్దేశంతో నేరుగా మన NABARD నుంచి గానీ, లేక HUDCO నుంచి గానీ ఈ డబ్బులు అక్కడినుంచి ఇస్తే బాగుంటుందని చెప్పి మన రాష్ట్ర ప్రభుత్వం కోరిన పిదప FRBM పరిమితుల కారణంగా కేంద్రప్రభుత్వం ఒక Special Purpose Vehicle కింద ఏర్పాటు చేసి దాని ప్రకారం మీరు తీసుకోండని చెప్పినట్టుగా మాకున్న సమాచారం. అది చెప్పి సుమారు నెలన్నర అయిందని చెప్పి మా దృష్టిలో ఉంది. ఆ విషయం రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని కేంద్రప్రభుత్వంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. ఏదైతే అంతకముందు చెప్పినట్లుగా కేంద్రప్రభుత్వం "ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ" చెప్పిందో ఇప్పటికి కూడా కట్టుబడే ఉందని చెప్పి మరియొకసారి మీద్వారా తెలియజేసుకుంటున్నాము.

అధ్యక్షా, ఇంకొక్క విషయం. ప్రజల్లో గాని, అందరిలో కూడా అవగాహన, కొంత పొరపాటు కావొచ్చు, లేకపోతే బయట చెప్పిన విధానంతో కావచ్చు. అధ్యక్షా, బయటి వాళ్లే కాదు, అందరికీ ఇచ్చారు మనకి ఎందుకు ఇవ్వకూడదూ ఈ స్పెషల్ స్టేటస్ అని including నా మిస్సెస్ కూడా అడుగుతోంది.

ఇప్పుడు ఇంట్లోవాళ్లకే నేను చెప్పడానికి కొంత ఇబ్బందికరమైన సిట్యుయేషన్ ఉన్నప్పుడు ఎడ్యుకేటెడ్ పీపుల్స్‌కి కూడా మరి పబ్లిక్‌లో ఒక విధమైన ఎమోషన్ క్రియేట్ అయింది. అది కూడా నాకు పూర్తిగా అవగాహన ఉంది.

అధ్యక్షా, యాక్చువల్‌గా, ఈ స్పెషల్ స్టేటస్ అనేది అంతకు ముందు ఇచ్చిన 11 రాష్ట్రాలకు కూడా ఇంకో 10 సంవత్సరాలకి extension అయిపోయిందని చెప్పి ఒక wrong opinion ఉంది. మా దగ్గరున్న సమాచారం ప్రకారం, (తన చేతిలో ఉన్న పేపర్‌ను చూపిస్తూ) పేపర్‌లో కూడా ఉంది. 16th August, 2017 ఇది Cabinet Committee on Economic Affairs, దానికి ఇచ్చిన నోట్ ప్రకారం, రూ.27,413 కోట్లు 10 సంవత్సరాలకి 11 రాష్ట్రాలకూ కలిపి కేటాయించిన అమౌంట్. కారణం ఏంటంటే అంతకు ముందు already committed programmes ఉన్నాయి. ఆ కమిటెడ్ ప్రోగ్రామ్స్‌ని ఇంకా ఫర్దర్‌గా ఎక్స్‌టెండ్ చేసిన సిట్యుయేషన్స్‌లో డబ్బు కావాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం దీనిని ఈవిధంగా ఈ జిఎస్‌టి ఎప్పుడైతే ఇంప్లిమెంటేషన్ అయిందో, ఈ రూ.27,413 కోట్లు కూడా కేటాయించటం జరిగింది. అంతేగానీ ఈ స్పెషల్ స్టేటస్ అనేది ఇతర రాష్ట్రాలకి ఎక్స్‌టెండ్ చేయలేదు.

అధ్యక్షా, చట్టంలో లేనివి కూడా, మన రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింది, దాంట్లో ఏ మాత్రం సందేహం లేదు. అభివృద్ధి చెందటానికి కారణం కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు చేస్తున్న నిర్ణయాలు, చేస్తున్న పనితీరు, ఆయన నిజాయితీ, నిబద్ధత.

(ఈ సందర్భంలో సభలో బల్లలు చరిచారు)

18 గంటలూ కష్టపడటం, లేకపోతే దావోస్ వెళ్లటం, ఒక్కసారి నాలాంటి వాడిని దావోస్‌కు పంపితే, చూడటానికి వెళ్తాం మళ్లీ రెండవసారి వెళ్లము. కాబట్టి ముఖ్యమంత్రిగారు చేస్తున్న పనిని, కృషిని ఎవరూ కూడా ఆక్షేపించటం అనేది చాలా తప్పు అవుతుంది. అధ్యక్షా, నాకు కూడా ముఖ్యమంత్రిగారు అంటే వ్యక్తిగతమైన గౌరవం, అభిమానం. రాజకీయాలలోకి రాక ముందు కూడా ఉండేది. ఇప్పుడు కూడా ఉంది. భవిష్యత్తులో కూడా ఉంటుంది.

అధ్యక్షా, రాష్ట్ర విభజన చట్టంలో లేని ఇనిస్టిట్యూషన్స్ కూడా. మాకు చట్టంలో ఉన్నవే ఇవ్వండీ అని ఇందాక పల్లె రఘునాథరెడ్డిగారు చెప్పారు.

1.10 PM

చట్టంలో ఉన్నవన్నీ ఇస్తాం. చట్టంలో లేనివి కూడా ఇచ్చినవి కూడా చెప్పవలసిన బాధ్యత మాపై ఉంది. ఎందుకంటే మా పార్టీ నాకు ఫ్లోర్‌లీడర్‌గా నన్ను ఇక్కడ పెట్టింది. చట్టంలో లేనివి ఏమేమి ఇచ్చామనేది గౌరవసభ్యులు శ్రీ పల్లె రఘునాథ్ రెడ్డి గారు వినాలి. National Academy of Customs Excise and Narcotics, ఇది చట్టంలో లేదు. అయినప్పటికీ అనంతపురంలోని పాలసముద్రంలో 500 ఎకరాలలో.. స్థలం రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుంది. సుమారు రూ.600 కోట్లతో ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని మూలంగా ఐదువేల మందికి పైగా ఐఆర్‌ఎస్ అధికారులు, ఎనిమిది వేల మందికి పైగా ఇతర అధికారులకు ఇందులో శిక్షణ ఇవ్వడానికి అవకాశం ఉంది. దాన్నిబట్టి, ఆ చుట్టుపక్కల area, atmosphere, eco system అంతా కూడా బాగా పెరగడానికి అవకాశం ఉంది.

National Institute of Ocean Technology నెల్లూరుకు వస్తుంది. నెల్లూరుకు సమీపంలో తుపిలిపల్లంలో వస్తుంది. అది సుమారు రూ.250 కోట్లతో 150 ఎకరాల్లో దీన్ని ఏర్పాటుచేయడం జరుగుతుంది. National Council of Educational Research and Training (NCERT), Regional Institute of Education (RIE) నెల్లూరులో రూ.500 కోట్లతో ఏర్పాటుచేయడం జరుగుతుంది. ఈ సంస్థకు అప్పుడే ఫౌండేషన్ స్టోన్ కూడా వేయడం జరుగుతుంది.

('ఎంత ఇచ్చారో చెప్పండి' అని అధికారపక్షం వైపు నుంచి వినబడింది)

ఎంత ఇచ్చారో చెబుతాను, చెబుతాను.

(బెల్)

ఇవే కాకుండా MSME Technology Centre Rs.100 crores తో పూడి గ్రామంలో 20 ఎకరాల్లో ఇప్పటికే శంకుస్థాపన జరిగింది. ఏటా ఐదు వేల మందికి ఇక్కడ శిక్షణ ఇస్తారు. దేశంలో 15 సెంటర్స్ ఉంటే ఇది ఒకటి. National Kamdhenu Breeding Centre (NKBC) ను నెల్లూరు జిల్లాకు ఇవ్వడం జరిగింది. Central Institute of Plastics Engineering & Technology (CIPET) సూరంపల్లి గ్రామంలో ఆల్‌రెడీ శంకుస్థాపన జరిగింది. 12 ఎకరాల్లో స్థాపిస్తున్నారు. School of Planning and Architecture, Vijayawada అంతకుముందు ఉన్నప్పటికి కూడా 2008 నుంచి ఏర్పాటు అయినప్పటికి కూడా, ఆనాటి గౌరవమంత్రివర్యులు శ్రీ వెంకయ్య నాయుడు గారు వచ్చిన తరువాత

దీనిని త్వరితగతిన పూర్తి చేయడం గురించి.. నెల్లూరులో రూ.20 కోట్లతో Regional Centre for Mental Health and Rehabilitation Centre ఏర్పాటుచేయడం, విశాఖపట్నం తుర్లువాడ సమీపంలో 20 ఎకరాలలో దివ్యాంగుల గురించి క్రీడా స్టేడియంను ఏర్పాటుచేయడం, Container Corporation of India ఆధ్వర్యంలో విశాఖపట్నంలో 100 ఎకరాలలో రూ.450 కోట్లతో Multilevel Logistic Park ఏర్పాటుచేయడం, ఇలాంటి పార్కులు కాకినాడ, కృష్ణపట్నం పోర్టుల్లో కూడా ఏర్పాటుచేయడానికి అవకాశాలు చూస్తున్నారు. National Waterways No:4 Rs.7,015 crores 315 kilometers Buckingham canal ను పునరుద్ధరించడం జరుగుతుంది.

రాష్ట్ర అభివృద్ధి గురించి ముఖ్యంగా కావలసింది పవర్ సప్లై. రాష్ట్ర విభజన ముందు మన రాష్ట్రం ఏవిధంగా ఉండేది, ఎప్పుడు కరెంట్ వస్తుందో తెలియదు, ఎప్పుడు పోతుందో తెలియదు. అటువంటి పరిస్థితులు చాలా దారుణంగా ఉండేవి. కరెంటు గురించి తలచుకుంటేనే చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఆరోజుల్లో ఉండేవి, పరిశ్రమను నడుపుకోడానికి నిరంతరంగా కరెంటు ఉండేది కాదు. మూడు రోజులు పవర్ ఉంటే రెండు రోజులు పవర్ కట్, ఒకరోజు ఇచ్చేవారు, మరలా పోయేది.

MR.SPEAKER: Please conclude.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : అటువంటి పరిస్థితుల్లో ఈ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం మూడు రాష్ట్రాల్లో ఒక రాష్ట్రం క్రింద నిర్ణయించి 24X7 power supply కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. అలా అందిస్తే ఏ రాష్ట్రమైన అభివృద్ధి చెందడంలో ముందుంటుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఇందులో చాలా కృషి చేసి ప్రభుత్వానికి వచ్చేటట్లు చేశారు.

MR.SPEAKER: Please conclude.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : ఒక్క నిమిషం అధ్యక్షా, ఇది కూడా Indian Institute of Packing, కాకినాడలో ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే Indian Institute of Foreign Trade, Indian Institute of Packing ఇటువంటి రెండు సంస్థలు ఉన్నాయనేది ఎంతమందికి తెలుసు అధ్యక్షా. ఈ సంస్థలను తీసుకొచ్చింది వ్యక్తిగతంగా నేను.

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరాలు, సభకు అంతరాయం)

ఆరోజు మా మిత్రులతో కలిసి.. మేము ఎంత కమిటెడ్‌గా ఉన్నామని చెప్పడానికి... ఆరోజు శ్రీమతి నిర్మలా సీతారామన్ దగ్గరకు మేము, మా హరిబాబు గారు వెళ్లి, మీ ఆధ్వర్యంలో ఈ సంస్థలు ఉన్నాయి, మాకు కేటాయించాలని చెప్పాం, వారు కేటాయించడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చేయాలి రాజు గారు, you have taken 50 minutes.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : క్లోజ్ చేస్తాను అధ్యక్షా. Indian Institute of Foreign Trade, Indian Institute of Packing ఈ రెండు సంస్థలు విశాఖపట్టణానికి వస్తాయని అనుకున్నాం. అవి de-centralized system లో ఉండాలి కాబట్టి, కాకినాడలో మొన్న శంకుస్థాపన కూడా చేయడం జరిగింది.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ తాను మాట్లాడడానికి మైక్ కావాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

MR.SPEAKER: Please be seated Varma garu.

SRI. PENMETSA VISHNU KUMAR RAJU : Mega Leather Cluster ని కూడా మనం ఏర్పాటుచేసుకోవడం జరుగుతుంది. Spice Park, Guntur, దానిని కూడా కేంద్ర ప్రభుత్వం చేస్తుంది. Visakha Med Tech Park కు రూ.20,000 కోట్లు వస్తాయి. విశాఖపట్నంలో గంభీరంలో సమీర్ అనే సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది, అది విభజన చట్టంలో లేదు. ఆర్ అండ్ డి కు కనీసం రూ.50 కోట్లు ఆల్‌రెడీ విడుదల చేయడం కూడా జరిగిపోయింది.

అలాగే Greenfield Electronic Manufacturing Cluster ఒకటి చిత్తూరులో ఏర్పాటు చేయడం జరుగుతుంది. చెప్పాల్సినవి చాలా ఉన్నాయి. Bharat Electronics Limited, Nimmakuru లో రూ.500 కోట్లతో, Naval Air Station, Bobbili లో ఒకటి తయారు అవుతుంది.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

డిఆర్‌డిఒ పరీక్ష కేంద్రం నాగాయలంకలో రూ.1,000 కోట్లతో చేయడం జరుగుతుంది. అలాగే National Open Air. . . .

(ఈ సందర్భంలో ప్రధాన సచేతక్ శ్రీ పల్లె రఘునాథ రెడ్డి
తాను మాట్లాడడానికి మైక్ కావాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిమిషం ఆగండి రాజు గారు.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: సార్ విష్ణుకుమార్ రాజు గారు ఈ ప్రభుత్వం చేస్తున్న కృషిని, కార్యక్రమాలకు, మా ముఖ్యమంత్రి గారి నిజాయితి, గొప్పతనాన్ని చాలా చక్కగా, బాగా చెప్పారు. నేను అభినందిస్తున్నాను. నేను 'A' Question కు సమాధానం అడిగితే 'B' Question కు సమాధానం చెబుతున్నారు.

(సభలో నవ్వులు)

Election Manifesto లో ప్రత్యేక హోదా పెట్టారో, చట్టసభల్లో, అత్యున్నతమైన పార్లమెంటులో, రాజ్యసభలో పెట్టారో ఆ ప్రత్యేమైన హోదా కావాలని అడుగుతున్నాం. ఈశాన్య రాష్ట్రాలకు ఇవ్వలేదని, పొడిగించలేదని ఆయన అంటున్నారు. నాకు తెలిసినంతవరకు, ప్రత్యేకమైన హోదా ఎక్స్‌టెండ్ అయ్యింది కాబట్టే.. ఆర్థిక మంత్రి గారు తరువాత వివరిస్తారు. ISGST, CGST ఆ పన్నుల మినిహాయింపు వస్తున్నాయి, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వస్తున్నాయి, కొద్దిగా నిధులు కూడా ఇస్తున్నారు, అవి ఉండడం వల్ల అవి వస్తాయని నమ్ముతున్నాం. అది కాదు అంటే, ఏవైతే ఈశాన్య రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నారో అవి ఆంధ్రప్రదేశ్‌కు అన్వయింప చేస్తారా, అనేది ఒకటి. రెండోది ఆయన మిసెస్‌కు నమస్కారం చేస్తున్నాను, ఆమెకు కూడా సెంటిమెంట్ ఉందంటే.. శాసనసభ సమావేశాల్లో ఎలాగో ప్రతిపక్షం వాళ్లు లేరు, మీ పాత్రను మేము కూడా పోషిస్తాం. ఇప్పుడు పార్లమెంట్ జరుగుతుంది కాబట్టి, ఈ నలుగురు (బీజేపీ సభ్యులనుద్దేశించి) దిల్లీకి పోయి, పార్లమెంటు సమావేశాలలో ఒత్తిడి చేయాలి, మమ్ములను కూడా రమ్మంటే ముఖ్యమంత్రి గారు సూచన మేరకు ఒక రోజు పోస్ట్‌పోన్ చేసుకొని, మూడోరోజు అడ్జెస్ట్ చేసుకొని మేము కూడ శ్రీ నరేంద్ర మోదీ గారి దగ్గరకు రావడానికి సంసిద్ధంగా ఉన్నాం. దీనికి మీరు సంసిద్ధంగా ఉన్నారా?

(ఈ సందర్భంలో రవాణా, బీసీ సంక్షేమం శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు తాను మాట్లాడడానికి మైక్ కావాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

MR.SPEAKER: Atchennaidu garu, you want to say something.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి): సార్, రాజు గారు అన్ని విషయాలు చెప్పారు. వాటిని మేము విభేదించడం లేదు. అయితే చాలామంది అనుకున్నాం రాజు గారు మాట్లాడుతున్నారు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చినవన్నీ చెబుతారని అనుకున్నాం. చెప్పడానికి ఏమీ లేదు. ఇచ్చినవన్నీ కూడా మేము చెప్పాం. ఇవ్వనవి కూడా చెబుతాం. శాసనసభ సాక్షిగా మనమందరం, మీరు (సభ్యులు విష్ణుకుమార్ రాజు గారిని ఉద్దేశించి) చెప్పినట్లుగా ఆంధ్ర అంటే మీకు చాలా అభిమానం, మనమందరం ఈ రాష్ట్రంలో ఉన్నాం. ఈరోజు రాష్ట్ర మనోభావాలకు, ప్రజల మనోభావాలకు అనుగుణంగా మనమందరం నడుచుకోవాలి.

1.20PM

అందులో ఒక step మీరు ముందుకు వేశారు. మా ఇంట్లో మా ఆవిడే ఈరోజు ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వడం లేదని అడుగుతున్నారని వాస్తవాలు మీరు చెప్పారు. కాబట్టి దయఉంచి మీరు మాట్లాడారు.... ఇచ్చారు అని చెప్పారు... మీరు కూడా శాసనసభ సాక్షిగా, ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని మీరు కూడా మనందరికీ సింగిల్ పాయింట్ ఫార్ములా, ఇంకొకటి లేదు. ఎందుకంటే ఈరోజు మనకు అనుగుణంగా ఏమి మాట్లాడినా, లేకపోతే కేంద్రప్రభుత్వం పెద్దలు ఏదో అనుకుంటారని మనం మాట్లాడినా, మనం దోషులుగా మిగిలిపోతాం కాబట్టి మీరు, మేము ప్రజలందరం కలిసి సింగిల్ పాయింట్ ఫార్ములా "ప్రత్యేక హోదా" ఆంధ్రప్రదేశ్‌కి ఇవ్వాలి.

(బల్లలు చరిచారు)

ఇవన్నీ కూడా14వ ఆర్థిక సంఘం వద్దని అందని, ఇవన్నీ అక్కరలేదు. ప్రధానమంత్రిగారు అనుకుంటే ఏదైనా సాధించగలరు. ఆరోజు రాష్ట్రం విడిపోయినప్పుడు అడ్డగోలుగా, చట్టం, న్యాయం, ధర్మం లేకుండా ఇష్టానుసారం చేశారు. కేంద్రప్రభుత్వానికి, ప్రధానమంత్రిగారికి హక్కు ఉంది కాబట్టి చేశారు. ఈరోజు కూడా ప్రధానమంత్రిగారు అనుకుంటే ఈ 14th ఫైనాన్స్ లేదు, ఏమీ లేదు. దయ ఉంచి భారతీయ జనతా పార్టీ శాసనసభా పక్షం కూడా రాష్ట్ర ప్రజల మనోభావాలకు అనుగుణంగా మీరు కూడా

ప్రత్యేక హోదా కావాలి, దానికి మా పార్టీ పక్షాన మేమూ పోరాటం చేస్తామని, మీరు ఈరోజు ప్రకటిస్తే, మీకు కూడా కొంత పలుకుబడి ఈరాష్ట్రంలో ఉంటుందని మాత్రం మా మిత్రుడు విష్ణుకుమార్ రాజు గారికి ఒక సలహా ఇస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: రెండు నిమిషాలు, ప్లీజ్ కంప్లీట్ .

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, పది నిమిషాలు ఇవ్వండి..

మిస్టర్ స్పీకర్: వన్ అవర్ కావస్తోంది.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, గౌరవనీయులైన పల్లెరఘునాథ్‌రెడ్డిగారు, గౌరవ మంత్రివర్యులు అచ్చెన్నాయుడుగారు చెప్పారు. నేను మా ఆవిడ గురించి ఎందుకు ఉదహరించానంటే ఆవిడ అడిగిన మాట వాస్తవం. ప్రత్యేక హోదా ఇవ్వవచ్చు కదా ఎందుకు ఇవ్వడం లేదని అడిగారు. కానీ నేను ప్రత్యేక హోదాకి బదులుగా, ప్రత్యేక ప్యాకేజీని compensate చేస్తోందని చెప్పిన తరువాత ఆవిడ సంతృప్తి చెందింది.

(ఆ సందర్భంలో సభలో నవ్వులు)

ఇంట్లో వాళ్లు సంతృప్తి చెందకుండా బయట వాళ్లకి చెప్పడం కష్టం కదా. వాళ్లు సంతృప్తి చెందారు. నిజం.... కాబట్టి నేను ఇంకొక మాట తమరికి చెప్పవలసిన అవసరముంది. గౌరవనీయులైన అచ్చెన్నాయుడు గారు చెప్పారు. కేంద్రంలో ఏమైనా అనుకుంటారేమో, లేకపోతే ఇక్కడ ఉంటున్నారని అనుకుంటున్నారేమో, అందుకు మీరు అనుకోవద్దు, భయపడొద్దు అనే ఉద్దేశం. భయపడొద్దు అనే భావనతో వారు చెప్పారు. వారు సూచనని మేము తీసుకుంటున్నాం. కానీ ఒక్కటి గుర్తు ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. ఇక్కడ మాట్లాడేది విష్ణుకుమార్ రాజు, భారతీయ జనతా పార్టీ శాసన సభాపక్షనేత ఎవరికీ భయపడడు. ఎవరికీ భయపడవలసిన అవసరం లేదు. ఉన్నది ఉన్నట్టు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటమే మా ముఖ్య ఉద్దేశం. అంతేగానీ వారు చెప్పిన సూచనని మేము తీసు కుంటున్నాం.

(ఆ సందర్భంలో శ్రీ పల్లె రఘునాథ్‌రెడ్డి (మైకు లేకుండా) మేడమ్‌కి ఫోను చేస్తాను మీరు అడిగారో లేదో అడుగుతాను)

నేను ఎప్పుడూ అబద్దాలు చెప్పను. నా జీవితంలో అబద్దాలు చిన్న చిన్నవి ... రాత్రి ఆలస్యం అయితే ఎక్కడికు వెళ్లావు అని అడిగితే చిన్న చిన్నవి అంతే.. (సభలో నవ్వులు) ఎక్కడికి వెళ్లావో అని, వేరే అపార్థం చేసుకోకండీ. ఎక్కడని చెబుతాం. మా మంత్రివర్యులు మానేశారు... ఫ్రెండ్స్‌తో సాయంత్రం సరదాగా ... అంతేగానీ వేరే అబద్దాలు చెప్పడం ఉండదు. నీతి నిజాయితీగా పోతాం.... ఇప్పటికి చాలా ఉన్నాయి. చెబితే బాగోదు. ఇది క్లోజు చేస్తున్నాం. ముఖ్యంగా ఇప్పుడు చెప్పడానికి చాలా ఉన్నాయి. కానీ మీరు టైం ఇవ్వడం లేదు కాబట్టి తొందరగా ముగిస్తున్నాను. కరెక్టుగా 1.30నిమిషాలకు క్లోజు చేస్తాను సర్.

మిస్టర్ స్పీకర్ : రైట్ ..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, అలాగే విద్యా రంగంలో ఎన్నో Institutions ఇవ్వడం జరిగింది. ఐఐటి, ఎన్ఐటి. తరువాత గౌరవనీయులైన పల్లెరఘునాథ్‌రెడ్డిగారు అన్నారు. డబ్బులు ఏమి ఇచ్చారని వారన్నారు. డబ్బులు ఇవ్వడం ఏమిటి, క్లాసులు కూడా మొదలైయ్యాయి. అది కూడా చెప్పక పోతే ఎలా.. మనకు డబ్బు ముఖ్యమా. క్లాసులు start అయ్యాయా లేదా అనేది ముఖ్యమా. వాళ్లు బయ టికి వెళ్లి అభివృద్ధి పొందడం ముఖ్యమా? అవన్నీ కూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి. కేంద్రం ఇచ్చిన దానిని.. ఇంకా మనం వేరేవి కావాలంటే అడుగుదాం, తెచ్చుకుందాం. ఏదో ఒకటి చేద్దాం. అంతేగానీ ఇచ్చినవి కూడా మనం అంగీకరించవలసిన అవసరం ఉంది. ఏదైతే ప్రత్యేక హోదాకి బదులు, ప్రత్యేక ప్యాకేజీ కింద సుమారు 16వేల కోట్ల రూపాయలకు మనకు పరస్పర అంగీకారం వచ్చిందా లేదా? 2016లో పరస్పర అంగీకారం వచ్చిందని మాకు ఉన్న సమాచారం. స్పెషల్ ప్యాకేజీ..

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ 'అసలు స్పెషల్ ప్యాకేజీ ఎందుకు పార్లమెంట్‌లో పెట్టలేదు' అని అన్నారు)

ఇప్పటి పరిస్థితి ప్రకారం, మళ్లీ అది వద్దు ఇది అంటే అది ఏవిధంగా సాధ్యం? అసాధ్యాలు అనేది ముఖ్యమంత్రి గారు కేంద్రంలో ఉన్న పెద్దలతో మాట్లాడవలసిన అవసరముంది. అట్లాగే ఇందాక గౌరవనీ యులైన పల్లెరఘునాథ్‌రెడ్డిగారు ఆయన అటు, ఇటు బాగా బిజీగా తిరిగేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఇన్నిసార్లు వెళ్లారని, అపాయింట్‌మెంట్ గురించి మాట్లాడారు. నేను అది కరెక్టు అని అనుకోవడం లేదు. వారు అడిగితే అపాయింట్‌మెంట్ లేదనే సమస్య ఉండదు. Definite గా అటువంటిది ఉండ దని నా అభిప్రాయం. 2015-16లో ఐఐటి తిరుపతిలో ఏర్పాటు చేయడమైనది. ఆల్‌రెడీ క్లాసులు మొదలైయ్యాయి. బ్యాచ్‌లు వారీగా కూడా బయటకు వస్తున్నారు. ఎన్ఐటి కూడా, తాడేపల్లిగూడెంలో తాత్కాలికంగా వాసవి ఇంజనీరింగ్ కాలేజీలో 2015-16సంవత్సరం నుంచి తరగతులు కూడా

ప్రారంభించడం జరిగింది. కర్నూలులో 2015-16 నుంచి కూడా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తరగతులు జరుగుతున్నాయి. అట్లాగే కేంద్ర విశ్వవిద్యాలయం గురించి మొన్న బడ్జెట్‌లో 10కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. దీనిని బట్టి శాంక్షన్ చేస్తారని మనం అనుకో వడం. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ కూడా తిరుపతిలో ఏర్పాటు చేయడం జరిగింది. 2015నుంచి క్లాసులు జరుగుతున్నాయి. విశాఖపట్నంలో కూడా ఆంధ్రా యూనివర్సిటీలో తాత్కాలిక క్యాంపస్‌లో 2015-16 సంవత్సరం నుంచి ఐఐఎం క్లాసులు జరుగుతున్నాయి. తరువాత వ్యవసాయ విశ్వ విద్యాలయం గుంటూరు, తాడికొండ మండలంలో ఏర్పాటు చేయడానికి నిర్ణయించ డం జరిగింది. అయితే అక్కడ సైట్ ప్రాబ్లం ఉంది. సైట్ ప్రాబ్లంని sort out చేయవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అట్లాగే సబ్బవరం మండలంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ మా గౌరవనీయులైన బండారు సత్యనారాయణ మూర్తి గారి నియోజకవర్గంలో 200ఎక రాల్లోభూమి కేటాయించడం జరిగింది. 2016-17 విద్యా సంవత్సరం నుంచి ఆంధ్రా యూనివర్సిటీలో తాత్కాలిక క్యాంపస్‌లో క్లాసులు ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఎయిమ్స్ ఏర్పాటు చేయడం ప్రారంభమైంది. ఈ ఎయిమ్స్ ప్రతిష్టాత్మకమైనది. మొన్న పార్లమెంట్‌లో ఎయిమ్స్‌లో ఏమి జరగడం లేదని వారు చెప్పడం జరిగింది. వారు పొరపాటున చెప్పారని మేము భావిస్తున్నాం. కానీ మంగళగిరిలో ఏర్పాటు చేసిన ఎయిమ్స్‌కి ఆల్‌రెడీ 54కోట్ల రూపాయలు... 2020నాటికి ఎట్టి పరిస్థి తుల్లో ఎయిమ్స్ పూర్తి చేయాలనే దృఢ నిశ్చయంతో కేంద్రప్రభుత్వం ఉందని చెప్పి మీ ద్వారా తెలియజే స్తున్నాను.

ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన విశ్వ విద్యాలయం కూడా ఏర్పాటు చేయడానికి విజయన గరం జిల్లాలో స్థలం కూడా ఎంపిక చేయడం, కేటాయించడం కూడా జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అది కూడా 70కోట్ల రూపాయ లతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికే దీనిని అద్దె బిల్డింగులో కార్యకలాపాలు కూడా చేపట్టడం జరిగింది. మెయిన్ ఇష్యూలు ఉన్నాయి.

(ఆ సందర్భంలో సభ్యులు రైల్వే జోన్ అని అన్నారు)

1970 నుంచి విశాఖపట్నంలోనే నేను ఉంటున్నాను. నాకు ఎక్కడా వేరే ఇల్లు కూడా లేదు. రైల్వే జోన్‌ను విశాఖపట్నం హెడ్‌క్వార్టర్స్‌గా ఎట్టి పరిస్థితులో మేము తీసుకువస్తాం. 100శాతం తీసుకొని వస్తాం, దాంట్లో ఏమాత్రం సందేహం, డౌట్ పడవలసిన అవసరం లేదు. 20సంవత్సరాల నుంచి డిమాండ్

ఉంది. ఇది విభజన చట్టంలో explore the feasibility for providing railway zone అని ఉంది. దాని మూలాన ఆ కమిటీ సానుకూలమైన రిపోర్టు ఇవ్వలేదు. దాని గురించి పొలిటికల్ నిర్ణయం తీసుకో వాల్సిన అవసరముంది.

మ.1.30

విశాఖపట్నానికి రైల్వే జోన్ గురించి 20సంవత్సరాల నుంచి డిమాండ్ ఉంది. రాష్ట్ర విభజన చట్టంలో explore the feasibility for providing Railway Zone అని ఉంది. ఆ విషయంలో నియ మించిన కమిటీ సానుకూలమైన రిపోర్టు ఇవ్వలేదు. ఆ విషయంలో రాజకీయ నిర్ణయం తీసుకోవలసిన అవసరముంది. When it is a political decison, it may take a little time due to the political scenario. దీనిని అందరూ అర్థం చేసుకోవాలి. ఎట్టి పరిస్థితులలోనూ విశాఖపట్నానికి రైల్వే జోన్ తీసు కొస్తామని తెలియజేస్తున్నాను. ముంబై బుల్లెట్ ట్రైన్‌కు, బెంగళూరు మెట్రోరైల్‌కు చాలా నిధులిచ్చారని చెబుతున్నారు. ముంబైకి మనకి ఎక్కడి కంపారిజన్? బుందేల్‌ఖండ్‌లో తినడానికి తిండి ఉండదు, తాగ డానికి నీరుండదు. మనకు కావాలని అడుగుదాం. అక్కడ ఎందుకు ఇచ్చారని అడగడం కాదు. ఆంధ్రప్ర దేశ్‌కు భారతీయ జనతా పార్టీ ఎపుడూ అన్యాయం చేయదు. దుగరాజపట్నం ఓడరేవు నిర్మాణానికి సాంకేతికంగా సమస్యలున్నాయి కాబట్టి ఆల్టర్నేటివ్ స్థలం చూపిస్తే తప్పకుండా ఓడరేవు నిర్మాణం చేప ట్టడం జరుగుతుంది. కడప స్టీల్ ప్లాంట్ ఎట్టి పరిస్థితులలోనూ వస్తుంది. దానిపై అధ్యయనం చేసినందున నివేదిక తయారవుతుంది. దానిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, ఎన్ఎండిసి, మెకాన్ సంస్థలతో కూడిన టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేయడం జరిగింది. తొందరలో అతి తక్కువ కాలంలో ఇవన్నీ ఏర్పాటుచేయడం జరుగుతుందని మీద్వారా మరొకసారి మనవిచేస్తున్నాను.

రాష్ట్రాభివృద్ధికి ముఖ్యంగా కావలసినది రహదారులు. దేశంలో ఏ రాష్ట్రానికి కూడా కేటాయించని విధంగా మన రాష్ట్రానికి పెద్దఎత్తున లక్షా పదిహేనువేల కోట్ల రూపాయల విలువైన జాతీయ రహదారు లను కేటాయించడం జరిగింది. కేటాయించడం అంటే డబ్బు తీసుకొచ్చి మనకివ్వరు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన రోడ్ల విలువ లక్షా పదిహేనువేల కోట్ల రూపాయలు. ఇది చిన్న విషయం కాదు. కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీగారు మన రాష్ట్రం పట్ల ఎంతో ప్రేమ చూపించి ఇచ్చిన కానుక. గౌరవ ముఖ్యమంత్రిగారి స్థానంలో మరొకరు ఉంటే వస్తాయా అంటే రావు. అందులో సందేహం లేదు. పరస్పర అవగాహనతో చేస్తున్న మూలంగా ఇవన్నీ వస్తున్నాయి. అలాగే మెట్రోరైల్ ప్రాజెక్టుకు కూడా సానుకూల సంకేతాలు వస్తున్నాయి. అవన్నీ చెప్పాలంటే మీరు (సభాపతి గారిని ఉద్దేశించి) బెల్ కొడతారు, నాకు టెన్షన్ వస్తుంది.

అధ్యక్షా, నాకెంతో సమయం ఇచ్చి నా భావనను తెలియజేయడానికి అవకాశం ఇచ్చిన మీకు, సభ్యులకు మరొకసారి ధన్యవాదాలు. చివరగా ఒక మాట. ఎట్టి పరిస్థితులలోనూ భారతీయ జనతా పార్టీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ యూనిట్ ఆంధ్రులకు అన్యాయం జరగనివ్వదు. రాజకీయాలకు దూరంగా రాష్ట్రాభివృద్ధే ముఖ్యంగా మేం పనిచేస్తామని మీద్వారా మరొకసారి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now lunch break for half-an-hour. Chief Minister's reply at 2-00pm.

(Then the House adjourjed at 1-36pm)

* * *

(విరామానంతరం సభ తిరిగి మ.2.02 ని.లకు ప్రారంభమైనది
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి గారి సమాధానం ఉంటుంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, ఈరోజు మనం ఈ ట్రాన్సిట్ అసెంబ్లీలో రెండవ బడ్జెట్ సమావేశం నిర్వహించుకుంటున్నాము. ఇది మనమందరం సంతోషించదగ్గ విషయం. కాన రెండు సభలను ఉద్దేశించి గవర్నర్ గారు ప్రసంగించినందుకు వారికి మనస్ఫూర్తిగా ఈ అసెంబ్లీ తరపున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈరోజు మనమందరం ఇక్కడ కూర్చున్నామంటే ఇక్కడ ఉండే రైతాంగాన్ని గుర్తు చేసుకోవలసిన అవసరముంది. రూ.40,000 కోట్ల విలువ చేసే, 34,000 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్‌కి ఇచ్చారు. భూమి ఇచ్చారు కాబట్టి ఈరోజు ఇక్కడ రాజధాని కట్టుకోవడం సాధ్యమైంది. అలాంటి రైతాంగానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి గౌరవ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈరోజు 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరపున మనమందరం ఆలోచించవలసిన అవసరముంది. స్వాతంత్ర్యం కంటే ముందు మనమందరం చెన్నైలో ఉండటం, అక్కడి నుంచి విభజన జరిగిన తరువాత, పొట్టి శ్రీరాములు గారి త్యాగం తరువాత కర్నూలులో మూడు సంవత్సరాలు ఉండటం, ఆరోజు రాష్ట్రంలోని తెలుగు వాళ్లందరూ కలిసి హైదరాబాద్, ఆంధ్ర రాష్ట్రం

రెండూ కలవాలని, పోరాటాలు చేసి అందరూ ఎన్నో ప్రయత్నాలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడటం, అరవై సంవత్సరాలు అక్కడ ఉండటం, అందరూ పెట్టుబడులు పెట్టడం, తరువాత అక్కడి నుంచి కట్టుబట్టలతో రావడమే కాకుండా అనేకమైన క్లిష్ట పరిస్థితుల్లో మనం ఇక్కడకు వచ్చాం. ముందు దేనికైనా స్పష్టత ఉండాలి. కష్టపడి పనిచేయాలి. ఆ విధంగా కష్టపడి పనిచేసినప్పుడు ఏదైనా సాధ్యమనే ఉద్దేశంతో ముందు ఒక విజన్ ఇచ్చాం. ఆరోజు మనం అన్ని రాష్ట్రాల కంటే disadvantage లో ఉన్నాం. ఇప్పుడు కూడా ఉన్నాం. కనీసం కూర్చోవడానికి స్థలం కూడా లేదు. అలాంటి సమయంలోనే మనం ఒక విజన్ తయారు చేసుకున్నాం. 2022 నాటికి దేశంలో మూడు అగ్ర రాష్ట్రాలు ఒకటిగా ఉండాలని, 2029కి భారతదేశంలో నెం.1 రాష్ట్రంగా ఉండాలని, 2050కి అత్యున్నతమైన ప్రమాణాలతో ప్రపంచంలోనే ఒక మంచి గమ్యస్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉండాలని ఒక స్పష్టమైన విజన్ తయారు చేసుకున్నాం. ఇక్కడకి మనం వచ్చిన తొలిరోజుల్లో చూస్తే, విభజన తరువాత ఎక్కడ చూసినా మనకు శూన్యం, ఏమి చేయాలో తెలియని పరిస్థితి. విభజన సమయంలో నేనే ఆరోజు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 8 వైట్ పేపర్లు పబ్లిసైజ్ చేసి విభజన తరువాత వచ్చే నష్టాలన్నీ తెలిపేందుకు, ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ప్రయత్నం చేశాం. రాయలసీమలో ఒకపక్క తీవ్రమైన నీటి ఎద్దడి, అనంతపూర్ జిల్లా ఎడారిగా మారిపోతుందని భయపడటం, రాయలసీమ రాళ్లసీమగా మారిపోతుంది, వలసలు తప్పవు అనే ఆందోళన, వచ్చిన మూడు నెలల్లోనే విశాఖపట్టణానికి హుదూద్ తుఫాను వచ్చి భీభత్సాన్ని సృష్టించడం, ఈ మూడున్నర సంవత్సరాలుగా చూస్తే మనం చేసిన కృషి గానీ, ప్రజలు చూపించిన సహకారం గానీ, అందరూ పడిన కష్టంతో ఈరోజు మనం ముందుకు పోగలిగాం, నిలదొక్కుగోలిగాం. ఈ సమయంగా రాష్ట్రంలో ఉండే ప్రజలందరినీ మరొక్కసారి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని మీకు తెలియచేసుకుంటున్నాను. దీనిని సాధించడం కోసం ఏడు మిషన్లు పెట్టుకున్నాం. 5 గ్రిడ్లు పెట్టుకున్నాం. 5 ప్రచార ఉద్యమాలతో మనం ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. అదే సమయంలో పబ్లిక్ శాటిస్ఫేక్షన్ 80 శాతం ఉండాలని, ప్రజలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని మనం ముందుకు పోయాం. దీనిలో కూడా కొన్ని నిర్దుష్టమైన టార్గెట్స్ పెట్టుకుని ఒకపక్కన మీరు చూస్తే GVA ఎట్లా ఉండాలి, GSDP ఎట్లా ఉండాలి, sustainable development goals ఎట్లా ఉండాలి, కుటుంబ వికాసం, సమాజ వికాసం కోసం ప్రతీ ఒక్క డిపార్ట్‌మెంటులో key performance indicators పెట్టుకుని ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వాన్ని ఇవ్వాలని మనం ముందుకు పోవడం జరిగింది. అదే సమయంలో మనకు జరిగిన నష్టం వలన మనం అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలంటే పెద్దయెత్తున గ్రోత్ కూడా రావాలి. 12 శాతం సంవత్సరం, సంవత్సరం మనకు పెరుగుదల ఉంటే తప్ప మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేమనే ఉద్దేశంతో ఈ లక్ష్యం కూడా పెట్టుకుని మనం ముందుకు పోయే పరిస్థితికి వచ్చాం.

నేను ఒక్క మాటలో చెప్పాలంటే తొలిరోజుల్లో నేను బస్సులో పడుకున్నాను. బస్సే నా బస, అదే నా ఆఫీసు, అక్కడి నుంచి ఒక ఎస్.ఈ.ఆఫీసు (ఇరిగేషన్) ఉంటే, ఆ ఆఫీసును ఆరోజు క్యాంప్ ఆఫీసుగా

కన్వర్ట్ చేసుకుని అక్కడి నుంచి సమావేశాలు పెట్టుకోవడం జరిగింది. ఒక్కొక్కసారి హైదరాబాద్‌లోని ఆఫీసుల నుంచి ఒక గంట మీటింగుకి ఒక రోజంతా వచ్చేవారు. ఇలాంటి ఎన్నో అవస్థలు పడ్డాం. ఒక్కొక్కసారి హైదరాబాదులో ఉండే వాళ్లు రాలేకపోతే 5 డేస్ వీక్ పెట్టాం. మరొకసారి ఆలోచించి వాళ్లకు ఇళ్లు లేకపోతే ప్రత్యేకమైన వసతినిచ్చి అన్ని విధాలా ముందుకు పోయే పరిస్థితికి వచ్చాం.

2014-15లో 10 నెలలు మాత్రమే అంటే జూన్, 8వ తేదీన నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాను. కానీ 2014-15 లో 9.2 శాతం మనకు గ్రోత్ వచ్చింది. దేశంలోనే రెండవ పెద్ద గ్రోత్ మన రాష్ట్రానికి వచ్చింది. All India level లో సరాసరి గ్రోత్ 7.4 శాతం ఉంది. 2015-16 సంవత్సరంలో 10.60 శాతం మనకు గ్రోత్ వచ్చింది. ఆల్ ఇండియాలో 8.20 శాతం వచ్చింది. 2016-17 లో 11.07 మనకు గ్రోత్ వచ్చింది. ఆల్ ఇండియాలో 7.10 శాతం వచ్చింది. 2017-18 కి మొన్ననే ఎస్టిమేట్ చేశారు. ఆ వివరాలు కూడా నేను వివరిస్తాను. ఆ సంవత్సరం 11.22 గ్రోత్ వచ్చింది. ఆల్ ఇండియా లెవల్లో 6.80 శాతం గ్రోత్ వచ్చింది.

2.10 pm

అయితే మొదటి సంవత్సరం విడిచిపెట్టి మిగిలిన మూడు సంవత్సరాల్లో ఓవరాల్‌గా చూస్తే, మనం 11 పర్సెంట్ గ్రో అయ్యాం. ఆల్ ఇండియా లెవల్లో 7.3 పర్సెంట్ ఉంటే ఓవరాల్‌గా చూస్తే 3.7 పర్సెంటు ఆల్ ఇండియా కంటే అదనంగా గ్రో అయిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. నేను ఎందుకు ఈ విషయం చెబుతున్నానంటే ఈ విజయం నా ఒక్కడిది కాదు. మన అధికారులు, ఉద్యోగులు, రైతులు, ప్రజలు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, కార్మికులు, ప్రజాప్రతినిధులు, పొలం పనులు చేసే కూలీల దగ్గర నుంచి అందరూ కష్టపడ్డారు కాబట్టి, ఒక పట్టుదలతో డబుల్ డిజిట్ గ్రోత్ రావాలి, అందరం కష్టపడాలి, నిలదొక్కుకోవాలి, కసిగా పని చేయాలని మనందరం అనుకున్నాం కాబట్టి ఆ లక్ష్య సాధనలో మనం ముందుకుపోయే పరిస్థితికి వచ్చాము.

అదే మాదిరిగా, ఆ రోజు నవ నిర్మాణ దీక్ష పెట్టుకున్నాము. రాష్ట్ర అవతరణ తర్వాత ఉత్సవాలను పెట్టుకుంటారు. దానికి కూడా మనం నోచుకోలేకపోయాం. అయితే ఉత్సవాలను పెట్టుకోకుండా ఉంటే సమస్య వస్తుందనే ఉద్దేశంతో, నవ నిర్మాణ దీక్షను పెట్టుకొని, ఎక్కడికక్కడ స్ఫూర్తిదాయకంగా ముందు పోవాలనే ఉద్దేశంతో, నవ నిర్మాణ దీక్షను పెట్టుకున్నాం. గడచిన చేదు అనుభవాలను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవడం. అదే సమయంలో అధైర్యపడకుండా ధైర్యంగా ముందుకుపోవడానికి ఏమేమి చేయాల్నో అవన్నీ చేయడం కోసం నవ నిర్మాణ దీక్షను పెట్టుకున్నాం. నవ నిర్మాణ దీక్ష జూన్ 2వ తారీకున పెట్టుకుంటే, జూన్ 8వ తారీకున ఈ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసింది. ఆ ప్రమాణ స్వీకారం చేసిన

రోజున మహా సంకల్పం కూడా పెట్టుకున్నాం. ఈ రెండు కార్యక్రమాలను పెట్టుకొని ఎక్కడికక్కడ స్ఫూర్తినిస్తూ ముందుకుపోయాము. అయితే ఈరోజున ఇంత కష్టపడినా మీరు చూస్తే, 2016-17 తలసరి ఆదాయం, ఇంత కష్ట పడినా, అందరికంటే బాగా మనం గ్రోత్ వచ్చినా రూ.1,23,664, అదే తమిళనాడులో రూ.1,53,263 తెలంగాణాలో రూ.1,55,612, కర్నాటకలో రూ.1,57,474 కేరళలో ఇంకా ఎక్కువ ఉంది. ఆ సంవత్సరం వివరాలు మన దగ్గర లేదు. అంతకు మునుపు సంవత్సరంలో కేరళలో చూస్తే రూ.1,47,000 ఉంది. అన్నింటికంటే హైయస్ట్ ఉంది. అదే మాదిరిగా ఈ నాలుగు సంవత్సరాలు మీరు ఒక్కసారి చూస్తే, 2014-15లో పర్ క్యాపిటా ఇన్‌కం 13.31 పర్సెంట్‌కి మనం పెంచుకున్నాం. 2015-16లో పర్ క్యాపిటా ఇన్‌కం 14.24 పర్సెంట్‌కి పెంచుకున్నాం. 2016-17లో పర్ క్యాపిటా ఇన్‌కం 15.28 పర్సెంట్‌కి పెంచుకున్నాం. 2017-18లో పర్ క్యాపిటా ఇన్‌కం 14.87 పర్సెంట్‌కి మనం పెంచాము. మన తర్వాత మిగిలిన అన్ని రాష్ట్రాలను చూస్తే ఒక సంవత్సరం పెరిగాయి ఒక సంవత్సరం తగ్గాయి. ఎవ్వరు కూడా ఏ సంవత్సరంలో కూడా మనంత పెరగలేదు. ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే, కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా సహకరించిందనే విషయాలను కూడా ఈరోజు నేను మాట్లాడతాను. దాంట్లో ఎక్కడా సందేహం లేదు. అదే సమయంలో మన కష్టంతో మనం నిలదొక్కుకునే ప్రయత్నం చేశాము. ఆ నిలదొక్కుకునే ప్రయత్నం కొంత వరకు ఫలప్రదమైయ్యిందని మరొక్కసారి తమరి ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వేరే రాష్ట్రాలను చూసినప్పుడు, వరుసగా రాష్ట్రం వైజ్‌గా చెబుతాను. తెలంగాణ చూస్తే 12 పర్సెంటు, 9.63 పర్సెంటు, 12.80 పర్సెంటు, తమిళనాడు 11.68 పర్సెంటు, 5.87 పర్సెంటు, 11.19 పర్సెంటు, కర్నాటక 11.64 పర్సెంటు, 7.55 పర్సెంటు, 10.19 పర్సెంటు, కేరళ 12.81 పర్సెంటు, 5.74 పర్సెంటు, 2016-17కి సంబంధించిన వివరాలు Not available. ఇది అల్ ఇండియా లెవల్లో చూస్తే మొత్తం 9.31 పర్సెంట్, 8.80 పర్సెంట్ ఈ సంవత్సరం లేటెస్ట్‌గా చూస్తే 9.66 పర్సెంట్. అంటే అక్కడ జనాభాగానీ, గ్రోత్‌గానీ చూసుకున్నప్పుడు వాళ్లకంటే మనం ఎక్కువ గ్రో అవుతున్నాం. అదే సమయంలో మీరు గుర్తు పెట్టుకోవాల్సిదేమంటే, దానిని కంపేర్ చేసుకొని మనకంటే పేదవాళ్లు అక్కడ ఉన్నారు కాబట్టి మీకు ఇవ్వము అనడం అన్యాయం. ఆ రోజు మనం కష్టం చేశాము. విభజన జరిగిన తర్వాత ఆ విభజన వలన మనం నష్టపోయం. ఆ నష్టాన్ని పూర్తిగా భర్తీ చేయాల్సిన బాధ్యత కేంద్రం మీద ఉందని తమరి ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి, కేంద్ర ప్రభుత్వానికి కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇది అయిన తర్వాత ఒకసారి మీరు చూస్తే విభజన గురించి ఇంత డీటెయిల్‌గా ఈరోజు మాట్లాడుకోవాల్సి వస్తుందని నేను ఎప్పుడూ ఊహించలేదు. ఎందుకు అంటున్నానంటే, ఒక క్రొత్త

ప్రభుత్వం, ఆ రోజు తెలుగుదేశం పార్టీ ఎన్నికల కంటే ముందు భారతీయ జనతా పార్టీతో పొత్తుపెట్టుకున్నాం. అదే మాదిరిగా ఆరోజు పార్లమెంటులో అందరికంటే దగ్గర నుంచి నేనే ఫాలో అయ్యాను. కంబైన్డ్ ఆంధ్రప్రదేశ్‌లో ఎనిమిది సంవత్సరాల ఏడు నెలలు ముఖ్యమంత్రిగా ఉండటం, 10 సంవత్సరాలు అపోజిషన్ లీడర్‌గా ఉండటం, విభజన జరిగిన సమయంలో ఢిల్లీ వెళ్లి అందరినీ కలవడం, అందరి సహకారం అడగటం. సమన్యాయం చేయమని చెప్పడం. అప్పుడు కేంద్రంలో ఉన్న రెండు పార్టీలు అటు కాంగ్రెస్‌గానీ బీజేపీ గానీ ముందు అనుకున్న ప్రకారం విభజనకు సహకరించారు. కానీ ఆరోజు విభజన చేసింది కాంగ్రెస్ పార్టీ గనుక కనీసం బీజేపీ అయినా న్యాయం చేస్తుందనే ఉద్దేశంతో, ఎన్నికల్లో మనం పొత్తు పెట్టుకున్నాం. ముందుగానే చెప్పడం కూడా జరిగింది. మాకు ఈ కష్టాలున్నాయని చెప్పినప్పుడు కాదు మీరు ఏదైతే అనుకుంటున్నారో మేము చేస్తామంటే, ఆరోజు మనం పొత్తు పెట్టుకొని ముందుకు పోయాం. అయితే ఈరోజు ఇక్కడ చూసినప్పుడు, విభజన చట్టంలో రెండు విషయాలు అందులో స్పష్టంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఒకటి విభజన చట్టంలో ఉండే హామీలు. విభజన చట్టం ఆ రోజు పార్లమెంటులో పెట్టి పాస్ చేసిన చట్టం. అదే సమయంలో పార్లమెంటులో లోక్‌సభకు వచ్చినప్పుడు ఈ బిల్లును పాస్ చేసి, అదే సమయలో రాజ్యసభకు వెళ్లినప్పుడు రాజ్యసభలో బిల్లును ప్రవేశపెట్టినప్పుడు, బీజేపీ మిగిలిన పార్టీలు అడిగితే విధిలేని పరిస్థితుల్లో బిల్లు పాస్ చేసుకోవడానికి ఆనాటి ప్రధానమంత్రి కొన్ని అనౌన్స్‌మెంట్స్ ఇచ్చారు. ఈ రెండు విషయాలను గురించి మనం ఇక్కడ మాట్లాడుకోవాల్సిన అవసరం ఉంది. మొట్టమొదటిసారిగా మీరు చూస్తే, ఆ రోజు ప్రధానమంత్రి ఏదైతే మాట్లాడారో ఆ విషయాలన్నీ నేను ఇక్కడ చెబుతున్నాను.

I would like to make few further announcements in this regard.

1. For purposes central assistance, special category status will be extended to the successor state of Andhra Pradesh comprising 13 districts including the 4 districts of Rayalaseema and 3 districts of North Costal Andhra for a period of 5 years. This will put this state's finances on a firmer footing.

2. The bill already stipulates that the central government shall take appropriate fiscal measures including offer of taxes incentives to the successor state in order to promote industrialization and economic growth in both the states. These incentives will be along the lines extended some of the states.

3. The bill already provides for a special development package for the backward regions of the successor state of Andhra Pradesh in particular for the districts of Rayalaseema and north costal Andhra Pradesh This development package

will be on the lines of KBK Koraput, Kolangari, and Kalahandi. Special plan in Odisha and Bundhelkhand special package in Madhya Pradesh and Uttar Pradesh.

4. I would like to reassure Hon'ble members that if any further amendments are needed to facilitate smooth and full rehabilitation and resettlement for the Polavaram Project, they will be given effect too at the earliest. Our government will execute the Polavaram Project, let there be no doubt about it.

5. The appointed day for the formation of the new state will be so fixed in relation to the notified day, so as to enable preparatory work relating personal, finance and distribution of assets and liabilities to be completed satisfactorily.

6. The resource gap that may arise in the successor state of Andhra Pradesh in the very first year especially during the period between the appointed day and the acceptance of the 14th finance commission recommendations by the government of India will be compensated in the regular union budget for 2014-15. Sir I hope these additional announcements will demonstrate our study fast commitment to not just the creation of Telangana but also to the continued prosperity and welfare of Seemandhra.

2.20 PM

This is the Statement ఆయన ఆరోజు ఇచ్చింది. అయితే, బైఫర్‌కేషన్ యాక్ట్‌లో చాలా ప్రొవిజన్స్ పెట్టారు. ఇంకొక విషయం కూడా ఇక్కడ మనమందరం కూడా గుర్తుపెట్టుకోవల్సింది ఒకటి ఉంది. నేను ఆరోజు ఎక్కడ కూడా రాజీ పడలేదు. ఇంకో ప్రక్క మనం చూస్తే ఇది వారు చెప్పేదానికంటే ముందు మనకు జరిగిన నష్టాలు కూడా ఒకసారి నెమరు చేసుకోవాల్సిన అవసరముంది. 58% జనాభా ఉండే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి 45% రెవెన్యూస్ వచ్చే విధంగా ఆరోజు డివిజన్ అయింది. దాన్ని 14వ ఆర్థిక సంఘం వారు కూడా confirm చేశారు. ఇంకో ప్రక్కన లొకేషన్ వైజ్ ఆస్థుల విభజన చేశారు. మొత్తం ఆస్థులన్నీ హైదరాబాద్‌లో ఉన్నాయి. లొకేషన్ వారీగా అంటే అన్నీ హైదరాబాద్‌కు వచ్చే పరిస్థితికి వచ్చింది. అప్పుల విభజన on the basis of population. అదే సమయంలో కరెంటు వినియోగం ఇక్కడ ఉంటే దాని ప్రకారం ఎక్కడ కూడా కరెంటు ట్రాన్స్‌మిషన్ జరగకుండా వినియోగం బట్టి, consumption ను బట్టి డిసైడ్ చేశారు. ఇంకో ప్రక్కన తిరిగి పన్నులంటే deferred taxation ఉంటుంది. ఆ deferred taxation ఎప్పుడో ఇండస్ట్రీస్ పెడతారు. 10 Years తరువాత మళ్లీ repay చేస్తారు. అలాంటి deferred taxation ఉంటే, ఏదైతే తిరిగి ఇవ్వాల్సింది ఆ tax refund అంతా జనాభా ప్రాతిపదికన పెట్టారు. అంటే ఎవరిపాటి వాళ్లకు వచ్చే పనిలేకుండా వచ్చే పరిస్థితి వచ్చింది. దీని

వల్ల మనకు చూస్తే ఎక్కడైతే లొకేషన్ బేసిస్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు కాబట్టి దాని వల్ల రూ.3,800.00 కోట్లు ఇక్కడ పెట్టుకున్న ఇండస్ట్రీస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ట్యాక్స్ క్రింద పే చేసే పరిస్థితి ఇప్పుడు వచ్చింది. ఆరోజు deferred taxes అన్నీ. అలాంటి పరిస్థితుల్లో ఒకసారి చూస్తే చాలా వరకు దీనివల్ల మనకు నష్టం పెద్దయెత్తున వచ్చే పరిస్థితి వచ్చింది. ఇంకో ప్రక్కన మీరు ఒకసారి ఆలోచిస్తే 9వ షెడ్యూల్, సింగరేణి కాలరీస్ తెలంగాణ రాష్ట్రంలో ఉంది కాబట్టి దాన్ని వాళ్లకు ఇస్తామని చెప్పి 51% వాటాలు వాళ్లకు ఇచ్చారు. అదే సమయంలో Andhra Pradesh Heavy Machinery Engineering Limited ఇక్కడ విజయవాడలో ఉంది. అది ఇక్కడ లొకేట్ అయి ఉంది. 51% shares వాళ్లకు ఇచ్చి, దీన్ని కూడా దానికి సబ్సిడి క్రింద ఇచ్చి అక్కడ లొకేషన్ కాకుండా ఆ షేర్స్ ప్రకారం వాళ్లకు పోయే విధంగా దాన్ని యాక్ట్‌లో పెట్టే పరిస్థితికి వచ్చారు. ఇంకో ప్రక్కన ఈరోజున చూస్తే మొత్తం రూ. 30 వేల కోట్లు ఇంకా ఆరోజు barrow చేసినాక ఇద్దరి మధ్యలో అప్పు అంతా డివైడ్ చేయాలంటే ఇంతవరకు డివైడ్ చేయలేదు. మొన్నే రూ. 10 వేల కోట్లు చేశారు. ఇంకా రూ. 20 వేల కోట్లు డివైడ్ చేయాల్సి ఉంది. దీని వల్ల మనకు F.R.B.M. రాలేదు. వడ్డీ కూడా పే చేస్తున్నాం. ఇది సెటిల్ అయ్యే వరకు మనకు ప్రాబ్లమ్ వస్తుంది. పెన్షన్లు అన్నీ జనాభా బేసిస్‌లో డిసైడ్ చేశారు. నేను ఆరోజు, ఈరోజు చెప్పింది ఏమిటంటే, హేతుబద్ధత లేనటువంటి విభజన జరిగింది. దీనివల్ల చాలా నష్టాలు వచ్చాయి. ఒక మాటలో చెప్పాలంటే మనం కట్టుబట్టలతో అక్కడి నుండి ఇక్కడకు వచ్చాం. నెత్తిన అప్పు పెట్టుకుని వచ్చాం. ఇంకా ఎన్నో burdens ఉన్నాయి. కాలేజీలు లేవు. ఇండస్ట్రీస్ లేవు. Infrastructure లేదు. రాజధాని లేదు. ఆ పరిస్థితుల్లో మనం ఇక్కడకు వచ్చాం. అందుకనే నేను ఈరోజున ఇక్కడ మాట్లాడిన అంశాలను మీరు ఒకసారి చూస్తే, ప్రత్యేక హోదా మొదటిది. రాష్ట్రం మొత్తం ఆలోచించే విషయం. ఇప్పుడు కూడా మన మిత్రులందరు కూడా డిస్కస్ చేశారు. ప్రత్యేక హోదా అంశాన్ని ఈసారి గవర్నర్స్ అడ్రస్‌లో కూడా చాలా స్పష్టంగా చెప్పాం. ఆరోజు మీరు చూసినప్పుడు ప్రత్యేక హోదా ఇవ్వాలి అని ప్రధాన మంత్రి గారు చెప్పారు. ఆరోజున చెప్పిన తరువాత కేబినెట్‌లో కూడా మీరు చూస్తే ఇది (ఆ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు వారి చేతిలో ఉన్న పేపర్‌ను సభా స్థానం వైపు చూపించసాగారు) Case No. 109, 2013-14 లో, "the Cabinet considered the Note, Dated. 1.3.2014 circulated in the meeting from the Ministry of Home Affairs and decided that the Andhra Pradesh Re-organization Act, 2014 (b) amended on the lines proposed in Paragraph 3 of the Note and in Clauses 2, 3 and 4 of Annexure B by introducing an appropriate Bill in the next Session of the Parliament with such changes of drafting and consequential nature as may be considered necessary in consultation with the Legislature Department" అని పెట్టి, "the Cabinet further directed the Planning Commission to implement the decision to grant Special Category Status for a period of five years to the successor State of Andhra Pradesh comprising 13 Districts" అని కేబినెట్‌లో కూడా పాస్ చేసి then they sent it Planning Commission కు పంపించారు. అక్కడ ప్లానింగ్ కమీషన్ వాళ్లు ఆరోజున దానిపై decision తీసుకోలేని పరిస్థితికి వచ్చారు. అయితే, ఈరోజున ఇక్కడ మాట్లాడిన వారందరం కూడా ప్రత్యేక హోదా మనకు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి. ఆరోజు కాంగ్రెస్

పార్టీ ఏకపక్షంగా రాష్ట్రాన్ని విభజించేందుకు నిర్ణయించింది. తెలుగు వారి మనోభావాలు దెబ్బతీశారు. అందుకనే ఆ తరువాత జరిగిన సాధారణ ఎన్నికల్లో మీరు చూస్తే 125 సంవత్సరాల చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను ఆరోజున ప్రజలు చిత్తు, చిత్తుగా ఓడించి గుణపాఠం చెప్పారు. అంటే అంత కసిగా ప్రజలు ఉన్నారు. అంత కోపంగా ప్రజలున్నారు. అలాంటి సమయంలో మళ్లీ ఈ గవర్నమెంట్ వచ్చింది. ఈ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తరువాత భారత ప్రధాన మంత్రి గారు ఇక్కడకు వచ్చారు. ఆయన హామీలు ఇచ్చారు. మనం కూడా హామీలు ఇచ్చాం. తద్వారా ప్రజలకు ఒక నమ్మకం క్రియేట్ చేశాం. అన్యాయం జరగదు, న్యాయం చేస్తామని ప్రజలకు మనం చెప్పాం. మనం వారి మనోభావాలను గౌరవించాల్సిన అవసరముంది. ఇక్కడ చూస్తే, ఈ ప్రత్యేక హోదా అంశాన్ని మీరు చూసినప్పుడు ఏదైతే ముందు ఉండేది కేంద్ర ప్రభుత్వం ఒకే మాట చెబుతోంది. ప్రత్యేక హోదాను మేం ఎవరికీ ఇవ్వడం లేదు. 14th Finance Commission కూడా చెప్పింది. ఇప్పుడు కూడా విష్ణుకుమార్ రాజు గారు చెప్పినప్పుడు ఎవరికీ ఇవ్వలేదనే విధంగా వారు చెప్పారు. అదే విధంగా ఆకుల సత్యనారాయణ గారు కూడా చెప్పారు. అయితే, ఇక్కడ వచ్చింది ఆ పేరు ఇవ్వలేదు. ఆ పేరుతో కొన్ని బెనిఫిట్స్ ఇచ్చారు. ఈరోజున North Eastern States ఉన్నాయి. నార్త్ ఈస్టర్న్ స్టేట్స్‌కైతే August 17, 2016 న ఒక ఆర్డర్‌ను ఇష్యూ చేశారు. ఆ ఆర్డర్ ప్రకారం, ''funding pattern for core schemes. The funding pattern for the eight North Eastern and Himalayan States of Uttara Khand, Himachal Pradesh, Jammu and Kashmir shall be Centre 90% and State 10%, whereas for the rest of the States this ratio shall be Centre 60% and State 40%. For optional schemes, the funding pattern for the eight North Eastern and Himalayan States of Uttara Khand, Himachal Pradesh, Jammu and Kashmir shall be Centre 80% and State 20%, whereas for the rest of the States this ratio shall be Centre 50% and State 50%''.

అధ్యక్షా, ఈ ఫెసిలిటి వాళ్లకు కేంద్రం ఇచ్చినప్పుడు ఇదే ఫెసిలిటీ మనకు ఎందుకు ఇవ్వలేదని ఈ సభ ద్వారా నేను కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

స్పెషల్ క్యాటగిరీ స్టేటస్‌ను ఇవ్వలేదని మీరు చెప్పారు. ఇవ్వలేమని చెప్పారు. నేను ఆరోజు కూడా కేంద్రాన్ని అడిగింది మీరు స్పెషల్ అసిస్టెన్స్ ఇస్తామని అనినప్పుడు వేరే స్టేట్స్‌కు ఏ ఫెసిలిటీస్ అయితే Speicial Category Status క్రింద ఇస్తారో, ఆ ఫెసిలిటీ మాకు ఇవ్వాలి, మీరు పేరు ఇవ్వలేమని అంటే, ఎవరికీ ఇవ్వకపోతే అది వేరే విషయం. అప్పుడు 14th Finance Commission వద్దంటే ఒక విషయం. కానీ ఇచ్చినప్పుడు మాకు తప్పకుండా ఇవ్వాలి అని చెప్పాను తప్ప ఎక్కడ కూడా నేను రాజీ పడే ప్రసక్తే లేదు. ఆ విషయాన్ని నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఈరోజున రెండు పార్టీలు కలిశాయంటే, రాష్ట్ర ప్రయోజనాల కోసమే మేం కలిశాం తప్ప ఇంకొకటి కాదు. నిన్న కూడా మీరు చూస్తే ఒక విషయం తెలుస్తుంది. ఇప్పుడు కూడా మన వాళ్లు మాట్లాడారు.

(ఆ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు వారి చేతిలో ఉన్న పేపర్‌ను సభా స్థానం వైపు చూపించసాగారు)

ఇది వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఎం.పి.లు రాజ్యసభలో వేసిన క్వశ్చన్. ఆ పార్టీ ఎం.పి. గారైన శ్రీ విజయసాయి రెడ్డి గారు అడిగిన క్వశ్చన్ ఎంత దుర్మార్గంగా ఉందంటే, "Whether it is a fact that Government of India is on record to say that Special Category Status is no more an issue and no State should be given or extended Special Category Status and the G.S.T. is implemented and once G.S.T. implemented even Special Category States would not be given any tax incentives". ఈయన క్వశ్చన్ వేస్తే ఇదే అడుగుతున్నారు. అంటే, స్పెషల్ క్యాటగిరీ స్టేటస్ ఎందుకు ఇవ్వలేదు అని అడగలేదు. మీరు ఎవరికీ ఇవ్వడం లేదు కదా! అయితే చెప్పమని అడిగితే, "Yes, Sir, the Central Government had decided that no Special exemption would be granted to Special Category States under the G.S.T. Region. Further even after the implementation of the G.S.T. no tax incentives would be given to Special Category States". అంటే, ముందుగానే ఈయనే అడిగి క్వశ్చన్ తెప్పిస్తారు. అంటే, ఏమిటి?

2.30 PM

దీనిని ఎక్కడకు తీసుకుపోతున్నారు? Second question, So what whether it is also a fact that recently Government of India has extended tax incentives to special category states after implementation of GST overriding its own decision that no tax incentive would be given to special category states under GST and if so the reasons therefor.

B and C, No Sir, under the GST region no exemption has been extended to special category states and all industrial units in such states are required to pay central tax and state tax or integrated tax like a normal unit look at any state. However, Department of Industrial Policy and Promotion (DIPP) vide notification dt. 05.10.2017 has notified a scheme of budgetary support by way of a percentage of refund of central tax or integrated tax paid by the government to those units which were eligible under the erstwhile central excise notification. దీనిమీద మీరు చెప్పింది రూ. 27 వేలకోట్లు 2017 నుంచి 2027 వరకూ డి.ఐ.పి.పి., కేంద్రప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. మనం అదే అడుగుతున్నాము. స్పెషల్ క్యాటగిరీ స్టేటస్‌ను నిజమైన స్పిరిట్‌తో మీరు అమలుచేయండి. దాని ద్వారా ఏమేమి ఇస్తారో చెప్పండి. ఒకటి, 5 సంవత్సరాలు మీరు ఇస్తానని చెప్పారు. ఆ 5 సంవత్సరాలు సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీములు 90:10, ఈఏపీ 90:10, అవి కాకుండా పారిశ్రామిక

ప్రోత్సాహకాలు ఇక్కడ లేకపోతే వేరే రాష్ట్రాలకు ఏవైతే ఇస్తున్నారో ఆ ప్రోత్సాహకాలను మాకు కూడా ఇమ్మని ప్రారంభం నుంచీ మేము అడుగుతున్నాము. దానికే మేము కట్టుబడి ఉన్నాము. ఆ విషయమే నేను పదేపదే అడిగాను తప్ప ఎప్పుడూ కూడా నేను డీవియేట్ కాలేదని మరొకసారి నేను మీకు తెలియజేస్తున్నాను. కానీ, ఇక్కడ వీళ్లు మాత్రం చేసింది చూస్తే, ముందుగానే లాలూచీ పడినట్లు వీళ్లు అడిగే పరిస్థితి వస్తే, ఇది కరెక్టు కాదని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. తేది. 27.11.2017 నాడు దీనికోసం ఒక జీవోను జారీచేశారు. డిపార్టుమెంట్ ఆఫ్ రెవెన్యూ, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం, డి.ఐ.పి.పి. రీఫండ్ చేసే విధంగా ఆ జీవోను జారీచేశారు. దీనికింద నోటిఫికేషన్ ఇచ్చే పరిస్థితికి వచ్చారు. ఆ ప్రయోజనమే మనం అడుగుతున్నాము.

అధ్యక్షా, నేడు ప్రజలంతా ఒక్కటే అడుగుతున్నారు. స్పెషల్ స్టేటస్ అనేది దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ యొక్క హక్కు. ఎట్టి పరిస్థితుల్లో స్పెషల్ స్టేటస్ ద్వారా కేంద్రప్రభుత్వం ముందుకు వచ్చి ఈ రాష్ట్రాన్ని ఆదుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారు. దీనిని మనం కూడా సాధించవలసిన అవసరముంది. ఆరోజు కూడా నేను అడిగినపుడు ఎవరికీ కూడా ఫర్వాలేదని చెప్పినపుడు శ్రీ అరుణ్ జైట్లీ గారిచ్చిన ఒక స్టేట్‌మెంటును కూడా మనం గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. "ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టప్రకారం కేంద్రప్రభుత్వం ఆ చట్టంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని నిర్ణయించింది. రాష్ట్రవిభజన వల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సామర్థ్యాన్ని కోల్పోయింది మరియు పారిశ్రామికంగా కూడా నష్టపోయింది. అప్పటి ప్రధాని డా. మన్మోహన్‌సింగ్ గారు ఇచ్చిన హామీలను ఎన్.డి.ఏ. ప్రభుత్వం నెరవేరుస్తుంది. ప్రత్యేకహోదా అంశంపై 14వ ఆర్థిక సంఘం పేర్కొన్న అవరోధాలను దృష్టిలో ఉంచుకుని అప్పటి ప్రధాని ఇచ్చిన హామీలు అమలైతే చేకూరే లబ్ధితో సమానమైన ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని మేము నిర్ణయించాము. ఈ సహాయాన్ని 5 సంవత్సరాల పాటు రాష్ట్రానికి అందజేస్తామని" చాలా స్పష్టంగా చెప్పారు. నేనేమీ అదనంగా అడగడం లేదు. ఆరోజు ఏవైతే చెప్పారో మీరు వేరే రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్‌ను ఇచ్చినపుడు ఆ పేరుతో కూడా మాకు ఇవ్వండి. ఎట్టి పరిస్థితులలో మీరు ఇచ్చిన ప్రొవిజన్లన్నీ అమలుచేయాలని ఈ సభ ద్వారా మరొక్కసారి కేంద్రప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నానని నేను మీద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ నిధులు ఇంతవరకూ రాలేదు. ఈ నిధులు ఇప్పటికి వచ్చివుంటే, 30 శాతం ప్రతి సంవత్సరం సుమారు రూ. 3 వేలకోట్లు నుంచి రూ.3,500 కోట్లు, ఆ నిధులు కనుక వచ్చివుంటే, వెసులుబాటు వచ్చేది. మనకు ఎఫ్.ఆర్.బి.ఎమ్. రిస్ట్రిక్షన్లు మరియు రిసోర్సెస్ క్రంచ్ కూడా ఉన్నాయి. అదే సమయంలో ఈ నిధులు కూడా వచ్చివుంటే, చాలా వరకూ మనం ముందుకు వెళ్లేవాళ్లం. కనీసం నేను ఎన్నోసార్లు కలిసినపుడు నాబార్డు ద్వారా గానీ, హడ్కో సంస్థ ద్వారా గానీ, బ్యాంకుల ద్వారా గానీ నిధులు ఇవ్వాలని లేదా ప్రొవిజన్‌లో పెడితే మేము ఉపయోగించుకుని ముందుకు వెళతామని చెబితే,

ఇంతవరకూ వారు ఇవ్వలేదు. అదే ఈరోజు నేను అడుగుతున్నాను. ఎట్టి పరిస్థితుల్లో స్పెషల్ స్టేటస్ అనేది మన హక్కు, ఈ హక్కును గౌరవించవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉందని చెప్పి కూడా నేను మీద్వారా కేంద్రానికి డిమాండు చేస్తున్నాను.

అధ్యక్షా, మరొక విషయం కూడా గుర్తుపెట్టుకోవాలి. భారతీయ జనతాపార్టీ కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. "కేంద్ర సహాయంలో భాగంగా విభజన అనంతరం 5 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకహోదా, భారతీయ జనతాపార్టీ ఆ హోదాను మరో 5 సంవత్సరాల పాటు పొడిగిస్తుందని, అంటే మొత్తం 10 సంవత్సరాల పాటు మీరు (బీజేపీ సభ్యులనుద్దేశించి) పెట్టడం జరిగింది. మరొకపక్క పారిశ్రామికీకరణను ప్రోత్సహించేందుకు పన్ను ప్రోత్సాహకాలను కల్పిస్తూ, కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు వర్తించే విధంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి ఒరిస్సాలోని కోరాపుట్, బలంగీర్, కళహండి, ఉత్తరప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ ప్రత్యేక ప్యాకేజి తరహాలో ఈ ప్యాకేజి ఉంటుంది, విభజన అనంతరం, ఈ సంవత్సరం కలిగే ఆర్థికలోటును కేంద్రమే భరిస్తుంది" అని చాలా స్పష్టంగా మీరు కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. మీరు ఆ రకంగా పెట్టిన విషయాన్ని కూడా మీకు (బీజేపీ సభ్యులనుద్దేశించి) గుర్తుచేస్తున్నాను. కాబట్టి మీరు తప్పించుకోలేరు. మీరు బేషరుతుగా ఢిల్లీకి వెళ్లి గట్టిగా ఫైట్‌చేసి మీరు కూడా ఆ నిధులు తెప్పించగలిగితే మిమ్మల్ని కూడా ప్రజలు గౌరవిస్తారు తప్ప మీరు తప్పించుకోవాలని, మా మీద ఎదురుదాడికి దిగితే మాత్రం ప్రజలు మిమ్మల్ని కూడా క్షమించే పరిస్థితిలో ఉండరు. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి.

(సభలో హర్షధ్వానాలు)

అధ్యక్షా, నాకు ఎవరిమీద వ్యతిరేకత లేదు. ఆనాడు శ్రీ నరేంద్ర మోదీ గారు చేసిన పనులన్నింటికీ ఈ దేశంకోసం అనేక విధాలుగా నేను సహకరించాను. అదే సమయంలో మన రాష్ట్రానికి రావలసిన నిధులు గానీ, ఆరోజు రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఉండే ప్రొవిజన్లు గానీ, ఆనాటి ప్రధానమంత్రి గారు చెప్పిన విధంగా గానీ చేయడం కోసం ఒకసారి కాదు, రెండు సార్లు కాదు, నేను 29 సార్లు ఢిల్లీకి వెళ్లి అందరినీ కలిసి పదేపదే విజ్ఞప్తిచేశాను. మా మంత్రులను, పార్లమెంటు సభ్యులను, అధికారులను కూడా అక్కడకు పంపించాను. ఈరోజు ఎందుకు ఇవన్నీ వచ్చాయో అందరికీ కూడా అర్థం కావలసిన అవసరముంది. మూడు కీలక సందర్భాలలో, ప్రత్యేక హోదా ఇవ్వరు, నిధులు ఇవ్వకుండా చాలా అన్యాయం జరుగుతుందంటే, ఒకరోజు ఒక panic reaction వచ్చింది. కొంతమంది సూసైడ్ నోట్ రాసిపెట్టి ఆత్మహత్యలు చేసుకోవడం మొదలుపెట్టారు. వారు భయభ్రాంతులకు గురికావడం జరిగింది. ఆ సమయంలో నేను ప్రధానమంత్రి గారికి ఫోన్‌చేసి మీరు వెంటనే ఏదైనా

చేయకపోతే ఈ రాష్ట్రంలో చాలా సమస్యలు ఉంటాయని గట్టిగా చెప్పిన తర్వాత ఆయన నన్ను రమ్మని చెప్పడం, నేను ఢిల్లీకి వెళ్లడం, నితి అయోగ్ అధికారులను పిలిపించడం, మొత్తం ప్రజంటేషన్ ఇచ్చాము. అది నితి అయోగ్‌కు పంపించారు కానీ, కోర్ ఇష్యూస్ కంప్లీట్ కాలేదు. వారు ఆనాడు చేసింది, పోలవరం ప్రాజెక్టు రాష్ట్రప్రభుత్వమే చేయాలని, రాష్ట్రప్రభుత్వానికి ఎక్కువ శ్రద్ధ ఉంది కాబట్టి రాష్ట్రప్రభుత్వం ద్వారా అయితే ఈ ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తిచేస్తారనే ఉద్దేశంతో రాష్ట్రానికి ఇమ్మని సిఫారసు చేశారు. ఫండ్ కూడా అంతకుముందే ఉంది. దానిని రీఇటరేట్ చేస్తూ పోలవరం ప్రాజెక్టు ఫండ్ మనకు ఇమ్మని చెప్పారు. కొన్ని రికమెండేషన్లు చేశారు. 4 సంవత్సరాలుగా అక్కడ వచ్చిన రికమండేషన్లు గానీ, చట్టంలో ఉన్న ప్రొవిజన్లు గానీ అమలు కాలేదు.

అధ్యక్షా, ఆర్థికలోటు గురించి ఎన్నికల మేనిఫెస్టోలో వారు కూడా పెట్టారు. ఆనాడు రాష్ట్రపతి పరిపాలనలో రాష్ట్రం ఉండడం, గవర్నరు గారు ఒక లెటర్ రాయడం, ఆ లెటర్ వ్రాసినపుడు మొత్తం ఆయన చెప్పింది ఆ పదినెలలకు సుమారు రూ. 16075 కోట్లకు పైగా లోటు ఉందని, రాష్ట్రవిభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆ డబ్బులు ఇవ్వాలని చాలా స్పష్టంగా చెప్పారు. అదే సమయంలో, 2014-15 సంవత్సరానికి రూ. 2303 కోట్లు ఇచ్చారు.

2.40 pm

ఆ తరువాత మీరు ఆలోచిస్తే.. అనేక విధాలుగా మనం అగ్రికల్చర్ రోల్స్ అన్నీ రద్దు చేశాం. ఇందుకు రూ.3,068 ఒక సారి సాధికార సంస్థకు రూ.4000 కోట్లు ఇచ్చాం. అదే సమయంలో డిస్కాంకు రూ.500 కోట్లు ఇచ్చాం. oldage pensionకు రూ.33891 కోట్లు ఇచ్చామని అది కూడా కొంత గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇవ్వాల్సిన రెండు వందల రూపాయలు కూడా ఒక నెలకు లెక్కించి మిగిలినది అంతా మనం ఓవర్‌గా ఇచ్చామని మొత్తం లెక్కలేసి మొత్తం మీరుచూస్తే మనకు రావాల్సిన డబ్బులు మొత్తం ఇచ్చేశామనే విధంగా, మీకు వచ్చేది మొత్తం చూస్తే, రూ.16,078 కోట్లు కాదు రూ.2,303 కోట్లు ఒక్కసారి ఇచ్చాం, ఒకసారి రూ.500 కోట్లు ఇచ్చారు, ఒకసారి రూ.1176కోట్లు ఇచ్చారు. మొత్తం రూ.3979 కోట్లు ఇచ్చి ఇంకొక రూ.138కోట్లు ఇచ్చినట్లైతే మీకు లెక్క అయిపో తుందనే ఉద్దేశంతో ఉన్నారు.

ఇప్పుడు మనం అడిగితే లెక్కలు ఇవ్వలేదు అని అకౌంట్స్ అని అంటారు. ఏ విధంగా ఉందంటే వడ్డించే వారు మనవాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్నా సక్రమంగా వడ్డన జరుగుతుంది, వడ్డించే వారు మన వాళ్లు కాకపోతే వంకలు చెప్పి ఏదో ఒక విధంగా అన్యాయం జరిగే పరిస్థితి వస్తుంది. ఈ విష

యంలో వంద సార్లు నేను వెళ్లి కేంద్ర మంత్రిని కలిసినా కూడా ఇప్పుడు కూడా మీరేదో అకౌంట్స్ రీ కన్సిడర్ చేయండి.. ఇవన్నీ చెప్పే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ మన అకౌంట్స్ కాదు సీఏజి అకౌంట్స్. సీఏజి ఇచ్చిన అకౌంట్స్.

రెండవది అధ్యక్షా, ప్రభుత్వం-ప్రభుత్వం పనిచేస్తున్నాం, ఆరోజు కేంద్రంలో మీరు ప్రభుత్వంలోకి వచ్చారు. ఓట్ ఆన్ అకౌంట్ అంతకు మునుపు ఉన్న ప్రభుత్వం పెట్టింది, రాష్ట్ర విభజన జరిగింది. ఇక్కడ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రెండు ప్రభుత్వాలు వచ్చాయి. జరిగిన తరువాత మన ప్రాధాన్యతను బట్టి మనం రీ అప్రాప్రియేషన్ పెట్టుకున్నాం. తెలంగాణా ప్రభుత్వం పెట్టుకుంది. అధ్యక్షా ఏవి అయితే రీసోర్సెస్ ఉన్నాయో అవే ఉన్నాయి, మన ప్రాధాన్యతలను బట్టి మనం మార్చుకున్నాం మనకు లోటు బడ్జెట్ రూ.16000కోట్లు ఉంది, రైతులను రుణ విముక్తులను చేయాలనుకున్నాం, మన ప్రాధాన్యతలను బట్టి దానికోసం ముందుకు పోయాం, మనం పెట్టే ఖర్చులు తగ్గించుకోవాలనుకున్నాం పెన్షన్లు ఇవ్వాలనుకున్నాం పెన్షలు ఇచ్చాం. expenditure ఖర్చు చేశాం. మనం PRC Differ చేశాం, ఇప్పటికీ మనం చెల్లించాల్సిన పీఆర్సీ ఇందులో ఉంది పీఆర్సీ రూ.3920కోట్లు ఉంది వారు గట్టిగా డిమాండ్ చేస్తే మరో రూ.4,300కోట్లు కూడా ఇవ్వాలి ఇవన్నీ ఆలోచించి ఉంటే ఇంకా రూ.16,000కోట్లు కంటే ఎక్కువ లోటు మనకు ఉండేది. ఆ పరిస్థితులో ఆనాటి బడ్జెట్ జరుపుకునే పరిస్థితికి వచ్చాం. నేను అందుకనే కేంద్రాన్ని చాలా స్పష్టంగా అనేక సార్లు రిక్వెస్ట్ చేశాను. మేము ఇబ్బందుల్లో ఉన్నాం ఈ డబ్బులు మీరు ఇవ్వండి ఈ డబ్బులు ఇస్తే మాకు అభివృద్ధి జరుగుతుంది మొదటి సంవత్సరం పెట్టుబడి ఇవ్వకపోతే ఒక ప్రక్క ఎఫ్ఆర్బిఎం నిల్, మరో ప్రక్క అరకొర నిధులు, మరో ప్రక్క ఆనాటి కేంద్ర ప్రభుత్వం చెప్పినా కూడా డబ్బులు ఇవ్వకపోతే ఎంతటి ఇబ్బందులు ఉంటాయో మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆవిషయాన్ని అడిగాం. అది అయిన తరువాత, నేను అందుకనే మళ్లీ ఒకసారి కేంద్రాన్ని అడుగుతున్నాను. ఆరోజు మీరు చెప్పిన పెద్దమనుష్యుల ఒప్పందం ప్రకారం, ఆనాటి గవర్నరు, సీఏజి చెప్పిన ప్రకారం ఆ డబ్బులు మీరు ఇవ్వాల్సిన నైతిక బాధ్యత కేంద్రం పైన ఉంది. ఇది ఇవ్వాలని ఈ సభ ద్వారా మరొక్కసారి కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నానని కూడా మీకు తెలియజేస్తున్నాను.

(సభలో చప్పట్లు)

మూడవది పోలవరం ప్రాజెక్టు. ఈ పోలవరం ప్రాజెక్టు ఇప్పటిది కాదు, ఎన్నో సంవత్సరాలుగా ఉంది. 1942-1944 రామపాద సాగర్ ప్రాజెక్టు కింద ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషన్ చేశారు. అక్కడ నుండి

1946-1947లో దీనిని డీటైల్డ్ ఇన్‌వెస్టిగేషన్ చేసి అప్పటి ఎస్‌ఎస్‌ఆర్ రేట్స్‌ను చూస్తే రూ.121.87 కోట్లు, అడ్మినిస్ట్రేటివ్ కాస్ట్, ఎస్టాబ్లిష్‌మెంట్ ఇవన్నీ చూసుకుంటే రూ.129 కోట్లు ప్రాజెక్టును తేది.03-04-1980లో మొత్తం వివాదం ఏదైతే ఉందో గోదావరి ట్రైబ్యునల్ అ వార్డు రావడం మధ్యప్ర దేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మూడు రాష్ట్రాలు కలిసి ఆరోజు సంతకాలు చేయడం ఇవన్నీ జరిగాయి. ఇది ఒక హిస్టారికల్ ప్రాజెక్టు. అదే సమయంలో ఇవన్నీ చూసినప్పుడు ఇప్పుడే మిత్రులు చెప్పినప్పుడు లాస్ట్ కేబినెట్‌లో ఇది చర్చకు వచ్చింది. మరళా ఈ ప్రభుత్వం ఏర్పడిన మొదటి మంత్రివర్గ సమావేశంలో చర్చకు వచ్చింది. చివరి మంత్రివర్గ సమావేశంలో జరిగిన చర్చను గమనిస్తే చివర పేరా సబ్ సెక్షన్-3 తేది : 29-04-2014న జరిగిన కేబినెట్ నోట్‌లో ఆర్థిక పరమైన అంశాలుపై మాట్లాడుతూ ఆరోజు వారు చెప్పింది ప్రస్తుత ఏఐబిపి మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోప్రాజెక్టును పర్యవేక్షి స్తుంది. ఐతే ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వమే ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పర్యవేక్షిస్తుంది. ఈ ప్రాజెక్టుపై ఇప్పటి దాక చేసిన ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వ వాటాగా పరిగణనలోకి తీసుకుని మిగిలిన నిధు లను వేగంగా విడుదల చేసి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది. ఏఐబిపి మరియు జాతీయ ప్రాజెక్టు మార్గదర్శకాలకు సడలింపు ఇస్తూ పోలవరం ప్రాజెక్టుపై భవిష్యత్తులో చేసే వ్యయం మొత్తం కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడే ప్రాజెక్టు అథారిటీకి జాతీయ ప్రాజెక్టు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద అందజేయబడును. ప్రస్తుతం ప్రాజెక్టు అంచనా వ్యయం 2010-2011 లెక్కల ప్రకారం 16వేలా 10కోట్లా, 45 లక్షలు కాగా, ప్రాజెక్టు పూర్తి అయ్యే కాలాన్ని బట్టి పెరిగే అదనపు ఖర్చులను, ఆయకట్టు అభివృద్ధి పనులను మరియు ముంపు బాధితులకు మెరుగైన, న్యాయమైన పరిహారం చెల్లించడం, భూ సేకరణలో పారదర్శకతను పాటించడం, 2013 భూ సేకరణ పునరావాస చట్టం ప్రకారం ఎప్పటికప్పుడు పెరుగుతుంది. పోలవరం ప్రాజెక్టుపై మరియు అథారిటీపై భవిష్యత్తులో చేసే ఖర్చులన్నీ జాతీయ ప్రాజెక్టులకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మినహాయింపు నిధులను ఇచ్చేలా తేదిః 29-04-2014న జరిగిన క్యాబినెట్ నోట్‌లోని 5.03 పేరాలో పేర్కొన్నారు. ఇది తేది : 01-05-2014 కేబినెట్‌లో ఆమోదించి మొత్తం డబ్బులు మేమే పెట్టు కుంటామని ఆ ప్రాజెక్టును ఆరోజు టేక్ ఓవర్ చేశారు. మళ్లా నీతి అయోగ్ అని ఎప్పుడైతే చెప్పారో చెప్పిన తరువాత మనకు హ్యాండ్ ఓవర్ చేసి మీరు ఎగ్జిక్యూషన్ చేయండి మేము ఇస్తామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇందులోనూ కేబినెట్ అంగీకారం మొదటి సారి జరిగిన కేబినెట్‌లో ఏడు మండలాలు గురించి నేను ఆనాడు ఢిల్లీ వెళ్లాను. ఢిల్లో నరేంద్ర మోదీ గారు ప్రమాణ స్వీకారం చేస్తు న్నారు మనం ప్రమాణ స్వీకారం చేసేందుకు సమయం ఉంది. నోటిఫికేషన్ వచ్చింది మన రాష్ట్రం జూన్

02వ తేదీన రెండుగా విడిపోయింది ఆయన ప్రమాణ స్వీకారం చేసింది 26వ తేదిన, నేను ఆనాడు ఢిల్లీ వెళ్లి రాజనాథ్ సింగ్ గారికి, వాళ్లకు చెప్పింది మీరు కనుక ఈ ఏడు మండలాలు మాకు ఇవ్వకపోతే, నేను ప్రమాణ స్వీకారం చేయను అని చెప్పాను. ఒకవేళ ప్రమాణ స్వీకారం చేసినా పోలవరం సాధ్యం కాదు కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో ఆ ఏడు మండలాలు ఇస్తేనే నేను ప్రమాణ స్వీకారం చేస్తాను లేకపోతే లేకపోతే Assembly standstill ఉన్నా, stouts ఉన్నా తప్పదని గట్టిగా చెప్పిన తరువాత మొదటి కేబినెట్‌లో ఆ అంశం చేర్చి ఆ ఏడు మండలాలు మనకు ఇచ్చారు. నేను అనేక సందర్భాలో ఆవిషయంలో కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశాను, కృతజ్ఞతలు తెలియజేసుకున్నాను. అందులో ఏ మాత్రం అనుమానం కూడా లేదు అని మరొక్కసారి తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, అదే సమయంలో కేంద్ర మంత్రి మండలి అంగీకారం మళ్లీ తేదిః15-03-2015 ఇందులో ఇవన్నీ ప్రాజెక్టుల గురించి చర్చించారు. తేదిః15-03-2015న జరిగిన కేబినెట్ సమావేశపు నోట్ 5.07 ప్రకారం ఈ విధంగా నిర్ణయాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం సముచితమవుతుందని, నీతి అయోగ్ ఉపాధ్యక్షుడు చేసిన సిఫార్సుల నేపథ్యంలో ఈ ప్రాజెక్టును భారత ప్రభుత్వం తరఫున తామే నిర్మిస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని భారత ప్రభుత్వం అంగీకరించింది. భారత ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణంలో తేదిః01-04-2014 తరువాత చేపట్టిన ఇరిగేషన్ పనులను పరిధుల మేరకే నూరు శాతం నిధులు ఇస్తుంది. ఆ తేది నాటికి ఉన్న ఇరిగేషన్ కాంపోనెన్ట్ పూర్తిగా అది పరిమితమై ఉంటుంది. ఇప్పటికే విడుదల చేసిన నిధులకు మించి తేదిః 01-04-2014నకు ముందు చేసిన పనులకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు ఇవ్వడం జరుగదు. 01-04-2014నకు ముందు చేసిన పనులలో ఏదైనా వ్యత్యాసాలు పెరిగినా అవన్నీ తరువాత ఎస్టిమేట్స్ కూడా 01-04-2014 పెట్టుకుని ఏదైతే ఎస్టిమేట్స్ ఉన్నాయో ఆ ఎస్టిమేట్స్‌కే మేము ఇస్తామని ఏదన్నా ఉంటే మనలనే పెట్టుకోమని కూడా నిర్ణయించారు. దానికి కూడా నేను ఎందుకంటే ప్రాజెక్టు వాళ్లదే అయినా మనం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసుకోవాలనే ఉద్దేశంతో ఈరోజు చూస్తే ప్రతీ సోమవారాన్ని నేను పోలవారంగా మార్చుకున్నాను.

2.50PM.

నెలకొకసారి వర్చువల్ ఇన్స్పెక్షన్‌కి వెళుతున్నాను. అదే సమయంలో ఇక్కడ సమీక్షలు చేస్తున్నాను. నెలకొకసారి ఫిజికల్ ఇన్స్పెక్షన్‌కి వెళుతున్నాను. ఇక్కడ వర్చువల్ ఇన్స్పెక్షన్ చేస్తున్నాను. ప్రాజెక్టుకి అనేక సమస్యలు వచ్చాయి. అనేక సందర్భాల్లో చర్చించుకున్నాము. కడాన దానిని ట్రాక్‌లో

పెట్టి ఎట్టి పరిస్థితిలో అయినా పూర్తి చేయాలని ఒక పద్ధతి ప్రకారం తీసుకెళ్తున్నాము. ఇప్పటి వరకూ Government of India మొత్తం ఎంత డబ్బులు ఇచ్చారంటే, మొత్తం మీరు ఒకసారి చూసినప్పుడు మనం before National Project గా స్టార్ట్ చేయక మునుపు మనం రూ.5,135.87 కోట్లు ఖర్చు పెట్టాము. ఇది మన వాటా కింద తీసుకున్నారు. మనం ఇప్పటివరకూ, ఈ సంవత్సరం జనవరి వరకూ ఖర్చు పెట్టింది రూ.7,918 కోట్లు. టోటల్‌గా ఈ ప్రాజెక్టు మీద ఇప్పటికి రూ.13,054 కోట్లు ఖర్చు పెట్టాము. నిన్నటివరకూ రూ.5,349.70 కోట్లు ఇచ్చారు. నిన్న కూడా రూ.417 కోట్లతో కలిపి మొత్తం వాళ్లు ఇచ్చింది రూ.5,349 కోట్లు. ఇంకా రూ.2,565 కోట్లు మనకు ఇవ్వాలి. అందులో ఒరిజినల్ ఎస్టిమేట్ ప్రకారం, డిపిఆర్-1 ప్రకారం రూ.1800కోట్లు ఇవ్వాలి. మళ్లీ డిపిఆర్-2 చేయాలి, దానిని అప్రూవ్ చేయాలి. టోటల్ ప్రాజెక్టుకు రూ.58,000 కోట్లు అవుతుంది. ఆ రూ.58,000 కోట్లలో రూ.16,000 కోట్లు పోతే రూ.42,000 కోట్లు అదనంగా అవుతుంది. ఇందులో ఒక్క ల్యాండ్ అక్విజిషన్‌కి, ఆర్ అండ్ ఆర్ కే రూ.32,000 కోట్లు అవుతుంది. అది ఆరోజే మొదటి కేబినెట్‌లో చెప్పారు. కొత్తగా వచ్చిన చట్టం ప్రకారం ఇది పెరుగుతుంది. ఆ డబ్బులు పూర్తిగా ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వంపైన ఉంది. ఇప్పుడు మనకు ఇన్ని ఇబ్బందులున్నా, ఈరోజు మీరు చూస్తే ఇంకా మనకు రూ.2,568 కోట్లు రావాలి. ఇప్పుడు ఈ ప్రాజెక్టులో రూ.1808 కోట్లు ఉంది. ఇంకోపక్కన రూ.750 కోట్లు ఉంది. ప్రతీ ఒక్క సంవత్సరం మీరు ఒకసారి చూస్తే రూ.3,000 కోట్లు సంవత్సరానికి మనం ముందు అడ్వాన్స్ పెట్టి డబ్బులన్నీ ఖర్చు పెడుతున్నాము. దీనివల్ల వడ్డీ కూడా మీరు ఒకసారి చూసుకుంటే, ఒక రెండు, మూడు వందల కోట్ల రూపాయలు వడ్డీ కూడా అవుతుంది.

ఇంకోపక్కన అధ్యక్షా, నిన్న కొన్ని లీకులు కూడా చూశాను నేను. ఆ లీకులు చూస్తే మేమేదో UCs లు ఇవ్వలేదు, రూ.12,000 కోట్లు డబ్బులు ఇచ్చాము, ఈ 12,000 కోట్లకు యూసిలు ఇవ్వలేదని నిన్న కూడా లీకు చేసే పరిస్థితికి వచ్చారు అధ్యక్షా. నేను ఒకటే కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఈ సమయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు తన చేతిలోని పేపర్‌ను సభకు చూపిస్తూ)

ఈరోజు ఇక్కడ మీ అందరికీ, ప్రజలకు, మీడియాకు కూడా చూపిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం రూ.4,932 కోట్లకు యు.సి. పోలవరం, ఢిల్లీకి పంపించాం, పోలవరం అథారిటీ ద్వారా పంపించాము. ఈ డేట్లు కూడా మీరు చూస్తే, మొత్తం డిఫరెంట్ డేట్లలో మీరు చూసినప్పుడు రూ.1582.56 కోట్లు తేదిః16.02.2018న పంపించాము. అదేమారుగా ఇంకోపక్కన చూస్తే రూ.1582 కోట్లు construction

of Polavaram మొత్తం తేది:09.02.2018న పంపించాము. ఇంకోపక్క తేది:21.9.2017లో పంపించాము. మొత్తం పోలవరం ప్రాజెక్టు పనిచేసిన తర్వాత మాకు రియింబర్స్‌మెంటు వస్తుంది. పోలవరం అథారిటీకి ఎప్పటికప్పుడు అన్ని అకౌంట్స్, అటు వన్ స్టేజ్ అయితే మొత్తం ల్యాండ్ అక్విజిషన్ డీటెయిల్స్ అన్నీ కేంద్రానికి కావాలంటే మొత్తం కట్టలు కట్టి మొత్తం వాళ్ల ఆఫీస్‌కి పంపించి, మీరు వెరిఫై చేసుకోండి, డబ్బులు ఇవ్వండని చెప్పి చాలా స్పష్టంగా డిమాండ్ చేశాము. ఇప్పుడు కూడా మొత్తం పంపించే పరిస్థితికి వస్తున్నాము.

ఇంకో మాట కూడా మీరు గుర్తు పెట్టుకోవాలి. కేంద్రప్రభుత్వం నిన్న మాట్లాడినప్పుడు ఒక మాట మాట్లాడారు. ఇది కూడా మనం చూస్తే, మొత్తం ఫండ్స్ ఇచ్చాం, రూ.12,892 కోట్లు ఇచ్చాం, మాకు ఎక్కడా యు.సి.లు రాలేదని మాట్లాడారు. ఈ రూ.12,800 కోట్లు కూడా నిన్న ఇచ్చిన రూ.400 కోట్లతో కలుపుకుంటే వస్తుంది. రెవెన్యూ డెఫిసిట్ రూ.3,979కోట్లు ఇచ్చారు. దీనికి యు.సి.లు అవసరం లేదు. మనకు ఇవ్వాల్సిన డబ్బులు డెఫిసిట్ ఫైనాన్స్ అది. రూ.16,000 కోట్లు అడిగాం, ఇచ్చింది రూ.3,979 కోట్లే ఇచ్చారు. పోలవరానికి రూ.5,363 కోట్లు అడిగాం, పని అయింది, దానికి ఇవ్వాలి. ఎంత ఇచ్చారో నేను యు.సి.లు కూడా మీకు చూపించాను.

కేపిటల్‌కి రూ.1500 కోట్లు ఇచ్చారు. రూ.1,508 కోట్లకి యు.సి.లు సబ్మిట్ చేశాం, ఇంకొక పక్కన విజయవాడ, గుంటూరుకు రూ.1,000 కోట్లు Under Ground Drainage కి, డ్రింకింగ్ వాటర్‌కు ఇచ్చారు. అవి రెండూ పనులు అవుతున్నాయి. అవి కూడా పంపిస్తాము.

బ్యాక్‌వార్డ్ ఏరియాకి రూ.946.40కోట్లకు యు.సి.లు తేది:25.01.2018న పంపించాం. All UCs, ఇక్కడ నా దగ్గర ఒకసారి మీరు చూస్తే ఇది New Capital City కి తేది:28.12.2017లో యు.సి. పంపించాము. అదేమారుగా ఇంకొకపక్కన ఇది storm water storage, sewerage water కి రూ.22.97 శాతం అయితే అవి కూడా మన కన్నబాబుగారు వాళ్లకి పంపించారు. బ్యాక్‌వార్డ్ ఏరియాస్‌కు సంబంధించి తేది:31.01.2018లో మొత్తం యు.సి.లు ఏవైతే ఉన్నాయో ఎప్పటికప్పుడు పంపించి ఈ డబ్బులు డ్రా చేస్తున్నాము.

ఇంకొక పక్కన రూ.350 కోట్లు, అంతకుమునుపు డబ్బులు వస్తే, ఫిబ్రవరి 15న ఇవన్ని యు.సి.లు కూడా అంతకుమునుపు సంవత్సరమే పంపించాము. అంటే ఇక్కడ నేను చెప్పేది ఎప్పటికప్పుడు యు.సి.లు పంపిస్తున్నాము. యు.సి.లు పంపించిన తర్వాతనే డబ్బులు ఇస్తున్నారు. కొన్ని అనవసరమైన వాటికి యు.సి.లు మనం పంపాల్సిన అవసరం లేదు, డెఫిసిట్ ఫైనాన్స్ వాటికి. కానీ

యు.సి.లు పంపించలేదు కాబట్టి, మేము డెఫిసిట్ ఫైనాన్స్ గాని, మిగిలిన డబ్బులు గానీ ఇవ్వటం లేదని చెప్పటం కరెక్టు కాదు అని కూడా ఈ సందర్భంలో నేను స్పష్టం చేస్తున్నాను.

ఇది కాకుండా పోలవరం ప్రాజెక్టులో కొంతమంది చాలాసార్లు కూడా క్వశ్చన్ చేశారు. నేను ఒకటే అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు 16 ప్రాజెక్టులు దేశమంతా కూడా నేషనల్ ప్రాజెక్టులు జరుగుతున్నాయి. పోలవరంలో ఇప్పటికి రూ.4,927 కోట్లు మనకు ఇచ్చారు. ఇంకొక పక్కన Kosi Khurd Irrigation Project, Maharashtra లో రూ.2,987 కోట్లు ఇచ్చారు. అదేమారుగా ఇంకోపక్కన Shapur Kandi Dam Project, Panjab లో రూ.26 కోట్లు ఇచ్చారు. ఇంకోపక్కన Sarayu Nahar Pariyojana project, Uttar Pradesh లో రూ.1159 కోట్లు ఇచ్చారు. Teesta Barrage Project కు రూ.178 కోట్లు ఇచ్చారు. మిగిలిన ప్రాజెక్టులన్నీ ఒక్క పైసా కూడా డ్రా చేయలేదు. ఇంకా investigation stage లో ఉన్నాయి. ఆరోజు, ఈరోజు నా ఆలోచన ఒకటే. పోలవరం ఆంధ్రప్రదేశ్‌కు ఒక వరం. ఈరోజు పోలవరంలో ఒక భాగమైన రైట్ మెయిన్ కెనాల్ పూర్తిచేసుకున్నాం, పట్టిసీమ పెట్టాం. 100 టిఎంసీ నీళ్లు కృష్ణాకు తీసుకురాగలిగాం, కృష్ణా డెల్టాను కాపాడుకోగలిగాం. ఇక్కడ వాడే నీళ్లు శ్రీశైలంలో పెట్టుకుని రాయలసీమకు పంపించాము కాబట్టి కరవును నివారించగలిగాం. అనంతపురం కరవుగా, ఎడారిగా మారిపోతున్న జిల్లాను పూర్తిగా పరిరక్షించుకోగలిగాము అంటే ఈ ప్రభుత్వం యొక్క ముందు చూపు తప్ప ఇంకొకటి లేదు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఆ విషయం మనం గుర్తు పెట్టుకోకుండా, ఈరోజు పోలవరం గురించి ఇంకా చాలామంది మాట్లాడుతున్నారు. నేను చాలాసార్లు స్పష్టంగా చెప్పాను. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి అవసరం. ఎట్టి పరిస్థితిలో ఈ ప్రాజెక్టు పూర్తిచేయాల్సిన అవసరం ఉంది. ఇది ఒక జీవ నాడి. ఇది రాష్ట్రానికి ఒక వరం. ఈ ప్రాజెక్టు పూర్తిచేసుకుంటే తప్ప మనకు భవిష్యత్తు లేదు. తప్పకుండా పూర్తి చేసుకోవాలనే ఒక దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నామని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

అందుకనే అధ్యక్షా, ఇంకోపక్కన "రైల్వే జోన్". రైల్వే జోన్ ఇస్తామని చాలా స్పష్టంగా చెప్పారు. షెడ్యూల్-13, మౌలిక వసతులు 8లో భారత రైల్వే నూతనంగా ఏర్పడుతున్న రాష్ట్రాల్లో విభజన జరిగిన తేదీ నుంచి ఆరు నెలల లోపు కొత్త రైల్వే జోన్ ఏర్పాటు కొరకు పరిశీలించి, సదరు పరిశీలన మేరకు సత్వరం నిర్ణయం చేయవలెను. ఎన్ని ఏండ్లు అయ్యిందండీ, నాలుగు సంవత్సరాలు, ఎందుకు ఇవ్వలేకపోతున్నారు? మనం ఏమి అడుగుతున్నాం. ఈ రాష్ట్రంలో ఉండే డివిజన్స్ అన్నీ పెట్టుకుని,

విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు ఉన్నాయి. ఇవన్నీ పెట్టుకుని ఒక రైల్వే డివిజన్‌ని ఏర్పాటు చేయమంటే కమిటీల పైన కమిటీలు వేశారు. ఇంతవరకూ నిర్ణయం చేసే పరిస్థితి రాకుండా పోయింది. ఆ విషయం మళ్లీ స్పష్టంగా అడుగుతున్నాం. విశాఖపట్నంలో మనం నిర్ణయించుకున్నాం. ఎట్టి పరిస్థితిలో రైల్వే జోన్ అనేది ఆరోజు ఏవిధంగా అయితే మనందరం కూడా విశాఖపట్నం ఉక్కు కోసం పోరాడామో అదే సందర్భంలో ప్రతీ ఒక్కరి యొక్క ఆలోచన, ఎట్టి పరిస్థితిలో విశాఖపట్నంలో రైల్వే జోన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇది ఇవ్వాలని ఈ సభ ద్వారా మరొక్కసారి గట్టిగా డిమాండ్ చేస్తున్నాం.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

3.00 PM

ఇంకోపక్కన Greenfield Crude Oil Refinery, Petro Chemical Complex, Cracker Complex, GAIL-HPCL రెండూ కలిపి చేస్తామని చెప్పి ఆరోజు చెప్పారు. దీనిపై నాలుగైదు సమావేశాలు పెట్టుకున్నాం, నేను కూడా వెళ్లాను, వీటిని కేంద్ర ప్రభుత్వం పూర్తి చేసే పరిస్థితుల్లో లేదు. దీనిపై ఐఆర్ఆర్ అడుగుతున్నారు. మనం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టు వల్ల ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం.. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే సంవత్సరానికి రూ.1,750 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి సీజీఎస్టి క్రింద, ఐజీఎస్టి క్రింద వారికి ఆదాయం వస్తుంది. అలాంటప్పుడు దీనికి కావలసింది, ఏదైతే viability gap funding ఉందో అవన్నీ ఇచ్చి వాళ్లే చేయాల్సి ఉంది. అందుకే వాళ్లు 14 శాతం ఐఆర్ఆర్ అడిగారు. అది కుదరదని చెప్పాం. పెండింగ్ పెట్టారు. ఎప్పటికైనాసరే ఈ ప్రాజెక్టు ఇవ్వాలని ఆరోజు యాక్ట్‌లో పెట్టారు. యాక్ట్‌లో పెట్టనటువంటివి వేరే రాష్ట్రాల్లో రాజస్థాన్‌లో 12 శాతం ఐఆర్ఆర్ అడిగారు, మనకు వచ్చేటప్పటికి 14 శాతం అడిగే పరిస్థితికి వచ్చారు. నేను ఆ విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పాను. ఎట్టి పరిస్థితుల్లో ఆ రిఫైనరీ, క్రాకరి వస్తే ఆ ప్రాంతంలో ఉద్యోగాలు వస్తాయి, ఆదాయం వస్తుంది, మన యువతకు ఉద్యోగాలు వస్తాయని మీకు నేను తెలియజేస్తున్నాను.

ఇంకో పక్క అమరావతి, అమరావతి విషయానికి వచ్చినపుడు, ఆరోజు హైదరాబాదులో చర్చ వచ్చినపుడు నేను ఒక మాట చెప్పాను. కాంగ్రెస్ నాయకులు నాతో సవాలు చేశారు. సవాల్ చేసినపుడు నేను చెప్పింది ఏమంటే, హైదరాబాదు లాంటి సిటి కట్టుకోవాలంటే ఐదు లక్షల కోట్ల రూపాయలు అవుతుంది. 20 సంవత్సరాలు అవుతుంది. చెన్నై, హైదరాబాదు, బెంగళూరు, ముంబాయి, ఢిల్లీలల్లో అనేక రకాలైన R&Ds, Institutions, Educational Institutions, Eco system develop అయ్యింది

రాష్ట్రాలకు ఆదాయం వచ్చే పరిస్థితులు వచ్చాయి. ఈ సందర్భంలో మనం కూడా అలాంటి సిటిని కట్టుకోవడం తప్పా అని నేను అడుగుతున్నాను.

ప్రతి రాష్ట్రాలకు ఒక బ్రహ్మాండమైన మహానగరాలు ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఒక మంచి సిటి కావాలనుకోవడం తప్పు లేదని నా అభిప్రాయం. అందుకే నేను చెప్పాను, ఇది ఒక క్రైసెస్, ఈ సంక్షోభాన్ని ఒక అవకాశంగా మార్చుకొని భారతదేశంలోని నంబర్ వన్ సిటిగా అమరావతిని చేస్తామని ఆరోజే చెప్పాను. దాని ప్రకారం మనం ముందుకు పోతున్నాం.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అయితే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు తిరుపతిలో చెప్పిన మాటను మనం గుర్తుపెట్టుకోవాలి. ఢిల్లీ కంటే మించిన సిటిగా చేయడానికి సహకారం అందిస్తామని ఆరోజు ఆయన చెప్పారు. చాలా స్పష్టంగా చెప్పారు. చంద్రబాబు నాయుడు గారికి అనుభవం ఉంది, హైదరాబాదులో ఒక మంచి సిటిని నిర్మాణం చేశారు. కాబట్టి అనుభవంతో ఢిల్లీ కంటే మించిన సిటిని కట్టుకోడానికి నేను సహకరిస్తానని చాలా స్పష్టంగా చెప్పారు. ఆ విషయంను ఈరోజు నేను అడుగుతున్నాను. దీనికి గాను మనకు ఇచ్చింది రూ.2,500 కోట్లు ప్లస్ రెండు మునిసిపాలిటీలకు రూ.500 కోట్లు, రూ.500 కోట్లు చొప్పున డబ్బులు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఈ రూ.2,500 కోట్లతో మనం చూస్తే... బెంగళూరుకు నిన్ననే రూ.17,000 కోట్లు ఇచ్చారు. ముంబాయి, మహారాష్ట్రకు కూడా పెద్దయెత్తున ఆర్థిక సహాయం చేశారు. Greenfield project కు రైతులు ముందుకొచ్చారు. మొత్తం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చూస్తే Rs.42,500 crores trunk infrastructure గానీ land pooling కి ఇచ్చిన land loan infrastructure గానీ పూర్తి అయ్యే పరిస్థితి వస్తుంది. దీన్ని మనం అడిగాం. డీపిఆర్లు పంపిచాం. కానీ వారు రూ.1,500 కోట్లు ఇచ్చారు. దానికి కూడా మరలా నెపం పెట్టే పరిస్థితికి వస్తున్నారు. మనం యూసీలు ఇవ్వలేదని చెబుతున్నారు. యూసీలన్నీ ఇచ్చాం, ఎక్కడ కూడా లేట్ చేసే పరిస్థితులు లేవని నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇప్పటికే చాలా ప్రాజెక్టులకు టెండర్లను కూడా పిలిచాం. పనులు కూడా ముమ్మరంగా అవుతున్నాయి. వాటినన్నింటినీ పూర్తి చేసుకుంటే ఇక్కడ ఒక economic activity వస్తుంది. ఒక సిటి నిర్మాణం అవుతుంది. దీనికోసం మనం ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. ఈరోజు నేను కేంద్ర ప్రభుత్వాన్ని కోరేది, ఈ ప్రాజెక్ట్ రూ.42,935 కోట్లు, మౌలిక సదుపాయాలకు మాత్రం మనం టెండర్లను పిలవాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేయాలంటే చాలా అవుతుంది.

హైదరాబాదు, బెంగళూరు ఇతర సిటీల మాదిరిగా తయారుకావాలంటే సమయం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం ఉదారంగా ముందుకు వచ్చి ఈ అమరావతి నిర్మాణానికి సహకరించవలసిందిగా మరొక్కసారి మీ ద్వారా, ఈ సభ ద్వారా కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నానని తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఇంకోపక్కన జాతీయ విద్యా సంస్థలు. 11 విద్యాసంస్థలను అనౌన్స్ చేశారు. మొత్తం రూ.11,600 కోట్లు విలువ చేసే 2,900 ఎకరాల భూమిని మనం ఇచ్చాం. కాంపౌండ్ వాల్ కట్టుకోడానికి రూ.130 కోట్లు ఇచ్చాం. ఐఐటి తిరుపతికి రూ.3,500 కోట్లు కావాలి. ఇంతవరకు దానికి చాలా నామమాత్రంగా నిధులు ఇచ్చారు. దానికి రూ.100 కోట్లు ఇచ్చారు. రూ.100 కోట్లు చొప్పున రూ.3,150 కోట్లు పూర్తి చేయాలంటే ఎన్ని సంవత్సరాలు అవుతుందో లెక్కవేస్తే దగ్గరదగ్గర 30, 35 సంవత్సరాలు అవుతుంది. ఆ పీరియడ్లో మనం చూసే పరిస్థితి రాదు. ఎన్ఐటి, తాడేపల్లి గూడెంకు ఆరోజు మనం మంచి భూమి ఇచ్చాం. అది ఇప్పుడు వాసవి ఇంజనీరింగ్ కాలేజీలో ఉంది. ఇది ఎప్పటికి పూర్తి అవుతుంది. దానికి రూ.60 కోట్లు ఇచ్చారు. రూ.60 కోట్లు చొప్పున, రాబోయే రోజుల్లో రూ.460 కోట్లు ఖర్చు పెట్టాలంటే ఎన్ని సంవత్సరాలు అవుతుందని అడుగుతున్నాను.

ఇంకోపక్కన ఐఐఎం, విశాఖపట్నం కు రూ.692 కోట్లు కావాలి, రూ.45 కోట్లు ఇచ్చారు. IISER, Tirupati రూ.1,613 కోట్లు కావాలి, రూ.74 కోట్లు ఇచ్చారు. అగ్రికల్చర్ యూనివర్శిటికి రూ.1,500 కోట్లు కావాలి రూ.135 కోట్లు ఇచ్చారు. అదేకాకుండా ఈప్రాజెక్టును Central University క్రింద ఇస్తామని చెప్పి, కాదు ఒన్ టైం ఇస్తాం, మీరే పెట్టుకోమనే పరిస్థితికి వచ్చారు. బిహార్లో మాత్రం Agricultural University, Central University క్రింద ఇచ్చే పరిస్థితికి వచ్చారు. ఐఐపిఈకు రూ.665 కోట్లు కావాలి గానీ రూ.53 కోట్లు ఇచ్చారు. ఐఐటిడిఎం, కర్నూలులో ఐఐఐటికి రూ.450 కోట్లు కావాలి, రూ.23 కోట్లు ఇచ్చారు. All India Institute of Medical Sciences, Mangalagiri కి రూ.1,618 కోట్లు కావాలి, టెండర్లు పిలిచారు, ఎప్పటిలోపల పూర్తి చేస్తారో చెప్పలేకపోయారు. Tribal University ఇంకా బిల్లే పాస్ కాలేదు. Central University ఇంకా బిల్లే పాస్ కాలేదు. మనం ల్యాండును ఇచ్చాం. ఎన్ఐడియం, విజయవాడ, ఇది జాతీయ విపత్తు నిర్వాహణ సంస్థ దీనికి కూడా రూ.70 కోట్లు కావాలి, ఇంకా ఆ నిధులు ఇచ్చే పరిస్థితుల్లో లేరు.

మొత్తం 11 సంస్థలకు మొత్తం ప్రాజెక్టు కాస్ట్ చూస్తే మనం రూ.11,673 కోట్లు విలువ చేసే భూమిని ఇచ్చాం. కానీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది ఇప్పటికి రూ.421 కోట్లు ఇచ్చారు. 2911 ఎకరాల

భూమిని ఇచ్చాం. దాదాపు రూ.11,500 కోట్లు కావాలి, దానికి గాను రూ.421 కోట్లు ఇస్తే ఎప్పటికి పూర్తి కావాలి. కాంపౌండ్ వాల్స్‌కు రూ.130 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. మన దగ్గర డబ్బులు లేకపోయినా సకాలంలో ఇవ్వాలని ఇచ్చాం. ఇవన్నీ పూర్తి చేయకపోతే మన పిల్లలు నష్టపోతారు. అందుకే మేము పదే పదే చర్చించాం. గట్టిగా అడిగాం. ఎక్కువ మాట్లాడితే యాక్ట్‌లో పది సంవత్సరాలు పెట్టారు. ఇంకో ఇరవై సంవత్సరాలలో చేస్తాం అనే పరిస్థితికి వస్తున్నారు తప్ప చిత్తశుద్ధితో వీటిని పూర్తి చేద్దామన్న ఆలోచన రావడం లేదు. అందుకే ఈ సభ ద్వారా డిమాండ్ చేసేదేమంటే, విద్యా సంస్థలన్నీ ఒక టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టుకొని వీటిని పూర్తిగా పూర్తి చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవలసిందిగా మీ ద్వారా, ఈ సభ ద్వారా, ప్రజల ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నానని తెలియజేస్తున్నాను.

ఇంకోపక్కన దుగరాజపట్నం పోర్టు, ఇది కూడా యాక్ట్‌లో చాలా స్పష్టంగా ఉంది. ఇప్పుడు సాధ్యం కాదంటున్నారు. ఎందుకు సాధ్యం కాదని నేను అడుగుతున్నాను, ఎందుకు చేయలేకపోతున్నారు, దీనికి ఏవిధంగా చేస్తారు అని అడిగితే దానికి ప్రత్యామ్నాయం చెప్పే పరిస్థితుల్లో లేరు. ఏదైనా అడిగితే మనలను అకౌంట్ అడుగుతున్నారు. దీనివల్ల లేనిపోని సమస్యలు వస్తాయి తప్ప, క్లియర్‌గా ఏది సాధ్యం, ఏది అసాధ్యం, ఏమి చేయాలో చెప్పే పరిస్థితి రావలిసిన అవసరం ఉంది. కాబట్టి దుగరాజపట్నం పూర్తి చేయాలి. ఇది యాక్ట్‌లో ఉంది. దానిని కూడా పూర్తి చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి.

3.10PM

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సీట్లు గురించి తొమ్మిదవ పాయింట్‌లో ఉంది. రెండు రాష్ట్రాల స్టెబిలిటీ కోసం ఆంధ్రప్రదేశ్‌లో 175 నుంచి 225 సీట్లు, తెలంగాణాలో 119నుంచి 153సీట్లు పెంచమని అడిగాం. దీనికి ఒక్క పైసా కూడా ఖర్చు లేదు. ఇది కూడా చేయడానికి కేంద్రానికి మనసు రావడం లేదు. దీని గురించి నేను అడగను కూడా అడగను. నేనేదో సీట్లు కోసం అడిగానని అనుకుంటున్నారనే ఉద్దేశంతో నేను అడిగే పరిస్థితిలో లేను. యాక్టులో పెట్టింది కూడా మీరు అమలు చేయకపోతే ఏమనాలో మనమే ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. కాబట్టి ప్రజల దృష్టికి తీసుకువస్తున్నాను తప్ప నేను డిమాండ్ చేసే పరిస్థితిలో లేనని మీకు తెలియజేస్తున్నాను.

అదేమారుగా పన్నుల విధానం, నేను ఆరోజు చెప్పాను. ఆరోజు ఉమ్మడి రాష్ట్రంలో మొత్తం అక్కడ ఉండే డబ్బులు మనకు రావాలి. కానీ అక్కడ రిజిస్టర్ చేసుకున్నారు కాబట్టి ఆ డబ్బులు అంతా

వాళ్లకు వెళ్లే పరిస్థితికి వచ్చింది. మనకు రూ. 3800కోట్లు రావాలి. ఇది వాళ్లకు వస్తుంది. ఒక ఉదాహరణ చెబుతున్నాను. ఒక్క కృష్ణపట్నం హైదరాబాదులో రిజిస్టర్ అయింది. కాబట్టి 93కోట్ల రూపాయలు కృష్ణపట్నం వాళ్లు తెలంగాణా ప్రభుత్వానికి కడుతున్నారు. Because defect in tax payment. లోప భూయిష్టమైన యాక్టు. ఆ యాక్టును అమలు చేసినప్పుడు, ఇక్కడ అన్యాయం జరిగినప్పుడు ఒక పెద్దన్న పాత్రలో కేంద్రప్రభుత్వం ఉన్నప్పుడు ఈ డబ్బులు ఇవ్వవలసిన బాధ్యత ఉందా లేదా అని అడుగుతున్నాను. ఆ విషయాన్ని నేను చాలా స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాను. లెటర్స్ పంపించాం. ఇంకా కేంద్రప్రభుత్వం మనకు ఇచ్చే పరిస్థితిలో లేదు. ఇది కూడా పరిష్కారం చేయవలసిన అవ సరముంది. కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం ఉంది. ఈవిషయంలో కూడా మూడు నాలుగు సార్లు కమిటీ వేశారు. ఇది పాజిబిలిటీ ఉందని ఒక అసెస్మెంట్కి వచ్చారు. ఇంతవరకు దానిని కూడా పూర్తి చేసే పరిస్థితి లేదు. దానిని కూడా నిర్ణయం చేయలేకపోతున్నారు. ఇది కూడా చేయవలసిన అవసర ముంది.

ఇంకొకపక్కన మీరు చూస్తే, విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్. ఈరోజు దీనికోసం మనం చూసినప్పుడు.. ఈ చెన్నై-విశాఖపట్నం ఇండస్ట్రియల్ కారిడార్లో విశాఖపట్నంలో నక్కపల్లి, అచ్యుతాపురంలో 7640ఎకరాలు ఇచ్చాం. మచిలీపట్నంలో 12,140ఎకరాలు చూపిస్తున్నాం. అవసరమైతే అక్వైర్ చేసి ఇవన్నీ చేస్తామని ఒక నోటు ఇస్తే.. కాళహస్తి, ఏర్పేడులో 11వేల ఎకరాలు, దొన కొండలో 11వేల ఎకరాలు చూపించి ఇవన్నీ చేయమని కోరాం. కానీ, దిల్లీ-ముంబాయి కారిడార్లో కేంద్రప్రభుత్వం డబ్బులు ఇచ్చింది. మొత్తం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వంద బిలియన్ యూఎస్ డాలర్స్, 8 Investment Regions, 6 స్టేట్స్, ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వీటన్నిటికీ 49శాతం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఈక్విటీ కింద ఇచ్చింది. జెబి ఐసి 26శాతం, హడ్కో 19.9శాతం ఇచ్చారు. ఐఐఎఫ్సిఎస్ 5శాతం ఇచ్చారు. మనది మాత్రం 17వేల కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వం బడ్జెటరీ 5 సంవత్సరాలకు పెట్టే పరిస్థితికి వచ్చారు. ఇక్కడ మొత్తం మనం అప్పు తీసుకునే పరిస్థితికి వచ్చాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇవ్వడం లేదు. మనమే అప్పు తీసుకునే పరిస్థితికి వచ్చాం. అక్కడ ఏవిధంగా అయితే ఇస్తున్నారో ఇది యాక్టులో కూడా పెట్టాం. విసిఐసి యాక్టులో పెట్టి, ఆ యాక్టు ద్వారా మనకు న్యాయం చేస్తారని, ఇండస్ట్రియల్ యాక్టివిటీని క్రియేట్ చేస్తా రని చెప్పారు. కాబట్టి అది ఇవ్వాల్సిందిగా కూడా నేను కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని మీకు తెలియజేస్తున్నాను.

విశాఖపట్నం-విజయవాడ మెట్రో. ఈ రెండు మనం చూస్తున్నాం. విశాఖపట్నంలో అయితే మెట్రోకి వీళ్ళ డబ్బులు ఇస్తారో ఇవ్వరో తెలియకుండా, ఇప్పుడు ప్రైవేటుకి పోయే పరిస్థితికి వస్తున్నాం. ఆ మెట్రో వచ్చినప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వయబిలిటి గ్యాప్ ఫండింగ్ ఇవ్వాల్సిన అవసరముంది. విజయవాడ అయితే వీలుకాదని చెప్పారు. ఇది లైట్‌మెట్రోకి వెళ్లమంటే, మళ్లి రివైజ్ చేసుకున్నాం. ఇప్పుడు లైట్ మెట్రో ఏవిధంగా చేయాలనో దీనిని కూడా వర్క్ అవుట్ చేసే పరిస్థితికి వచ్చాం.

ఇంకొకపక్క రాజధాని అమరావతికి ర్యాపిడ్ రైల్ గానీ, రోడ్డు కనెక్టివిటీ కోసం పెట్టారు. అది హైదరాబాదు నుంచి తెలంగాణా జిల్లాల నుంచి, అదేమారిగా అమరావతి అనంతపురం ఎక్స్‌ప్రెస్ కొత్తగా క్రియేట్ చేశాం. అందులో కూడా ల్యాండ్ అక్విజిషన్ మనల్నే చేయమని, మనల్నే పెట్టుకోమని అంటున్నారు. దీనికి కూడా సమస్యలు ఉంటాయి. కానీ కొంచెం ఉదారంగా ముందుకు వచ్చి పూర్తి చేయవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వంపైన ఉంది.

వెనుకుబడిన జిల్లాకు సహాయం. నేను ఇంతకుమునుపే చదివి వినిపించాను. దీంట్లో మీరు చూస్తే. **Bundelkhand package** ని ఉత్తర్‌ప్రదేశ్‌కి, మధ్యప్రదేశ్‌కి డిఫరెంట్‌గా ఇచ్చారు. మనకు మాత్రం 1200కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పి జిల్లాకు 50కోట్ల రూపాయల చొప్పున 6సంవత్సరాలు 300 కోట్ల రూపాయలు అంటే 7జిల్లాలు 2100కోట్ల రూపాయలు ఇస్తామని అన్నారు. ఈసంవత్సరం అయితే అది కూడా రావడం లేదు. వీళ్లకు మనకంటే ఎక్కువ వచ్చింది. మనం చూసినప్పుడు దగ్గరదగ్గర 4645కోట్ల రూపాయలు ఇప్పటికే వారు డ్రా చేశారు. ఉత్తరప్రదేశ్‌కు 2110కోట్ల రూపాయలు, మధ్యప్రదేశ్‌కు 2774కోట్ల రూపాయలు డ్రా చేసే పరిస్థితికి వచ్చారు. ఆ నిష్పత్తిలో మనకు కూడా ఇవ్వవలసిన అవసరముంది. దీనికి కూడా పూర్తిగా ఇచ్చి ఆదుకోవాల్సిందిగా కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఇంకొకపక్కన మీరు చూస్తే, డిస్కంకి సంబంధించి తెలంగాణా నుంచి డబ్బులు రావాలి. మనం కరెంటు వాళ్లకు ఇచ్చాం. 5732కోట్ల రూపాయలు దానిని కూడా మనం తెచ్చుకోవాల్సిన అవసరముంది. షెడ్యూల్ 9, 10 ఈ రెండు కూడా చూస్తే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ ప్రకారం షెడ్యూల్ 9,10 పూర్తి చేయాలి. షెడ్యూల్ 9 అయితే యాక్టివిటీ జరుగుతుంది. షెడ్యూల్ 10లో ఆరోజు చాలా స్పష్టంగా చెప్పింది. ఒక యాక్టులో పెట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర

ప్రభుత్వం లేదా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చట్టంలోని 10వ షెడ్యూల్‌లో పేర్కొన్న పది సంస్థలకు సంబంధించి ఏ రాష్ట్రంలో అవి ఉన్నప్పటికి, అవి లేని మరో రాష్ట్ర ప్రజలకు వాటి సౌకర్యాలు కొనసాగించాలి. విభజనకు ముందు ఏ సౌకర్యాలు అయితే ఆ ప్రాంత ప్రజలకు ఉన్నాయో, అవి కల్పించలేని పక్షంలో ఆ కాల వ్యవధికి తగిన నిబంధనలు మరియు షరతులకు రెండు ప్రభుత్వాలు ఏడాది లోపు ఒప్పందంలోకి రావాలి. ఈ కాలవ్యవధి ఒప్పందంలోకి రానిపక్షంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలని చెబుతూ ఈ ఆస్తుల పంపకంకి వచ్చినప్పుడు సుప్రీంకోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చారు. ఇవి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఖర్చు పెట్టారు. రెండు రాష్ట్రాలు సమానంగా జనాభా ప్రాతిపదిక పైన పంచుకోవాలని ఆదర్శాలు ఇస్తే తెలంగాణా రెఫ్యూజ్ చేయడం, కేంద్రప్రభుత్వంకి వెళ్లడం. వాళ్లు కూడా సరిగా స్పందించకపోతే ఇప్పుడు సుప్రీంకోర్టు కంటెప్ట్ కింద పోయే పరిస్థితికి వచ్చింది. ఇలాంటివి అన్ని ఒకసారి చూసినప్పుడు గ్రేహౌండ్స్ నిన్ననే ఒకటి సెలెక్టు చేసి శాంక్షన్ చేశారు. 219కోట్ల రూపాయలు ఇచ్చారు. నేను అడిగాను ఈ సందర్భంలో.. ఈరోజు మొత్తం యాక్ట్‌ను గానీ, విభజనకు గానీ సమీక్ష చేసే పరిస్థితికి వచ్చాం. నేను కేంద్ర ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను. నేను దీని కంటే మించి నేనేమి అడగడం లేదు. విభజన యాక్టులో ఏమి పెట్టారు. మా ఆర్థిక పరిస్థితి ఏమిటి. అదే సమయంలో ఏదైతే మీరు ఆరోజు పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేసినప్పుడు ఇప్పుడు ఫైనాన్స్ మినిస్టర్ ఆరోజు ప్రతిపక్ష నాయకుడు. ఈరోజు వైస్ చైర్మన్, వైస్ ప్రెసిడెంట్ - చైర్మన్ ఆఫ్ ది హౌస్, ఆరోజు ప్రతిపక్షంలో ఉన్నారు. వీళ్లు పోరాడారు. ఇప్పుడు కూడా చెబుతున్నారు పోరాడానని. ఎస్. పోరాడి పెట్టిన తరువాత ఎందుకు మీరు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అడుగుతున్నాను. ఎందుకు ఉదాసీనత అని అడుగుతున్నాను. ఈరోజు అన్ని రాజకీయ పార్టీలు అడుగుతున్నాయి. ఇది ఇవ్వండి. ఇది అన్యాయం. ఆరోజు వీళ్లు పోరాడారు. మళ్లీ పోరాడుతున్నారు. ఇది కరెక్టు కాదు అని అందరూ చెప్పినప్పుడు ఎందుకు కేంద్రప్రభుత్వం కనికరించడం లేదు. ప్రతిపక్షం వాళ్లు చెబుతున్నారు... ఎవరైతే ఆరోజు రాష్ట్రానికి అన్యాయం చేసిన వాళ్లు రేపు మేము వస్తూనే మొదటి సంతకం ప్రత్యేక హోదాకి పెడతామని చెప్పే పరిస్థితిలో రాహుల్‌గాంధీ గారు ఉంటే ఎందుకు మనం ఆరోజు ఒప్పుకున్నా గానీ ఇవ్వలేకపోతున్నారని నేను అడుగుతున్నాను. అదే నా డిమాండ్, మీరు అర్థం చేసుకోవాలి. నాలుగు సంవత్సరాలు నేనొక ఆవేదనతో, బాధతో, కష్టాలు ఉన్నాయి, సమస్యలు ఉన్నాయి. అయినా కూడా ఓపికగా వెళ్లాలని చెప్పి నేను వెళ్లాను. ఒకసారి కాదు రెండు సార్లుకాదు. 29సార్లు నేను వెళ్లాను. 29సార్లు వెళ్లి ఇన్ని సార్లు అడిగితే కనీసం కనికరం లేకుండా ఇప్పటికీ పరిష్కారం చేయకుండా.. ఈరోజు మీరు చెబుతున్నారు. ఈరోజు అన్ని ట్రాన్స్‌పరెంట్, ఇవన్నీ రహస్యాలు ఏమి లేవు. వేరే ప్రాజెక్టులు ఇచ్చారని మీరు మాట్లాడుతున్నారు.

వేరే ప్రాజెక్టులు ఇస్తే మనం డిస్కస్ చేద్దాం. నేను ఒకే విషయాన్ని కోరుతున్నాను. ఈరోజు మీరు వేరే ప్రాజెక్టులు ఇస్తే, మన రాష్ట్రానికి ఎంత ఇచ్చారు, వేరే రాష్ట్రాలకు ఎంత ఇచ్చారు, జనాభా దామాషా ప్రకారం ఎట్లా ఇచ్చారు. ఏయే రాష్ట్రాలకు ఏవిధంగా కేంద్రం న్యాయం చేసిందో దాని గురించి చర్చ చేయ డానికి నేను సిద్ధంగా ఉన్నానని నేను మీకు తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

నేను ఫెడరల్ స్ఫూర్తికి లోబడి ఉన్నాను. అటు కేంద్రం ఉండాలి, ఇటు రాష్ట్రాలు ఉండాలి, రాష్ట్రాలు సహకరించుకోవాలి. సహకరించుకొని ముందుకు పోవాలని ఆలోచిస్తున్నాను తప్ప ఎక్కడా కూడా దానికి భిన్నంగా నేను లేను. రెండవది నేను ఈ దేశంలో ఇప్పుడు కాదు ఎప్పటి నుంచో ప్రమోట్ చేస్తున్నాను.

మ.3.20

ఏ రాష్ట్రాలు కష్టపడి పనిచేస్తున్నాయో, ఏ రాష్ట్రాలు సంపద సృష్టించేందుకు ముందుకు వస్తు న్నాయో అలాంటి రాష్ట్రాలను పీనలైజ్ చేయవద్దని ఇపుడే కాదు వాజ్‌పేయ్ గారు ప్రధానమంత్రిగా ఉన్న ప్పటినుంచి నేను పోరాడుతున్నాను. గతంలో నేను జనాభా విషయంలో పోరాడి పార్లమెంట్ సీట్ల డీలి మిటేషన్ వచ్చినపుడు వారితో గట్టిగా పోట్లాడి 1991 జనాభా ప్రాతిపదికన చేసేటట్లు చేశాను. ఏ గ్రాంటు ఇవ్వాలన్నా అదే కొలబద్ధగా ఉండాలని, డీలిమిటేషన్ కూడా ఆవిధంగా జనాభా ప్రాతిపదికన మాత్రమే చేయాలని గట్టిగా పట్టుబట్టి చేపించాను తప్ప నేను ఎక్కడా వెనక్కిపోలేదు. నేను కష్టపడకుండా కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడుతున్నానని కొందరు అంటున్నారు. నేను ముఖ్యమంత్రిగా ఉండగా హైద రాబాదు నగరాన్ని అభివృద్ధి చేశాను, అపుడు కూడా కేంద్రంపై ఆధారపడలేదు. అపుడు హైదరాబాదు అభివృద్ధికి అంతా కేంద్ర ప్రభుత్వమే నిధులిచ్చిందని కొందరు అనుకుంటున్నారు. అపుడు పనికి ఆహార పథకంలో పెద్దఎత్తున బియ్యం మాత్రం కేంద్రం నుంచి తీసుకొన్నాం. దానిని కూడా రాష్ట్రాభివృద్ధికొరకే వినియోగించాం తప్ప కేవలం పాలసీల ద్వారానే సేకరించాం. కేంద్రం విమానయానరంగంలో ఓపెన్ స్కై పాలసీ తీసుకొచ్చారు. అపుడు మాత్రమే విదేశాలనుంచి విమానాలు ఇక్కడకు వచ్చాయి. మొట్టమొదటి సారిగా హైదరాబాదులో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి క్లియరెన్స్ ఇచ్చారు. దేశంలోనే అది మొట్టమొద టిది. ఆ తరవాతే బెంగళూరు, ముంబై, ఢిల్లీ విమానాశ్రయాలు వచ్చాయి. అదేవిధంగా ప్రైవేట్‌లో మొట్ట మొదటి పవర్ ప్రాజెక్ట్‌లు కెవికె, ఆ తరవాత జివికె, స్పెక్ట్రమ్ వచ్చాయి.

గతంలో హైదరాబాదు ఔటర్ రింగ్ రోడ్డుకు కూడా కేంద్ర ప్రభుత్వంనుంచి నిధులు తెచ్చుకో లేదు. అప్పుగానే తెచ్చుకున్నాం, ఐఎస్‌బి కానీ, సైబరాబాద్ కానీ, రోడ్ల వెడల్పుగానీ ఆరోజు చేయగ

లిగాం. ఈరోజు కూడా నేను కోరేది రాష్ట్రం నష్టపోయింది కాబట్టి మేం కష్టాలలో ఉన్నాం కాబట్టి ప్రజలంద రూ బాధలలో ఉన్నారు కాబట్టి మా హక్కులు కావాలని మేం కోరుతున్నప్పుడు కేంద్రం కూడా ఉదా రంగా ముందుకు వచ్చి ప్రజలను గౌరవించాల్సిన బాధ్యత వారిపై ఉందని మరొకసారి తెలియజేస్తు న్నాను. నిన్నా, మొన్న కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక లీక్ రావడంతో బాధ వేస్తున్నది. సాక్షాత్తూ పార్ల మెంట్‌లోనే గౌరవ ప్రధానమంత్రిగారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఎన్టీ రామారావు గారు తెలుగుదేశం పార్టీ పెట్టారని చెప్పారు. తెలుగువారిని అవమానించకపోతే తెలుగుదేశం పార్టీ వచ్చేది కాదని సాక్షాత్తూ ప్రధానమంత్రిగారే స్వయంగా పార్లమెంట్‌లో చెప్పారు. నిన్నా, మొన్న తెలుగు వారి ఆత్మగౌరవం అంటున్నారు, తరవాత తమిళ ఆత్మగౌరవం, ఒరియా ఆత్మగౌరవం అంటే ఏమి చేయాలని అంటున్నారు. ఆవిధంగా లీకులిచ్చే పరిస్థితి వచ్చింది. అలా చేయడం న్యాయమా? మాకు అన్యాయం జరిగింది, ప్రజలు బాధలలో ఉన్నారు కాబట్టి అడుగుతున్నారు. నేను కూడా ప్రజలను కన్విన్స్ చేయాలి.

ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వంలో మిత్రపక్షంగా ఉండి ఎందుకు చేశామంటే, నేను చేసే పనులలో ఎక్కడా లోపం లేకుండా చేసుకుంటూనే కేంద్రం మనకివ్వవలసిన న్యాయపరమైన హక్కులకోసం నిరంతరం పనిచేస్తున్నాను తప్ప ఎక్కడా రాజీపడే అవసరం లేదు. నిన్న, మొన్న కొంతమంది తెలిసీ తెలి యకుండా మాట్లాడుతున్నారు. లాలూచీ రాజకీయాలు నా జీవితంలో లేవు. ఎవరినైనా గౌరవంగా చూస్తాను, అందరితోనూ బాగుంటాను. ఒక మాటలో చెప్పాలంటే ఈ దేశంలో సీనియర్ నాయకులలో నేను మొదటి స్థానంలో ఉంటాను. అది ప్రజలు నాకిచ్చిన గౌరవం. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా ఉన్నాను, పది సంవత్సరాలు ప్రధాన ప్రతిపక్షనేతగా ఉన్నాను. ప్రతి రోజూ ప్రజలకు అందుబాటులో ఉండడానికే ప్రయత్నించాను. ప్రజలు నాకిచ్చిన గౌరవాన్ని తెలుగుజాతి ఎవరికీ ఇవ్వ లేదు. జీవితంలో పూర్తిగా తెలుగుజాతికి రుణపడి ఉంటాను తప్ప ఎవరికీ రుణపడిలేను. తెలుగుజాతి కోసం పనిచేస్తాను.

జాతీయ రాజకీయాలలో నేను కూడా ప్రముఖ పాత్ర పోషించాను. తెలుగుదేశం పార్టీ కేంద్రంలో నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్‌లను కేంద్రంలో ఏర్పాటుచేసింది. రాజకీయాలలో ఒడిదుడుకులు ఉంటాయి, సీట్లు పోతుంటాయి, వస్తుంటాయి. ఆటువంటి క్లిష్ట సమయాలలో కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలి. నిన్న, మొన్న కొందరు మాట్లాడుతూ నామీద కేసులున్నాయని చెబుతున్నారు. నామీద ఏ కేసులూ లేవు. నాపైన 26కేసులు పెట్టి రాజశేఖరరెడ్డిగారు సర్వవిధాలా ప్రయత్నం చేశారు. సోనియా గాంధీగారు ఇంకా చాలా విధాలుగా ప్రయత్నించారు. ఎవరూ కూడా నామీద కేసులను నిరూ పించలేకపోయారు. నిప్పులాగా బతుకుతున్నాను. నేనెవ్వరికీ భయపడే పరిస్థితి ఉండదు. నా జీవితం తెరచిన పుస్తకం. కాబట్టి నాకూ ఏ బాధా లేదు. నేనందుకే ప్రతిరోజూ ఆలోచిస్తున్నాను. నేను మనస్సా

క్షిగా పనిచేస్తున్నాను. ఏవిధంగానూ భయంలేదు. రాత్రి ఇంటికెళ్లి పడుకుంటే ఆరు గంటలు గాఢంగా నిద్రపోతాను. అదే కావాలని నేను ప్రతిరోజూ దేవుణ్ని కోరుకుంటాను. నేను చేసే పనిని ఒక పద్ధతి ప్రకారం చేస్తాను. కేవలం ప్రజలకోసం పనిచేస్తాను, ఎక్కడా తప్పులు చేయను. నేనెవ్వరికీ భయపడే పరిస్థితి లేదు. ఒక్క కేసుకూడా నామీద పెట్టలేకపోయారంటే అది నా వ్యక్తిత్వం. విద్యార్థి దశ నుంచి నా మీద ఎటువంటి కేసులూ లేవు.

కేంద్రంపై భారం వేసి, కేంద్రం ఏమీ చేయలేదు కాబట్టి నేను ఏమీ చేయలేకపోతున్నానని చెప్పడానికి నేను సిద్ధంగా లేను. నేను ఈ రాష్ట్రంలో నవనిర్మాణ దీక్ష, మహాసంకల్పం, జన్మభూమి, మా ఊరు లాంటి కార్యక్రమాలను తీసుకుని అనునిత్యం ప్రజలతో ఉంటున్నాను. పరీక్షలు రాసిన విద్యార్థి మార్కుల కోసం వేచి ఉంటాడో నేను కూడా అలాగే మూడు నెలలకొకసారి జీఎస్‌డీపీ ఏమైనదని అనలైజ్ చేసుకొని ఎక్కడ తప్పులున్నాయో తెలుసుకొని కలెక్టర్ల సమావేశం నిర్వహించి ముందుకు వెళ్తున్నాను.

2014-15లో మన రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులున్నా గ్రోత్‌రేటు విషయంలో భారతదేశంలో రెండో స్థానంలో ఉన్నాం, 2015-16లో 10.60శాతంతో మొదటిస్థానానికి వచ్చాం. 2016-17లో 11.07శాతంతో రెండో స్థానంలో ఉన్నాం. 2017-18లో 11.02శాతానికి వచ్చాం. జాతీయస్థాయిలో చూస్తే 7.4శాతం, 8.2శాతం, 7.1, 6.6శాతం వరసగా గ్రోత్ వచ్చిందంటే మనవల్లే ఎక్కువగ్రోత్ వచ్చింది. జాతీయస్థాయిలో గ్రోత్ రేటు 7.3శాతం ఉంటే మన రాష్ట్రంలో 11శాతం ఉంది. 3.71శాతం దేశం కంటె మనం అదనంగా సాధించాం. గత సంవత్సరం వర్షపాతం దాదాపు 30శాతం తక్కువగా నమోదైనది. ఈ సంవత్సరం కూడా 14శాతం తక్కువ వర్షపాతం నమోదైనది. గత సంవత్సరం మన రాష్ట్రంలో 14.91శాతం గ్రోత్ రేటు దేశంలోనే ఎక్కువనగా వచ్చింది. ప్రస్తుత సంవత్సరం వ్యవసాయంలో 17.76శాతం వచ్చింది. కంటిన్యూగా మన రాష్ట్రంలో రెండంకెల వృద్ధి రేటు రావడం, వ్యవసాయం స్టెబిలైజేషన్‌కు వచ్చిందంటే రాబోయే రోజులలో వ్యవసాయంలో ఎటువంటి సంక్షోభం అయినా ఎదుర్కొనే స్థితికి వచ్చాం. వర్షపునీటిని ఇంకింపజేసి భూగర్భజలాలను పెంచాం. నదుల అనుసంధానం చేశాం, సుస్థిరమైన అభివృద్ధితో ముందుకు వెళ్తున్నాం. ఒకపక్క వృద్ధిరేటును పెంచడమే కాకుండా సస్టైనబుల్ డెవలప్‌మెంట్‌కోసం ప్రపంచవ్యాప్తంగా మానిటర్ చేసినట్లుగా 17గోల్స్, సబ్‌గోల్స్ పెట్టుకొని మానిటర్ చేస్తున్నాం. మరొకపక్కన కుటుంబ వికాసం, సమాజవికాసం కొరకు కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పెట్టుకొని వెళ్తున్నాం. ఇంకొకపక్కన వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికొరకు ఎక్కువ శ్రద్ధ పెట్టాం.

ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న భావనపాడు పోర్టు నిర్మాణంకొరకు మొన్ననే ఎంఓయూ చేసుకున్నాం. తొందరలోనే ప్రారంభిస్తారు కాబట్టి అది కూడా పూర్తవుతుంది. చాలా తక్కువ తలసరి ఆదాయం ఉండే శ్రీకాకుళం జిల్లాలో భావనపాడు పోర్టు వస్తుంది. ఆ జిల్లాలో వంశధార, నాగా

వళి ప్రాజెక్టులు పూర్తవుతున్నాయి. అవన్నీ పూర్తయితే శ్రీకాకుళం జిల్లా బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది.

అనంతపురం జిల్లాకు కియా మోటార్స్‌తోబాటు బిఈఎల్ వస్తున్నాయి. అనంతపురం జిల్లాలో కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఎనర్జీ విశ్వవిద్యాలయం, జాతీయ కస్టమ్స్ అకాడమీ, నార్కోటిక్స్ వస్తున్నాయి.

3.30 PM

విజయనగరంలో ట్రైబల్ యూనివర్సిటీ వస్తున్నది. భోగాపురం ఎయిర్‌పోర్టు వస్తున్నది. చిత్తూరు జిల్లాలో శ్రీసిటీ వస్తున్నది. శ్రీసిటీ మొదలుకుని తిరుపతి వరకు ఒక ఇండస్ట్రియల్ హబ్‌గా తయారై అటు కృష్ణపట్నం ఇవన్నీ కవర్ అయ్యే పరిస్థితి వస్తున్నది. అంటే వెనుకబడిన ప్రాంతాలకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇటీవల కొంత మంది మాట్లాడుతున్నారు. ఈరోజు రాయలసీమలో చరిత్రలో ఎప్పుడూ జరగని అభివృద్ధి ఈ ప్రభుత్వం చేసి చూపించింది. నీళ్లిచ్చాం. హార్టీకల్చర్ హబ్‌గా చేస్తానని చెప్పాం. దానికి శ్రీకారం చుట్టాం. ఆ పనులు జరిగే పరిస్థితి వస్తున్నది. ఇండస్ట్రీలు కూడా తెస్తున్నాం. మొన్న నేను చూశాను. కొంత మంది సెంటిమెంట్‌ను మరలా రైజ్ చేసే పరిస్థితికి వస్తున్నారు. ఈరోజున రాష్ట్రం బాగా వెనుకబడి ఉంది. మనమందరం పని చేయాలనుకుంటే, పని చేయనీయకుండా మరలా లేనిపోని సెంటిమెంట్స్ తీసుకుని వస్తే ఏదో జరుగుతుందనే ఉద్దేశంతో ఉన్నారు. ఈరోజు రాయలసీమ గానీ, ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. రాష్ట్రమంతా శ్రద్ధ పెట్టాం. ఈ జిల్లాల్లో పర్ క్యాపిటా ఇన్‌కం తక్కువ ఉంది. సమస్యలు ఉన్నాయి. అలాంటి సమస్యలను మూడున్నర సంవత్సరాల్లో అధిగమించి ఈరోజున బ్రహ్మాండంగా ఇండస్ట్రీలు ఎక్కడైనా వస్తున్నాయంటే రాయలసీమలో ఎక్కువ వస్తున్నాయి. దానికి కారణమేమిటంటే ఒక ప్రక్కన బెంగళూరు ప్రాక్సిమిటీ అనంతపూర్, హైదరాబాద్ ప్రాక్సిమిటీ కర్నూలు, చెన్నైకి పక్కన చిత్తూరు జిల్లా, నెల్లూరు జిల్లాలున్నాయి. కాబట్టి ఈ మూడు ప్లేసెస్‌ని ఆధారంగా తీసుకుని పెద్దయెత్తున ఇండస్ట్రీలకు వెళ్లే పరిస్థితికి వచ్చాం. విశాఖపట్టణంలో హుదూద్ తుపాను తరువాత ఒక మేజర్ హబ్‌గా తయారయ్యే పరిస్థితి వచ్చింది. విశాఖపట్టణం నుంచి శ్రీకాకుళం వరకూ అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ఈ ప్రభుత్వం ఉందని నేను మీకు తెలియచేస్తున్నాను. ఈరోజు చీఫ్ మినిస్టర్ డెలివరీ యూనిట్ ఒకటి పెట్టుకుని కొన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పెట్టుకున్నాం. జక్కంపూడి ఫుడ్‌వేర్ గానీ, వైజాగ్‌లో కన్‌స్ట్రక్షన్ సిటీ గానీ, స్పోర్ట్స్ సిటీ గానీ, డిఫెన్స్ సిటీ కర్నూలు లో గానీ, అనంతపూర్‌లో అప్పేరల్ సిటీ గానీ, చిత్తూరు, తిరుపతిలో ఫుడ్ ప్రాసెసింగ్ సిటీ గానీ, విశాఖపట్టణం – చెన్నై, బెంగళూరు – చెన్నై లాంటి పారిశ్రామిక కారిడార్‌లు, పర్యాటక కారిడార్‌లు ఇవన్నీ పెట్టుకుని ముందుకు పోతున్నాం. ఓర్వకల్లులో ఒక ఎయిర్‌పోర్టు తీసుకుని రావాలని, విజయవాడ విమానాశ్రయం విస్తరణ గానీ అమరావతి రాజధానిలో నగరాభివృద్ధి గానీ ఆంధ్రలో తయారయ్యే 500 వస్తువుల బ్రాండ్ ప్రమోట్ చేయడం గానీ, ఈ విధంగా 20 ప్రాజెక్టులు పెట్టుకుని ఇవన్నీ ఏ విధంగా చేయాలో చేయడం కోసం ముందుకు పోతున్నాం.

వ్యవసాయానికి సంబంధించి ఈ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం కొన్ని నిర్ణయాలు చేసింది. మూడున్నర, నాలుగు సంవత్సరాలుగా అగ్రికల్చర్ పైన ఎక్కడా లేని శ్రద్ధ పెట్టాం. ఒక ప్రక్కన అగ్రికల్చర్‌లో ఉండే బలహీనతలు, ఒకప్పుడు అగ్రికల్చర్‌లో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు కూడా లేకుండా రైతుమిత్ర పేరుతో దగా చేశారు. ఈరోజు రాష్ట్రం మొత్తం ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను నియమించాం. మైక్రో న్యూట్రియంట్స్ వంద శాతం ఇచ్చాం. అగ్రికల్చర్‌లో మెకనైజేషన్ తీసుకుని వచ్చాం. అగ్రికల్చర్‌లో ఆధునీకరణ తీసుకుని వచ్చాం. ఎక్కడా విత్తనాలు గానీ, ఎరువులు గానీ ఏదీ కొరత లేకుండా చేశాం. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కు వెళ్లాం. వ్యవసాయంలో మొదటిసారి రూ.24,000 కోట్లు రుణ విముక్తి చేసిన ఏకైక ప్రభుత్వం ఈ ప్రభుత్వం. డబ్బులు లేవు, ఆరోజు కేంద్రం కూడా సహకరించలేదు. ఆర్‌బిఐ కూడా నిరాకరించింది. అయినా కూడా లెక్కపెట్టుకోలేదు. ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వాలనుకున్నాం. ముందుగా రూ.50,000 వన్ టైమ్ సెటిల్‌మెంటు కింద ఇచ్చాం. మిగిలింది ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ఇచ్చాం. 5 ఇన్‌స్టాల్‌మెంట్స్ పెట్టి 10 శాతం రేట్ ఆఫ్ ఇంటరెస్ట్‌తో ముందుకు పోయాం. హార్టీకల్చర్‌లో నేను చెప్పలేదు. అయినా రూ.385 కోట్లు రుణ విముక్తి చేసామని నేను మీకు తెలియచేస్తున్నాను. కౌలు రైతులకు రుణాలిస్తున్నాం. రూ.2327 కోట్లు చరిత్రలో మొట్ట మొదటిసారిగా కౌలు రైతులకు వ్యవసాయ రుణాలిప్పించడానికి శ్రీకారం చుట్టాం. మరొకపక్కన వ్యవసాయం నుంచి హార్టీకల్చర్‌కు మార్పులు తీసుకుని రావడం నిన్నే నేను ఒక టెక్నాలజీని దావోస్‌లో చూస్తే దానిని కూడా తెమ్మని చెప్పాను. నిన్నే డెమానిస్ట్రేట్ చేశాం. జీబా అనే ప్రొడక్ట్ వస్తే దీనిని ఎకరాకు 5 కేజీలు మిక్స్ చేయాలి. దీని ధర రూ.2500 ఉంది. అది మిక్స్ చేయగలిగితే వర్షం పడినప్పుడు ఆ వర్షం అంతా భూమిలోకి ఇంకిపోకుండా, evaporate కాకుండా నాలుగైదు నెలలు ఉండి చెట్టుకు ఎంత నీరు కావాలో అంత ఇచ్చే అవకాశముంది. యూనిఫామ్‌గా వాటర్ సప్లై చేసే పరిస్థితి వస్తున్నది. నేను నిన్న చూశాను. కొంత మంది రైతులతో కూడా మాట్లాడాను. దిగుబడి బాగా పెరిగింది. నీటి వినియోగం సమర్ధత బాగా పెరిగింది. రాబోయే సంవత్సరంలో అనంతపూర్, మిగిలిన జిల్లాల్లో రెండు లక్షల ఎకరాల్లో ఈ జీబా ప్రొడక్ట్ వాడి కరవును పూర్తిగా నివారించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని అనుకున్నాం. ఒక పైలట్ ప్రాజెక్టుగా టేకప్ చేస్తాం. ఇది విజయవంతమైతే ఇంకా పెద్దయెత్తున ముందుకు పోతాం. ఈరోజు రెయిన్‌గన్ తీసుకుని వచ్చాం. ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా ప్రతీ సంవత్సరం డ్రిప్ ఇరిగేషన్‌ను 5, 6 లక్షల ఎకరాలకు ఇచ్చాం. ఇంకా అందరూ ముందుకు వస్తే 10 లక్షల ఎకరాలకు ఇవ్వాలనుకుంటున్నాం. ఏవైతే కరవు జిల్లాలున్నాయో 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. మిగిలిన జిల్లాల్లో ఒక పద్ధతి ప్రకారం ముందుకు పోతున్నాం. అంతేకాకుండా స్ట్రాటజీ ప్రకారం అగ్రికల్చర్ నుంచి హార్టీకల్చర్‌కు వెళుతున్నాం. ఆ హార్టీకల్చర్ కింద ఇప్పటికి 41 లక్షల ఎకరాలున్నాయి. దీనిని కోటి ఎకరాలకు పెంచాలని రాష్ట్రంలో రెండు కోట్ల ఎకరాలకు నీళ్లివ్వాలని, అదే సమయంలో రెండు కోట్ల ఎకరాల్లో ఒక కోటి ఎకరాల్లో హార్టీకల్చర్ వేసి భారతదేశానికే కాదు, ప్రపంచానికే హార్టీకల్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ తయారు కావాలని ఒక పద్ధతి

ప్రకారం ముందుకు పోతున్నాం. దీని వలన ప్రజల్లో ఆహారపు అలవాట్లు మారాయి. అందుకనే ఈరోజు హార్టీకల్చర్‌కు ప్రాధాన్యతనివ్వడం జరిగింది. అనంతపూర్‌లో హార్టీకల్చర్ నుంచి 20 రకాల పంటలు వస్తున్నాయి. మంచి రేటు వస్తున్నది. అందుకనే హార్టీకల్చర్‌లో 18.62 శాతం గ్రోత్ వచ్చింది. కనీసం 25 నుంచి 30 శాతం గ్రోత్ రావాలని ఆదేశాలిచ్చాం. మరొకపక్క లైవ్‌స్టాక్ మీద ఎక్కువ కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాం. ఈ సంవత్సరం డెయిరీల ద్వారా రూ.75,000 కోట్ల G.V.A. వస్తున్నది. కుటుంబానికి నెలకు రూ.10,000 ఆదాయం రావాలని ఒక టార్గెట్ పెట్టుకున్నాం. దీనికి కూడా ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. దీంట్లో మనం 5వ స్థానంలో ఉన్నాం. ఫొడర్ సెక్యూరిటీ విషయానికొస్తే, sustainable development goals లో గానీ, కుటుంబ వికాసంలో గానీ ఫొడర్ సెక్యూరిటీకి ప్రాధాన్యతనిస్తున్నాం. Silage గానీ, concerted feed గానీ, మరొకపక్కన ఊరూరు పశుగ్రాస క్షేత్రాలను పెట్టి 50 శాతం సబ్సిడీతో పశువులకు కూడా పూర్తిగా దాణా ఇవ్వాలని కార్యక్రమం పెట్టుకున్నాం. 2017లో గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డు కూడా మనకు వచ్చింది. అంటే one of the best programme మనం తీసుకున్నాం. వంద శాతం నాకు నమ్మకం ఉంది. రాష్ట్రంలో పెద్దయెత్తున పేదవాళ్లకు డెయిరీల ద్వారా, పౌల్ట్రీల ద్వారా ఆదాయం వస్తుంది. Sheep rearing లో ఆదాయం ఎక్కువ వచ్చే అవకాశం ఉంది.

ఫిషరీస్‌కు సంబంధించి మన రాష్ట్రంలో ఆక్వాకల్చర్‌లో మనకు ఆదాయం బాగా వస్తున్నది. ఊహించని విధంగా సంవత్సరం, సంవత్సరం బాగా పెరుగుతున్నది. ఈరోజున G.V.A. రూ.44,000 కోట్లున్నది. డెయిరీ తరువాత, లైవ్‌స్టాక్ తరువాత ఎక్కువ GVA వచ్చే సెక్టార్ మత్స్య పరిశ్రమగా తయారైంది. దీనిపైన కూడా కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాం. సంవత్సరం, సంవత్సరం 30 నుంచి 40 శాతం గ్రోత్ పెరిగే పరిస్థితి వచ్చింది. ప్రపంచానికే ఆక్వాకల్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ తయారయ్యే పరిస్థితి ఉంది. అదే సమయంలో దీనిమీద ఎక్కడికక్కడ జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే దీనికి వ్యాధులు వస్తే చాలా ప్రమాదం వస్తుంది. పొల్యూషన్ పైన కూడా నియంత్రణ పెట్టుకోవాలి. దీనిని జాగ్రత్తగా nurture చేస్తూ ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరముంది. హరితాంధ్రప్రదేశ్ కోసం ముందుకు పోయాం. 6778 చదరపు కిలోమీటర్లు అటవీ విస్తీర్ణం దేశంలో ఉంటే అందులో 2141 చదరపు కిలోమీటర్లు మన రాష్ట్రంలో వచ్చిందంటే, అది హరితాంధ్రప్రదేశ్ కోసం ఈ ప్రభుత్వం చూపించే శ్రద్ధ.

నేను ముందే చెప్పాను. ప్రాజెక్టులన్నింటి మీద శ్రద్ధ పెట్టాం. ప్రాజెక్టుల దగ్గరనే బస చేసి అక్కడే నిద్ర పోయాం. చాలా శ్రద్ధ పెట్టాను. మొన్న 29 ప్రాజెక్టులు తీసుకున్నాం. ఒకవైపు పోలవరం పూర్తి చేయాలి, వంశధార, నాగావళి పూర్తి చేయాలి, ఇప్పటికే గోదావరి నీళ్లు కృష్ణాకు తీసుకుని వచ్చాం. గోదావరి నీళ్లు పెన్నాకు తీసుకుని వెళతాం. అల్టిమేట్‌గా వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణ, పెన్న 5

నదుల అనుసంధానం చేసి ఇప్పుడు చేసిన పవిత్ర సంగమానికి అదనంగా ఒక మహా సంగమాన్ని తయారు చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.

3.40pm

అప్పుడు శ్రీకాకుళం నుంచి నీళ్లు లేకపోతే ఇక్కడ గోదావరి నుంచి నీళ్లు శ్రీకాకుళానికి, ఎక్కడ నీళ్లు తక్కువ ఉంటే అక్కడకు వచ్చే అవకాశం ఉంటుంది. ఇది జయప్రదం కావాలంటే ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలి. 50 ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం. ఇప్పటికే 29 ప్రాజెక్టులను జూన్ లోపల పూర్తి చేయాలని ఒక టార్గెట్‌గా పెట్టుకున్నాం. పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయ్యింది. శారదా రివర్ పైన ఆనకట్ట నిర్మాణం పూర్తయ్యింది. వెస్ట్ గోదావరి జిల్లాలోని పోగొండ రివర్ పూర్తయ్యింది. వెస్ట్ గోదావరి జిల్లాలోని ఎర్రకాలువ పూర్తయ్యింది. కందలేరు లెఫ్ట్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయ్యింది. గండికోట సిబిఆర్, ముచ్చుమర్రి లిఫ్ ఇరిగేషన్, సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్, కర్నూల్ ఇవన్నీ మొన్ననే జాతికి అంకితం చేశాము. ఇవన్నీ పూర్తి చేశాము. ఇవి కాకుండా గోరుకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కర్నూలు, అవుకు టన్నెల్ కర్నూలు, పులికనుమ లిఫ్ట్ ఇరిగేషన్ కర్నూలు, ఇవన్నీ కూడా ఇనాగ్యురేషన్ కోసం రెడీగా ఉన్నాయి. తొందరలోనే ఇనాగ్యురేషన్ చేస్తాము. పెద్దపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ కృష్ణా రివర్ మీద, చిన్నసానా లిఫ్ట్ ఇరిగేషన్ వివిఎల్ఎంసి మీద, ఇవి కూడా రెడీ అయిపోయాయి. ఇవి కూడా తొందరలోనే పూర్తి చేస్తున్నాం. ఇవి కాకుండా, వంశధార ఫేజ్-2, స్టేజ్-2, ఇది మార్చి ఏప్రిల్ లోపల పూర్తి చేస్తున్నాం. వంశధార-నాగావళి ఇంటర్ లింకింగ్ పూర్తవుతుంది. పులిచింతల ఇనాగ్యురేషన్‌కి రెడీగా ఉంది. కొండవీటి వాగు ఏప్రెల్‌కి రెడీగా ఉంది. అదే మాదిరిగా గుండ్లకమ్మ రిజర్వాయర్ రెడీగా ఉంది. కొలిసిపాడు లిఫ్ట్ ఇరిగేషన్ రెడీగా ఉంది. అడవిపల్లి రిజర్వాయర్ వచ్చే నెల ఇనాగ్యురేట్ చేస్తున్నాం. నెల్లూరు బ్యారేజ్, సంగం బ్యారేజ్ రెండూ కూడా జూన్‌లోపల పూర్తి చేస్తాం. కుప్పం బ్రాంచ్ కెనాల్ అండర్ ఎస్ఎస్ఎస్ హంద్రీనీవా ఏప్రెల్ మే లోపల పూర్తి చేస్తాం. అదే మాదిరిగా స్టేట్ హైవేస్-31 రోడ్ ఇన్ గండికోట దగ్గర రెడీ అవుతుంది. వచ్చే నెలకు అయిపోతుంది. గండికోట రిజర్వాయర్ next phase నీళ్లు పెట్టడానికి దీనిని కూడా రెడీ చేస్తున్నాం. మారాల రిజర్వాయర్ almost all ready అయిపోయింది. చెర్లోపల్లి రిజర్వాయర్ రెడీ అయ్యింది. గొల్లపల్లికి అవతల మడకసిర బ్రాంచ్ కెనాల్ రెడీ అవుతుంది. Next April, May లోపల ఇది కూడా ఇనాగ్యురేట్ చేస్తాం. పులుకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కూడా రెడీ అవుతుంది. ఇవన్నీ కూడా 29 ప్రాజెక్టులు జూన్ లోపల పూర్తి చేసే బాధ్యత, జాతికి అంకితం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటాం.

ఇవి కాకుండా, మహేంద్రతనయ టార్గెట్ పెట్టాము. రూ.466 కోట్లు ఖర్చు కావాలి. రూ.120 కోట్లను ఖర్చు పెట్టారు. దీనిని కూడా next priority Project క్రింద పెట్టారు. తారకరామతీర్థ సాగరం, ఇది విజయనగరం జిల్లాలో ఉంది. దీనికి కూడా టార్గెట్ పెట్టాము. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఫేజ్-1, అదే మాదిరిగా హీరామండలం రిజర్వాయర్, అక్కడ నుంచి ఇచ్ఛాపురం హైలెవెల్ కెనాల్‌కి తీసుకుపోవడానికి దీనిని ప్రాధాన్యతా క్రమంలో పెట్టాము. గోదావరి-పెన్నా లింక్ ఫేజ్-1, మొత్తం గోదావరి నీళ్లు ఈరోజు 200 టిఎంసిల నీళ్లను మనం లిఫ్ట్ చేసే అవకాశం ఉంది. పురుషోత్తపట్నం ద్వారా ఒక 40 టిఎంసి, చింతలపూడి ద్వారా ఒక 60 టిఎంసి, ఆ విధంగా ఒక వంద టిఎంసి, ఏదైతే ఇక్కడ ఉండే పట్టిసీమ ద్వారా మొత్తం 200 టిఎంసి వస్తాయి. ఈ నీళ్లు తీసుకొని ఫేజ్-1లో మనం రైట్ మెయిన్ కెనాల్ దగ్గరకు తీసుకుపోయి, అక్కడ నుండి పెన్నా వరకు తీసుకెళతాం. రైట్ మెయిన్ కెనాల్ నీళ్లు తాత్కాలికంగా డ్రింకింగ్ వాటర్‌కి ఇచ్చేందుకు అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టును ప్రాధాన్యతా క్రమంలో పెట్టి పూర్తి చేస్తాం. ఇది కాకుండా చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఇంకొక ప్రక్కన వైకుంఠపురం ఇక్కడ కృష్ణాలో ఒన్‌మోర్ బ్యారేజీ వస్తుంది. వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్-1, టెన్నెల్-2 ఎట్టి పరిస్థితుల్లో ఈ సంవత్సరం చివరి నాటికి టన్నెల్-1 పూర్తవుతుంది. వచ్చే సంవత్సరం మార్చి లోపల ఎట్టి పరిస్థితుల్లో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ ప్రాజెక్టుకు నేనే పౌండేషన్ వేశాను మళ్లా నేనే దీనిని పూర్తి చేస్తున్నాను. అవి కూడా పూర్తి చేస్తాం. సోమశిల, స్వర్ణముఖి లింక్ కెనాల్ అప్ టు తిరుపతి. ఇది కాకుండా దీని పైన ఆల్తూర్‌పాడులో ఒక రిజర్వాయర్, అక్కడి నుంచి లిఫ్ట్ ఇరిగేషన్, అక్కడ నుంచి మల్లెమడుగు, బాలాజీ, వేణుగోపాల సాగర్ ఈ మూడు కూడా పూర్తి చేస్తాం. ఇంకొక ప్రక్కన గాలేరు-నగరి అప్ టు కడప, కోడూరు వరకు తీసుకొస్తాం. ఇది కాకుండా హంద్రీ-నీవా వైడెనింగ్ పనులను పూర్తి చేస్తాం. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి బిటిపి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. పేరూర్ కూడా ప్రాధాన్యత క్రమంలో పెట్టాం. దానిని కూడా పూర్తి చేస్తాం. అదే మాదిరిగా ఇంకొక ప్రక్కన వెస్టర్న్ తాలుకాస్ ఆఫ్ కర్నూలులో హంద్రీ-నీవా పైన ఒక లిఫ్ట్ ఇరిగేషన్‌ని పెట్టి ఆ చెరువులన్నింటికీ నీళ్లు ఇచ్చే బాధ్యతను తీసుకుంటాం. ఇంకొక ప్రక్క కర్నూల్లో వేదవతి ఒకటి పూర్తి చేయాలి. దానిని కూడా పూర్తి చేస్తాం. అదే మాదిరిగా వాటర్ సప్లై టు మూలపల్లి ఒక అయిదారు ట్యాంకులు ఉన్నాయి. అవి కూడా పూర్తి చేస్తాం. ఇది కాకుండా గుండ్రేవులకు కూడా ఇంటర్ స్టేట్ ప్రాబ్లం ఉంది. వారితో కూడా మాట్లాడి అది కూడా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని నేను మీకు తెలియజేస్తున్నాను.

ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కరువు అనే మాట లేకుండా చేయడానికి ఈ ప్రభుత్వం దృఢ సంకల్పంతో పని చేస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో దీనిని సాధించడానికి మీ అందరి సహకారం అవసరం. అదే సమయంలో నేను ఈరోజు ముందే చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వలేదనో, లేకపోతే పనులు కాలేదనో మనం పనులను నిలిపే పరిస్థితిలో లేము. అక్కడ మన హక్కు, మనం ఇంకా వెనుకబడి ఉన్నాం. మనం తెచ్చుకోవాలి. అది జరగాలి. అదే సమయంలో పేదవాళ్లు కష్టపడకుండా అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. అందుకనే ఇక్కడ మీరు చూస్తే, ఒక ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ క్రింద ఈరోజు పిడిఎస్ ఇస్తున్నాం. ప్రతి ఒక్కరికీ అయిదు కేజీల బియ్యం ఇస్తున్నాం. కోటీ 40 లక్షల కుటుంబాలకు మనం రైస్ ఇచ్చే పరిస్థితిలో ఉన్నాం. కొత్తగా కేంద్ర ప్రభుత్వం చక్కెర ఇవ్వకపోతే, అర్థ కిలో చెక్కెర మన డబ్బులతో ఇవ్వాలని నిర్ణయించాం.

అదేమాదిరిగా పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ఈరోజు కందిపప్పు మరికొన్ని పప్పు ధాన్యాలను ఒక కేజీ చొప్పున ఇవ్వాలని నిర్ణయించాం. అదే మాదిరిగా, సంక్రాంతి కానుక గానీ, రంజాన్ తోఫా గానీ, క్రిస్‌మస్ గిఫ్ట్ గానీ ఇలాంటివన్నీ కూడా ఇచ్చుకుంటూ ముందుకు పోయాము. ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దఎత్తున ఇవ్వలేదు. తొందర్లోనే మళ్లీ అన్ని మునిసిపాలిటీల్లో, ఒక 200 ప్లేసుల్లో అన్నా క్యాంటీన్లను పెట్టి దేశంలో ఉండే అన్ని క్యాంటీన్లకంటే మెరుగైన క్యాంటీన్ల ద్వారా పేదవాళ్లకు భోజన సౌకర్యాలను కల్పించే ఏర్పాట్లు చేస్తున్నాం.

అదే మాదిరిగా రెండో కార్యక్రమాన్ని చూస్తే, ఎక్కడా చేయని విధంగా బీమా స్కీమ్‌ని తీసుకొచ్చాం. ఎవరైనా సరే యాక్సిడెంట్లో చనిపోతే రూ.5 లక్షలు ఇస్తున్నాం. ఎవరైనా 50 సంవత్సరాల లోపు ఉండి సహజ మరణానికి గురైతే వారి కుటుంబానికి రూ.2 లక్షలు ఇస్తున్నాం. చనిపోయిన పది రోజుల లోపల, రిపోర్టు వచ్చిన తర్వాత పది రోజుల లోపలే, పెద్ద కర్మ చేసే లోపలే రెండు లక్షల రూపాయలను వారి ఇంటికి తీసుకెళ్లి డ్వాక్రా సంఘాల ద్వారా ఇచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. చనిపోయిన తర్వాత ఒక రోజులోనే ఎంట్రస్ట్ చేస్తున్నాం. రెండ్రోజుల్లోనే పోస్ట్‌మార్టమ్ విధానాన్ని పూర్తి చేస్తున్నాం. వెంటనే ఇన్సూరెన్స్ కంపెనీలకు పంపిస్తున్నాం. 15 రోజుల లోపలే రూ.5 లక్షలను తీసుకొచ్చి ఇస్తున్నాం. అదేమాదిరిగా ఎక్కడికక్కడ ఏ మాత్రం ఇబ్బంది లేకుండా ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేయడం కోసం ముందుకు పోతున్నాం. మూడోది, పేదవాళ్లకు పింఛన్లు, ఎన్‌టిఆర్ బరోసా, నా మీద అచెంచలమైన నమ్మకాన్ని పెట్టుకున్నారు. నేను ఆ రోజు చెప్పాను. ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఒక పెద్ద కొడుకుగా ఉంటానని చెప్పి ఆ మాటను నిలబెట్టుకోవడానికి భారతదేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా 50 లక్షల కుటుంబాలకు ఈరోజు పింఛన్లను ఇస్తున్నాం. అది

కూడా మొన్న నాలుగైదు తారీకుల్లో ఆర్‌టిజిలో చూస్తే 75 పర్సెంట్ పింఛన్లను అప్పటికే డ్రా చేశారు. అంటే నాలుగు రోజుల్లో 75 పర్సెంట్ మంది తీసుకున్నారంటే ఏ విధంగా ప్రభుత్వం ఇస్తున్నామో ఇదొక ఉదాహరణ అని నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

3.50 p.m.

అదే మాదిరిగా ఈరోజు మీరు ఇంకో ప్రక్క చూస్తే, ఈరోజు కొత్తగా ఒక స్కీమ్ తీసుకువచ్చాం. ఈ స్కీమ్ ప్రకారం పేదలకు పెళ్లి కానుక. ఎందుకంటే, చాలా మంది సంపాదించుకున్న డబ్బు అంతా ఆడపిల్లల పెళ్లికి ఖర్చుచేసి చాలా బాధ పడుతున్నారు. అందుకనే ఈరోజున ప్రభుత్వం అందు నిమిత్తం ఆలోచించి పెద్దయెత్తున పెళ్లి కానుక క్రింద ఎస్టీ, మైనారిటీలకు రూ.50 వేలు, అదే మాదిరిగా ఎస్సీలకు రూ.40 వేలు, బి.సి.లకు రూ. 35 వేలు ప్రకారం ఇవ్వడం జరుగుతోంది. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ విధంగా ఇవ్వలేదు. మొదటి సారిగా పెద్దయెత్తున నిరుపేద కుటుంబాలకు పెళ్లి కానుక క్రింద మొత్తాన్ని ప్రభుత్వం అందిస్తోంది.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

మ్యారేజ్ ఫిక్స్ అయినట్టుగా పేదలు సంబంధిత అధికారికి సమాచారం ఇవ్వగానే మొదట 20% వరకు పెళ్లి ఖర్చుల క్రింద మొత్తాన్ని ఇవ్వడం జరుగుతుంది. మిగతా 80% మొత్తం పెళ్లి పీటల మీద వాళ్ల ఫోన్ నంబర్ ఇస్తే అక్కడకు వెళ్లి నేరుగా డబ్బులు డ్రా చేసి వాళ్ల అకౌంట్లో వేసి, వాళ్లకు చూపించి పెళ్లి కానుక అంటే నిజమైన పెళ్లి కానుగా ఇచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తున్నామని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా మీరు ఇంకో ప్రక్క చూస్తే ఈరోజు రాష్ట్రంలో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు నెల నెల ఇస్తున్నాం. దానికంటే ముందుగా ఎస్సీ, ఎస్టీ ఫ్యామిలీస్ అందరికీ 75 యూనిట్ల కరెంటును ఉచితంగా ప్రభుత్వం ఇస్తోంది. అంటే నిరుపేదలు 75 యూనిట్ల కరెంటు గృహ వినియోగానికి వాడితే ఒక్క పైసా ఖర్చు పెట్టే పనిలేకుండా ప్రభుత్వమే పూర్తిగా ఆ బిల్లు పే చేసే పరిస్థితికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అది కూడా పేద ప్రజానీకం ముందుకు తీసుకువస్తున్నాం. స్కాలర్‌షిప్పులు విద్యార్థులకు సకాలంలో ప్రభుత్వం ఇస్తోంది. ఇంకోప్రక్క జ్ఞాన భూమి కార్యక్రమం పేరిట ఎవరూ ఎక్కడకు పోయే పనిలేకుండా స్కాలర్‌షిప్పులు రియల్ టైమ్‌లో వాళ్ల అకౌంట్ కే వేసే పనిని చేస్తున్నాం. అదే విధంగా విదేశీ విద్యాదరణ క్రింద పెద్దయెత్తున ప్రభుత్వం రూ.10.00 లక్షలు ఇస్తోంది. అవసరమైతే ఆ మొత్తాన్ని ప్రభుత్వం పెంచి పిల్లలు బాగా చదువుకుని ప్రయోజకులు కావాలనుకుంటే వాళ్లు నచ్చిన యూనివర్శిటీలో వాళ్ల మెరిట్ ప్రకారం ఉన్నత చదువులు చదువుకునే ఏర్పాటును ప్రభుత్వం చేస్తుంది. ఇది one of the best programme. తద్వారా ఒకరిని చూసి పది మందికి inspiration వస్తుంది. ఆ కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేస్తోందని కూడా నేను మీకు

తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా ఈరోజున మీరు ఈ ప్రొగ్రామ్స్‌ను చూసినప్పుడు ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ అదే మాదిరిగా కాపు ఇంకో ప్రక్క ఈరోజు బ్రాహ్మిణ్, వీళ్లే కాకుండా ఎవరైతే సమాజంలో వెనుకబడి ఆర్థికంగా దెబ్బతిన్నారో వాళ్ల అభ్యున్నతి కోసం ప్రభుత్వం వివిధ ప్రొగ్రామ్స్‌ను తీసుకుని ముందుకు పోతోంది. నా ఆలోచన ఒకటే. పేదరికం ఎక్కడ ఉన్నా ఆ సమస్యను పరిష్కారం చేయవల్సిన బాధ్యత మన పైన ఉంది. అందుకనే దాని ప్రకారం ఈ రోజు పెద్దయెత్తున కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఈరోజు మీరు చూస్తే land purchase scheme ను కూడా ప్రభుత్వం మళ్లీ ఎస్సీ కార్పొరేషన్‌లో introduce చేశాం. ఆధరణ కార్యక్రమాన్ని బి.సి. వర్గాలకు తీసుకువచ్చాం. మైనారిటీలకు పెద్దయెత్తున ఆర్థిక సహాయం చేస్తున్నాం. ఇంకోవైపున Disabled Welfare క్రింద ఇచ్చే మొత్తాన్ని ప్రభుత్వం పెంచింది. రాష్ట్రంలో ప్రతి ఒక్క నిరుపేదకు ఉపాధి కల్పించడం కూడా ప్రభుత్వం ద్వారా జరుగుతోంది. Self Help Groups నందు సభ్యులుగా ఉన్న ఒక్కో మహిళకు రూ.10 వేల చొప్పున ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. ఎక్కడ ఇవ్వని విధంగా ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున ప్రభుత్వం ఇస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా Self Help Groups మొత్తం రూ.6,993.00 కోట్లు ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చింది. అలాగే వడ్డీ లేని రుణాలు ఇచ్చే కార్యక్రమం క్రింద వడ్డీ మాఫీ కోసం రూ. 2,514.00 కోట్లు ఇచ్చాం. ఇప్పుడు మరో రూ.2,000.00 కోట్లు మరో ఇన్‌స్టాల్‌మెంట్ క్రింద ఇస్తున్నాం. మరో ఇన్‌స్టాల్‌మెంట్ కూడా సత్వరమే ఇస్తాం. వడ్డీ లేని రుణాల మొత్తం రూ. 13,500.00 కోట్లు ఇవ్వగల్గుతున్నామంటే భారత దేశంలో ఇచ్చే రుణంలో 1/3 వ వంతు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తోందంటే అదే మా కమిట్‌మెంట్ అని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా నిన్నే మీరు చూశారు. ఈరోజున ప్రభుత్వం అమలుచేస్తోన్న కార్యక్రమం క్రింద "అమ్మ అమృత హస్తం గానీ, గిరి గోరు ముద్దలు గానీ" అలాంటి కార్యక్రమాలను తీసుకుని ఎక్కువ ప్రాధాన్యతను కల్పించాం. ఒక్క ప్రక్క ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తూ, ఎక్కువ ప్రాధాన్యతను ఆరోగ్యం కోసం ఇచ్చాం. ఒకటి రెండు కాదు, ఆరోగ్యం క్రింద 14 వరకు Service Providers ను పెట్టాం. One of the best system తీసుకురావాలని ఆలోచిస్తున్నాం. ఇంతకు మునుపే నేను విన్నాను. దేశంలోని మూడు రాష్ట్రాల్లో ఒక రాష్ట్రంగా 24X7 పెట్టుకుని పవర్ ఇచ్చారని చెప్పారు. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం కూడా మనం అనుకున్న ప్రొగ్రామ్స్ ఏమైనా ఉంటే, వాళ్ల సహకారం కూడా తీసుకుంటాం. ఏ ప్రభుత్వం తీసుకోనప్పుడు pro active role మనం తీసుకుంటున్నాం. ఆరోజున హుద్ హుద్ తరువాత ఎనర్జీ సేవింగ్ కోసం మొత్తం స్ట్రీట్ అన్ని ఎల్.ఇ.డి. బల్బుల ఏర్పాటు చేయాలని సంకల్పించడం జరిగింది. ఆ విధానం ప్రస్తుతం దేశానికే ఆదర్శమైంది. ఎల్.ఇ.డి. బల్బులను దేశం అంతా మారిస్తే రూ.40 వేల కోట్లు ఎనర్జీ సేవింగ్ అయ్యే పరిస్థితి వస్తోంది. అది ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు దూరదృష్టితో ఆలోచిస్తూ ముందుకుపోతోంది. అదే సమయంలో 24X7 మనం తేగలిగాం. ఈరోజు గర్వంగా చెబుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఇంటికి కరెంటు ఇస్తున్నాం. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రతి ఇంటికి వంట గ్యాస్ ఇచ్చే ఏకైక ప్రభుత్వం ఈ ప్రభుత్వమే అనే విషయాన్ని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఈరోజో, రేపో అన్ని ఇండ్లకు టాయ్‌లెట్స్‌ను కూడా కట్టించి ప్రభుత్వం ఇస్తోంది. అదే విధంగా ప్రతి ఒక్క ఇంటికి టాయ్‌లెట్ వసతి కల్పించి, మరుగుదొడ్డిని నిర్మించి O.D.F. 100% చేయడం కోసం మనం ముందుకుపోతున్నాం. అదే సమయంలో ఆరోగ్యం కోసం ఒకటి, రెండు కాదు చాలా initiatives తీసుకున్నాం. ఇక్కడే మినిస్టర్ గారు కూడా ఉన్నారు. నిన్ననే మోటార్ బైక్ ద్వారా ఎవరైతే గిరిజనులు రిమోట్ ఏరియా నుంచి వైద్యం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి రావాలంటే, ఆ మోటార్ బైక్‌నే అంబులెన్స్‌గా క్రియేట్ చేసి అక్కడి నుంచి మైన్ రోడ్ వరకు వస్తేనే అంబులెన్స్ కనెక్టివిటీ పెట్టాం. ఇదొక వినూత్నమైన కార్యక్రమం. ఇంకో ప్రక్క 21 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఉంటే, వాటిల్లో infant క్రింద ఎవరైతే చిన్న పిల్లలున్నారో ఆ పిల్లలకు Intensive Care కూడా పెట్టి ఎస్.ఆర్.ఐ. హాస్పిటల్‌కు ఇచ్చి డైరెక్టుగా ఇక్కడి నుంచి మానిటర్ చేసుకుంటూ స్పెషాలిటీస్ గానీ, స్పెషలిస్టుల వంటి వాటిని అందుబాటులోకి తెచ్చే ఏర్పాటు చేయడం జరిగింది. అంటే, ఈరోజు వినూత్నమైన కార్యక్రమాలను అమలుచేస్తూ ప్రభుత్వం ముందుకుపోతోంది. State Health Bulletin నెల వారీగా అనౌన్స్ చేస్తున్నాం. జిల్లా బులిటిన్ ఇస్తున్నాం. విలేజి బులిటిన్‌వారీగా వెళ్తున్నాం. హెల్త్ విషయంలో దేశంలో ఎక్కడా చేయనటువంటి విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగితే మన రాష్ట్రం యావత్తు భారత దేశానికే ఒక మోడల్‌గా తయారు అవుతుంది. అలాంటి కార్యక్రమాల్లో హెల్త్‌లో ముందుకు పోతున్నామని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా పౌష్టికాహారంలో ముందుకుపోతున్నాం. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ఈ ప్రభుత్వం ముందు ఉంటుంది. ఎక్కడ సమస్య ఉంటే ఆ సమస్యను పరిష్కారం చేయడానికి వినూత్నమైన ఆలోచనలతో ప్రభుత్వం ముందుకు పోతోంది. ఇంకో ప్రక్క ఎడ్యుకేషన్ పైన ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ పెట్టింది. ఈరోజు virtual class rooms ఏర్పాటు చేశాం. రూ. 4 వేల కోట్లు ఖర్చుచేసి అన్ని విద్యా సంస్థల్లో ఫర్నీచర్ ఏర్పాటుచేస్తూ ముందుకుపోతున్నాం. 2019-20 సంవత్సరానికి 100% literacy సాధించే దిశగా ప్రభుత్వం ముందుకుపోవాలని, ఆంధ్రప్రదేశ్ ఒక Knowledge State గా తయారు కావాలి, ఒక Education Hub గా ఉండాలనే ఉద్దేశంతో పెద్దయెత్తున కార్యక్రమాలను తీసుకున్నాం. అట్లాగే Higher Education లో కూడా ముందుకుపోతున్నాం. Private Universities Bill తీసుకువచ్చాం. Best Universities in the Country ఇక్కడకు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నాం. అదే మాదిరి విశాఖపట్టణం, తిరుపతి, అమరావతి కేంద్రంగా విద్యకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి పెద్దయెత్తున ముందుకుపోయే పరిస్థితికి వచ్చాం. ఈరోజున గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయల కల్పనకు సంబంధించి మీరు చూసినట్లైతే ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా 83 గ్రామ పంచాయతీలు అంత్యోదయ క్రిందకు వస్తే అందులో 33 పంచాయతీలు మనవే వచ్చాయంటే అది ఈ ప్రభుత్వం చూపించిన చొరవ. పెద్దయెత్తున గ్రామాల్లో సిమెంట్ రోడ్లను వేస్తున్నాం. దగ్గర దగ్గర 18 వేల కిలోమీటర్లు సిమెంట్ రోడ్లను మూడున్నర, నాలుగు సంవత్సరాల కాలంలో వేయగలిగామంటే, రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లో రాష్ట్ర వ్యాప్తంగా

100% గ్రామాల్లో సిమెంట్ రోడ్లు ఉంటాయి, అదే విధంగా 100% గ్రామాల్లో స్ట్రీట్ లైట్స్‌ను ఏర్పాటుచేయడం జరుగుతుంది. అవి కూడా సెన్సార్ బేస్డ్ ఉండేట్టుగా చూస్తాం. ఇంకో ప్రక్క గ్రామాల్లో డ్రైనేజి వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నాం. ఇంకో ప్రక్కన త్రాగునీరు కూడా ప్రతి ఒక్క ఇంటికి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. అది కూడా క్వాలిటీ వాటర్‌ను ప్రొవైడ్ చేయాలని, సెన్సార్స్ పెట్టి క్వాలిటీని maintain చేయాలని అందు నిమిత్తం కూడా ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని పెట్టుకున్నామని నేను మీకు తెలియజేస్తున్నాను. అన్ని పంచాయతీల్లో కూడా Ten Stars పెట్టుకున్నాం. Ten Stars ద్వారా మానిటర్ చేస్తున్నాం. ఎక్కడికక్కడ గ్రామాల్లో one of the best infrastructure create చేయడానికి మన ప్రభుత్వం ముందుకుపోతోంది. ఇది కాకుండా మీరు ఒకసారి చూస్తే ఇండ్లు. ఇంకా చాలా మంది నిరుపేదలకు ఇండ్లు లేవు. ఇండ్లు లేవని చాలా పిటీషన్లు ప్రభుత్వానికి వస్తున్నాయి. ఇంటి స్థలాలు, ఇండ్లు గురించే ఎక్కువగా అర్జీలు ప్రభుత్వానికి వస్తున్నాయి. ఈ సంవత్సరం ప్రభుత్వం war putting లో ఎవరికైతే ఇంటి స్థలం లేదో, ఇంటి స్థలం లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ప్రభుత్వం ద్వారా ఇవ్వాలని మేం ఆలోచిస్తున్నాం. నూటికి నూరు శాతం ప్రతి ఒక్కరికి ఇంటి జాగ ఇప్పించే ఏర్పాటు చేస్తాం.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

అదే సమయంలో ఎక్కడైతే ఇప్పటికే గవర్నమెంట్ భూముల్లో ఎవరైనా ఇండ్లు కట్టుకుని ఉంటే objectionable లేని ఇండ్లను regularize చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. అన్నింటికి కూడా పట్టాలు ఇప్పిస్తాం. ఇంకో ప్రక్కన ప్రభుత్వం నిరుపేదలకు 19 లక్షల ఇండ్లను మంజూరుచేయడం జరిగింది. అందు నిమిత్తం రూ. 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. అందులో కూడా ప్రభుత్వం ఒక time bound programme ను పెట్టుకుంది. సంవత్సరానికి రెండు, మూడు సార్లు నూతనంగా నిర్మించిన ఇండ్ల గృహ ప్రవేశాలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఇందులో బి.ఎల్.సి. అయితే 1 కోటి 34 లక్షలున్నాయి. ఇంకో ప్రక్కన ఈ నెల జూన్ మాసంలో 2 లక్షల 50 వేలు, జనవరి మాసంలో మళ్లీ 5 లక్షల 10 వేలు, అదే విధంగా ఎప్పటికప్పుడు ప్రస్తుతానికి రెడీగా రెండున్నర గానీ, మూడు లక్షల ఇండ్లు ఉన్నాయి. వాటికి సంబంధించిన గృహ ప్రవేశాలను ప్రభుత్వం చేస్తోంది. shearwall technology గురించి ఇప్పుడే సభ్యులు చెప్పినారు. ఆ విధంగా one of the best technology ని తీసుకువచ్చాం. Urban Housing విషయంలో మీరు చూస్తే, మామూలు అపార్ట్‌మెంట్స్ కంటే best quality తో పేదవాళ్లకు ఇండ్లు కట్టించే పరిస్థితికి వస్తున్నాం. ఇంకా 19 లక్షల ఇండ్లు రాబోయే సాధారణ ఎన్నికలకంటే ముందే కంప్లీట్ చేయాలని, ఆ తరువాత మిగిలిన వాళ్లందరికి కూడా పూర్తిగా ఇండ్లు కట్టించి ఈ రాష్ట్రంలో ఇళ్లు లేదనకుండా ప్రతి ఒక్కరికీ గృహ వసతి కల్పించడమే గాకుండా ఒక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇంకో ప్రక్కన స్వచ్ఛాంధ్రప్రదేశ్ అనేది మనందరికీ ఆత్మ గౌరవం లాంటిది. అందుకనే మీరు ఈరోజు చూస్తే 92% టాయ్‌లెట్స్ కవర్ అయింది. O.D.F. కవర్ అయింది. ఈ మాసాంతానికి గానీ, పది రోజులలోపలే 100% rural and urban O.D.F. declare చేస్తాం. ఇది ఒక satisfaction.

4.00 PM

అధ్యక్షా, ఇంకొకపక్క స్వచ్ఛాంధ్రప్రదేశ్, ఇది మనందరికీ ఆత్మగౌరవం, అందుకనే మీరు చూస్తే, ఈరోజుకి ఒ.డి.ఎఫ్. క్రింద 92 శాతం టాయిలెట్లు కవరైంది. 10 రోజులలోగా 100 శాతం రూరల్, అర్బన్ ఒ.డి.ఎఫ్. ప్రకటిస్తాము. ఇది ఒక సంతృప్తి. 36 శాతం నుంచి 100 శాతం ఒ.డి.ఎఫ్. చేరుకోగలిగామంటే, అది ఈ ప్రభుత్వం చూపించే చొరవని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చేదాని కంటే మనం ఎక్కువగా ఇస్తున్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూ. 12 వేలు సీలింగ్ పెడితే, నేను ఆ మొత్తాన్ని రూ. 15 వేలకు పెంచాను. ఒక స్టాండర్డ్ ఉండాలనే ఉద్దేశంతో, అవి ఉపయోగించుకునే పరిస్థితిలో ఉండాలనే ఉద్దేశంతో రూ. 3 వేలు పెంచి రూ. 15 వేలు ఇస్తూ ముందుకు పోతున్నాము. మరొకపక్క ఒ.డి.ఎఫ్. ప్లస్‌కు కూడా వెళ్లవలసిన అవసరముంది. పది ప్రాజెక్టులు రాష్ట్రంలో చెత్త నుంచి విద్యుత్‌ను జనరేట్ చేయడం, మరొకపక్క కాంపోస్ట్ ఎరువులు తయారుచేయడం కోసం ముందుకు పోవడం, పేడ వంటివి ఊబరైజేషన్ ద్వారా కలెక్ట్ చేసి మళ్లీ పొలాలకు పంపించడం మొదలైనవన్నీ చేస్తున్నాము.

అధ్యక్షా, నేడు మన రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కొరత లేదు. సోలార్ మరియు విండ్ పవర్‌కు ఎక్కువగా ప్రాధాన్యతనిస్తున్నాము. అదే మాదిరిగా, స్మార్ట్‌గ్రిడ్లు కూడా తయారుచేస్తున్నాము. మనవద్ద 9.8 శాతం ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ ఉన్నాయి. దీనిని ఇంకా తగ్గించాలని అనుకుంటున్నాము. నేడు భూగర్భజలాలు పెరిగాయి. దానివల్ల విద్యుత్ వాడకం తగ్గింది. దానివల్ల రూ. 500 కోట్లు రాష్ట్రప్రభుత్వానికి ఆదా వచ్చే పరిస్థితి వచ్చింది. భవిష్యత్తులో ఇంకా పెద్దఎత్తున ముందుకు పోతున్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్క్ మన వద్ద ఉంది. మరొకపక్క 160 మెగావాట్లకు స్టోరేజి కెపాసిటీ క్రియేట్ చేస్తున్నాము. విండ్ ఎనర్జీ మరియు సోలార్ ఎనర్జీతో దీనిని కూడా పూర్తిచేస్తామని నేను మీకు తెలియజేస్తున్నాను. ఒక్క అమరావతి మాత్రమే కాదు, విశాఖపట్నం, తిరుపతి, జిల్లా ప్రధానకేంద్రాలు, అన్ని మునిసిపాలిటీలు, ఒకటి లేదా రెండు కాదు, అన్ని మునిసిపాలిటీలలో ఇప్పటికే సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పర్‌ఫెక్ట్‌గా వచ్చింది. రహదారుల వ్యవస్థను మెరుగుపరుస్తున్నాము. త్రాగునీటిని కూడా పెద్దఎత్తున సమకూర్చడానికి ముందుకు పోతున్నాము. రూ. 10742 కోట్లు కేటాయించి ఒక లెవల్ ఆఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను క్రియేట్ చేయడానికి ఈ మధ్యనే

క్లియర్ చేశాము. అవన్నీ వస్తే అన్ని మునిసిపాలిటీలలో బెస్ట్ స్టాండర్డ్స్ వస్తాయి. ఆ విధంగా రావడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని నేను మీద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాజధాని విషయంలో one of the best Capital నిర్మించుకోవాలని, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం, తెలుగువారు గర్వంగా భావించడానికి సంకేతమిది, కష్టాలు తాత్కాలికంగా ఉంటాయి. దేశంలో నెం.1 రాజధాని ఏదంటే, దానికి కేరాఫ్ అడ్రస్‌గా అమరావతి ఉండవలసిన అవసరముంది.

(సభలో హర్షధ్వానాలు)

అందుకే, పచ్చదనం ఉండాలని, నీరు ఉండాలని బ్లూ, గ్రీన్ సిటీగా పెట్టాము. సి.ఓ.టి. న్యూట్రల్ అని చెబుతున్నాము. అన్నీ ఎలక్ట్రికల్ వెహికల్స్‌ను పెట్టాలనుకుంటున్నాము. అడ్మినిస్ట్రేటివ్ క్యాపిటల్ త్వరలోనే వస్తుంది. అన్ని డిజైన్లు సిద్ధంగా ఉన్నాయి. 100 ఎకరాల్లో మన అసెంబ్లీ చూస్తే, 100 ఎకరాల్లో బెస్ట్ ఐకానిక్ బిల్డింగ్ అవుతుంది. దేశంలో ప్రతి ఒక్కరూ మన అసెంబ్లీ భవనాన్ని చూడడానికి రావాలి. మంచి హైకోర్టు కూడా వస్తుంది. ఎవరైనా అమరావతిలో నివసిస్తే, వారికి 20 సంవత్సరాలు అదనంగా లైఫ్ స్పాన్ పెరుగుతుంది. ఎందుకంటే, ఇక్కడ ఆక్సిజన్ పుష్కలంగా ఉంటుంది. ఆక్సిజన్ ఎక్కడ పుష్కలంగా ఉంటే అక్కడ నివసించేవారికి ఆటోమేటిక్‌గా లైఫ్ స్పాన్ కూడా పెరుగుతుంది. అటువంటి బ్రహ్మాండమైన రాజధాని నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్నాము. ఇది మనందరికీ గర్వకారణం కావలసిన అవసరముందని నేను మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మన రాష్ట్రంలో విమానాశ్రయాల విషయంలో కూడా ముందుడుగు వేయడం జరిగింది. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, భోగాపురం, ఓర్వకల్లు, నాగార్జునసాగర్, దగదర్తి, దొనకొండ మొదలైన చోట్ల విమానాశ్రయాలను తీసుకువస్తున్నాము. భోగాపురంలో రూ. 2500 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును నిర్మించడం కోసం ముందుకు వెళుతున్నాము. ఇది మాత్రమే కాకుండా ఇటీవల కాలంలో ఎక్కడికక్కడ ఎయిర్ ట్రావెల్స్ మనవద్ద బాగా పెరుగుతున్నాయి. గ్రోత్ కూడా బాగా పెరుగుతోంది. దేశంలో ఎక్కడా లేని గ్రోత్ ఇక్కడ వస్తోంది. మరోపక్క 14 పోర్టులు ఐడెంటిఫై చేశాము. వీటన్నింటిలో, as on today, we are No.2, భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చెందడానికి అవకాశముంటుంది. భావనపాడు పోర్టు, మచిలీపట్నం పోర్టు, కాకినాడ పోర్టు మొదలైన నూతన పోర్టులన్నీ వస్తున్నాయి. రహదారుల కోసం కూడా పెద్దఎత్తున శ్రద్ధ పెట్టడం జరిగింది. ఇంతకుముందు మాట్లాడినపుడు, వారు రూ. 1.00 లక్ష కోట్లు రహదారుల కోసం ఇచ్చారని అంటున్నారు. ఆ రూ. 1.00 లక్షకోట్లు అన్నీ బి.ఓ.టి., బి.ఓ.ఓ.టి. క్రిందకు వస్తాయి. వారు కారెక్కినా, నేను కారెక్కినా ఆ

డబ్బులకు సంబంధించి బిల్లులు మన ఇంటికి వస్తాయి తప్ప ఏమీ ఉచితంగా ఇవ్వరు. బి.ఓ.టి. లేదా వ అయబులిటి గ్యాప్ ఫండింగ్ వచ్చినా ఎక్కడా అవకాశాలు లేవు, ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది. అలాంటివన్నీ మనం చేసినపుడు రూ. 1.00 లక్షకోట్లు పెట్టామని కాదు, భావనపాడు పోర్టు వచ్చింది, ఒక ప్రయివేటు పార్టీ వచ్చి రూ. 5 వేలకోట్లు పెట్టుబడి పెడతాడు. భోగాపురం ఎయిర్‌పోర్టు వచ్చింది, మరొకరు వచ్చి నాలుగైదు వేలకోట్ల పెట్టుబడి పెడతారు. అవన్నీ వచ్చినపుడు అక్కడ ఛార్జ్ చేసి డబ్బులు తీసుకుంటామని చెప్పి వాటిని కూడా మేమే చేశామని చెప్పడం కరెక్టు కాదని నా అభిప్రాయం. కాబట్టి అది గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. అవి అభివృద్ధికి ఉపయోగపడతాయి. మధ్యప్రదేశ్‌లో జాతీయ రహదారులకంటే straightaway ఆ ప్రభుత్వమే తీసుకుని అన్ని రహదారులు బి.ఓ.టి., బి.ఓ.ఓ.టి.,వయబిలిటి గ్యాప్ ఫండింగ్ ఆ విధంగా వారే ఇచ్చుకున్నారు. వారు బ్రహ్మాండంగా రన్‌చేస్తూ, టోల్‌ఫీ కూడా వసూలుచేస్తున్నారు. ఆ విధంగా చేయడం వల్ల బాగానే ఉందన్న విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది.

అధ్యక్షా, ఈరోజు రాష్ట్రప్రభుత్వం పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతోంది. ఒకపక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వ్యవసాయం అనుబంధ రంగాలలో సుస్థిరత తీసుకురావడం, దీనివల్ల రెండంకెల వృద్ధిరేటును కంటిన్యూగా తీసుకువచ్చే అవకాశం వస్తుంది. 15 లేదా 20 సంవత్సరాలలో మనం అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తయారవుతాము. అదే సమయంలో పరిశ్రమలు రావాలంటే మన వద్ద యువత చాలా క్రియేటివ్‌గా ఉంటారు. అటువంటి యువతను మనం బాగా ఉపయోగించుకోవలసిన అవసరముంది. ఎక్కువ ఉపాధి కల్పించాలి. ఎక్కువ పరిశ్రమలు రావాలి. స్కిల్స్ బాగా అభివృద్ధి చేయాలి. దేశంలో మరియు ప్రపంచంలో ఉండే స్కిల్స్ ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ ఇక్కడ అక్వైర్ చేయాలనుకుంటున్నాము. కంపెనీలు ముందుకువస్తే, వారితో ఎం.ఓ.యు.లు కుదుర్చుకుని వారితో కలసి పనిచేస్తున్నాము. త్వరలోనే నిరుద్యోగ భృతిని కూడా ఇచ్చి ఉద్యోగం వచ్చేవరకూ యువతకు, నిరుద్యోగులకు అండగా ఈ ప్రభుత్వం ఉండాలని భావిస్తోంది. దానికి కూడా త్వరలోనే నాంది పలుకుతామని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇంతవరకూ మన దేశంలో మొత్తం 24 సార్లు భాగస్వామ్య సదస్సులు జరిగాయి. 7 సార్లు మన రాష్ట్రమే వాటిని నిర్వహించింది. 6 సార్లు ఆ సదస్సులను నేనే నిర్వహించాను. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3 సార్లు, రాష్ట్రవిభజన జరిగిన తర్వాత 3 సార్లు విశాఖపట్నంలో భాగస్వామ్య సదస్సులు మేము నిర్వహించడం జరిగింది. మన దేశంలో మరియు ప్రపంచం మొత్తం తిరిగినపుడు మొత్తం రూ. 14,23,196 కోట్లు పెట్టుబడుల కోసం 2169 ఎం.ఓ.యు.లను కుదుర్చుకోవడం జరిగింది. ఇవి మాత్రమే కాకుండా 33,14,555 మందికి ఉద్యోగాలు వస్తాయి. మొత్తం రెండూ కలిపినపుడు, ఒకటవ మరియు రెండవ పెట్టుబడుల సదస్సులో 1946 ఎం.ఓ.యు.లు రూ.

1.10 PM

చట్టంలో ఉన్నవన్నీ ఇస్తాం. చట్టంలో లేనివి కూడా ఇచ్చినవి కూడా చెప్పవలసిన బాధ్యత మాపై ఉంది. ఎందుకంటే మా పార్టీ నాకు ఫ్లోర్‌లీడర్‌గా నన్ను ఇక్కడ పెట్టింది. చట్టంలో లేనివి ఏమేమి ఇచ్చామనేది గౌరవసభ్యులు శ్రీ పల్లె రఘునాథ్ రెడ్డి గారు వినాలి. National Academy of Customs Excise and Narcotics, ఇది చట్టంలో లేదు. అయినప్పటికీ అనంతపురంలోని పాలసముద్రంలో 500 ఎకరాలలో.. స్థలం రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుంది. సుమారు రూ.600 కోట్లతో ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని మూలంగా ఐదువేల మందికి పైగా ఐఆర్ఎస్ అధికారులు, ఎనిమిది వేల మందికి పైగా ఇతర అధికారులకు ఇందులో శిక్షణ ఇవ్వడానికి అవకాశం ఉంది. దాన్నిబట్టి, ఆ చుట్టుపక్కల area, atmosphere, eco system అంతా కూడా బాగా పెరగడానికి అవకాశం ఉంది.

National Institute of Ocean Technology నెల్లూరుకు వస్తుంది. నెల్లూరుకు సమీపంలో తుపిలిపల్లంలో వస్తుంది. అది సుమారు రూ.250 కోట్లతో 150 ఎకరాల్లో దీన్ని ఏర్పాటుచేయడం జరుగుతుంది. National Council of Educational Research and Training (NCERT), Regional Institute of Education (RIE) నెల్లూరులో రూ.500 కోట్లతో ఏర్పాటుచేయడం జరుగుతుంది. ఈ సంస్థకు అప్పుడే ఫౌండేషన్ స్టోన్ కూడా వేయడం జరుగుతుంది.

('ఎంత ఇచ్చారో చెప్పండి' అని అధికారపక్షం వైపు నుంచి వినబడింది)

ఎంత ఇచ్చారో చెబుతాను, చెబుతాను.

(బెల్)

ఇవే కాకుండా MSME Technology Centre Rs.100 crores తో పూడి గ్రామంలో 20 ఎకరాల్లో ఇప్పటికే శంకుస్థాపన జరిగింది. ఏటా ఐదు వేల మందికి ఇక్కడ శిక్షణ ఇస్తారు. దేశంలో 15 సెంటర్స్ ఉంటే ఇది ఒకటి. National Kamdhenu Breeding Centre (NKBC) ను నెల్లూరు జిల్లాకు ఇవ్వడం జరిగింది. Central Institute of Plastics Engineering & Technology (CIPET) సూరంపల్లి గ్రామంలో ఆల్‌రెడీ శంకుస్థాపన జరిగింది. 12 ఎకరాల్లో స్థాపిస్తున్నారు. School of Planning and Architecture, Vijayawada అంతకుముందు ఉన్నప్పటికి కూడా 2008 నుంచి ఏర్పాటు అయినప్పటికి కూడా, ఆనాటి గౌరవమంత్రివర్యులు శ్రీ వెంకయ్య నాయుడు గారు వచ్చిన తరువాత

దీనిని త్వరితగతిన పూర్తి చేయడం గురించి.. నెల్లూరులో రూ.20 కోట్లతో Regional Centre for Mental Health and Rehabilitation Centre ఏర్పాటుచేయడం, విశాఖపట్నం తుర్లువాడ సమీపంలో 20 ఎకరాలలో దివ్యాంగుల గురించి క్రీడా స్టేడియంను ఏర్పాటుచేయడం, Container Corporation of India ఆధ్వర్యంలో విశాఖపట్నంలో 100 ఎకరాలలో రూ.450 కోట్లతో Multilevel Logistic Park ఏర్పాటుచేయడం, ఇలాంటి పార్కులు కాకినాడ, కృష్ణపట్నం పోర్టుల్లో కూడా ఏర్పాటుచేయడానికి అవకాశాలు చూస్తున్నారు. National Waterways No:4 Rs.7,015 crores 315 kilometers Buckingham canal ను పునరుద్ధరించడం జరుగుతుంది.

రాష్ట్ర అభివృద్ధి గురించి ముఖ్యంగా కావలసింది పవర్ సప్లై. రాష్ట్ర విభజన ముందు మన రాష్ట్రం ఏవిధంగా ఉండేది, ఎప్పుడు కరెంట్ వస్తుందో తెలియదు, ఎప్పుడు పోతుందో తెలియదు. అటువంటి పరిస్థితులు చాలా దారుణంగా ఉండేవి. కరెంటు గురించి తలచుకుంటేనే చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఆరోజుల్లో ఉండేవి, పరిశ్రమను నడుపుకోడానికి నిరంతరంగా కరెంటు ఉండేది కాదు. మూడు రోజులు పవర్ ఉంటే రెండు రోజులు పవర్ కట్, ఒకరోజు ఇచ్చేవారు, మరలా పోయేది.

MR.SPEAKER: Please conclude.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : అటువంటి పరిస్థితుల్లో ఈ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం మూడు రాష్ట్రాల్లో ఒక రాష్ట్రం క్రింద నిర్ణయించి 24X7 power supply కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. అలా అందిస్తే ఏ రాష్ట్రమైన అభివృద్ధి చెందడంలో ముందుంటుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఇందులో చాలా కృషి చేసి ప్రభుత్వానికి వచ్చేటట్లు చేశారు.

MR.SPEAKER: Please conclude.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : ఒక్క నిమిషం అధ్యక్షా, ఇది కూడా Indian Institute of Packing, కాకినాడలో ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే Indian Institute of Foreign Trade, Indian Institute of Packing ఇటువంటి రెండు సంస్థలు ఉన్నాయనేది ఎంతమందికి తెలుసు అధ్యక్షా. ఈ సంస్థలను తీసుకొచ్చింది వ్యక్తిగతంగా నేను.

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరాలు, సభకు అంతరాయం)

ఆరోజు మా మిత్రులతో కలిసి.. మేము ఎంత కమిటెడ్‌గా ఉన్నామని చెప్పడానికి... ఆరోజు శ్రీమతి నిర్మలా సీతారామన్ దగ్గరకు మేము, మా హరిబాబు గారు వెళ్లి, మీ ఆధ్వర్యంలో ఈ సంస్థలు ఉన్నాయి, మాకు కేటాయించాలని చెప్పాం, వారు కేటాయించడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చేయాలి రాజు గారు, you have taken 50 minutes.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : క్లోజ్ చేస్తాను అధ్యక్షా. Indian Institute of Foreign Trade, Indian Institute of Packing ఈ రెండు సంస్థలు విశాఖపట్టణానికి వస్తాయని అనుకున్నాం. అవి de-centralized system లో ఉండాలి కాబట్టి, కాకినాడలో మొన్న శంకుస్థాపన కూడా చేయడం జరిగింది.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ తాను మాట్లాడడానికి మైక్ కావాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

MR.SPEAKER: Please be seated Varma garu.

SRI. PENMETSA VISHNU KUMAR RAJU : Mega Leather Cluster ని కూడా మనం ఏర్పాటుచేసుకోవడం జరుగుతుంది. Spice Park, Guntur, దానిని కూడా కేంద్ర ప్రభుత్వం చేస్తుంది. Visakha Med Tech Park కు రూ.20,000 కోట్లు వస్తాయి. విశాఖపట్నంలో గంభీరంలో సమీర్ అనే సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది, అది విభజన చట్టంలో లేదు. ఆర్ అండ్ డి కు కనీసం రూ.50 కోట్లు ఆల్‌రెడీ విడుదల చేయడం కూడా జరిగిపోయింది.

అలాగే Greenfield Electronic Manufacturing Cluster ఒకటి చిత్తూరులో ఏర్పాటు చేయడం జరుగుతుంది. చెప్పాల్సినవి చాలా ఉన్నాయి. Bharat Electronics Limited, Nimmakuru లో రూ.500 కోట్లతో, Naval Air Station, Bobbili లో ఒకటి తయారు అవుతుంది.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

డిఆర్‌డిఓ పరీక్ష కేంద్రం నాగాయలంకలో రూ.1,000 కోట్లతో చేయడం జరుగుతుంది. అలాగే National Open Air. . . .

(ఈ సందర్భంలో ప్రధాన సచేతక్ శ్రీ పల్లె రఘునాథ రెడ్డి
తాను మాట్లాడడానికి మైక్ కావాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ ః ఒక్క నిమిషం ఆగండి రాజు గారు.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః సార్ విష్ణుకుమార్ రాజు గారు ఈ ప్రభుత్వం చేస్తున్న కృషిని, కార్యక్రమాలకు, మా ముఖ్యమంత్రి గారి నిజాయితీ, గొప్పతనాన్ని చాలా చక్కగా, బాగా చెప్పారు. నేను అభినందిస్తున్నాను. నేను 'A' Question కు సమాధానం అడిగితే 'B' Question కు సమాధానం చెబుతున్నారు.

(సభలో నవ్వులు)

Election Manifesto లో ప్రత్యేక హోదా పెట్టారో, చట్టసభల్లో, అత్యున్నతమైన పార్లమెంటులో, రాజ్యసభలో పెట్టారో ఆ ప్రత్యేమైన హోదా కావాలని అడుగుతున్నాం. ఈశాన్య రాష్ట్రాలకు ఇవ్వలేదని, పొడిగించలేదని ఆయన అంటున్నారు. నాకు తెలిసినంతవరకు, ప్రత్యేకమైన హోదా ఎక్స్‌టెండ్ అయ్యింది కాబట్టే.. ఆర్థిక మంత్రి గారు తరువాత వివరిస్తారు. ISGST, CGST ఆ పన్నుల మినిహాయింపు వస్తున్నాయి, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వస్తున్నాయి, కొద్ధిగా నిధులు కూడా ఇస్తున్నారు, అవి ఉండడం వల్ల అవి వస్తాయని నమ్ముతున్నాం. అది కాదు అంటే, ఏవైతే ఈశాన్య రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నారో అవి ఆంధ్రప్రదేశ్‌కు అన్వయింప చేస్తారా, అనేది ఒకటి. రెండోది ఆయన మిసెస్‌కు నమస్కారం చేస్తున్నాను, ఆమెకు కూడా సెంటిమెంట్ ఉందంటే.. శాసనసభ సమావేశాల్లో ఎలాగో ప్రతిపక్షం వాళ్లు లేరు, మీ పాత్రను మేము కూడా పోషిస్తాం. ఇప్పుడు పార్లమెంట్ జరుగుతుంది కాబట్టి, ఈ నలుగురు (బీజేపీ సభ్యులనుద్దేశించి) ఢిల్లీకి పోయి, పార్లమెంటు సమావేశాలలో ఒత్తిడి చేయాలి, మమ్ములను కూడా రమ్మంటే ముఖ్యమంత్రి గారు సూచన మేరకు ఒక రోజు పోస్ట్‌పోన్ చేసుకొని, మూడోరోజు అడ్జెస్ట్ చేసుకొని మేము కూడ శ్రీ నరేంద్ర మోదీ గారి దగ్గరకు రావడానికి సంసిద్ధంగా ఉన్నాం. దీనికి మీరు సంసిద్ధంగా ఉన్నారా?

(ఈ సందర్భంలో రవాణా, బీసీ సంక్షేమం శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు తాను మాట్లాడడానికి మైక్ కావాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

MR.SPEAKER: Atchennaidu garu, you want to say something.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి): సార్, రాజు గారు అన్ని విషయాలు చెప్పారు. వాటిని మేము విభేదించడం లేదు. అయితే చాలామంది అనుకున్నాం రాజు గారు మాట్లాడుతున్నారు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చినవన్నీ చెబుతారని అనుకున్నాం. చెప్పడానికి ఏమీ లేదు. ఇచ్చినవన్నీ కూడా మేము చెప్పాం. ఇవ్వనవి కూడా చెబుతాం. శాసనసభ సాక్షిగా మనమందరం, మీరు (సభ్యులు విష్ణుకుమార్ రాజు గారిని ఉద్దేశించి) చెప్పినట్లుగా ఆంధ్ర అంటే మీకు చాలా అభిమానం, మనమందరం ఈ రాష్ట్రంలో ఉన్నాం. ఈరోజు రాష్ట్ర మనోభావాలకు, ప్రజల మనోభావాలకు అనుగుణంగా మనమందరం నడుచుకోవాలి.

1.20PM

అందులో ఒక step మీరు ముందుకు వేశారు. మా ఇంట్లో మా ఆవిడే ఈరోజు ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వడం లేదని అడుగుతున్నారని వాస్తవాలు మీరు చెప్పారు. కాబట్టి దయఉంచి మీరు మాట్లాడారు.... ఇచ్చారు అని చెప్పారు... మీరు కూడా శాసనసభ సాక్షిగా, ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని మీరు కూడా మనందరికీ సింగిల్ పాయింట్ ఫార్ములా, ఇంకొకటి లేదు. ఎందుకంటే ఈరోజు మనకు అనుగుణంగా ఏమి మాట్లాడినా, లేకపోతే కేంద్రప్రభుత్వం పెద్దలు ఏదో అనుకుంటారని మనం మాట్లాడినా, మనం దోషులుగా మిగిలిపోతాం కాబట్టి మీరు, మేము ప్రజలందరం కలిసి సింగిల్ పాయింట్ ఫార్ములా "ప్రత్యేక హోదా" ఆంధ్రప్రదేశ్‌కి ఇవ్వాలి.

(బల్లలు చరిచారు)

ఇవన్నీ కూడా14వ ఆర్థిక సంఘం వద్దని అందని, ఇవన్నీ అక్కరలేదు. ప్రధానమంత్రిగారు అనుకుంటే ఏదైనా సాధించగలరు. ఆరోజు రాష్ట్రం విడిపోయినప్పుడు అడ్డగోలుగా, చట్టం, న్యాయం, ధర్మం లేకుండా ఇష్టానుసారం చేశారు. కేంద్రప్రభుత్వానికి, ప్రధానమంత్రిగారికి హక్కు ఉంది కాబట్టి చేశారు. ఈరోజు కూడా ప్రధానమంత్రిగారు అనుకుంటే ఈ 14th ఫైనాన్స్ లేదు, ఏమీ లేదు. దయ ఉంచి భారతీయ జనతా పార్టీ శాసనసభా పక్షం కూడా రాష్ట్ర ప్రజల మనోభావాలకు అనుగుణంగా మీరు కూడా

ప్రత్యేక హోదా కావాలి, దానికి మా పార్టీ పక్షాన మేమూ పోరాటం చేస్తామని, మీరు ఈరోజు ప్రకటిస్తే, మీకు కూడా కొంత పలుకుబడి ఈరాష్ట్రంలో ఉంటుందని మాత్రం మా మిత్రుడు విష్ణుకుమార్ రాజు గారికి ఒక సలహా ఇస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: రెండు నిమిషాలు, ప్లీజ్ కంప్లీట్ .

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, పది నిమిషాలు ఇవ్వండి..

మిస్టర్ స్పీకర్: వన్ అవర్ కావస్తోంది.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, గౌరవనీయులైన పల్లెరఘునాథ్‌రెడ్డిగారు, గౌరవ మంత్రివర్యులు అచ్చెన్నాయుడుగారు చెప్పారు. నేను మా ఆవిడ గురించి ఎందుకు ఉదహరించానంటే ఆవిడ అడిగిన మాట వాస్తవం. ప్రత్యేక హోదా ఇవ్వవచ్చు కదా ఎందుకు ఇవ్వడం లేదని అడిగారు. కానీ నేను ప్రత్యేక హోదాకి బదులుగా, ప్రత్యేక ప్యాకేజీని compensate చేస్తోందని చెప్పిన తరువాత ఆవిడ సంతృప్తి చెందింది.

(ఆ సందర్భంలో సభలో నవ్వులు)

ఇంట్లో వాళ్లు సంతృప్తి చెందకుండా బయట వాళ్లకి చెప్పడం కష్టం కదా. వాళ్లు సంతృప్తి చెందారు. నిజం.... కాబట్టి నేను ఇంకొక మాట తమరికి చెప్పవలసిన అవసరముంది. గౌరవనీయులైన అచ్చెన్నాయుడు గారు చెప్పారు. కేంద్రంలో ఏమైనా అనుకుంటారేమో, లేకపోతే ఇక్కడ ఉంటున్నారని అనుకుంటున్నారేమో, అందుకు మీరు అనుకోవద్దు, భయపడొద్దు అనే ఉద్దేశం. భయపడొద్దు అనే భావనతో వారు చెప్పారు. వారు సూచనని మేము తీసుకుంటున్నాం. కానీ ఒక్కటి గుర్తు ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. ఇక్కడ మాట్లాడేది విష్ణుకుమార్ రాజు, భారతీయ జనతా పార్టీ శాసన సభాపక్షనేత ఎవరికీ భయపడడు. ఎవరికీ భయపడవలసిన అవసరం లేదు. ఉన్నది ఉన్నట్టు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటమే మా ముఖ్య ఉద్దేశం. అంతేగానీ వారు చెప్పిన సూచనని మేము తీసు కుంటున్నాం.

(ఆ సందర్భంలో శ్రీ పల్లె రఘునాథ్‌రెడ్డి (మైకు లేకుండా) మేడమ్‌కి ఫోను చేస్తాను మీరు అడిగారో లేదో అడుగుతాను)

నేను ఎప్పుడూ అబద్దాలు చెప్పను. నా జీవితంలో అబద్దాలు చిన్న చిన్నవి ... రాత్రి ఆలస్యం అయితే ఎక్కడికు వెళ్లావు అని అడిగితే చిన్న చిన్నవి అంతే.. (సభలో నవ్వులు) ఎక్కడికి వెళ్లావో అని, వేరే అపార్థం చేసుకోకండీ. ఎక్కడని చెబుతాం. మా మంత్రివర్యులు మానేశారు... ఫ్రెండ్స్‌తో సాయంత్రం సరదాగా ... అంతేగానీ వేరే అబద్దాలు చెప్పడం ఉండదు. నీతి నిజాయితీగా పోతాం.... ఇప్పటికి చాలా ఉన్నాయి. చెబితే బాగోదు. ఇది క్లోజు చేస్తున్నాం. ముఖ్యంగా ఇప్పుడు చెప్పడానికి చాలా ఉన్నాయి. కానీ మీరు టైం ఇవ్వడం లేదు కాబట్టి తొందరగా ముగిస్తున్నాను. కరెక్టుగా 1.30నిమిషాలకు క్లోజు చేస్తాను సర్.

మిస్టర్ స్పీకర్ : రైట్ ..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, అలాగే విద్యా రంగంలో ఎన్నో Institutions ఇవ్వడం జరిగింది. ఐఐటి, ఎన్ఐటి. తరువాత గౌరవనీయులైన పల్లెరఘునాథ్‌రెడ్డిగారు అన్నారు. డబ్బులు ఏమి ఇచ్చారని వారన్నారు. డబ్బులు ఇవ్వడం ఏమిటి, క్లాసులు కూడా మొదలైయ్యాయి. అది కూడా చెప్పక పోతే ఎలా.. మనకు డబ్బు ముఖ్యమా. క్లాసులు start అయ్యాయా లేదా అనేది ముఖ్యమా. వాళ్లు బయటికి వెళ్లి అభివృద్ధి పొందడం ముఖ్యమా? అవన్నీ కూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి. కేంద్రం ఇచ్చిన దానిని.. ఇంకా మనం వేరేవి కావాలంటే అడుగుదాం, తెచ్చుకుందాం. ఏదో ఒకటి చేద్దాం. అంతేగానీ ఇచ్చినవి కూడా మనం అంగీకరించవలసిన అవసరం ఉంది. ఏదైతే ప్రత్యేక హోదాకి బదులు, ప్రత్యేక ప్యాకేజీ కింద సుమారు 16వేల కోట్ల రూపాయలకు మనకు పరస్పర అంగీకారం వచ్చిందా లేదా? 2016లో పరస్పర అంగీకారం వచ్చిందని మాకు ఉన్న సమాచారం. స్పెషల్ ప్యాకేజీ..

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ 'అసలు స్పెషల్ ప్యాకేజీ ఎందుకు పార్లమెంట్‌లో పెట్టలేదు' అని అన్నారు)

ఇప్పటి పరిస్థితి ప్రకారం, మళ్లీ అది వద్దు ఇది అంటే అది ఏవిధంగా సాధ్యం? అసాధ్యాలు అనేది ముఖ్యమంత్రి గారు కేంద్రంలో ఉన్న పెద్దలతో మాట్లాడవలసిన అవసరముంది. అట్లాగే ఇందాక గౌరవనీయులైన పల్లెరఘునాథ్‌రెడ్డిగారు ఆయన అటు, ఇటు బాగా బిజీగా తిరిగేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఇన్నిసార్లు వెళ్లారని, అపాయింట్‌మెంట్ గురించి మాట్లాడారు. నేను అది కరెక్టు అని అనుకోవడం లేదు. వారు అడిగితే అపాయింట్‌మెంట్ లేదనే సమస్య ఉండదు. Definite గా అటువంటిది ఉండదని నా అభిప్రాయం. 2015-16లో ఐఐటి తిరుపతిలో ఏర్పాటు చేయడమైనది. ఆల్‌రెడీ క్లాసులు మొదలైయ్యాయి. బ్యాచ్‌లు వారీగా కూడా బయటకు వస్తున్నారు. ఎన్ఐటి కూడా, తాడేపల్లిగూడెంలో తాత్కాలికంగా వాసవి ఇంజనీరింగ్ కాలేజీలో 2015-16సంవత్సరం నుంచి తరగతులు కూడా

ప్రారంభించడం జరిగింది. కర్నూలులో 2015-16 నుంచి కూడా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తరగతులు జరుగుతున్నాయి. అట్లాగే కేంద్ర విశ్వవిద్యాలయం గురించి మొన్న బడ్జెట్‌లో 10కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. దీనిని బట్టి శాంక్షన్ చేస్తారని మనం అనుకో వడం. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ కూడా తిరుపతిలో ఏర్పాటు చేయడం జరిగింది. 2015నుంచి క్లాసులు జరుగుతున్నాయి. విశాఖపట్నంలో కూడా ఆంధ్రా యూనివర్సిటీలో తాత్కాలిక క్యాంపస్‌లో 2015-16 సంవత్సరం నుంచి ఐఐఎం క్లాసులు జరుగుతున్నాయి. తరువాత వ్యవసాయ విశ్వ విద్యాలయం గుంటూరు, తాడికొండ మండలంలో ఏర్పాటు చేయడానికి నిర్ణయించ డం జరిగింది. అయితే అక్కడ సైట్ ప్రాబ్లం ఉంది. సైట్ ప్రాబ్లంని sort out చేయవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అట్లాగే సబ్బవరం మండలంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ మా గౌరవనీయులైన బండారు సత్యనారాయణ మూర్తి గారి నియోజకవర్గంలో 200ఎక రాల్లోభూమి కేటాయించడం జరిగింది. 2016-17 విద్యా సంవత్సరం నుంచి ఆంధ్రా యూనివర్సిటీలో తాత్కాలిక క్యాంపస్‌లో క్లాసులు ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఎయిమ్స్ ఏర్పాటు చేయడం ప్రారంభమైంది. ఈ ఎయిమ్స్ ప్రతిష్ఠాత్మకమైనది. మొన్న పార్లమెంట్‌లో ఎయిమ్స్‌లో ఏమి జరగడం లేదని వారు చెప్పడం జరిగింది. వారు పొరపాటున చెప్పారని మేము భావిస్తున్నాం. కానీ మంగళగిరిలో ఏర్పాటు చేసిన ఎయిమ్స్‌కి ఆల్‌రెడీ 54కోట్ల రూపాయలు... 2020నాటికి ఎట్టి పరిస్థి తుల్లో ఎయిమ్స్ పూర్తి చేయాలనే దృఢ నిశ్చయంతో కేంద్రప్రభుత్వం ఉందని చెప్పి మీ ద్వారా తెలియజే స్తున్నాను.

ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన విశ్వ విద్యాలయం కూడా ఏర్పాటు చేయడానికి విజయన గరం జిల్లాలో స్థలం కూడా ఎంపిక చేయడం, కేటాయించడం కూడా జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అది కూడా 70కోట్ల రూపాయ లతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికే దీనిని అద్దె బిల్డింగులో కార్యకలాపాలు కూడా చేపట్టడం జరిగింది. మెయిన్ ఇష్యూలు ఉన్నాయి.

(ఆ సందర్భంలో సభ్యులు రైల్వే జోన్ అని అన్నారు)

1970 నుంచి విశాఖపట్నంలోనే నేను ఉంటున్నాను. నాకు ఎక్కడా వేరే ఇల్లు కూడా లేదు. రైల్వే జోన్‌ను విశాఖపట్నం హెడ్‌క్వార్టర్స్‌గా ఎట్టి పరిస్థితులో మేము తీసుకువస్తాం. 100శాతం తీసుకొని వస్తాం, దాంట్లో ఏమాత్రం సందేహం, డౌట్ పడవలసిన అవసరం లేదు. 20సంవత్సరాల నుంచి డిమాండ్

ఉంది. ఇది విభజన చట్టంలో explore the feasibility for providing railway zone అని ఉంది. దాని మూలాన ఆ కమిటీ సానుకూలమైన రిపోర్టు ఇవ్వలేదు. దాని గురించి పొలిటికల్ నిర్ణయం తీసుకో వాల్సిన అవసరముంది.

మ.1.30

విశాఖపట్నానికి రైల్వే జోన్ గురించి 20సంవత్సరాల నుంచి డిమాండ్ ఉంది. రాష్ట్ర విభజన చట్టంలో explore the feasibility for providing Railway Zone అని ఉంది. ఆ విషయంలో నియ మించిన కమిటీ సానుకూలమైన రిపోర్టు ఇవ్వలేదు. ఆ విషయంలో రాజకీయ నిర్ణయం తీసుకోవలసిన అవసరముంది. When it is a political decison, it may take a little time due to the political scenario. దీనిని అందరూ అర్థం చేసుకోవాలి. ఎట్టి పరిస్థితులలోనూ విశాఖపట్నానికి రైల్వే జోన్ తీసు కొస్తామని తెలియజేస్తున్నాను. ముంబై బుల్లెట్ ట్రైన్‌కు, బెంగళూరు మెట్రోరైల్‌కు చాలా నిధులిచ్చారని చెబుతున్నారు. ముంబైకి మనకి ఎక్కడి కంపారిజన్? బుందేల్‌ఖండ్‌లో తినడానికి తిండి ఉండదు, తాగ డానికి నీరుండదు. మనకు కావాలని అడుగుదాం. అక్కడ ఎందుకు ఇచ్చారని అడగడం కాదు. ఆంధ్రప్ర దేశ్‌కు భారతీయ జనతా పార్టీ ఎపుడూ అన్యాయం చేయదు. దుగరాజపట్నం ఓడరేవు నిర్మాణానికి సాంకేతికంగా సమస్యలున్నాయి కాబట్టి ఆల్టర్నేటివ్ స్థలం చూపిస్తే తప్పకుండా ఓడరేవు నిర్మాణం చేప ట్టడం జరుగుతుంది. కడప స్టీల్ ప్లాంట్ ఎట్టి పరిస్థితులలోనూ వస్తుంది. దానిపై అధ్యయనం చేసినందున నివేదిక తయారవుతుంది. దానిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, ఎన్ఎండిసి, మెకాన్ సంస్థలతో కూడిన టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేయడం జరిగింది. తొందరలో అతి తక్కువ కాలంలో ఇవన్నీ ఏర్పాటుచేయడం జరుగుతుందని మీద్వారా మరొకసారి మనవిచేస్తున్నాను.

రాష్ట్రాభివృద్ధికి ముఖ్యంగా కావలసినది రహదారులు. దేశంలో ఏ రాష్ట్రానికి కూడా కేటాయించని విధంగా మన రాష్ట్రానికి పెద్దఎత్తున లక్షా పదిహేనువేల కోట్ల రూపాయల విలువైన జాతీయ రహదారు లను కేటాయించడం జరిగింది. కేటాయించడం అంటే డబ్బు తీసుకొచ్చి మనకివ్వరు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన రోడ్ల విలువ లక్షా పదిహేనువేల కోట్ల రూపాయలు. ఇది చిన్న విషయం కాదు. కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీగారు మన రాష్ట్రం పట్ల ఎంతో ప్రేమ చూపించి ఇచ్చిన కానుక. గౌరవ ముఖ్యమంత్రిగారి స్థానంలో మరొకరు ఉంటే వస్తాయా అంటే రావు. అందులో సందేహం లేదు. పరస్పర అవగాహనతో చేస్తున్న మూలంగా ఇవన్నీ వస్తున్నాయి. అలాగే మెట్రోరైల్ ప్రాజెక్టుకు కూడా సానుకూల సంకేతాలు వస్తున్నాయి. అవన్నీ చెప్పాలంటే మీరు (సభాపతి గారిని ఉద్దేశించి) బెల్ కొడతారు, నాకు టెన్షన్ వస్తుంది.

అధ్యక్షా, నాకెంతో సమయం ఇచ్చి నా భావనను తెలియజేయడానికి అవకాశం ఇచ్చిన మీకు, సభ్యులకు మరొకసారి ధన్యవాదాలు. చివరగా ఒక మాట. ఎట్టి పరిస్థితులలోనూ భారతీయ జనతా పార్టీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ యూనిట్ ఆంధ్రులకు అన్యాయం జరగనివ్వదు. రాజకీయాలకు దూరంగా రాష్ట్రాభివృద్ధే ముఖ్యంగా మేం పనిచేస్తామని మీద్వారా మరొకసారి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now lunch break for half-an-hour. Chief Minister's reply at 2-00pm.

(Then the House adjourjed at 1-36pm)

* * *

(విరామానంతరం సభ తిరిగి మ.2.02 ని.లకు ప్రారంభమైనది
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి గారి సమాధానం ఉంటుంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, ఈరోజు మనం ఈ ట్రాన్సిట్ అసెంబ్లీలో రెండవ బడ్జెట్ సమావేశం నిర్వహించుకుంటున్నాము. ఇది మనమందరం సంతోషించదగ్గ విషయం. కాన రెండు సభలను ఉద్దేశించి గవర్నర్ గారు ప్రసంగించినందుకు వారికి మనస్ఫూర్తిగా ఈ అసెంబ్లీ తరపున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈరోజు మనమందరం ఇక్కడ కూర్చున్నామంటే ఇక్కడ ఉండే రైతాంగాన్ని గుర్తు చేసుకోవలసిన అవసరముంది. రూ.40,000 కోట్ల విలువ చేసే, 34,000 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్‌కి ఇచ్చారు. భూమి ఇచ్చారు కాబట్టి ఈరోజు ఇక్కడ రాజధాని కట్టుకోవడం సాధ్యమైంది. అలాంటి రైతాంగానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి గౌరవ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈరోజు 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరపున మనమందరం ఆలోచించవలసిన అవసరముంది. స్వాతంత్ర్యం కంటే ముందు మనమందరం చెన్నైలో ఉండటం, అక్కడి నుంచి విభజన జరిగిన తరువాత, పొట్టి శ్రీరాములు గారి త్యాగం తరువాత కర్నూలులో మూడు సంవత్సరాలు ఉండటం, ఆరోజు రాష్ట్రంలోని తెలుగు వాళ్లందరూ కలిసి హైదరాబాద్, ఆంధ్ర రాష్ట్రం

రెండూ కలవాలని, పోరాటాలు చేసి అందరూ ఎన్నో ప్రయత్నాలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడటం, అరవై సంవత్సరాలు అక్కడ ఉండటం, అందరూ పెట్టుబడులు పెట్టడం, తరువాత అక్కడి నుంచి కట్టుబట్టలతో రావడమే కాకుండా అనేకమైన క్లిష్ట పరిస్థితుల్లో మనం ఇక్కడకు వచ్చాం. ముందు దేనికైనా స్పష్టత ఉండాలి. కష్టపడి పనిచేయాలి. ఆ విధంగా కష్టపడి పనిచేసినప్పుడు ఏదైనా సాధ్యమనే ఉద్దేశంతో ముందు ఒక విజన్ ఇచ్చాం. ఆరోజు మనం అన్ని రాష్ట్రాల కంటే disadvantage లో ఉన్నాం. ఇప్పుడు కూడా ఉన్నాం. కనీసం కూర్చోవడానికి స్థలం కూడా లేదు. అలాంటి సమయంలోనే మనం ఒక విజన్ తయారు చేసుకున్నాం. 2022 నాటికి దేశంలో మూడు అగ్ర రాష్ట్రాలు ఒకటిగా ఉండాలని, 2029కి భారతదేశంలో నెం.1 రాష్ట్రంగా ఉండాలని, 2050కి అత్యున్నతమైన ప్రమాణాలతో ప్రపంచంలోనే ఒక మంచి గమ్యస్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉండాలని ఒక స్పష్టమైన విజన్ తయారు చేసుకున్నాం. ఇక్కడకి మనం వచ్చిన తొలిరోజుల్లో చూస్తే, విభజన తరువాత ఎక్కడ చూసినా మనకు శూన్యం, ఏమి చేయాలో తెలియని పరిస్థితి. విభజన సమయంలో నేనే ఆరోజు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 8 వైట్ పేపర్లు పబ్లిసైజ్ చేసి విభజన తరువాత వచ్చే నష్టాలన్నీ తెలిపేందుకు, ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ప్రయత్నం చేశాం. రాయలసీమలో ఒకపక్క తీవ్రమైన నీటి ఎద్దడి, అనంతపూర్ జిల్లా ఎడారిగా మారిపోతుందని భయపడటం, రాయలసీమ రాళ్లసీమగా మారిపోతుంది, వలసలు తప్పవు అనే ఆందోళన, వచ్చిన మూడు నెలల్లోనే విశాఖపట్టణానికి హుదూద్ తుఫాను వచ్చి భీభత్సాన్ని సృష్టించడం, ఈ మూడున్నర సంవత్సరాలుగా చూస్తే మనం చేసిన కృషి గానీ, ప్రజలు చూపించిన సహకారం గానీ, అందరూ పడిన కష్టంతో ఈరోజు మనం ముందుకు పోగలిగాం, నిలదొక్కుగోలిగాం. ఈ సమయంగా రాష్ట్రంలో ఉండే ప్రజలందరినీ మరొక్కసారి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని మీకు తెలియచేసుకుంటున్నాను. దీనిని సాధించడం కోసం ఏడు మిషన్లు పెట్టుకున్నాం. 5 గ్రిడ్లు పెట్టుకున్నాం. 5 ప్రచార ఉద్యమాలతో మనం ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. అదే సమయంలో పబ్లిక్ శాటిస్ఫేక్షన్ 80 శాతం ఉండాలని, ప్రజలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని మనం ముందుకు పోయాం. దీనిలో కూడా కొన్ని నిర్దుష్టమైన టార్గెట్స్ పెట్టుకుని ఒకపక్కన మీరు చూస్తే GVA ఎట్లా ఉండాలి, GSDP ఎట్లా ఉండాలి, sustainable development goals ఎట్లా ఉండాలి, కుటుంబ వికాసం, సమాజ వికాసం కోసం ప్రతీ ఒక్క డిపార్ట్‌మెంటులో key performance indicators పెట్టుకుని ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వాన్ని ఇవ్వాలని మనం ముందుకు పోవడం జరిగింది. అదే సమయంలో మనకు జరిగిన నష్టం వలన మనం అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలంటే పెద్దయెత్తున గ్రోత్ కూడా రావాలి. 12 శాతం సంవత్సరం, సంవత్సరం మనకు పెరుగుదల ఉంటే తప్ప మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేమనే ఉద్దేశంతో ఈ లక్ష్యం కూడా పెట్టుకుని మనం ముందుకు పోయే పరిస్థితికి వచ్చాం.

నేను ఒక్క మాటలో చెప్పాలంటే తొలిరోజుల్లో నేను బస్సులో పడుకున్నాను. బస్సే నా బస, అదే నా ఆఫీసు, అక్కడి నుంచి ఒక ఎస్.ఈ.ఆఫీసు (ఇరిగేషన్) ఉంటే, ఆ ఆఫీసును ఆరోజు క్యాంప్ ఆఫీసుగా

కన్వర్ట్ చేసుకుని అక్కడి నుంచి సమావేశాలు పెట్టుకోవడం జరిగింది. ఒక్కొక్కసారి హైదరాబాద్‌లోని ఆఫీసుల నుంచి ఒక గంట మీటింగుకి ఒక రోజంతా వచ్చేవారు. ఇలాంటి ఎన్నో అవస్థలు పడ్డాం. ఒక్కొక్కసారి హైదరాబాదులో ఉండే వాళ్లు రాలేకపోతే 5 డేస్ వీక్ పెట్టాం. మరొకసారి ఆలోచించి వాళ్లకు ఇళ్లు లేకపోతే ప్రత్యేకమైన వసతినిచ్చి అన్ని విధాలా ముందుకు పోయే పరిస్థితికి వచ్చాం.

2014-15లో 10 నెలలు మాత్రమే అంటే జూన్, 8వ తేదీన నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాను. కానీ 2014-15 లో 9.2 శాతం మనకు గ్రోత్ వచ్చింది. దేశంలోనే రెండవ పెద్ద గ్రోత్ మన రాష్ట్రానికి వచ్చింది. All India level లో సరాసరి గ్రోత్ 7.4 శాతం ఉంది. 2015-16 సంవత్సరంలో 10.60 శాతం మనకు గ్రోత్ వచ్చింది. ఆల్ ఇండియాలో 8.20 శాతం వచ్చింది. 2016-17 లో 11.07 మనకు గ్రోత్ వచ్చింది. ఆల్ ఇండియాలో 7.10 శాతం వచ్చింది. 2017-18 కి మొన్ననే ఎస్టిమేట్ చేశారు. ఆ వివరాలు కూడా నేను వివరిస్తాను. ఆ సంవత్సరం 11.22 గ్రోత్ వచ్చింది. ఆల్ ఇండియా లెవల్లో 6.80 శాతం గ్రోత్ వచ్చింది.

2.10 pm

అయితే మొదటి సంవత్సరం విడిచిపెట్టి మిగిలిన మూడు సంవత్సరాల్లో ఓవరాల్‌గా చూస్తే, మనం 11 పర్సెంట్ గ్రో అయ్యాం. ఆల్ ఇండియా లెవల్లో 7.3 పర్సెంట్ ఉంటే ఓవరాల్‌గా చూస్తే 3.7 పర్సెంటు ఆల్ ఇండియా కంటే అదనంగా గ్రో అయిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. నేను ఎందుకు ఈ విషయం చెబుతున్నానంటే ఈ విజయం నా ఒక్కడిది కాదు. మన అధికారులు, ఉద్యోగులు, రైతులు, ప్రజలు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, కార్మికులు, ప్రజాప్రతినిధులు, పొలం పనులు చేసే కూలీల దగ్గర నుంచి అందరూ కష్టపడ్డారు కాబట్టి, ఒక పట్టుదలతో డబుల్ డిజిట్ గ్రోత్ రావాలి, అందరం కష్టపడాలి, నిలదొక్కుకోవాలి, కసిగా పని చేయాలని మనందరం అనుకున్నాం కాబట్టి ఆ లక్ష్య సాధనలో మనం ముందుకుపోయే పరిస్థితికి వచ్చాము.

అదే మాదిరిగా, ఆ రోజు నవ నిర్మాణ దీక్ష పెట్టుకున్నాము. రాష్ట్ర అవతరణ తర్వాత ఉత్సవాలను పెట్టుకుంటారు. దానికి కూడా మనం నోచుకోలేకపోయాం. అయితే ఉత్సవాలను పెట్టుకోకుండా ఉంటే సమస్య వస్తుందనే ఉద్దేశంతో, నవ నిర్మాణ దీక్షను పెట్టుకొని, ఎక్కడికక్కడ స్ఫూర్తిదాయకంగా ముందు పోవాలనే ఉద్దేశంతో, నవ నిర్మాణ దీక్షను పెట్టుకున్నాం. గడచిన చేదు అనుభవాలను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవడం. అదే సమయంలో అధైర్యపడకుండా ధైర్యంగా ముందుకుపోవడానికి ఏమేమి చేయాల్నో అవన్నీ చేయడం కోసం నవ నిర్మాణ దీక్షను పెట్టుకున్నాం. నవ నిర్మాణ దీక్ష జూన్ 2వ తారీకున పెట్టుకుంటే, జూన్ 8వ తారీకున ఈ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసింది. ఆ ప్రమాణ స్వీకారం చేసిన

రోజున మహా సంకల్పం కూడా పెట్టుకున్నాం. ఈ రెండు కార్యక్రమాలను పెట్టుకొని ఎక్కడికక్కడ స్ఫూర్తినిస్తూ ముందుకుపోయాము. అయితే ఈరోజున ఇంత కష్టపడినా మీరు చూస్తే, 2016-17 తలసరి ఆదాయం, ఇంత కష్ట పడినా, అందరికంటే బాగా మనం గ్రోత్ వచ్చినా రూ.1,23,664, అదే తమిళనాడులో రూ.1,53,263 తెలంగాణాలో రూ.1,55,612, కర్నాటకలో రూ.1,57,474 కేరళలో ఇంకా ఎక్కువ ఉంది. ఆ సంవత్సరం వివరాలు మన దగ్గర లేదు. అంతకు మునుపు సంవత్సరంలో కేరళలో చూస్తే రూ.1,47,000 ఉంది. అన్నింటికంటే హైయస్ట్ ఉంది. అదే మాదిరిగా ఈ నాలుగు సంవత్సరాలు మీరు ఒక్కసారి చూస్తే, 2014-15లో పర్ క్యాపిటా ఇన్‌కం 13.31 పర్సెంట్‌కి మనం పెంచుకున్నాం. 2015-16లో పర్ క్యాపిటా ఇన్‌కం 14.24 పర్సెంట్‌కి పెంచుకున్నాం. 2016-17లో పర్ క్యాపిటా ఇన్‌కం 15.28 పర్సెంట్‌కి పెంచుకున్నాం. 2017-18లో పర్ క్యాపిటా ఇన్‌కం 14.87 పర్సెంట్‌కి మనం పెంచాము. మన తర్వాత మిగిలిన అన్ని రాష్ట్రాలను చూస్తే ఒక సంవత్సరం పెరిగాయి ఒక సంవత్సరం తగ్గాయి. ఎవ్వరు కూడా ఏ సంవత్సరంలో కూడా మనంత పెరగలేదు. ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే, కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా సహకరించిందనే విషయాలను కూడా ఈరోజు నేను మాట్లాడతాను. దాంట్లో ఎక్కడా సందేహం లేదు. అదే సమయంలో మన కష్టంతో మనం నిలదొక్కుకునే ప్రయత్నం చేశాము. ఆ నిలదొక్కుకునే ప్రయత్నం కొంత వరకు ఫలప్రదమైయ్యిందని మరొక్కసారి తమరి ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వేరే రాష్ట్రాలను చూసినప్పుడు, వరుసగా రాష్ట్రం వైజ్‌గా చెబుతాను. తెలంగాణ చూస్తే 12 పర్సెంటు, 9.63 పర్సెంటు, 12.80 పర్సెంటు, తమిళనాడు 11.68 పర్సెంటు, 5.87 పర్సెంటు, 11.19 పర్సెంటు, కర్నాటక 11.64 పర్సెంటు, 7.55 పర్సెంటు, 10.19 పర్సెంటు, కేరళ 12.81 పర్సెంటు, 5.74 పర్సెంటు, 2016-17కి సంబంధించిన వివరాలు Not available. ఇది ఆల్ ఇండియా లెవల్లో చూస్తే మొత్తం 9.31 పర్సెంట్, 8.80 పర్సెంట్ ఈ సంవత్సరం లేటెస్ట్‌గా చూస్తే 9.66 పర్సెంట్. అంటే అక్కడ జనాభాగానీ, గ్రోత్‌గానీ చూసుకున్నప్పుడు వాళ్లకంటే మనం ఎక్కువ గ్రో అవుతున్నాం. అదే సమయంలో మీరు గుర్తు పెట్టుకోవాల్సిదేమంటే, దానిని కంపేర్ చేసుకొని మనకంటే పేదవాళ్లు అక్కడ ఉన్నారు కాబట్టి మీకు ఇవ్వము అనడం అన్యాయం. ఆ రోజు మనం కష్టం చేశాము. విభజన జరిగిన తర్వాత ఆ విభజన వలన మనం నష్టపోయం. ఆ నష్టాన్ని పూర్తిగా భర్తీ చేయాల్సిన బాధ్యత కేంద్రం మీద ఉందని తమరి ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి, కేంద్ర ప్రభుత్వానికి కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇది అయిన తర్వాత ఒక్కసారి మీరు చూస్తే విభజన గురించి ఇంత డీటెయిల్‌గా ఈరోజు మాట్లాడుకోవాల్సి వస్తుందని నేను ఎప్పుడూ ఊహించలేదు. ఎందుకు అంటున్నానంటే, ఒక క్రొత్త

ప్రభుత్వం, ఆ రోజు తెలుగుదేశం పార్టీ ఎన్నికల కంటే ముందు భారతీయ జనతా పార్టీతో పొత్తుపెట్టుకున్నాం. అదే మాదిరిగా ఆరోజు పార్లమెంటులో అందరికంటే దగ్గర నుంచి నేనే ఫాలో అయ్యాను. కంబైన్డ్ ఆంధ్రప్రదేశ్‌లో ఎనిమిది సంవత్సరాల ఏడు నెలలు ముఖ్యమంత్రిగా ఉండటం, 10 సంవత్సరాలు అపోజిషన్ లీడర్‌గా ఉండటం, విభజన జరిగిన సమయంలో ఢిల్లీ వెళ్లి అందరినీ కలవడం, అందరి సహకారం అడగటం. సమన్యాయం చేయమని చెప్పడం. అప్పుడు కేంద్రంలో ఉన్న రెండు పార్టీలు అటు కాంగ్రెస్‌గానీ బీజేపీ గానీ ముందు అనుకున్న ప్రకారం విభజనకు సహకరించారు. కానీ ఆరోజు విభజన చేసింది కాంగ్రెస్ పార్టీ గనుక కనీసం బీజేపీ అయినా న్యాయం చేస్తుందనే ఉద్దేశంతో, ఎన్నికల్లో మనం పొత్తు పెట్టుకున్నాం. ముందుగానే చెప్పడం కూడా జరిగింది. మాకు ఈ కష్టాలున్నాయని చెప్పినప్పుడు కాదు మీరు ఏదైతే అనుకుంటున్నారో మేము చేస్తామంటే, ఆరోజు మనం పొత్తు పెట్టుకొని ముందుకు పోయాం. అయితే ఈరోజు ఇక్కడ చూసినప్పుడు, విభజన చట్టంలో రెండు విషయాలు అందులో స్పష్టంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఒకటి విభజన చట్టంలో ఉండే హామీలు. విభజన చట్టం ఆ రోజు పార్లమెంటులో పెట్టి పాస్ చేసిన చట్టం. అదే సమయంలో పార్లమెంటులో లోక్‌సభకు వచ్చినప్పుడు ఈ బిల్లును పాస్ చేసి, అదే సమయలో రాజ్యసభకు వెళ్లినప్పుడు రాజ్యసభలో బిల్లును ప్రవేశపెట్టినప్పుడు, బీజేపీ మిగిలిన పార్టీలు అడిగితే విధిలేని పరిస్థితుల్లో బిల్లు పాస్ చేసుకోవడానికి ఆనాటి ప్రధానమంత్రి కొన్ని అనౌన్స్‌మెంట్స్ ఇచ్చారు. ఈ రెండు విషయాలను గురించి మనం ఇక్కడ మాట్లాడుకోవాల్సిన అవసరం ఉంది. మొట్టమొదటిసారిగా మీరు చూస్తే, ఆ రోజు ప్రధానమంత్రి ఏదైతే మాట్లాడారో ఆ విషయాలన్నీ నేను ఇక్కడ చెబుతున్నాను.

I would like to make few further announcements in this regard.

1. For purposes central assistance, special category status will be extended to the successor state of Andhra Pradesh comprising 13 districts including the 4 districts of Rayalaseema and 3 districts of North Costal Andhra for a period of 5 years. This will put this state's finances on a firmer footing.

2. The bill already stipulates that the central government shall take appropriate fiscal measures including offer of taxes incentives to the successor state in order to promote industrialization and economic growth in both the states. These incentives will be along the lines extended some of the states.

3. The bill already provides for a special development package for the backward regions of the successor state of Andhra Pradesh in particular for the districts of Rayalaseema and north costal Andhra Pradesh This development package

will be on the lines of KBK Koraput, Kolangari, and Kalahandi. Special plan in Odisha and Bundhelkhand special package in Madhya Pradesh and Uttar Pradesh.

4. I would like to reassure Hon'ble members that if any further amendments are needed to facilitate smooth and full rehabilitation and resettlement for the Polavaram Project, they will be given effect too at the earliest. Our government will execute the Polavaram Project, let there be no doubt about it.

5. The appointed day for the formation of the new state will be so fixed in relation to the notified day, so as to enable preparatory work relating personal, finance and distribution of assets and liabilities to be completed satisfactorily.

6. The resource gap that may arise in the successor state of Andhra Pradesh in the very first year especially during the period between the appointed day and the acceptance of the 14th finance commission recommendations by the government of India will be compensated in the regular union budget for 2014-15. Sir I hope these additional announcements will demonstrate our study fast commitment to not just the creation of Telangana but also to the continued prosperity and welfare of Seemandhra.

2.20 PM

This is the Statement ఆయన ఆరోజు ఇచ్చింది. అయితే, బైఫర్‌కేషన్ యాక్ట్‌లో చాలా ప్రొవిజన్స్ పెట్టారు. ఇంకొక విషయం కూడా ఇక్కడ మనమందరం కూడా గుర్తుపెట్టుకోవల్సింది ఒకటి ఉంది. నేను ఆరోజు ఎక్కడ కూడా రాజీ పడలేదు. ఇంకో ప్రక్క మనం చూస్తే ఇది వారు చెప్పేదానికంటే ముందు మనకు జరిగిన నష్టాలు కూడా ఒకసారి నెమరు చేసుకోవాల్సిన అవసరముంది. 58% జనాభా ఉండే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి 45% రెవెన్యూస్ వచ్చే విధంగా ఆరోజు డివిజన్ అయింది. దాన్ని 14వ ఆర్థిక సంఘం వారు కూడా confirm చేశారు. ఇంకో ప్రక్కన లొకేషన్ వైజ్ ఆస్థుల విభజన చేశారు. మొత్తం ఆస్థులన్నీ హైదరాబాద్‌లో ఉన్నాయి. లొకేషన్ వారీగా అంటే అన్నీ హైదరాబాద్‌కు వచ్చే పరిస్థితికి వచ్చింది. అప్పుల విభజన on the basis of population. అదే సమయంలో కరెంటు వినియోగం ఇక్కడ ఉంటే దాని ప్రకారం ఎక్కడ కూడా కరెంటు ట్రాన్స్‌మిషన్ జరగకుండా వినియోగం బట్టి, consumption ను బట్టి డిసైడ్ చేశారు. ఇంకో ప్రక్కన తిరిగి పన్నులంటే deferred taxation ఉంటుంది. ఆ deferred taxation ఎప్పుడో ఇండస్ట్రీస్ పెడతారు. 10 Years తరువాత మళ్లీ repay చేస్తారు. అలాంటి deferred taxation ఉంటే, ఏదైతే తిరిగి ఇవ్వాల్సింది ఆ tax refund అంతా జనాభా ప్రాతిపదికన పెట్టారు. అంటే ఎవరిపాటి వాళ్లకు వచ్చే పనిలేకుండా వచ్చే పరిస్థితి వచ్చింది. దీని

వల్ల మనకు చూస్తే ఎక్కడైతే లొకేషన్ బేసిస్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు కాబట్టి దాని వల్ల రూ.3,800.00 కోట్లు ఇక్కడ పెట్టుకున్న ఇండస్ట్రీస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ట్యాక్స్ క్రింద పే చేసే పరిస్థితి ఇప్పుడు వచ్చింది. ఆరోజు deferred taxes అన్నీ. అలాంటి పరిస్థితుల్లో ఒకసారి చూస్తే చాలా వరకు దీనివల్ల మనకు నష్టం పెద్దయెత్తున వచ్చే పరిస్థితి వచ్చింది. ఇంకో ప్రక్కన మీరు ఒకసారి ఆలోచిస్తే 9వ షెడ్యూల్, సింగరేణి కాలరీస్ తెలంగాణ రాష్ట్రంలో ఉంది కాబట్టి దాన్ని వాళ్లకు ఇస్తామని చెప్పి 51% వాటాలు వాళ్లకు ఇచ్చారు. అదే సమయంలో Andhra Pradesh Heavy Machinery Engineering Limited ఇక్కడ విజయవాడలో ఉంది. అది ఇక్కడ లొకేట్ అయి ఉంది. 51% shares వాళ్లకు ఇచ్చి, దీన్ని కూడా దానికి సబ్సిడి క్రింద ఇచ్చి అక్కడ లొకేషన్ కాకుండా ఆ షేర్స్ ప్రకారం వాళ్లకు పోయే విధంగా దాన్ని యాక్ట్‌లో పెట్టే పరిస్థితికి వచ్చారు. ఇంకోప్రక్కన ఈరోజున చూస్తే మొత్తం రూ. 30 వేల కోట్లు ఇంకా ఆరోజు barrow చేసినాక ఇద్దరి మధ్యలో అప్పు అంతా డివైడ్ చేయాలంటే ఇంతవరకు డివైడ్ చేయలేదు. మొన్నే రూ. 10 వేల కోట్లు చేశారు. ఇంకా రూ. 20 వేల కోట్లు డివైడ్ చేయాల్సి ఉంది. దీని వల్ల మనకు F.R.B.M. రాలేదు. వడ్డీ కూడా పే చేస్తున్నాం. ఇది సెటిల్ అయ్యే వరకు మనకు ప్రాబ్లమ్ వస్తుంది. పెన్షన్లు అన్నీ జనాభా బేసిస్‌లో డిసైడ్ చేశారు. నేను ఆరోజు, ఈరోజు చెప్పింది ఏమిటంటే, హేతుబద్ధత లేనటువంటి విభజన జరిగింది. దీనివల్ల చాలా నష్టాలు వచ్చాయి. ఒక మాటలో చెప్పాలంటే మనం కట్టుబట్టలతో అక్కడి నుండి ఇక్కడకు వచ్చాం. నెత్తిన అప్పు పెట్టుకుని వచ్చాం. ఇంకా ఎన్నో burdens ఉన్నాయి. కాలేజీలు లేవు. ఇండస్ట్రీస్ లేవు. Infrastructure లేదు. రాజధాని లేదు. ఆ పరిస్థితుల్లో మనం ఇక్కడకు వచ్చాం. అందుకనే నేను ఈరోజున ఇక్కడ మాట్లాడిన అంశాలను మీరు ఒకసారి చూస్తే, ప్రత్యేక హోదా మొదటిది. రాష్ట్రం మొత్తం ఆలోచించే విషయం. ఇప్పుడు కూడా మన మిత్రులందరు కూడా డిస్కస్ చేశారు. ప్రత్యేక హోదా అంశాన్ని ఈసారి గవర్నర్స్ అడ్రస్‌లో కూడా చాలా స్పష్టంగా చెప్పాం. ఆరోజు మీరు చూసినప్పుడు ప్రత్యేక హోదా ఇవ్వాలి అని ప్రధాన మంత్రి గారు చెప్పారు. ఆరోజున చెప్పిన తరువాత కేబినెట్‌లో కూడా మీరు చూస్తే ఇది (ఆ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు వారి చేతిలో ఉన్న పేపర్‌ను సభా స్థానం వైపు చూపించసాగారు) Case No. 109, 2013-14 లో, ''the Cabinet considered the Note, Dated. 1.3.2014 circulated in the meeting from the Ministry of Home Affairs and decided that the Andhra Pradesh Re-organization Act, 2014 (b) amended on the lines proposed in Paragraph 3 of the Note and in Clauses 2, 3 and 4 of Annexure B by introducing an appropriate Bill in the next Session of the Parliament with such changes of drafting and consequential nature as may be considered necessary in consultation with the Legislature Department'' అని పెట్టి, ''the Cabinet further directed the Planning Commission to implement the decision to grant Special Category Status for a period of five years to the successor State of Andhra Pradesh comprising 13 Districts'' అని కేబినెట్‌లో కూడా పాస్ చేసి then they sent it Planning Commission కు పంపించారు. అక్కడ ప్లానింగ్ కమీషన్ వాళ్లు ఆరోజున దానిపై decision తీసుకోలేని పరిస్థితికి వచ్చారు. అయితే, ఈరోజున ఇక్కడ మాట్లాడిన వారందరం కూడా ప్రత్యేక హోదా మనకు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి. ఆరోజు కాంగ్రెస్

పార్టీ ఏకపక్షంగా రాష్ట్రాన్ని విభజించేందుకు నిర్ణయించింది. తెలుగు వారి మనోభావాలు దెబ్బతీశారు. అందుకనే ఆ తరువాత జరిగిన సాధారణ ఎన్నికల్లో మీరు చూస్తే 125 సంవత్సరాల చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను ఆరోజున ప్రజలు చిత్తు, చిత్తుగా ఓడించి గుణపాఠం చెప్పారు. అంటే అంత కసిగా ప్రజలు ఉన్నారు. అంత కోపంగా ప్రజలున్నారు. అలాంటి సమయంలో మళ్లీ ఈ గవర్నమెంట్ వచ్చింది. ఈ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తరువాత భారత ప్రధాన మంత్రి గారు ఇక్కడకు వచ్చారు. ఆయన హామీలు ఇచ్చారు. మనం కూడా హామీలు ఇచ్చాం. తద్వారా ప్రజలకు ఒక నమ్మకం క్రియేట్ చేశాం. అన్యాయం జరగదు, న్యాయం చేస్తామని ప్రజలకు మనం చెప్పాం. మనం వారి మనోభావాలను గౌరవించాల్సిన అవసరముంది. ఇక్కడ చూస్తే, ఈ ప్రత్యేక హోదా అంశాన్ని మీరు చూసినప్పుడు ఏదైతే ముందు ఉండేది కేంద్ర ప్రభుత్వం ఒకే మాట చెబుతోంది. ప్రత్యేక హోదాను మేం ఎవరికీ ఇవ్వడం లేదు. 14th Finance Commission కూడా చెప్పింది. ఇప్పుడు కూడా విష్ణుకుమార్ రాజు గారు చెప్పినప్పుడు ఎవరికీ ఇవ్వలేదనే విధంగా వారు చెప్పారు. అదే విధంగా ఆకుల సత్యనారాయణ గారు కూడా చెప్పారు. అయితే, ఇక్కడ వచ్చింది ఆ పేరు ఇవ్వలేదు. ఆ పేరుతో కొన్ని బెనిఫిట్స్ ఇచ్చారు. ఈరోజున North Eastern States ఉన్నాయి. నార్త్ ఈస్టర్న్ స్టేట్స్‌కైతే August 17, 2016 న ఒక ఆర్డర్‌ను ఇష్యూ చేశారు. ఆ ఆర్డర్ ప్రకారం, ''funding pattern for core schemes. The funding pattern for the eight North Eastern and Himalayan States of Uttara Khand, Himachal Pradesh, Jammu and Kashmir shall be Centre 90% and State 10%, whereas for the rest of the States this ratio shall be Centre 60% and State 40%. For optional schemes, the funding pattern for the eight North Eastern and Himalayan States of Uttara Khand, Himachal Pradesh, Jammu and Kashmir shall be Centre 80% and State 20%, whereas for the rest of the States this ratio shall be Centre 50% and State 50%''.

అధ్యక్షా, ఈ ఫెసిలిటి వాళ్లకు కేంద్రం ఇచ్చినప్పుడు ఇదే ఫెసిలిటీ మనకు ఎందుకు ఇవ్వలేదని ఈ సభ ద్వారా నేను కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

స్పెషల్ క్యాటగిరీ స్టేటస్‌ను ఇవ్వలేదని మీరు చెప్పారు. ఇవ్వలేమని చెప్పారు. నేను ఆరోజు కూడా కేంద్రాన్ని అడిగింది మీరు స్పెషల్ అసిస్టెన్స్ ఇస్తామని అనినప్పుడు వేరే స్టేట్స్‌కు ఏ ఫెసిలిటీస్ అయితే Speicial Category Status క్రింద ఇస్తారో, ఆ ఫెసిలిటీ మాకు ఇవ్వాలి, మీరు పేరు ఇవ్వలేమని అంటే, ఎవరికీ ఇవ్వకపోతే అది వేరే విషయం. అప్పుడు 14th Finance Commission వద్దంటే ఒక విషయం. కానీ ఇచ్చినప్పుడు మాకు తప్పకుండా ఇవ్వాలి అని చెప్పాను తప్ప ఎక్కడ కూడా నేను రాజీ పడే ప్రసక్తే లేదు. ఆ విషయాన్ని నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఈరోజున రెండు పార్టీలు కలిశాయంటే, రాష్ట్ర ప్రయోజనాల కోసమే మేం కలిశాం తప్ప ఇంకొకటి కాదు. నిన్న కూడా మీరు చూస్తే ఒక విషయం తెలుస్తుంది. ఇప్పుడు కూడా మన వాళ్లు మాట్లాడారు.

(ఆ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు వారి చేతిలో ఉన్న పేపర్‌ను సభా స్థానం వైపు చూపించసాగారు)

ఇది వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఎం.పి.లు రాజ్యసభలో వేసిన క్వశ్చన్. ఆ పార్టీ ఎం.పి. గారైన శ్రీ విజయసాయి రెడ్డి గారు అడిగిన క్వశ్చన్ ఎంత దుర్మార్గంగా ఉందంటే, "Whether it is a fact that Government of India is on record to say that Special Category Status is no more an issue and no State should be given or extended Special Category Status and the G.S.T. is implemented and once G.S.T. implemented even Special Category States would not be given any tax incentives". ఈయన క్వశ్చన్ వేస్తే ఇదే అడుగుతున్నారు. అంటే, స్పెషల్ క్యాటగిరీ స్టేటస్ ఎందుకు ఇవ్వలేదు అని అడగలేదు. మీరు ఎవరికీ ఇవ్వడం లేదు కదా! అయితే చెప్పమని అడిగితే, "Yes, Sir, the Central Government had decided that no Special exemption would be granted to Special Category States under the G.S.T. Region. Further even after the implementation of the G.S.T. no tax incentives would be given to Special Category States". అంటే, ముందుగానే ఈయనే అడిగి క్వశ్చన్ తెప్పిస్తారు. అంటే, ఏమిటి?

2.30 PM

దీనిని ఎక్కడకు తీసుకుపోతున్నారు? Second question, So what whether it is also a fact that recently Government of India has extended tax incentives to special category states after implementation of GST overriding its own decision that no tax incentive would be given to special category states under GST and if so the reasons therefor.

B and C, No Sir, under the GST region no exemption has been extended to special category states and all industrial units in such states are required to pay central tax and state tax or integrated tax like a normal unit look at any state. However, Department of Industrial Policy and Promotion (DIPP) vide notification dt. 05.10.2017 has notified a scheme of budgetary support by way of a percentage of refund of central tax or integrated tax paid by the government to those units which were eligible under the erstwhile central excise notification. దీనిమీద మీరు చెప్పింది రూ. 27 వేలకోట్లు 2017 నుంచి 2027 వరకూ డి.ఐ.పి.పి., కేంద్రప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. మనం అదే అడుగుతున్నాము. స్పెషల్ క్యాటగిరీ స్టేటస్‌ను నిజమైన స్పిరిట్‌తో మీరు అమలుచేయండి. దాని ద్వారా ఏమేమి ఇస్తారో చెప్పండి. ఒకటి, 5 సంవత్సరాలు మీరు ఇస్తానని చెప్పారు. ఆ 5 సంవత్సరాలు సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీములు 90:10, ఈఏపీ 90:10, అవి కాకుండా పారిశ్రామిక

ప్రోత్సాహకాలు ఇక్కడ లేకపోతే వేరే రాష్ట్రాలకు ఏవైతే ఇస్తున్నారో ఆ ప్రోత్సాహకాలను మాకు కూడా ఇమ్మని ప్రారంభం నుంచీ మేము అడుగుతున్నాము. దానికే మేము కట్టుబడి ఉన్నాము. ఆ విషయమే నేను పదేపదే అడిగాను తప్ప ఎప్పుడూ కూడా నేను డీవియేట్ కాలేదని మరొకసారి నేను మీకు తెలియజేస్తున్నాను. కానీ, ఇక్కడ వీళ్లు మాత్రం చేసింది చూస్తే, ముందుగానే లాలూచీ పడినట్లు వీళ్లు అడిగే పరిస్థితి వస్తే, ఇది కరెక్టు కాదని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. తేది. 27.11.2017 నాడు దీనికోసం ఒక జీవోను జారీచేశారు. డిపార్టుమెంట్ ఆఫ్ రెవెన్యూ, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం, డి.ఐ.పి.పి. రీఫండ్ చేసే విధంగా ఆ జీవోను జారీచేశారు. దీనికింద నోటిఫికేషన్ ఇచ్చే పరిస్థితికి వచ్చారు. ఆ ప్రయోజనమే మనం అడుగుతున్నాము.

అధ్యక్షా, నేడు ప్రజలంతా ఒక్కటే అడుగుతున్నారు. స్పెషల్ స్టేటస్ అనేది దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ యొక్క హక్కు. ఎట్టి పరిస్థితుల్లో స్పెషల్ స్టేటస్ ద్వారా కేంద్రప్రభుత్వం ముందుకు వచ్చి ఈ రాష్ట్రాన్ని ఆదుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారు. దీనిని మనం కూడా సాధించవలసిన అవసరముంది. ఆరోజు కూడా నేను అడిగినపుడు ఎవరికీ కూడా ఫర్వాలేదని చెప్పినపుడు శ్రీ అరుణ్ జైట్లీ గారిచ్చిన ఒక స్టేట్‌మెంటును కూడా మనం గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. "ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టప్రకారం కేంద్రప్రభుత్వం ఆ చట్టంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని నిర్ణయించింది. రాష్ట్రవిభజన వల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సామర్థ్యాన్ని కోల్పోయింది మరియు పారిశ్రామికంగా కూడా నష్టపోయింది. అప్పటి ప్రధాని డా. మన్మోహన్‌సింగ్ గారు ఇచ్చిన హామీలను ఎన్.డి.ఏ. ప్రభుత్వం నెరవేరుస్తుంది. ప్రత్యేకహోదా అంశంపై 14వ ఆర్థిక సంఘం పేర్కొన్న అవరోధాలను దృష్టిలో ఉంచుకుని అప్పటి ప్రధాని ఇచ్చిన హామీలు అమలైతే చేకూరే లబ్ధితో సమానమైన ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని మేము నిర్ణయించాము. ఈ సహాయాన్ని 5 సంవత్సరాల పాటు రాష్ట్రానికి అందజేస్తామని" చాలా స్పష్టంగా చెప్పారు. నేనేమీ అదనంగా అడగడం లేదు. ఆరోజు ఏవైతే చెప్పారో మీరు వేరే రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్‌ను ఇచ్చినపుడు ఆ పేరుతో కూడా మాకు ఇవ్వండి. ఎట్టి పరిస్థితులలో మీరు ఇచ్చిన ప్రావిజన్లన్నీ అమలుచేయాలని ఈ సభ ద్వారా మరొక్కసారి కేంద్రప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నానని నేను మీద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ నిధులు ఇంతవరకూ రాలేదు. ఈ నిధులు ఇప్పటికి వచ్చివుంటే, 30 శాతం ప్రతి సంవత్సరం సుమారు రూ. 3 వేలకోట్లు నుంచి రూ.3,500 కోట్లు, ఆ నిధులు కనుక వచ్చివుంటే, వెసులుబాటు వచ్చేది. మనకు ఎఫ్.ఆర్.బి.ఎమ్. రిస్ట్రిక్షన్లు మరియు రిసోర్సెస్ క్రంచ్ కూడా ఉన్నాయి. అదే సమయంలో ఈ నిధులు కూడా వచ్చివుంటే, చాలా వరకూ మనం ముందుకు వెళ్లేవాళ్లం. కనీసం నేను ఎన్నోసార్లు కలిసినపుడు నాబార్డు ద్వారా గానీ, హడ్కో సంస్థ ద్వారా గానీ, బ్యాంకుల ద్వారా గానీ నిధులు ఇవ్వాలని లేదా ప్రావిజన్‌లో పెడితే మేము ఉపయోగించుకుని ముందుకు వెళతామని చెబితే,

ఇంతవరకూ వారు ఇవ్వలేదు. అదే ఈరోజు నేను అడుగుతున్నాను. ఎట్టి పరిస్థితుల్లో స్పెషల్ స్టేటస్ అనేది మన హక్కు, ఈ హక్కును గౌరవించవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉందని చెప్పి కూడా నేను మీద్వారా కేంద్రానికి డిమాండు చేస్తున్నాను.

అధ్యక్షా, మరొక విషయం కూడా గుర్తుపెట్టుకోవాలి. భారతీయ జనతాపార్టీ కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. "కేంద్ర సహాయంలో భాగంగా విభజన అనంతరం 5 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకహోదా, భారతీయ జనతాపార్టీ ఆ హోదాను మరో 5 సంవత్సరాల పాటు పొడిగిస్తుందని, అంటే మొత్తం 10 సంవత్సరాల పాటు మీరు (బీజేపీ సభ్యులనుద్దేశించి) పెట్టడం జరిగింది. మరొకపక్క పారిశ్రామికీకరణను ప్రోత్సహించేందుకు పన్ను ప్రోత్సాహకాలను కల్పిస్తూ, కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు వర్తించే విధంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి ఒరిస్సాలోని కోరాపుట్, బలంగీర్, కళహండి, ఉత్తరప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ ప్రత్యేక ప్యాకేజి తరహాలో ఈ ప్యాకేజి ఉంటుంది, విభజన అనంతరం, ఈ సంవత్సరం కలిగే ఆర్థికలోటును కేంద్రమే భరిస్తుంది" అని చాలా స్పష్టంగా మీరు కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. మీరు ఆ రకంగా పెట్టిన విషయాన్ని కూడా మీకు (బీజేపీ సభ్యులనుద్దేశించి) గుర్తుచేస్తున్నాను. కాబట్టి మీరు తప్పించుకోలేరు. మీరు బేషరుతుగా ఢిల్లీకి వెళ్లి గట్టిగా ఫైట్‌చేసి మీరు కూడా ఆ నిధులు తెప్పించగలిగితే మిమ్మల్ని కూడా ప్రజలు గౌరవిస్తారు తప్ప మీరు తప్పించుకోవాలని, మా మీద ఎదురుదాడికి దిగితే మాత్రం ప్రజలు మిమ్మల్ని కూడా క్షమించే పరిస్థితిలో ఉండరు. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి.

(సభలో హర్షధ్వానాలు)

అధ్యక్షా, నాకు ఎవరిమీద వ్యతిరేకత లేదు. ఆనాడు శ్రీ నరేంద్ర మోదీ గారు చేసిన పనులన్నింటికీ ఈ దేశంకోసం అనేక విధాలుగా నేను సహకరించాను. అదే సమయంలో మన రాష్ట్రానికి రావలసిన నిధులు గానీ, ఆరోజు రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఉండే ప్రొవిజన్లు గానీ, ఆనాటి ప్రధానమంత్రి గారు చెప్పిన విధంగా గానీ చేయడం కోసం ఒకసారి కాదు, రెండు సార్లు కాదు, నేను 29 సార్లు ఢిల్లీకి వెళ్లి అందరినీ కలిసి పదేపదే విజ్ఞప్తిచేశాను. మా మంత్రులను, పార్లమెంటు సభ్యులను, అధికారులను కూడా అక్కడకు పంపించాను. ఈరోజు ఎందుకు ఇవన్నీ వచ్చాయో అందరికీ కూడా అర్థం కావలసిన అవసరముంది. మూడు కీలక సందర్భాలలో, ప్రత్యేక హోదా ఇవ్వరు, నిధులు ఇవ్వకుండా చాలా అన్యాయం జరుగుతుందంటే, ఒకరోజు ఒక panic reaction వచ్చింది. కొంతమంది సూసైడ్ నోట్ రాసిపెట్టి ఆత్మహత్యలు చేసుకోవడం మొదలుపెట్టారు. వారు భయభ్రాంతులకు గురికావడం జరిగింది. ఆ సమయంలో నేను ప్రధానమంత్రి గారికి ఫోన్‌చేసి మీరు వెంటనే ఏదైనా

చేయకపోతే ఈ రాష్ట్రంలో చాలా సమస్యలు ఉంటాయని గట్టిగా చెప్పిన తర్వాత ఆయన నన్ను రమ్మని చెప్పడం, నేను ఢిల్లీకి వెళ్లడం, నితి అయోగ్ అధికారులను పిలిపించడం, మొత్తం ప్రజంటేషన్ ఇచ్చాము. అది నితి అయోగ్‌కు పంపించారు కానీ, కోర్ ఇష్యూస్ కంప్లీట్ కాలేదు. వారు ఆనాడు చేసింది, పోలవరం ప్రాజెక్టు రాష్ట్రప్రభుత్వమే చేయాలని, రాష్ట్రప్రభుత్వానికి ఎక్కువ శ్రద్ధ ఉంది కాబట్టి రాష్ట్రప్రభుత్వం ద్వారా అయితే ఈ ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తిచేస్తారనే ఉద్దేశంతో రాష్ట్రానికి ఇమ్మని సిఫారసు చేశారు. ఫండ్ కూడా అంతకుముందే ఉంది. దానిని రీఇటరేట్ చేస్తూ పోలవరం ప్రాజెక్టు ఫండ్ మనకు ఇమ్మని చెప్పారు. కొన్ని రికమెండేషన్లు చేశారు. 4 సంవత్సరాలుగా అక్కడ వచ్చిన రికమండేషన్లు గానీ, చట్టంలో ఉన్న ప్రొవిజన్లు గానీ అమలు కాలేదు.

అధ్యక్షా, ఆర్థికలోటు గురించి ఎన్నికల మేనిఫెస్టోలో వారు కూడా పెట్టారు. ఆనాడు రాష్ట్రపతి పరిపాలనలో రాష్ట్రం ఉండడం, గవర్నరు గారు ఒక లెటర్ రాయడం, ఆ లెటర్ వ్రాసినపుడు మొత్తం ఆయన చెప్పింది ఆ పదినెలలకు సుమారు రూ. 16075 కోట్లకు పైగా లోటు ఉందని, రాష్ట్రవిభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆ డబ్బులు ఇవ్వాలని చాలా స్పష్టంగా చెప్పారు. అదే సమయంలో, 2014-15 సంవత్సరానికి రూ. 2303 కోట్లు ఇచ్చారు.

2.40 pm

ఆ తరువాత మీరు ఆలోచిస్తే.. అనేక విధాలుగా మనం అగ్రికల్చర్ రోల్స్ అన్నీ రద్దు చేశాం. ఇందుకు రూ.3,068 ఒక సారి సాధికార సంస్థకు రూ.4000 కోట్లు ఇచ్చాం. అదే సమయంలో డిస్కాంకు రూ.500 కోట్లు ఇచ్చాం. oldage pensionకు రూ.33891 కోట్లు ఇచ్చామని అది కూడా కొంత గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇవ్వాల్సిన రెండు వందల రూపాయలు కూడా ఒక నెలకు లెక్కించి మిగిలినది అంతా మనం ఓవర్‌గా ఇచ్చామని మొత్తం లెక్కలేసి మొత్తం మీరుచూస్తే మనకు రావాల్సిన డబ్బులు మొత్తం ఇచ్చేశామనే విధంగా, మీకు వచ్చేది మొత్తం చూస్తే, రూ.16,078 కోట్లు కాదు రూ.2,303 కోట్లు ఒక్కసారి ఇచ్చాం, ఒకసారి రూ.500 కోట్లు ఇచ్చారు, ఒకసారి రూ.1176కోట్లు ఇచ్చారు. మొత్తం రూ.3979 కోట్లు ఇచ్చి ఇంకొక రూ.138కోట్లు ఇచ్చినట్లైతే మీకు లెక్క అయిపో తుందనే ఉద్దేశంతో ఉన్నారు.

ఇప్పుడు మనం అడిగితే లెక్కలు ఇవ్వలేదు అని అకౌంట్స్ అని అంటారు. ఏ విధంగా ఉందంటే వడ్డించే వారు మనవాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్నా సక్రమంగా వడ్డన జరుగుతుంది, వడ్డించే వారు మన వాళ్లు కాకపోతే వంకలు చెప్పి ఏదో ఒక విధంగా అన్యాయం జరిగే పరిస్థితి వస్తుంది. ఈ విష

యంలో వంద సార్లు నేను వెళ్లి కేంద్ర మంత్రిని కలిసినా కూడా ఇప్పుడు కూడా మీరేదో అకౌంట్స్ రీ కన్సిడర్ చేయండి.. ఇవన్నీ చెప్పే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ మన అకౌంట్స్ కాదు సీఏజి అకౌంట్స్. సీఏజి ఇచ్చిన అకౌంట్స్.

రెండవది అధ్యక్షా, ప్రభుత్వం-ప్రభుత్వం పనిచేస్తున్నాం, ఆరోజు కేంద్రంలో మీరు ప్రభుత్వంలోకి వచ్చారు. ఓట్ ఆన్ అకౌంట్ అంతకు మునుపు ఉన్న ప్రభుత్వం పెట్టింది, రాష్ట్ర విభజన జరిగింది. ఇక్కడ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రెండు ప్రభుత్వాలు వచ్చాయి. జరిగిన తరువాత మన ప్రాధాన్యతను బట్టి మనం రీ అప్రాప్రియేషన్ పెట్టుకున్నాం. తెలంగాణా ప్రభుత్వం పెట్టుకుంది. అధ్యక్షా ఏవి అయితే రీసోర్సెస్ ఉన్నాయో అవే ఉన్నాయి, మన ప్రాధాన్యతలను బట్టి మనం మార్చుకున్నాం మనకు లోటు బడ్జెట్ రూ.16000కోట్లు ఉంది, రెతులను రుణ విముక్తులను చేయాలనుకున్నాం, మన ప్రాధాన్యతలను బట్టి దానికోసం ముందుకు పోయాం, మనం పెట్టే ఖర్చులు తగ్గించుకోవాలనుకున్నాం పెన్షన్లు ఇవ్వాలనుకున్నాం పెన్షలు ఇచ్చాం. expenditure ఖర్చు చేశాం. మనం PRC Differ చేశాం, ఇప్పటికీ మనం చెల్లించాల్సిన పీఆర్సీ ఇందులో ఉంది పీఆర్సీ రూ.3920కోట్లు ఉంది వారు గట్టిగా డిమాండ్ చేస్తే మరో రూ.4,300కోట్లు కూడా ఇవ్వాలి ఇవన్నీ ఆలోచించి ఉంటే ఇంకా రూ.16,000కోట్లు కంటే ఎక్కువ లోటు మనకు ఉండేది. ఆ పరిస్థితులో ఆనాటి బడ్జెట్ జరుపుకునే పరిస్థితికి వచ్చాం. నేను అందుకనే కేంద్రాన్ని చాలా స్పష్టంగా అనేక సార్లు రిక్వస్ట్ చేశాను. మేము ఇబ్బందుల్లో ఉన్నాం ఈ డబ్బులు మీరు ఇవ్వండి ఈ డబ్బులు ఇస్తే మాకు అభివృద్ధి జరుగుతుంది మొదటి సంవత్సరం పెట్టుబడి ఇవ్వకపోతే ఒక ప్రక్క ఎఫ్ఆర్బిఎం నిల్, మరో ప్రక్క అరకొర నిధులు, మరో ప్రక్క ఆనాటి కేంద్ర ప్రభుత్వం చెప్పినా కూడా డబ్బులు ఇవ్వకపోతే ఎంతటి ఇబ్బందులు ఉంటాయో మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆవిషయాన్ని అడిగాం. అది అయిన తరువాత, నేను అందుకనే మళ్లీ ఒకసారి కేంద్రాన్ని అడుగుతున్నాను. ఆరోజు మీరు చెప్పిన పెద్దమనుష్యుల ఒప్పందం ప్రకారం, ఆనాటి గవర్నరు, సీఏజి చెప్పిన ప్రకారం ఆ డబ్బులు మీరు ఇవ్వాల్సిన నైతిక బాధ్యత కేంద్రం పైన ఉంది. ఇది ఇవ్వాలని ఈ సభ ద్వారా మరొక్కసారి కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నానని కూడా మీకు తెలియజేస్తున్నాను.

(సభలో చప్పట్లు)

మూడవది పోలవరం ప్రాజెక్టు. ఈ పోలవరం ప్రాజెక్టు ఇప్పటిది కాదు, ఎన్నో సంవత్సరాలుగా ఉంది. 1942-1944 రామపాద సాగర్ ప్రాజెక్టు కింద ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషన్ చేశారు. అక్కడ నుండి

1946-1947లో దీనిని డీటైల్డ్ ఇన్వెస్టిగేషన్ చేసి అప్పటి ఎస్ఎస్ఆర్ రేట్స్‌ను చూస్తే రూ.121.87 కోట్లు, అడ్మినిస్ట్రేటివ్ కాస్ట్, ఎస్టాబ్లిష్‌మెంట్ ఇవన్నీ చూసుకుంటే రూ.129 కోట్లు ప్రాజెక్టును తేది.03-04-1980లో మొత్తం వివాదం ఏదైతే ఉందో గోదావరి ట్రైబ్యునల్ అ వార్డు రావడం మధ్యప్ర దేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మూడు రాష్ట్రాలు కలిసి ఆరోజు సంతకాలు చేయడం ఇవన్నీ జరిగాయి. ఇది ఒక హిస్టారికల్ ప్రాజెక్టు. అదే సమయంలో ఇవన్నీ చూసినప్పుడు ఇప్పుడే మిత్రులు చెప్పినప్పుడు లాస్ట్ కేబినెట్‌లో ఇది చర్చకు వచ్చింది. మరలా ఈ ప్రభుత్వం ఏర్పడిన మొదటి మంత్రివర్గ సమావేశంలో చర్చకు వచ్చింది. చివరి మంత్రివర్గ సమావేశంలో జరిగిన చర్చను గమనిస్తే చివర పేరా సబ్ సెక్షన్-3 తేది : 29-04-2014న జరిగిన కేబినెట్ నోట్‌లో ఆర్థిక పరమైన అంశాలుపై మాట్లాడుతూ ఆరోజు వారు చెప్పింది ప్రస్తుత ఏఐబిపి మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోప్రాజెక్టును పర్యవేక్షి స్తుంది. ఐతే ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వమే ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పర్యవేక్షిస్తుంది. ఈ ప్రాజెక్టుపై ఇప్పటి దాక చేసిన ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వ వాటాగా పరిగణనలోకి తీసుకుని మిగిలిన నిధు లను వేగంగా విడుదల చేసి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది. ఏఐబిపి మరియు జాతీయ ప్రాజెక్టు మార్గదర్శకాలకు సడలింపు ఇస్తూ పోలవరం ప్రాజెక్టుపై భవిష్యత్తులో చేసే వ్యయం మొత్తం కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడే ప్రాజెక్టు అథారిటీకి జాతీయ ప్రాజెక్టు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద అందజేయబడును. ప్రస్తుతం ప్రాజెక్టు అంచనా వ్యయం 2010-2011 లెక్కల ప్రకారం 16వేలా 10కోట్లా, 45 లక్షలు కాగా, ప్రాజెక్టు పూర్తి అయ్యే కాలాన్ని బట్టి పెరిగే అదనపు ఖర్చులను, ఆయకట్టు అభివృద్ధి పనులను మరియు ముంపు బాధితులకు మెరుగైన, నాణ్యమైన పరిహారం చెల్లించడం, భూ సేకరణలో పారదర్శకతను పాటించడం, 2013 భూ సేకరణ పునరావాస చట్టం ప్రకారం ఎప్పటికప్పుడు పెరుగుతుంది. పోలవరం ప్రాజెక్టుపై మరియు అథారిటీపై భవిష్యత్తులో చేసే ఖర్చులన్నీ జాతీయ ప్రాజెక్టులకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మినహాయింపు నిధులను ఇచ్చేలా తేదిః 29-04-2014న జరిగిన క్యాబినెట్ నోట్‌లోని 5.03 పేరాలో పేర్కొన్నారు. ఇది తేది : 01-05-2014 కేబినెట్‌లో ఆమోదించి మొత్తం డబ్బులు మేమే పెట్టు కుంటామని ఆ ప్రాజెక్టును ఆరోజు టేక్ ఓవర్ చేశారు. మళ్లా నీతి అయోగ్ అని ఎప్పుడైతే చెప్పారో చెప్పిన తరువాత మనకు హ్యాండ్ ఓవర్ చేసి మీరు ఎగ్జిక్యూషన్ చేయండి మేము ఇస్తామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇందులోనూ కేబినెట్ అంగీకారం మొదటి సారి జరిగిన కేబినెట్‌లో ఏడు మండలాలు గురించి నేను ఆనాడు ఢిల్లీ వెళ్లాను. ఢిల్లో నరేంద్ర మోదీ గారు ప్రమాణ స్వీకారం చేస్తు న్నారు మనం ప్రమాణ స్వీకారం చేసేందుకు సమయం ఉంది. నోటిఫికేషన్ వచ్చింది మన రాష్ట్రం జూన్

02వ తేదీన రెండుగా విడిపోయింది ఆయన ప్రమాణ స్వీకారం చేసింది 26వ తేదిన, నేను ఆనాడు ఢిల్లీ వెళ్లి రాజనాథ్ సింగ్ గారికి, వాళ్లకు చెప్పింది మీరు కనుక ఈ ఏడు మండలాలు మాకు ఇవ్వకపోతే, నేను ప్రమాణ స్వీకారం చేయను అని చెప్పాను. ఒకవేళ ప్రమాణ స్వీకారం చేసినా పోలవరం సాధ్యం కాదు కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో ఆ ఏడు మండలాలు ఇస్తేనే నేను ప్రమాణ స్వీకారం చేస్తాను లేకపోతే లేకపోతే Assembly standstill ఉన్నా, _stouts ఉన్నా తప్పదని గట్టిగా చెప్పిన తరువాత మొదటి కేబినెట్‌లో ఆ అంశం చేర్చి ఆ ఏడు మండలాలు మనకు ఇచ్చారు. నేను అనేక సందర్భాలో ఆవిషయంలో కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశాను, కృతజ్ఞతలు తెలియజేసుకున్నాను. అందులో ఏ మాత్రం అనుమానం కూడా లేదు అని మరొక్కసారి తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, అదే సమయంలో కేంద్ర మంత్రి మండలి అంగీకారం మళ్లీ తేదిః15-03-2015 ఇందులో ఇవన్నీ ప్రాజెక్టుల గురించి చర్చించారు. తేదిః15-03-2015న జరిగిన కేబినెట్ సమావేశపు నోట్ 5.07 ప్రకారం ఈ విధంగా నిర్ణయాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం సముచితమవుతుందని, నీతి అయోగ్ ఉపాధ్యక్షుడు చేసిన సిఫార్సుల నేపథ్యంలో ఈ ప్రాజెక్టును భారత ప్రభుత్వం తరఫున తామే నిర్మిస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని భారత ప్రభుత్వం అంగీకరించింది. భారత ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణంలో తేదిః01-04-2014 తరువాత చేపట్టిన ఇరిగేషన్ పనులను పరిధుల మేరకే నూరు శాతం నిధులు ఇస్తుంది. ఆ తేది నాటికి ఉన్న ఇరిగేషన్ కాంపోనెన్ట్ పూర్తిగా అది పరిమితమై ఉంటుంది. ఇప్పటికే విడుదల చేసిన నిధులకు మించి తేదిః 01-04-2014నకు ముందు చేసిన పనులకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు ఇవ్వడం జరుగదు. 01-04-2014నకు ముందు చేసిన పనులలో ఏదైనా వ్యత్యాసాలు పెరిగినా అవన్నీ తరువాత ఎస్టిమేట్స్ కూడా 01-04-2014 పెట్టుకుని ఏదైతే ఎస్టిమేట్స్ ఉన్నాయో ఆ ఎస్టిమేట్స్‌కే మేము ఇస్తామని ఏదన్నా ఉంటే మనలనే పెట్టుకోమని కూడా నిర్ణయించారు. దానికి కూడా నేను ఎందుకంటే ప్రాజెక్టు వాళ్లదే అయినా మనం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసుకోవాలనే ఉద్దేశంతో ఈరోజు చూస్తే ప్రతీ సోమవారాన్ని నేను పోలవారంగా మార్చుకున్నాను.

2.50PM.

నెలకొకసారి వర్చువల్ ఇన్స్పెక్షన్‌కి వెళుతున్నాను. అదే సమయంలో ఇక్కడ సమీక్షలు చేస్తున్నాను. నెలకొకసారి ఫిజికల్ ఇన్స్పెక్షన్‌కి వెళుతున్నాను. ఇక్కడ వర్చువల్ ఇన్స్పెక్షన్ చేస్తున్నాను. ప్రాజెక్టుకి అనేక సమస్యలు వచ్చాయి. అనేక సందర్భాల్లో చర్చించుకున్నాము. కడాన దానిని ట్రాక్‌లో

పెట్టి ఎట్టి పరిస్థితిలో అయినా పూర్తి చేయాలని ఒక పద్ధతి ప్రకారం తీసుకెళ్తున్నాము. ఇప్పటి వరకూ Government of India మొత్తం ఎంత డబ్బులు ఇచ్చారంటే, మొత్తం మీరు ఒకసారి చూసినప్పుడు మనం before National Project గా స్టార్ట్ చేయక మునుపు మనం రూ.5,135.87 కోట్లు ఖర్చు పెట్టాము. ఇది మన వాటా కింద తీసుకున్నారు. మనం ఇప్పటివరకూ, ఈ సంవత్సరం జనవరి వరకూ ఖర్చు పెట్టింది రూ.7,918 కోట్లు. టోటల్‌గా ఈ ప్రాజెక్టు మీద ఇప్పటికి రూ.13,054 కోట్లు ఖర్చు పెట్టాము. నిన్నటివరకూ రూ.5,349.70 కోట్లు ఇచ్చారు. నిన్న కూడా రూ.417 కోట్లతో కలిపి మొత్తం వాళ్లు ఇచ్చింది రూ.5,349 కోట్లు. ఇంకా రూ.2,565 కోట్లు మనకు ఇవ్వాలి. అందులో ఒరిజినల్ ఎస్టిమేట్ ప్రకారం, డిపిఆర్-1 ప్రకారం రూ.1800కోట్లు ఇవ్వాలి. మళ్లీ డిపిఆర్-2 చేయాలి, దానిని అప్రూవ్ చేయాలి. టోటల్ ప్రాజెక్టుకు రూ.58,000 కోట్లు అవుతుంది. ఆ రూ.58,000 కోట్లలో రూ.16,000 కోట్లు పోతే రూ.42,000 కోట్లు అదనంగా అవుతుంది. ఇందులో ఒక్క ల్యాండ్ అక్విజిషన్‌కి, ఆర్ అండ్ ఆర్ కే రూ.32,000 కోట్లు అవుతుంది. అది ఆరోజే మొదటి కేబినెట్‌లో చెప్పారు. కొత్తగా వచ్చిన చట్టం ప్రకారం ఇది పెరుగుతుంది. ఆ డబ్బులు పూర్తిగా ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వంపైన ఉంది. ఇప్పుడు మనకు ఇన్ని ఇబ్బందులున్నా, ఈరోజు మీరు చూస్తే ఇంకా మనకు రూ.2,568 కోట్లు రావాలి. ఇప్పుడు ఈ ప్రాజెక్టులో రూ.1808 కోట్లు ఉంది. ఇంకోపక్కన రూ.750 కోట్లు ఉంది. ప్రతీ ఒక్క సంవత్సరం మీరు ఒకసారి చూస్తే రూ.3,000 కోట్లు సంవత్సరానికి మనం ముందు అడ్వాన్స్ పెట్టి డబ్బులన్నీ ఖర్చు పెడుతున్నాము. దీనివల్ల వడ్డీ కూడా మీరు ఒకసారి చూసుకుంటే, ఒక రెండు, మూడు వందల కోట్ల రూపాయలు వడ్డీ కూడా అవుతుంది.

ఇంకోపక్కన అధ్యక్షా, నిన్న కొన్ని లీకులు కూడా చూశాను నేను. ఆ లీకులు చూస్తే మేమేదో UCs లు ఇవ్వలేదు, రూ.12,000 కోట్లు డబ్బులు ఇచ్చాము, ఈ 12,000 కోట్లకు యూసిలు ఇవ్వలేదని నిన్న కూడా లీకు చేసే పరిస్థితికి వచ్చారు అధ్యక్షా. నేను ఒకటే కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఈ సమయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు తన చేతిలోని పేపర్‌ను సభకు చూపిస్తూ)

ఈరోజు ఇక్కడ మీ అందరికీ, ప్రజలకు, మీడియాకు కూడా చూపిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం రూ.4,932 కోట్లకు యు.సి. పోలవరం, ఢిల్లీకి పంపించాం, పోలవరం అథారిటీ ద్వారా పంపించాము. ఈ డేట్లు కూడా మీరు చూస్తే, మొత్తం డిఫరెంట్ డేట్లలో మీరు చూసినప్పుడు రూ.1582.56 కోట్లు తేదీః16.02.2018న పంపించాము. అదేమారుగా ఇంకోపక్కన చూస్తే రూ.1582 కోట్లు construction

of Polavaram మొత్తం తేది:09.02.2018న పంపించాము. ఇంకోపక్క తేది:21.9.2017లో పంపించాము. మొత్తం పోలవరం ప్రాజెక్టు పనిచేసిన తర్వాత మాకు రియింబర్స్‌మెంటు వస్తుంది. పోలవరం అథారిటీకి ఎప్పటికప్పుడు అన్ని అకౌంట్స్, అటు వన్ స్టేజ్ అయితే మొత్తం ల్యాండ్ అక్విజిషన్ డీటెయిల్స్ అన్నీ కేంద్రానికి కావాలంటే మొత్తం కట్టలు కట్టి మొత్తం వాళ్ల ఆఫీస్‌కి పంపించి, మీరు వెరిఫై చేసుకోండి, డబ్బులు ఇవ్వండని చెప్పి చాలా స్పష్టంగా డిమాండ్ చేశాము. ఇప్పుడు కూడా మొత్తం పంపించే పరిస్థితికి వస్తున్నాము.

ఇంకో మాట కూడా మీరు గుర్తు పెట్టుకోవాలి. కేంద్రప్రభుత్వం నిన్న మాట్లాడినప్పుడు ఒక మాట మాట్లాడారు. ఇది కూడా మనం చూస్తే, మొత్తం ఫండ్స్ ఇచ్చాం, రూ.12,892 కోట్లు ఇచ్చాం, మాకు ఎక్కడా యు.సి.లు రాలేదని మాట్లాడారు. ఈ రూ.12,800 కోట్లు కూడా నిన్న ఇచ్చిన రూ.400 కోట్లతో కలుపుకుంటే వస్తుంది. రెవెన్యూ డెఫిసిట్ రూ.3,979కోట్లు ఇచ్చారు. దీనికి యు.సి.లు అవసరం లేదు. మనకు ఇవ్వాల్సిన డబ్బులు డెఫిసిట్ ఫైనాన్స్ అది. రూ.16,000 కోట్లు అడిగాం, ఇచ్చింది రూ.3,979 కోట్లే ఇచ్చారు. పోలవరానికి రూ.5,363 కోట్లు అడిగాం, పని అయింది, దానికి ఇవ్వాలి. ఎంత ఇచ్చారో నేను యు.సి.లు కూడా మీకు చూపించాను.

కేపిటల్‌కి రూ.1500 కోట్లు ఇచ్చారు. రూ.1,508 కోట్లకి యు.సి.లు సబ్మిట్ చేశాం, ఇంకొక పక్కన విజయవాడ, గుంటూరుకు రూ.1,000 కోట్లు Under Ground Drainage కి, డ్రింకింగ్ వాటర్‌కు ఇచ్చారు. అవి రెండూ పనులు అవుతున్నాయి. అవి కూడా పంపిస్తాము.

బ్యాక్‌వార్డ్ ఏరియాకి రూ.946.40కోట్లకు యు.సి.లు తేది:25.01.2018న పంపించాం. All UCs, ఇక్కడ నా దగ్గర ఒకసారి మీరు చూస్తే ఇది New Capital City కి తేది:28.12.2017లో యు.సి. పంపించాము. అదేమారుగా ఇంకొకపక్కన ఇది storm water storage, sewerage water కి రూ.22.97 శాతం అయితే అవి కూడా మన కన్నబాబుగారు వాళ్లకి పంపించారు. బ్యాక్‌వార్డ్ ఏరియాస్‌కు సంబంధించి తేది:31.01.2018లో మొత్తం యు.సి.లు ఏవైతే ఉన్నాయో ఎప్పటికప్పుడు పంపించి ఈ డబ్బులు డ్రా చేస్తున్నాము.

ఇంకొక పక్కన రూ.350 కోట్లు, అంతకుమునుపు డబ్బులు వస్తే, ఫిబ్రవరి 15న ఇవన్నీ యు.సి.లు కూడా అంతకుమునుపు సంవత్సరమే పంపించాము. అంటే ఇక్కడ నేను చెప్పేది ఎప్పటికప్పుడు యు.సి.లు పంపిస్తున్నాము. యు.సి.లు పంపించిన తర్వాతనే డబ్బులు ఇస్తున్నారు. కొన్ని అనవసరమైన వాటికి యు.సి.లు మనం పంపాల్సిన అవసరం లేదు, డెఫిసిట్ ఫైనాన్స్ వాటికి. కానీ

యు.సి.లు పంపించలేదు కాబట్టి, మేము డెఫిసిట్ ఫైనాన్స్ గాని, మిగిలిన డబ్బులు గానీ ఇవ్వటం లేదని చెప్పటం కరెక్టు కాదు అని కూడా ఈ సందర్భంలో నేను స్పష్టం చేస్తున్నాను.

ఇది కాకుండా పోలవరం ప్రాజెక్టులో కొంతమంది చాలాసార్లు కూడా క్వశ్చన్ చేశారు. నేను ఒకటే అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు 16 ప్రాజెక్టులు దేశమంతా కూడా నేషనల్ ప్రాజెక్టులు జరుగుతున్నాయి. పోలవరంలో ఇప్పటికి రూ.4,927 కోట్లు మనకు ఇచ్చారు. ఇంకొక పక్కన Kosi Khurd Irrigation Project, Maharashtra లో రూ.2,987 కోట్లు ఇచ్చారు. అదేమారుగా ఇంకోపక్కన Shapur Kandi Dam Project, Panjab లో రూ.26 కోట్లు ఇచ్చారు. ఇంకోపక్కన Sarayu Nahar Pariyojana project, Uttar Pradesh లో రూ.1159 కోట్లు ఇచ్చారు. Teesta Barrage Project కు రూ.178 కోట్లు ఇచ్చారు. మిగిలిన ప్రాజెక్టులన్నీ ఒక్క పైసా కూడా డ్రా చేయలేదు. ఇంకా investigation stage లో ఉన్నాయి. ఆరోజు, ఈరోజు నా ఆలోచన ఒకటే. పోలవరం ఆంధ్రప్రదేశ్‌కు ఒక వరం. ఈరోజు పోలవరంలో ఒక భాగమైన రైట్ మెయిన్ కెనాల్ పూర్తిచేసుకున్నాం, పట్టిసీమ పెట్టాం. 100 టిఎంసీ నీళ్లు కృష్ణాకు తీసుకురాగలిగాం, కృష్ణా డెల్టాను కాపాడుకోగలిగాం. ఇక్కడ వాడే నీళ్లు శ్రీశైలంలో పెట్టుకుని రాయలసీమకు పంపించాము కాబట్టి కరవును నివారించగలిగాం. అనంతపురం కరవుగా, ఎడారిగా మారిపోతున్న జిల్లాను పూర్తిగా పరిరక్షించుకోగలిగాము అంటే ఈ ప్రభుత్వం యొక్క ముందు చూపు తప్ప ఇంకొకటి లేదు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఆ విషయం మనం గుర్తు పెట్టుకోకుండా, ఈరోజు పోలవరం గురించి ఇంకా చాలామంది మాట్లాడుతున్నారు. నేను చాలాసార్లు స్పష్టంగా చెప్పాను. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి అవసరం. ఎట్టి పరిస్థితిలో ఈ ప్రాజెక్టు పూర్తిచేయాల్సిన అవసరం ఉంది. ఇది ఒక జీవ నాడి. ఇది రాష్ట్రానికి ఒక వరం. ఈ ప్రాజెక్టు పూర్తిచేసుకుంటే తప్ప మనకు భవిష్యత్తు లేదు. తప్పకుండా పూర్తి చేసుకోవాలనే ఒక దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నామని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

అందుకనే అధ్యక్షా, ఇంకోపక్కన "రైల్వే జోన్". రైల్వే జోన్ ఇస్తామని చాలా స్పష్టంగా చెప్పారు. షెడ్యూల్-13, మౌలిక వసతులు 8లో భారత రైల్వే నూతనంగా ఏర్పడుతున్న రాష్ట్రాల్లో విభజన జరిగిన తేదీ నుంచి ఆరు నెలల లోపు కొత్త రైల్వే జోన్ ఏర్పాటు కొరకు పరిశీలించి, సదరు పరిశీలన మేరకు సత్వరం నిర్ణయం చేయవలెను. ఎన్ని ఏండ్లు అయ్యిందండీ, నాలుగు సంవత్సరాలు, ఎందుకు ఇవ్వలేకపోతున్నారు? మనం ఏమి అడుగుతున్నాం. ఈ రాష్ట్రంలో ఉండే డివిజన్స్ అన్నీ పెట్టుకుని,

విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు ఉన్నాయి. ఇవన్నీ పెట్టుకుని ఒక రైల్వే డివిజన్‌ని ఏర్పాటు చేయమంటే కమిటీల పైన కమిటీలు వేశారు. ఇంతవరకూ నిర్ణయం చేసే పరిస్థితి రాకుండా పోయింది. ఆ విషయం మళ్లీ స్పష్టంగా అడుగుతున్నాం. విశాఖపట్నంలో మనం నిర్ణయించుకున్నాం. ఎట్టి పరిస్థితిలో రైల్వే జోన్ అనేది ఆరోజు ఏవిధంగా అయితే మనందరం కూడా విశాఖపట్నం ఉక్కు కోసం పోరాడామో అదే సందర్భంలో ప్రతీ ఒక్కరి యొక్క ఆలోచన, ఎట్టి పరిస్థితిలో విశాఖపట్నంలో రైల్వే జోన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇది ఇవ్వాలని ఈ సభ ద్వారా మరొక్కసారి గట్టిగా డిమాండ్ చేస్తున్నాం.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

3.00 PM

ఇంకోపక్కన Greenfield Crude Oil Refinery, Petro Chemical Complex, Cracker Complex, GAIL-HPCL రెండూ కలిపి చేస్తామని చెప్పి ఆరోజు చెప్పారు. దీనిపై నాలుగైదు సమావేశాలు పెట్టుకున్నాం, నేను కూడా వెళ్లాను, వీటిని కేంద్ర ప్రభుత్వం పూర్తి చేసే పరిస్థితుల్లో లేదు. దీనిపై ఐఆర్ఆర్ అడుగుతున్నారు. మనం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టు వల్ల ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం.. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే సంవత్సరానికి రూ.1,750 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి సీజీఎస్టి క్రింద, ఐజీఎస్టి క్రింద వారికి ఆదాయం వస్తుంది. అలాంటప్పుడు దీనికి కావలసింది, ఏదైతే viability gap funding ఉందో అవన్నీ ఇచ్చి వాళ్లే చేయాల్సి ఉంది. అందుకే వాళ్లు 14 శాతం ఐఆర్ఆర్ అడిగారు. అది కుదరదని చెప్పాం. పెండింగ్ పెట్టారు. ఎప్పటికైనాసరే ఈ ప్రాజెక్టు ఇవ్వాలని ఆరోజు యాక్ట్‌లో పెట్టారు. యాక్ట్‌లో పెట్టనటువంటివి వేరే రాష్ట్రాల్లో రాజస్థాన్‌లో 12 శాతం ఐఆర్ఆర్ అడిగారు, మనకు వచ్చేటప్పటికి 14 శాతం అడిగే పరిస్థితికి వచ్చారు. నేను ఆ విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పాను. ఎట్టి పరిస్థితుల్లో ఆ రిఫైనరీ, క్రాకరి వస్తే ఆ ప్రాంతంలో ఉద్యోగాలు వస్తాయి, ఆదాయం వస్తుంది, మన యువతకు ఉద్యోగాలు వస్తాయని మీకు నేను తెలియజేస్తున్నాను.

ఇంకో పక్క అమరావతి, అమరావతి విషయానికి వచ్చినపుడు, ఆరోజు హైదరాబాదులో చర్చ వచ్చినపుడు నేను ఒక మాట చెప్పాను. కాంగ్రెస్ నాయకులు నాతో సవాలు చేశారు. సవాల్ చేసినపుడు నేను చెప్పింది ఏమంటే, హైదరాబాదు లాంటి సిటి కట్టుకోవాలంటే ఐదు లక్షల కోట్ల రూపాయలు అవుతుంది. 20 సంవత్సరాలు అవుతుంది. చెన్నై, హైదరాబాదు, బెంగళూరు, ముంబాయి, ఢిల్లీలల్లో అనేక రకాలైన R&Ds, Institutions, Educational Institutions, Eco system develop అయ్యింది

రాష్ట్రాలకు ఆదాయం వచ్చే పరిస్థితులు వచ్చాయి. ఈ సందర్భంలో మనం కూడా అలాంటి సిటిని కట్టుకోవడం తప్పా అని నేను అడుగుతున్నాను.

ప్రతి రాష్ట్రాలకు ఒక బ్రహ్మాండమైన మహానగరాలు ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఒక మంచి సిటి కావాలనుకోవడం తప్పు లేదని నా అభిప్రాయం. అందుకే నేను చెప్పాను, ఇది ఒక క్రైసెస్, ఈ సంక్షోభాన్ని ఒక అవకాశంగా మార్చుకొని భారతదేశంలోని నంబర్ వన్ సిటిగా అమరావతిని చేస్తామని ఆరోజే చెప్పాను. దాని ప్రకారం మనం ముందుకు పోతున్నాం.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అయితే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు తిరుపతిలో చెప్పిన మాటను మనం గుర్తుపెట్టుకోవాలి. ఢిల్లీ కంటే మించిన సిటిగా చేయడానికి సహకారం అందిస్తామని ఆరోజు ఆయన చెప్పారు. చాలా స్పష్టంగా చెప్పారు. చంద్రబాబు నాయుడు గారికి అనుభవం ఉంది, హైదరాబాదులో ఒక మంచి సిటిని నిర్మాణం చేశారు. కాబట్టి అనుభవంతో ఢిల్లీ కంటే మించిన సిటిని కట్టుకోడానికి నేను సహకరిస్తానని చాలా స్పష్టంగా చెప్పారు. ఆ విషయంను ఈరోజు నేను అడుగుతున్నాను. దీనికి గాను మనకు ఇచ్చింది రూ.2,500 కోట్లు ప్లస్ రెండు మునిసిపాలిటీలకు రూ.500 కోట్లు, రూ.500 కోట్లు చొప్పున డబ్బులు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఈ రూ.2,500 కోట్లతో మనం చూస్తే... బెంగళూరుకు నిన్ననే రూ.17,000 కోట్లు ఇచ్చారు. ముంబాయి, మహారాష్ట్రకు కూడా పెద్దయెత్తున ఆర్థిక సహాయం చేశారు. Greenfield project కు రైతులు ముందుకొచ్చారు. మొత్తం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చూస్తే Rs.42,500 crores trunk infrastructure గానీ land pooling కి ఇచ్చిన land loan infrastructure గానీ పూర్తి అయ్యే పరిస్థితి వస్తుంది. దీన్ని మనం అడిగాం. డీపిఆర్లు పంపిచాం. కానీ వారు రూ.1,500 కోట్లు ఇచ్చారు. దానికి కూడా మరలా నెపం పెట్టే పరిస్థితికి వస్తున్నారు. మనం యూసీలు ఇవ్వలేదని చెబుతున్నారు. యూసీలన్నీ ఇచ్చాం, ఎక్కడ కూడా లేట్ చేసే పరిస్థితులు లేవని నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇప్పటికే చాలా ప్రాజెక్టులకు టెండర్లను కూడా పిలిచాం. పనులు కూడా ముమ్మరంగా అవుతున్నాయి. వాటినన్నింటినీ పూర్తి చేసుకుంటే ఇక్కడ ఒక economic activity వస్తుంది. ఒక సిటి నిర్మాణం అవుతుంది. దీనికోసం మనం ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. ఈరోజు నేను కేంద్ర ప్రభుత్వాన్ని కోరేది, ఈ ప్రాజెక్ట్ రూ.42,935 కోట్లు, మౌలిక సదుపాయాలకు మాత్రం మనం టెండర్లను పిలవాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేయాలంటే చాలా అవుతుంది.

హైదరాబాదు, బెంగళూరు ఇతర సిటీల మాదిరిగా తయారుకావాలంటే సమయం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం ఉదారంగా ముందుకు వచ్చి ఈ అమరావతి నిర్మాణానికి సహకరించవలసిందిగా మరొక్కసారి మీ ద్వారా, ఈ సభ ద్వారా కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నానని తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఇంకోపక్కన జాతీయ విద్యా సంస్థలు. 11 విద్యాసంస్థలను అనౌన్స్ చేశారు. మొత్తం రూ.11,600 కోట్లు విలువ చేసే 2,900 ఎకరాల భూమిని మనం ఇచ్చాం. కాంపౌండ్ వాల్ కట్టుకోడానికి రూ.130 కోట్లు ఇచ్చాం. ఐఐటి తిరుపతికి రూ.3,500 కోట్లు కావాలి. ఇంతవరకు దానికి చాలా నామమాత్రంగా నిధులు ఇచ్చారు. దానికి రూ.100 కోట్లు ఇచ్చారు. రూ.100 కోట్లు చొప్పున రూ.3,150 కోట్లు పూర్తి చేయాలంటే ఎన్ని సంవత్సరాలు అవుతుందో లెక్కవేస్తే దగ్గరదగ్గర 30, 35 సంవత్సరాలు అవుతుంది. ఆ పీరియడ్లో మనం చూసే పరిస్థితి రాదు. ఎన్ఐటి, తాడేపల్లి గూడెంకు ఆరోజు మనం మంచి భూమి ఇచ్చాం. అది ఇప్పుడు వాసవి ఇంజనీరింగ్ కాలేజీలో ఉంది. ఇది ఎప్పటికి పూర్తి అవుతుంది. దానికి రూ.60 కోట్లు ఇచ్చారు. రూ.60 కోట్లు చొప్పున, రాబోయే రోజుల్లో రూ.460 కోట్లు ఖర్చు పెట్టాలంటే ఎన్ని సంవత్సరాలు అవుతుందని అడుగుతున్నాను.

ఇంకోపక్కన ఐఐఎం, విశాఖపట్నం కు రూ.692 కోట్లు కావాలి, రూ.45 కోట్లు ఇచ్చారు. IISER, Tirupati రూ.1,613 కోట్లు కావాలి, రూ.74 కోట్లు ఇచ్చారు. అగ్రికల్చర్ యూనివర్శిటికి రూ.1,500 కోట్లు కావాలి రూ.135 కోట్లు ఇచ్చారు. అదేకాకుండా ఈప్రాజెక్టును Central University క్రింద ఇస్తామని చెప్పి, కాదు ఒన్ టైం ఇస్తాం, మీరే పెట్టుకోమనే పరిస్థితికి వచ్చారు. బిహార్లో మాత్రం Agricultural University, Central University క్రింద ఇచ్చే పరిస్థితికి వచ్చారు. ఐఐపిఈకు రూ.665 కోట్లు కావాలి గానీ రూ.53 కోట్లు ఇచ్చారు. ఐఐటిడిఎం, కర్నూలులో ఐఐఐటికి రూ.450 కోట్లు కావాలి, రూ.23 కోట్లు ఇచ్చారు. All India Institute of Medical Sciences, Mangalagiri కి రూ.1,618 కోట్లు కావాలి, టెండర్లు పిలిచారు, ఎప్పటిలోపల పూర్తి చేస్తారో చెప్పలేకపోయారు. Tribal University ఇంకా బిల్లే పాస్ కాలేదు. Central University ఇంకా బిల్లే పాస్ కాలేదు. మనం ల్యాండును ఇచ్చాం. ఎన్ఐడియం, విజయవాడ, ఇది జాతీయ విపత్తు నిర్వాహణ సంస్థ దీనికి కూడా రూ.70 కోట్లు కావాలి, ఇంకా ఆ నిధులు ఇచ్చే పరిస్థితుల్లో లేరు.

మొత్తం 11 సంస్థలకు మొత్తం ప్రాజెక్టు కాస్ట్ చూస్తే మనం రూ.11,673 కోట్లు విలువ చేసే భూమిని ఇచ్చాం. కానీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది ఇప్పటికి రూ.421 కోట్లు ఇచ్చారు. 2911 ఎకరాల

భూమిని ఇచ్చాం. దాదాపు రూ.11,500 కోట్లు కావాలి, దానికి గాను రూ.421 కోట్లు ఇస్తే ఎప్పటికి పూర్తి కావాలి. కాంపౌండ్ వాల్స్‌కు రూ.130 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. మన దగ్గర డబ్బులు లేకపోయినా సకాలంలో ఇవ్వాలని ఇచ్చాం. ఇవన్నీ పూర్తి చేయకపోతే మన పిల్లలు నష్టపోతారు. అందుకే మేము పదే పదే చర్చించాం. గట్టిగా అడిగాం. ఎక్కువ మాట్లాడితే యాక్ట్‌లో పది సంవత్సరాలు పెట్టారు. ఇంకో ఇరవై సంవత్సరాలలో చేస్తాం అనే పరిస్థితికి వస్తున్నారు తప్ప చిత్తశుద్ధితో వీటిని పూర్తి చేద్దామన్న ఆలోచన రావడం లేదు. అందుకే ఈ సభ ద్వారా డిమాండ్ చేసేదేమంటే, విద్యా సంస్థలన్నీ ఒక టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టుకొని వీటిని పూర్తిగా పూర్తి చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవలసిందిగా మీ ద్వారా, ఈ సభ ద్వారా, ప్రజల ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నానని తెలియజేస్తున్నాను.

ఇంకోపక్కన దుగరాజపట్నం పోర్టు, ఇది కూడా యాక్ట్‌లో చాలా స్పష్టంగా ఉంది. ఇప్పుడు సాధ్యం కాదంటున్నారు. ఎందుకు సాధ్యం కాదని నేను అడుగుతున్నాను, ఎందుకు చేయలేకపోతున్నారు, దీనికి ఏవిధంగా చేస్తారు అని అడిగితే దానికి ప్రత్యామ్నాయం చెప్పే పరిస్థితుల్లో లేరు. ఏదైనా అడిగితే మనలను అకౌంట్ అడుగుతున్నారు. దీనివల్ల లేనిపోని సమస్యలు వస్తాయి తప్ప, క్లియర్‌గా ఏది సాధ్యం, ఏది అసాధ్యం, ఏమి చేయాలో చెప్పే పరిస్థితి రావలిసిన అవసరం ఉంది. కాబట్టి దుగరాజపట్నం పూర్తి చేయాలి. ఇది యాక్ట్‌లో ఉంది. దానిని కూడా పూర్తి చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి.

3.10PM

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సీట్లు గురించి తొమ్మిదవ పాయింట్‌లో ఉంది. రెండు రాష్ట్రాల స్టెబిలిటీ కోసం ఆంధ్రప్రదేశ్‌లో 175 నుంచి 225 సీట్లు, తెలంగాణాలో 119నుంచి 153సీట్లు పెంచమని అడిగాం. దీనికి ఒక్క పైసా కూడా ఖర్చు లేదు. ఇది కూడా చేయడానికి కేంద్రానికి మనసు రావడం లేదు. దీని గురించి నేను అడగను కూడా అడగను. నేనేదో సీట్లు కోసం అడిగానని అనుకుంటున్నారనే ఉద్దేశంతో నేను అడిగే పరిస్థితిలో లేను. యాక్టులో పెట్టింది కూడా మీరు అమలు చేయకపోతే ఏమనాలో మనమే ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. కాబట్టి ప్రజల దృష్టికి తీసుకువస్తున్నాను తప్ప నేను డిమాండ్ చేసే పరిస్థితిలో లేనని మీకు తెలియజేస్తున్నాను.

అదేమారుగా పన్నుల విధానం, నేను ఆరోజు చెప్పాను. ఆరోజు ఉమ్మడి రాష్ట్రంలో మొత్తం అక్కడ ఉండే డబ్బులు మనకు రావాలి. కానీ అక్కడ రిజిస్టర్ చేసుకున్నారు కాబట్టి ఆ డబ్బులు అంతా

వాళ్లకు వెళ్లే పరిస్థితికి వచ్చింది. మనకు రూ. 3800కోట్లు రావాలి. ఇది వాళ్లకు వస్తుంది. ఒక ఉదాహరణ చెబుతున్నాను. ఒక్క కృష్ణపట్నం హైదరాబాదులో రిజిస్టర్ అయింది. కాబట్టి 93కోట్ల రూపాయలు కృష్ణపట్నం వాళ్లు తెలంగాణా ప్రభుత్వానికి కడుతున్నారు. Because defect in tax payment. లోప భూయిష్టమైన యాక్టు. ఆ యాక్టును అమలు చేసినప్పుడు, ఇక్కడ అన్యాయం జరిగినప్పుడు ఒక పెద్దన్న పాత్రలో కేంద్రప్రభుత్వం ఉన్నప్పుడు ఈ డబ్బులు ఇవ్వవలసిన బాధ్యత ఉందా లేదా అని అడుగుతున్నాను. ఆ విషయాన్ని నేను చాలా స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాను. లెటర్స్ పంపించాం. ఇంకా కేంద్రప్రభుత్వం మనకు ఇచ్చే పరిస్థితిలో లేదు. ఇది కూడా పరిష్కారం చేయవలసిన అవ సరముంది. కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం ఉంది. ఈవిషయంలో కూడా మూడు నాలుగు సార్లు కమిటీ వేశారు. ఇది పాజిబిలిటీ ఉందని ఒక అసెస్‌మెంట్‌కి వచ్చారు. ఇంతవరకు దానిని కూడా పూర్తి చేసే పరిస్థితి లేదు. దానిని కూడా నిర్ణయం చేయలేకపోతున్నారు. ఇది కూడా చేయవలసిన అవసర ముంది.

ఇంకొకపక్కన మీరు చూస్తే, విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్. ఈరోజు దీనికోసం మనం చూసినప్పుడు.. ఈ చెన్నై-విశాఖపట్నం ఇండస్ట్రియల్ కారిడార్‌లో విశాఖపట్నంలో నక్కపల్లి, అచ్యుతాపురంలో 7640ఎకరాలు ఇచ్చాం. మచిలీపట్నంలో 12,140ఎకరాలు చూపిస్తున్నాం. అవసరమైతే అక్వైర్ చేసి ఇవన్నీ చేస్తామని ఒక నోటు ఇస్తే.. కాళహస్తి, ఏర్పేడులో 11వేల ఎకరాలు, దొన కొండలో 11వేల ఎకరాలు చూపించి ఇవన్నీ చేయమని కోరాం. కానీ, ఢిల్లీ-ముంబాయి కారిడార్‌లో కేంద్రప్రభుత్వం డబ్బులు ఇచ్చింది. మొత్తం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వంద బిలియన్ యూఎస్ డాలర్స్, 8 Investment Regions, 6 స్టేట్స్, ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వీటన్నిటికీ 49శాతం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఈక్విటీ కింద ఇచ్చింది. జెబి ఐసి 26శాతం, హడ్కో 19.9శాతం ఇచ్చారు. ఐఐఎఫ్‌సిఎస్ 5శాతం ఇచ్చారు. మనది మాత్రం 17వేల కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వం బడ్జెటరీ 5 సంవత్సరాలకు పెట్టే పరిస్థితికి వచ్చారు. ఇక్కడ మొత్తం మనం అప్పు తీసుకునే పరిస్థితికి వచ్చాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇవ్వడం లేదు. మనమే అప్పు తీసుకునే పరిస్థితికి వచ్చాం. అక్కడ ఏవిధంగా అయితే ఇస్తున్నారో ఇది యాక్టులో కూడా పెట్టాం. విసిఐసి యాక్టులో పెట్టి, ఆ యాక్టు ద్వారా మనకు న్యాయం చేస్తారని, ఇండస్ట్రియల్ యాక్టివిటీని క్రియేట్ చేస్తా రని చెప్పారు. కాబట్టి అది ఇవ్వాల్సిందిగా కూడా నేను కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని మీకు తెలియజేస్తున్నాను.

విశాఖపట్నం–విజయవాడ మెట్రో. ఈ రెండు మనం చూస్తున్నాం. విశాఖపట్నంలో అయితే మెట్రోకి వీళ్ళు డబ్బులు ఇస్తారో ఇవ్వరో తెలియకుండా, ఇప్పుడు ప్రైవేటుకి పోయే పరిస్థితికి వస్తున్నాం. ఆ మెట్రో వచ్చినప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వయబిలిటి గ్యాప్ ఫండింగ్ ఇవ్వాల్సిన అవసరముంది. విజయవాడ అయితే వీలుకాదని చెప్పారు. ఇది లైట్‌మెట్రోకి వెళ్లమంటే, మళ్లి రివైజ్ చేసుకున్నాం. ఇప్పుడు లైట్ మెట్రో ఏవిధంగా చేయాలనో దీనిని కూడా వర్క్ అవుట్ చేసే పరిస్థితికి వచ్చాం.

ఇంకొకపక్క రాజధాని అమరావతికి ర్యాపిడ్ రైల్ గానీ, రోడ్డు కనెక్టివిటీ కోసం పెట్టారు. అది హైదరాబాదు నుంచి తెలంగాణా జిల్లాల నుంచి, అదేమారిగా అమరావతి అనంతపురం ఎక్స్‌ప్రెస్ కొత్తగా క్రియేట్ చేశాం. అందులో కూడా ల్యాండ్ అక్విజిషన్ మనల్నే చేయమని, మనల్నే పెట్టుకోమని అంటున్నారు. దీనికి కూడా సమస్యలు ఉంటాయి. కానీ కొంచెం ఉదారంగా ముందుకు వచ్చి పూర్తి చేయవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వంపైన ఉంది.

వెనుకుబడిన జిల్లాకు సహాయం. నేను ఇంతకుముసుపే చదివి వినిపించాను. దీంట్లో మీరు చూస్తే. **Bundelkhand package** ని ఉత్తర్‌ప్రదేశ్‌కి, మధ్యప్రదేశ్‌కి డిఫరెంట్‌గా ఇచ్చారు. మనకు మాత్రం 1200కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పి జిల్లాకు 50కోట్ల రూపాయల చొప్పున 6సంవత్సరాలు 300 కోట్ల రూపాయలు అంటే 7జిల్లాలు 2100కోట్ల రూపాయలు ఇస్తామని అన్నారు. ఈసంవత్సరం అయితే అది కూడా రావడం లేదు. వీళ్లకు మనకంటే ఎక్కువ వచ్చింది. మనం చూసినప్పుడు దగ్గరదగ్గర 4645కోట్ల రూపాయలు ఇప్పటికే వారు డ్రా చేశారు. ఉత్తరప్రదేశ్‌కు 2110కోట్ల రూపాయలు, మధ్యప్రదేశ్‌కు 2774కోట్ల రూపాయలు డ్రా చేసే పరిస్థితికి వచ్చారు. ఆ నిష్పత్తిలో మనకు కూడా ఇవ్వవలసిన అవసరముంది. దీనికి కూడా పూర్తిగా ఇచ్చి ఆదుకోవాల్సిందిగా కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఇంకొకపక్కన మీరు చూస్తే, డిస్కంకి సంబంధించి తెలంగాణా నుంచి డబ్బులు రావాలి. మనం కరెంటు వాళ్లకు ఇచ్చాం. 5732కోట్ల రూపాయలు దానిని కూడా మనం తెచ్చుకోవాల్సిన అవసరముంది. షెడ్యూల్ 9, 10 ఈ రెండు కూడా చూస్తే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ ప్రకారం షెడ్యూల్ 9,10 పూర్తి చేయాలి. షెడ్యూల్ 9 అయితే యాక్టివిటీ జరుగుతుంది. షెడ్యూల్ 10లో ఆరోజు చాలా స్పష్టంగా చెప్పింది. ఒక యాక్టులో పెట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర

ప్రభుత్వం లేదా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చట్టంలోని 10వ షెడ్యూల్‌లో పేర్కొన్న పది సంస్థలకు సంబంధించి ఏ రాష్ట్రంలో అవి ఉన్నప్పటికి, అవి లేని మరో రాష్ట్ర ప్రజలకు వాటి సౌకర్యాలు కొనసాగించాలి. విభజనకు ముందు ఏ సౌకర్యాలు అయితే ఆ ప్రాంత ప్రజలకు ఉన్నాయో, అవి కల్పించలేని పక్షంలో ఆ కాల వ్యవధికి తగిన నిబంధనలు మరియు షరతులకు రెండు ప్రభుత్వాలు ఏడాది లోపు ఒప్పందంలోకి రావాలి. ఈ కాలవ్యవధి ఒప్పందంలోకి రానిపక్షంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలని చెబుతూ ఈ ఆస్తుల పంపకంకి వచ్చినప్పుడు సుప్రీంకోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చారు. ఇవి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఖర్చు పెట్టారు. రెండు రాష్ట్రాలు సమానంగా జనాభా ప్రాతిపదిక పైన పంచుకోవాలని ఆదర్శాలు ఇస్తే తెలంగాణా రెఫ్యూజ్ చేయడం, కేంద్రప్రభుత్వంకి వెళ్లడం. వాళ్లు కూడా సరిగా స్పందించకపోతే ఇప్పుడు సుప్రీంకోర్టు కంటెప్ట్ కింద పోయే పరిస్థితికి వచ్చింది. ఇలాంటివి అన్ని ఒకసారి చూసినప్పుడు గ్రేహౌండ్స్ నిన్ననే ఒకటి సెలెక్టు చేసి శాంక్షన్ చేశారు. 219కోట్ల రూపాయలు ఇచ్చారు. నేను అడిగాను ఈ సందర్భంలో.. ఈరోజు మొత్తం యాక్ట్‌ను గానీ, విభజనకు గానీ సమీక్ష చేసే పరిస్థితికి వచ్చాం. నేను కేంద్ర ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను. నేను దీని కంటే మించి నేనేమి అడగడం లేదు. విభజన యాక్టులో ఏమి పెట్టారు. మా ఆర్థిక పరిస్థితి ఏమిటి. అదే సమయంలో ఏదైతే మీరు ఆరోజు పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేసినప్పుడు ఇప్పుడు ఫైనాన్స్ మినిస్టర్ ఆరోజు ప్రతిపక్ష నాయకుడు. ఈరోజు వైస్ చైర్మన్, వైస్ ప్రెసిడెంట్ – చైర్మన్ ఆఫ్ ది హౌస్, ఆరోజు ప్రతిపక్షంలో ఉన్నారు. వీళ్లు పోరాడారు. ఇప్పుడు కూడా చెబుతున్నారు పోరాడానని. ఎస్. పోరాడి పెట్టిన తరువాత ఎందుకు మీరు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అడుగుతున్నాను. ఎందుకు ఉదాసీనత అని అడుగుతున్నాను. ఈరోజు అన్ని రాజకీయ పార్టీలు అడుగుతున్నాయి. ఇది ఇవ్వండీ. ఇది అన్యాయం. ఆరోజు వీళ్లు పోరాడారు. మళ్లీ పోరాడుతున్నారు. ఇది కరెక్టు కాదు అని అందరూ చెప్పినప్పుడు ఎందుకు కేంద్రప్రభుత్వం కనికరించడం లేదు. ప్రతిపక్షం వాళ్లు చెబుతున్నారు... ఎవరైతే ఆరోజు రాష్ట్రానికి అన్యాయం చేసిన వాళ్లు రేపు మేము వస్తూనే మొదటి సంతకం ప్రత్యేక హోదాకి పెడతామని చెప్పే పరిస్థితిలో రాహుల్‌గాంధీ గారు ఉంటే ఎందుకు మనం ఆరోజు ఒప్పుకున్నా గానీ ఇవ్వలేకపోతున్నారని నేను అడుగుతున్నాను. అదే నా డిమాండ్, మీరు అర్థం చేసుకోవాలి. నాలుగు సంవత్సరాలు నేనొక ఆవేదనతో, బాధతో, కష్టాలు ఉన్నాయి, సమస్యలు ఉన్నాయి. అయినా కూడా ఓపికగా వెళ్లాలని చెప్పి నేను వెళ్లాను. ఒకసారి కాదు రెండు సార్లుకాదు. 29సార్లు నేను వెళ్లాను. 29సార్లు వెళ్లి ఇన్ని సార్లు అడిగితే కనీసం కనికరం లేకుండా ఇప్పటికీ పరిష్కారం చేయకుండా.. ఈరోజు మీరు చెబుతున్నారు. ఈరోజు అన్ని ట్రాన్స్‌పరెంట్, ఇవన్నీ రహస్యాలు ఏమి లేవు. వేరే ప్రాజెక్టులు ఇచ్చారని మీరు మాట్లాడుతున్నారు.

వేరే ప్రాజెక్టులు ఇస్తే మనం డిస్కస్ చేద్దాం. నేను ఒకే విషయాన్ని కోరుతున్నాను. ఈరోజు మీరు వేరే ప్రాజెక్టులు ఇస్తే, మన రాష్ట్రానికి ఎంత ఇచ్చారు, వేరే రాష్ట్రాలకు ఎంత ఇచ్చారు, జనాభా దామాషా ప్రకారం ఎట్లా ఇచ్చారు. ఏయే రాష్ట్రాలకు ఏవిధంగా కేంద్రం న్యాయం చేసిందో దాని గురించి చర్చ చేయ డానికి నేను సిద్ధంగా ఉన్నానని నేను మీకు తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

నేను ఫెడరల్ స్పూర్తికి లోబడి ఉన్నాను. అటు కేంద్రం ఉండాలి, ఇటు రాష్ట్రాలు ఉండాలి, రాష్ట్రాలు సహకరించుకోవాలి. సహకరించుకొని ముందుకు పోవాలని ఆలోచిస్తున్నాను తప్ప ఎక్కడా కూడా దానికి భిన్నంగా నేను లేను. రెండవది నేను ఈ దేశంలో ఇప్పుడు కాదు ఎప్పటి నుంచో ప్రమోట్ చేస్తున్నాను.

మ.3.20

ఏ రాష్ట్రాలు కష్టపడి పనిచేస్తున్నాయో, ఏ రాష్ట్రాలు సంపద సృష్టించేందుకు ముందుకు వస్తు న్నాయో అలాంటి రాష్ట్రాలను పీనలైజ్ చేయవద్దని ఇపుడే కాదు వాజ్‌పేయ్ గారు ప్రధానమంత్రిగా ఉన్న ప్పటినుంచి నేను పోరాడుతున్నాను. గతంలో నేను జనాభా విషయంలో పోరాడి పార్లమెంట్ సీట్ల డీలి మిటేషన్ వచ్చినపుడు వారితో గట్టిగా పోట్లాడి 1991 జనాభా ప్రాతిపదికన చేసేటట్లు చేశాను. ఏ గ్రాంటు ఇవ్వాలన్నా అదే కొలబద్ధగా ఉండాలని, డీలిమిటేషన్ కూడా ఆవిధంగా జనాభా ప్రాతిపదికన మాత్రమే చేయాలని గట్టిగా పట్టుబట్టి చేపించాను తప్ప నేను ఎక్కడా వెనక్కిపోలేదు. నేను కష్టపడకుండా కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడుతున్నానని కొందరు అంటున్నారు. నేను ముఖ్యమంత్రిగా ఉండగా హైద రాబాదు నగరాన్ని అభివృద్ధి చేశాను, అపుడు కూడా కేంద్రంపై ఆధారపడలేదు. అపుడు హైదరాబాదు అభివృద్ధికి అంతా కేంద్ర ప్రభుత్వమే నిధులిచ్చిందని కొందరు అనుకుంటున్నారు. అపుడు పనికి ఆహార పథకంలో పెద్దఎత్తున బియ్యం మాత్రం కేంద్రం నుంచి తీసుకొన్నాం. దానిని కూడా రాష్ట్రాభివృద్ధికొరకే వినియోగించాం తప్ప కేవలం పాలసీల ద్వారానే సేకరించాం. కేంద్రం విమానయానరంగంలో ఓపెన్ స్కై పాలసీ తీసుకొచ్చారు. అపుడు మాత్రమే విదేశాలనుంచి విమానాలు ఇక్కడకు వచ్చాయి. మొట్టమొదటి సారిగా హైదరాబాదులో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి క్లియరెన్స్ ఇచ్చారు. దేశంలోనే అది మొట్టమొద టిది. ఆ తరవాతే బెంగళూరు, ముంబై, ఢిల్లీ విమానాశ్రయాలు వచ్చాయి. అదేవిధంగా ప్రైవేట్‌లో మొట్ట మొదటి పవర్ ప్రాజెక్ట్‌లు కెవికె, ఆ తరవాత జివికె, స్పెక్ట్రమ్ వచ్చాయి.

గతంలో హైదరాబాదు ఔటర్ రింగ్ రోడ్డుకు కూడా కేంద్ర ప్రభుత్వంనుంచి నిధులు తెచ్చుకో లేదు. అప్పుగానే తెచ్చుకున్నాం, ఐఎస్‌బి కానీ, సైబరాబాద్ కానీ, రోడ్ల వెడల్పుగానీ ఆరోజు చేయగ

లిగాం. ఈరోజు కూడా నేను కోరేది రాష్ట్రం నష్టపోయింది కాబట్టి మేం కష్టాలలో ఉన్నాం కాబట్టి ప్రజలంద రూ బాధలలో ఉన్నారు కాబట్టి మా హక్కులు కావాలని మేం కోరుతున్నప్పుడు కేంద్రం కూడా ఉదా రంగా ముందుకు వచ్చి ప్రజలను గౌరవించాల్సిన బాధ్యత వారిపై ఉందని మరొకసారి తెలియజేస్తు న్నాను. నిన్నా, మొన్న కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక లీక్ రావడంతో బాధ వేస్తున్నది. సాక్షాత్తూ పార్ల మెంట్‌లోనే గౌరవ ప్రధానమంత్రిగారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఎన్టీ రామారావు గారు తెలుగుదేశం పార్టీ పెట్టారని చెప్పారు. తెలుగువారిని అవమానించకపోతే తెలుగుదేశం పార్టీ వచ్చేది కాదని సాక్షాత్తూ ప్రధానమంత్రిగారే స్వయంగా పార్లమెంట్‌లో చెప్పారు. నిన్నా, మొన్న తెలుగు వారి ఆత్మగౌరవం అంటున్నారు, తరవాత తమిళ ఆత్మగౌరవం, ఒరియా ఆత్మగౌరవం అంటే ఏమి చేయాలని అంటున్నారు. ఆవిధంగా లీకులిచ్చే పరిస్థితి వచ్చింది. అలా చేయడం న్యాయమా? మాకు అన్యాయం జరిగింది, ప్రజలు బాధలలో ఉన్నారు కాబట్టి అడుగుతున్నారు. నేను కూడా ప్రజలను కన్విన్స్ చేయాలి.

ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వంలో మిత్రపక్షంగా ఉండి ఎందుకు చేశామంటే, నేను చేసే పనులలో ఎక్కడా లోపం లేకుండా చేసుకుంటూనే కేంద్రం మనకివ్వవలసిన న్యాయపరమైన హక్కులకోసం నిరంతరం పనిచేస్తున్నాను తప్ప ఎక్కడా రాజీపడే అవసరం లేదు. నిన్న, మొన్న కొంతమంది తెలిసీ తెలి యకుండా మాట్లాడుతున్నారు. లాలూచీ రాజకీయాలు నా జీవితంలో లేవు. ఎవరినైనా గౌరవంగా చూస్తాను, అందరితోనూ బాగుంటాను. ఒక మాటలో చెప్పాలంటే ఈ దేశంలో సీనియర్ నాయకులలో నేను మొదటి స్థానంలో ఉంటాను. అది ప్రజలు నాకిచ్చిన గౌరవం. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా ఉన్నాను, పది సంవత్సరాలు ప్రధాన ప్రతిపక్షనేతగా ఉన్నాను. ప్రతి రోజూ ప్రజలకు అందుబాటులో ఉండడానికే ప్రయత్నించాను. ప్రజలు నాకిచ్చిన గౌరవాన్ని తెలుగుజాతి ఎవరికీ ఇవ్వ లేదు. జీవితంలో పూర్తిగా తెలుగుజాతికి రుణపడి ఉంటాను తప్ప ఎవరికీ రుణపడిలేను. తెలుగుజాతి కోసం పనిచేస్తాను.

జాతీయ రాజకీయాలలో నేను కూడా ప్రముఖ పాత్ర పోషించాను. తెలుగుదేశం పార్టీ కేంద్రంలో నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్‌లను కేంద్రంలో ఏర్పాటుచేసింది. రాజకీయాలలో ఒడిదుడుకులు ఉంటాయి, సీట్లు పోతుంటాయి, వస్తుంటాయి. ఆటువంటి క్లిష్ట సమయాలలో కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలి. నిన్న, మొన్న కొందరు మాట్లాడుతూ నామీద కేసులున్నాయని చెబుతున్నారు. నామీద ఏ కేసులూ లేవు. నాపైన 26కేసులు పెట్టి రాజశేఖరరెడ్డిగారు సర్వవిధాలా ప్రయత్నం చేశారు. సోనియా గాంధీగారు ఇంకా చాలా విధాలుగా ప్రయత్నించారు. ఎవరూ కూడా నామీద కేసులను నిరూ పించలేకపోయారు. నిప్పులాగా బతుకుతున్నాను. నేనెవ్వరికీ భయపడే పరిస్థితి ఉండదు. నా జీవితం తెరచిన పుస్తకం. కాబట్టి నాకూ ఏ బాధా లేదు. నేనందుకే ప్రతిరోజూ ఆలోచిస్తున్నాను. నేను మనస్సా

క్షిగా పనిచేస్తున్నాను. ఏవిధంగానూ భయంలేదు. రాత్రి ఇంటికెళ్లి పడుకుంటే ఆరు గంటలు గాఢంగా నిద్రపోతాను. అదే కావాలని నేను ప్రతిరోజూ దేవుణ్ని కోరుకుంటాను. నేను చేసే పనిని ఒక పద్ధతి ప్రకారం చేస్తాను. కేవలం ప్రజలకోసం పనిచేస్తాను, ఎక్కడా తప్పులు చేయను. నేనెవ్వరికీ భయపడే పరిస్థితి లేదు. ఒక్క కేసుకూడా నామీద పెట్టలేకపోయారంటే అది నా వ్యక్తిత్వం. విద్యార్థి దశ నుంచి నా మీద ఎటువంటి కేసులూ లేవు.

కేంద్రంపై భారం వేసి, కేంద్రం ఏమీ చేయలేదు కాబట్టి నేను ఏమీ చేయలేకపోతున్నానని చెప్పడానికి నేను సిద్ధంగా లేను. నేను ఈ రాష్ట్రంలో నవనిర్మాణ దీక్ష, మహాసంకల్పం, జన్మభుమి, మా ఊరు లాంటి కార్యక్రమాలను తీసుకుని అనునిత్యం ప్రజలతో ఉంటున్నాను. పరీక్షలు రాసిన విద్యార్థి మార్కుల కోసం వేచి ఉంటాడో నేను కూడా అలాగే మూడు నెలలకొకసారి జీఎస్‌డీపీ ఏమైనదని అనలైజ్ చేసుకొని ఎక్కడ తప్పులున్నాయో తెలుసుకొని కలెక్టర్ల సమావేశం నిర్వహించి ముందుకు వెళ్తున్నాను.

2014-15లో మన రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులున్నా గ్రోత్‌రేటు విషయంలో భారతదేశంలో రెండో స్థానంలో ఉన్నాం, 2015-16లో 10.60శాతంతో మొదటిస్థానానికి వచ్చాం. 2016-17లో 11.07శాతంతో రెండో స్థానంలో ఉన్నాం. 2017-18లో 11.02శాతానికి వచ్చాం. జాతీయస్థాయిలో చూస్తే 7.4శాతం, 8.2శాతం, 7.1, 6.6శాతం వరసగా గ్రోత్ వచ్చిందంటే మనవల్లే ఎక్కువగ్రోత్ వచ్చింది. జాతీయస్థాయిలో గ్రోత్ రేటు 7.3శాతం ఉంటే మన రాష్ట్రంలో 11శాతం ఉంది. 3.71శాతం దేశం కంటె మనం అదనంగా సాధించాం. గత సంవత్సరం వర్షపాతం దాదాపు 30శాతం తక్కువగా నమోదైనది. ఈ సంవత్సరం కూడా 14శాతం తక్కువ వర్షపాతం నమోదైనది. గత సంవత్సరం మన రాష్ట్రంలో 14.91శాతం గ్రోత్ రేటు దేశంలోనే ఎక్కువనగా వచ్చింది. ప్రస్తుత సంవత్సరం వ్యవసాయంలో 17.76శాతం వచ్చింది. కంటిన్యూగా మన రాష్ట్రంలో రెండంకెల వృద్ధి రేటు రావడం, వ్యవసాయం స్టెబిలైజేషన్‌కు వచ్చిందంటే రాబోయే రోజులలో వ్యవసాయంలో ఎటువంటి సంక్షోభం అయినా ఎదుర్కొనే స్థితికి వచ్చాం. వర్షపునీటిని ఇంకింపజేసి భూగర్భజలాలను పెంచాం. నదుల అనుసంధానం చేశాం, సుస్థిరమైన అభివృద్ధితో ముందుకు వెళ్తున్నాం. ఒకపక్క వృద్ధిరేటును పెంచడమే కాకుండా సస్టైనబుల్ డెవలప్‌మెంట్‌కోసం ప్రపంచవ్యాప్తంగా మానిటర్ చేసినట్లుగా 17గోల్స్, సబ్‌గోల్స్ పెట్టుకొని మానిటర్ చేస్తున్నాం. మరొకపక్కన కుటుంబ వికాసం, సమాజవికాసం కొరకు కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పెట్టుకొని వెళ్తున్నాం. ఇంకొకపక్కన వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికొరకు ఎక్కువ శ్రద్ధ పెట్టాం.

ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న భావనపాడు పోర్టు నిర్మాణంకొరకు మొన్ననే ఎంఓయూ చేసుకున్నాం. తొందరలోనే ప్రారంభిస్తారు కాబట్టి అది కూడా పూర్తవుతుంది. చాలా తక్కువ తలసరి ఆదాయం ఉండే శ్రీకాకుళం జిల్లాలో భావనపాడు పోర్టు వస్తుంది. ఆ జిల్లాలో వంశధార, నాగా

వళి ప్రాజెక్టులు పూర్తవుతున్నాయి. అవన్నీ పూర్తయితే శ్రీకాకుళం జిల్లా బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది.

అనంతపురం జిల్లాకు కియా మోటార్స్‌తోబాటు బిఈఎల్ వస్తున్నాయి. అనంతపురం జిల్లాలో కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఎనర్జీ విశ్వవిద్యాలయం, జాతీయ కస్టమ్స్ అకాడమీ, నార్కోటిక్స్ వస్తున్నాయి.

3.30 PM

విజయనగరంలో ట్రైబల్ యూనివర్సిటీ వస్తున్నది. భోగాపురం ఎయిర్‌పోర్టు వస్తున్నది. చిత్తూరు జిల్లాలో శ్రీసిటీ వస్తున్నది. శ్రీసిటీ మొదలుకుని తిరుపతి వరకు ఒక ఇండస్ట్రియల్ హబ్‌గా తయారై అటు కృష్ణపట్నం ఇవన్నీ కవర్ అయ్యే పరిస్థితి వస్తున్నది. అంటే వెనుకబడిన ప్రాంతాలకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇటీవల కొంత మంది మాట్లాడుతున్నారు. ఈరోజు రాయలసీమలో చరిత్రలో ఎప్పుడూ జరగని అభివృద్ధి ఈ ప్రభుత్వం చేసి చూపించింది. నీళ్లిచ్చాం. హార్టీకల్చర్ హబ్‌గా చేస్తానని చెప్పాం. దానికి శ్రీకారం చుట్టాం. ఆ పనులు జరిగే పరిస్థితి వస్తున్నది. ఇండస్ట్రీలు కూడా తెస్తున్నాం. మొన్న నేను చూశాను. కొంత మంది సెంటిమెంట్‌ను మరలా రైజ్ చేసే పరిస్థితికి వస్తున్నారు. ఈరోజున రాష్ట్రం బాగా వెనుకబడి ఉంది. మనమందరం పని చేయాలనుకుంటే, పని చేయనీయకుండా మరలా లేనిపోని సెంటిమెంట్స్ తీసుకుని వస్తే ఏదో జరుగుతుందనే ఉద్దేశంతో ఉన్నారు. ఈరోజు రాయలసీమ గానీ, ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. రాష్ట్రమంతా శ్రద్ధ పెట్టాం. ఈ జిల్లాల్లో పర్ క్యాపిటా ఇన్‌కం తక్కువ ఉంది. సమస్యలు ఉన్నాయి. అలాంటి సమస్యలను మూడున్నర సంవత్సరాల్లో అధిగమించి ఈరోజున బ్రహ్మాండంగా ఇండస్ట్రీలు ఎక్కడైనా వస్తున్నాయంటే రాయలసీమలో ఎక్కువ వస్తున్నాయి. దానికి కారణమేమిటంటే ఒక ప్రక్కన బెంగళూరు ప్రాక్సిమిటీ అనంతపూర్, హైదరాబాద్ ప్రాక్సిమిటీ కర్నూలు, చెన్నైకి పక్కన చిత్తూరు జిల్లా, నెల్లూరు జిల్లాలున్నాయి. కాబట్టి ఈ మూడు ప్లేసెస్‌ని ఆధారంగా తీసుకుని పెద్దయెత్తున ఇండస్ట్రీలకు వెళ్లే పరిస్థితికి వచ్చాం. విశాఖపట్టణంలో హుదూద్ తుపాను తరువాత ఒక మేజర్ హబ్‌గా తయారయ్యే పరిస్థితి వచ్చింది. విశాఖపట్టణం నుంచి శ్రీకాకుళం వరకూ అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ఈ ప్రభుత్వం ఉందని నేను మీకు తెలియచేస్తున్నాను. ఈరోజు చీఫ్ మినిస్టర్ డెలివరీ యూనిట్ ఒకటి పెట్టుకుని కొన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పెట్టుకున్నాం. జక్కంపూడి ఫుడ్‌వేర్ గానీ, వైజాగ్‌లో కన్‌స్ట్రక్షన్ సిటీ గానీ, స్పోర్ట్స్ సిటీ గానీ, డిఫెన్స్ సిటీ కర్నూలు లో గానీ, అనంతపూర్‌లో అప్పేరల్ సిటీ గానీ, చిత్తూరు, తిరుపతిలో ఫుడ్ ప్రాసెసింగ్ సిటీ గానీ, విశాఖపట్టణం – చెన్నై, బెంగళూరు – చెన్నై లాంటి పారిశ్రామిక కారిడార్‌లు, పర్యాటక కారిడార్‌లు ఇవన్నీ పెట్టుకుని ముందుకు పోతున్నాం. ఓర్వకల్లులో ఒక ఎయిర్‌పోర్టు తీసుకుని రావాలని, విజయవాడ విమానాశ్రయం విస్తరణ గానీ అమరావతి రాజధానిలో నగరాభివృద్ధి గానీ ఆంధ్రలో తయారయ్యే 500 వస్తువుల బ్రాండ్ ప్రమోట్ చేయడం గానీ, ఈ విధంగా 20 ప్రాజెక్టులు పెట్టుకుని ఇవన్నీ ఏ విధంగా చేయాలో చేయడం కోసం ముందుకు పోతున్నాం.

వ్యవసాయానికి సంబంధించి ఈ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం కొన్ని నిర్ణయాలు చేసింది. మూడున్నర, నాలుగు సంవత్సరాలుగా అగ్రికల్చర్ పైన ఎక్కడా లేని శ్రద్ధ పెట్టాం. ఒక ప్రక్కన అగ్రికల్చర్‌లో ఉండే బలహీనతలు, ఒకప్పుడు అగ్రికల్చర్‌లో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు కూడా లేకుండా రైతుమిత్ర పేరుతో దగా చేశారు. ఈరోజు రాష్ట్రం మొత్తం ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను నియమించాం. మైక్రో న్యూట్రియంట్స్ వంద శాతం ఇచ్చాం. అగ్రికల్చర్‌లో మెకనైజేషన్ తీసుకుని వచ్చాం. అగ్రికల్చర్‌లో ఆధునీకరణ తీసుకుని వచ్చాం. ఎక్కడా విత్తనాలు గానీ, ఎరువులు గానీ ఏదీ కొరత లేకుండా చేశాం. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కు వెళ్లాం. వ్యవసాయంలో మొదటిసారి రూ.24,000 కోట్లు రుణ విముక్తి చేసిన ఏకైక ప్రభుత్వం ఈ ప్రభుత్వం. డబ్బులు లేవు, ఆరోజు కేంద్రం కూడా సహకరించలేదు. ఆర్‌బిఐ కూడా నిరాకరించింది. అయినా కూడా లెక్కపెట్టుకోలేదు. ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వాలనుకున్నాం. ముందుగా రూ.50,000 వన్ టైమ్ సెటిల్‌మెంటు కింద ఇచ్చాం. మిగిలింది ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ఇచ్చాం. 5 ఇన్‌స్టాల్‌మెంట్స్ పెట్టి 10 శాతం రేట్ ఆఫ్ ఇంటరెస్ట్‌తో ముందుకు పోయాం. హార్టీకల్చర్‌లో నేను చెప్పలేదు. అయినా రూ.385 కోట్లు రుణ విముక్తి చేసామని నేను మీకు తెలియచేస్తున్నాను. కౌలు రైతులకు రుణాలిస్తున్నాం. రూ.2327 కోట్లు చరిత్రలో మొట్ట మొదటిసారిగా కౌలు రైతులకు వ్యవసాయ రుణాలిప్పించడానికి శ్రీకారం చుట్టాం. మరొకపక్కన వ్యవసాయం నుంచి హార్టీకల్చర్‌కు మార్పులు తీసుకుని రావడం నిన్నే నేను ఒక టెక్నాలజీని దావోస్‌లో చూస్తే దానిని కూడా తెమ్మని చెప్పాను. నిన్నే డెమానిస్ట్రేట్ చేశాం. జీబా అనే ప్రొడక్ట్ వస్తే దీనిని ఎకరాకు 5 కేజీలు మిక్స్ చేయాలి. దీని ధర రూ.2500 ఉంది. అది మిక్స్ చేయగలిగితే వర్షం పడినప్పుడు ఆ వర్షం అంతా భూమిలోకి ఇంకిపోకుండా, evaporate కాకుండా నాలుగైదు నెలలు ఉండి చెట్టుకు ఎంత నీరు కావాలో అంత ఇచ్చే అవకాశముంది. యూనిఫామ్‌గా వాటర్ సప్లై చేసే పరిస్థితి వస్తున్నది. నేను నిన్న చూశాను. కొంత మంది రైతులతో కూడా మాట్లాడాను. దిగుబడి బాగా పెరిగింది. నీటి వినియోగం సమర్థత బాగా పెరిగింది. రాబోయే సంవత్సరంలో అనంతపూర్, మిగిలిన జిల్లాల్లో రెండు లక్షల ఎకరాల్లో ఈ జీబా ప్రొడక్ట్ వాడి కరవును పూర్తిగా నివారించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని అనుకున్నాం. ఒక పైలట్ ప్రాజెక్టుగా టేకప్ చేస్తాం. ఇది విజయవంతమైతే ఇంకా పెద్దయెత్తున ముందుకు పోతాం. ఈరోజు రెయిన్‌గన్ తీసుకుని వచ్చాం. ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా ప్రతీ సంవత్సరం డ్రిప్ ఇరిగేషన్‌ను 5, 6 లక్షల ఎకరాలకు ఇచ్చాం. ఇంకా అందరూ ముందుకు వస్తే 10 లక్షల ఎకరాలకు ఇవ్వాలనుకుంటున్నాం. ఏవైతే కరవు జిల్లాలున్నాయో 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. మిగిలిన జిల్లాల్లో ఒక పద్ధతి ప్రకారం ముందుకు పోతున్నాం. అంతేకాకుండా స్ట్రాటజీ ప్రకారం అగ్రికల్చర్ నుంచి హార్టీకల్చర్‌కు వెళుతున్నాం. ఆ హార్టీకల్చర్ కింద ఇప్పటికి 41 లక్షల ఎకరాలున్నాయి. దీనిని కోటి ఎకరాలకు పెంచాలని రాష్ట్రంలో రెండు కోట్ల ఎకరాలకు నీళ్లివ్వాలని, అదే సమయంలో రెండు కోట్ల ఎకరాల్లో ఒక కోటి ఎకరాల్లో హార్టీకల్చర్ వేసి భారతదేశానికే కాదు, ప్రపంచానికే హార్టీకల్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ తయారు కావాలని ఒక పద్ధతి

ప్రకారం ముందుకు పోతున్నాం. దీని వలన ప్రజల్లో ఆహారపు అలవాట్లు మారాయి. అందుకనే ఈరోజు హార్టీకల్చర్‌కు ప్రాధాన్యతనివ్వడం జరిగింది. అనంతపూర్‌లో హార్టీకల్చర్ నుంచి 20 రకాల పంటలు వస్తున్నాయి. మంచి రేటు వస్తున్నది. అందుకనే హార్టీకల్చర్‌లో 18.62 శాతం గ్రోత్ వచ్చింది. కనీసం 25 నుంచి 30 శాతం గ్రోత్ రావాలని ఆదేశాలిచ్చాం. మరొకపక్క లైవ్‌స్టాక్ మీద ఎక్కువ కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాం. ఈ సంవత్సరం డెయిరీల ద్వారా రూ.75,000 కోట్లు G.V.A. వస్తున్నది. కుటుంబానికి నెలకు రూ.10,000 ఆదాయం రావాలని ఒక టార్గెట్ పెట్టుకున్నాం. దీనికి కూడా ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. దీంట్లో మనం 5వ స్థానంలో ఉన్నాం. ఫాడర్ సెక్యూరిటీ విషయానికొస్తే, sustainable development goals లో గానీ, కుటుంబ వికాసంలో గానీ ఫాడర్ సెక్యూరిటీకి ప్రాధాన్యతనిస్తున్నాం. Silage గానీ, concerted feed గానీ, మరొకపక్కన ఊరూరు పశుగ్రాస క్షేత్రాలను పెట్టి 50 శాతం సబ్సిడీతో పశువులకు కూడా పూర్తిగా దాణా ఇవ్వాలని కార్యక్రమం పెట్టుకున్నాం. 2017లో గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డు కూడా మనకు వచ్చింది. అంటే one of the best programme మనం తీసుకున్నాం. వంద శాతం నాకు నమ్మకం ఉంది. రాష్ట్రంలో పెద్దయెత్తున పేదవాళ్లకు డెయిరీల ద్వారా, పౌల్ట్రీల ద్వారా ఆదాయం వస్తుంది. Sheep rearing లో ఆదాయం ఎక్కువ వచ్చే అవకాశం ఉంది.

ఫిషరీస్‌కు సంబంధించి మన రాష్ట్రంలో ఆక్వాకల్చర్‌లో మనకు ఆదాయం బాగా వస్తున్నది. ఊహించని విధంగా సంవత్సరం, సంవత్సరం బాగా పెరుగుతున్నది. ఈరోజున G.V.A. రూ.44,000 కోట్లున్నది. డెయిరీ తరువాత, లైవ్‌స్టాక్ తరువాత ఎక్కువ GVA వచ్చే సెక్టార్ మత్స్య పరిశ్రమగా తయారైంది. దీనిపైన కూడా కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాం. సంవత్సరం, సంవత్సరం 30 నుంచి 40 శాతం గ్రోత్ పెరిగే పరిస్థితి వచ్చింది. ప్రపంచానికే ఆక్వాకల్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ తయారయ్యే పరిస్థితి ఉంది. అదే సమయంలో దీనిమీద ఎక్కడికక్కడ జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే దీనికి వ్యాధులు వస్తే చాలా ప్రమాదం వస్తుంది. పొల్యూషన్ పైన కూడా నియంత్రణ పెట్టుకోవాలి. దీనిని జాగ్రత్తగా nurture చేస్తూ ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరముంది. హరితాంధ్రప్రదేశ్ కోసం ముందుకు పోయాం. 6778 చదరపు కిలోమీటర్లు అటవీ విస్తీర్ణం దేశంలో ఉంటే అందులో 2141 చదరపు కిలోమీటర్లు మన రాష్ట్రంలో వచ్చిందంటే, అది హరితాంధ్రప్రదేశ్ కోసం ఈ ప్రభుత్వం చూపించే శ్రద్ధ.

నేను ముందే చెప్పాను. ప్రాజెక్టులన్నింటి మీద శ్రద్ధ పెట్టాం. ప్రాజెక్టుల దగ్గరనే బస చేసి అక్కడే నిద్ర పోయాం. చాలా శ్రద్ధ పెట్టాను. మొన్న 29 ప్రాజెక్టులు తీసుకున్నాం. ఒకవైపు పోలవరం పూర్తి చేయాలి, వంశధార, నాగావళి పూర్తి చేయాలి, ఇప్పటికే గోదావరి నీళ్లు కృష్ణాకు తీసుకుని వచ్చాం. గోదావరి నీళ్లు పెన్నాకు తీసుకుని వెళతాం. అల్టిమేట్‌గా వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణ, పెన్న 5

నదుల అనుసంధానం చేసి ఇప్పుడు చేసిన పవిత్ర సంగమానికి అదనంగా ఒక మహా సంగమాన్ని తయారు చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.

3.40pm

అప్పుడు శ్రీకాకుళం నుంచి నీళ్లు లేకపోతే ఇక్కడ గోదావరి నుంచి నీళ్లు శ్రీకాకుళానికి, ఎక్కడ నీళ్లు తక్కువ ఉంటే అక్కడకు వచ్చే అవకాశం ఉంటుంది. ఇది జయప్రదం కావాలంటే ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలి. 50 ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం. ఇప్పటికే 29 ప్రాజెక్టులను జూన్ లోపల పూర్తి చేయాలని ఒక టార్గెట్‌గా పెట్టుకున్నాం. పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయ్యింది. శారదా రివర్ పైన ఆనకట్ట నిర్మాణం పూర్తయ్యింది. వెస్ట్ గోదావరి జిల్లాలోని పోగొండ రివర్ పూర్తయ్యింది. వెస్ట్ గోదావరి జిల్లాలోని ఎర్రకాలువ పూర్తయ్యింది. కందలేరు లెఫ్ట్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయ్యింది. గండికోట సిబిఆర్, ముచ్చుమర్రి లిఫ్ ఇరిగేషన్, సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్, కర్నూల్ ఇవన్నీ మొన్ననే జాతికి అంకితం చేశాము. ఇవన్నీ పూర్తి చేశాము. ఇవి కాకుండా గోరుకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కర్నూలు, అవుకు టన్నెల్ కర్నూలు, పులికనుమ లిఫ్ట్ ఇరిగేషన్ కర్నూలు, ఇవన్నీ కూడా ఇనాగ్యురేషన్ కోసం రెడీగా ఉన్నాయి. తొందరలోనే ఇనాగ్యురేషన్ చేస్తాము. పెద్దపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ కృష్ణా రివర్ మీద, చిన్నసానా లిఫ్ట్ ఇరిగేషన్ వివిఎల్ఎంసి మీద, ఇవి కూడా రెడీ అయిపోయాయి. ఇవి కూడా తొందరలోనే పూర్తి చేస్తున్నాం. ఇవి కాకుండా, వంశధార ఫేజ్-2, స్టేజ్-2, ఇది మార్చి ఏప్రిల్ లోపల పూర్తి చేస్తున్నాం. వంశధార-నాగావళి ఇంటర్ లింకింగ్ పూర్తవుతుంది. పులిచింతల ఇనాగ్యురేషన్‌కి రెడీగా ఉంది. కొండవీటి వాగు ఏప్రెల్‌కి రెడీగా ఉంది. అదే మాదిరిగా గుండ్లకమ్మ రిజర్వాయర్ రెడీగా ఉంది. కొలిసిపాడు లిఫ్ట్ ఇరిగేషన్ రెడీగా ఉంది. అడవిపల్లి రిజర్వాయర్ వచ్చే నెల ఇనాగ్యురేట్ చేస్తున్నాం. నెల్లూరు బ్యారేజ్, సంగం బ్యారేజ్ రెండూ కూడా జూన్‌లోపల పూర్తి చేస్తాం. కుప్పం బ్రాంచ్ కెనాల్ అండర్ ఎస్ఎస్ఎస్ హంద్రీనీవా ఏప్రెల్ మే లోపల పూర్తి చేస్తాం. అదే మాదిరిగా స్టేట్ హైవేస్-31 రోడ్ ఇన్ గండికోట దగ్గర రెడీ అవుతుంది. వచ్చే నెలకు అయిపోతుంది. గండికోట రిజర్వాయర్ next phase నీళ్లు పెట్టడానికి దీనిని కూడా రెడీ చేస్తున్నాం. మారాల రిజర్వాయర్ almost all ready అయిపోయింది. చెర్లోపల్లి రిజర్వాయర్ రెడీ అయ్యింది. గొల్లపల్లికి అవతల మడకసిర బ్రాంచ్ కెనాల్ రెడీ అవుతుంది. Next April, May లోపల ఇది కూడా ఇనాగ్యురేట్ చేస్తాం. పులుకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కూడా రెడీ అవుతుంది. ఇవన్నీ కూడా 29 ప్రాజెక్టులు జూన్ లోపల పూర్తి చేసే బాధ్యత, జాతికి అంకితం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటాం.

ఇవి కాకుండా, మహేంద్రతనయ టార్గెట్ పెట్టాము. రూ.466 కోట్లు ఖర్చు కావాలి. రూ.120 కోట్లను ఖర్చు పెట్టారు. దీనిని కూడా next priority Project క్రింద పెట్టారు. తారకరామతీర్థ సాగరం, ఇది విజయనగరం జిల్లాలో ఉంది. దీనికి కూడా టార్గెట్ పెట్టాము. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఫేజ్-1, అదే మాదిరిగా హీరామండలం రిజర్వాయర్, అక్కడ నుంచి ఇచ్ఛాపురం హైలెవెల్ కెనాల్‌కి తీసుకుపోవడానికి దీనిని ప్రాధాన్యతా క్రమంలో పెట్టాము. గోదావరి-పెన్నా లింక్ ఫేజ్-1, మొత్తం గోదావరి నీళ్లు ఈరోజు 200 టిఎంసిల నీళ్లను మనం లిఫ్ట్ చేసే అవకాశం ఉంది. పురుషోత్తపట్నం ద్వారా ఒక 40 టిఎంసి, చింతలపూడి ద్వారా ఒక 60 టిఎంసి, ఆ విధంగా ఒక వంద టిఎంసి, ఏదైతే ఇక్కడ ఉండే పట్టిసీమ ద్వారా మొత్తం 200 టిఎంసి వస్తాయి. ఈ నీళ్లు తీసుకొని ఫేజ్-1లో మనం రైట్ మెయిన్ కెనాల్ దగ్గరకు తీసుకుపోయి, అక్కడ నుండి పెన్నా వరకు తీసుకెళతాం. రైట్ మెయిన్ కెనాల్ నీళ్లు తాత్కాలికంగా డ్రింకింగ్ వాటర్‌కి ఇచ్చేందుకు అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టును ప్రాధాన్యతా క్రమంలో పెట్టి పూర్తి చేస్తాం. ఇది కాకుండా చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఇంకొక ప్రక్కన వైకుంఠపురం ఇక్కడ కృష్ణాలో ఒన్‌మోర్ బ్యారేజీ వస్తుంది. వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్-1, టెన్నెల్-2 ఎట్టి పరిస్థితుల్లో ఈ సంవత్సరం చివరి నాటికి టన్నెల్-1 పూర్తవుతుంది. వచ్చే సంవత్సరం మార్చి లోపల ఎట్టి పరిస్థితుల్లో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ ప్రాజెక్టుకు నేనే పౌండేషన్ వేశాను మళ్లా నేనే దీనిని పూర్తి చేస్తున్నాను. అవి కూడా పూర్తి చేస్తాం. సోమశిల, స్వర్ణముఖి లింక్ కెనాల్ అప్ టు తిరుపతి. ఇది కాకుండా దీని పైన ఆల్తూర్‌పాడులో ఒక రిజర్వాయర్, అక్కడి నుంచి లిఫ్ట్ ఇరిగేషన్, అక్కడ నుంచి మల్లెమడుగు, బాలాజీ, వేణుగోపాల సాగర్ ఈ మూడు కూడా పూర్తి చేస్తాం. ఇంకొక ప్రక్కన గాలేరు-నగరి అప్ టు కడప, కోడూరు వరకు తీసుకొస్తాం. ఇది కాకుండా హంద్రీ-నీవా వైడెనింగ్ పనులను పూర్తి చేస్తాం. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి బిటిపి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. పేరూర్ కూడా ప్రాధాన్యత క్రమంలో పెట్టాం. దానిని కూడా పూర్తి చేస్తాం. అదే మాదిరిగా ఇంకొక ప్రక్కన వెస్టర్న్ తాలుకాస్ ఆఫ్ కర్నూలులో హంద్రీ-నీవా పైన ఒక లిఫ్ట్ ఇరిగేషన్‌ని పెట్టి ఆ చెరువులన్నింటికీ నీళ్లు ఇచ్చే బాధ్యతను తీసుకుంటాం. ఇంకొక ప్రక్క కర్నూల్లో వేదవతి ఒకటి పూర్తి చేయాలి. దానిని కూడా పూర్తి చేస్తాం. అదే మాదిరిగా వాటర్ సప్లై టు మూలపల్లి ఒక అయిదారు ట్యాంకులు ఉన్నాయి. అవి కూడా పూర్తి చేస్తాం. ఇది కాకుండా గుండ్రేవులకు కూడా ఇంటర్ స్టేట్ ప్రాబ్లం ఉంది. వారితో కూడా మాట్లాడి అది కూడా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని నేను మీకు తెలియజేస్తున్నాను.

ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కరువు అనే మాట లేకుండా చేయడానికి ఈ ప్రభుత్వం దృఢ సంకల్పంతో పని చేస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో దీనిని సాధించడానికి మీ అందరి సహకారం అవసరం. అదే సమయంలో నేను ఈరోజు ముందే చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వలేదనో, లేకపోతే పనులు కాలేదనో మనం పనులను నిలిపే పరిస్థితిలో లేము. అక్కడ మన హక్కు, మనం ఇంకా వెనుకబడి ఉన్నాం. మనం తెచ్చుకోవాలి. అది జరగాలి. అదే సమయంలో పేదవాళ్లు కష్టపడకుండా అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. అందుకనే ఇక్కడ మీరు చూస్తే, ఒక ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ క్రింద ఈరోజు పిడిఎస్ ఇస్తున్నాం. ప్రతి ఒక్కరికీ అయిదు కేజీల బియ్యం ఇస్తున్నాం. కోటీ 40 లక్షల కుటుంబాలకు మనం రైస్ ఇచ్చే పరిస్థితిలో ఉన్నాం. కొత్తగా కేంద్ర ప్రభుత్వం చక్కెర ఇవ్వకపోతే, అర్ధ కిలో చెక్కెర మన డబ్బులతో ఇవ్వాలని నిర్ణయించాం.

అదేమాదిరిగా పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ఈరోజు కందిపప్పు మరికొన్ని పప్పు ధాన్యాలను ఒక కేజీ చొప్పున ఇవ్వాలని నిర్ణయించాం. అదే మాదిరిగా, సంక్రాతి కానుక గానీ, రంజాన్ తోఫా గానీ, క్రిస్‌మస్ గిఫ్ట్ గానీ ఇలాంటివన్నీ కూడా ఇచ్చుకుంటూ ముందుకు పోయాము. ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దఎత్తున ఇవ్వలేదు. తొందర్లోనే మళ్లీ అన్ని మునిసిపాలిటీల్లో, ఒక 200 ప్లేసుల్లో అన్నా క్యాంటిన్లను పెట్టి దేశంలో ఉండే అన్ని క్యాంటిన్లకంటే మెరుగైన క్యాంటిన్ల ద్వారా పేదవాళ్లకు భోజన సౌకర్యాలను కల్పించే ఏర్పాట్లు చేస్తున్నాం.

అదే మాదిరిగా రెండో కార్యక్రమాన్ని చూస్తే, ఎక్కడా చేయని విధంగా బీమా స్కీమ్‌ని తీసుకొచ్చాం. ఎవరైనా సరే యాక్సిడెంట్లో చనిపోతే రూ.5 లక్షలు ఇస్తున్నాం. ఎవరైనా 50 సంవత్సరాల లోపు ఉండి సహజ మరణానికి గుర్తైతే వారి కుటుంబానికి రూ.2 లక్షలు ఇస్తున్నాం. చనిపోయిన పది రోజుల లోపల, రిపోర్టు వచ్చిన తర్వాత పది రోజుల లోపలే, పెద్ద కర్మ చేసే లోపలే రెండు లక్షల రూపాయలను వారి ఇంటికి తీసుకెళ్లి డ్వాక్రా సంఘాల ద్వారా ఇచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. చనిపోయిన తర్వాత ఒక రోజులోనే ఎంట్రస్ట్ చేస్తున్నాం. రెండ్రోజుల్లోనే పోస్ట్‌మర్టమ్ విధానాన్ని పూర్తి చేస్తున్నాం. వెంటనే ఇన్సూరెన్స్ కంపెనీలకు పంపిస్తున్నాం. 15 రోజుల లోపలే రూ.5 లక్షలను తీసుకొచ్చి ఇస్తున్నాం. అదేమాదిరిగా ఎక్కడికక్కడ ఏ మాత్రం ఇబ్బంది లేకుండా ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేయడం కోసం ముందుకు పోతున్నాం. మూడోది, పేదవాళ్లకు పింఛన్లు, ఎన్‌టిఆర్ బరోసా, నా మీద అచెంచలమైన నమ్మకాన్ని పెట్టుకున్నారు. నేను ఆ రోజు చెప్పాను. ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఒక పెద్ద కొడుకుగా ఉంటానని చెప్పి ఆ మాటను నిలబెట్టుకోవడానికి భారతదేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా 50 లక్షల కుటుంబాలకు ఈరోజు పింఛన్లను ఇస్తున్నాం. అది

కూడా మొన్న నాలుగైదు తారీకుల్లో ఆర్‌టిజిలో చూస్తే 75 పర్సెంట్ పింఛన్లను అప్పటికే డ్రా చేశారు. అంటే నాలుగు రోజుల్లో 75 పర్సెంట్ మంది తీసుకున్నారంటే ఏ విధంగా ప్రభుత్వం ఇస్తున్నామో ఇదొక ఉదాహరణ అని నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

3.50 p.m.

అదే మాదిరిగా ఈరోజు మీరు ఇంకో ప్రక్క చూస్తే, ఈరోజు కొత్తగా ఒక స్కీమ్ తీసుకువచ్చాం. ఈ స్కీమ్ ప్రకారం పేదలకు పెళ్లి కానుక. ఎందుకంటే, చాలా మంది సంపాదించుకున్న డబ్బు అంతా ఆడపిల్లల పెళ్లికి ఖర్చుచేసి చాలా బాధ పడుతున్నారు. అందుకనే ఈరోజున ప్రభుత్వం అందు నిమిత్తం ఆలోచించి పెద్దయెత్తున పెళ్లి కానుక క్రింద ఎస్టీ, మైనారిటీలకు రూ.50 వేలు, అదే మాదిరిగా ఎస్సీలకు రూ.40 వేలు, బి.సి.లకు రూ. 35 వేలు ప్రకారం ఇవ్వడం జరుగుతోంది. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ విధంగా ఇవ్వలేదు. మొదటి సారిగా పెద్దయెత్తున నిరుపేద కుటుంబాలకు పెళ్లి కానుక క్రింద మొత్తాన్ని ప్రభుత్వం అందిస్తోంది.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

మ్యారేజ్ ఫిక్స్ అయినట్టుగా పేదలు సంబంధిత అధికారికి సమాచారం ఇవ్వగానే మొదట 20% వరకు పెళ్లి ఖర్చుల క్రింద మొత్తాన్ని ఇవ్వడం జరుగుతుంది. మిగతా 80% మొత్తం పెళ్లి పీటల మీద వాళ్ల ఫోన్ నంబర్ ఇస్తే అక్కడకు వెళ్లి నేరుగా డబ్బులు డ్రా చేసి వాళ్ల అకౌంట్లో వేసి, వాళ్లకు చూపించి పెళ్లి కానుక అంటే నిజమైన పెళ్లి కానుగా ఇచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తున్నామని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా మీరు ఇంకో ప్రక్క చూస్తే ఈరోజు రాష్ట్రంలో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు నెల నెల ఇస్తున్నాం. దానికంటే ముందుగా ఎస్సీ, ఎస్టీ ఫ్యామిలీస్ అందరికీ 75 యూనిట్ల కరెంటును ఉచితంగా ప్రభుత్వం ఇస్తోంది. అంటే నిరుపేదలు 75 యూనిట్ల కరెంటు గృహ వినియోగానికి వాడితే ఒక్క పైసా ఖర్చు పెట్టే పనిలేకుండా ప్రభుత్వమే పూర్తిగా ఆ బిల్లు పే చేసే పరిస్థితికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అది కూడా పేద ప్రజానీకం ముందుకు తీసుకువస్తున్నాం. స్కాలర్‌షిప్పులు విద్యార్థులకు సకాలంలో ప్రభుత్వం ఇస్తోంది. ఇంకోప్రక్క జ్ఞాన భూమి కార్యక్రమం పేరిట ఎవరూ ఎక్కడకు పోయే పనిలేకుండా స్కాలర్‌షిప్పులు రియల్ టైమ్‌లో వాళ్ల అకౌంట్ కే వేసే పనిని చేస్తున్నాం. అదే విధంగా విదేశీ విద్యాదరణ క్రింద పెద్దయెత్తున ప్రభుత్వం రూ.10.00 లక్షలు ఇస్తోంది. అవసరమైతే ఆ మొత్తాన్ని ప్రభుత్వం పెంచి పిల్లలు బాగా చదువుకుని ప్రయోజకులు కావాలనుకుంటే వాళ్లు నచ్చిన యూనివర్శిటీలో వాళ్ల మెరిట్ ప్రకారం ఉన్నత చదువులు చదువుకునే ఏర్పాటును ప్రభుత్వం చేస్తుంది. ఇది one of the best programme. తద్వారా ఒకరిని చూసి పది మందికి inspiration వస్తుంది. ఆ కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేస్తోందని కూడా నేను మీకు

తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా ఈరోజున మీరు ఈ ప్రొగ్రామ్స్‌ను చూసినప్పుడు ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ అదే మాదిరిగా కాపు ఇంకో ప్రక్క ఈరోజు బ్రాహ్మిణ్, వీళ్లే కాకుండా ఎవరైతే సమాజంలో వెనుకబడి ఆర్థికంగా దెబ్బతిన్నారో వాళ్ల అభ్యున్నతి కోసం ప్రభుత్వం వివిధ ప్రొగ్రామ్స్‌ను తీసుకుని ముందుకు పోతోంది. నా ఆలోచన ఒకటే. పేదరికం ఎక్కడ ఉన్నా ఆ సమస్యను పరిష్కారం చేయవల్సిన బాధ్యత మన పైన ఉంది. అందుకనే దాని ప్రకారం ఈ రోజు పెద్దయెత్తున కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఈరోజు మీరు చూస్తే land purchase scheme ను కూడా ప్రభుత్వం మళ్లీ ఎస్సీ కార్పొరేషన్‌లో introduce చేశాం. ఆధరణ కార్యక్రమాన్ని బి.సి. వర్గాలకు తీసుకువచ్చాం. మైనారిటీలకు పెద్దయెత్తున ఆర్థిక సహాయం చేస్తున్నాం. ఇంకోవైపున Disabled Welfare క్రింద ఇచ్చే మొత్తాన్ని ప్రభుత్వం పెంచింది. రాష్ట్రంలో ప్రతి ఒక్క నిరుపేదకు ఉపాధి కల్పించడం కూడా ప్రభుత్వం ద్వారా జరుగుతోంది. Self Help Groups నందు సభ్యులుగా ఉన్న ఒక్కో మహిళకు రూ.10 వేల చొప్పున ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. ఎక్కడ ఇవ్వని విధంగా ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున ప్రభుత్వం ఇస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా Self Help Groups మొత్తం రూ.6,993.00 కోట్లు ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చింది. అలాగే వడ్డీ లేని రుణాలు ఇచ్చే కార్యక్రమం క్రింద వడ్డీ మాఫీ కోసం రూ. 2,514.00 కోట్లు ఇచ్చాం. ఇప్పుడు మరో రూ.2,000.00 కోట్లు మరో ఇన్‌స్టాల్‌మెంట్ క్రింద ఇస్తున్నాం. మరో ఇన్‌స్టాల్‌మెంట్ కూడా సత్వరమే ఇస్తాం. వడ్డీ లేని రుణాల మొత్తం రూ. 13,500.00 కోట్లు ఇవ్వగల్గుతున్నామంటే భారత దేశంలో ఇచ్చే రుణంలో 1/3 వ వంతు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తోందంటే అదే మా కమిట్‌మెంట్ అని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా నిన్నే మీరు చూశారు. ఈరోజున ప్రభుత్వం అమలుచేస్తోన్న కార్యక్రమం క్రింద "అమ్మ అమృత హస్తం గానీ, గిరి గోరు ముద్దలు గానీ" అలాంటి కార్యక్రమాలను తీసుకుని ఎక్కువ ప్రాధాన్యతను కల్పించాం. ఒక్క ప్రక్క ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తూ, ఎక్కువ ప్రాధాన్యతను ఆరోగ్యం కోసం ఇచ్చాం. ఒకటి రెండు కాదు, ఆరోగ్యం క్రింద 14 వరకు Service Providers ను పెట్టాం. One of the best system తీసుకురావాలని ఆలోచిస్తున్నాం. ఇంతకు మునుపే నేను విన్నాను. దేశంలోని మూడు రాష్ట్రాల్లో ఒక రాష్ట్రంగా 24X7 పెట్టుకుని పవర్ ఇచ్చారని చెప్పారు. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం కూడా మనం అనుకున్న ప్రొగ్రామ్స్ ఏమైనా ఉంటే, వాళ్ల సహకారం కూడా తీసుకుంటాం. ఏ ప్రభుత్వం తీసుకోనప్పుడు pro active role మనం తీసుకుంటున్నాం. ఆరోజున హుద్ హుద్ తరువాత ఎనర్జీ సేవింగ్ కోసం మొత్తం స్ట్రీట్ అన్ని ఎల్.ఇ.డి. బల్బుల ఏర్పాటు చేయాలని సంకల్పించడం జరిగింది. ఆ విధానం ప్రస్తుతం దేశానికే ఆదర్శమైంది. ఎల్.ఇ.డి. బల్బులను దేశం అంతా మారిస్తే రూ.40 వేల కోట్లు ఎనర్జీ సేవింగ్ అయ్యే పరిస్థితి వస్తోంది. అది ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు దూరదృష్టితో ఆలోచిస్తూ ముందుకుపోతోంది. అదే సమయంలో 24X7 మనం తేగలిగాం. ఈరోజు గర్వంగా చెబుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఇంటికి కరెంటు ఇస్తున్నాం. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రతి ఇంటికి వంట గ్యాస్ ఇచ్చే ఏకైక ప్రభుత్వం ఈ ప్రభుత్వమే అనే విషయాన్ని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఈరోజో, రేపో అన్ని ఇండ్లకు టాయ్‌లెట్స్‌ను కూడా కట్టించి ప్రభుత్వం ఇస్తోంది. అదే విధంగా ప్రతి ఒక్క ఇంటికి టాయ్‌లెట్ వసతి కల్పించి, మరుగుదొడ్డిని నిర్మించి O.D.F. 100% చేయడం కోసం మనం ముందుకుపోతున్నాం. అదే సమయంలో ఆరోగ్యం కోసం ఒకటి, రెండు కాదు చాలా initiatives తీసుకున్నాం. ఇక్కడే మినిస్టర్ గారు కూడా ఉన్నారు. నిన్ననే మోటార్ బైక్ ద్వారా ఎవరైతే గిరిజనులు రిమోట్ ఏరియా నుంచి వైద్యం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి రావాలంటే, ఆ మోటార్ బైక్‌నే అంబులెన్స్‌గా క్రియేట్ చేసి అక్కడి నుంచి మైన్ రోడ్ వరకు వస్తేనే అంబులెన్స్ కనెక్టివిటీ పెట్టాం. ఇదొక వినూత్నమైన కార్యక్రమం. ఇంకో ప్రక్క 21 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఉంటే, వాటిల్లో infant క్రింద ఎవరైతే చిన్న పిల్లలున్నారో ఆ పిల్లలకు Intensive Care కూడా పెట్టి ఎస్.ఆర్.ఐ. హాస్పిటల్‌కు ఇచ్చి డైరెక్టుగా ఇక్కడి నుంచి మానిటర్ చేసుకుంటూ స్పెషాలిటీస్ గానీ, స్పెషలిస్ట్‌ల వంటి వాటిని అందుబాటులోకి తెచ్చే ఏర్పాటు చేయడం జరిగింది. అంటే, ఈరోజు వినూత్నమైన కార్యక్రమాలను అమలుచేస్తూ ప్రభుత్వం ముందుకుపోతోంది. State Health Bulletin నెల వారీగా అనౌన్స్ చేస్తున్నాం. జిల్లా బులిటిన్ ఇస్తున్నాం. విలేజి బులిటిన్‌వారీగా వెళ్తున్నాం. హెల్త్ విషయంలో దేశంలో ఎక్కడా చేయనటువంటి విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగితే మన రాష్ట్రం యావత్తు భారత దేశానికే ఒక మోడల్‌గా తయారు అవుతుంది. అలాంటి కార్యక్రమాల్లో హెల్త్‌లో ముందుకు పోతున్నామని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా పౌష్టికాహారంలో ముందుకుపోతున్నాం. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ఈ ప్రభుత్వం ముందు ఉంటుంది. ఎక్కడ సమస్య ఉంటే ఆ సమస్యను పరిష్కారం చేయడానికి వినూత్నమైన ఆలోచనలతో ప్రభుత్వం ముందుకు పోతోంది. ఇంకో ప్రక్క ఎడ్యుకేషన్ పైన ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ పెట్టింది. ఈరోజు virtual class rooms ఏర్పాటు చేశాం. రూ. 4 వేల కోట్లు ఖర్చుచేసి అన్ని విద్యా సంస్థల్లో పర్నీచర్ ఏర్పాటుచేస్తూ ముందుకుపోతున్నాం. 2019-20 సంవత్సరానికి 100% literacy సాధించే దిశగా ప్రభుత్వం ముందుకుపోవాలని, ఆంధ్రప్రదేశ్ ఒక Knowledge State గా తయారు కావాలి, ఒక Education Hub గా ఉండాలనే ఉద్దేశంతో పెద్దయెత్తున కార్యక్రమాలను తీసుకున్నాం. అట్లాగే Higher Education లో కూడా ముందుకుపోతున్నాం. Private Universities Bill తీసుకువచ్చాం. Best Universities in the Country ఇక్కడకు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నాం. అదే మాదిరి విశాఖపట్టణం, తిరుపతి, అమరావతి కేంద్రంగా విద్యకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి పెద్దయెత్తున ముందుకుపోయే పరిస్థితికి వచ్చాం. ఈరోజున గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయల కల్పనకు సంబంధించి మీరు చూసినట్లైతే ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా 83 గ్రామ పంచాయతీలు అంత్యోదయ క్రిందకు వస్తే అందులో 33 పంచాయతీలు మనవే వచ్చాయంటే అది ఈ ప్రభుత్వం చూపించిన చొరవ. పెద్దయెత్తున గ్రామాల్లో సిమెంట్ రోడ్లను వేస్తున్నాం. దగ్గర దగ్గర 18 వేల కిలోమీటర్లు సిమెంట్ రోడ్లను మూడున్నర, నాలుగు సంవత్సరాల కాలంలో వేయగలిగామంటే, రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లో రాష్ట్ర వ్యాప్తంగా

100% గ్రామాల్లో సిమెంట్ రోడ్లు ఉంటాయి, అదే విధంగా 100% గ్రామాల్లో స్ట్రీట్ లైట్స్‌ను ఏర్పాటుచేయడం జరుగుతుంది. అవి కూడా సెన్సార్ బేస్డ్ ఉండేట్టుగా చూస్తాం. ఇంకో ప్రక్క గ్రామాల్లో డ్రైనేజి వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నాం. ఇంకో ప్రక్కన త్రాగునీరు కూడా ప్రతి ఒక్క ఇంటికి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. అది కూడా క్వాలిటీ వాటర్‌ను ప్రొవైడ్ చేయాలని, సెన్సార్స్ పెట్టి క్వాలిటీని maintain చేయాలని అందు నిమిత్తం కూడా ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని పెట్టుకున్నామని నేను మీకు తెలియజేస్తున్నాను. అన్ని పంచాయతీల్లో కూడా Ten Stars పెట్టుకున్నాం. Ten Stars ద్వారా మానిటర్ చేస్తున్నాం. ఎక్కడికక్కడ గ్రామాల్లో one of the best infrastructure create చేయడానికి మన ప్రభుత్వం ముందుకుపోతోంది. ఇది కాకుండా మీరు ఒకసారి చూస్తే ఇండ్లు. ఇంకా చాలా మంది నిరుపేదలకు ఇండ్లు లేవు. ఇండ్లు లేవని చాలా పిటీషన్లు ప్రభుత్వానికి వస్తున్నాయి. ఇంటి స్థలాలు, ఇండ్లు గురించే ఎక్కువగా అర్జీలు ప్రభుత్వానికి వస్తున్నాయి. ఈ సంవత్సరం ప్రభుత్వం war putting లో ఎవరికైతే ఇంటి స్థలం లేదో, ఇంటి స్థలం లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ప్రభుత్వం ద్వారా ఇవ్వాలని మేం ఆలోచిస్తున్నాం. నూటికి నూరు శాతం ప్రతి ఒక్కరికి ఇంటి జాగ ఇప్పించే ఏర్పాటు చేస్తాం.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

అదే సమయంలో ఎక్కడైతే ఇప్పటికే గవర్నమెంట్ భూముల్లో ఎవరైనా ఇండ్లు కట్టుకుని ఉంటే objectionable లేని ఇండ్లను regularize చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. అన్నింటికి కూడా పట్టాలు ఇప్పిస్తాం. ఇంకో ప్రక్కన ప్రభుత్వం నిరుపేదలకు 19 లక్షల ఇండ్లను మంజూరుచేయడం జరిగింది. అందు నిమిత్తం రూ. 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. అందులో కూడా ప్రభుత్వం ఒక time bound programme ను పెట్టుకుంది. సంవత్సరానికి రెండు, మూడు సార్లు నూతనంగా నిర్మించిన ఇండ్ల గృహ ప్రవేశాలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఇందులో బి.ఎల్.సి. అయితే 1 కోటి 34 లక్షలున్నాయి. ఇంకో ప్రక్కన ఈ నెల జూన్ మాసంలో 2 లక్షల 50 వేలు, జనవరి మాసంలో మళ్లీ 5 లక్షల 10 వేలు, అదే విధంగా ఎప్పటికప్పుడు ప్రస్తుతానికి రెడీగా రెండున్నర గానీ, మూడు లక్షల ఇండ్లు ఉన్నాయి. వాటికి సంబంధించిన గృహ ప్రవేశాలను ప్రభుత్వం చేస్తోంది. shearwall technology గురించి ఇప్పుడే సభ్యులు చెప్పినారు. ఆ విధంగా one of the best technology ని తీసుకువచ్చాం. Urban Housing విషయంలో మీరు చూస్తే, మామూలు అపార్ట్‌మెంట్స్ కంటే best quality తో పేదవాళ్లకు ఇండ్లు కట్టించే పరిస్థితికి వస్తున్నాం. ఇంకా 19 లక్షల ఇండ్లు రాబోయే సాధారణ ఎన్నికలకంటే ముందే కంప్లీట్ చేయాలని, ఆ తరువాత మిగిలిన వాళ్లందరికి కూడా పూర్తిగా ఇండ్లు కట్టించి ఈ రాష్ట్రంలో ఇళ్లు లేదనకుండా ప్రతి ఒక్కరికీ గృహ వసతి కల్పించడమే గాకుండా ఒక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇంకో ప్రక్కన స్వచ్ఛాంధ్రప్రదేశ్ అనేది మనందరికీ ఆత్మ గౌరవం లాంటిది. అందుకనే మీరు ఈరోజు చూస్తే 92% టాయ్‌లెట్స్ కవర్ అయింది. O.D.F. కవర్ అయింది. ఈ మాసాంతానికి గానీ, పది రోజులలోపలే 100% rural and urban O.D.F. declare చేస్తాం. ఇది ఒక satisfaction.

4.00 PM

అధ్యక్షా, ఇంకొకపక్క స్వచ్ఛాంధ్రప్రదేశ్, ఇది మనందరికీ ఆత్మగౌరవం, అందుకనే మీరు చూస్తే, ఈరోజుకి ఒ.డి.ఎఫ్. క్రింద 92 శాతం టాయిలెట్లు కవరైంది. 10 రోజులలోగా 100 శాతం రూరల్, అర్బన్ ఒ.డి.ఎఫ్. ప్రకటిస్తాము. ఇది ఒక సంతృప్తి. 36 శాతం నుంచి 100 శాతం ఒ.డి.ఎఫ్. చేరుకోగలిగామంటే, అది ఈ ప్రభుత్వం చూపించే చొరవని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చేదాని కంటే మనం ఎక్కువగా ఇస్తున్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూ. 12 వేలు సీలింగ్ పెడితే, నేను ఆ మొత్తాన్ని రూ. 15 వేలకు పెంచాను. ఒక స్టాండర్డ్ ఉండాలనే ఉద్దేశంతో, అవి ఉపయోగించుకునే పరిస్థితిలో ఉండాలనే ఉద్దేశంతో రూ. 3 వేలు పెంచి రూ. 15 వేలు ఇస్తూ ముందుకు పోతున్నాము. మరొకపక్క ఒ.డి.ఎఫ్. ప్లస్‌కు కూడా వెళ్లవలసిన అవసరముంది. పది ప్రాజెక్టులు రాష్ట్రంలో చెత్త నుంచి విద్యుత్‌ను జనరేట్ చేయడం, మరొకపక్క కాంపోస్ట్ ఎరువులు తయారుచేయడం కోసం ముందుకు పోవడం, పేడ వంటివి ఊబరైజేషన్ ద్వారా కలెక్ట్ చేసి మళ్లీ పొలాలకు పంపించడం మొదలైనవన్నీ చేస్తున్నాము.

అధ్యక్షా, నేడు మన రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కొరత లేదు. సోలార్ మరియు విండ్ పవర్‌కు ఎక్కువగా ప్రాధాన్యతనిస్తున్నాము. అదే మాదిరిగా, స్మార్ట్‌గ్రిడ్లు కూడా తయారుచేస్తున్నాము. మనవద్ద 9.8 శాతం ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ ఉన్నాయి. దీనిని ఇంకా తగ్గించాలని అనుకుంటున్నాము. నేడు భూగర్భజలాలు పెరిగాయి. దానివల్ల విద్యుత్ వాడకం తగ్గింది. దానివల్ల రూ. 500 కోట్లు రాష్ట్రప్రభుత్వానికి ఆదా వచ్చే పరిస్థితి వచ్చింది. భవిష్యత్తులో ఇంకా పెద్దఎత్తున ముందుకు పోతున్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్క్ మన వద్ద ఉంది. మరొకపక్క 160 మెగావాట్లకు స్టోరేజి కెపాసిటీ క్రియేట్ చేస్తున్నాము. విండ్ ఎనర్జీ మరియు సోలార్ ఎనర్జీతో దీనిని కూడా పూర్తిచేస్తామని నేను మీకు తెలియజేస్తున్నాను. ఒక్క అమరావతి మాత్రమే కాదు, విశాఖపట్నం, తిరుపతి, జిల్లా ప్రధానకేంద్రాలు, అన్ని మునిసిపాలిటీలు, ఒకటి లేదా రెండు కాదు, అన్ని మునిసిపాలిటీలలో ఇప్పటికే సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పర్‌ఫెక్ట్‌గా వచ్చింది. రహదారుల వ్యవస్థను మెరుగుపరుస్తున్నాము. త్రాగునీటిని కూడా పెద్దఎత్తున సమకూర్చడానికి ముందుకు పోతున్నాము. రూ. 10742 కోట్లు కేటాయించి ఒక లెవల్ ఆఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను క్రియేట్ చేయడానికి ఈ మధ్యనే

క్లియర్ చేశాము. అవన్నీ వస్తే అన్ని మునిసిపాలిటీలలో బెస్ట్ స్టాండర్డ్స్ వస్తాయి. ఆ విధంగా రావడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని నేను మీద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాజధాని విషయంలో one of the best Capital నిర్మించుకోవాలని, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం, తెలుగువారు గర్వంగా భావించడానికి సంకేతమిది, కష్టాలు తాత్కాలికంగా ఉంటాయి. దేశంలో నెం.1 రాజధాని ఏదంటే, దానికి కేరాఫ్ అడ్రస్‌గా అమరావతి ఉండవలసిన అవసరముంది.

(సభలో హర్షధ్వానాలు)

అందుకే, పచ్చదనం ఉండాలని, నీరు ఉండాలని బ్లూ, గ్రీన్ సిటీగా పెట్టాము. సి.ఓ.టి. న్యూట్రల్ అని చెబుతున్నాము. అన్నీ ఎలక్ట్రికల్ వెహికల్స్‌ను పెట్టాలనుకుంటున్నాము. అడ్మినిస్ట్రేటివ్ క్యాపిటల్ త్వరలోనే వస్తుంది. అన్ని డిజైన్లు సిద్ధంగా ఉన్నాయి. 100 ఎకరాల్లో మన అసెంబ్లీ చూస్తే, 100 ఎకరాల్లో బెస్ట్ ఐకానిక్ బిల్డింగ్ అవుతుంది. దేశంలో ప్రతి ఒక్కరూ మన అసెంబ్లీ భవనాన్ని చూడడానికి రావాలి. మంచి హైకోర్టు కూడా వస్తుంది. ఎవరైనా అమరావతిలో నివసిస్తే, వారికి 20 సంవత్సరాలు అదనంగా లైఫ్ స్పాన్ పెరుగుతుంది. ఎందుకంటే, ఇక్కడ ఆక్సిజన్ పుష్కలంగా ఉంటుంది. ఆక్సిజన్ ఎక్కడ పుష్కలంగా ఉంటే అక్కడ నివసించేవారికి ఆటోమేటిక్‌గా లైఫ్ స్పాన్ కూడా పెరుగుతుంది. అటువంటి బ్రహ్మాండమైన రాజధాని నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్నాము. ఇది మనందరికీ గర్వకారణం కావలసిన అవసరముందని నేను మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మన రాష్ట్రంలో విమానాశ్రయాల విషయంలో కూడా ముందుడుగు వేయడం జరిగింది. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, భోగాపురం, ఓర్వకల్లు, నాగార్జునసాగర్, దగదర్తి, దొనకొండ మొదలైన చోట్ల విమానాశ్రయాలను తీసుకువస్తున్నాము. భోగాపురంలో రూ. 2500 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును నిర్మించడం కోసం ముందుకు వెళుతున్నాము. ఇది మాత్రమే కాకుండా ఇటీవల కాలంలో ఎక్కడికక్కడ ఎయిర్ ట్రావెల్స్ మనవద్ద బాగా పెరుగుతున్నాయి. గ్రోత్ కూడా బాగా పెరుగుతోంది. దేశంలో ఎక్కడా లేని గ్రోత్ ఇక్కడ వస్తోంది. మరోపక్క 14 పోర్టులు ఐడెంటిఫై చేశాము. వీటన్నింటిలో, as on today, we are No.2, భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చెందడానికి అవకాశముంటుంది. భావనపాడు పోర్టు, మచిలీపట్నం పోర్టు, కాకినాడ పోర్టు మొదలైన నూతన పోర్టులన్నీ వస్తున్నాయి. రహదారుల కోసం కూడా పెద్దఎత్తున శ్రద్ధ పెట్టడం జరిగింది. ఇంతకుముందు మాట్లాడినపుడు, వారు రూ. 1.00 లక్ష కోట్లు రహదారుల కోసం ఇచ్చారని అంటున్నారు. ఆ రూ. 1.00 లక్షకోట్లు అన్నీ బి.ఓ.టి., బి.ఓ.ఓ.టి. క్రిందకు వస్తాయి. వారు కారెక్కినా, నేను కారెక్కినా ఆ

డబ్బులకు సంబంధించి బిల్లులు మన ఇంటికి వస్తాయి తప్ప ఏమీ ఉచితంగా ఇవ్వరు. బి.ఓ.టి. లేదా వ అయబులిటి గ్యాప్ ఫండింగ్ వచ్చినా ఎక్కడా అవకాశాలు లేవు, ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది. అలాంటివన్నీ మనం చేసినపుడు రూ. 1.00 లక్షకోట్లు పెట్టామని కాదు, భావనపాడు పోర్టు వచ్చింది, ఒక ప్రయివేటు పార్టీ వచ్చి రూ. 5 వేలకోట్లు పెట్టుబడి పెడతాడు. భోగాపురం ఎయిర్‌పోర్టు వచ్చింది, మరొకరు వచ్చి నాలుగైదు వేలకోట్ల పెట్టుబడి పెడతారు. అవన్నీ వచ్చినపుడు అక్కడ ఛార్జ్ చేసి డబ్బులు తీసుకుంటామని చెప్పి వాటిని కూడా మేమే చేశామని చెప్పడం కరెక్టు కాదని నా అభిప్రాయం. కాబట్టి అది గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. అవి అభివృద్ధికి ఉపయోగపడతాయి. మధ్యప్రదేశ్‌లో జాతీయ రహదారులకంటే straightaway ఆ ప్రభుత్వమే తీసుకుని అన్ని రహదారులు బి.ఓ.టి., బి.ఓ.ఓ.టి.,వయబిలిటి గ్యాప్ ఫండింగ్ ఆ విధంగా వారే ఇచ్చుకున్నారు. వారు బ్రహ్మాండంగా రన్‌చేస్తూ, టోల్‌ఫీ కూడా వసూలుచేస్తున్నారు. ఆ విధంగా చేయడం వల్ల బాగానే ఉందన్న విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది.

అధ్యక్షా, ఈరోజు రాష్ట్రప్రభుత్వం పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతోంది. ఒకపక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వ్యవసాయం అనుబంధ రంగాలలో సుస్థిరత తీసుకురావడం, దీనివల్ల రెండంకెల వృద్ధిరేటును కంటిన్యూగా తీసుకువచ్చే అవకాశం వస్తుంది. 15 లేదా 20 సంవత్సరాలలో మనం అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తయారవుతాము. అదే సమయంలో పరిశ్రమలు రావాలంటే మన వద్ద యువత చాలా క్రియేటివ్‌గా ఉంటారు. అటువంటి యువతను మనం బాగా ఉపయోగించుకోవలసిన అవసరముంది. ఎక్కువ ఉపాధి కల్పించాలి. ఎక్కువ పరిశ్రమలు రావాలి. స్కిల్స్ బాగా అభివృద్ధి చేయాలి. దేశంలో మరియు ప్రపంచంలో ఉండే స్కిల్స్ ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ ఇక్కడ అక్వైర్ చేయాలనుకుంటున్నాము. కంపెనీలు ముందుకువస్తే, వారితో ఎం.ఓ.యు.లు కుదుర్చుకుని వారితో కలసి పనిచేస్తున్నాము. త్వరలోనే నిరుద్యోగ భృతిని కూడా ఇచ్చి ఉద్యోగం వచ్చేవరకూ యువతకు, నిరుద్యోగులకు అండగా ఈ ప్రభుత్వం ఉండాలని భావిస్తోంది. దానికి కూడా త్వరలోనే నాంది పలుకుతామని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇంతవరకూ మన దేశంలో మొత్తం 24 సార్లు భాగస్వామ్య సదస్సులు జరిగాయి. 7 సార్లు మన రాష్ట్రమే వాటిని నిర్వహించింది. 6 సార్లు ఆ సదస్సులను నేనే నిర్వహించాను. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3 సార్లు, రాష్ట్రవిభజన జరిగిన తర్వాత 3 సార్లు విశాఖపట్నంలో భాగస్వామ్య సదస్సులు మేము నిర్వహించడం జరిగింది. మన దేశంలో మరియు ప్రపంచం మొత్తం తిరిగినపుడు మొత్తం రూ. 14,23,196 కోట్లు పెట్టుబడుల కోసం 2169 ఎం.ఓ.యు.లను కుదుర్చుకోవడం జరిగింది. ఇవి మాత్రమే కాకుండా 33,14,555 మందికి ఉద్యోగాలు వస్తాయి. మొత్తం రెండూ కలిపినపుడు, ఒకటవ మరియు రెండవ పెట్టుబడుల సదస్సులో 1946 ఎం.ఓ.యు.లు రూ.

13.54 లక్షల కోట్లు పెట్టుబడులు, 31 లక్షల మందికి ఉద్యోగాలు, నిన్న జరిగిన ఫేజ్ – 3 పెట్టుబడుల సదస్సులో 734 ఎం.ఓ.యు.లు, రూ. 4.39 లక్షల కోట్లకు పెట్టుబడులు, 11 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఈ రెండూ కలుపుకుంటే 2680 ఎం.ఓ.యు.లు, రూ. 18 లక్షల కోట్లు పెట్టుబడుల కోసం చేశాము. వాటిద్వారా 42 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. కనీసం రూ. 10 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తే, రాబోయే ఒకటిన్నర సంవత్సరంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇప్పించాలని ప్లాన్‌చేస్తున్నాము. ఇప్పటికే కమిట్ అయిన ఉద్యోగాలు 14 లక్షలు ఉన్నాయి. ఇవి మాత్రమే కాక మిగిలిన 6 లక్షల ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తున్నాము. నాకు ఒక నమ్మకముంది, దేశంలో ఉండే అన్ని పరిశ్రమలు ఇక్కడకు వస్తున్నాయంటే, అది ఈ ప్రభుత్వంపై ఉండే నమ్మకం, విశ్వాసం అని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

04.10 PM

ఇక్కడకు కియా మోటార్స్ , Kiya Motors, Hero, Isuzu, Ashok leyland, Bharat Forge Ltd. అపోలో కంపెనీ కూడా వచ్చింది. ఎనర్జీలో చూస్తే Gamesa Energy వచ్చింది, సుజలాన్, Longresolar వచ్చింది, First solar వచ్చింది, Green co. వచ్చింది. Technology లో Foxcon, CellCon , SCL, Bixen, Paytm, Condrient వచ్చింది. Pharma లో Bio con, GSK, Lupin, Aurabindo, Dr.Reddy, Natco వచ్చింది. Food Processing లో Kelogs Pepsico, Patanjali, Avanti, Jain. Textile లో Jaki,, Branded, Mohan, Aravinda ఇవన్నీ వచ్చే పరిస్థితి వచ్చింది. **You need any branded**, అందరూ ఇక్కడకు వచ్చే పరిస్థితి వచ్చిందంటే ... కేంద్రం కూడా ఇన్ సెంటీవ్స్ ఇచ్చి ఉంటే ఇంకా ఏవిధంగా ఉండేదో మీరు ఆలోచించుకోవాలి.

(అధికార పక్ష సభ్యులచే చప్పట్లు)

కేంద్రం కూడా కలిసి మాతో పనిచేసినా నేను ఈ ప్రభుత్వానికి గుర్తింపు తీసుకు రావడం, రెండ వది ఎప్పటికప్పుడు క్లియర్ చేయడం, సింగల్ డెస్క్ పాలసీ పెట్టడం, అదే సమయంలో ప్రతి క్లియరె న్స్‌కు time bond Programmee పెట్టడం Ease of doing business లో మొదటి సంవత్సరం రెండో స్థానంలో, రెండవ సంవత్సరం మొదటి స్థానం, ఇప్పుడు కూడా మొదటి స్థానం భవిష్యత్తులో కూడా ఈ రాష్ట్రం Distant No.1, International Standardsలో Best in the Worldకు పోవాలని ఆలోచిస్తున్నాం.

(అధికార పక్ష సభ్యులచే చప్పట్లు)

కంట్రీకే ఒక మోడల్‌గా తయారయ్యే పరిస్థితికి వచ్చాం. ఈరోజు చూస్తే, కియా మోటార్స్ రాకతో అనంత పురం మొత్తం సౌత్ కొరియా టౌన్‌షిప్‌నే అక్కడ డెవలప్ చేస్తున్నాం. అక్కడ ఒక automobile కేంద్రంగా

తయారు అవుతుంది. మరొక ప్రక్క తిరుపతి నుండి శ్రీసిటీ వరకు ఒక ఎలక్ట్రానిక్ హబ్ కింద తయారు చేస్తున్నాం.విశాఖపట్నం నుండి Pharmaceuticals, Aero space, Defence , Engineering ఉత్ప త్తుల కోసం ముందుకు పోతున్నాం. IT లో Pintech Hub గా తయారు చేస్తాం. గుంటూరు నుండి నెల్లూరు వరకు Textile Hub తయారు కాబోతుంది. కర్నూలులో అల్ట్రా మెగా ఫుడ్ పార్కు కాని, మెగా సీడ్ పార్కు కాని వచ్చే అవకాశం ఉంది. ఈవిధంగా ఎక్కడ చూసినా ఒక పద్ధతి ప్రకారం ముందుకు పోతు న్నాం. దీని ఫలితాలు ఇప్పుడిప్పుడే వస్తున్నాయి. భూమి ఇవ్వగలుగుతున్నాం, నీరు, విద్యుత్తు ఇవ్వగలు గుతున్నాం, బెస్ట్ క్వాలిటేటివ్ లేబర్‌ను ఇవ్వగలుగుతున్నాం. రెండవది Ease of doing business లో We are far far No.1 In the Country. ఇది మార్కెట్ చేస్తున్నాం, దానివల్ల మంచి ఫలితాలు వచ్చే పరిస్థితి వచ్చింది. ఇంకొక ప్రక్కన టూరిజాన్ని ప్రమోట్ చేస్తున్నాం, నిన్న కూడా 49 ప్రాజెక్టులు రూ.4400 కోట్లుతో వచ్చాయి. మనం నంబర్ త్రీ పొజిషన్‌లో ఉన్నాం, భవిష్యత్తులో ఇంకా ముందుకు పోవాలనే ఆలోచిస్తున్నాం. ఎకానమిలో ఒక్కసారి మనం ఆలోచిస్తే అగ్రికల్చర్‌లో సుస్థిరత రావాలి. ఆగ్రో ప్రాసెసింగ్ రావాలి, వాల్యూ అడిషన్ రావాలి. మార్కెటింగ్ పర్‌ఫెక్ట్‌గా చేయాలి. అగ్రికల్చర్‌లో టెక్నాలజీ తీసుకు రావాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ వస్తే ఒక స్టెబిలిటీ వస్తుంది. ఇది అయిన తరువాత ఇండ స్ట్రీకి వెళ్లాలి, ఇండస్ట్రీకి వెళితే తప్ప మన పిల్లలకు ఉద్యోగాలు రావు. మనవాళ్లు ఎక్కడో ఉద్యోగం చేయడం కంటే ఇక్కడే ఉద్యోగాలు వస్తే చాలా ఉపయోగపడుతుంది. అందుకే 175 నియోజకవర్గాలులో చిన్న తరహా పరిశ్రమలను పెట్టేందుకు ఒక్కొక్క నియోజకవర్గంలో ఒక్కొక్క ఇండస్ట్రీయల్ పార్కు కూడా తయారు చేసి పెద్ద ఎత్తున పారిశ్రామిక వేత్తలను ప్రమోట్ చేస్తున్నామని కూడా మీకు తెలియజేసు కుంటున్నాను. అదే సమయంలో సర్వీసు సెక్టారు కూడా అభివృద్ధి కావాలి, సర్వీసు సెక్టారు వస్తే చాలా లాభాలు వస్తాయి, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఎడ్యుకేషన్, హెల్త్, బ్యాంకింగ్, టూరిజం కాని ఇటు వంటి వాటితో పెద్ద ఎత్తున సర్వీసు సెక్టారు వచ్చినప్పుడు ఇందులో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కూడా వస్తాయని మీకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, మరో ప్రక్క చూస్తే ప్రభుత్వం Happiness Commission కూడా పెడుతున్నాం. టూరిజంతో సమానంగా ప్రజలకు 2029 నాటికి Happiness కూడా ఉండాలనే ఉద్దేశంతో ఇందులో కూడా ముందుకు పోతున్నాం. ఇంకొక ప్రక్కన ఎక్కడిక్కడ ఒక పద్ధతి ప్రకారం మానిటర్ చేస్తున్నాం. ఆ మానిటరింగ్‌లో చూస్తే అధ్యక్షా, ఒకటి, రెండు కాదు చాలా విషయాల్లో ముందుకు పోయే పరిస్థితికి వచ్చింది, మానిటర్ చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో గ్రేహౌండ్స్‌ను శాంక్షన్ చేసిన తరు వాత లా అండ్ ఆర్డరును ముందుకు తీసుకుపోవడానికి మనం ఏమేమి చేయాలనో వాటన్నింటిపై వర్కౌట్ చేస్తున్నాం. మరొకటి.. 2010-11లో అగ్రిగోల్డ్ స్కామ్ పెద్ద ఎత్తున జరిగింది. దీనివల్ల దగ్గర దగ్గర రూ.6380 కోట్ల రూపాయలు లతో 32లక్షల మంది డిపాజిటర్స్ దెబ్బతిన్నారు. అయిదు రాష్ట్రాల్లో జరిగింది, మన రాష్ట్రానికి వస్తే రూ.3945కోట్ల రూపాయలుతో 19.43 లక్షల మంది దెబ్బ తిన్నారు. దీంట్లో 136మంది దిక్కుతోచక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వచ్చారు. ఇటీవల ఒక్కొక్కరికి

రూ.5.00లక్షలు ఇచ్చాం. అదే సమయంలో ఎవరైతే ఇవన్నీ సెట్ చేస్తామని డా.సుభాష్ చంద్రబోస్ అనే వారు ఫౌండేషన్‌తో వచ్చారో వారితో మాట్లాడుతున్నాం. వారు ముందుకు వచ్చి దీనిని సెట్ చేస్తే చాలా వరకు ఉద్యోగాలు వచ్చే పరిస్థితి కలుగుతుంది. వీరంతా నిరుపేదలు, చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకునే వారున్నారు. వీళ్లందరూ చాలా వరకు దెబ్బతిని చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. వాళ్లందరనీ మనం ఆదుకో వాల్సిన అవసరం ఉంది. నేను చెప్పాను వీలైనంత తొందరలోఅగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుని మళ్లీ వాళ్ల డబ్బులు వాళ్లకు వచ్చే విధంగా చేసే వరకు ఈ ప్రభుత్వం అన్నీ ప్రయత్నాలు చేస్తుందని ఈ సభ ద్వారా వారికి కూడా హామీ ఇస్తున్నాను.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం చాలా విషయాల్లో ముందుకు వెళుతుంది, అయితే ఈ సమయంలో నేను అందరకూ, రాష్ట్ర ప్రజలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక ప్రక్కన ఆవేదన ఉంది, ఒక ప్రక్కన ఆందో ళన ఉంది. ఇంకొక ప్రక్కన మనం కష్టపడక పోతే అందరి కంటే వెనుకబడిపోతామనే బాధ, తపన ఉంది. అందుకే ఈ నాలుగు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం కొంత వరకు సహాయం చేసినా, పెద్దగా చేయలేక పోయినా.. అందుకనే ఈరోజు ఒక సమీక్ష చేశాం ఆ సమీక్షలో మీరు చూశారు. ఆరోజు విభజన చట్టంలో చెప్పినవన్నీ చేసి ఉండి, ఆరోజు పార్లమెంట్‌లో ఇచ్చిన హామీలన్ని నిలబెట్టుకుని ఉంటే మనం ఇంకా తొందరగా ముందుకు పోయే వాళ్లం. ఈ రోజు అది చేయగలిగితే దేశాభివృద్ధికి కూడా దోహదం అవు తుంది. అలా కాకుండా ఏవైతే చేయలేదో దానివల్ల చాలా వరకు నష్టం జరిగే పరిస్థితి వచ్చింది. ఈ రోజు ప్రజలు నామీద ఒక విశ్వాసం పెట్టుకొని ఉన్నారు. ఆ విషయం నేను చాలా స్పష్టంగా చెప్పాలి. ఎన్నికల కంటే ముందు రాష్ట్రాన్ని విభజన చేసేటప్పుడు ఎవరిని కన్సల్ట్ చేయకుండా విభజన చేయడం, ఆ సమ యంలో తెలుగుదేశం పార్టీ పెట్టింది.. రెండు రాష్ట్రాల్లో తెలుగు వారు ఉన్నారు, ఈ తెలుగు వారిని కాపా డుకోవాల్సిన అవసరం ఉంది. కాబట్టి నేను ఆరోజు ఒక మాట అడిగాను మీరు విభజన చేస్తారా చేయరా మీ నిర్ణయం కానీ ఎవరికీ అన్యాయం జరుగకుండా చేయండి, విభజన చేస్తే ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయండి, విభజన చేయకపోతే తెలంగాణాను మెప్పించండి అని చాలా స్పష్టంగా చెప్పాను. ఏ మాట కూడా వినకుండా ఇష్టానుసారంగా చేశారు.

అధ్యక్షా, నేను ఆరోజు ప్రజలకు అప్పీలు చేస్తే, ఎనిమిది రోజులు వైట్ పేపర్స్ పబ్లిష్ చేశాం, ఎని మిది రోజులు ఢిల్లీలో నిరవధిక నిరాహార దీక్ష చేశాను దేనికోసం చేశాను అధ్యక్షా, రాష్ట్ర ప్రజలయొక్క సంక్షేమం కోసం, భవిష్యత్తు కోసం ఆరాట పడ్డాను. ఆరోజు వినకుండా చేశారు. అది అయిన తరువాత ప్రజలు నామీద నమ్మకం పెట్టుకుని తెలుగు వారి కోసం నేను పోరాడినా ఇక్కడ ఈ ప్రాంతంలో ఉండే వారు ఆలోచించింది ఏమంటే నేను అయితే తప్ప ఈ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడలేము, ఈ కష్ట పరిస్థి తుల నుండి బయట పడలేము అని ఆలోచనతో అందరూ నా వెనుక నిలబడ్డారు.

(అధికార పక్ష సభ్యులచే చప్పట్లు)

ఆరోజు అందరూ కలిసి తెలుగుదేశం పార్టీకి ఓటు వేశారు, ఈరోజు ఒక గురుతరమైన బాధ్యత ఉంది. నేను అందుకనే మీ అందరినీ ఈ సభ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను, ప్రజల తరఫున కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాను. మనకు కావాల్సింది రెండు విషయాలు వాటిపై నేను చాలా స్పష్టంగా ఉన్నాను. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సినవి అన్నీ ఇవ్వాల్సిందే అందులో రాజీ లేదు. అవసరం అయితే దేని కైనా నేను పోరాడుతాను. ఇంక నాకు కావాల్సింది ఏమి లేదు. అదే సమయంలో కేంద్రం కూడా మాట నిలబెట్టుకోవాలి. పార్లమెంట్‌లో చట్టం చేసిన తరువాత, పార్లమెంట్‌లో మీరు కూడా డిమాండ్ చేసి ఆరోజు ఇవన్నీ చేయమని మీరు కూడా చెప్పిన తరువాత, అనౌన్స్‌మెంట్ చేపించిన తరువాత, మీ ఎన్ని కల ప్రణాళికలో మీరు పెట్టి, మేము కూడా పెట్టిన తరువాత మనందరకూ బాధ్యత ఉందా లేదా అని అడుగుతున్నాను. ఆ బాధ్యతను నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఈరోజు కొంతమంది ఆర్గ్యూ చేస్తున్నారు. ఆ ఆర్గ్యూను మీరు చూస్తే, మనం కష్టపడ్డాం, ప్రజలు సహకరించారు.

4.20PM.

అందరి సహకారంతో మనం మెరుగైన పాలనతో ముందుకు పోతే, ఈరోజు మీకు రావలసిన బెనిఫిట్స్ గానీ, మీకు రావలసిన డబ్బులు గాని చట్ట ప్రకారం మన హక్కు అన్నట్టుగా రావడానికి వెనకాడే పరిస్థితికి వస్తున్నారు. ఇది న్యాయమా అని అడుగుతున్నాను. ఈరోజు రాష్ట్రంలో ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? ప్రతీ ఒక్కరూ ఆందోళనలోకి వచ్చారు, ప్రతీ ఒక్కరూ కూడా బాధ పడుతున్నారు, ఇంకోపక్క ఆవేశపడుతున్నారు. ఏంటి ఈ అవమానాలు, ఎందుకు ఈ అన్యాయాలు. ఈరోజు రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ క్వశ్చన్ చేశారు. మనిషికి ఆత్మగౌరవం ఉంటుంది. అన్యాయం జరిగినప్పుడు చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా ప్రతీ ఒక్కరూ కూడా క్వశ్చన్ చేస్తారు. ఎందుకు ఇది జరుగుతూ ఉందని క్వశ్చన్ చేస్తారు. ఆ క్వశ్చన్ చేసేది ఇప్పుడు జరుగుతూ ఉంది. మాకు అన్యాయం జరిగిందా లేదా అని అడుగుతున్నాను. అన్యాయం జరిగినప్పుడు కరెక్ట్ చేయవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వం పైన ఉందా లేదా అని అడుగుతున్నాను. ఆరోజు అన్యాయం జరిగినప్పుడు, అవమానం జరిగినప్పుడు బాధ పడిన ప్రజానీకం మళ్లీ తిరిగి న్యాయం కోరుకోవడంలో న్యాయం ఉంది. అలాంటి న్యాయం కోసం నాలుగు సంవత్సరాలు వెయిట్ చేసిన తర్వాత మళ్లీ అదే అన్యాయం జరుగుతుందనే అభిప్రాయం వస్తే ఏవిధంగా ప్రజలు స్పందిస్తారనేది చాలా ముఖ్యం. ఆ పరిస్థితే ఈరోజు ఉంది. ఇక్కడ డెవలప్‌మెంట్ అవుతుంది కాబట్టి, కష్టపడతాము కాబట్టి మీకు ఏమీ ఇవ్వాల్సిన అవసరం లేదు అనే విధంగా కూడా మాట్లాడుతున్నారు. అది కూడా మంచి పద్ధతి కాదు. ఈరోజుటికి కూడా రూ.35,000లు తలసరి ఆదాయం మనం తక్కువలో ఉన్నాము. నేను ఆ విషయమే చెబుతున్నాను. 60 సంవత్సరాలు కష్టపడ్డాము. కష్టార్జితం వదులుకుని మళ్లీ ఫ్రెష్ జీవితాన్ని ప్రారంభించాం. ఎవరి తప్పు అని నేను

అడుగుతున్నాను. ఆరోజు కేంద్రం చేసింది, ఆరోజు కేంద్రం చేసినప్పుడు ఆరోజు రాజకీయ పార్టీలన్నీ పార్లమెంట్‌లో ఉన్నాయి. ఈరోజు పార్లమెంట్‌లో ఉండే అన్ని రాజకీయ పార్టీలు కూడా సానుభూతిని తెలియజేస్తున్నాయి. అలాంటి సమయంలో కేంద్రం ఇమ్మీడియట్‌గా కరెక్ట్ చేసి ముందుకు పోవలసిన బాధ్యత ఉంది. నేను ఆ విషయమే అడుగుతున్నాను. కానీ గొంతెమ్మ కోరికలు కాదు ఇక్కడ. నేను చాలా స్పష్టంగా ఉన్నాను. ప్రతీ ఒక్క ఇష్యూని మీరు చెప్పండి. మేము అడిగేది అన్యాయం అయితే అన్యాయం అని చెప్పండి, న్యాయం అయితే చెయ్యండి. ప్రతీ ఒక్క దాన్ని సమీక్ష చేయమని అడుగుతున్నాను నేను. సమీక్ష చేసి దగా పడ్డ ఆంధ్రప్రదేశ్‌కి న్యాయం చేసే బాధ్యత కేంద్రం తీసుకోమంటే, కాదూ, మేము ఇవ్వమూ అని మొండి వైఖరి అవలంభిస్తే అది ఏవిధంగా co-operative federalism మీరే ఆలోచించాల్సిన అవసరం ఉంది. అందుకే ఈ సభలో ఉండే ప్రతీ ఒక్కరినీ డిమాండ్ చేస్తున్నాం, Bifurcation Act లో పెట్టిన ప్రొవిజన్స్‌ని, ఆరోజు రాజ్యసభలో ఇచ్చిన హామీల్ని తు.చ. తప్పకుండా కేంద్రం అమలుచేయాలి.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

నేను బాధతో, ఆవేదనతో అడుగుతున్నాను. నేను రాజకీయంగా అడగడం లేదు. నేను ఏదో ఈరోజు కష్టపడతాను, శక్తి ఉంది. కానీ కష్టపడతామని మీరు మాపట్ల వివక్ష చూపియ్యడం చాలా దారుణం. ఆ విషయం అడుగుతున్నాను. ఈరోజు మీరు ఏదైతే, స్పెషల్ స్టేటస్ వేరే వాళ్లకి ఇచ్చినప్పుడు మాకెందుకు ఇవ్వరు? అది మా హక్కు. మీరు Industrial incentives వేరే వాళ్లకి ఇచ్చినప్పుడు మాకెందుకు ఇవ్వరు అని అడుగుతున్నాము. Deficit Finance ఎందుకు పరిష్కారం చేయరు అని అడుగుతున్నాము. మిగిలినవన్నీ 18 ఐటమ్స్‌లో ఇవి ఇవి ఉన్నాయి, ఇవి చేస్తున్నాం అని మీరు చెప్పాల్సిన బాధ్యత మీమీద లేదా అని మేము అడుగుతున్నాం. ఒక్కొక్కసారి ఫ్రెండ్లీగా ఎందుకు కలిసారని అడుగుతున్నాను నేను. ఈరోజు రెండు పార్టీలు కలిసి పొత్తు పెట్టుకున్నాయి అంటే, ఈ రాష్ట్రానికి లాభం వస్తుంది, బయట ఉంటే మనకు అనుకున్నంత లాభం జరగదు కాబట్టి, కలిసి ఉంటే ఇంకా ఎక్కువ లాభం వస్తుందనే ఉద్దేశంతో ఎన్నికల కంటే ముందు పొత్తు పెట్టుకున్నాం. ఎన్నికల కంటే ముందు పొత్తు పెట్టుకున్నప్పుడు మీమీద బాధ్యత ఎక్కువ ఉంది. పరిష్కారం చేసి, ఒక మిత్రపక్ష ధర్మంగా సమస్యలు పరిష్కారం చేసి, నేను ఏమి అడిగాను అధ్యక్షా, రాష్ట్రంలోని ప్రజల్లో మన మీద అనుమానం ఉంది. మనం చేయలేని బాధ ఉంది. ఇది మంచిది కాదు. అందుకే నేను కూడా ఓపిక పట్టి 29 సార్లు దిల్లీకి వచ్చానంటే ప్రతీ ఒక్కసారి, వచ్చినప్పుడల్లా మిమ్మల్ని అడిగానంటే దానికి కారణం, ఈరోజు కాకపోయినా రేపు అయినా చేస్తారనే ఉద్దేశంతో వచ్చాం. కడాన మొన్న బడ్జెట్‌లో చూసిన తర్వాత, మళ్లీ

ఇది లాస్ట్ బడ్జెట్. ఆ బడ్జెట్‌లో కూడా అన్యాయం జరిగినప్పుడు ఇంక వీలు కాదు, అడక్కపోతే చరిత్రలో ప్రజలు నన్ను కూడా క్షమించరు అనే ఉద్దేశంతోనే ఆరోజు గట్టిగా నిలదీశాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఆరోజు అడగటం మొదలుపెట్టాను. ఎవరూ నాకు చెప్పలేదు, ఎవరూ అడగలేదు. కడాన ఈరోజు మాట్లాడే పార్టీలన్నీ అధ్యక్షా, మీకందరికీ ఐడియా ఉంది. ఈరోజు అసెంబ్లీ జరుగుతూ ఉంటే అసెంబ్లీకి రారు, ఇదెక్కడి ప్రతిపక్షమో నాకయితే అర్థం కాదు. అదే సమయంలో ఇష్యూస్ అన్నింటిలో ద్వంద్వవైఖరిని అవలంభిస్తారు. ఇక్కడ ఒకటి మాట్లాడతారు, బయటకు పోయి ఒకటి మాట్లాడతారు, ఇంకొకదగ్గర ఏదో మాట్లాడతారు. ఇంతకు మునుపు కూడా జరిగాయి. ఆరోజు కూడా మీరు ఒక్కసారి ఆలోచిస్తే, ఈ విభజన జరిగిన సమయంలో ఇటువంటి పనులే చేశారు. నేను అవన్నీ ఇప్పుడు పోను. ఎందుకంటే ప్రజలకు చాలా విజ్ఞత ఉంది, వాళ్లే ఆలోచించుకుని నిర్ణయం చేస్తారు. ఈ రాష్ట్రంలో ఉండే ప్రతీ ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఆవేదనతో చాలామంది ఆందోళన చేస్తున్నారు. కొంతమంది ఆందోళనతో, ఆవేదనతో రెచ్చిపోయే పరిస్థితిలో కూడా ఉన్నారు. నిన్న, ఈరోజు నేను ఒక అప్పీలు కూడా చేశాను. ఆ అప్పీలు మీరు చూస్తే, ఆవేశంతో ఏదంటే అది మాట్లాడొద్దండీ, అది మాట్లాడితే మనకే నష్టం, హుందాగా ప్రవర్తించమని ఈరోజు కూడా మా పార్లమెంటరీ పార్టీ మీటింగ్‌లో కూడా మా ఎంపీల అందరికీ చెప్పాను. సమస్య పైన రాజీ వద్దు, గట్టిగా పోరాడదాం, అదే సమయంలో హుందాతనాన్ని మాత్రం ఎవరూ కోల్పోవద్దని మళ్లీ ఒకసారి విజ్ఞప్తి చేశాను. రాష్ట్రంలో ఉండే ప్రజానీకం అంతా, ప్రతీ ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది. మనకు న్యాయం జరిగిందా, న్యాయం జరగలేదా, జరగకపోతే న్యాయం కోసం ఏవిధంగా ముందుకుపోవాలి, న్యాయం జరిగేవరకూ మనం ఏవిధంగా పోరాడాలనో పోరాడవలసిన అవసరం ఉంది. దాంట్లో రాజీ లేదు. ఎన్.టి. రామారావుగారు పెట్టిన పార్టీ, తెలుగువారి ఆత్మగౌరవం కోసం పెట్టిన పార్టీ ఈ పార్టీ.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అదే సరళిలో ఆత్మవిశ్వాసంతో ముందుకు పొమ్మని నేను పదేపదే చెప్పాను. ఆత్మగౌరవం ఎంత ముఖ్యమో, ఆత్మ విశ్వాసం కూడా అంతే ముఖ్యం. ఒకపక్క మనం రైట్స్ కోసం పోరాడుతూనే కష్టపడి పనిచేద్దాం, రాత్రింబవళ్లు పనిచేద్దాం, అనుకున్న ప్రగతిని సాధించుకుని ముందుకు పోవలసిన అవసరం ఉంది. దానికోసం నేను ఒక విజన్ ఇచ్చాను. దానికి కావలసిన అన్ని విధాలుగా మీరు చూస్తే, టెక్నాలజీకి కూడా ప్రాధాన్యత ఇచ్చి ఈరోజు ఈ మాత్రం నిలబెట్టుకోగలుగుతున్నామంటే టెక్నాలజీ వల్ల కొంతవరకు

నాకు వెసులుబాటు వచ్చింది. దానివల్ల కూడా performance improve చేసుకున్నాం. బాధ్యత క్రియేట్ చేశాం, అకౌంటబిలిటీ తీసుకొచ్చాం. చాలావరకు ముందుకు పోయే పరిస్థితికి వచ్చాం. ఈరోజు ఈ సభ ద్వారా మనం అడిగేది, మన హక్కుల కోసం మనం పోరాడుతున్నాం. ఇది కేంద్రప్రభుత్వం యొక్క బాధ్యత. తప్పకుండా మన ఆవేదనను గుర్తు పెట్టుకుని, రాష్ట్ర ప్రజల మనోభావాలకు అనుగుణంగా మనం ఈరోజు ఏవైతే డిస్కస్ చేశామో, ఈ 18 డిమాండ్లు వీలైనంత తొందరలోనే, ఈ పార్లమెంటు సమావేశాల్లో, ఈ రెండు మూడు రోజుల్లోనే పూర్తిగా ఒక స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వం పైన ఉంది. అది చేయాల్సిందిగా మీద్వారా కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అదేమారుగా 5 కోట్ల ప్రజల తరఫున కేంద్రాన్ని కోరుతున్నాను. మాకు ఎవ్వరిపైనా కోపం లేదు, ఆవేదన లేదు, బాధ లేదు. మా ఆవేదన, మాకు రావలసిన హక్కుల కోసం మీరు న్యాయం చేపించమని మరొక్కసారి... మాణిక్యాల రావుగారు ఏమైనా మాట్లాడతారేమోనని...

(గౌరవ మంత్రివర్యులు శ్రీ పైడి కొండల మాణిక్యాల రావుగారు ఏమీ లేదని అన్నారు)

నేను అడిగేది ఒకటే అధ్యక్షా. నేను అడిగేది న్యాయమా, అవునా కాదా? ఇక్కడ ఉండే బిజెపి నాయకులు చెప్పండి. నేను ఈ చట్టాన్ని చూపిస్తున్నాను. (బైఫర్కేషన్ చట్టం కాపీలను సభకు చూపిస్తూ) బైఫర్కేషన్ చట్టం చూపిస్తున్నాను. ఈ చట్టంలో ఇది మీకు అర్హత లేదు, మేము ఇవ్వమూ అని మీరు ప్రజలకు చెప్పండి. (ఈ సందర్భంలో కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు 'మాణిక్యాల రావుగారు మీరు చెప్పండి' అని అన్నారు) నేను అడుగుతున్నది ఒకటే మాట.

(ఈ సందర్భంలో బిజెపి ఫ్లోర్ లీడర్ శ్రీ పి. విష్ణుకుమార్ రాజుగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

ఓకె, విష్ణుకుమార్‌రాజు గారు మీరు చెప్పండి, మీరు ఏమి చెబుతారో చెప్పండి.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సుమారు రెండున్నర గంటలు నిల్చొని ఉన్నారు. వారికి కొంత వెసులుబాటు కల్పించడం గురించి నేను లేవటం జరిగింది.

(సభలో నవ్వులు)

అధ్యక్షా, ఇప్పుడు "స్పెషల్ స్టేటస్". దాని గురించి మేము కూడా మానిఫెస్టోలో పెట్టడం జరిగింది. అప్పుడు రాజ్యసభలో కూడా అడగటం జరిగింది. కానీ 14th Finance Commission Recommendations ప్రకారం అది ఏ రాష్ట్రాలకీ కూడా ఇవ్వటానికి అవకాశం లేనటువంటి పరిస్థితి ఏర్పడింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అభ్యంతరం)

చెప్పనీయండి, చెప్పాక మాట్లాడండి. (సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు నవ్వుతూ) మనం ఇంకా ఫ్రెండ్లీ పార్టీ, చెప్పాక మాట్లాడండి.

4.30 PM-

అధ్యక్షా, ఏ రాష్ట్రానికి కూడా ఇవ్వడానికి అవకాశం లేనివిధంగా ఉన్న మూలాన ఈ స్పెషల్ స్టేటస్‌కు బదులు ఒక స్పెషల్ ప్యాకేజ్, ఆ ప్యాకేజ్ కూడా ఎటువంటిది..

(అధికార పక్ష సభ్యులచే అభ్యంతరాలు, సభకు స్వల్ప అంతరాయం)

ఒకవేళ స్పెషల్ స్టేటస్ ఇచ్చి ఉండివుంటే ఈ రాష్ట్రానికి ఏవిధంగా మేలు జరిగేది, ఆవిధంగా మేలు చేయడానికి ఆర్థిక సహాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం రెడీగా ఉంది. ఇందులో మార్పు ఏమీ లేదు. స్పెషల్ స్టేటస్, స్పెషల్ ప్యాకేజ్ ఇచ్చే విషయంలో రాష్ట్రానికి మేలు జరుగుతుందో దాని ప్రకారం స్పెషల్ ప్యాకేజ్ ఇవ్వడానికి నిర్ణయం జరిగింది.

(అధికార పక్ష సభ్యులచే అభ్యంతరాలు, సభకు స్వల్ప అంతరాయం)

దాని మూలంగా ఏదో అన్యాయం జరిగిపోయిందని అనుకోవాల్సిన అవసరం లేదు.

గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయం అధ్యక్షా, రైల్వే జోన్.. నిజంగా రైల్వే జోన్ ఎంతో కాలం నుంచి మనకు కోరిక ఉంది, దానికి పెద్దగా ఇబ్బంది ఉంటుందని మాత్రం ఉంటుందని నేను అనుకోను.

(ఈ సందర్భంలో 'న్యాయామా, కాదా' అని సభ్యులు శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ రావు అన్నారు)

రైల్వే జోన్ తొందరలో వస్తుందని ఇందాక చెప్పడం జరిగింది.

(ఈ సందర్భంలో 'నాలుగు సంవత్సరాలు అయ్యింది, చెబుతూనే ఉన్నారు' అని అధికారపార్టీ సభ్యులు శ్రీ బొండా ఉమామహేశ్వర రావు అన్నారు)

ఇంకో విషయం పోలవరం ప్రాజెక్ట్, ఏద్దైతే విభజన చట్టంలో చెప్పారో అవన్నీ కూడా పది సంవత్సరాల లోపు పూర్తి చేయమని చెప్పింది.

(అంతరాయం కొనసాగింపు)

పది సంవత్సరాలు సమయం ఉన్నప్పటికి కూడా, మనకు మూడున్నర సంవత్సరాల్లో, మూడు సంవత్సరాల తొమ్మిది నెలల్లో కూడా majority of the items i.e. around 85% of the items were already given sir.

(అంతరాయం కొనసాగింపు)

ఇచ్చిన దాన్ని మనం అంగీకరించాల్సిన అవసరం ఉంది. మా సహచర సభ్యులు నేను ప్రతిపక్షంలో ఉన్నట్లు మాట్లాడుతున్నారు. నేను ఇంకా మిత్రపక్షంలోనే ఉన్నాను అధ్యక్షా. సాధ్యాసాధ్యాలను కేంద్రప్రభుత్వంతో మాట్లాడి ఏవిధంగా మన ఆంధ్ర రాష్ట్రానికి న్యాయం చేయడానికి అవకాశాలు ఉన్నాయి, అన్నీ చూడాల్సిన అవసరం ఉంది.

ఇంకో విషయం చెబుతాను, నేను విచారణ చేసినపుడు పోలవరం ప్రాజెక్టుకు బిల్స్ పెద్దగా పెండింగ్ లేవని చెప్పడం జరిగింది. కానీ గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పుడే చెప్పారు. ఒకవేళ బిల్స్ అన్నీ కూడా కరెక్ట్ రూపంలో వెళ్లి ఉండి ఉంటే ఆ వివరాలు ఇస్తే, నేను దిల్లీకి పోయి, అక్కడి నుంచి నేను ప్రయత్నం చేసి, తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాను. ఈయన దిల్లీకి పోయి ఏమి చేస్తారని చెప్పి ఒకవేళ మా సభ్యులు అనుకోవచ్చు, నాకు తెలియదు అధ్యక్షా.

(అంతరాయం కొనసాగింపు)

కానీ ఒకటి గుర్తించుకోవాలి. నేను భారతీయ జనతా పార్టీలో National Executive Council Member. దేశంలో 220 మంది వ్యక్తులు ఉంటే వారిలో నేను ఒకడిని.

(అంతరాయం కొనసాగింపు)

రాష్ట్రానికి మేలు జరుగుతుందని అనుకుంటే తప్పనిసరిగా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి, అలాగే మంత్రివర్యులకు, మా సహచర సభ్యులకు అందరికి కూడా నేను తెలియజేసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో 'అసలు విషయం చెప్పలేదు' అని అధికారపార్టీ సభ్యులు శ్రీ బొండా ఉమామహేశ్వర రావు అన్నారు)

MR.SPEAKER: Yes, Leader of the House. Anybody wants to speak..

(ఈ సందర్భంలో ప్రధాన సచేతక్ తాను మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, జీఎస్టీ కౌన్సిల్ తొలి సమావేశంలో ఇకమీదట ఏ రాష్ట్రానికి పన్ను రాయితీ కల్పించడం లేదని చెప్పడం జరిగింది. కానీ 22వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకొన్న నిర్ణయం ప్రకారం ప్రత్యేక హోదా రాష్ట్రాలకు CGST, IGST ని వాపసు ఇస్తున్నారు, ఈ ప్రయోజనాన్ని ఆంధ్రప్రదేశ్‌కి కల్పించాలని నేను అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఎందుకు కావాలని అడుగుతున్నామంటే 'విభజన చట్టం' లో ఉంది, పార్లమెంట్‌లో చట్టం చేశారు. 14వ ఆర్థిక సంఘం కంటే కూడా నాకు తెలిసి, నా నాలెడ్జ్ ప్రకారం పార్లమెంటుకే extraordinary powers ఉంటాయి. ప్రత్యేక హోదా ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం అభ్యంతరం ఉండకూడదు.

మొదట్లో ఏమి అనుకున్నాం, ప్రత్యేక హోదా నిజంగా ఇవ్వరేమో, కనీసం ప్రత్యేక ప్యాకేజ్ ఇస్తారని ఆశించాం. ప్రత్యేక ప్యాకేజ్ అంటే ప్రత్యేక హోదాకు కావలసిన అన్నీ ప్రయోజనాలు ఇస్తారని ఆశించడంలో తప్పు ఏమీ లేదని మొదట్లో అనుకున్నాం. కానీ ఇప్పుడు ప్రత్యేకమైన హోదాతో కూడినది ఉంది కాబట్టే ఈశాన్య రాష్ట్రాలకు ప్రస్తుతం పన్ను రాయితీలు, industrial concessions, నిధులు ఇస్తున్నారు. మేము ఒకటే అడుగుతున్నాం, ముఖ్యమంత్రి గారు కూడా ఒకటే చెప్పారు. విభజన చట్టంలో ఏవైతే 19 అంశాలు ఉన్నాయో వాటిని తూ.చ.తప్పకుండా అమలు చేయాలని, ప్రత్యేక ప్యాకేజి.. ప్రత్యేక హోదాను ఇవ్వాలని కోరుకుంటున్నాం.

ఆరోజు కాంగ్రెస్ పార్టీ తప్పు చేసింది. 125 సంవత్సరాల ఘన చరిత్ర ఉందని గొప్పగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ నామరూపాలు లేకుండా పోయింది. ఈరోజు ప్రజల్లో సెంటిమెంట్ వచ్చింది.

ఐదు కోట్ల మంది ప్రజల మనోభావాలు ఉన్నాయి, ఇది చాలా సున్నితమైన సమస్య, చాలా కీలకమైన సమస్య, చాలా ప్రధానమైన సమస్య. ప్రత్యేకమైన హోదా కావాలని అన్ని వర్గాల ప్రజలు ఏకమైనారు. అన్ని పార్టీలు ఏకమైనాయి. అందరూ ఒకే తాటిపై, ఒకే మాటపై ఉన్నారు. ఎలాగో నలుగురు ఉన్నారు (బీజేపీ సభ్యులనుద్దేశించి), నేను ఇంతకు ముందే చెప్పాను. ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో.. మీరు ఇక్కడ లేకున్నా మీ ప్లేస్‌ను మేము భర్తీ చేస్తాం. తప్పనిసరిగా మీరు దిల్లీకి వెళ్లి, అక్కడే కూర్చోని, 22 మందిలో ముఖ్యమైన వ్యక్తి కాబట్టి, మోదీ గారికి అర్థం అయ్యేటట్లు చెప్పి, కౌన్సిల్‌లో ఉండే వీర్రాజు గారిని కూడా తీసుకొవెళ్లి, ఆయన కూడా ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పారు, అందరూ అక్కడ కష్టపడితే తప్పకుండా జరుగుతుంది. యూసీలు లేవన్నారు, మంత్రి ఉమా మహేశ్వర రావు గారు ఒక లారీకి, ట్రక్కు యూసీలు ఇచ్చివచ్చారు. వాటికి కూడా నిధులను విడుదల చేస్తే, మీకూ బాగుంటుంది, మాకూ బాగుంటుంది, ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ బాగుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : డా. సత్యనారాయణ గారూ.

డా. ఆకుల సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ ఏదైతే Industrial Incentives North Eastern States కు ఇచ్చినవి prospective గా ఏమీ ఇవ్వలేదు, గతంలో ఇచ్చినవి, ఏవైతే ప్రాజెక్ట్స్ 4,898 యూనిట్స్ already Central Excise Duty exemption ఇచ్చిన నిమిత్తం ఎనిమిదేళ్లు residual period ఉంటే ఎనిమిదేళ్లు, Commercial Production తరువాత పదేళ్లపాటు ఉండాల్సిన బెనిఫిట్‌ని పరిహారం ఇవ్వడానికి Central GST గానీ, IGST గానీ చేయడం జరిగింది. Prospective Industries కి, కొత్తగా పెట్టిన పరిశ్రమలకు ఏదీ ఇవ్వలేదని మాత్రం కచ్చితంగా చెప్పగలను అధ్యక్షా.

ఈవాళ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ funding pattern for the North Eastern States ఇచ్చారని అన్నారు. తప్పకుండా దీనిపై మేము కూడా దృష్టి పెట్టి ఏవిధంగా చేశారో, ప్లాన్‌ను తీసుకొరావడంలో ఒక తెలుగువారుగా, భారతీయ జనాతా పార్టీ నాయకులుగా మా వంతు కృషి మేము తప్పకుండా చేస్తామని మీకు తెలియజేస్తున్నాం.

(ఈ సందర్భంలో శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ తాను మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

మిస్టర్ స్పీకర్ : వర్మ గారూ.

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ : నమస్కారం అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐదు కోట్ల ప్రజల హక్కులు, విభజన చట్టంలో ఉన్న హామీలున్నాయో, ఆ హామీలు న్యాయమా, కాదా అన్న ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో మిత్రులు రాజు గారు ఉన్నారు. పది సంవత్సరాలు ఉందని రాజు గారు చెబుతున్నారు. పది సంవత్సరాలలో ఆరు నెలల్లో నీవు ఎక్కడ నడుస్తావు, సంవత్సరంలో ఎక్కడ నడుస్తావు, రెండేళ్లకు ఎక్కడ నడుస్తావు, అసలు నడుస్తావా, నడవవా పదేళ్లు ఇలాగే ఉంటావా అన్నది క్లారిటీని మన మిత్రపక్షం సభ్యులు ఇవ్వవలసిన బాధ్యత ఉంది. పది సంవత్సరాలు ఉంది, పది సంవత్సరాలలో మేము ఏమీ చేయలేం, మేము మాట్లాడలేం, కమిటీలు వేస్తాం, చూస్తాం అని కాకుండా, ఇవాళ ప్రజల మనోభావాలు ఎలా ఉన్నాయంటే, అసలు ఎందుకు ఇలా జరుగుతుంది, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్ని కష్టాల్లో ఉన్నా సరే, పోలవరం ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డబ్బులు ముందుగా ఖర్చు పెట్టి పని చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది. ఎన్ని కష్టాలున్నా ముఖ్యమంత్రి గారు ముందుకు తీసుకొని వెళుతుంటే, సహాయసహకారాలు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తున్నాయి.

మనందరం కూడా, మీరు (బీజేపి సభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజును ఉద్దేశించి) కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాస్తవ్యులే కాబట్టి ఈ విషయంపై చాలా గట్టిగా పోరాడవలసిన బాధ్యత ఉంది. మీరు 'అశ్వత్థామ హతః...కుంజర' అని మాట్లాడుతున్నారు తప్పితే చట్టంలో ఏమి హామీలున్నాయి, ఆ హామీలు అప్పటి ప్రధానమంత్రి గారు ఇచ్చారో ఆరు అంశాలు, వాటిపై Strategic గా సంస్థలు కానీ, ఈ సంవత్సరం పది కోట్లు ఇస్తాం, వంద కోట్లు ఇస్తాం క్లారిటీగా, కచ్చితంగా మీరు చెపితే ప్రజలు కూడా విశ్వసిస్తారు. మీరు ఏమీ చెప్పకుండా, ఏమీ లేకుండా, లెక్కలు చెప్పలేదని చెప్పారు. ఈరోజు మా ముఖ్యమంత్రి గారు లెక్కలన్నీ చూపించారు. ఇవన్నీ కూడా ఒక తప్పుడు దుష్ప్రచారంగా తీసుకొవెళుతున్నారు, తప్పితే కేంద్రంతో స్నేహంగా ఉండాలి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి అన్న ఒక ఆకాంక్షతో తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తూ వస్తోంది. పార్లమెంట్‌లో చూసిన తరువాత, మాకు ఆ సహకారం లేదని అర్థం అయ్యింది. దయచేసి బీజేపి సభ్యులు కూడా, మిత్రపక్షమైన మీరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాస్తవ్యులే కాబట్టి ఈ రాష్ట్ర అభివృద్ధికి.. మీరు మాట్లాడింది గట్టిగా, కచ్చితంగా మాట్లాడాలి. మా హామీలు ఏవైతే అడిగామో, ఐదు కోట్ల ప్రజల హామీలు, ఏవైతే హక్కులున్నాయో, ఆ హక్కులు న్యాయామా, కాదా అని ముఖ్యమంత్రి గారు ప్రశ్నించారు, దానికి మీరు సమాధానం చెప్పలేకపోయారు, వాటిని ప్రజలు గమనిస్తున్నారు.

(బెల్)

4.40PM

మిస్టర్ స్పీకర్: బోండా ఉమామహేశ్వరరావు గారూ. వన్ మినిట్ ప్లీజ్...

శ్రీ బోండా ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, ఆరోజు విభజన బిల్లు జరిగినప్పుడు ఈ రాష్ట్ర ప్రజలు కోరుకొనటువంటి విభజన జరిగినప్పుడు ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ దానికి బలపరిచినటువంటి భారతీయ జనతాపార్టీ. ఇందాక గౌరవ ముఖ్యమంత్రిగారు చదివినటువంటి 6. ఫార్ములా ఆరోజు ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ గారు ఏదైతే చెప్పారో దాన్ని అన్నింటిని సమయం లేదు కాబట్టి విభజన బిల్లులో ఇప్పుడు పార్లమెంట్ అయిపోతుంది కాబట్టి మేము అధికారంలోకి రాగానే చేస్తామని చెప్పి మాట ఇచ్చినటువంటి అంశాలు రెండున్నర గంటలపాటు గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపాయింట్‌ని ఆరోజు పార్లమెంట్‌లో చేసినటువంటి అంశాలు. ఇవాళ మనం చట్టసభలలో చట్టంమీద దైవం మీద ప్రమాణం చేసి అందరం ఇక్కడ కూర్చున్నాం. డెమోక్రసీలో పార్లమెంటరీ సిస్టం అనేది దేవాలయాలతో సమానం. మరి ఇలాంటి జాతీయ పార్టీలు. ఒకటి కాంగ్రెస్ కాని తరువాత వచ్చినటువంటి భారతీయ జనతా పార్టీగానీ ఒక జాతీయ పార్టీలు భారతదేశాన్ని ఏలినటువంటి పార్టీలు ఒక ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కోట్లమంది ప్రజలు తమ న్యాయమైనటువంటి కోరికలు దేవాలయాలు లాంటి పార్లమెంటులో చేసినటు వంటి చట్టాలని ఇంప్లిమెంట్ చేయమంటే మరి ఎందుకనో ఇంకా డొంక తిరుగుడు సమాధానాలు ఇంకా ఏదేదో సమాధానాలు చెప్పడం ఎంతవరకు భావ్యం. 19 పాయింట్లు ఫిబ్రవరి ఒకటవ తారీఖు నుంచి కూడా పార్లమెంట్‌లో తెలుగుదేశం పార్టీ సభ్యులు పూసగుచ్చినట్లు, చిన్నపిల్లవాడికి కూడా అర్థమయ్యేటట్లు వివరణాత్మకంగా చెప్పారు. సాక్ష్యాత్తు ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఉన్నటే అక్కడ ప్రధాన మంత్రిగారు ఉన్నారు. అరుణ్‌జైట్లీ గారు సాక్షిగానే ఇవన్నీ చెప్పారు.

(బెల్)

వాటి మీద ఆ స్థాయిలో అక్కడ మాట్లాడటం లేదు. 225 మందిలో నేను కూడా ఒకడిని ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో మెంబర్ అని చెప్పారు. ఇంతమంది ఉండికూడా ఇవాళ రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా మాట్లాడుతున్నారు తప్పితే ఒక ఆంధ్రుడిగా ఈ రాష్ట్రహక్కులను కాపాడుటలో ఈ రాష్ట్ర హక్కులను సాధించటంలో మాపాత్ర ఏమిటని వారు కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి.

మేము కోరేది ఒకటే .. ఇవాళ రాష్ట్ర ప్రయోజనాలు మీరు ఇచ్చిన మాటని ఇవాళ మేము ఏది కొత్తగా మాట్లాడటం లేదు. రెండున్నర గంటలపాటు వివరణాత్మకంగా విభజన చట్టం చూపించారు. భారతీయ జనతాపార్టీ నాయకులు ఆరోజు మాట్లాడిన మాటలు చెప్పారు. అప్పటి ప్రధానమంత్రి చెప్పినటువంటి అంశాలు చెప్పారు. కాబట్టి వీటిని ఇంప్లిమెంట్ చేసి వెంటనే నాలుగు సంవత్సరాలు పూర్తి అయిపోయింది.

(బెల్)

కాబట్టి వెంటనే చేయమని డిమాండ్ చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ : వన్ మినిట్ ప్లీజ్..

శ్రీ జి.వి.ఆంజనేయులు (వినుకొండ) : అధ్యక్షా, రాష్ట్ర విభజన వలన ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయింది. రాజధాని లేని రాష్ట్రన్ని ఇచ్చారు. హైదరాబాద్‌లో ప్రతి సంవత్సరం వచ్చేటువంటి 36వేల కోట్ల ఆదాయం తెలంగాణ రాష్ట్రానికి వెళ్లింది. రెక్కలు లేని పక్షిలా ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదుకోవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వం మీద ఉంది. 29సార్లు ముఖ్యమంత్రిగారు దిల్లీ వెళ్లి అనేకసార్లు కేంద్రప్రభుత్వానికి తెలియ చెప్పటం జరిగింది. కాని కేంద్రానికి చీమ కుట్టినట్టు కూడా లేకపోవడం చాలా బాధాకరం. అలాగే ప్రతిపక్షం మారిషస్ గవర్నమెంట్ ద్వారా ఈరోజు ప్రధానమంత్రి గారికి నోటీసులు ఇచ్చిన సందర్భం. కేంద్రమంత్రులు నోటీసులు అందుకున్న సందర్భం. అలాగే దేశ పరువును మంట కలిపిన సందర్భం. అలాంటి వ్యక్తులకు కూడా ప్రధానమంత్రిగారు అపాయింట్‌మెంట్లు ఇచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు అడిగితే అపాయింట్‌మెంట్ ఇవ్వని సందర్భాలు తెలుగు వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించినాయి.

(బెల్)

చాలా తెలుగువారి మనోభావాలు దెబ్బతిన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు గౌరవించాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వం మీద ఉంది. ప్రత్యేక హోదా ఇవ్వవలసినటువంటి బాధ్యత కేంద్రప్రభుత్వం మీద ఉన్నది. విభజన చట్టంలో 19 అంశాలను అమలు చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉన్నది. మీనమేషాలను లెక్కపెట్టడం కాదు. ఈరోజు దిల్లీలో పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయి. ఇప్పుడే దీని మీద స్పష్టత ఇవ్వవలసిన అవసరం ఉంది.

(బెల్)

ఏపీ రీఆర్గనైజేషన్ యాక్టు గురించి గాని ఆనాడు ప్రధానమంత్రిగారు మన్మోహన్ సింగ్ గారు ఇచ్చినటువంటి హామీలు మీద రెవ్యూ జరిపి దానిని అమలు చేయాలని చెప్పి ఈరోజు మా హక్కులను అమలు చేయాలని కోరుతున్నాం.

మిస్టర్ స్పీకర్ : బి బ్రీఫ్ రాజుగారూ.

శ్రీ విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ఇప్పటికే గౌరవసభ్యులు మాట్లాడిన దాని మీద..

MR.SPEAKER: Every point has been discussed.

శ్రీ విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, డిస్కషన్ కాదు. క్లారిటీ ఇస్తున్నాం. పిఠాపురం శాసనసభ్యులు వర్మ గారు చెబుతూ, మేమేదో పది సంవత్సరాలు వరకు వెయిట్ చేస్తామనే భావన express చేశారు. పది సంవత్సరాలు ఉన్నప్పటికీ కూడా మూడున్నర సంవత్సరాలలో 85% of the Institutions గానీ లేకపోతే దాంట్లో committed అయినవి గానీ ఇవ్వటం జరిగింది.

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ గారు అభ్యంతరం వ్యక్తం చేశారు)

తరువాత సభ్యులు శ్రీ బోండా ఉమామహేశ్వరరావు గారు చెప్పారు. ఏదో డొంకతిరుగుడుగా సమాధానం చెబుతున్నారని.. డొంకతిరుగుడు సమాధానం చెప్పవలసిన అవసరం భారతీయ జనతా పార్టీ సభ్యులకు లేదు. ఉన్నది ఉన్నట్టు చెబుతాం. ఏదో డొంకతిరుగుడు సమాధానం చెప్పవలసిన అవసరం మాకేమి ఉంది. రాష్ట్రప్రయోజనాల గురించే ఉన్నాం.

(బెల్)

ఇంకొక్క విషయం. సభ్యులు శ్రీ జి.వి.ఎస్ ఆంజనేయులు గారు...

మిస్టర్ స్పీకర్: నో.. ప్లీజు be seated... unnecessary drag on అవుతుంది.

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ గారు అభ్యంతరం వ్యక్తం చేశారు)

శ్రీ విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, మరి వారు చెప్పినదానికి నేను చెప్పాలి కదా. మన రాష్ట్రము డబల్ డిజిట్ గ్రోత్ ఉంది. కేంద్ర ప్రభుత్వము సహాయ సహకారాలు లేకుండా కూడా డబల్ డిజిట్ గ్రోత్ అయిపోయిందా? ఏదీ చేయలేదు అంటే అది కాదు.. కానీ ఒక్క విషయం. ఏది అయితే ఇతర రాష్ట్రా

లకు గనుక ఇప్పుడు స్పెషల్ స్టేటస్ కంటిన్యూ చేస్తే తప్పనిసరిగా ఆ information తోటి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుదాం.

MR.SPEAKER : Now, Leader of the House.

(ఆ సందర్భంలో శ్రీ పల్లె రఘునాథ్‌రెడ్డిగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, Main గా చూస్తే... రాజుగారు గానీ బిజేపి నాయకులు గాని గుర్తుపెట్టుకోవాలి. ప్రధానమంత్రి గారి ఎలెక్షన్ క్యాంపైన్‌లో గాని ముందు గాని మాట్లాడి ఉంటారు. అప్పుడు ఆయన ఒక స్టేట్‌మెంట్ కుడా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ విభజన తీరుపై మోదీ మండిపాటు "పురుడు పోసి తల్లిని చంపేశారు", "బిడ్డకు జన్మనిచ్చి తల్లిని పురిటిలోనే చంపేసే చందంగా" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన విషయంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిందని గుజరాత్ ముఖ్యమంత్రి భారతీయ జనతాపార్టీ ప్రధాన అభ్యర్థి నరేంద్ర మోదీ విమర్శించారు. తామె గనుక అధికారంలో ఉండి ఉంటే "తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా" రెండు ప్రాంతాలకు సమన్యాయం చేసి చూపించే వారమని ఆయన మాట్లాడారు". నేను ఆ విషయమే ఇప్పుడు అడుగుతున్నాను. మీరు అంటున్నారు.. ఎందుకు మీరు ఇవన్నీ చేశారని కొంతమంది అడుగుతున్నారు. ఇప్పుడు కొంతమంది.. ఇప్పుడు ఒకసారి మీరు చూస్తే... నేను 29 సార్లు ఢిల్లీకి వెళ్లడం ఒక్కొక్కసారి ఇద్దరం కలిసి పనిచేసిన, మీరు నేనిచ్చిన రైతుల రుణ విముక్తి మీరు (బీజేపీ సభ్యులనుద్దేశించి) ఒప్పుకోకపోయిన, RBI ఒప్పుకోకపోయిన, దానిని మనం fulfill చేశాం.అది మన కమిట్‌మెంట్ అనే ఉద్దేశంతో కానీ పార్లమెంట్ సాక్షిగా ఒక చట్టాన్ని పాస్ చేసిన తరువాత ఆచట్టంలో ఉండే అంశాలని స్ఫూర్తిగా తీసుకోని మీరు పరిష్కారం చేయాలి, అది చేయలేదు. దానికి నేను ఇన్నిసార్లు పోయినప్పుడు మేము ఎవ్వరికి ఇవ్వడం లేదని కూడా చెప్పారు. 14th ఫైనాన్స్ కమిషన్ వల్ల ఎవ్వరికీ ఇవ్వం అని కూడా చెప్పారు. కానీ 14th ఫైనాన్స్ కమిషన్ కూడా ఎక్కడా ఎవ్వరికీ ఇవ్వద్దు అనిచెప్పలా.. ఆ విషయం కూడా మీరు గుర్తుపెటుకోవాలి. 14th ఫైనాన్స్ కమీషన్‌లో as on today ఎక్కడ కూడా ఎవ్వరికీ ఇవ్వద్దని చెప్పలేదు. 14th ఫైనాన్స్ కమిషన్ చెప్పింది అన్ని రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను వాళ్ల యొక్క deficit finance ని అదేవిధంగా North Eastern States లో ఉండే సున్నితమైన అంశాలను పరిగణలోనికి తీసుకోని ఈరోజు మేము ఈ అవార్డు ఇస్తున్నాము. 42% ఏదైతే రాష్ట్రాలకు మొత్తం సొర్సెస్‌ను బదలాయించారో అందులో ఈ అంశాలను తీసుకున్నారు. అదే విషయం చెప్పారు. మన విషయం ప్రత్యేక కేసు ఇది. విభజన జరిగింది. అంతకుముందు రెండు రాష్ట్రాలు ఒక టిగా ఉన్న రాష్ట్రాలు. All of sudden 35వేల రూపాయలు per capita income వ్యత్యాసం వచ్చింది. ఎందుకు వచ్చింది హేతుబద్ధత లేని విభజన వల్ల. ఆరోజు ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్రమోదీ గారు

అభ్యర్థిగా ఉన్న వ్యక్తి ఏమి చెప్పాడు. నేను అయ్యి ఉంటే రెండు ప్రాంతాలకు సమన్యాయం చేసేవాడిని. కాంగ్రెస్ పార్టీ "బిడ్డను బ్రతికించి తల్లిని చంపేశారని" "నేను అయితే తల్లి బిడ్డను బ్రతికించే వాడిని" అని ఆయనే చెప్పాడు. ఆ మాటే నేను అడుగుతున్నాను. ఇద్దరికి న్యాయం చేసే మీరు, విభజన యాక్టులో ఉన్నవన్ని ఎందుకు చేయరని అడుగుతున్నాను.

సా.4.50

అనామలీస్ అన్నీ చెప్పాం, మనకు ప్రత్యేక హోదా ఇవ్వలేదు. స్పెషల్ అసిస్టెన్స్ మెజర్స్ ద్వారా అన్నీ ఇస్తామని చెప్పారు. కావాలంటే అందరూ చూడండి. సభ్యులందరూ కూడా మూడు విషయాలను గుర్తుంచుకోవాలి. మొదటి సంఘటనగా నేను 29సార్లు ఢిల్లీకి వెళ్లడం ఒక ఎత్తు అయితే రెండోది ఇక్కడ ప్రజల మనోభావాలు దెబ్బతిని ఎక్కడికక్కడ అధైర్యపడే పరిస్థితికి వచ్చారు. కొందరు ఆత్మహత్యలు చేసు కోవడం కూడా జరిగింది. ఉయ్యూరునుంచి ఒకతను ఆత్మహత్య జరగడంతో నేను ఆసుపత్రికి వెళ్లి కూడా చూసి వచ్చాను. ఆ సంఘటన జరిగిన తర్వాత చలించి బాధపడిపోయి అపుడే కేంద్రానికి లేఖలు రాయడం జరిగింది. ఆ తరవాత నేను ఫోన్ చేయగానే రమ్మని చెప్పడంతో ఢిల్లీకి వెళ్లి కలిస్తే నీతి ఆయో గ్‌కు రెఫర్ చేశారు. కానీ ఆ విషయం పరిష్కారం కాలేదు. నేను విజయవాడలో క్యాంప్ ఆఫీసులో ఉంటు న్నాను, హైదరాబాదులో సమావేశాలు జరుగుతున్నాయి. ఆరోజు రాత్రి చాలా సేపు మేం వేచియున్నాం. ప్రత్యేక హోదా మేమెవ్వరికీ ఇవ్వడంలేదు కాబట్టి మీకు స్పెషల్ అసిస్టెన్స్ మెజర్స్ ద్వారా స్పెషల్ స్టేటస్‌లో ఇచ్చేవన్నీ ఇస్తామంటే మేం ఒప్పుకున్నాం. కానీ మనకు ఈఏపీ అన్నారు కానీ అవి కూడా ఇవ్వలేదు. దానిలో ఒక్క పైసా కూడా మనకు రాలేదు.

కానీ ఈశాన్య రాష్ట్రాలకు కోర్ ప్రోగ్రామ్స్‌లో 90:10 నిష్పత్తిలో ఇచ్చారు. మిగిలిన కార్యక్రమాలలో 80:20 ఇచ్చారు. ఆ సౌకర్యం మనకు కూడా కల్పించవచ్చు కదా! మీరు ఎవరికీ ప్రత్యేక హోదా ఇవ్వ డంలేదని చెప్పి ఇతర రాష్ట్రాలకు ఇచ్చినపుడు మాకు కూడా ఇవ్వాలి. వారికెందుకు ఇచ్చారని మేం ప్రశ్నించడంలేదు. ఎందుకంటే వారికున్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా కొండ ప్రాంతం, అటవీ ప్రాంతం కాబట్టి వారికి వనరులు తక్కువ, ఇతర దేశాల సరిహద్దులలో ఉన్న రాష్ట్రాలు కాబట్టి వారికిచ్చారు. ప్రత్యేక హోదా ఐదేళ్లు ఇస్తామని అప్పటి పార్లమెంట్‌లో చేసిన ప్రకారం మీరు మాకు కూడా ప్రత్యేక హోదా ఇవ్వాలి కదా! జీఎస్టీ ట్యాక్సులను, ఐజీఎస్టీ ట్యాక్సులను 2017వరకు కొనసాగించారు. ఇతర రాష్ట్రాలకు 2027వరకు కొనసాగించినపుడు మనకెందుకు ప్రత్యేక హోదా ఇవ్వరని మేం అడుగుతున్నాం. ఇతర రాష్ట్రాలకు 2014నుంచి 2017వరకు ఇచ్చారు. ఆ తరవాత మరలా 2017 నుంచి 2027 వరకు ఇ చ్చారు. మన దేశంలో జీఎస్టీ ఆరు నెలల క్రితమే అమలులోకి వచ్చింది. 2017కంటే ముందు మనకు

కూడా అలాంటి ఇన్సెంటివ్ ఇచ్చి ఉంటే ఈశాన్య రాష్ట్రాలకు ఇచ్చినట్లు మాకు కూడా పొడిగింపు వచ్చిం ఉండేది. కానీ మీరు అలా చేయలేదు. నేను ఆ విషయాలనే నేను అడుగుతున్నాను.

ఈఏపీ ప్రాజెక్టులలో కూడా 90:10 ఉంది. అది కూడా ఇమ్మని నేను కోరాను. ఆ రోజు కానీ ఈ రోజు కానీ నేనెక్కడా రాజీ పడలేదు. కానీ పర్స్యూ చేయాలి, ఓపిక పట్టాలి, మనకు పనులు కావాలనే ఉద్దే శంతో నేను ఉన్నాను. రాజకీయాలలో ఉన్నప్పుడు ఎంత సంయమనం పాటించాలో పాటించి అన్ని విధా లుగా ప్రయత్నం చేశాను. రాష్ట్ర ప్రయోజనాలకోసం నేను అలా చేశాను. చిన్నపిల్ల పుట్టినపుడు పర్యవే క్షణ చాలా జాగ్రత్తగా ఉండాలి. పెద్ద అయిన తరవాత ఒక రోజు భోజనం లేకపోయినా తట్టుకుంటాం కానీ రెండు, మూడు సంవత్సరాల వయసున్న రాష్ట్రాన్ని కాపాడేటపుడు ప్రతి అంగుళం జాగ్రత్తగా చేసు కుంటూ వచ్చాం కాబట్టి బయటపడే పరిస్థితి వచ్చింది. నేను చాలా సార్లు కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా అడి గాను. హైదరాబాదులో శాసనసభ సమావేశాలు జరుగుతున్నపుడు రాత్రి 12.00గంటల వరకు వేచి ఉన్నప్పుడు నేను చాలా స్పష్టంగా మనకున్న ఇబ్బందుల గురించి చెప్పాను. మీరు సరిగా వ్యవహరించ డంలేదు, కొత్త రాష్ట్రంగా మాకు చాలా సమస్యలున్నాయి, రేపు శాసనసభలో ఈ విషయంపై చర్చించాల్సి వస్తుందని చెబితే రాత్రి 12.00 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ విషయాలనే నేను తరువాత రోజు శాసనసభలో చెప్పాను. కానీ ప్రత్యేక ప్యాకేజ్ ఒకటిన్నర సంవత్సరం అమలుకా లేదు. ఒకటిన్నర సంవత్సరంవరకు నేను ప్రధానమంత్రిగారిని కలవలేదు. ఒకటిన్నర సంవత్సరం తర్వాత నేను ఫోన్ చేసి వారిని కలిసి అన్ని వివరాలను వారికి అందించి పూర్తిగా వివరించాను. మాకు సమస్యలున్నాయి, మీరు చేయడంలేదు, ప్రజల మనోభావాలు దెబ్బతింటున్నాయని, ప్రజలు బాధపడు తున్నారని, కేంద్రం నుంచి సహాయం వస్తుందని ప్రజలు భావిస్తున్నారని, మా ప్రజలు సున్నిత మనస్కు లని, రోడ్లపైకి రారని, కానీ ఒక నిర్ణయం తీసుకుంటే చాలా పకడ్బందీగా ఉంటారని చాలా స్పష్టంగా చెప్పాను. చెప్పిన తరవాత బడ్జెట్ వచ్చినపుడు మన రాష్ట్రం విషయం గురించి ఒక అంశం కూడా పొందుపరచలేదు. మీరు ఏ ఒక్క రాష్ట్రానికీ ప్రత్యేక హోదా లేదని చెప్పారు. అలా చేసి ఉంటే నేను మాట్లా డకపోయేవాడిని.

కొన్ని రాష్ట్రాలలో మెట్రోరైలుకు, బుల్లెట్ ట్రైన్‌లకు, మరో రాష్ట్రంలో మరోదానికి బడ్జెట్ కేటాయింపులు పెట్టినపుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిన తరవాత మీపట్ల మా వైఖరిని ఏవిధంగా సమర్థించుకోవాలి? ఇన్ని రోజులు నేను రాష్ట్రంకోసం ఓపికపట్టాను. ఇపుడు కూడా రాష్ట్రంకోసమే మాట్లా డుతున్నాను. ఇపుడు గట్టిగా మాట్లాడినా, గతంలో ఓపిక పట్టినా కేవలం రాష్ట్రంకోసం మాత్రమే ఓపిక పట్టాను. ఇందాక రాజుగారు మాట్లాడుతూ రెండంకెల వృద్ధిరేటు వచ్చింది అన్నారు. మీరు అన్ని రాష్ట్రా లకూ కూడా సహకరించారు కదా, ఆ విషయాన్ని కూడా మీరు గుర్తుపెట్టుకోవాలి కదా! మీరు చాలా రాష్ట్రాలకు సహకరించినా, ఆయా రాష్ట్రాలకు మనకన్నా వనరులు ఎక్కువగా ఉన్నా మనవాళ్లు సహక

రించిన విధానం, కష్టపడిన విధానం, మనం చూపించిన చొరవవల్ల రెండంకెల వృద్ధిరేటు సాధించాం. మనం రెండంకెల వృద్ధిరేటు సాధించడం తప్పు అని కొందరు అంటున్నారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

రెండంకెల వృద్ధిరేటు మనకు మనం ఇచ్చుకొనేది కాదు. కేంద్ర ప్రభుత్వం శాంపిల్ సర్వే చేసి కరెక్ట్‌గా చేస్తారు, సర్టిఫై చేస్తారు. మనకు వచ్చిన రెండంకెల వృద్ధిరేటు తప్పు అయితే కేంద్రం కూడా రాసుకోవచ్చు కదా! కేంద్రానికి 6.8శాతం, మనది 11.2శాతం. దానిని శాస్త్రీయంగా చేస్తారు తప్ప ఎవరికి వారు చేసుకోలేరు. కేంద్రం కూడా 6.8 సాధించి గత సంవత్సరంకంటె ఒక శాతం ముందు ఉంది. అలాంటి సమయంలో రాష్ట్రానికి చేయూతనివ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. మీకు రెండంకెల వృద్ధి రేటు సాధించారు కాబట్టి మీకు కేంద్ర సహకారం లేకుండా అవుతుందా అంటున్నారు. సహకార ఫెడరలిజంలో కేంద్రం అన్ని రాష్ట్రాలనూ సమానంగా చూడాల్సిన బాధ్యత ఉంది.

కేంద్ర పన్నుల వాటాలో 42శాతం రాష్ట్రాలకు ఇస్తున్నారు. నరేగా డిమాండ్ డ్రివెన్ ప్రోగ్రాం. నరేగాలో మనం ఎక్కువ డ్రా చేస్తున్నామనుకుంటే మధ్యప్రదేశ్ రాష్ట్రం మనకన్నా ఎక్కువ పనులు చేసి నిధులు డ్రా చేసుకుంటోంది. నరేగా నిధులతోబాటు కన్వర్జన్స్ తీసుకొని మన రాష్ట్ర నిధులు కూడా ఖర్చుపెట్టి దృష్టి కేంద్రీకరించి రెండంకెల వృద్ధిరేటు సాధించాం. మీరు బాగా పనిచేసుకుంటున్నారు కాబట్టి, మీరు రెండంకెల వృద్ధిరేటు సాధించారు కాబట్టి మీకెందుకు ఇవ్వాలి అంటున్నారు. కొందరేమో మీరు రెండంకెల వృద్ధిరేటు చూపించారు కాబట్టి కేంద్రం మీకు నిధులివ్వడం లేదంటున్నారు. ఆ వాదన చాలా బాధాకరం. కేంద్రం ఏమీ ఇవ్వలేదు కాబట్టి నేనేమీ అభివృద్ధి చేయలేనని చెప్పాలా? రోడ్లు వేయలేనని చెప్పాలా? విభజనచేసినవారు బాధపడేలా మనం పనిచేసి మన శక్తిసామర్థ్యాలు ఏమిటో చూపిద్దామని నేను మొన్న కూడా చెప్పాను. మాకు అన్యాయం జరిగింది, ఇస్తామని చెప్పారు కాబట్టి ఎందుకు ఇవ్వరని అడుగుతున్నాను. ఈ విషయంలో నేను చాలా స్పష్టంగా ఉన్నాను. ఒకరిద్దరు శాసనసభ్యులు మాట్లాడుతుంటే విన్నాను. జాతీయ పార్టీలైన కాంగ్రెస్ గానీ, భారతీయ జనతా పార్టీగాని బాధ్యతగా ప్రవర్తించాలి. ప్రజల మనోభావాలతో ఆడుకోవడం మంచిది కాదు. ప్రజలు తమ హక్కుగా భావించినపుడు అది ప్రజల మనోభావాలకు సంబంధించిన విషయం. మీరు కష్టపడి పనిచేసి సంపాదించిన మీ ఆస్తిని తీసుకొని మీ అన్న గానీ, తమ్ముడు గానీ పూర్తిగా తీసుకుంటే మీరెంత బాధపడతారు? ఒక తండ్రి అయినా ఒక కొడుకును ఇంటినుంచి ఆస్తి ఏమీ ఇవ్వకుండా బయటికి పంపిస్తే ఆ కొడుకు బాధపడడా? నేనిపుడు అదే అడుగుతున్నాను, ఎందుకు మాకీ అన్యాయమని అడుగుతున్నాను. తర్వాత మా శక్తి మేర సంపాదించుకోవడం వేరు. కలిసి ఉన్నప్పుడు సంపాదించడం వేరు. విడిపోయినపుడు కష్టపడి సంపాదించడం వేరు.

ఒకప్పుడు హైదరాబాదును నేనే అభివృద్ధి చేశాను, ఆ విషయాన్నే నేను చెబుతుంటను. హైదరాబాదు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అపుడు నిధులేమీ ఇవ్వలేదు. నేను అధికారంకోసం బీజేపీతో పొత్తుపెట్టుకొని ఉన్నానని కొందరు అంటున్నారు. 29మంది లోక్‌సభ్యులు మొత్తం 35 మంది పార్లమెంటు సభ్యులున్నపుడు అప్పటి ప్రధానమంత్రిగారు మీ పార్టీవారిని కేంద్రంలో 8,9 మంత్రి పదవులు తీసుకోమని కోరితే నేను మాకు మంత్రి పదవులు అవసరంలేదు, మీరు రాష్ట్రాన్ని బాగుచేయండి, మా రాష్ట్రానికి నిధులివ్వండి చాలని, ఎనిమిది, తొమ్మిది మంత్రిపదవులు ఇస్తామంటే కూడా వద్దని చెప్పాను.

5.00 PM

ఆరోజు ఒక సిద్ధాంతపరంగా సపోర్ట్ చేశాను. ఇప్పుడు కూడా మంత్రుల కోసం మేము అడగలేదు. ప్రధాన మంత్రి గారు ఏ పోర్ట్‌ఫోలియో ఇచ్చారో నేను అడగలేదు. గవర్నర్ పదవి నేను అడగలేదు. చిన్న కార్పోరేషన్ పదవి కూడా నేను అడగటం లేదు. నేను వ్యక్తిగత ప్రయోజనాలకు అడగటం లేదు. అన్యాయం జరిగిన దానిని న్యాయం చేయండి. ఇది కరెక్టు కాదు. ఇన్ని రోజులు నేను వెయిట్ చేసి చూశాను. ఓపిక పట్టాను. 29 సార్లు ఢిల్లీ వెళ్లాను. కేంద్రంలో ఇప్పుడున్న మంత్రులంతా మొదటి సారి అయిన వాళ్లు లేదా రెండవ సారి మంత్రులైన వాళ్లున్నారు. నేను ఎప్పుడు ఈగో ప్రాబ్లమ్‌తో ఫీల్ కాలేదు. కొంత మంది మీరు ఎందుకు సార్ ఇన్నిసార్లు వస్తున్నారని అన్నారు. రాష్ట్రం నష్టపోయింది, ఆ సందర్భంలో నేను రావలసిన అవసరముంది, ఒకసారి కాదు, రెండు సార్లు కాదు ఎన్నిసార్లైనా నేను వస్తాను, ప్రజలకు న్యాయం జరిగే వరకు నేను వస్తానని నేను తిరిగాను. నేను తిరిగినప్పుడు ఇవన్నీ చేయవలసిన బాధ్యత ఉందా, లేదా అని నేను అడుగుతున్నాను. That is what I am asking. ఇప్పుడు కూడా నాకు సమాచారం వచ్చింది. ఉత్తరాఖండ్‌కు, హిమాచల్‌ప్రదేశ్‌కు తేది.07.01.2003 న ప్రకటన చేశారు. North East Industrial and Investment Promotion Policy ప్రకారం 2007 లో ఇండస్ట్రియల్ సెంటర్స్‌ను నార్త్ ఈస్టర్న్ రాష్ట్రాలకు ఇచ్చారు. All incentives are valid upto 31.03.2017. Due to introduction of GST, incentives were discontinued from GST, introduction date to North Eastern and Himalayan States. తేది.15.12.2016 నుంచి 27.11.2017 వరకు water down version of incentives were provided to North Eastern States అదే మాదిరిగా తేది.27.11.2017 లో a scheme of reimbursement of GST was introduced. అంతకు ముందుగా నేరుగా ట్యాక్సులను ఇన్సెంటివ్‌గా ఇచ్చేవాళ్లు. ఇప్పుడు Government of India లోని D.I.P.P. ఇది తీసుకుని కేంద్ర ప్రభుత్వం తరపున వాళ్లకు ఇస్తున్నారు. అదే మాదిరిగా మనకు కూడా 2014లో ఇచ్చి ఉంటే ఇప్పుడు అది 2027 వరకు కంటిన్యూ అయ్యేది. మనకు అంత కూడా అవసరం లేదు. 5 సంవత్సరాలు మనం అడుగుతున్నాం. 2014 నుంచి ఇచ్చి ఉంటే 2019 వరకు మనకు వచ్చేవి. Beyond that మనం అడగటం లేదు. కాబట్టి ఈ విషయంలో

మనం గుర్తు పెట్టుకోవలసింది సేమ్ ఇన్సెంటివ్స్ మనం అడుగుతున్నాం తప్ప ఇంకొకటి కాదు. ఈ విషయం కూడా మళ్లీ మళ్లీ నేను అందరికీ చెబుతున్నాను. నేను చాలా స్పష్టంగా రిక్వెస్ట్ చేసేది ఇది ప్రజల మనోభావాలకు సంబంధించిన విషయం. పది రూపాయలు సంపాదించుకోవాలంటే కష్టపడి సంపాదించుకుంటాం కానీ ఆత్మాభిమానాన్ని, హక్కును కాదన్నప్పుడు ఉండే humiliation గానీ, కోపం గానీ, జీవితంలో ఎప్పుడూ ఉండదు. అది కరెక్టు కాదు. ఎట్టి పరిస్థితులలో ఇవ్వవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉంది. చాలా వరకూ మేము టెక్నాలజీ ఉపయోగించాం, ఇన్వెస్టిమెంట్లు ఎన్ని పెట్టాం, లేదా రిజర్వేషన్లకు సంబంధించి కాపు, ఒంటరి, తెలగ, బలిజ ఇవన్నీ కేంద్ర ప్రభుత్వానికి వెళ్లాయి. అవన్నీ క్లియర్ చేయవలసిన అవసరముంది. బోయ, వడ్డెర, మత్స్య వీటికి కూడా క్లారిటీ ఇవ్వవలసిన అవసరముంది. ఏదైనా సరే బి.సి.ల్లో కాపులను ఇన్‌క్లూడ్ చేస్తామన్నా, బి.సి.లకు ఎక్కడా నష్టం లేకుండా ఇది అడిషనల్ కేటగిరి కింద ఉంటుంది. ఎస్టీల్లో బోయ, మత్స్య, వడ్డెర వీళ్లందర్నీ భవిష్యత్తులో ఎస్టీల్లో కలిపినా అక్కడ వాళ్లకు ఇబ్బంది లేకుండా అడిషనల్ కేటగిరి కింద అడిషనల్ రిజర్వేషన్లుంటాయి తప్ప వాళ్లని డైల్యూట్ కావు. వాళ్లకు అడ్డంకులుండవు. అది ప్రభుత్వ పాలసీ అని తెలియచేసుకుంటూ మరొక్కసారి ఈ సభ ద్వారా 5 కోట్ల ప్రజల తరపున మరలా కేంద్రాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ కోఆపరేటివ్ ఫెడరలిజమ్‌లో విభజన చట్టం ఏదైతే మీరు పెట్టారో అందులో ఉండే ప్రావిజన్స్ అన్నీ మీరు అమలు చేయండి. ఆ చట్టాన్ని మీరు గౌరవించండి. అదే సమయంలో ఆరోజు మీరడిగారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టారు. మీరు అవన్నీ చేశారు. స్పెషల్ స్టేటస్ కూడా ఇవ్వండి. ప్రజల మనోభావాలను గౌరవించండి. ఇప్పటికీ కూడా మేము సౌత్ ఇండియాలో లోయస్ట్ ఉన్నాం. మేము కష్టపడి దేశ అభివృద్ధికి కూడా పాటుపడతాం. కానీ మా మనోభావాలు దెబ్బతీయవద్దు. మాకు న్యాయం చేయండి. Bifurcation Act, ఇచ్చిన హామీలు రెండూ నిలబెట్టుకోవలసిందిగా మరొక్కసారి 5 కోట్ల మంది ప్రజల తరపున కేంద్ర ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తూ, డిమాండ్ చేస్తూ సత్వరమే పరిష్కారం చేయవలసిందిగా మరొక్కసారి కోరుకుంటూ మీద్వారా, ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజల ద్వారా కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

MR.SPEAKER: The Question is:

"That the following motion moved by Sri V.Prabhakar Chowdary is before the House:

"That the Address presented to the Governor is as follows."

"That the Members of Andhra Pradesh Legislative Assembly assembled in the 11th Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 5th March, 2018."

(PAUSE)

The motion was adopted and the Resolution was carried.

The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(The House then adjourned at 5.05 p.m. to meet again at 9.00 a.m. on Thursday, the 8th March, 2018)

* * *

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”